TIGHT BINDING BOOK

PAGE MISSING 395 TO398

UNIVERSAL
LIBRARY
OU_204976
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No T 81 T55 A V.7 Accession No T 130

Author

Title శ్రీ మహాంధ్ర భారతము

This book should be returned on or before the date last marked below

VOL. 7.

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర భారతము.

ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు.

చెన్నపురి

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు

వారిచే ప్రకటితము

All Rights Reserved.

1917.

V RAMASWAMY SASTRULU & SONS, MADRAS

విషయము. ... పుట.

పరాశరముని ప్రణీతధర్మవిశేషంబు. 111
తటాకనిర్మాణ ఫలవిశేషము 113

ఆనుశాసనికపర్వము - చతుర్థాశ్వాసము.

ధూపదీపనైవేద్యంబుల ఫలవిశేషము. 115
భీష్ముఁడు ధర్మజునకు నహుషునిధూపదీపదానవిశేషంబు చెప్పుట 118
ఇంద్రమతంగమహామునిసంవాదము. 120
భగీరథునకు బ్రహ్మతో నైనసంవాదప్రకారము. 122
ఉపవాసవిధివిశేషము. 126
హరసనత్కుమారసంవాదప్రకారము. 130
సనత్కుమారుఁడు శివునకు దేహాంతర్గతదైవతములం దెల్పుట. 132
,, సాంఖ్యయోగంబుతెఱం గెఱింగించుట. 134
అహింసాస్వరూపనిరూపణము. 139
మాంసభక్షణమందలిరుచివిశేషంబు మానుట గుప్కారంబని చెప్పుట. 140
వేదవ్యాసుఁడు కీటంబునకు నుత్తమజన్మంబులు గలుగ ననుగ్రహించుట. ... 143
వ్యాసమైత్రేయసంవాదము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట. 144
నారదపుండరీకసంవాద బను పరమేతిహాసప్రకారము. 146
భీష్ముఁడు ధర్మజునకు శ్రీకృష్ణునిచిత్రచరిత్రంబు సెప్పుట. 149
ఉమామహేశ్వరసంవాదం బనునితిహాసము. 150
శివుఁడు పార్వతికిఁ దనశ్మశానవాసితకుఁ గారణంబు సెప్పుట. 153

ఆనుశాసనికపర్వము - పంచమాశ్వాసము.

శివుండు పార్వతికి వర్ణాశ్రమాచారంబుతెఱం గెఱింగించుట. 155
శివుఁడు పార్వతికిఁ దపస్స్వరూపంబు సెప్పుట. 157
శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు సెప్పుట. 159
శివుఁడు పార్వతికి వర్ణకర్మపరిపాకంబులతెఱఁ గెఱింగించుట. 162
శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు సెప్పుట. ... 166
శివుఁడు పార్వతికి స్వప్నాదులతెఱఁ గెఱింగించుట. 168
శివుఁడు పార్వతికి మానసవాచికకాయికము లనుత్రివిధపాపములఁ దెల్పుట. ... 170
శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱింగించుట 172
శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబులతెఱఁ గెఱింగించుట. 174
శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట. 177
శివుఁడు పార్వతికి నాత్మసాయుజ్యప్రాప్తిసాధనంబులు దెలుపుట 179
పార్వతి శివునకుఁ బతివ్రతాధర్మంబులతెఱఁ గెఱింగించుట. 180
పార్వతి శివునకుఁ బతివ్రత కనర్హంబు లగుధర్మంబులఁ దెలుపుట 181
భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తి హేతుభూతం బగుజపవిశేషంబు దెలుపుట. ... 182
విష్ణుమంత్రధ్యానం బవశ్యానుష్ఠేయం బని చెప్పుట. 184

విషయసూచిక.

విషయము.	పుట.
విష్ణునామ ప్రభావంబు దెలుపుట.	184
బ్రాహ్మణపూజానమస్కారంబులు బరమోత్కృష్టంబులని చెప్పుట.	186
పవనకార్తవీర్యార్జునసంవాదంబు భీష్ముండు ధర్మజునకుం జెప్పుట.	186
పవనుఁడు గార్తవీర్యార్జునునకు నత్రిప్రభృతులమహిమ సెప్పుట	187
భీష్ముఁడు ధర్మరాజునకుఁ గృష్ణుని ప్రభావం బుపన్యసించుట.	188
కృష్ణుఁడు ధర్మరాజునకు బ్రాహ్మణ ప్రభావంబు సెప్పుట.	189
దుర్వాసుఁడు కృష్ణునిమనశ్శుద్ధి పరీక్షించి యనుగ్రహించిన ప్రకారము. ...	189
కృష్ణుఁడు ధర్మజునకు శివునిమహిమ చెప్పుట.	191
కృష్ణుఁడు ధర్మజునకు శివనామనిర్వచనంబు చెప్పుట.	192
భీష్ముఁడు ధర్మజునకు ధర్మసూక్ష్మప్రకారంబు సెప్పుట.	193
భీష్ముఁడు ధర్మజునకు సాధ్వసాధుజనుల నిరూపించి చెప్పుట.	194
శుభాశుభంబులు పూర్వజన్మకృతపుణ్యపాపంబులచేఁ గల్గు నని చెప్పుట. ...	195
భీష్ముఁడు ధర్మజు నూఱడించి కరిపురంబునకుఁ బంపుట	196
ధర్మజుఁడు కృష్ణాదులఁ దోడ్కొని భీష్మునియొద్దకుం బోవుట.	197
భీష్ముఁడు శరీరంబు విడుచుటకు శ్రీకృష్ణుననుజ్ఞ గొనుట.	198
భీష్ముఁడుశరీరంబు విడిచినాకలోకగతుం డగుట.	198
పరలోకగతుండైన భీష్మునకు నగ్నిసంస్కారంబు సేయుట.	199
పుత్రశోకాతురయైనగంగాదేవి కృష్ణాదులం గనుంగొని దుఃఖించుట.	200
పుత్రమరణదుఃఖిత యగుగంగను గృష్ణద్వైపాయనుం డూఱడించుట.	200
అశ్వమేధపర్వము - ప్రథమాశ్వాసము.	
శోకమగ్నుం డగుధర్మజునిఁ గృష్ణాదులు ప్రబోధించుట.	202
వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మజునకు మరుత్తునిచరితంబు సెప్పుట.	205
మరుత్తుఁడు సంవర్తునిఁ దనయజ్ఞంబున కుపద్రష్టగా వరియించుట.	207
సంవర్తుండు మరుత్తునియజ్ఞంబున కుపద్రష్ట యగుట.	208
అగ్నిదేవుం డింద్రసందేశము మరుత్తున కెఱింగింప వచ్చుట.	210
మరుత్తునియజ్ఞంబున హవిర్భాగంబులు గొన నింద్రాదులు వచ్చుట.	213
శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు మనస్తాపోపశమంబు సేయుట.	214
వ్యాసనారదాదిమునులు ధర్మజు వీడ్కొని స్వస్థానములకుఁ బోవుట.	217
ధర్మజుఁడు ధరణిఁ బాలించునప్పుడు కృష్ణార్జునుల వర్తించు విధము.	2 7
శ్రీకృష్ణుం డర్జునునకుఁ దత్త్వజ్ఞానస్థిరీకరణము సేయుట.	219
శ్లేష్మాదిరోగవికారంబుల నిరూపించుట.	220
తత్త్వజ్ఞానవిశేషప్రదర్శనము.	222
అశ్వమేధపర్వము - ద్వితీయాశ్వాసము.	
బ్రాహ్మణగీతలు.	227
అంతర్యాగప్రకారంబు నిరూపించి చెప్పుట.	228

విషయము.	పుట.
ఇంద్రియమనఃపరస్పరసంవాదప్రకారము.	230
జీవాత్మస్వరూపనిరూపణప్రకారము.	232
జనకునకు విప్రరూపధరుండైన యమునితో నైనసంవాదము.	236
గురుశిష్యసంవాదంబు గృష్ణుం డర్జునున కెఱింగించుట.	238
మనోబుద్ధ్యహంకారాదితత్త్వప్రకారము.	241
అవ్యక్తనామతత్త్వనిరూపణప్రకారము.	244
సత్త్వం బనాత్మ్యనుజ్ఞేయంబుగా నిరూపించుట.	247

అశ్వమేధపర్వము - తృతీయాశ్వాసము.

తాను ద్వారక కరుగవలయు నని యర్జునునిఁ గృష్ణుఁ డడుగుట.	252
కృష్ణార్జును లింద్రప్రస్థమునుండి హస్తిపురంబునకు వచ్చుట.	253
శ్రీకృష్ణుఁ డుదంకాశ్రమంబునకుఁ బోవుట.	254
శ్రీకృష్ణుఁ డుదంకునకుఁ దనవిశ్వరూపంబుఁ జూపుట.	256
జనమేజయునకు వైశంపాయనుఁ డుదంకునిచరిత్రంబు సెప్పుట.	258
ఉదంకుండు మదయంతివలనఁ గుండలంబులు పుచ్చికొనుట.	261
ఉదంకుండు గుండలంబు లిచ్చి యహల్యను సంతోషపఱచుట.	263
వ్యాసుఁడు పాండవుల నశ్వమేధయాగోన్ముఖులఁ జేయుట.	266
వ్యాసుఁడు హిమవత్పర్వతంబున నున్నపాండవులకడకు వచ్చుట.	267
శ్రీకృష్ణుండు సకలబంధుసహితుండై కరినగరంబునకు వచ్చుట.	269
పరిక్షిత్ప్రాణదానంబునకై కుంతీసుభద్రలు గృష్ణుఁ బ్రార్థించుట.	270
కృష్ణుండు మృతజాతుండైన పరిక్షితు లబ్ధజీవితుం జేయుట.	272
వ్యాసుఁడు గృష్ణసహితులై యున్నపాండవులయొద్దకు వచ్చుట.	273
ధర్మజుం డర్జును యజ్ఞాశ్వరక్షణంబునకు నియోగించుట.	275

అశ్వమేధపర్వము - చతుర్థాశ్వాసము.

ధర్మజుం డశ్వమేధదీక్షం బూని హయంబుం బుడమిఁ దిరుగ విడుచుట.	277
అర్జునతోఁ ద్రిగర్తదేశాధిపతులు యుద్ధంబు సేయుట.	278
అర్జునుఁడు సింధుదేశాధీశులతోడ యుద్ధంబు సేయుట	281
బభ్రువాహనుం డర్జునునితో యుద్ధంబుసేయుట.	283
అర్జునుఁడు బభ్రువాహనునిశరంబుచేతఁ బుడమిం ద్రెళ్లుట.	284
ఉలూపి సంజీవనమణిచేత నర్జును బ్రతికించుట	285
ఉలూపి యర్జునునితో వసువులకోపప్రసాదంబుల నెఱింగించుట.	286
అర్జునుఁడు జరాసంధపౌత్త్రునితో యుద్ధంబు సేసి యోడించుట.	288
అర్జునుఁడు గాంధారదేశాధీశుతో యుద్ధంబు సేసి జయించుట.	290
కృష్ణుఁడు ధర్మజునితో నర్జునుసందేశంబు సెప్పుట.	293
అర్జునుఁడు యజ్ఞాశ్వంబుతోడ హస్తిపురంబునకు వచ్చుట.	294

విషయము. పుట.

ధర్మరాజు అశ్వమేధయాగంబు సుప్రయోగంబుగాఁ జేయుట. 296
ధర్మరాజు వ్యాసునకు యజ్ఞదక్షిణగాఁ దనరాజ్యం బంతయు నిచ్చుట. 297
ధర్మజుండు యజ్ఞంబునకు వచ్చినరాజుల నెల్ల సత్కరించి పంపుట. 299
సక్తుప్రస్థచరిత్రంబున నకులంబు బ్రాహ్మణులకుం జెప్పుట. 300
యముఁడు సక్తుప్రస్థునికడ కతిథియై వచ్చుట. 301
యముఁడు సక్తుప్రస్థుని బ్రహ్మలోకంబునకుఁ బో నియోగించుట. 303
సక్తుప్రస్థుఁడు సకుటుంబముగా బ్రహ్మలోకమునకుఁ బోవుట. 304
అగస్త్యమహాముని ద్వాదశవార్షికయజ్ఞప్రభావము. 305
జమదగ్నిమహాముని పితృదేవతలశాపంబున నకులంబై పుట్టినకథ. 307

ఆశ్రమవాసపర్వము - ప్రథమాశ్వాసము.

యుధిష్ఠిరాదులును గాంధారీధృతరాష్ట్రులును నొండొరుల యెడల నడచికొనినప్రవర్తనము. 309
ధృతరాష్ట్రుఁడు ధర్మజునితోఁ దనమనోగతంబు దెలుపుట. 312
వ్యాసుఁడు ధృతరాష్ట్రువనవాసంబున కనుజ్ఞ యిచ్చుట. 314
ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు రాజనీతివిశేషంబులు సెప్పుట. 316
ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు శత్రురాజుల జయించుతెఱంగు చెప్పుట. 317
ధృతరాష్ట్రుండు వనవాసంబునకుం బురజనులచే ననుజ్ఞ గొనుట. 319
ధృతరాష్ట్రునితో శంబు వనువిప్రుఁడు పౌరజనసమ్మతి చెప్పుట. 320
భీముఁ డర్జునునితో ధృతరాష్ట్రునుద్యోగంబునకుఁ బ్రతికూలించి చెప్పుట ... 322
ధృతరాష్ట్రుఁడు గాంధారీసహితుండై వనంబునకుఁ బోవుట. 324
ధర్మరాజు కుంతిని వనంబునకుఁ బోవలదని ప్రార్థించుట. 326
ధృతరాష్ట్రుఁడు శతయూపరాజర్షి యాశ్రమంబున వసియించుట. 329

ఆశ్రమవాసపర్వము - ద్వితీయాశ్వాసము.

ధృతరాష్ట్రుపాలికి నారదుండు మునులతో వచ్చి యాతపోవనమహిమ సెప్పుట. ... 331
నారదుఁడు శతయూపునితో ధృతరాష్ట్రాదులు సుగతిఁ బొందెడుతెఱంగు చెప్పుట. ... 332
పాండవులు బంధుసహితంబుగా ధృతరాష్ట్రుఁ జూడఁ బోవుట. 333
పాండవులు కురుక్షేత్రంబున నున్న ధృతరాష్ట్రగాంధారీకుంతుల దర్శించుట. ... 335
విదురుఁడు యోగమార్గంబున ధర్మరాజునందుఁ గలయుట. 336
వేదవ్యాసుఁడు పాండవసహితుండైన ధృతరాష్ట్రునాశ్రమంబునకు వచ్చుట. ... 340
కుంతి వేదవ్యాసునితోఁ గర్ణుఁడు దనకు జన్మించినతెఱఁ గెఱిగించుట. ... 342
వ్యాసుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణమృతుల రావించి చూపుట. ... 345
ధృతరాష్ట్రుఁడు భాగీరథీతీరంబుననుండి నిజాశ్రమంబు ప్రవేశించుట. ... 346
నారదుఁడు పాండవులకు ధృతరాష్ట్రాదుల నిర్యాణంబు సెప్పుట. 349
ధర్మరాజు ధృతరాష్ట్రప్రభృతులు మృతులగుటకు శోకించుట. 350
యుధిష్ఠిరుఁడు ధృతరాష్ట్రాదులకుఁ దిలోదకప్రదానంబు సేయుట. 351

విషయము.			పుట.
మౌసలపర్వము.			
ధర్మజురాజ్యంబున నుత్పాతంబులు దోఁచుట.	...	...	353
మునిశాపంబున సాంబునికడుపున ముసలంబు పుట్టుట	...	...	354
ద్వారకాపురంబున మహోత్పాతము లనేకములు పుట్టుట.	...	...	355
యాదవు లందఱుఁ గృష్ణసహితులై సముద్రతీరమునకుఁ బోవుట.	...	...	356
సాత్యకికృతవర్మలకు రోషజనకంబుగాఁ గలిగిన సంవాదము.	...	...	357
మద్యపానమత్తుఁడైనసాత్యకి కృతవర్మతల నఱకుట.	...	...	358
యాదవులెల్ల మడసినపిదపఁ గృష్ణుఁ డర్జునుం దోడ్తేర దారుకుం బంపుట		...	360
బలరాముఁడు శరీరంబు విడిచి యనంతునియందుఁ గలయుట.	...	...	361
శ్రీకృష్ణుఁడు శరీరంబు విడిచి పరమపదంబునకుఁ బోవుట.	...	...	362
దారుకుఁడు పాండవులకు సకలయాదవక్షయంబు చెప్పుట	...	...	363
అర్జునుఁడు సకలస్వజనక్షయదుఃఖితుం డగువసుదేవునిం గాంచుట.	...	...	365
వసుదేవుఁ డర్జునునకు యాదవనాశంబు తెఱంగెఱింగించుట.	...	...	365
వసుదేవుఁడు శరీరంబు విడిచి పరమగతికిఁ బోవుట.	...	...	368
అర్జునుఁడు రామకృష్ణుల వెదకుచు వనంబునకుఁ బోవుట	...	...	370
అర్జునుఁడు రామకృష్ణుల కళేబరంబులు చూచి పలవించుట.	...	...	370
అర్జునుఁడు రామకృష్ణులకు నగ్నిసంస్కారంబు సేయుట	...	...	371
ద్వారకానగరంబు సముద్రమున మునింగి పోవుట.	...	...	372
బోయ లర్జును నోర్చి యాదవాంగనల సొమ్ముల నపహరించుట.	...	...	373
అర్జునుఁడు రామకృష్ణులనిర్యాణంబును యాదవస్త్రీలకెఱింగించుట.	...	...	374
రుక్మిణీదేవి మొదలగుకృష్ణభార్య లగ్నిప్రవేశంబు సేయుట.	...	...	375
అర్జునుండు వేదవ్యాసు నొద్దకుఁ బోయి యాదవక్షయంబు చెప్పుట.	...	...	375
వేదవ్యాసుఁ డర్జునునకు హితోపదేశము సేయుట.	...	...	376
మహాప్రస్థానికపర్వము.			
అగ్నిదేవుఁ డర్జునుచేతిగాండీవంబు సముద్రంబున వైపించుట.	...	...	381
ద్రౌపది మొదలగువారు గతప్రాణులై పడుట.	...	...	381
ఇంద్రుఁడు రథంబుఁ గొని ధర్మరాజు నెదురుకొనుట.	...	...	383
ధర్మరాజసురరాజులకుఁ గుక్కురవిషయముగా జరిగినవివాదము.	...	...	384
సారమేయరూపంబున వచ్చినధర్ముఁడు ధర్మరాజునకుఁ బ్రత్యక్షం బగుట.		...	385
స్వర్గారోహణపర్వము.			
ధర్మజుఁడు దుర్యోధనుంజూచి యసూయాయుతుండైన నారదుఁ డతనిం దేర్చుట.		...	389
ధర్మజుఁడు దేవమునులను గర్ణాదిస్వజనులఁ జూప వేఁడుకొనుట.	...	...	389

విషయసూచిక.

విషయము.			పుట.
ధర్మరాజు నరకముననున్న యన్నదమ్ముల నెఱింగి పరితపించుట.	...	...	391
ఇంద్రుఁడు నరకంబుకడ నున్నధర్మజునొద్దకు వచ్చి యతని సంభావించుట.		...	391
యముఁడు ధర్మరాజు నుచితవచనంబుల సంభాషించుట.	...	...	394
ధర్మజుఁ డాకాశగంగావగాహంబుఁ జేసి దేవభావంబు నొందుట	...	...	394
ఇంద్రుండు ధర్మజునకు దేవత్వంబు నొందినస్వజనంబులఁ జూపి చెప్పుట.		...	395
ఫలశ్రుతి.	...	...	399

శ్రీ

శ్రీగణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, ప్రథమాశ్వాసము.

మత్కటాక్షరోచి
స్తోమసముల్లాసవిహితసుస్థిరలక్ష్మీ
భూమానందితభక్త
వ్యామోహవిదూరయుక్త హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దివ్యజ్ఞానదేదీప్యమానుం
డైన దేవవ్రతుండు వివరింప వివిధంబు లగుధర్మంబు లాకర్ణించి యజాతశత్రుం
డతనికి [1]సభక్తికప్రణామం బాచరించి వినయవిశేషవిభూషితుం డై. 2

సీ. అనఘ నా దగుచిత్తమునకు శమంబు గా, వించుట కై నీవు వివిధవిశద
భంగులఁ బరమకృపానిరతుండ వై, సకలధర్మోపదేశములుఁ జేసి
తిమ్మెయిఁ జెప్పఁగా [2]వించుక యేనియు, శమము లే కున్నది సలముకొని య
నేకబంధుల వధియించితి నది యొక్కతలయు నీ కలిగినదారుణత్వ

ఆ. మొక్కతలయు నై నయుగ్రకర్మంబులు, చిత్తవృత్తిఁ దగిలి యుత్తలంబుఁ
జేయ శాంతి యెట్లు సిద్ధించు మునిమాన, నీయ యింక నేమి సేయువాఁడ. 3

వ. దుర్యోధనుం డతిలోభంబున నాతోఁ బంచి కుడువ నొడంబడండ యేనును
నాగ్రహంబున నతనికి రాజ్యం బిచ్చి తొలంగి నిలువను మాయిద్దఱకతంబున
నింత పుట్టెం బశ్చాత్తాపం బెప్పాటనుం ద్రోపువడ దయ్యెడు. 4

గౌతమీలుబ్ధకసర్పమృత్యుకాలసంవాదము.

చ. అనవుడు భీష్ముఁ డిట్టు లను నాతనితో నకటా వధింపఁగా
మనుజుఁడు గర్త గాఁడు వినుమా యితిహాస మొకండు సెప్పెదన్

1 సభక్తిం బ్రణా. 2 నించుకేని యునాకు, శమము,

మనుజవరేణ్య గౌతమి యనంగ శమాన్విత యొక్క భూసురాం
గన యురగంబుచే సుతుఁడు గాలవశత్వముఁ బొంది యుండఁగన్. 5

చ. వగచుచుఁ జూడ నయ్యురగవల్లభు రజ్జునఁ గట్టి తెచ్చి య
మ్మగువకుఁ జూపి దీనిఁ దల ద్రుంచఁగ నోఁ దెదఁ గోల నొండె రెం
డుగ నెఱకత్తి వ్రేసెదఁ గడుం జెడు గీపొడపాఁపపుర్వు నే
మిగతి వధింతు నంచు నొకమేటికిరాతుఁడు రోషదీప్తుఁడై. 6

క. ఉన్నఁ గని యప్పడఁతి యో, యన్న విడువు భుజగనాథు ననవుడు నతఁ డీ
పిన్నానిప్రాణంబులు, గొన్నది యిది దీనియసులు గొనియెద ననియెన్. 7

వ. అనిన నక్కోమలి యక్కిరాతుం జూచి. 8

క. విధివశమున వచ్చినకీ, డధములు గొనియాడి [1]వ్రేఁగు లై విపులభవాం
బుధి మునుఁగుదురు మునుంగరు,సధర్మ్ము లగునుత్తములు [2]ప్రశాంతిఁ జులుకనై.

వ. అదియునుం గాక. 10

క. ఈపాముఁ జంప బ్రదుకునె, నాపుత్త్రుఁడు విడువు మర్జునక నావుడు వాఁ
డీపేదమాట లెల్లను, గోపవివశుఁడై ననాకుఁ గొలుపవు ముగ్ధా. 11

ఉ. కావున నెట్లుఁ జంపుదున కాని భుజంగముఁ బోవ నీను జూ
నావుడు నింతి యర్జునకనామము నీ కసదాత్తభంగికిం
గా వలదే మహీసురులు గా దనుచొప్పునఁ దత్సహాయులుం
బోవరు గాదె యేల నినుబోఁటికిఁ గ్రూరత నాదుసన్నిధిన్. 12

సీ. హింసకు నోడఁబడ నే నెట్లు ననవుడు, జనబాధకము లైనజంతువులను
జంపినఁ బాపంబు సమకూర దని పల్కె, బోయ నట్టినరిపుఁ బొరిగొనంగ
వల దని చెప్పె నవ్వనిత వాఁ డహిఁ దెగఁ, జూచి జనంబులఁ గాచు టఱిదె
వృత్త్రుఁ జంపఁడె దేవవిభుఁడు యజ్ఞధ్వంస,నము సేయఁడే ఫాలనయనుఁ డట్ల
తే. కావె ధర్మ్మువు హింసలు నీవు దీని,కియ్యకొను మని తఱిమె న ట్లంత దఱిమి
నను దయావతి వైనయన్నాతి పాప,మునకుఁ జొరనచ్చె బోయ కిట్లనియెఁ బాము.

క. ఏ నేమితప్పు సేసితిఁ, గానవు నెఱి నీవు లెస్సగా మృత్యుపరా
ధీనత బాలునిఁ గఱచితిఁ, గాని వినుము లేవు రోషకామాదు లెదన్. 14

వ. అనుటయు నతండు. 15

క. విను మృత్యువునకుఁ దగుసా,ధనమ వగుటఁ జేసి నిన్ను దండింపంగాఁ
జను ననవుడుఁ గుమ్మరికో,లను సాగెం బోలితిం దలఁచి చూడు మెఱన్. 16

వ. ఈక్రియ నావశం బగునే యని పల్కినం బామున కర్జునకుం డి ట్లనియె. 17

తే. ఏయువాఁడుండ న మ్మేమిసేయు ననక, యోపి తత్ఖండనము సేఁత పాప మంత్రె
యెవ్వరేఁ బంపఁ గఱతు గా కేమి క్రూరు,నిన్ను గీటడఁగించిన నింద రాదు. 18

---

1 వెడఁగు లై. 2 ప్రశాంతిం జులుకన్.

తే. అదియుఁ గాక విశేషించి యరయ బుద్ధి, గలుగునట్టిసాధనములు గారె మీరు
మృత్యువున కట్లు గావున మెలఁగ మిడుక, నీక పోరిగొన వలయు మిమ్మెల్లభంగి.

వ. అనిన విని బోయకు భుజగం బి ట్లనియె. 20

తే. బుద్ధి గల్గుసాధనముల పో హవిస్సు, లరసి వేల్తురు ఋత్విజు లాఫలంబు
గాంచు నధ్వరకర్తయ కాక వారి, కేమియని యనఁగా మృత్యు వేఁగుదెంచె. 21

క. చనుదెంచి పామునకు ని, ట్లను నిను నేఁ గోరి పనిచి నట్టుల నన్నుం
బనిచెం గాలుం డీచా, వున కీవును నేను హేతువులు గా మనఘా. 22

క. ఇనశశిపావకభూమిగ, గనజలపవనాదివస్తుగతు లెల్లను గా
లునియఱచేతి వనిఁ ద, క్కినపని సెప్పంగ నేటికిని భుజగేంద్రా. 23

క. విను మిట్లగు శేర్పున నెఱిఁ, గిన నాపై నిడుదు వెట్లు కిల్బిషముం గా
లునిచెయిది యన్ను దూఱిన, నిను దూఱుట యుఱదె నాదునిర్మాణమునన్. 24

ఆ. అనిన భుజగ మిట్టు లను నీవలన నేను, గుణము సెప్ప దోషగణన సేయ
నన్నుఁ బనిచె నంటి నామీఁదిదోషంబుఁ, బాపికొనుట నాకుఁ బాడి గాదె. 25

క. విను మఱి కాలుని దననై, నను దోషముకలిమి లేమి నా కాడంగాఁ
బని యేమి దోషగతిచిం,తనభాషణములకు నేను దగుదునె యనఘా. 26

వ. అని పలిక పాము బోయమొగంబు సూచి. 27

క. వింటె మృత్యువుమాటలు, గంటె నామీఁదఁ దప్పు గలిగించెద వి
ట్లంటం గట్టం గగునే, యంటకు నగి బోయ యిట్లు లనియె నరేంద్రా. 28

క. నీవును మృత్యువుఁ బాపన, మా వేశితనుతుల రోఱగ నాడినయంతం
బోవునె మీపై దోషము, లే వెఱతునె యిట్లు లనినయింతన మీకున్. 29

వ. అనిన మృత్యువునుం బాముును. 30

క. ఘనుఁ డగుకాలునివశమునఁ, జనియెడుమా కెఱయ దోషసంగతి గలదే
యనునెడఁ గాలుం డచటకుఁ, జనుదెంచెం బ్రీతి ధర్మసంశయ ముడుపన్. 31

వ. చనుదెంచి యయ్యిరువురు నాలోకించి. 32

క. పామును మృత్యువు నేనును, గా మీదారకునిమృతికిఁ గారణ మీతం
డేమేఁ గర్మముఁ జేసెం, దాఁ మృతిఁ బొందించె నదియ తలకొని యితనిన్. 33

క. వినుకర్మం బొనరించును, జననము మరణంబు నడియ సౌఖ్యము దుఃఖం
బును గావించుం దనచే, సినదానిం బడక పోవ శివునకు వశమే. 34

వ. అని చెప్పి. 35

క. కావున నిందలు నుడుగుం, డీవాదం బనుడు బోయ క ట్లను ధరణీ
దేవాంగన దన యెఱుకయు, దేవాలాపములు నొక్క తెరువై యున్నన్. 36

ఆ. ఇట్టివనటఁ బొందు నట్టిపాపము సేసి, వనిత లిట్ల యగుదు రనఘ యివ్వి

ధంబుమరణ మొుందఁ దగుకిల్బిషంబున, బాలు రిట్ల [1]పోదు రేల కలఁగ. 37

వ. అని వెండియు. 38

క. సకలజనంబులుఁ గర్మము, నకు ననుగుణ మైన తెరువునం బోదురు దీ
నికి రోషవిషాదము లే,టికి విడువుము పాము సంఘటింపుము శమమున్. 39

క. అన విని తెలిసి విడిచె న,ర్జునకుఁడు భుజగము నపాస్తరోషుం డగుచుం
జని రెలమిఁ బొందె కాలుం, డును మృత్యువుఁ గావునను విడువు మీా వడలున్.

తే. కారు దుర్యోధనుఁడు నీవుఁగారణములు, బాంధవులరణమరణసంప్రాప్తి కనఘ
వారు దమతమకర్మముల్ గారణములు, గాఁగ నిట్లయి రేల శోకంబు నీకు. 41

వ. గౌతమీలుబ్ధకభుజంగమృత్యుకాలసంవాదం బనునియ్యితిహాసంబుతాత్పర్యంబు
మనంబునం బట్టుకొలిపి యీాపుట్టినకలంకం దొలంగ జడిసి శమంబున సుఖివి
గ మ్మనినం గాంతేయాగ్రజుండు సంతసిల్లి శాంతనవునితో ని ట్లనియె. 42

అగ్నిదేవుఁడు సుదర్శన యనుకన్యకను వివాహంబు సేసికొనుట.

చ. అనఘ గృహస్థధర్మమునయందుఁ జరించి నరుండు మృత్యుసం
జనితభయంబు వాపికొనఁ జాలునొ చాలఁడొ యన్న నాసరి
త్తనయుఁడు దానికిం దగువిధంబు దిరం బగు నేనిఁ జాలు న
య్యను వొడఁగూడునట్టియితిహాసము విన్ము నరేంద్ర చెప్పెదన్. 43

మ. మనువంశంబునఁ బుట్టి సర్వజనతామందార మై నేల యె
ల్లను బాలించి జగత్త్రయీప్రణుతలీలం బొల్చె దుర్యోధనుం
డనురాజన్యవిభుఁ డొప్పు నర్మదకుఁ గామావేశముం జేసినక్
వనితారూపము దాల్చి పొందె నతనిక్ వైదగ్ధ్యహృద్యంబుగన్. 44

క. ఆరమణికి నతనికిఁ గ,న్యారత్నం బుద్భవించె నమరపురంధ్రీ
శ్రీరామణీయకము ని,స్సారం బగునట్లు గాఁగ జగతీనాథా. 45

క. విను దానికిఁ బేరు సుద,ర్శన యన్నరనాయకుండు సంప్రీతిమెయిం
బెనిచి తనయగ్నిహోత్రం,బునపరిచర్యలకుఁ బనిచె [2]బుజ్జవములతోన్. 46

వ. పనిచిన నప్పొలంతి యప్పనులవెంట మెలంగు చుండె నట్టియెడ. 47

సీ. అర్చించునప్పు డయ్యంగనకెంగేలి, జిగిసొంపు చిత్తంబు దిగిచికొనఁగ
నరసి కన్గొనునప్పు డయ్యింతికనుఁగవ,పొలపంబు రాగంబు వొదలఁ జేయ
నన్యులఁ బనిఁ బంచునప్పు డమ్ముద్దియ,పలుకులతీపు గోర్కులఁ [3]గెరల్ప
నల్లన యీాఁ డెడునప్పు డక్కొమ్మవా,తెఱతావి ధైర్యంబుఁ ద్రిప్పుకొలుప

1 యగుదు. 2 బుజ్జవమొప్పక్. 3 దెరల్ప.

తే. మరుఁడు దోడ్తోడఁ దేఁకువమాలి కదిసి,తూపుగముల గ్రొవ్వాఁడిమిసూపనంత
కంత కగ్గల మగువలవంతఁ దూల,పోయెఁ బావకుఁ డేమి సెప్పుదు నరేంద్ర. 48

వ. ఇట్లు మదనాగ్ని నుదిలకొని యగ్నిదేవుం డక్కాంతతో నేకాంతంబున నిట్లనియె.

సీ. చిగురుటాకుల గాసిసేయునీయడుగుల,చెలువంబు సూడ్కులఁ జేర్చికొనియె
మారేడుపండులగారాము సెఱచునీ, యెలచన్నుఁగవ వేడుకలఁ బొనర్చె
నునుఁదీవఁ జిరికిఁ గొనననీమైఁదీవ, మురిపంబు డెందంబు మరులుకొలిపె
నెఱసందురుని సిగ్గువఱుపంగఁ జాలునీ, నెమ్మోము దాలిమి వమ్ము సేసె

తే. నాతి నీకునై పెక్కుబన్నములు వడిసి, సంగజునిచేత వల్లభ వగుము నాకు
నావుడును సిగ్గుగదిరి యాననము వాంచి,యలఁతియెలుఁగున నిట్లనునాలతాంగి.

క. కులకన్యకలకు వేడుకఁ, [1]దలవిచ్చులఁ బరులతో డిగగుమాటలకుం
దలకొనఁ దగునే గురుజనములకా కర్తెఱుఁగువారు పురుషార్థనిధీ. 51

వ. అనిన విని హుతవహుం డట్ల కాక యనియె నాసమయంబున. 52

ఉ. ఆనరనాయకుం డొకమహాధ్వర మెంతయు వేడ్కఁ జేయఁగాఁ
బూని మహీసురావలికిఁ బూజ లొనర్పఁగఁ దాను బ్రాహ్మణుం
డై నయ మారఁగా ననలుఁ డాతనిపాలికి వచ్చి నాకు నీ
వే నృప నీదుపుత్త్రిఁ గృప యేర్పడ దానము గాఁగ నావుడున్. 53

వ. అవ్విభుండు. 54

తే. అన్యవర్ణుండు దీనుఁ డీయనకు నెట్లు
గూఁతు నీవచ్చు నని మదిఁ గుత్సపుట్టి
యూఁడ ప్రార్థన మఫల మై యేఁగి యజ్ఞ
సమయమున నగ్ని దనమూర్తి సంహరించె. 55

క. కని యజ్ఞపతి బుత్విజు, లును దానును నెఱఁగుపడి విలోపము వాటి
ల్లెనొకో కర్మగతుల నని, మనమున నూహించి భస్మమంత్రముఖుఁడై. 56

వ. పావకునిం బ్రస్తుతించు చుండ నద్దేవుం డాభూదేవతలకు నల్లన తనతెఱం గెఱిం
గించిన. 57

తే. వార లానృపుతోఁ జెప్ప [2]గారవంబు,సంతసముఁ దలకొనఁగ నయ్యింతిఁ బెండ్లి
సేసె విప్రకుమారుఁడై చెన్ను మెఱసి, యగ్నివరియించె నచ్చెరు వంద జనులు.

వ. ఇట్లు సుదర్శనావివాహోత్సవం బనుభవించి విభావసుండు విభాప్రభాసమానుం
డగుచు హుతంబులు పరిగ్రహింప దుర్యోధనుయాగంబును సుప్రయోగం బై
చెల్లెఁ బదంపడి. 59

క. అనలునకు సుదర్శనకును, జనియించె సుదాత్తగుణవిశాలుండు సుద
ర్శననామధేయుఁ డానృపుఁ, డనూనధర్మమునఁ దాల్చె నవనీభరమున్. 60

---

1 దలవిచ్చిన వరుల. 2 గారవమున, సంతసంబును దలకొల్పి యింతిఁ.

వ. ఆసమయంబున. 61

ఆ. [1]అతని కోఘవంతుఁ డనువాఁడు జనియించె, నుదితయశుఁడు వానికోఘరథుఁడు
నోఘవతియు ననఁగ నుదయించి రయ్యోఘ,వతికి నావిభుండు వరుని నరసి. 62

వ. ఒరుల మెచ్చక. 63

క. ఆలేమ సుదర్శనునకు, నాలిం గా నిచ్చె నద్దహనసంభవుఁడుర్
లోలతఁ గైకొని పరిణయ,కేలి నడపి విమలబుద్ధిఁ గృతనిశ్చయుఁడై. 64

వ. గృహస్థధర్మానుష్ఠానంబునన మృత్యువు జయింతు నని ప్రతిజ్ఞ సేసి యోఘవతి
యునుం దానును గురుక్షేత్రంబునకుం జని యందు రమణీయప్రదేశంబున
విశాల యగుపర్ణశాలఁ గావించుకొని యుండె నట్టియెడ నయ్యెలనాగతో నతం
డి ట్లనియె. 65

తే. అతిథిఁ బూజించువేడ్క నా కగ్గలంబు, వెలఁది నీవును ననుకూలవృత్తిఁ దాల్చి
సొలయ కప్పని నడపఁగావలయుఁ బూని, యే నిచట నున్నయప్పుడు లేనియపుడు.

క. అతిథిజనులు దమతమవాం,ఛితము లనుభవించునట్లు సేయఁ గనినం
గృతకృత్యతఁ బొందరె గృహ,పతియును గృహిణియును [2]ధర్మభారమువలనన్.

క. అతిథి నినుఁ గోరెనేనియు,మతిఁ గింకిరిపడక యోల మానక నీ
వతనికిఁ బ్రియంబు సల్పుము, పతికిం బతివనుపు సేయఁ జను నెల్లదియున్. 68

సుదర్శనునింటికి ధర్మదేవత యతిథియై వచ్చుట.

క. అని యూఁది చెప్పి యొకనాఁ, డనఘ యతం డిధ్మములకు నటవీస్థలికిం
జనినయెడ నతిథి యొక్కఁడు, సనుదెంచిన నాసనాదిసంభావనలన్. 69

క. అతివినయంబున సమ్మా,నితుఁ జేయఁగ నాలతాంగి నెమ్మోమునఁ జూ
పతఁడు నిలిపి కామాతురుఁ, మతి నైతిం బ్రియ మొనర్పు మానిని నాకున్. 70

వ. గృహస్థధర్మప్రకారంబు నీ యెఱుంగనియదియె యని పలికిన నప్పరమపతివ్రత
వేఱొండుదెఱంగుల నభ్యర్థనీయంబు లయినవస్తువు లుపన్యసించిన నతం డవి
యెవ్వియు నొల్ల ననుటయు. 71

క. సతి దనపతివచనంబులు, మతిఁ జొనుపుం దెంపు మాను మాన వెఱచు న
య్యతిథిపనుపు సేయక త్రప్పుచుతలం పలవఱుచుఁ జేయఁ జూచుం దలరున్. 72

తే. ఇట్టు లురియాడుచిత్తంబు నెట్టకేని, నాఁడు చెప్పినధర్మంబునకుఁ జొరంగి
నూలుకొల్పి నిర్ణయమునఁ గీలుకొన్న,లజ్జ త్రెంగుచుంబోలె వ్రాలంగ మోము.

క. తెలివ యొకఁ బాటుమాటం, బలివోయినకొంకుతోడ బ్రహ్మాణుఁ గొని త
స్మలుఁ గగు నెడకు నరిగెన, త్తఱి వచ్చె సుదర్శనుండు ధరణీనాథా. 74

ఆ. వచ్చి పర్ణశాలవాకట నిల్చి య,త్తన్విఁ బిల్చె నత్తఱి దాని నల్ల
నూరకుండు మనియె నువిదయు భూసుర,శాపభీతి నెలుఁగు సూపకుండె. 75

---

1 అధిపుఁడోఘ. 2 గర్మభావమువలనన్.

సీ. పేర్కొని పలుమాఱుఁ బిలిచి యో యనుట లే,కున్న నయ్యింటిలోఁ గన్నువఱపి
వల్లభఁ గానక వహ్నితనూజుండు, దలఁకొంది ప్రేముడిపలుకు వలుక
నతని నుద్దేశించి యతిథి నా కాతిథ్య, మొనరించుచున్నది వనిత నీవు
గృహధర్మవిదుఁడవు కినియకు మయ్య న,స్మనుఁడు నప్పరమపుణ్యాత్మకుండు
తే. నీదుకతమున నేను సమ్మోదమగ్న
మానసుండ నైతి నతిథులు మహితపూజ
నములు గాంచెనగృహములు విమలతరము
లండ్రు బుధు లింత యెఱుఁగుదు రట్ల నడతు. 76

వ. అని పలికి వెండియు. 77

ఉ. నానటసంబుట్టుల మనంబును దీనికి సాక్షు లుర్వియుం
బావకుఁడుజలంబును నభంబును వాయువుఁ జంద్రసూర్యులున్
నావుడు మ్రోసె నాకసమునన్ విశదంబుగ దివ్యవాణి సం
భావితుఁ డీతఁ డీవిభుని పల్కు నిజం బని కౌరవేశ్వరా. 78

ఆ. అప్పు డతిథి ప్రీతి నతనిసన్నిధి కేఁగు,దెంచి దుర్నిరీక్ష్య తేజ మడరఁ
దనదుమూర్తి యధికతరసమున్నతిఁ గాలు,పెసఁగ నిల్చి యతని కిట్టు లనియె. 79

సీ. ధర్మదేవత నేను దగ నీదుచిత్తంబు, నారయ వచ్చితి ననఘ నీవు
నిశ్చలవ్రతుఁడవు నీప్రతిజ్ఞకు హాని, గలిగెడు దెఱఁగూడఁ దలఁచి తిరుగు
వెనువెంట మృత్యువు విను జయించితి దాని, గామక్రోధాదివికారసహిత
ముగ నంతరంగంబు ముగ్గు గెల్చి భవ, త్పత్నియుఁ బవిత్ర యస్ఖలితచరిత
ఆ. యెల్లలోకముల నీకు నూర్ధ్వలోకములకు, నరుగ వచ్చు నెప్పు డరుగుతలఁపు
దోఁచె నప్పు[1]డిదియుఁ దోడిద నైయె ప్రీతి, నరుగుదెంచు ననియెఁ గురువరేణ్య.

వ. అని వెండియు. 81

చ. నరవర పొల్చు నోఘవతి నా నదియై జనపావనాకృతిం
బరిమితపంబులోనిసగపాలను నియ్యమ యున్నసామున
న్నెరవునఁ దొంటిమై నిలిచి నీకుఁ దగం బరిచర్య సేయు ని
చ్చరితము మీకు నిర్మలయశంబు నొసప్పుట కే నొనర్చితిన్. 82

వ. అని చెప్పి ధర్ముండుఘనకోహయసహస్రంబు పూనినమానసీయరథంబునం జనియె
నోఘవతి యద్దేవునిచెప్పినట్ల నర్తిల్లె సుదర్శనుండు బరమసంతోషభరితుం
డయ్యెఁ బాండవాగ్రజా సీమదంబున నెక్కొలుపు మిక్కుధయభిప్రాయంబు. 83

ఆ. అతిథిపూజఁ గెచిఁ ట్లొధస్మవు గృహస్థులకు నొండు లేమి దెలుపు చున్న
యది సను తరక్కిల్బిషాపహ మీయితి,హాస మిచ్చు నెల్లయభిమతములు. 84

క. అనినఁ బితామహునితో న, జ్జనపతి బ్రాహ్మణ్య మవులజాతులు మూఁటన్

---

1 డింతితోడిద నై.

జనియించినవానికి దొరకొనునొకొ యతివిమలకర్మగుణయోగమునన్. 85

వ. అని యడిగిన నతం డతని కి ట్లనియె. 86

తే. బ్రాహ్మణత్వంబు గడు దుర్లభం బనేక, జన్మములఁ బొంది తిరుగంగ సంభవించి
నపుడు గనునది యున్నతమైనయప్పదంబు విను మెఱిఁగించెదదాని తెఱఁగు. 87

ఇంద్రమతంగసంవాదం బనునితిహాసప్రకారము.

వ. అది యింద్రమతంగసంవాదం బనునితిహాసం బాకర్ణించిన నెఱుంగనగుం గావున నక్కథ యుపన్యసించెద నొక్కవిప్రునికొడుకు మతంగుం డనువాఁడు యజ్ఞార్థంబైనపనికిం దండ్రి పనుపునం బోయి. 88

క. మనమునఁ బెలుచన యొకగాడిదకొదమం గోల గొని యడిచె నడిచిన నా
వ్వాదవి తనతల్లిఁ జేరఁగ, నది సని న న్నీతఁ డడిచె నని చెప్పుటయున్. 89

వ. ఆగార్దభి దనకొదమతో వీఁడు చండాలుండు ప్రచండస్వభావుండు గా కుండునే యనినం బూర్వజన్మకర్మవిశేషంబునం దిర్యగ్జాతిభాషావిదుం డగుట నవ్విప్రపుత్త్రుం డప్పలుకులు విని యిది దూషణభాషణంబు గాదు నిరూపణాలాపంబై యున్నది యట్లు గావున మాలతనంబు గలుగ నేర్చు నని నిశ్చయించి యగ్గాడిదకడకుం బోయి. 90

క. తనకుం జండాలత వచ్చినకారణ మడిగి దానిచేతం గంద
ర్పునిచెయిది మంగలికి నిజ, జననికిఁ బొం దగుట విని విషాదముతోడన్. 91

వ. తనపోయెడుపనికిం బోవక మరలి సదనంబునకుం జని జనకుని కత్తెఱం గెల్ల నెఱింగించి యతనితో శూద్రబీజంబున బ్రాహ్మణియందు జన్మించినవాఁడు చండాలుం డగుటకు సందియం బేమి గార్దభి శాపజాత గా నోపు నది యున్నరూప పలికె బ్రాహ్మణ్యంబు దపంబున సంపాదించెదం గాక యని పల్కి వీడ్కొని వనంబునకుం బోయి. 92

క. పరమతప మాచరింపఁగ, సురపతి వొడచూపి యడుగు సువ్రత నీకుఁ
వర మిచ్చెద ననిన ధరా,మరత్వ మి మ్మనియె నతఁడు మది ముద మొదవన్. 93

చ. అనవుడు బ్రాహ్మణత్వముమహత్త్వ మెఱుంగవ యన్యజాతి కం
దు నె యది యొందు వేఁడు మదిదోఁచిన మే లనియొఁ బలారి వాఁ
డనితరసాధ్య మైనతప మస్ఖలితంబుగఁ జేయు చుండెదం
జనుము మహాత్మ నీ వనిన సస్మితుఁ డై యతఁ డేఁగె నేఁగినన్. 94

వ. మతంగుం డేకపాదంబున నూఱేండ్లు తపంబు సేసిన నింద్రుండు గ్రమ్మఱ వచ్చి.

తే. ఏను వల దని చెప్పిన మాన వెట్లు, పరమదుర్లభపద మాసపడి కరంబు
మేలితప మాచరించె చండాలుఁ డిట్టి,దాన నశియించు నిది నీకుఁ దగదు విడువు.

వ. విను మిత్తెఱంగుతపంబునకుఁ బదిమడుంగులు సేసి చండాలుండు శూద్రుం డగు నూఱుమడుంగు లనుష్ఠించి శూద్రుండు వైశ్యుం డగు వేయిమడుంగు లాచ

రించి వైశ్యుండు క్షత్రియుండగు నప్పుణ్యాచరణంబునకుఁ బదివేలుమడుంగులు నిర్వర్తించి క్షత్రియుండు దుర్బ్రాహ్మణుం డగు నానియమంబునకు లక్షమడుంగులు సల్పి శమదమసత్యాహింసల సమాత్సర్యంబున నార్యబ్రాహ్మణహృదయంబులు సదయంబులు గావించి దుర్బ్రాహ్మణుండు సద్బ్రాహ్మణుం డగు నిట్లు బ్రాహ్మణ్యం బలఁతులం బడయ వచ్చునే పడసియు నది సెడకుండ నడప శక్యం బగునే యనేకజన్మంబుల నొకప్పుడు [1]బ్రాహ్మణజన్మంబు నొందియుం గొందఱు ధనవాంఛావిషయలౌల్యాదులం దదాచారంబు దిగ విడిచి చెడుదు రిట్టిమహాపదంబు గోరి నిన్ను నీవ యేల వినాశంబు నొందించుకొనియెద వీతపోనిష్ఠ సాలించి తగునది యొక్కవరంబు వేఁడు మనియె ననిన వాఁ డూర కున్న నాఖండలుం డరిగె వెండియు. 97

క. అంగుష్ఠ మొకటి మోపి మతంగుఁడు నూఱేండ్లు సేసెఁ దపము నియతిమై
[2]సంగముతో లస్థులతో, సంగతముగఁ దోఁప వెక్కసముగా నరముల్. 98

ఆ. ఇట్లు సేసి శక్తి యెల్లను గడచన్న, నతఁడు నేల వ్రాలె నతిరయమున
నచ్చి యమరఁ బట్టె వాసవుఁ డక్కట, నీకుఁ జెప్పనయ్య నెమ్మి నేను. 99

వ. క్షత్రియాదులచేతనుం బట్టు వడనిబ్రాహ్మణశార్దూలంబుతోడిమేలంబు దక్కుము నీకు నొక్కవరం బిచ్చెదం గైకొను మని పల్కుటయు నతం డొడఁబడినం బరమాదరంబున. 100

ఆ. చందదేవుఁ డనఁ బ్రశస్తి వహించి సుస్త్రీలు పూజనంబు సేయఁ గామ
రూపధారి వై నిరూపింప విహగభా, వంబు గల్గి ప్రమదవర్తి వగుము. 101

క. అని వర మిచ్చి మహేంద్రుఁడు, సనియె ననిన విని యజాతశత్రుఁడు గాంగే
యునితో బ్రాహ్మణ్యము పెఱ, జనులకుఁ బొందంగ నిట్లశక్యం బేనిన్. 102

విశ్వామిత్రునకు బ్రాహ్మణ్యంబు గలిగినతెఱంగు.

వ. విశ్వామిత్రుం డెట్లు వొందె నత్తెఱం గెఱింగింపవే యని యడిగిన నన్నరదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 103

సీ. జాహ్నవీదేవికి జనకుఁడై వెలసిన, జహ్నునికులమున సంభవించె
గాధి నాఁ బ్రకటభూకాంతుఁ డాతనిపుత్త్రి, యగుసత్యవతిఁ దన కాలిఁ గాఁగ
నిమ్మని యర్థించె నమ్మహీశ్వరు ఋచీ, కుం డనుముని భృగుకులవరేణ్యుఁ
డతని కీ నొల్ల కప్పతి దనకూఁతున, కుంకువగాఁ జెప్పె నొక్కకర్ణ

తే. మసితమై తెలుపారెడు హరులువేయి, మానినయె భార్గవుఁడు దేరఁ బూని వరుణుఁ
గానఁ జని యవ్విధముఘోటకముల వేఁడె,నాతఁ డిచ్చుట కొడఁబడియతనితోడ.

క. నీవలసినప్పు డట్టిహ, యావలి ప్రభవించు నెచటనైన నవుడుర్
దీవించి యరిగి యమ్ముని, దేవతటినియుత్తరంపుఁదీరమునఁ దగన్. 105

వ. నియతుం డై తలంచినతత్క్షణంబ గాధి సెప్పినచందం బగుగుఱ్ఱంబులు వేయునుం

[1] బ్రాహ్మణ్యంబు నొందియు. [2] నంగములో నస్థులతో.

ఋషమిం బొడమి పొలిచి నిలిచె దానం గన్యాకుబ్జంబున కనతిదూరం బగు
తత్ప్రదేశం బశ్వతీర్థం బనం బరఁగె నమ్మునికుమారుం డత్తురంగంబుల నిచ్చిన
నచ్చెరువును సంతోషంబును శాపభయంబును ముప్పిరిగొనం దన పుత్త్రికి నుంకు
వగా నియ్యకొని. 106

తే. గాధి యమ్మునిపుత్త్రు శీఘ్రమునఁ బెండ్లి, సేసె నిట్లు.వరించి ఋచీకుఁ డధిక
సమ్మదమున గృహస్థధర్మ్ము నడపుచుండి సంతానకాంక్ష నయ్యువిదతోడ.107

వ. నీకుం బుత్త్రోత్పత్తి గావింపం జాలుచరువు సంపాదించెద ననియెఁ దొల్లి దాని
తల్లి దనయల్లునిమహానుభావం బెఱుంగుటం జేసి యాసత్యవతితో నాకుం దన
యుందు గలుగఁ దయ సేయునట్లుగాఁ బుణ్యకర్త యగునీభర్తం బ్రార్థింపు
మనినయది గావున నమ్మాట యమ్ముద్దియ యతనికిం జెప్పిన నప్పరమధర్మపరుండు.

తే. రెండుచరువు లొనర్చి యొక్కండు బ్రాహ్మ
ణత్వ మత్యుజ్జ్వలముగ నొనర్చ నొకటి
రాజభావంబు నధికతీవ్రముగఁ జేయఁ
జాలునట్లుగ నిజతపశ్శక్తిఁ జేసె. 109

వ. ఇట్లు గావించి యారెంటిని సత్యవతికిం జూపి తత్ప్రభావంబు వేఱు వేఱ యుపన్య
సించి క్షాత్త్రం బయినచరువు మీతల్లి కిచ్చి [1]బ్రాహ్మం బయినదాని నీవు పుచ్చి
కొనుము ఋతుకాలంబున నీతల్లి యశ్వత్థంబును నీ వుదుంబరంబును నాలింగ
నంబు సేసి భక్తితో మీమీచరువు లుపయోగించునది యని నియోగించె
[2]వారియుపయోగంబుసమయంబున విధివశంబునం జేసి. 110

క. చరువులు నమ్ముని చెప్పిన,తరువులు వీడ్వడియె సుతకుఁ దల్లికి న ట్ల
య్యిరువురు నుపయోగింపఁగఁ, గరువులు దత్తత్ప్రకారకలితము లయ్యెన్.111

వ. దివ్యబోధమహనీయుండు గావున. 112

ఆ. చ్యవననందనుండు సత్యవతీగర్భ, భంగి సూచి యకట బ్రాహ్మణుండు
గాఁడు తరుణి నీదుకడుపులోపలిబిడ్డ, క్రూరుఁ డైనరాచకొడుకు గాని. 113

వ. అని పల్కి చరుతరువ్యత్యాసంబున నట్లగుట దేటపడం జెప్పిన నబ్బోటి య
త్యంతవిషాదవేదనాదూయమానమానస యై. 114

క. నీకుం బుట్టెడికొడుకు వి,వేకనిధి బ్రాహ్మణత్వవిరహితుఁ డైనన్
లోకము మెచ్చునె యట్టులు, గా కుండఁగఁ జేయు తపముగౌరవ మొప్పన్.115

తే. నాకు నివ్వర మిమ్మని నమ్ర యగుడు,వీఁడు బ్రాహ్మణుఁ డగుఁ గాకవీనికొడుకు
నందు రాజత్వసంపద యతిశయిల్లు, ననియెఁ గరుణార్ద్రచిత్తుఁ డై యత్తపస్వి.

వ. అట్లమ్ముని యావహించుటకతంబున సత్యవతీపుత్త్రపౌత్త్రు లైనజమదగ్నిపరశు
రాములు క్రమంబున బ్రహ్మక్షత్త్రతేజోవిరాజితు లయిరి గాధిభార్యకు జనియించి
విశ్వామిత్త్రుండు. 117

---

1 బ్రాహ్మణ్యం బయినదాని. 2 వారి,,,గించుసమయంబున.

క. నరనాథుం డై యుండియుఁ, జరుతరగుణసంక్రమమున సద్బ్రాహ్మణతా
స్ఫురణంబు వడసెఁ దపమును, గర మధికం బతనియందుఁ గలిగెఁ గుమారా.

వీతహవ్యుం డనురాజునకు బ్రాహ్మణత్వంబు గలిగినప్రకారము.

వ. అనిన విని ధర్మజుండు వీతహవ్యుం డనురాజు బ్రాహ్మణత్వంబుఁ బడసె నని
విందు న త్తెఱం గెఱింగింపు మనవుడు నతనికి శంతననందనుం డి ట్లనియె మను
సంభవుండై నశర్యాతియన్వయంబున హైహయుం డనునొక్కజనపతి జనియించి
వత్సదేశాధీశుం డయి పాలిచె నాతనికి వీతహవ్యనామంబునుం గలిగి యుండుఁ
దదీయభార్యలు పదుండ్రు వారలు వీరులుం బ్రబలులు నగుపుత్త్రుల నూర్వురఁ
గాంచి రమ్మహారథులు విక్రమకుతూహలంబున. 119

సీ. హర్యశ్వుఁ గాశీశు నాజికిఁ బిలిపించి, యొక్కయుమ్మడి లావు నుక్కుమెఱయఁ
బొడివి చంపిరి వాని పుత్త్రుండు పట్టంబు, గట్టి సుదేవుండు గ్రమ్మఱంగ
నురవడి నరిగి యద్ధరణీశు ననిఁ దెగఁ, జూచి రా హైహయసుతులు గడిమి
నాతనినందనుఁ డగుదివోదాసుండు, రా జైనసమ్మహీరమణుమీఁద

ఆ. నడచి వారు ఘనరణం బొనరించి సైన్యంబుఁ ద్రుంచి రోడి యతఁడు వాఱి
ప్రకటసంయమిని భరద్వాజమునిఁ గని, యధికభక్తి నతని నాశ్రయించి. 120

క. తనకులము వీతహవ్యుని, తనయులచేఁ ద్రుంపఁబడుట దగ నెఱిఁగింపన్
విని యతఁ డోడకు నీ కొక, తనయునిఁ గల్పింతు రిపువిదారణనిపుణున్. 121

వ. అని పుత్త్రకామేష్టి సేసినం బ్రభవించినపుత్త్రుం డప్పుడ పదుమూఁడేండ్ల
ప్రాయంబువాఁ డయ్యెఁ బ్రతర్దననామధేయుం డగునక్కుమారుం డమ్మహాత్ముని
యనుగ్రహంబున వేదంబులు ధనుర్వేదంబును వేగంబ యధిగమించి. 122

చ. ముని కృప నావహింపఁగ సముజ్జ్వలతేజముఁ బొంది ప్రీతిమై
జనకుఁడు యౌవరాజ్యపదసంగతుఁ జేసినఁ బేర్చి యవ్విభుం
డనుమతి సేయ నత్తిచని యాజిముఖంబున వీతహవ్యనం
దనతతి నెల్ల గీటడఁచె దర్ప మెలర్పఁగ నక్రమంబునన్. 123

క. తనయులఁ దెగటార్చి వడిం, దనమీఁదం గవిసినం బ్రతర్దనుశౌర్యం
బున కలికి వీతహవ్యుం, డనయము వెసఁ బాఱె భృగువునాశ్రమమునకున్.

ఆ. పాఱి భీతి దోఁపఁ బల్కు నమ్ముని దన, దైనశిష్యసమితి లోన నునిచె
నతనిఁ గాశిరాజసుతుఁడును వెనువెంటఁ, దగిలి యచట కరిగి తగువిధమున. 125

క. మునిపతికిని వినయము సేసిన నిట రాకకుఁ గతంబు సెప్పు మనిచెె న
జ్జనవంద్యుఁ డక్కుమారుం, డనఘా మధ్యస్థవృత్తి వై విన వలయున్. 126

వ. అని పలికి తమకులంబు వీతహవ్యునికొడుకులచేత నశించినవిధంబును దాను
వారల నందఱ ద్రుంచుటయును వీతహవ్యుం డాహవంబునం దనకు నోడి

పాఱులయును జెప్పి మునీంద్రా యారా జిట వచ్చె నాతనిం బొలియించుటకై
వచ్చితి ననిన నత్తపోధనసత్తముండు. 127

క. విను మిచ్చట నృపకులసం, జనితుఁడు లేఁ డింతయుం బ్రశస్తమహీదే
వనికాయము కనుఁగొను మని, తనశిష్యప్రతతిఁ జూపె దయ చిగురొత్తన్. 128

వ. చూపినం జూచి. 129

ఆ. అతఁడు నగుచు భృగుసియడుఁగుల కెఱఁగి మ, హాత్మ దీన నేఁ గృతార్థవృత్తి
నైతిఁ బగతు నిట్లు జాతికిం బెడఁబాపి, గాసిగాఁగఁ జేయఁ గంటిఁ గాన. 130

క. కలుగునె యమోఘ మగునీ, పలుకున కనృత్తత్వ మేను బనివినియెద న
న్నలఘుకృపఁ జూడు మని తగఁ, బలికిన మునిప్రీతి నానృపతి వీడ్కొలిపెన్. 131

ఆ. వీతహవ్యుఁడును మహాతపస్సందీప్తుఁ, డైనయమ్మునీంద్రు నప్రతర్క్య
భంగి భాషణముల బ్రాహ్మణుఁడై గృత్స, మదసమాఖ్యుఁ గాంచె మహితసుతుని.

వ. తత్పుత్రపౌత్రక్రమంబున సుతేజసుండును వర్చసుండును విహవ్యుండును వితత్యుం
డును సత్యుండును సంతుండును శ్రవసుండును దమసుండును బ్రకాశుండును
వాగింద్రుండును బ్రమతియును రురుండును సముదుండును శునకుండును శౌన
కుండును నన మహాద్విజులు జన్మించి రిట్లు విద్యావార్త్తికశ్రేణివంశం బగుముని
వంశంబునకు మూలం బయి యవ్వీతహవ్యుండు భవ్యమూర్త్తి వడసెఁ బాండవా
గ్రజా యింక నెయ్యది యడిగెద వడుగు మనుటయు నతండు దైవంబును
బౌరుషంబు నను రెంటియందు నెయ్యది యధికంబు సెప్పు మనిన నప్పురుష
వరుండు దొల్లి యిట్ల వసిష్ఠుండు బ్రహ్మ నడిగిన నమ్మహాత్ముం డుపదేశించిన
వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపు మని యిట్లనియె. 133

భీష్ముఁడు ధర్మరాజునకు దైవపౌరుషంబులతెఱం గెఱింగించుట.

క. క్షేత్రంబు పురుషకారము, ధాత్రీశ్వర బీజ మరయ దైవము రెండుం
సూత్రపడఁ గూడెనేనిం, బాత్రం బగుఁ గర్మకరుఁడు ఫలమున కెందున్. 134

క. [1]విను పురుషుఁడు గావింపని, పనులకు దైవ మది యెట్లు ఫల మొసరించుం
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిచ్చుఁ గాక యన్యోన్యఫలముల్. 135

తే. పౌరుషమ్ము దైవంబుతోడ్పాటు లేక, ఫలముఁ బొందంగ నేరదు పార్థివేంద్ర
విత్తు సహకారి గా కున్న రిత్తనేల, వంధ్య మగుఁ గాక తా ఫలవంత మగునె.

తే. మేలు రెండులోకంబుల మేల తెచ్చుఁ, గీడు సేసినఁ దప్పదు కీడ యగుట
గాన పురుషవర్తనమున కానుకూల్య, శీల మగు దైవ మది ఫలసిద్ధిఁ జేయు. 137

క. అనలం బించుక యైనను బ, వనుచే వెలుఁగొందుమాడ్కి వర్ధనముం బొం
దును సత్కర్మాచరణం, బున దైవమునానుకూల్యము గురుప్రవరా. 138

క. నేయి పోలు పఱిన దీవియ, మాయుకరణిఁ [2]గర్మశుద్ధి మలిఁగిన హీన

1 విను పురుషులు గావింపని, పనులను. 2 గర్మసిద్ధి.

త్వాయత్తం బై తానును, మాయును దైవానుకూల్యమహిమ మహీశా. 139

తే. పరశురాముఁడు భృగుఁడును బలియు లోను
గాఁగ మహనీయపురుషులు గర్మసూక్ష్మ
భంగిఁ గలుషితదైవప్రభావితాత్మ
లైరి కర్మంబు దైవంబు నలఁతు లెట్లు. 140

క. విను పౌరుషమును దైవము, నన రెండును గార్యఫలము నందింపఁగ నె
ట్టన కారణములు గావున, జననాయక సదృశములు విచారింపంగన్. 141

వ. అనిన విని ధర్మతనయుండు సత్కర్మంబుల నయ్యైడుఫలంబులు విన వలతు
ననుటయు నక్కురుసత్తమునకు నక్కురుపితామహుం డి ట్లనియె. 142

సీ. అధ్వపరిశ్రాంతుఁ డగువింతవానికి, నన్నం బిడినఫల మట్టి దిట్టి
దనఁ బెద్ద యగ్నిసమారాధనమునకుఁ, బౌరుషశ్రేష్ఠత భవ్యదాన
ములకుఁ దత్తద్వస్తువులమహామహిమలు, మానంబునకుఁ బరిజ్ఞానశక్తి
యతులతపంబున కధికభోగము లహిం, సకు రూపబలచిరైశ్వర్యసిద్ధి

ఆ. బ్రహ్మచర్యమునకుఁ బరమాయు వుపవాస, ములకుఁ జిత్తశుద్ధి ఫలజలంబు
లాహరించి యునికి కాధిరాజ్యము పత్త్ర, భక్షతకు దివంబు ఫలము లధిప. 143

క. శ్రుతిపఠనమునకు నర్థ, ప్రతిబోధంబునకు వరుస ఫలములు సౌఖ్య
స్థితియును సుగతియు సత్య, వ్రతమునకు ఫలంబు ముక్తి వసుధాధీశా. 144

క. ద్రుమముల దళకుసుమఫలో, ద్గమముల క్రియఁ గర్మముల నొదవుఁ దత్ఫలముల్
దమతమతఱిఁ గర్తకు భో, గ్యము లై నియతిని శుభాశుభాకారములన్. 145

వ. అని చెప్పి. 146

చ. వినుము జరానుబంధమున వెంద్రుకతండముఁ బండ్లు వీనులుం
గనుఁగవయుఁ జరం బొరయుఁ గాని యొకప్పుడుఁ దృష్ణ జీర్ణ గా
దనయముఁ బేర్చి ప్రాణముల నప్పక పో వనిరోగ మల్పబు
ద్ధి నరులు ద్రోవ లే రది మదిం జొర నీరు సుఖాస్థ లైబుధుల్. 147

క. పాపంబుఁ బుణ్యమును దృ, ష్ణాపరులకు దుఃఖసౌఖ్యసంపాదు లగుఁ
భూపాల వితృష్ణులు ని, ర్లేపు లగుట వారిఁ బొంద లే వాఫలముల్. 148

వ. అని పల్కినం బాండునందను లందఱుం బ్రహర్షోత్కర్షంబు నొందిరి గంగా
నందనుండు ధర్మనందను నుద్దేశించి యీయర్థజాతంబు మునిప్రణీతం బయి
యధిగతం బైనది నీకు [1]నుపదేశించితి నీ వింక నేమి విన వల తనవుడు నాభూ
వల్లభుండు నిజాశ్రయంబున కాస్పదం బయినపురుషునెడ భక్తజనంబుచరితం
బెట్టిది గావలయు నని యడిగిన నతం డతని కి ట్లనియె. 149

⊰ భీష్ముఁడు ధర్మజున కాశ్రయం బెప్పుడు నపరిత్యాజ్యం బని చెప్పుట. ⊱

క. విను కాశీశ్వరుదేశం, బున నొకలుబ్ధకుఁడు వేఁట వోయినచోటఁ

1 నుపన్యసించితి.

ఘనతరవిషదిగ్ధశరం, బున నేసిన మృగముఁ దప్పి భూజముఁ దాఁకెన్. 150

క. పూవులఁ గాయలఁ బెరిగిన, యావృక్షము శుష్కమయ్యె నవ్విషమున ధా
త్రీవర తదీయకోటర, మావాసము గాఁగ నొకమహాశుక ముండున్. 151

క. అది తరువు విడిచి పోవక, హృదయంబున భక్తిపేర్మి నెండను గాలిన్
బెదరక ధృతిమై నయ్యెడఁ, గదలక యుండె ననుజీవిగౌరవ మెసఁగన్. 152

ఉ. దానియుదాత్తవృత్తము శతక్రతుఁ డాత్మ నెఱింగి వచ్చి బెం
డైనది యిమ్మహీజము మహాతరువుల్ ఫలవృద్ధి నొంది యి
క్కానన ననేకముల్ గలుగఁగా నిటు లేటికి నిందు నిల్వ నో
మానితకీరమా యనియె మానుషభంగికరూప మొప్పఁగన్. 153

వ. అనిన విని యాశుకంబు. 154

చ. అనయముఁ బండు చుండునెడ నాశ్రయ మొప్పిన నిల్చి యెండి పో
యినతఱిఁ బాసి పోక తగ వెట్లు కృతఘ్నత గాదె యివ్విధం
బనిమిషనాథ యన్న నతఁ డచ్చెరు వంది పురాకృతోపసం
జనితవిశేష మీఖగము జానుగ నన్ను నెఱింగె దీనికిన్. 155

వ. మే లొనర్చెదం గాక. 156

క. అని తలఁచి నీదుపలుకులు, విని మెచ్చితి వరము గోరువిహగోత్తమ నీ
వనిన శుకంబు మహీజం, బునకుం బేరెలమి వేఁడె భూపవరేణ్యా. 157

ఆ. అమరవల్లభుండు నమృతసేచనమున, భూజమునకుఁ దొంటిపొల్పుకంటె
మిగుల నెలమి సేసె మేలియాశ్రితు లిట్ల, మనుతు రధిపుఁ గురుకుమారవర్య.

విభులకుం బాటింపవలయువారిని భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పుట.

వ. అనిన నతం డెవ్వరిఁ బాటించుట విభులకు వలయు నని యడిగిన నాభూపతికి
భీష్ముం డి ట్లనియె. 159

సీ. జననాథ వినుఁ దపస్స్వాధ్యాయముఖకర్మ, కరణత నుభయలోకముల వశగ
తములఁ జేయఁగఁ జాలుధాత్రీసురులు మన్న, నకుఁ బాత్రములు పతి నాతి కెట్లు
రాజునకును నట్లు బ్రాహ్మణుఁ డొడయుండు, బ్రాహ్మణుం డనుమాటపావనంబు
హర్షించి శుభముల నలిగి యాపదల నింద్రున కైనఁ జేయు విప్రుండు నృపతి

ఆ. గొడుకుఁబోలె నరయ గురుఁబోలెఁ గొలువంగ, నగ్నిఁబోలె నిష్ఠ నర్చితుఁడుగఁ
జేయ వలయు విప్రుఁ జెప్పెద వేదసం, వాద మేకబుద్ధి నాదరింపు. 160

వ. వేదంబులు దమలోనఁ గోష్ఠి సేయుసమయంబున. 161

సీ. బ్రాహ్మణజాతికిఁ బరిభవం బొనరింప, మున్ను చేసినపుణ్యములు నశించు
జపహోమముఖకర్మసంచయంబున కథ, కతరంబు విప్రముఖమున నిడుట
[1]భూసురార్చన మొకమాసంబు సల్పినఁ, బాపంబు లెల్లను బాసి పోవు

---

1 భూసురారాధనమున నొక్కమాసంబు, పాపంబు

నగ్రవర్ణులఁ గాంచి యాదరింపక యుండు, కంటెను గీ డొండు గలుగ దరయ
తే. నని క్రమంబున ఋగ్వేదమును యజుస్సు, సామము నథర్వణమ్మును సారభూత
భవ్యసంభాషణము సేత దివ్యమునుల, వలన విందుము కౌరవకులపవిత్ర. 162

భీష్ముఁడు ధర్మజునకుఁ బరమ మైనధర్మంబు చెప్పుట.

సీ. అని చెప్పి భీష్ముఁ డమ్మనుజేంద్రుతోఁ బరమశ్రేష్ఠ మైనధర్మంబుఁ దెలియ
వినుమని పల్కి యిట్లను మద్రనాథుండు, సత్యవతీపుత్రుచరణములకు
నెఱఁగి కేలు మొగిడ్చి యెద్దాని నెఱుఁగుట, యెఱుకల కెల్లను నెక్కు డని స
భక్తికసమ్మతిఁ బ్రార్థించి యడిగిన, నమ్మహాముని దయ నతనిఁ జూచి
ఆ. విష్ణు నెఱుఁగు టధికవిమలబోధము యజ్ఞ, మూర్తి యజ్ఞకర్తృమూర్తి యజ్ఞ
కలనమూర్తి యజ్ఞఫలమూర్తి విష్ణుఁ డ, తండు కృష్ణుఁ డమలతరచరిత్ర. 163
వ. అని పల్కి యమ్మహాత్ముండు వెండియు శల్యున కిట్లనుఁ గృష్ణుండు విను చుండఁ గొందఱు బ్రాహ్మణు లతని నుపలక్షించి నాతో నిబ్బాలుండు యాదవుం డై నవసుదేవునకుఁ గంసానుజ యైనదేవకియందు జన్మించినవాఁ డితని నీవు క్రతుపురుషుం డని కొనియాడుటకుఁ గతం బేమి యని యడిగిన నన్నారాయణుండు నగుచు నన్నుఁ గన్గొని వీరల ప్రశ్నంబునకు నుత్తరంబు దగ నిత్తుగాక యనిన నద్దేవునకుం బ్రణమిల్లి యే ని ట్లంటి. 164
ఆ. వేదమయుఁడు వేదవేద్యుండు వేదార్థ, విత్తమప్రియుండు విష్ణుఁ డితఁ
డిట్టిఁ డగుట యాత్మ నెఱుఁగుట యుత్తమ, బ్రాహ్మణత్వసిద్ధి భవ్యులార. 165
వ. అనిన విని వారలు దద్భావనం గృతకృత్యు లై రని చెప్పిన మద్రవిభుండు మానసంబు మాలిన్యరహితంబును బ్రసాదసహితంబును నయి చరితార్థుం డయ్యెఁ బాండవాగ్రజా నీకు నీయర్థంబు విజ్ఞాతం బగుట యెఱుంగుదు నైనను బ్రజ్ఞావిశుద్ధికరణం బాచరించితి నని చెప్పుటయు నతం డత్యంతసంతుష్టాంతరంగుం డయి గరుత్మంతుండు మహానుభావుం డని విందు నవ్విహగవిభుని వృత్తాంతంబు తెఱం గెఱుంగ విన వలతు వినరింపవే యనుటయు నతం డచ్యుతు నాలోకించి యాసుపర్ణుండు నీవ కా విని యుండుదుం జెప్పెద ననవుడు నప్పుండరీకాక్షుండు వికచవదనుం డై యట్ల చేయు మిక్కురుపతికోర్కి దీర్చుట కర్తవ్యం బని పల్కిన నాదేవవ్రతుండు భూవల్లభున కి ట్లనియె. 166

భీష్ముఁడు ధర్మజునకు గరుత్మంతునిచరిత్రంబు చెప్పుట.

సీ. కశ్యపుభార్యలు కద్రువ వినత నాఁ, గల రాతపస్వి వారలకు వరము
గరుణ నిచ్చెద నన్నఁ గద్రువ వేవుర, వినత యిద్దఱ వేఁడికొనిరి సుతుల
మునియు నట్లగుఁ గాక యనియెఁ బదంపడి,యండముల్ వేయును నండయుగము
వరుసన యాకద్రువకు వినతకుఁ బుట్టె. నవి కుండముల నిడి యరసి యుండి
తే, రహిసహస్రమేనూ ఱేండ్లు నంత నుదయ, మయ్యె నవ్వేయిగ్రుడ్లఁ బులనధికబలము

దేజమును గల్గి యాసర్పరాజి యొప్పుఁ,చుండె నా రెండువిరియక యుండెమఱియు.
క. తనసవతి యైనకద్రువఁ, గని నగపును మత్సరంబుఁ గదిరెడుమదితో
వినత గడుఁ వేగిరపడి, [1]యనీతి నొకయండ మవియ నడిచె నరేంద్రా. 168
వ. అడిచిన నందు. 169
క. పులుఁ గొక్కఁడు పూర్వాంగము, గలిగి జనించుటయు వానిఁ గని యాసతి క
న్నుల నశ్రుజలంబులు పె, ల్లొలుకఁగ శోకమున మునుఁగునుల్లముతోడన్.
వ. నివ్వెఱపడి యుండ నయ్యండజంబు. 171
చ. ఇరువుర మేము పుట్టుదు మహీనపుమేనులతో మహాబల
స్ఫురణ వెలుంగ నప్పెనుపుఁ బొందఁగ నీ కవియించి తిట్లు మ
త్సరమునఁ జాపలంబునను దత్ఫల మందుము నీసపత్నికిన్
నరవుశ వై చరింపు మని వారని నెవ్వగ శాప మిచ్చినన్. 172
క. వెలువెలఁ బాఱుచు వడఁకుచు, నలుకుచుఁ దనమోముఁ జూచునయ్యంగన న
ప్పులుఁగు కృపఁ జూచి తల్లీ, వలవ దడల నిది విధాతృ[2]వశ మయి వచ్చెన్. 173
వ. అని వెండియు. 174
శా. ఏనూఱేండ్లకుఁ బుట్టు నాయనుజుఁ డిం కీయున్నయండంబు నె
ట్లైనన్ ధైర్యము గల్గి కావుము ప్రయత్నాసక్తివై వాఁడు ద
ర్పానూనుండు బలాభిరాముఁడు [3]మదీయస్ఫూర్తిమన్మూర్తి నీ
కానందంబుగ నీఁగు దాస్యము త్రిలోకాశ్చర్యసంపాది యై. 175
వ. అనియె నిట్లు ప్రథమపుత్త్రుండు వికలాంగుం డగుటకును శాపప్రాప్తికిని బరమ
నిర్వేదనంబు నొంది వినతయు నవ్విహగంబు నిర్దేశించినకాలంబు ప్రతీక్షించి
యయ్యండంబు రక్షించికొని యుండం దత్సమయసమాగంబున. 176
చ. ఘనతరకంధరుండు దృఢకాయుఁడు దీప్తముఖుండు రక్తలో
చనుఁడు మహోత్తమాంగకుఁడు చారుసుసంగతపక్షసారమం
డనుఁడు పరిస్ఫురద్ద్యుతివిడంబితబాలదివాకరుండు లో
కనయనపర్వనిర్వహణకారి సుపర్ణుఁడు పుట్టె భూవరా. 178
క. ఆసమయంబున నరుణో, ద్భాసితగాత్రుండు దొలుతపట్టి యరుణుఁ డు
ల్లాసి యగుచు రవిపరిచ, ర్యాసుఖ మెదఁ గోరి చనియె నంబరవీథిన్. 178
మ. జననిం బాసి జనించునప్డ తనయిచ్ఛం బక్షినాథుండునుం
జని పద్మోద్భవకల్పితంబు లగుభోజ్యంబుల్ శరీరంబు వ
ర్ధన మొందింపఁగ సిద్ధసాధ్యగణముల్ దన్ ముద్దు సేయంగఁ గ్రీ
డనలోలత్వమునం జరించుఁ బరితుష్టస్వాంతుఁ డై యెల్లెడన్. 179

---

1 యనియతినొక. 2 వశమునవచ్చెన్. 3 మహీయస్ఫూర్తిమన్మూర్తి.

వ. అక్కాలంబున వినోదంబునకై యరిగి యొక్కయెడ. 180

సీ. చంచులఁ జిగురాకు జించియాడుచు నలి, నెలుఁగించుగండుఁగోయిలలసొంపు
నలరుఁదేనియగ్రోలి[1]యన్యసోలంబుల,మఱియు తేఁటులనును మ్రోఁతయింపుఁ
[2]దనిపంఙ్లరస మానితమలోనఁ జెలఁగుచుఁ, బలికెడురాచిల్కపదువురంగుఁ
గొలఁకులకెలఁకులఁ గూడి క్రీడించు చుం,డెడునంచతండంబునడబెడంగుఁ

తే. దరఁగఁదేలుచుఁబూఁదీవ[3]దగులఁబడుచు, వచ్చుచిఱుగాలిసోఁకునుమెచ్చిమెచ్చి
తగిలి కొనియాడుచును వినతయును గద్రు,వయునుమున్నీటిచేరువవనమునందు.

వ. మెలఁగు చుండి రట్టియెడ. 182

చ. కరువునఁ బోసిరో విధునికాంతి సుధాబ్ధితరంగఁ దెచ్చి గం
డరు బొనరించిరో హరుజటాస్థలకిం దొడ నైన యేటిపె
న్నురువునఁ జేసిరో యన మనోజ్ఞ సితచ్ఛవి నుల్లసిల్లుసుం
దరతురగోత్తమంబు దవుదవ్వులఁ గాంచిరి చారులోచనల్. 183

వ. నిజేచ్ఛమై వచ్చినయుచ్చైశ్శ్రవంబు నిట్లాలోకించి. 184

క. వినత హాయ మింత యొప్పునె, యనూనధవళప్రభాఢ్య మై యని పలుకన్
విని కద్రువ యపరాంగం, బున నీలిమ దోఁచె ననియె భూపవరేణ్యా. 185

చ. అనవుడు నమ్మృగాక్షి యిటు లాడితి నవ్వుల కాడితో నిజం
బునకునో నీదుచూపునకుఁ బోలినభంగియొ చెప్పు మన్న న
వ్వనిత దరస్మితస్ఫురితవక్త్రముతో నిది యేటిమాట న
ల్లనియెడ గాన రాదె తెమలం బలుకం బని యేమి నావుడున్. 186

వ. వినత దెలియం జూచి. 187

ఉ. కా దని పూని పల్కుటయుఁ గద్రువ పన్నిద మేమి దీనికి
న్వా దిది యేల రిత్త యనినన్ విని యాసతి నిక్కమేని నీ
వేది పణంబుగాఁ దలఁచి యేర్పడఁ జెప్పితి దాని కేను సం
వాదము సేయుదాన గరువంబుగ నొక్కటి నిశ్చయింపుమా. 188

వ. అనిన విని కద్రువ వినతవదనంబునఁ జూడ్కి నిలిపి. 189

తే. నీవు గెల్చిన దాస్యంబు నీకు నేను, జేయఁ గలదాన నేను గెల్చినను నీవు
నాకుఁ జేయంగఁ గలదాన వీకడింది, పన్నిదము సఱ మని తెగఁబాఱి పలికె. 190

క. ఆపొలఁతి యట్లు వల్కిన, శాపము ప్రేరేప నరుణజననికి నుత్సా
హోపేత మయ్యెఁ జిత్తం, బాపన్నిదమునకు నేమియనఁ గల దధిపా. 191

వ. ఇట్లు వినతయుం దెంపు సేసి యత్తెఱంగున కియ్యకొనియె నయ్యిరువురుఁ బంచ
మహాభూతంబులు సాక్షులుగాఁ బల్కి పన్నిదంబు సఱచిరి కద్రువ పతిపరి
చర్యకుం గాలం బయ్యె మఱి వచ్చి యశ్వంబు నాలోకింత మని నెపం బిడి
యప్పటికిం జూపు దప్పించె నవ్విధంబున మగిడి యరుగుదెంచిరి తదనంతరంబ.

---

1 యొులయునోలంబున. 2 దమిఁబండ్లరస. 3 దగులువడుచు.

సీ. కుటిలంపుఁదలఁపునఁ గొడుకుల రావించి, కద్రువ యిట్లనుఁ గన్నునీరు
దొరఁగంగ వారలతో నబ్ధిపొంతకు, వినతయు నేనును వేడ్క నరిగి
యచ్చతెల్పునఁ గడునభిరామ మగునొక్క, యశ్వంబుఁ గాంచితి మవ్వధూటి
కేవలధవళంబు నా విని యొడ్డార, మునకు నే నదె నల్లఁదనము గంటె
తే. వెనుకదెస నన్న వా దయ్యెఁ గనలి పన్ని,దంబు సఱచితి మోడినదాస్యవృత్తి
వచ్చు సవతికి నే నెట్లువరవుడంబు, సేయఁ దగుఁ దోఁక నల్లగాఁ జేయరయ్య. 193

చ. అనవుడు వాసుకిప్రభృతు లక్కట ధర్మువు గాదు నీవు సూ
చినతెరు వట్టిగెల్పు శుభసిద్ధి యొనర్చునె యట్లుఁ గాక యు
వ్వనితయుఁ దల్లి గాదె [1]గరువంపుఁదనంబునఁ జూడ మాకు ని
ట్లనఁ దగుదమ్మ యెట్లయిన నయ్యెను బాపము సేయవచ్చునె. 194

క. ఈవిధ మెమ్మెయి నైనం, గావింపఁగ వలయు ననుట గల్గినఁ బరదే
శావాసుల మగుదుము మము, నీ వింకం దగదు తల్లి నిర్బంధింపన్. 195

క. అని రట్టియెడం గొందఱు, జననిఁ దొఱఁగి యెక్కడేనిఁ జని రాభంగిం
జనినతనూజులఁ [2]బేర్కొని, నెనరు విడిచి యానెలంత నిష్ఠురమతి యై. 196

కద్రువ దనకొడుకులకు జనమేజయునివలన నాశంబు గల్గునట్లు శపించుట.

చ. అమృతకరాన్వయంబున మహాముని వేడ్క నరుండు పాండుభూ
రమణునిదేవి గొంతియుదరంబునఁ బుట్టి ధనంజయాదినా
మముల వెలుంగుఁ దత్సుతునిమన్మఁడు సంభృతధర్మ మైనపే
ర్మి మెఱయ నేల యేలు జనమేజయనాముఁ డరాత్యజయ్యుఁ డై. 197

ఉ. ఆతఁడు సర్పయాగ మనునధ్వరముం గుపితాత్ముఁ డై పితృ
ప్రీతిగఁ జేయఁ దద్దహనభీకరభూరిశిఖాప్రవేశసం
జాతదురంతతాపమునఁ జావఁ గలా రని శాప మిచ్చెఁ ద
త్పాతకవృత్తికిన్ వెఱచి తక్కటినాగము లాభుజంగితోన్. 198

తే. నల్లగాఁ జేయువార మే మెల్లభంగి, నాతురంగమపతివాల మని రయమునఁ
బోయి వాలధిరోమముల్ పొదివి నీల,రోమసంచయ మైరి కురుక్షితీశ. 199

క. కద్రువ గన్గొని సంతో, షద్రవమతి యగుచుఁ బిలిచి సవతికిఁ జూపెన్
భద్రాత్మక యవ్వినతయుఁ, దద్ద్రోహం బెఱుఁగ లేమి దైన్యము నొందెన్. 200

క. నగుచుం గద్రువ వరవుడ, వగుము విచారంబు విడిచి యనుడు వినత య
ట్లగుఁ గా కని లజ్జయుఁ బెను,వగయుఁ దొలఁగఁ ద్రోచి చేసె వరవుడము దగన్.

వ. ఇట్లు కపటజయంబునఁ గద్రువ సత్యవినయాదిగుణవతి యయినవినతం దనకు

---

1 గరువంపుఁదలంపునఁ. 2 నెల్లన్, విని పేర్కొని.

దాసిం జేసికొని పరిహీణంబు లయినపరిచారికాకృత్యంబుల నిత్యంబు నలంచు
చుండెం బదంపడి యప్పరమసాధ్వి దనయగ్రతనయుం డాదేశించినతెఱం
గూహించి రెండవయండంబున జనియించినతనూజుం దలంచుచు నాసపాటు
గదిరినహృదయంబుతో దాస్యం బనాలస్యంబున నడపుచుండ. 202

ఉ. యౌవనదర్ప మంది జవ మంతకు నంతకు నగ్గలింప మై
లా వధికంబు గాఁగ నుపలాలన సేయఁగఁ బద్మసంభవుం
డావిహగోత్తముండు హృదయంబున గర్వ మెలర్ప నుద్ధతుం
డై విహరింపఁ జూచి యొకయప్పుడు నారదుఁ డల్లఁ జేరినన్. 203

వ. అతఁడు భక్తిం బ్రణమిల్లి నిల్చిన నప్పక్షిపుంగవునకు నమ్మునిపుంగవుం డి ట్లనియె.

తే. దాసి వైమె సవతాలికిఁ దల్లి [1]పనులు, సేసి నలఁగంగ నద్దెసఁ జింత వంత
లేక నీ విట్లు దిరుగుట లెస్స యగునె, యద్భుతోజ్జ్వలతేజ కశ్యపతనూజ. 205

చ. అనుడు విహంగనాథుఁడు మదంబకు దాస్యము రాకకుం గతం
బనఘవిచార యెద్ది తెలియంగ వినిపింపవె యన్నఁ జెప్పె న
మ్మునివరుఁ డున్నరూపు హయముం గను టాదిగఁ గల్గుకశ్యపాం
గనలచరిత్ర మాతని కఖండపరిస్ఫుటభాషణంబులన్. 206

ఉ. చెప్పినఁ గోపముం వగపుఁ జిత్తమునం గదురంగ మేలుమే
లప్పు హితంబు సేసెఁ జెలియల్ మను చున్నది పెంపుతోడ నం
చప్పుడ వాయువేగమున నయ్యెడకుం జని మాట యెద్దియుం
జెప్పక తల్లికిం బ్రణతి సేసె విషాదభరార్తమూర్తి యై. 207

వ. కద్రువపాలికిం బోయి. 208

చ. పరమవినీతిమై నెఱిఁగి బాంధవ మారఁగ నల్ల ని ట్లనుం
గరుడుఁడు దారితారి వగఁ గందుచు నీచెలియల్ చరించుని
వ్వరవుడపుంజరిత్రమున వచ్చునె నీకొకపేర్మి యీసతిం
గరుణ యెలర్పఁగా విడువ గౌరవసంపదఁ జేయు నెంతయున్. 209

ఉ. నీకును నేను బుత్రుఁడన నెమ్మిఁ దగం ననుఁ జూచి యైనఁ ద
ల్లీ కృప సేత పెద్దయును లెస్స యధర్మము ధర్మ మన్వగల్
నా కవి యేల దాస్యకృతి నాజనయిత్రికి నివ్విధంబున
న్రాకయు దైవకృత్యమ మనంబునఁ బొంగుదు విడ్పు గల్గినన్. 210

వ. అనిన విని మొగంబు ముఱకటించుకొనుచుఁ గద్రువ గరుత్మంతున కి ట్లనియె.

మ. బలవంతుండవు నేర్పుచందములఁ జెప్పం జాలి యీరిత్త ప
ల్కులఁ దేర్పం బని లేదు తల్లిక మదిం గూర్తేని వే పోయి లో
కులు నిన్నుం బ్రణుతింపఁ దెమ్మమృతముం ఘోరంపుదాస్యంబు నేఁ

1 పనులు, సేసి నలఁగుచునుండంగఁ జింత.

దొలఁగం బెట్టిన మీఁ కనంత మగు సంతోషంబు సంధిల్లఁగన్. 212

చ. అన విని దాని కియ్యకొని యప్డు సుపర్ణుఁడు వోయి కశ్యపుం
గని తనభాషణంబులును గద్రువపల్కులుఁ జెప్పి తెచ్చువాఁ
డ నమృత మెట్లు నే నని యొడంబడి వచ్చితి నన్న నాతఁ డ
త్తనయునిఁ జూచి యుల్లము ముదంబును నచ్చెరుపాటు నొందఁగన్. 213

క. అమృతంబు దుర్లభం బ, య్యమరుల కేనియు నతిప్రయత్నంబున గు
ప్తము సేసి యుండు వాసవుఁ, డమలచరిత నీకు నగునె యట్టిది దేరన్. 214

వ. వినుము. 215

చ. ఉదకము రక్షకం బగుచు నుండఁగ నుజ్జ్వలవహ్ని యందునుం
బొదువఁ గృపాణశక్తిముఖభూరితరాయుధహస్తులై బలో
న్మదులు మహోగ్రకోపులు ఘనస్థిరకాయు లనేకరాక్షసు
లొప్పదిగొని కావ[1]నిప్పవలలో నమృతంబు సురక్షితస్థితిన్. 216

క. ఉండు నన విని విహంగవి, భుం డల్లన నగుచు నీవు పుత్త్రస్నేహా
ఢ్యుండ వయి పలికి తే బలి,యుండ నుపాయజ్ఞుఁడను మహోజ్జ్వలతేజా. 217

మ. అనుమానం బది యేల తెత్తు నమృతం బన్నం గడుం బొంగి యా
తనిఁ దాఁ గౌఁగిటఁ జేర్చి కశ్యపుఁడు పుత్త్రా నిశ్చయం బట్లయే
ని నిభంబుం గమఠంబునుం గలవు వానిం దిన్న లా వెక్కు నా
ఘనజంతుద్వితయంబు నీకు నెరగాఁ గల్పించితిం బోవనా. 218

వ. అనుటయు సంతోషించి గరుత్మంతుం డాగజకచ్ఛపంబు లెచ్చట నుండు నెబ్బం
గివి యని యడిగిన నమ్మునీంద్రుం డవ్విహగేంద్రున కి ట్లనియె. 219

కశ్యపుఁడు గరుడునకు గజకచ్ఛపంబులతెఱం గెఱింగించుట.

సీ. ప్రాక్పయోనిధిప్రాంతఁ బర్వతం బొక్కటి, ఘనశృంగకబళితాకాశ మగుచు
నురగనామంబున నొప్పు నచ్చేరువ, వసియించు నొకమహావారణంబు
దానితటంబునఁ దామరకొల నబ్ధి, ననుకరించుచు మధురాచ్ఛవారి
సంపద [2]సొంపారు సమదలీలల నగ్గ, జం బానగంబుపై సంచరింప
తే. మిట్టుఁ బల్లంబు గట్టును మెట్టు నొక్క, మట్టమై యది నునుపారుమహిత మైన
యక్కొలఁకు నీరు ద్రావఁగా ననుదినంబు,నరుగు నయ్యిభవల్లభుఁ డనఘచరిత.

ఉ. అం దొకకచ్ఛపప్రవరుఁ డత్యధికం బగుకాయముగ్ బలం
బుం దనరగ్ వసించు జలముం గొనువాంఛ గజంబు వోయినం
జెందఁగ నీక సంగరముఁ జేయుఁ బెనంగుచు నీరు ద్రావు గా
రుం దెగి యుండు నిట్లు పగ రోష మెలర్పఁగ నాఁడునాఁటికిన్. 221

క. విను మధుకైటభు లనియెడు, దనుజేంద్రులు గచ్ఛపంబు దంతియు నై పు

1 నిశ్చలతఁ బో. 2 సొంపారి.

ట్టినవారు దమ్మెఱుంగమిఁ, బెనఁగుదు రొండొరులతోడ భీకరభంగిన్. 222

క. ఒంటిమెయి నుండఁగా ముక్కంటికి నాకచ్ఛపంబు గారుం బట్టం
గంట యరిది యొక్కొకటన, రెంటిం బొదువంగ వలయు రే వెర వారన్. 223

వ. అనుడు వైనతేయుండు. 224

ఆ. ఒకటి గొలనిలోన నుండు నొక్కటి గొండ,మీఁద సంచరించు మీరు రెంటి
నడఁగ నొక్కమాట యడరి పట్టుట కృత్య, మని యొకరు వశంబె యట్ల చేయ.

వ. అనిన నది యట్టిద యుపాయంబు సెప్పెద నాకర్ణింపు మని యమ్మునివరుండు.

చ. కరిపతి నీరు ద్రావుటకుఁ గాఁ జనుదెంచినఁ గూర్మరాజు సం
గర మొనరించు చుండి తమకంబున నీళ్లులఁ బాసి వీఁకమై
దరి నడరంగఁ బట్టు నది తత్సమయంబున రెంటిఁ గూడ నీ
వెరవున యూఁది చిత్తమున నేగిరపా టటు లేక పొంచుమీ. 227

వ. అని యుపదేశించిన వీడ్కొనుటకు వినతుం డయినతన్ను నత్యాదరంబునం
గనుంగొని యత్తపోధనసత్తముండు నీవు గజకచ్ఛపంబుల నాహారంబుగాఁ గొనిన
నీకుం ద్రిదశాహారంబు దేర దొరకొనుటకు సందేహంబు లే దనుపల్కు వల్కి
పరమాశీర్వాదంబు లిచ్చిన. 228

మ. విని యుత్సాహము [1]గందళింపఁగ వియద్వీథిగతుం డై విమా
ననికాయంబులు దూలఁ బక్షతివితానస్ఫారదీప్తివ్రజం
బినరశ్మిప్రకరంబుఁ గీడ్పఱుపఁ బక్షీంద్రుండు [2]చంచద్గతిం
జనియెం దా నురగాభిధాన మగునాశైలంబు పెం దిప్పఁకున్. 229

క. చని యల్పశరీరుం డై, తను నెఱుఁగక యుండ మెలఁగి దానోగ్రగజేం
ద్రునిఁ గాచి నీరి కది వో, యినయప్పుడు వెనుకఁ జనియె నెలమి దలిర్పన్. 230

ఉ. దంతి సనంగ భూరిమదధారలగాలి యెఱింగి కూర్మ మ
త్యంతసముద్ధతిం గొలని కడ్డపడన్ వెస వచ్చె వచ్చినన్
దంతియు నీరువట్టున నుదగ్రపుఁగోపము సందడింప దు
ర్దాంతసముద్యమం బెసఁగ దానిపయిం గవిసెన్ మహోగ్రమై. 231

చ. కవిసి ఖరంబు లైన [3]మునికాళ్లను వ్రేయఁగ పాము నీరిలో
ను వెడల కుండి కూర్మ మతనుస్థిరతీవ్రనఖంబులం బదా
గ్రవిదళనంబు సేయఁగఁ గరంబున మోఁదఁగ వారణంబు దం
తవిహతి నొంపఁ గచ్ఛపము దారుణ మయ్యె రణంబు భూవరా. 232

ఉ. ఇమ్మెయిఁ బోరి పోరి మది నేపును గోపము నగ్గలింపఁ గూ
ర్మమ్ము గడంగి నీర్వెడలి మత్తకరిన్ వడి నాక్రమింపఁగా
గ్రమ్మన రెంటినిం బొదివి కచ్ఛపమున్ వలకాల వామపా
దమ్మున వారణంబును ముదమ్మునఁ బట్టి తగిల్చె గోళ్లలన్. 233

1 సందడింపఁగ. 2 శుంభద్గతిం. 3 మునుగాళ్లను.

వ. ఇట్లు వినతపట్టి పట్టిన నవి దమయంగంబులు వారలం బడ నడిచిపడుటయు నతండు. 234

మ. పెలుచన్ గోళుల నొత్తి యగ్గజముఁ దాఁ బేలున్ నసం బేది మూ
ర్ఛల నొందన్ వెస నెత్తి మేఘయుగళీ సక్తోల్ల సద్దైరికా
చలవై హేయసకేలియో యన నభస్సంచారి యై యుబ్బున
గ్గలికన్ దవ్వుఁగ బాఱి యొక్క ఘనవృక్షం బయ్యెడం దోఁచినన్. 235

ఆ. దానిమీఁద నుండి వాని రెంటిని భుజింపంగ మదిఁ దలంచి పంచయోజ
నములు నిడుపు గల్గురమణీయశాఖపై, గరుడుఁ డెలమి నెఱిఁగెఁ గురువరేణ్య.

క. ఎఱిఁగినయప్పెనువ్రేఁగున, విఱుగుటయును శాఖ చూచి విహగేంద్రుఁడు గొం
దఱు మునుల నందుఁ గన్గొని, వెఱపున నాత్మయచిత్తవృత్తి గలంగన్. 237

తే. అవనిఁ బడ నీక శాఖఁ జంచువునఁ బట్టి
పట్టి వారలసుస్థితుల్ పల్లటిలక
యుండ వెరవున ధరియించి యొయ్య నెగయఁ
జూచి యవ్వాలఖిల్యులు చోద్య మంది. 238

వ. వైనతేయుం డగుట మనంబుల ననుసంధించి కరుణించి. 239

క. ఈతఁడు దక్కఁగ నొరులకు, నీతెఱఁగుబలంబు వెరవు నేల కలుగు నం
చాతరుశాఖ విడిచి చని, రాతని దీవించి యోగ్య మయ్యెడునెడకున్. 240

వ. చనినన్ గరుత్మంతుండు సంతోషించెఁ దదనంతరంబ. 241

ఆ. విపులశాఖ నిచట విడిచిన నిచ్చటి,జంతుకులము లెల్లఁ జచ్చు నింక
నేమి సేయువాఁడ నే ననునెవ్వగ, వుట్టె నవ్విహంగపుంగవునకు. 242

వ. అని అట్టియెడ. 243

తే. నిందితాచారయుతము పుళిందదేశ,మంబుధిప్రాంత మీశాఖయందు విడువు
మమరవరులపం పిది విహగాధినాథ, యనునెలుంగు నభంబునం దావహిల్లె.

క. విని సత్వరముగ నట గొని, చని యద్దేశమునఁ గల్గుజనములు మృతిఁ బొం
ద నతం డాచక్కటి నా, ఘనశాఖయు నెమ్మనంబుకలఁకయు విడిచెన్. 245

వ. విడిచి భరితలీలంబుగా నొక్క శైలంబువిశాలతటంబునకుం బోయి. 246

క. కరికచ్ఛపముల పెన్నె, త్తురుఁ గండలుఁ గ్రొవ్వు మెదడుఁ దుష్టిగఁ బక్షీ
శ్వరుఁ డాని యధికబలబం, ధురుఁడై యమృతమున కేఁగె దుర్దాంతగతిన్. 247

వ. ఇవ్విధంబున. 248

క. చని దానిచుట్టు మండెడు, ననలంబును జూచి తన్మహాత్తరజిహ్వాల్
దనికిన నెఱకలు గమరునొ, యనుతలఁపున బ్రహ్మఁ గాన నరిగె రయమునన్.

వ. అరిగి తచ్చరణంబులకుం బ్రణతుఁడై కేలు మొగిచి. 250

చ. వినతకు దాస్య మొందె నొకవెంటఁ దదీయనిరాసహేతు వై
యనఘవిచార నాకు నమృతాహరణంబు విధేయ మయ్యె న
ప్పనిమెయి నగ్నిచేత నగుఁబాటగు నన్వయితో భవద్దయా
వననిధి నాశ్రయించుటకు వచ్చితి నార్తశరణ్య కావవే. 251

వ. అనుటయు. 252

చ. అతనికి వత్సలుం డగుట నంబుజగర్భుఁడు వెన్న పైపయిన్
వితతము గాఁగ జిహ్వలకు వ్రేఁగగునట్లుగఁ జాల వైచినం
బతగవరేణ్య[1] మ్రుక్కఁబడుఁ బావకుఁ డయ్యెడఁ జొచ్చి నీదువాం
ఛితము ఫలింప సత్వరతఁ జేకొను మయ్యమృతంబు నావుడున్. 253

ఆ. ఆత్మఁ బొంగి మ్రొక్కి యతఁ డాలమందలు, పరపు లైనయెడల కరిగి యరిగి
కొండయంతవెన్న గూర్చి వేగమ కొని, పోయి యమ్మహాగ్నిఁ బొదువవైచి. 251

గరుడుఁ డింద్రుని జయించి యమృతంబు దెచ్చి కద్రువకుఁ జూపుట

శా. నీరుంబాయఁగఁ జల్లి రాఁకుసులయున్మేషంబు మర్దించి హ్యా
త్సారోదారుఁ డయోమయం బయినయజ్ఞాలంబు వే వ్రచ్చి దు
[2]ర్వారస్వైరవిహార మొప్ప నమృతగ్రాహం బొడంగూడుదుం
దారావీథిఁ జనం దొడంగె మగుడన్ దర్పం బెలర్పన్ వడిన్. 255

వ. అంతయు నెఱింగి. 256

మ. అమరేంద్రుం డసముద్ధతిన్ వెడలి దేవానీకముల్ దోప్పర్వన్
సమరక్రీడకుఁ జొచ్చి పక్షిపతిచే సైన్యంబు లెల్లన్ విధూ
తము లైనం గనుఁగ్రేసఁ గెంపెసఁగ రౌద్రం బైనచిత్తంబుతో
డ[3]మహోదగ్రతఁ బొల్చువజ్రము నవష్టంభోగ్రుఁ డై వైచినన్. 257

క. అది యొకఁడుఁ జేయఁ జాలక, విదళితశైల మగుతనదువిలసన మచటం
గుదియుట దనకుం దెలిసిన, మద మఱి గిరిభేదికడకు మగుడం జనియెన్. 258

క. చేయునది లేక నిర్జర, నాయకుఁడును వెఱఁగుపాటునను మ్రాన్పడుచుం
బోయెం గ్రమ్మఱి ధరణీ, నాయక నిజపట్టణంబునకు దీనగతిన్. 259

చ. అజునియనుగ్రహంబున విహంగమవల్లభుఁ డట్లు సాల న
క్కజ మగుశౌర్యసంపద ప్రకాశితఁ బొందఁగఁ గేలి సల్పి యిం
ద్రజయమహోత్సవంబున నుపాత్తయశఃపరిపూరితంబు లై
త్రిజగములున్ వెలుంగ నలిఁ దెచ్చె సుధారసపూర్ణభాండమున్. 260

తే. తెచ్చి డించి కద్రువ ప్రీతిఁ దేలఁ జూపి
తల్లిచెఱ వాపికొని పొంగి చెల్లునాగ
డమున మగుడ నయ్యమృతభాండంబు దాన
పుచ్చికొని మెఱ గలుగంగఁ బోయి నిలిచి. 261

---

1 మ్రగ్గఁ బడుఁ. 2 ర్వారస్ఫారవిహార. 3 మహోగ్రాకృతిఁ.

వ. తన్ను వెఱఁగుపడి చూచుచున్నకద్రువ నుద్దేశించి. 262

మ. జననీ నీ వమృతంబు దెమ్మనినయాసత్యోక్తి వాటించి యేఁ
జని నానావిధకర్మకర్మఠుఁడ నై సాధించి వే తెచ్చితిన్
విను నానీయొడఁబాటు [1]సెల్లె జనులన్ విన్పించితిం దెల్లగా
వినతం దోడ్కొని పోయెదన్ మనమునన్ విభ్రాంతి లే కుండుమీ. 263

మ. అని [2]ధర్మస్థితితోన మాటవెర వేపారం దగం బల్కి నే
ర్పునకున్ లోకము మెచ్చఁ గద్రువకుఁ బెంపుం గీర్తియున్ మాయ సొం
పునఁ దల్లిం దనయింటి కన్పి యమృతంబుం గ్రమ్మఱన్ గ్రక్కునం
గొని పక్షీంద్రుఁడు వోయి యింద్రుఁ డెలమిం గూరంగ నిచ్చెం దగన్. 264

వ. ఇవ్విధంబున నౌచిత్యంబు సంస్తుత్యంబుగా నమృతం బమృతాశనపతికి నొసంగి యొసకం బెసంగు తేజంబున విరాజితుం డయి యావృత్రవైరిని సూరెల నున్న సురలను మునులను గలయం గనుంగొని. 265

చ. కొడుకులఁ బంచి తెల్పెసగుగుఱ్ఱమువాలమునందు నల్ల గ
న్గైదు క్రియఁ దీర్చి పన్నిదము గెల్చినకద్రువ నేను మాటమై
నొడిచితిఁ దల్లి దాసి యగు టోర్వక తండ్రియనుజ్ఞ మీ కెదు
ర్పడినదురుద్ధతిన్ మఱచి బాంధవ [3]సత్కృతి నాదరింపుఁడీ. 266

వ. అని వెండియు. 267

క. వినుఁ డట్టులు పాపము సేసినకద్రువసుతులఁ బొదివి చెందుదు మత్తుం
డనితాంతోగ్రవిహారం,బునఁ దండ్రియు మీరు ధర్మమును సాక్షులుగన్. 268

వ. అని పలికిన నతని నందఱు నభినందించి రమ్మునులు సురలునుం బురందరుని తోడ నితనికి నొక్కవరం బొసంగ వలదే యనిన నతండు దలంచికొని దరహాసితంబుతో వారల నాలోకించి మనవరంబునకు నాసపడియెదుకొలందివాఁడు గాఁ డతండు సాక్షాద్విష్ణుండు కృష్ణుం డన శూరుఁ డనుయాదవధాత్రీశునకుఁ బౌత్త్రుండై లోకహితార్థంబుగాఁ జరియింపం గలవాఁ డీమూర్తియు విడువండు వివిధవర్తనంబుల వినోదించుచుండు ననియెఁ దదనంతరంబ సముచితప్రకారంబున నాజంభారిని వారలను దా నామంత్రితులం జేసి. 269

సీ. అజుఁ డుపలాలింప నద్దేవు కావించు, వరభోజనంబులఁ బెరిఁగె నితఁడె
ఘనకాయజవసత్త్వగజకచ్ఛపముల నొ,క్కొత్తున లీలమై నెత్తె నితఁడె
విపులభూరుహశాఖ విఱిగిన మునిహితా,ర్థంబుగాఁ జంచునఁ దాల్చె నితఁడె
సురసేనతోఁ బురందరుని నిర్జించి యు,ద్దీప్తుఁ డై యమృతంబు దెచ్చె నితఁడె
తే. తల్లిదాస్యంబుఁ దనబాస దప్ప కుండఁ, బాపి యాసుధ మరల నప్పాకశాస
నునకు దయ నిచ్చె నీతఁడెయనుచుసిద్ధ,సాధ్యులగ్గింపగరుడుఁడుసనియెమగిడి.

---

1 లెల్ల జనులకు. 2 ధర్మస్థితిదోఁప. 3 సత్కృప

వ. అని చెప్పి భీష్ముండు. 271

క. మానవలోకకలితబహు, ళానందకరంబు నిష్కళావ్యయసుఖసో
పానము నగుసౌపర్ణా, ఖ్యానము విని పుణ్యతముఁడ వైతి నరేంద్రా. 272

వ. అనినం బాండవాగ్రజుండు సంతసించి విప్రున కెద్దియేనియు నిచ్చువాఁడుగా నొడంబడి యీనివాఁ డేమిగతిం బోవం గలవాఁ డని యడుగుటయు నతం డతనితో నొకనిదర్శనంబున నది యెఱింగించెద విను మని యిట్లనియె. 273

సీ. ఒక్కసృగాలంబు నొకవానరంబును, బ్రీతిమైఁ గూడి వర్తించుచుండఁ
దొలుపుట్టువునమానవులును సెచ్చెలులునై, యుండుటగూర్చు నొండొంటికొక్క
యెడ నొకనాఁ డవ్వాలిడుతోడ నాక్రోఁతి, గటకటా నీకిట్లు గడునుహేయ
మైనపీనుఁగునంజు డాహార మైనట్టి, భవము వాటిల్లు టేపాపముననొ
తే. యనిన జాతిస్మరణవంత మగుటఁ జేసి, యది విషాదముఁ బొంది ధరామరునకు
నీ నొడంబడ్డధన మీన కాన యిట్టు, నీచతరజాతియందు జన్మింప వలసె. 274

వ. అని తెలిపె నట్లగుటం జేసి యాస గొల్పి విప్రున కియ్య కున్కి యొప్ప దని చెప్పిన నప్పాండవాగ్రజుం డహీనగుణవర్ణనీయుం డయి హీనవర్ణునకు మంత్రతంత్రాదు లుపదేశించుట ధర్మవిరుద్ధం బయి యుండునొకో యని యడిగిన నయ్యనిమిషనదీనందనుం డీప్రశ్నంబున కుత్తరం బగు నది యొకయితిహాసంబు గల దాకర్ణింపు మని యిట్లనియె. 275

బ్రాహ్మణుఁడు హీనవర్ణునకు వైదికమంత్రంబు లుపదేశింపఁ గూడ దనుట.

సీ. హిమగిరిమీఁద ననేకద్విజులు దప, మాచరింపంగ నయ్యాశ్రమమున
కొక్కశూద్రుండు ధర్మోపేతుఁ డేతెంచి, యమ్మునులకు గురుఁ డగుమునీంద్రుఁ
గని కృప నుపదేశ మొనరింపవే తపో, వృత్తికై నా కని వేఁడుటయును
జనదు వైదికము శూద్రున కుపదేశింప, నీవు శుశ్రూషమై నిలువు మనియె
తే. ననుడు వాఁడు శుశ్రూషకుఁ డై వసించె
గుడిసె యొకదెసఁ గావించికొని ముదమున
నతిథిసురపితృపూజ లత్యధికభక్తి
తోడఁ జేయుచు నొక్కింత గీడు లేక. 276

క. నియతియు వినయముఁ జూచిన, దయ పుట్టెడునట్లు గాఁగ ధర్మనిగూఢ
క్రియ లొనరింపఁగ మునిపతి, ప్రియమునఁ గనుఁగొనుటకై యరిగె నచ్చటికిన్.

ఆ. అరిగి యతనిచేయునయ్యనుష్ఠానంబు, లోనఁ గాని వాని మానఁ జెప్పి
యనఘ యిట్లు సేయు మని యుపదేశింపఁ, గరుణపేర్మిఁ బుణ్యకర్మగతులు.

క. ఆతఁడు దానికి నతిసం, ప్రీతాత్ముం డగుచు నడపి పిదపం గాలం
బై తెగి యొకనృపునకు సం, జాతుం డయ్యెను సమస్తసద్గుణములతోన్. 279

క. మునిపతియుం దఱితోడన, తనువు విడిచి యరిగి యతనితండ్రియగుడు వి
ప్రునకుం బుట్టెఁ వేదా, ద్యనుపమవిద్యలకు నెల్ల నావాసం బై. 280

చ. పదపడి యక్కుమారకుఁడు పట్టము గట్టి పురోహితత్వముం
విదితవిభూతితో నొసఁగె విప్రునిపుత్త్రున కవ్విభుండు న
వ్వాదవెడుమోముతో నతని నోరలు వాఱఁగఁ జూచు నాతఁ డె
య్యది గతమొక్కొ నవ్వునకు నంచు మదిం దలపోయు భూవరా. 281

వ. ఒక్కనాఁ డవసరంబు గాంచి యప్పురోహితుం డాభూవరునితో దేవా నన్నుం గనినప్పుడు నవ్వెదు నావలన నేమికీడు గల దది యెఱింగింపవే యిదియ నాకు వరం బని వేఁడిన నజ్జనపతి దనకు జాతిస్మరత్వంబు గలుగుటం జేసి పూర్వజన్మంబు దెలిపి యక్కాలంబునం దనయనుష్ఠానంబున నేమేని విహితంబు లుపదేశించుట దేటంపడం బలికి శూద్రవిషయోపదేశంబునం బరమగతి దప్పి యిప్పాట రాజసేవాత్మకం బై నపౌరోహిత్యంబు నడపుటకై నీకుం బుట్టవలసె నేను బుట్టు వెఱింగి పుట్టినవాఁడనగుటం జేసి యెఱింగి నవ్వెదు నవ్వునకు గతం బింతియ కాని నీ వొండుకల్మషంబు గలవాఁడవే మహాధర్మపరుండవు గురుండ వాదుష్కర్మంబునకుం బ్రాయశ్చిత్తంబు సేసికొమ్మని యనేకగోవులం గనకరాసులను నొసంగిన నాభూసురోత్తముండు పురాతనజననకృతం బగు సుకృతంబునం జిత్తంబు నిర్మలం బై యుండుకతంబున నారాజు సెప్పినంతవట్టును గలవోలెఁ దనకుఁ దోఁచినం దోషితుం డై దానంబులం దీర్థస్నానంబుల మఱియు జపహోమాదిపుణ్యవిధానంబులం బాపంబులు వాపికొని యాపుట్టువు నీఁగికొని సంయమిసంతానజాతుం డై యెప్పటియాశ్రమంబునం దపం బాచరించి మహాపదంబు నొందెఁ గావున బ్రాహ్మణక్షత్రియవైశ్యులకుం దక్కఁ దక్కటివారికి నుపదేశించి బ్రాహ్మణుండు కల్మషభాజనం బగు బ్రాహ్మణాదులకుం బరీక్షాపూర్వకంబుగా నుపదేశింప వలయు నని చెప్పిన నప్పుడమిఱేఁడు లక్ష్మి యెట్టిజనంబులయందు వసియించు నని యడిగిన నాదేవవ్రతుం డతని కిట్లనియె.

లక్ష్మీనివాసస్థానములు.

క. నారాయణాంకతలమున, శ్రీ రాజిల్లంగఁ జూచి చిత్తం బలివి
స్మేరం బై రుక్మిణి వి, స్తారరుచిరనయన యగుచు సంభావనతోన్. 283

వ. నీ వెట్టిపురుషులయందు నెబ్భంగిభామలపాల వసియింతు వనిన నాదేవి మకరధ్వజమాతకుం జెప్పినవాక్యంబులయర్థంబు లుపన్యసించెద దాన నీయడిగిన యది దేటపడు నాకర్ణింపుము. 284

సీ. నిత్యసత్యులు శౌచనిరతులు గురుభక్తు, లప్రమత్తులు దక్షు లమలమతులు
సత్కర్మపరులు విజ్ఞానముఁ దపము దా,నము బ్రహ్మచర్యంబు శమముఁ గల్గు
వారలు ప్రీతి నావసియించునిక్కలు, క్రూరు నాస్తికుఁ గృతఘ్నునిఁ గుబుద్ధి

వర్జింతు నెంగిలి వర్జించి [1]యిలువడి, ఘటశుద్ధి గలిగినకాంతలందు
తే. నిల్తు వల్లభప్రతికూల నిష్ఠురాత్మ, నన్యమందిరగామిని నధికనిద్ర
నైనమానినిఁ దొఱఁగుదు నబ్జనేత్ర,టాకతరుషండపుష్పవాటముల నిలుతు. 285

వ. అని చెప్పెఁ దత్ప్రకారంబులు బుద్ధిగతంబులు సేసికొ మ్మనిసం గురుపతి పురుషుల
పురంధ్రులసంగతియందు సంస్పర్శసుఖంబునతిశయం[2]బెవ్వరికిం గలుగు నని యడి
గిన వియత్తటినీతనూజుం డివ్విషయంబున నొక్కయితిహాసంబు గలదు విను
మని యిట్లనియె. 286

భంగాస్వనుఁ డనురాజు స్త్రీయై కుమారులం గాంచినప్రకారము.

సీ. అనఘ భంగాస్వనుం డనురాజు పుత్త్రార్థి, యై వజ్రికప్రియం బగుమఖంబు
సేసి పుత్త్రుల సవిశేషుల నూర్వురఁ, గని సంతసంబునఁ గ్రాలుచుండు
నాతఁడు వేఁటకై యరిగినచో వజ్రి, దిగ్భ్రాంతి పుట్టించి తెరకాఁడు
ననునట్లు సేయ నజ్జనపతి యెక్కిన, తురగంబుతో నొంటి దూర మైన
ఆ. కాన కేఁగి తృష్ణ గదిరిన నలుగడ, నరసి యొక్కపద్మసరసి గాంచి
వెన్ను మునుఁగ హయము నన్నీరఁ దిగిచి తాఁ, దనివుసొంపుమిగుల మునిఁగి లేచి.

క. భూనాథుఁడు దృష్ణ సెడం, బానక్రియ యాచరించి భామిని యై తః
దాన కనుంగొని విస్మయ, మూనెడుమదితోడ సరసి నొయ్యన వెడలెన్. 288

సీ. వెడలి చింతించి యీయొడలితో నేభంగిఁ, దురగంబు నెక్కుదుఁ బురజనంబు
లేను బోయినఁ జూచి యే మని తలఁతురో, పొలఁతు లే మనువారొ పుత్త్రులేమి
గాఁగ నూహింతురో కానన యుండంగ, వచ్చునే పోవంగ నలయు నెట్లు
నని విచారించి పోయిన నెల్లవారును, నాశ్చర్య మందుచు నంత నంతఁ
ఆ. గనుఁగొనంగ మంత్రిగుణము రావించి ది, గ్భ్రాంతిఁ దాను బోయి [3]పద్మసరసి
యందు మునిఁగి వనిత యగుట యెఱింగించి, రాజ్యమునఁ దనూజరాజి నిలిపి.

ఉ. కానకు నేఁగి తాపసులఁ గాంచి తపం బొనరింప నం దొకం
డానలినాక్షిఁ బొంది ప్రియుఁడై నడచెం గ్రమవృత్తి నందనుల్
దానికిఁ బుట్టి రిద్ధబలదర్పులు నూర్వురు వారిఁ గొంచు న
మ్మానిని పూర్వపుత్త్రకసమాజముపాలికిఁ బోయి నెమ్మితోన్. 290

వ. తనకు నొక్కతాపసుండు ప్రియుం డగుటయు వానివలన నత్తనయశతంబు
జనియించుటయు నెఱింగించి. 291

క. మగతనమునాఁడు మీరు, న్మగువతనమునపుడు వీరు నా యందుదయం
బగుటను దోడంబుట్టువు, లగుదురు ధర పంచి కుడువుఁ డందఱు ననుడున్. 292

క. భ్రాతృస్నేహము గల్గి య,రాతులు భయ మందఁగా ధరారాజ్యము సం
ప్రీతి ననుభవించిరి జను, లాతతహర్షమునఁ బొంద నందఱు నెమ్మిన్. 293

---

1 యిలువాడి. 2 బెవ్వరి కగ్గలం బగు నని. 3 పద్మనవము, నందు.

తే. దానిఁ గని పాకశాసనుఁ డేను వీని,కహితముగఁ జేయ నిది హితమై ఘటించె
నధికపుత్త్రసమృద్ధి రాజ్యాభివృద్ధి, నిమ్మహీపతిసమ్మదం బినుమడించె. 294

వ. దీని విఘటింపం జేయుదు నని భూసురాకారుం డై వచ్చి పూర్వులం గాంచి. 295

క. ఆరాజకుమారులమతి, నీరసము జనించునట్లు లెక్కడిజనకుం
డేరికి నేనియుఁ బుట్టిన, వారిం దోఁబుట్టువులుగ [1]వల్వం జను నే. 296

వ. అని మఱియు ననేకప్రకారంబులం జెప్పి వార లెఱుంగకుండ నపరకుమారుల
కడకు[2]నేఁగి యితకరిమాటల మొత్తంబుల వారలచిత్తంబులను గలంచె. 297

క. అనిమిషవరుఁ డివ్విధమున, జనియింపఁగఁ జేసెఁ బగ యసంగతులై వా
రును దెగి యొండొరువులతో, నని బెట్టుగఁ జేసి చచ్చి రందఱు నధిపా. 298

ఉ. చచ్చిన నత్తపస్విసతి సన్నులు మోమును మోఁదికొంచుఁ బై
వెచ్చనికన్నునీ రడర వీడినవేనలితోడఁ బెల్చ వా
పుచ్చి తనూజులం బనువఁ బొంచి కనుంగొని పోయె విప్రుఁ డై
యచ్చటికిన్ సురాధిపతి యాతనిఁ జూచి లతాంగి వెక్కుచున్. 299

ఆ. కరుణ మొగమునందుఁ గనుఁగొని తాను ము, న్నర్థి వేఁటవోవు టాది గాఁగ
సకలసుతులు నాజిఁ జచ్చుట తుదియుఁగఁ, గలుగువర్తనంబు దెలియఁ బలికె.

క. విని యతఁ డే నింద్రుఁడ నా, కనిష్ట మగుక్రతువుఁ జేసి తది హేతువు గా
నినుఁ బఱచితి నిత్తెఱఁగున, ననుటయు సంభ్రమసమేత మైనభయమునన్. 301

క. ఇలఁ జాఁగి మ్రొక్కి యటు తన, యులకై సమ్మూఢబుద్ధి నొనరించితిఁ ద
ప్పులఘుదయఁ జూడు నీ కేఁ, జలమునకుం బాత్రమే విశాలయశోర్థి. 302

వ. అని రామ యైయున్నరాజన్యుండు దైన్యంబు దోఁపం బలికిన బలసూదనుండు
ప్రసన్నుం డై. 303

ఇంద్రుఁడు భంగాస్వనునకుఁ గోరినవరంబు లిచ్చి యనుగ్రహించుట.

సీ. ఇచ్చెదఁ గొందఱ నెత్తెఱిఁ గాంచిన, తనయుల నొసఁగుదు ననిన నతఁడు
కాంత నై యుండి యేఁ గనినవారల నిమ్ము, దేవ నావుడుఁ దొల్లి నీవు గన్న
ప్రజల నే లడుగవు నిజము సెప్పుము నాకు, ననియెఁ బురందరుం డవ్విభుండు
వెడసిగ్గుపాటుతోఁ బడఁతుల కర్మిలి, బిడ్డలదెసఁ గడుఁ బెద్ద యనిన

ఆ. సత్యవాది వైతి సకలతనూజులు, బ్రదికి నెగడువారు భామినీత్వ
దైన్య ముడిపి పురుషతయు నిత్తు నీ కని, పాకశాసనుండు పల్కె నధిప. 304

క. విని యజ్జగతీనాథుఁడు, దనయుల నందఱును నీదుదయఁ బడసితి నే
వనిత నయి యిట్ల యుండెద, ననఘా యివ్వరము నొసఁగు మని పల్కుటయున్.

వ. విస్మితుం డై యింద్రుండు దీనికిం గతం బేమి యని యడిగిన నాభంగాస్వనుం
డి ట్లనియె. 306

1 వాల్వం జను నే; వర్తిలఁ జను నే. 2 నేఁగి మతకరిమాటల; నచ్చి యాతక్కరిమాటల.

క. సురతంబునఁ గడు నెక్కుడు, పురుషులకంటెను సుఖంబు పొలఁతులకు సురే
శ్వర యట్లగుటను నాకీ, వెరవున రమియించి నిలువ వేడుక గలిగెన్. 307

ఆ. అనిన నట్టు లేని నౌఁ గాక యిమ్మెయి, విపులసౌఖ్య మొంది విహరణంబు
సలిపి నిలువు మనుచు శక్రుండు సనియె భం,గాస్వనుండుఁ బ్రీతి నట్ల యుండె.

వ. అని చెప్పి భీష్ముండు పాండవాగ్రజా దీన నీయడిగినయర్థంబు దెలిసితో మ్మనిన నమ్మనుజపతి బహువిధము లగుధర్మంబులు భవత్ప్రసాదంబున వినుచున్నవాఁడ నవి యెల్లను జన్మమరణాదిదుఃఖంబులం బాపం జాలునే యనేకజననీజనకులకుం బుట్టుచు సంసారచక్రంబునం దిరుగం జాల గర్భవాసం బన నరకం బన భేదంబు గలదె సచరాచరం బైనయిజ్జగం బస్థిరం బట్లుం గాక దీని విషాన్నంబు చందం బుగాఁ గనియెద భవమోక్షణం బగువైష్ణవధర్మం బుపదేశింపవే యిది యీ యుగంబునం దిరోహితం బగుట కృష్ణద్వైపాయనుండు సెప్పె మీయనుగ్రహంబున నెఱింగెద భవదీయచరణంబులు శరణంబుగాఁ బ్రసన్నుండ నైతి నని ప్రార్థించిన నమ్మహాత్ముండు పగతురం దెగటార్చి పేర్చి పూజ్యం బగుసామ్రాజ్యంబు గైకొని తదీయంబు లగుసుఖంబు లనుభవించుచుండుట గీడుగాఁ జూడఁ గురుకులచూడామణి యగునీకుం జనుఁ గాక యీవనస్థు లగురాజ్యపదస్థుల తలంపులచొప్పె యిది మిథిలాపతి యగుజనకుండుం బోలెం బలికెద వని యుపలాలించి యమ్మహీపాలున కి ట్లనియె. 309

క. పుసాతిగ యై తోఁచుచు, నిరూపణము సేయ నూఁది నిర్దేశింపన్
వెరవుపడక శాశ్వతసుఖ, భరితత నిర్వాణ మనఁగఁ బడుఁ బ్రకృతి నృపా. 310

క. ప్రకృతులు పెక్కన్నింటికి, [1]నకృతి యనం జనినయదియ యాద్య మహీపా
లక పురుషరూపిణియు నై, వికృతిం బొరయదు వివేకవిజ్ఞాత యగున్. 311

క. విను సంసారపథమునకు, ననురూపతఁ దోఁచు చుండ నన్యప్రకృతుల్
దనతోఁపు భవనిరాసం, బునకుం గారణము గామమునఁ బిహిత మగున్. 312

క. కావునఁ గామక్రోధము, లావిఖ్యాతములు గానియట్లుగఁ దత్స
త్త్వావేశంబునఁ [2]దనుపుము, భావం బవ్విధము విష్ణుపరతఁ గుమారా. 313

క. నృప వైష్ణవధర్మము నీ, కుపదేశించితిఁ బ్రసాదయుతుఁడ వగుచు సా
రపుఁదెరు వగునిది గనికొని, యపగతసంసారభయుఁడ వై నడపు తగన్. 314

వ. అనిన విని సంప్రీతుండై ధర్మజుండు భీష్మునితోఁ దత్త్వంబులు నధ్యాత్మంబులు నధిభూతంబులు నధిదైవంబులు ననుసర్వంబునకుం గర్తయు భర్తయు హర్తయు నగుచు సకలభూతంబులుం దన్నుపజీవింపం బెంపారువాని నెఱింగింపవే యనుటయు నతనికి నమ్మహాత్ముం డి ట్లనియె. 315

క. సనకుఁడు సనందనుండును, [3]సనత్కుమారుఁడు సనత్సుజాతుఁడు నలువుర్

---

1 నకృతతయనఁ జనిన, నకృతి యనం జనిన. 2 మానుపుము; నునుపుము. 3 సనాతనుండును.

తనయులు బ్రహ్మకుఁ బంచముఁ, డును షష్ఠుండును వసిష్ఠుఁడును శంకరుఁడున్.

ఆ. అనఘ విను మరీచి యనఁగ భృగుం డన
నంగిరసుఁ డనఁగ ననంతరంబ
యత్రి యనఁ బులస్త్యుఁ డనఁ బులహుం డనఁ
గ్రతు వనంగఁ బుట్టె సుతచయంబు. 317

వ. ఆసనత్సుజాతుం డంగుష్ఠప్రమాణమూర్తియుం బ్రజ్వలదనలస్ఫూర్తియు నయి లోకంబుల నెందునుం జరియించుచు నొక్కనాఁడు మేరుశిఖరంబున నారదుండు సన్నిహితుం డగుటయుఁ దదీయసల్లాపసౌఖ్యం బనుభవించు చున్నయెడ నిట్లు పోలె నడిగిన నారదునకు నమ్మహాయోగీశ్వరుండు సెప్పినవాక్యంబు లితిహాసరూపంబునం జెల్లు నవి యుపన్యసించెద భవత్ప్రశ్నంబున కుత్తరం బగు నాకర్ణింపుము. 318

సనత్సుజాతుండు నారదున కుపదేశించినతత్త్వప్రకారము.

క. దశకల్పసహస్రంబులు, నిశ యింతియ దివస మిది సునిద్రారతికిఁ
విశదప్రబోధమునకు, న్వశగతకాలములు విష్ణునకు విమలమతీ. 319

క. అవ్యక్తం బనఁగాఁ దన, దివ్యాత్మన కలిగి యుండు ధీసారనిధీ
భవ్యాత్ము లభేదస్థితి, నవ్యాహతదృష్టిఁ గాంతు రయ్యమళమ్మున్. 320

వ. అప్పరమేశ్వరుండు. 321

క. రే నిద్రించుఁ బ్రభాతం, బైనన్ మేల్కని సృజించు నంబువులఁ దగం
దా నం దిడుఁ దనవీర్యము, దాన మహాండ మగు హేమతాస్ఫురితం బై. 322

వ. తదనంతరంబ. 323

తే. బ్రహ్మఁ గల్పించి దానికిఁ బతిఁగఁ జేయ
నమ్మహాత్ముఁ డహంకార మావహించి
మనసుఁ బదియింద్రియమును బుద్ధిని ఘటించి
చదలు మొద లగుభూతపంచకముఁ జేయు. 324

వ. అయ్యాకాశపవనాగ్నిజలభూము లగుభూతంబు లేనింటికి గుణంబులు గా శబ్దస్పర్శరూపరసగంధంబు లావహించుం గ్రమంబున దేవమునిదానవగంధర్వకిన్నరనరాదిజంతుజాలంబులం గల్పించు నన్నియు నహంకారవ్యాప్తంబు లయి యవ్యక్తసాగరంబున మగ్నోన్మగ్నంబు లగు చుండు. 325

క. విభుఁ డావిష్ణుం డేత, త్ప్రభవస్థితివిలయముల శుభము నశుభంబుం
బ్రభు వై తగఁ గాంచి నడపి, విభవోజ్జ్వలకేలి సల్పు వినుము మహాత్మా. 326

తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము, లింద్రియంబు లహంకార మిద్ధతేజ
మనము బుద్ధి యవ్యక్తంబుసహిత వేద, వేద్యతత్త్వంబు లీచతుర్వింశతియును.

వ. అధ్యాత్మాదులు సెప్పెద నాకర్ణింపుము. 328

సీ. శ్రోత్ర మధ్యాత్మంబు సూవె శబ్దం బధి, భూతంబు [1]దిక్కులు పురుషముఖ్య
యధిదైవముల్ చర్మ మధ్యాత్మ మందలి, [2]సంస్పర్శ మధిభూతసంజ్ఞకంబు
దానికి నధిదైవతంబు [3]మరుత్తు నే, త్రంబు దా నధ్యాత్మకంబు రూప
మధిభూత మాదిత్యుఁ డధిదైవతము జిహ్వ, యధ్యాత్మకము రస మారయంగ
తే. దానియధిభూత [4]ముదకము దదధిదైవ,తంబు ఘ్రాణ మధ్యాత్మంబుదలఁపగంధ
మనఘ యధిభూత మగుఁ దదీయాధిదైవ,తంబు మేదిని యండ్రు విద్వజ్జనమ్ము.

వ. ఇది బుద్ధీంద్రియప్రపంచంబు. 330

సీ. పాదపాయూపస్థ పాణివాగ్వర్గంబు, గర్మేంద్రియము లివి నిర్మలాత్మ
యధ్యాత్మములు వాని కగు నధిభూతముల్, గంతవ్యమును విసర్గంబు నోలి
నానందమును విను మనఘ కర్తవ్యవ,క్తవ్యంబు లన నధిదైవతములు
వాసుమిత్త్రప్రజాపతిశక్రవహ్నులు, మఱి యహంకారంబు మనను బుద్ధి
తే. పూజితాధ్యాత్మకము లధిభూతవృత్తి
వెలయు నభిమానమంతవ్యములును నిశ్చ
యంబు నధిదైవములు మేధ యమృతకరుఁడు
బ్రహ్మ మిది వేదవాక్యనిర్ణయవిధంబు. 331

క. ఇవి యెల్ల విష్ణునం దు, ద్భవము లయముఁ బొందుచుండు బహువీచికల
ర్ణవమునఁ బొడమి యడఁగుమాడ్కి విశేషము గల్గ దతనికిఁ విభుఁ డగుటన్.

క. విను మవ్యక్తం బనఁగాఁ, జను మూలప్రకృతి పురుషచైతన్యము నె
క్కొనినం జేతన యగుచు భు,వనతంత్రం బెల్ల నడపు వైభవ మెసఁగన్. 333

ఆ. అట్లు లోకకర్త యగు నంబుజాక్షుండు, పట్టుఁగొమ్మ భావభవహరుండు
హరునియనుమతమున నఖిలాబ్జజాండంబు, లట్లు పుట్టఁ జేసి యడఁచుచుండు.

వ. ఇట్లు సెప్పి సనత్సుజాతుండు నారదుం జరితార్థుం జేసె నని చెప్పి భీష్ముండు
భీమాగ్రజుతో వెండియు. 335

ఉ. ఇంతకు మూల మై యిరువదేనగుతత్త్వ మనంగ వేదవే
దాంతపురాణవేద్యుఁ డగునప్పురుషుండు వెలుంగు వాఁడ కా
లాంతకుఁ డైనయచ్యుతుఁ డనంతుఁడు యోగిజనాంతరంగవి
శ్రాంతుఁడు విష్ణుఁ డవ్యయుఁ డసంగుఁడు గౌరవవంశదీపకా. 336

వ. అనిన విని యజాతశత్రుండు సరిత్పుత్త్రునితో నియతు లయి యగ్నులు దమ
యంద సమాహితంబులు సేసికొని మహాత్ములు నిజాత్మల నప్పరమాత్ము నెట్టి
వానిం గా భావింతు రెఱింగింపవే యనుటయు నతనికి భీష్ముం డి ట్లనియె. 337

క. అమృతోత్పత్తిసమయమున, నమరులకును దానవులకు నని వాటిలె నం

1 వాయువు; దివియును. 2 స్పర్శన మధిభూత. 3 విద్యుత్తు. 4 ముదుపతి (వ.ప్రతి) దదధి.

దమరులు దప్పిం జేడ్పడి, కమలభవుని నాశ్రయింపఁ గా నియతిమెయిన్. 338
వ. అతండు నారాయణు నాత్మయందు నిలిపి. 339
తే. భక్తవత్సల పరమాత్మ పద్మనేత్ర, సర్వభూతమహేశ ఋక్సామయజురు
పాస్య సాధుసంరక్షణ పరవిహార, సురలు రిపులచే నలఁగిరి శరణ మగుము.
వ. అని సంస్తుతిపూర్వకంబుగాఁ బ్రార్థించె నట్టియెడ. 341
క. జలదస్వనసన్నిభమై, యొలుఁ గొక్కటి సదలఁ జెలఁగె నే నిదె మిమ్ముం
దెలిపింపఁగ వచ్చితి నను, విలసద్వర్ణములు గాఢవిశదంబులు గాన్. 342
వ. తదనంతరంబ యకుంఠితవిక్రముం డగు వైకుంఠుండు. 343
క. గరుడారోహణలీలా, సరభసుఁ డై చక్రగదలు శార్ఙ్గముఁ జంచ
త్కరముల వెలుంగ నడరి య, సురగణములఁ ద్రుంచె సురలు చోద్యం బందన్.
వ. ఇట్లు నిర్జించి తత్క్షణంబ యతం డంతర్ధానంబు నొందిన సంతసంబును నచ్చెరువును
బెనంగొను డెందంబులతో బృందారకబృందంబు లిమ్మహాత్ముం డెవ్వం డేమి
భంగి వాఁ డెఱింగింపవే యని యడిగిన నజుం డితండు విష్ణుండు వైకుంఠాభిధానం
బగు మూర్తివిశేషంబున విహరించె విష్ణునివిధం బిట్టి దని యెఱుంగను నెఱింగిం
పను శక్యం బగునే యయిన నొక్కతెఱంగునం దెలిపెద నట్టియితిహాసంబు
గలదు వినుం డని పలికి వినిపించె ధర్మనందనా యా నిర్మలవాక్యంబు లుపన్య
సించెద దాన నీ యడిగిన యర్థంబు దేటపడు నాకర్ణింపుము. 345

గరుత్మంతుండు మునులకు విష్ణుదేవుని మహిమాతిశయంబు సెప్పుట.

సీ. హిమగిరిమీఁద ననేకమునీంద్రులు, సిద్ధులుఁ గూడి గోష్ఠీసుఖంబు
ననుభవింపఁగ లీల నచటికి వచ్చి సుపర్ణుండు వారికిఁ బ్రణతుఁ డగుడు
వా రభినందించి గారవంబున సుఖా, సీనుఁ గావించి యర్చించి ప్రీతి
నతనితో సల్లాప మాచరించుచు నుండి, యొక్కటి యడిగెద ముజ్జ్వలాత్మ
తే. యనిన నాతండు ధన్యుండ నైతి మీర, లెద్ది యడిగెద రేను నా యెఱింగినంత
యతులమతులార చెప్పెద ననుడు వార, లెలమి నవ్విహగేంద్రున కిట్టు లనిరి.
క. ప్రియభక్తుండవు భక్త, ప్రియుఁడును విష్ణుండు నీవు ప్రియుఁడై భక్తుం
డయి వర్తింతు విభుకడ, దయఁ దెలియఁగఁ జెప్పవే యతని తెఱఁ గెల్లన్. 347
వ. అని యడిగిన నతండు వారల కిట్లనియె. 348
క. స్థూలప్రకారమున నీ, త్రైలోక్యము గావఁ బూని దయ చిగురొత్తన్
లీలఁ బ్రవర్తింపఁగ మన, మాలోకింతు మది గనుట యన వచ్చునొకో. 349
ఉ. ఏనును మీరు నేల మఱి యెవ్వరు దక్షులు విష్ణుచందముం
బూని యెఱుంగ నవ్విభుఁడు భూరిదయారతి నాకు నేర్పడం
దాను మహాద్భుతంపుఁజరితంబులు సూపుచు భాషణామృతం

బానఁగఁ జేసి నాచెవుల నవ్విధముం దెలియంగఁ జెప్పెదన్. 350

సీ. అమరేంద్రు నిర్జించి యమృతంబు గొనిపోవు, నప్పుడు వీతెంచె నాకసమున
మెచ్చితి విహగేంద్ర యిచ్చెద వరము నీ, కనుమాట యది విని హర్ష మెసఁగ
నెవ్వరో యెఱుఁగ నిన్నెఱిఁగించి మఱి వర, మి మ్మంటి దానికి నెలమిఁ నగుచుఁ
గాలంబుతోఁ గూడఁగా నెఱింగెదవు వా,హనమవు గమ్ము నా కనుచుఁ బురుషుఁ
తే. డొక్కఁ డుజ్జ్వలతేజోమయుండు దోఁచి,జరయు మరణంబు లేక యసురలసురల
నోర్వఁ జాలినబలముతో నుల్లసిల్లు, మని వరం బిచ్చె నిచ్చిన నధికభక్తి.

వ. ఏను దండప్రణామం బాచరించి. 352

క. నీవాహన మయ్యెద రథ, మీా వెక్కఁగఁ గేతు వై వహింతుఁ బెనుపు నా
కీవరము నిచ్చి మనుపుము, నావుడు నవుఁ గాక యని మనఃప్రియ మెసఁగన్.

వ. పలికి యంతర్హితుం డయ్యె నంత సంతసంబు నచ్చెరువును బెరయుమనంబుతో మదీయజనకునిపాలికిం జని యీవృత్తాంతం బెఱింగించిన నతండు వికసిల్లుచు నావదనంబు వీక్షించి ధన్యుండ వైతి వమ్మహాత్ముండు నారాయణుండు నీవలనియనుగ్రహంబున సల్లాపసౌఖ్యంబుఁ బ్రసాదించెఁ దపంబున నేకయోగసమాధి నవలంబించి యేను దన్నెఱుంగుటం గోరి యారాధించిన నాకు నీలశ్వేతపీతారుణపింగళంబును బహూదరపాదపాణిశిరోనేత్రంబును నైనదివ్యగాత్రంబు సూపి సంగంబు గలయంతరంగంబున నన్నెఱుంగ వచ్చునే నిస్సంగుండవై యెఱింగెదవుగాక యనియె నట్టియవ్విశ్వరూపునకు శాశ్వతపరిచర్య సేయం గలవాఁడ వగుటం గృతార్థతం బొందితి బదరికాశ్రమంబున కరిగి యచ్చట సకలలోకసేవ్యుం డగునాభవ్యమూర్తి సేవింపు మని యానతిచ్చిన నయ్యెడకు ముదంబునం బొదలుచుం బోయి. 354

సీ. అచట నారాయణు నచ్యుతు హరిఁ బుండ,రీకాక్షు గోవిందు లోకజనకుఁ
గని భక్తిఁ బ్రణమిల్లి వినుతి సేయంగఁ బీ,తాంబరకలిత మై యష్టభుజము
శంఖచక్రగదాసిశార్ఙ్గధరంబును, నైనరూపము దాల్చి యవ్విభుండు
సిఱునవ్వుతోడ వచ్చితి మేలు సేసితి, రమ్మంచుఁ దా నుత్తరంపుఁదూర్పు
తే. దెసకు నల్లన పోవఁ బెంపెసఁగఁ గడఁగి, పాఱవలయు నాకెమ్మెయిబహుసహస్ర
[1]యోజనంబులు నని వితతోజ్జ్వలాగ్ని, యద్భుతముగ ననింధనమై వెలుంగ.

వ. కని యప్పావకుం బావకద్యుతి యగునమ్మహాయోగి ప్రవేశించి యందు శివాసహితుం డై శివుఁడు దపంబు సేయఁ [2]దదీయసంవిత్సౌఖ్యం బనుభవించి యయ్యనలంబు గడచి యరుగుచుండ నేనును బథిశ్రమాభిభూతుండ నగుచు విడువక వెనుకఁ బోవుచుండితి నిట్లు మఱియునుం బెద్దయు దవ్వు సని యద్దేవుండు భాస్కరకిరణంబులకుం బ్రవేశంబు లేనిమహాతమంబు సొచ్చె నచ్చటం జూడ్కి సెడి మూఢత్వంబు నొంది. 356

---

1 యోజనములని-చని. 2 దదీయసందర్శనసౌఖ్యం.

క. ఆదేవుఁ జిత్తమున నిడి, యాదిపురుష కరుణ నన్ను నరయు [1]మెచటికో
యేది గతియొ నా కనఁగా, నీదెస రమ్మనుచుఁ దీపు వెలుఁగుం జూపెన్. 357

క. మది భేదము మై దప్పియుఁ, గదిరిన నే శరణు వేఁడఁగాఁ దమ మెల్లం
దుది వోయి లేక తక్కను, హృదయానందకర మైనయెడ నై యుండెన్. 358

తే. పట్టపగలింటిసూర్యునిపగిది నతఁడు, దోఁచె సూర్యేందుతారకద్యుతుల కచటు
గోచరము గాదు దేవతాకోటి యాది, యైనజంతువులకు నగమ్యస్థలంబు. 359

క. దుందుభినిస్వనములు నా, నందనమృదుమధురగీతనాదములుఁ జెవిం
బొందె మకరందబిందు, స్యందికమలసుభగనదులు నచ్చటఁ దోఁచెన్. 360

క. సురలకు నిమ్మెయిఁ [2]దేజ, స్స్ఫురణము లే దన్నయట్టిపొలుపున వెలుఁగన్
నరులం గొందఱఁ గాంచితిఁ, దరుణులనుం గంటి నద్భుతతమాకృతులన్. 361

తే. వారు పూజ లొనర్పంగ గారవంపుఁ
జూడ్కి నద్దేవుఁ డందఱఁ జూచు చరిగె
మఱియు నట తత్ప్రదేశంబు మహితవహ్ని
మయతఁ జేసి భయంకర మయి వెలింగె. 362

వ. అచ్చట నే నతనిం గానక. 363

క. భ్రమ గొని యద్దేవునిఁ జిత్తమునం దిడి శరణు శరణు దయఁ గావుము న
న్నమితైశ్వర్య యనుడు శీతమధురలలితాక్షరములఁ దా నిట్లనియెన్. 364

క. నిను నే నుఱుతునె నీ దగు, జనకునిచే నన్ను విని సుసంగతమతి వై
చను దెంచు టే నెఱుంగనె, వినతాసుత యిందు రమ్ము విడువుము భయమున్.

వ. నన్నుం గానమికిం గలంక వలవదు. 366

క. మమకారాహంకారము, లమతిం జొర నీక నిశ్చలం బగుచూడ్కిన్
సమవేతరూపు నన్నున్, శమభరితాత్మకులు గంద్రు సారవిచారా. 367

తే. నీవు నామీఁది వేడుక నెఱయ నిష్ఠ, తోడఁ దలఁచుట మామకస్థూలరూప
దర్శి వై యుండు దని నన్ను దయ దలిర్ప, గారవించిన ననలంబు క్రందువాసె. 368

వ. ఇవ్విధంబున సుఖం జేసి ననుం గొల్పించుకొని మఱియు దవ్వు సని యాకాశం
బున కెగసిన నేనుం దోన తగిలి పోవ నంతర్ధానంబు సేసె నిట రమ్మను నెలుంగ
యాధారంబుగా నాచక్కటికిం బోయి. 369

క. కమనీయహంసకులసం, గమశోభిత మైనయొక్కకమలాకరముం
బ్రమదమున దాన నవగా, హము సేయుచు నున్నతన్ను నచటం గంటిన్. 370

క. నాదిక్కు గనుంగొని తా, నాదరమునఁ బిల్చె నేను నచటికిఁ జని యం
దాదేవునిఁ గానమికి వి, షాదం బందుమదితోఁడఁ జంచలదృష్టిన్. 371

చ. కలయఁగఁ జూడ నద్భుతము గాఁగ ననేకశతాగ్నిహోత్రముల్

---

1 మెచటికిం, బోదు గతి యెద్ది యనఁగా. 2 జేత, స్స్ఫురణము,

వెలుఁగుట గాన వచ్చె బహు వేదరవంబులు వింటిఁ దత్ప్రవ
ర్తిలఁ బొడగాన నట్టియెడ దారుణరూపసుపర్ణసంఘముల్
బలువిడి నాపయిం గవిసె భ్రాంతుఁడ నైతి భయంబు పెంపునన్. 372

ఆ. అట్లు భయముఁ బొంది యచ్యుత శివ సహ,స్రాక్ష వేదమయ యనాదినిధన
త్రిభువనైకనాథ త్రినయన గోవింద, పద్మనాభ హర కృపావిధేయ. 373

క. అని మఱియుఁ బెక్కుపేర్లన్, వినుతించుచు శరణు వేఁడి వినతశిరస్కుం
డును ముకుళీకృతహస్తుం, డును నై యే నుండ [1]దేవుఁడు ప్రసాదమునన్. 374

క. [2]తనుఁ జూపి యోడ కోడకు, వినతాసుత యనియె నపుడు వినుఁ డే మొదలం
గనినబదరికాశ్రమ మ,య్యె నచటు విష్ణుప్రభావ మే మన వచ్చున్. 375

ఉ. అప్పరమేశ్వరుండు లలితాష్టభుజం బగురూపు దాల్చి తా
నెప్పటియట్ల నిల్చెఁ గని యేను మనంబున నద్భుతంబుతో
ముప్పిరి యైనకౌతుకము మోదము నెక్కొన నాకు సత్కృపం
జెప్పెడుఁ గాక యెట్లు నని చేరితి నంజలి మాళిఁ జేర్చుచున్. 376

వ. చేరి వినయావనతుండ నయి దేవా యేను భవత్పాదభక్తుండ నేని నీదయకు భాజనంబ నేని నాకు వినం దగు నేని దురధిగమసారం బైనభవదీయప్రకారం బిట్టి దని యెఱుంగునట్లుగాఁ [3]జెప్పవే యనిన నాసర్వలోకశరణ్యుండు గారుణ్యామృతమయం బైనచూడ్కి నామీఁద నొలయ ని ట్లనియె. 377

→ విష్ణుదేవుఁడు గరుత్మంతున కుపదేశించినయాత్మతత్త్వప్రకారము. ←

సీ. అనిమిషగంధర్వదనుజు లాదిగ నెవ్వ,రును విను నాయున్నరూపెఱుంగ
రఖిలభూతములు నా యం దుద్భవించు వ,ర్తించు లయించు వర్తింప నేను
వానివశంబున [4]వసియింతు సర్వంబు, నందును నాతత్త్వ మధిగమింప
నగు నగ్నియాత్మ సమాహితంబుగఁ జేయఁ, గామవర్జిత మహంకారవిముఖ

తే. మజడ మపరిగ్రహం బహింసానుమోది, క్రోధరహితంబు నిర్మలబోధయుతము
నిత్యతృప్తంబు శాంతంబు సత్యభక్తి, యైనచిత్తంబు గలసియతాత్మకులకు. 378

వ. సాంఖ్యయోగయుక్తులు బహిర్దర్శను లై నిశ్చయరహితు లై రేని నస్మదీయతత్త్వంబు గాన నేర రది మోహపంకమగ్ను లగువారికి నుపవాసంబుల నియమంబుల వ్రతంబుల నెఱుంగ శక్యంబు గా దేకాంతికధ్యానపరుల కెఱుంగుట గలుగు రజస్తమోదూషితంబు గాక కేవలసత్త్వాధిష్ఠితం బయిన జ్ఞానంబున నన్నవలంబించునది సూక్ష్మసరణి వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధనామంబులం జతుర్విధంబుల విభక్తుండ నై ప్రాణులయం దాత్మబుద్ధ్యహంకారమనోరూపవ్యాపకత్వంబు నొంది యుండుదు నిట్టిది మదీయస్థూలప్రకారంబు గశ్యపనందనా నీవు మన్మనస్కుండవు మద్భక్తుండవు మత్పరాయణుండవు నై మత్స్వరూపవేది వగు మనియె నని చెప్పి సుపర్ణుండు. 379

1 దేవుఁ డతిశయకరుణన్. 2 నను జూచి యోడ కోడకు. 3 బ్రసాదింపవే. 4 వర్తింతు.

క. పురుషవరులార యద్భుత, తర మగుహరిదివ్యచేష్టితము నాకుం ద
త్కరుణం దోఁచినయట్టిది, పరిపాటిని మీకుఁ దేటపఱచితి భక్తిన్. 380
వ. అనిన విని యమ్మునిసిద్ధజనంబులు పరమాదరంబున నప్పుణ్యదేవు దీవించి యా
మంత్రణంబు సేసి హర్షోత్కర్షంబునం జిత్తంబులు జొత్తిల్లఁ దమలోన. 381
సీ. అక్కజం బగుచున్నయిక్కథ యితనిచే, విని కృతార్థుల మైతి మనిరి మఱియు
బుణ్య మాయుష్యంబు భూతిప్రదము భక్తి, వినినవిప్రుఁడు వేదవిద్య పెంపు
నృపవైశ్యశూద్రుల నుపమానజయధన, సౌఖ్యంబులను గండ్రు సర్వజనుల
కిహాపరసిద్ధుల కిది సాధనం బగు, నని పల్కి యాత్మేచ్ఛఁ జనిరి దీని
తే. బ్రహ్మసురలకుఁ జెప్పినభంగి వసువు, లవనిసురు లయి వచ్చి మాయమ్మపాల
నున్ననా కర్థిఁ జెప్పి రయ్యున్నరూపు, నీకుఁ జెప్పితిఁ గురుకులనృపవరేణ్య. 382
వ. అని చెప్పి దేవవ్రతుండు వెండియు నిట్లనుఁ బాండవాగ్రజా వైకుంఠసుపర్ణ
సంవాదం బగునీయాఖ్యానంబునకు నభిప్రాయం బాకర్ణింపుము. 383
తే. వివిధసంకల్పయజ్ఞముల్ విడిచి యాత్మ, యందు నిష్ఠమై నగ్ని సమాహితముగఁ
జేసి నిస్పృహుఁ డై విష్ణుఁ జిత్తవృత్తిఁ, జేర్చువాఁ డవ్యయస్థితిఁ జేర నేర్చు.
వ. అని యిట్లు భీష్ముండు విష్ణుస్వరూపజ్ఞానప్రకారం బితిహాసరూపంబున ధర్మజు
నకుం జెప్పె నని చెప్పిన నప్పురుషవరులయడుగుటలును జెప్పుటలును లోక
హితంబు లై యింత యొప్పి యుండునే యటమీఁదిసంభాషణావిశేషంబులు
సెప్పు మని యడుగుటయు. 385
చ. మునిహృదయాబ్జశాంతిమధు మోదవినోదిమరాళ గాఢచ
క్రనిహతశూలనిర్మథితరాక్షసయూథ నితాంతభక్తిభా
వనరమణీయ వేదపరివాదనిరర్గళసేవనీయ ని
త్యనిరుపమాననిర్మలనిరంజనఖేలన ధర్మపాలనా. 386
క. సదయాపాంగా పరిణా, మదశాసంగమనిరాస మధురతమాంగా
మదశోకరహితచేత, స్సదనా సంజనితసముపసంహృతమదనా. 387
మాలిని. గరుడవృషపతాకా కల్పితాశేషలోకా
సురపరిషదుపాస్యా శుద్ధసంవిద్వికాస్యా
పరమమహిమసీమా భవ్యకారుణ్యధామా
నిరతిశయగుణాలీ నిష్కళానందశాలీ. 388
గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారతంబున నానుశాసనికపర్వంబు
నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ

శ్రీగణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, ద్వితీయాశ్వాసము.

మయవక్షస్స్థల గౌ
రీమయవామార్ధ బంధురీకృతసౌంద
ర్యామృతరస కీర్తనవి
ద్యామయ నిగమాంత వేద్య హరిహరనాథా. 1

అష్టావక్రుం డనుమునికుమారునిచరిత్రము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు నారాయణస్వరూప
నిరూపణప్రకారంబు విని యజాతశత్రుండు సంజాతప్రీతుం డై పితామహుతోఁ
గన్యాదానంబునకు వరుం డెట్టివాఁడు గావలయు ననుటయు నక్కురువంశ
వరుం డీవిషయంబున నొక్కయితిహాసంబు గలదు విను మని యమ్మానవపతి
యాననం బాలోకించి. 2

సీ. అనఘ యష్టావక్రుఁ డనుబ్రహ్మచారిస త్తముఁడు వదాన్యుఁ డ న్తాపసోత్త
మునికూఁతు సుప్రభ యనుకన్యఁ బెండ్లిగాఁ గోరి యాతనినడుగుటయు నతఁడు
నీవు యోగ్యుండవు నీ కిత్తు నాపుత్త్రి, నంతకు నుత్తర మరిగి రమ్ము
నావుడు సంయమినందనుం డెందుల, కరుగుదు నేపని యాచరింతుఁ
తే. బనుపు మనుడు వదాన్యుండు ధనదుపురము
గడచి హిమగిరి కరుగుము మృడునిగుఱిచి
గిరిజ దప మొనరించె నగ్గిరితటమునఁ
దత్ప్రదేశంబు పుణ్యంబు దానియందు. 3

క. ఆడుచుఁ బాడుచు గణములు, గూడి చరింపంగ గిరిజకుం బ్రియముగఁ దా
వేడుక నమ్మృడుఁ డెప్పుడుఁ, గ్రీడించుచు నుండు మునులు గీర్తింపంగన్. 4

ఆ. అది పవిత్రదేశ మచ్చటు సూచుచుఁ, గడచి చనఁగ నీపకాననంబు
గాన వచ్చు నందుఁ గట్టిప్రాయమునది, పుణ్యమూర్తి యమలబుద్ధి యొూర్తు. 5

క. వసియించు నమ్మునితోఁ బ్రియ,మున లారఁగఁ గాంచి వచ్చునప్పుడ ప్రమదం
బెసఁగంగఁ బెండ్లి సేసెద, ననదృశరూపగుణవర్తనాన్వయవిద్యా. 6

సీ. అనిన నష్టావక్రుఁ డట్ల కా కని చని, బాహుదాతీరభూభాగవర్తి
యై రాత్రి గడపి ధనాధిపుప్రోలికి, నరుగంగ నతఁ డమ్మహాత్మురాక
విని యెదురేతెంచి వినయంబుతోడఁదో,డ్కొనిపోయి మహితపూజన మొనర్చి
యూర్వశి రంభ తిలోత్తమ మొద లగు, నప్సరోవనితలయాటపాట
తే. లాదిగాఁ గలవివిధవినోదకృతుల, ననుదినంబు నారాధింప నందు నిల్చె
నమ్మునీంద్రుండు దగులు లే కభిమతప్ర,వర్తనంబుల నొక్కసంవత్సరంబు. 7

వ. పదంపడి ధనదుండు నీ కేమి సేయవలయుం జెప్పెదం జెప్పు మనిన నతండును సర్వంబును సంపన్నంబ నీవు నిత్యసంపద నున్నతుండ వై యుండు మే నొక్కమునిపతి సెప్పినపనికై పోయెద నీతోడి వేడుక నిల్చితి నింతియ కాని నా కభ్యర్థనీయం బొండు లే దని పల్కి యట వోయి. 8

సీ. హిమశైలతట మెక్కి గౌరీశ్వరక్రీడన,స్థలిఁ గాంచి మ్రొక్కి ప్రదక్షిణముగఁ
జని యట యరుగంగ మునివరుఁ చెప్పిన, [1]కడిమిలేమ్రాఁకుల యడవి దోఁచె
దానిఁ బ్రవేశింపఁ గా నందు మణిహేమ, మయచిత్రరమ్యహర్మ్యము లనేక
ములు గాన వచ్చె నుజ్జ్వలసమున్నతరమ్య, హర్మ్యంబు వానిలో నధికవిభవ
తే. సార మై యున్నఁ జూచి తద్ద్వారభూమిఁ, జేరి లోనికిఁ దనపేరు సెప్పి పుచ్చఁ
గన్యకలు పఱతెంచిరి కాంతిరూప, విలసనము లొప్పఁ గొందఱు వినయ మెసఁగ.

వ. పఱతెంచి పరమాదరంబునం దోడ్కొని పోవునప్పు డప్పొలంతులయొప్పు సూడ్కులకుం జిత్తంబునకు వేడ్కలు సేయం జాలినను లోలత్వరాహిత్యంబున నత్యుదాత్తుం డగుచుం జని యభ్యంతరమందిరంబున వివిధరత్నరశ్మివిరాజితం బైనపర్యంకంబున నార్యమూర్తియు ధవళవసనాంగరాగయు రుచిరాభరణభూషితయుఁ బ్రౌఢవయస్కయు నగునొక్కవనితం గని మే లయ్యెడు మనుచు నిలిచిన నయ్యిందువదన యిందు రం డని పలుకుచుం బ్రత్యుత్థానంబు సేసి. 10

క. అమ్మునివరు నాపర్యం, కమ్మునయిం బ్రీతి నునిచి గారవమునఁ బా
ద్యమ్మును నర్ఘ్యము శ్రుతివిహి,త మ్మైనవిధమున నిచ్చి [2]తత్పార్శ్వమునన్. 11

వ. వే ఱొక్కసెజ్జం గూర్చుండె నమ్ముని గలయం గనుంగొని యక్కన్నియల విభ్రమవికారంబులు దనలోచనంబులకు గోచరంబు లగుటకు నొల్లక యిమ్మదవతీజనంబు లిచ్చట నేల యనిన నక్కాంత యక్కన్యల నెల్లం బోవం బనిచి సముచితసల్లాపంబులు సేయుచుండి రాత్రి యగుటయు. 12

ఉత్తరదిశ యష్టావక్రునిచిత్తశుద్ధిఁ బరీక్షించుట.

క. సీ తయ్యో ననుచు నల్లన, యాతనిశయనమున కరిగి యతఁ డెడ యీఁ గా
నాతల్పంబున నొకదెసఁ, బ్రీతహృదయ యై శయించెఁ బృథ్వీనాథా. 13

1 కడపమ్రాఁకులపేరు టడవి దోఁచె. 2 తాత్పర్యమునన్.

క. పదపడి నయమున మెయిమెయిఁ, గదియించి లతాంగి చిక్కఁ గౌఁగిటఁ జేర్పం
గదలనిచిత్తము గలిగియు, మద మేమియు లేక యతఁడు మౌనైయుండెన్.

ఆ. అట్టు లున్నఁ జూచి యత్తన్వి మగవారు, భోగపరులు దాల్మిపొలఁతులందుఁ
గలుగు నవ్విధంబు గాక యేఁ గోరంగ, ననుభవింప కునికి యగునె నీకు. 15

క. సంపదయు దివ్యభోగము, నింపారఁ బరిగ్రహింపుఁ డే మీధన మై
పం పొనరించెద ననుఁ గా,రింపక కైకొని [1]వరింపవే యిచ్చోటన్. 16

సీ. అనిన నష్టావక్రుఁ డతిదూష్య మగుపర, దారాభిగమనంబు దగదు శూద్ర
సతి యైన నధికదోషంబు బ్రాహ్మణపత్ని, యగునేనిఁ బాతక మప్రమేయ
మదియును గాక నే నస్ఖలితబ్రహ్మ,చర్యంబునందుండి భార్యఁ గోరి
యున్నాఁడ ననుడు నీయొప్పునఁ దగిలితి, వనితలు గామార్తి నశతఁ బొంది

తే. వంశహాని దలంపరు వరున కలుక, రాత్మజులఁ జూడ రగ్రజు ననుజుఁ గొనరు
పురుషశతకంబుసంగమంబునను దృప్తి, పనరు దీని విచారింపు మనియె నువిద.

వ. అనిన నమ్మునివరుండు. 18

క. ఇది యేటికార్యముగ నా, మది కెక్కఁగఁ జెప్పి దిట్టమాటలుఁ గలవే
ముదవృత్తి మాను మేఁ జో,యెద నావుడు నామృగాక్షి యెలనవ్వొలయన్.

తే. కార్య మగుటయు నరిగెదుగాక పిదప, నిల్వు మంతకు ననుటయు నీవు నన్నుఁ
గదియ కుండెదవేని నిల్చెద సధర్మ,వృత్తి వగు మని వారించె నత్తపస్వి. 20

వ. ఇట్లు వారించి యిది శాపంబున [2]ముదురుఁదనంబు నొందినబృందారకసుందరి
గావలయు నట్లయ్యేం గా కుండె దీనితెఱంగు నాకెఱుంగఁగ జాలిం బడ నేల
యని యాత్మ నూహించి యూర కుండె నంతఁ బ్రభాతం బైనం గాలోచిత
కృత్యంబులు దీర్పు మని పలికి యప్పొలంతి యుత్తమస్నానీయద్రవ్యంబులు
దెచ్చి యమ్మునియనుజ్ఞ వడసి మృదుకరతలంబుల మేను దొడసి కృతస్నానుం
జేసి యతండు సంధ్యావందనాగ్నికార్యంబు లాచరించిన నమృతోపమానంబు
లగునన్నపానంబుల నతనిం దృప్తునిం గావించి యుచితసంభాషణంబులం బ్రొద్దు
పుచ్చి నిశాసమయం బగుటయు శయనంబునకుఁ బిలిచిన నామునిశ్లోకుండు రా
కున్న నేనుం గన్యక నస్ఖలితబ్రహ్మచర్యంబునన చూవె పరిణతవయస్క నయితి
స్వతంత్ర నై యుండుదుం బాణిగ్రహణమహోత్సవం బనుభవింపు మని పలికిన
నమ్మహాత్ముం డి ట్లనియె. 21

తే. బాల్యమునఁ దండ్రి యౌవనప్రాప్తి మగఁడు
వార్ధకంబునఁ దనయుఁడు వామనయన
నరసి నడపన కా కెందు నంగనలకు
వలసినట్లులు సేయఁగా వచ్చునెట్లు. 22

1 వసింపవే. 2 ముదుకుఁదనంబు.

వ. కావున నీవు నన్నిచ్చినం బరిగ్రహించుట పాడి గాదనుసమయంబునం జూడఁ
జూడ నచ్చేడియ సుభగయౌవనసుందరాంగియు మనోహరవిలాసభంగియు
నయ్యె నైనను దానియందుఁ దగులనిచిత్తంబుతో నత్తపోధనకుమారుండు.
క. ఈయనృతవర్తనము లే, లా యున్ననిజంబు నీతలంపును నిన్నుం
దోయజలోచన చెప్పుము, పోయెదఁ బనులు గల వనిచి పుచ్చుము నన్నున్.
సీ. అనవుడుఁ బ్రీత యై యనఘ సిన్నారయు, తలఁపువఁ జూవె వదాన్యుఁ డిందుఁ
బుత్తెంచె నేను నీయుత్తరదిశఁ జుమ్ము, నీనిష్ఠఁ గాంచితి దీన నతఁడు
నిను మెచ్చు నాదెసమనమునఁ బ్రియమొందు,మరుగుము సుప్రభాపరిణయమున
కనిన నద్దేవికి వినతుఁ డై వీడ్కొని, యరిగి యమ్మునిపతి యాత్మఁ గనియుఁ
తే. దన్ను నడుగంగ సకలవృత్తంబుఁ జెప్పి
యతనిపుత్త్రికఁ బెండ్లి యై యతులధర్మ
భోగగౌరవకీర్తులఁ బొంది జగతి
నతిశయిల్లె నష్టావక్రుఁ డధిపముఖ్య. 25
వ. అని యష్టావక్రదిశాసంవాదంబు సెప్పిన విని యప్పాండవాగ్రజుండు మునుల
వలన శూద్రజాతిభామలయందుఁ బ్రభవించినవారికి బ్రహ్మర్షిత్వంబు గల్గుట యది
యెట్లొకో యని వితర్కింతు నత్తెఱంగు నా కెఱింగింపవే యని యనిమిష
నదీనందను నడుగుటయు నక్కురుపతికిఁ గురుపితామహుం డి ట్లనియె. 26
సీ. నాలుగుజాతులనాతులు విప్రున, కాండ్రుగాఁ గైకొన నగు నృపునకుఁ
దనకులంబున నట తక్కువకులములు, రెంటను బరిణయశ్రీ[1]వహింపఁ
జనువైశ్యునకు నాత్మజాతి శూద్రాన్వయం,బునఁ బెండ్లిగాఁ దగు భూపవర్య
శూద్రున కర్హంబు శూద్రకన్యకఁ బెండ్లి, యగుటయు నిది వివాహప్రకార
ఆ. కథితధర్మ మిట్టిగతిఁ దప్పి ప్రతిలోమ, సరణి నైనఁ గల్గు సంకరంబు
తల్లి [2]యెట్టికులము దానికులంబ యౌ, సన్నుతానులోమసంభవునకు. 27
వ. ఇది సకలజనసామాన్యం బయిన తెఱంగు విశేషించి మునిసత్తములయుత్తమతపో
జ్ఞానవిద్యాప్రభావంబులం జేసి తదీయబీజసంజాతులు యోని యెద్ది యైనను
బ్రాహ్మణుల యగుదురు మహాక్షత్త్రియులు ననులోమవృత్తి నాత్మప్రభావంబుల
నిజబీజసంజనితులకుఁ దమకులంబ కలిగింపం జాలుదురు నీవు వియోనిజాతు లని
శంకించి యడిగితివి వారల యేల [3]పశుయోనిజాతులు నయోనిజాతులును లోను
గా సద్ద్విజులును రాజవరులు నగుట గన్నది గాదె కావున మునివరుల నృపవరుల
వలనం గలిగినజన్మంబు లెల్లను బీజప్రధానంబు లై యతిశయిల్లు వినుము
వసిష్ఠుండు ఋశ్యశృంగుం డగస్త్యుండు సత్యవత్యుద్భవుం డగుకృష్ణద్వైపాయ
నుండు మందపాలనందనులు మఱియు ద్రోణకృపాదులుం బ్రభవించినభంగులు
విందుమ కాదె వార లెట్టివా రయి రెఱుంగవే యివ్విషయంబున మను

---

1 వరింపఁ. 2 కెడకులము. 3 యోనిజాతులు.

వాక్యంబు గల దాకర్ణింపుము. 28
క. మునిజనుల నదుల సిద్ధుల, జననంబులు బుద్ధివృత్తిఁ జర్చింపఁగ నె
వ్వనికిఁ వశంబుగా వవి, తనతనయైనట్ల యై యుదాత్తతఁ బొందున్. 29
వ. అనిన విని యుధిష్ఠిరుండు. 30
ఆ. అనఘ దానపాత్ర మగుట విప్రుఁడు లింగి,యైననో యలింగుఁ డై చరించు
టనో యెఱుంగఁ జెప్పు మనవుడు గాంగేయుఁ,డిట్టు లనియె నమ్మహీశ్వరునకు.

భీష్ముఁడు ధర్మరాజునకు దానపాత్రభూతులతెఱం గెఱింగించుట.

క. విను సద్ద్విజుండు నిజవ,ర్తనమునఁ జరియించు చున్న దానార్హత్వం
బున [1]వెలుఁగు లింగి యైనను, మనుజేంద్ర యలింగవృత్తి మహితుం డేనిన్. 32
వ. అనుటయుఁ బాండవాగ్రజుండు. 33
తే. శ్రద్ధ సాలంగఁ గల్గినజనము లిచ్చు,భూరిదానముల్ దురితంబుఁ బొంద నేర
వేయొడల నని తలఁచెద నేను బుద్ధ, ననుడు నాతని కతఁ డిట్టు లను నృపాల. 34
క. నరవర దుర్దాంతు లయినఁ, బరిపూతులు శ్రద్ధ గల్గుభవ్యులుఁ దారా
దర మొప్ప నిచ్చుదానము, దురితహరమ కాక కీడు దొడరునె యెందున్. 35
సీ. అనుడు ధర్మాత్మజుఁ డతనితో దైవకా,ర్యమునప్పు విప్రుని నతిపరీక్షి
తునిఁ జేయ వలయునే యనఘ పైతృకమువి,ధంబున నన్న నాతండు నీవు
నలఁచినయట్టిద తగవు నావుడు నాన్న,పాలుం డపూర్వసంబంధిసూరి
యాజితపోనిత్యులందు సత్పాత్రము, లెవ్వార లనుటయు నింతవట్టు
తే. వారు సత్పాత్రముల వంశవర్య ధర్మ
భావనమ కాని తత్కృతఘ్నతాపరత లేని
యట్టివానికి నరుఁడు హేమాదు లిచ్చి
పొరయుఁ బదియేండ్లు నరకానుభూతి ననియె. 36
వ. అని భీష్ముండు వెండియు. 37
క. [2]ధరణియుఁ గాశ్యపవైశ్వా, నరమార్కండేయు లోలిన జగద్ధితవా
క్పరు లై రొక్కెడ వారొక,మరి గోష్ఠినిరతి నుండి మనుజాధీశా. 38
వ. అవ్వాక్యంబు లాకర్ణింపుము. 39
క. ఘనతర మగుప్రీ గౌరవ,మున మునిఁగినఁ బాప మఖిలమును రూపుసెడుం
జెనుపునయగ్గలికఁ బొగడు, గనినపయోరాశిఁ బడ్డగడ్డయుఁబోలెన్. 40
తే. సత్కులంబునఁ బుట్టుట సకలవేద
ములుఁ బురాణంబులును శాస్త్రములును జదువు
టయును సద్గతిఁ జేయఁ బ్రౌఢములు గావు
శీలసామగ్రి లేని దుశ్చేష్టితునకు. 41
ఆ. పలుసదువులు సదివి పండితమాని యై, తనదువిద్య నొరుల ఘనయశంబుఁ

1 వెలయు. 2 ధరణిం గాశ్యప.

దూలపుచ్చునట్టి దుష్టాత్మకుని బ్రహ్మ, హత్య వొందు సందియంబు లేదు. 42
తే. వాజిమేధముల్ వేయొక్కవలనఁ బెట్టి, యలఘుసత్యంబు దక్కటి వలనియందు
నిల్పితులఁ[1]దూఁపఁగా సత్యనిష్ఠలోని, యర్థమున కెత్తు వచ్చె నయ్యధ్వరములు.
వ. అని యిట్లు వర్తిల్లునాలుగువాక్యంబులుం జెప్పి. 44
తే. బ్రహ్మచర్యంబుకంటెను బరము మద్య
మాంసములు రెండు నుడుగుట మనుజనాథ
లోకయాత్ర వాటించు [2]చలోలుపతయు
శమముఁ గల్గి వర్తించుట శౌచవిధము. 45
వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నర్థంబును గామంబును నాచరించు కాలంబు లెఱింగింపవే యనుటయు నాపగేయుం డతని కిట్లనియె. 46
తే. రేపకడయును బగలును మాపు వరుస, నర్థధర్మకామంబుల నాచరింప
వలయు వానియం దాసక్తి వలదు సక్తుఁ, డయ్యె నేనియు మేలు ధర్మాభిరతిని. 47
వ. అని మఱియును. 48
క. విను గురుపూజనవిప్రా, ర్చనము లధికపుణ్యములు ధరావల్లభ వి
ప్రుని నిందించుటయును న, గ్నిని వేదము విడుచుటయును గిల్బిషతమముల్. 49
సీ. అనుటయు ధర్మనందనుఁడు దానంబుల, కెవ్వరు పాత్రంబు తేర్పరింపు
మనిన సద్ధర్ములు నక్రోధనులు సత్య, రతులు దాంతులును ధీరత్వయుతులు
నిజకర్మనిరతులు విజితేంద్రియులు సర్వ, భూతహితులు నలుబ్ధులును శుచులు
దానపాత్రములు వేదంబు సాంగంబుగాఁ, జదివి షట్కర్మనిష్ఠలఁ దొడంగి
తే. తత్త్వవిదులైన బ్రాహ్మణోత్తములకీగి, విను సహస్రగుణం బగు విశ్రుతశ్రు
తంబుఁ బ్రజ్ఞయు శీలవృత్తములుఁ గలుగు, వారి కిచ్చుట వంశవిస్తారకంబు. 50
వ. అని నిర్దేశించి భీష్ముండు వెండియు. 51
ఆ. యోగ్యుఁడైనవిప్రుఁడొకరుండు సంతృప్తిఁ, బొంద నధికతృప్తిఁ బొందు దేవ
వితతి మునిసమూహపితృసమాజములు న, ట్లగుట వెదకి తెచ్చునది విశిష్టు. 52
వ. అనిన విని కౌంతేయాగ్రజుం డతనితో దేవపితృమనుష్యపూజలకాలంబు లెఱింగింపవే యనుటయు నతండు. 53
క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపితృసమారాధనవి
ధ్యుపదిష్టకాలములు మ, ధ్యపుసమయము మానుషార్చనార్హం బరయన్. 54
వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 55
సీ. నరనాథ కాలహీనంబును నశుచిసం, స్పృష్టంబుఁ బరిభుక్తశేషమును న
మంత్రకంబును వీతతంత్రంబుఁ గీటకే, శప్రదుష్టంబు రాక్షసులు గొండ్రు
మానసీయద్రవ్యమేనియు సురపితృ, క్రియల దురాత్మకు లయినవారు

---

1 దూన్పఁగా. 2 చలోలుపత్వ, శమముఁ.

గుడిచిన నట్లు యక్కుడుపులఁ జొనుపక, మత్తుని జడుని నున్మత్తుఁ బతితుఁ
తే. [1]క్లీబుఁ గుష్ఠి దేవలకుఁ జికిత్సకునిని, వీతనియమ నపస్మారి శ్విత్రి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గాయకుని సోమ, విక్రయుని వేదవిక్రయువిడువవలయు.
ఆ. వడ్డికిచ్చి కుడుచు వాఁడు ననగ్నియుఁ, బ్రాణివిక్రయమున బ్రదుకునతఁడు
దైవపిత్ర్యములకుఁ దగరు సంధ్యోపాసనములు లేనివారు నరవరేణ్య 57
వ. అనిన విని ధర్మనందనుండు శంతననందనునితో దైవపిత్ర్యంబులగుదానంబులకు
నుత్తమపాత్రంబు లెవ్వ రెఱింగింపవే యనియడుగుటయు నతం డతని కిట్లనియె.

దైవపిత్ర్యంబు లగుదానంబులకుఁ బాత్రభూతుల నిరూపించుట.

సీ. భోజనార్థులఁ దుష్టిఁ బొందించునతఁడును, దెరువాటువలనఁ దస్కరులచేతఁ
జే టొంది ధనము వాంఛించునతండు వ్రతంబున కుద్యాపనంబు సేయఁ
దలఁచి యర్థించునతండును గురుఁ దల్లి, దండ్రుల సంక్లిష్టదారపుత్రు
లనుబ్రోవఁ బడునతండును మహావ్యాధిని, రాసంబు సేయంగ నాససేయు
తే. నతఁడు నిష్పాపుఁ డైనధరామరుండు, నెపుడు భిక్షయ బ్రదుకగునేని నట్టి
యతఁడు దైవపిత్ర్యములకు నతిశయంబు, గల్గుపాత్రంబు లగుదురు కౌరవేంద్ర.
వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. 60
సీ. సత్రంబు సాలయుఁ [2]జలిపందిరియు రచ్చ, కొట్టము వ్రచ్చుట గురుజనముల
నిందించు టాగమనింద దదీయవిక్రయవిధి దద్విలేఖనము గొండి
యము సంధిభేదన మన్యకర్మోపజీవన మకృతజ్ఞత [3]వాసదార
వృత్తిమంత్రసుశాస్త్రవిధ్వంసనము మద్యలోల ననాధను బాల వృద్ధఁ
తే. దాపసిని భీతి వంచనఁ దలరఁ జేయు
టతిథిపుత్రభృత్యులకు నాహారకలన
మాచరింపక కుడుచుట యార్యకోటి
నిరయహేతువులుగఁ జెప్పు నృపవరేణ్య. 61
సీ. విషశస్త్రకేశముల్ విక్రయించుట శస్త్రములచేత కన్యాజనులను విప్ర
తతిని గోగణమును దఱిసి పోవుట యుపాధ్యాయు సభక్తికుం డైనభృత్యు
విడువుమార్గముఁ గ్రంపనడిచి కొయ్యలుప్రాఁతి, చెఱుచుటనరకంబుసేయుసంద్రు
నేరమి లేకయు నెప నిడి యర్థంబు, గొనురాజుఁ బ్రజరక్ష వినికి గలిగి
తే. యాచరింపనివిభుఁడును నప్పనంబు, పలుకుబడి దప్పి కొనియెడుపతియు గోవు
ముక్కుఁ గుట్టెడువాఁడుఁ దన్ముఖ్యఘాతి, యగునతండు నధోగతి కరుగువారు.
సీ. ధర్మంబుభయమునదారిద్ర్యసంబాధమున రోగమును బాపములఁ దొఱంగఁ
జేతకు నైనఁ జేసినదేవకార్యార్థపశుహింసనంబును బరమతపము
శుశ్రూషయును గల్గి శ్రుతము సంపాదించి, యప్రతిగ్రాహకుఁ డైన మద్య

---

1 కుష్ఠుఁ క్లీబు దేవలకునిఁ జికిత్స, కుని నపస్మారి ఖలుఁ గృతఘ్నునిని రాజ. 2 జలివిందిరియు.
3 పారదార.

మాంసపరస్త్రీసమాగమవైముఖ్య,మున నాశ్రమస్థులఁ దనకులంబు
తే. వారి భరియించినను హేమవస్త్రమంది
రాన్నపానంబు లొసఁగిన నాశ్రయంబు
దీనులకు నిచ్చినను హింస మానినను స
మంచితస్వర్గలక్ష్మి సిద్ధించు నండ్రు. 63
సీ. రచ్చకొట్టంబు నారామంబుఁ గూపంబుఁ, బ్రపయుఁ గావించుట భయభరార్త
కోటి గాచుట కన్య గోవు వాహనము దా,సుని దాసి నిచ్చుట దనకుఁ గీడు
సేసిన సైఁచుట చెలులఁ జుట్టంబులఁ, బ్రోచుట పెక్కండ్ర [1]పొంటెఁ గార్య
మునఁ బరాక్రమమున ధనమునఁ దా నల, జడిపాటు దుష్కర్మసరణిఁ బొరయ
ఆ. కునికి నాకలోకమునకు నిచ్చెన లగు, నెక్కులమునఁ [2]బుట్టిరేని బహుసు
తుండు నతికృపాన్వితుఁడు వేయునెలలపై, బ్రతికినతఁడుఁ గంద్రు త్రిదశపదము.
వ. అని నిర్దేశించి. 65
ఆ. నరకవాసకారణము నెఱింగించితిఁ, బుణ్యలోకహేతుభూతములును
దేటపడఁగఁ జెప్పితిని గురుసంతతి, శ్రేష్ఠ యింక నేమి సెప్పవలయు. 66
వ. అడుగు మనినం గాంగేయపూర్వజుండు శాంతనవుతో బ్రహ్మహత్యాసమంబు
లని కొందఱు గొన్ని కర్మంబు లుగ్గడింతురు హింస లేకయు నట్లయ్యెడునవి
యెయ్యవి వాని నేర్పడ నెఱింగింపవే యనుటయు నతం డతని కి ట్లనియె. 67
సీ. దివ్యబోధాఢ్యు వేదవ్యాసమునినాథు, నడిగితి నొక్కనాఁ డధికభక్తి
నిట్లని యాసంయమీంద్రుండు గృప నాకు, నెఱిఁగించె ననఘ నాయెఱిఁగినట్టి
విధము లెఱింగింతు వినుము విప్రునిఁ గృశు, నామంత్రితునిఁ జేసి యతఁడు గుడువ
వచ్చినఁ బెట్టమి వరకులంబును సార, విద్యయుఁ గలవిప్రువృత్తి గొనుట
తే. నీరు ద్రావంగ గోవు లేతేర విఘ్న, మాచరించుట బధిరపంగ్వంధధనము
లపహరించుట వేదశాస్త్రాదినింద, బ్రహ్మహత్య లెట్టట్టుల పౌరవేంద్ర. 68
తే. అలుకఁ బురి నూర వనమున నగ్ని యిడుట, పాపశీలతమై బొంకి బ్రాహ్మణునకు
నధికతర మగుశోకంబు నావహించు, టంచితాచార బ్రహ్మహత్యాసమములు. 69
తే. రూపగుణశీలముల ననురూపుఁ డైన, వరున కీక కన్నియఁ దనవలసినట్ల
తగనివానికి నిచ్చుట ధర్మదేవ,తాతనూభవ బ్రహ్మహత్యాసమంబు. 70

భీష్ముఁడు ధర్మరాజునకుఁ బుణ్యతీర్థవిశేషంబుల నెఱింగించుట.

వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రుతోఁ బుణ్యతీర్థవిశేషంబులువిన వలతుం
జెప్పవే యనుటయు నమ్మహీపతికి నమ్మహాత్ముం డి ట్లనియెఁ దొల్లి గౌతముం
డడుగ నంగిరసుండు దీర్థంబులు గొన్నింటిప్రకారంబు సెప్పె నప్పరిపాటి
సెప్పెద నాకర్ణింపుము. 71
సీ. సప్తదినంబులు చంద్రభాగను విత,స్తను నూర్మిమాలినిఁ దగ వసించి

1 పొగడు కార్య. 2 బుట్టెనేని.

యాహారవిరహితుం డై యుండ మునిసమా,నుం డగుఁ గాశ్మీరమండలమున
నదులు గొన్ని మహావనము సొచ్చి పాఱు ది,వంబు సిద్ధించుఁ దదంబుసేవఁ
బుష్కరమ్ముఁ బ్రభాసమును నైమిశము నింద్ర, మార్గంబు దేవికాస్వర్గబిందు
తే. లును సమవగాహనంబున జనుల నప్స, రస్సమేతవిమానవర్తనులఁ జేయు
నవనినాథ హిరణ్యబిందువుఁ గుశేశ, యంబు నెల్లపాపంబులనపనయించు. 72

వ. గంధమాదనసంగత యైనయింద్రతోయయుం గురంగదేశగత యగుకరతోయ
యుం ద్రిరాత్రోపవాసోపేతస్నాతకులకు నశ్వమేధఫలంబు గలుగం జేయు. 73

తే. కనఖలమున గంగాద్వారమునను నీల, భూధరమునఁ గుశావర్తమునను బిల్వ
కమున సుస్నాతుఁ డై పాతకములుదొఱఁగి, నాకలోకవిహారంబు నరుఁడు వొందు.

క. భాగీరథి యెచట నుద, గ్భాగమునను శివునినెలవుప్రాంతమునఁ జనుఁ డ
ధీగణ్య [1]యచట నెలకు స, మాగతు లగుసురలఁ గంద్రనా హార విధిన్. 75

సీ. ఆహార ముడిగి [2]మహాశ్రమంబున నగ్ని, హోత్రియై యొకమాస ముండి నరుఁడు
సకలసిద్ధులు మహైశ్వర్యంబుగాఁ గను, జననాథ భృగుతుంగ మనుమహాహ్ర
దమ్మున వాసరత్రయ ముపవాసి యై, బ్రహ్మవధంబుపాపంబుఁ దొఱఁగు
వినుము కన్యాకూపమున సాగ్నిహోత్రత, నున్నఁ గీర్తితుఁ డగు నుభయలోక
తే. ములను సుందరికాహ్రదంబునను దగఁగ
సకృదుపస్పర్శనము చేసి చారుమూర్తి
యై జనించు వైమానిక మనఁగఁ బరఁగు
భవ్యతీర్థంబు సేవించి పడయు దివము. 76

తే. కృత్తికాంగారసంసేవ గిల్బిషములఁ
బాపి నాకంబుఁ జేర్చు విపాశఁ ద్రిదిన
సములు గాలికాశ్రయ బ్రహ్మచర్యనియతి
తోడ సేవింప జన్మంబు దొఱఁగు నరుఁడు. 77

క. స్నానముఁ బితృతర్పణమును, మానితగుణ కృత్తికాశ్రమంబున నియతిన్
మానవులు సేసి శివుకొలు, వానందాత్మకతఁ గాంతు రంద్రు మునీంద్రుల్. 78

తే. ద్రోణశర్మపదంబున రూఢ మైన, తీర్థమును శరస్తంబంబు దేవదారు
వనముఁ దమ్ము సేవించిన మనుజు నెట్టి, వాని నైనను నప్సరోవరునిఁ జేయు. 79

తే. చిత్రకూటజనస్థానసేవనములు
రాజలక్ష్మి నొసఁగు వీతభోజనత్వ
మహితవృత్తుఁ డై శ్యామాశ్రమమున నొక్క
పక్ష మున్న [3]నంతర్ధ్యాన ఫలము గలుగు. 80

క. విమలమతిం గౌశికివా, లమున ననాహారమాన లంపటుఁ డై యు

---

1 యట నెలకు నరు, లాగ. 2 బింబాశ్రమంబున. 3 నంతర్ధాన పదము.

న్న మనుజుఁ డిరువదియొక్కదినములం బరమగతిసాధనశ్రీ నొందున్. 81

సీ. వేర్చుమతంగవాపిక నేకరాత్రంబు, నిలిచి సిద్ధుం డగు నెల వసించి
నైమిశంబునఁ బొందు నరవర పురుషమే, ధఫలంబు నట్టివిధంబ యుత్ప
లావనంబునఁ జేయఁ గా విను మశ్వమే, ధంబుఫలంబునర్థంబుఁ బడయు
నరుఁడు గంగాయమునాసంగమమ్మునఁ, గాలాంజనం బనుశైలమునను

తే. నియతి నాచరితస్నానుఁ డయి విముక్తి, తెరువు గాంచు వైవస్వతతీర్థసేవఁ
దీర్ఘభూతత్వ మొందు విధేయచిత్త, వృత్తిఁ గౌరవవంశపవిత్రచరిత. 82

ఆ. విను ప్రయాగమునకుఁ జనుదెంచుఁ గోటిత్ర, యంబు దశసహస్రకంబుఁ దీర్థ
ములు నరేంద్ర దర్శమున నందునెలనాళ్లు, లున్ననరుఁడు ముక్తి కొడయఁడండ్రు.

క. విను గంగను బ్రహ్మసరం, బనుతీర్థమునందు నెల నిరాహారతమై
నునికిని మర్త్యుం డమృతాం, శునిలోకంబున మహాయశుం డై యుండున్. 84

సీ. అనఘ యష్టావక్రమును [1]గలవింకము, దేవహ్రదము బ్రహ్మభావ మొసఁగు
నాచరితస్నానుఁ డగుమర్త్యునకు నుర్వ, శీకృత్తికాయోగసిద్ధకీర్తి
యైనలౌహిత్యంబునందు సుస్నాతుఁడై, పుండరీకాధ్వరమునఫలంబుఁ
బొందు రామహ్రదంబున నిరాహారుఁ డై, పండ్రెండు దినములు భరితనియతి

తే. నున్నసకలకల్మషములు నుజ్జగించి, నరుఁడు నిర్భోజనత నెలనాళ్ళు దామ
హాహ్రదావాసి యై జమదగ్ని గన్న, పుణ్యలోకంబుఁ గను మునిగణ్యుఁ డగుచు.

క. విను వింధ్యంబున నొకనెల, తనుతాపము నోర్చి చేయుతపమున జనరం
జన సర్వప్రాయశ్చి, త్తనిరూఢిం బొంది నరుఁడు ధర్మజ్ఞుఁ డగున్. 86

సీ. నర్మద నాడి భూనాథనందనుఁ డగు, జంబుమార్గంబున సంయతాత్ముఁ
డై మాసములు మూఁడు నట యొక్కనాఁడును, నిలిచిన సర్వసిద్ధులను బొందుఁ
గోకాముఖము నీరఁ గ్రుంకి తండులికాశ్ర, మమునకుఁ జని వల్కలము ధరించి
శాకభోజనుఁ డయి శాంతిమై నున్న న, న్నెలవున నున్నకన్నెలు పదుండ్ర

తే. కధిపుఁ డై యజరామరుం డయి సుఖించుఁ
గుల్యయందుఁ ద్రిరాత్రమ్ము గుడుపు దక్కి
శౌచి యై యఘమర్షణజపము సేసి
యశ్వమేధఫలముఁ బొందు ననఘ నరుఁడు. 87

వ. ఆర్ష్టిసేనాశ్రమంబున నుజ్జానకస్నాతుండై మర్త్యుం డఖిలపాపంబులం దొఱంగుఁ
బిండారకంబున [2]నేకరాత్రంబు నిలిచి యగ్నిష్టోమఫలంబుం బడయు ధర్మారణ్యం
బున బ్రహ్మసరస్సు సేవించి పౌండరీకఫలప్రాప్తిఁ గాంచు. 88

చ. జనకుఁడు గౌరికిన్ వినుము శంకరుమామ హిమాద్రి సర్వర

---

1 గపోతంబును. 2 ఁ ద్రిరాత్రంబు.

త్మనికరవిశ్వపుణ్యభవనంబు ప్రశాంతత నందు నిల్చి స
న్మునిగణసేవనంబుఁ దపముం గడపంగ నరుండు సిద్ధుఁ డై
వినుతికి నెక్కుఁ బొందు నరవిందభవాంతికవాససంపదన్. 89

క. విను తీర్థసేవ గామం, బును గ్రోధము మదము లోభమును జేరని నె
మ్మనము గలిగి నడప వలయు, ననఘా ఫలసిద్ధి దాన నగుఁ బురుషునకున్. 90

క. దమమును దపము నహింసయు, శమమును దీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కల్గు రిత్తజ, లములం దోఁగిన శుచిత్వలాభము గలదే. 91

క. దొరకొననివానిఁ గోరక, దొరకొనినందున మమత్వతుష్టహృదయతం
బొరయక విగతస్పృహు లగు, పురుషులు శుచు లేల తీర్థములు వారలకున్. 92

ఆ. అరయ దుర్గమములు నతివిషమంబులు, నైనతీర్థములు ధరాధినాథ
యధికభక్తియుక్తి నాత్మఁ దలంచినఁ, జాలు నఖిలకల్మషములు వాయు. 93

క. జనవర తీర్థవిధానం, బన మగునీపుణ్యవాక్యచయము పవిత్రం
బనుపమము మాననీయం, బనిమిషపదవీప్రదము రహస్యము సుమ్మీ. 94

క. అనుగతుఁ డగుశిష్యునకుం, దనసుతునకుఁ జుట్టమునకు ధరణీసురము
ఖ్యనియతిపరద్విజాతుల, కును దగ నెఱిఁగించునది య కుంఠితకరుణన్. 95

క. నరవర గౌతమునకు నం, గిరసుఁడు సెప్పినది యిది య కిల్బిషబుద్ధిం
బరిపాటిఁ బఠించినఁ ద, త్పరత వినిన నపుడ పాయుఁ బాపము లెల్లన్. 96

క. మునులకు జప్యం బిది స, ద్వినుతము నిత్యముఁ బఠించు విమలాత్ములకుం
విను జాతిస్మరణముతోఁ, జననం బతిపుణ్యపురుషసంతతిఁ గలుగున్. 97

—— అత్రిప్రముఖమహర్షులు శరతల్పగతుఁ డైనభీష్ముఁ జూడ వచ్చుట. ——

వ. అని చెప్పె నయ్యవసరంబునం బుణ్యవిశేషగణ్యుం డైనయగ్గాంగేయుం డట్లు గాండీవిశరంబులు శయ్యగా వీరశయనంబున నునికి నతని నీక్షింప నత్రియు వసిష్ఠుండును భృగుండును బులహుండును బులస్త్యుండును గ్రతువు నంగిరసుండును నగస్త్యుండును గణ్వుండును గౌతముండును విశ్వామిత్రుండును జమదగ్నియు మొద లయినమహామునులు శిష్యవ్రాతంబుతో నేతెంచి తపఃప్రభావస్ఫురితప్రభాపూరంబు భూనభోంతరంబున సంతతంబు లగుచుండ నిలిచి యద్దేవవ్రతునియున్నతెఱంగు గలయం గనుంగొనిరి పాండవు లాశ్చర్యభరితచిత్తు లగుచు నత్తపోధనవర్యులం బ్రస్తుతించుచుం బ్రణమిల్లి రప్పు డప్పరమసంయము లంతర్ధానంబు సేసి రక్కౌరవులు నక్కురుపితామహుండును దారును వారలమాహాత్మ్యంబు లుగ్గడించుచుఁ దద్విషయం బైనసంభాషణం బొనర్చిరి తదనంతరంబ. 98

తే. తాతపాదపద్మములు మస్తకము సోఁక, వినతుఁ డై ధర్మతనయుఁ డే జనపదంబు

లేనగంబు లేనదులు పుణ్యానుభావ, సమధికత్వంబు గలయవి జనవరేణ్య. 99
వ. అని యడుగుటయు. 100

భీష్ముఁడు ధర్మరాజునకు గంగాప్రభావంబు సెప్పుట.

సీ. అతనికి నాతఁ డిట్లను నివ్విషయమునఁ, గల దితిహాస మొకండు దాని
వివరింతు నీకుంఛవృత్తిపరుం డగు, నొకవిప్రునింటికి నొక్కసిద్ధుఁ
డతిథి యై వచ్చిన నాతిథ్య మొనరించి, యతనితో సల్లాప మాచరింప
నమ్మహాత్ముండు నీ వడిగినయట్టుల, యాసిద్ధు నడిగిన నతఁడు సెప్పె
తే. ననఘ యెవ్వానిపడుముగా నరిగెఁ బావ, నాంబుపూర భాగీరథి యట్టిదేశ
భూధరాదిపదార్థముల్ పుణ్యతమము, లట్లు గాకయు గంగమహత్త వినుము.
తే. త్రిపథగాసేవనమున సిద్ధించునట్టి, గతి జనములకు నియతకల్పితము లయ్యు
నధ్వరంబును బ్రహ్మచర్యంబుఁ దపము, సంపరిత్యాగమును జేయఁ జాల వనఘ.
క. మే నించుక సోఁకిన గం,గానదితోయములు జనులకల్మషకోటిం
బో నడిచి పురందరలో, కానందముఁ బొందఁ జేయు నాగమవేదీ. 103
క. మును పాపము లెన్ని యొన,ర్చినఁ బిదపను గంగ నాడఁ జీఁకటి రవి దోఁ
చిన విరియుగతి విరియున, య్యనఘుఁ డిలాతలము దొలఁగి యమరత నొందున్.
తే. ఎన్ని యేఁడులు మనుజునియెమ్ము గంగ, వారియం దుండు నన్ని వేల్వత్సరములు
నాకలోకమహాసుఖశ్రీకి నాతఁ, [1]డుత్తుఁ డై యుండు నిర్మలచిత్తవృత్తి. 105
సీ. అనఘ సోమము లేనియధ్వరంబును శశి, లేనిరాత్రియు రవి లేనినభము
నాత్మధర్మము లేనియాశ్రమంబును బుష్ప, సంపద లేనిభూజమునుబోలె
హీనత నొందు గంగానది లేనిదేశంబు చాంద్రాయణశతము లైన
గంగాపయఃపానకరణంబు గావించు, నిర్మలత్వముఁ జేయ నేర వగ్ని
ఆ. యందుఁ బడినదూది యట్లగు గంగావ, గాహనమునఁ బాతకంబు లఖిల
భూతములకు దుఃఖములు వాపికొనుటకు, నేవిధములు గంగ కీడు గావు. 106
క. శరణంబు లేనిజనులకుఁ, బరమశరణ మండ్రు మునులు భాగీరథి ని
ర్జరులకు నమృతములట్టుల, నరులకు గంగాజలం బనఁగ నే విందున్. 107
క. తలపై జాహ్నవివాలుక, యలికికొనిన ఫాలతటిఁ దదంతర్మృత్సం
కలితముఁ జేసినఁ బాపంబులు దొలఁగు సుపర్ణుఁ గనినభుజగములక్రియన్. 108
క. గంగాతరంగశీకర, సంగత మగుమారుతమున సద్యస్స్పర్శం
బంగీకరించు నెవ్వఁడు, భంగపఱుచు నతఁడు ఘోరపాపచయంబున్. 109
తే. ఇవుల నేడుదరంబుల నవుల నేడు
దరములను బితృవర్గంబు నరుఁడు గంగ
నాడి శుచిఁ జేయుఁ జూచిన యంతమాత్రఁ

1 దుష్టుఁ డై యుండు నిర్మలయుక్తచిత్తః దత్తి యుండును నిర్మలచిత్తవృత్తి.

బాచు వాఙ్మనఃకాయజపాపతతుల. 110

తే. వినిన వేడుక సేసినఁ గనినఁ జేత, నంటినను రెండుకులములయందుఁ గలుగు
పితృగణంబుల నెల్ల సద్గతికిఁ బుచ్చు, గంగ యెటు సేయునో యవగాహనమున.

క. విను గంగ గంగ యనుకీ, ర్తనములతో నొండునీటఁ దగ మునిఁగినయ
జ్జనులు దురితములఁ దొఱఁగుదు, రని యార్యులు సెప్ప విందు నంచితచరితా.

సీ. అనఘ చూడ సమర్థుఁ డగువాఁడు జాహ్నవిఁ, జూడక యున్నఁ బశుప్రతిముఁడు
నంధసమానుండు నగు నింద్రుఁ డాదిగా, సురలు గోరెదు గంగ నరులు గోర
వలదె చేకుఱు నపవర్గ ముక్తిమణికా, లంబున గంగఁ దలంచి రేని
రాజభయంబుఁ జోరభయంబుఁ బాపభ, యంబును భూతభయంబు లోను

ఆ. గాఁగఁ గలుగుభయనికాయంబు గంగాప్ర, శంసనమునఁ బాయు శంభుఁ డర్థి
నతులపుణ్య యైనయద్దేవి దివినుండి, రా ధరింపఁడే శిరస్తలమున. 113

తే. మూఁడుపథములఁ జని లోకములకు మూఁటి
కుజ్జ్వలాలంకృతియుఁ బెంపు నొసఁగినట్టి
యమలతరమూర్తి యగు దేవి నాశ్రయించు
వాఁడు కృతకృత్యుఁ డిది నిక్కువము కృతాత్మ. 114

క. జనులకు నింద్రుఁడు గ్రహముల, కినుఁడును [1]బితరులకు నోషధీశుఁడపోలెఁ
మనుజోత్తమ కడు నెక్కుడు, వినుము నదుల కెల్ల జాహ్నవి మహత్త్వమునన్.

ఆ. సగరనృపతిపుత్త్రచయము మునీంద్రశా, పమున భస్మ మై యపారదురిత
కల్మషంబుఁ బొందఁ గా గంగ నిజజల, సేక మొసఁగి యనిచె నాకమునకు.

తే. దేవతలఁ జిత్రతపమునఁ దెలచి గంగఁ
బ్రచురపౌరుషుఁ డగుభగీరథుఁడు దనదు
పూర్వులై నసగరనృపపుత్త్రులకు ను
దాత్తగతికయి తెచ్చె నిర్ధరణి కనఘ. 117

ఆ. విష్ణుపదమువలన విధునివలన సూర్య, వలన మేరురూపకలితుఁ డైన
విష్ణువలనఁ ద్రిపురవిజయిమౌళివలన, నుండి హిమనగమున నొలసె గంగ.

క. విను తత్ప్రభావంబున, మనంబు నిశ్చలత నొంద మనుజుఁడు శరణం
బని యాశ్రయింప జాహ్నవి, సనాతనపదోపలబ్ధిసంపద నొసఁగున్. 119

వ. అని చెప్పి సిద్ధుండు వెండియు. 120

క. ఏ నెఱిఁగినంత సెప్పితిఁ, గాని [2]యనంతమహిమంబు గంగాగుణసం
తానంబు శతానందము, ఖానిమిషప్రవరకీర్త్య మనఘచరిత్రా. 121

క. మేరువుమణులును వారిధి, వారికణంబులును నెన్నవడు వగు గంగా
స్ఫారగుణంబులు దగు సం, ఖ్యారూఢంబులుగఁ జేత యతులవివేకా. 122

---

1 దారలకు. 2 యమేయంపుమహిమ.

వ. అని పలికి యి ట్లనియె. 123

ఆ. వేడ్క నీకు నేను వివరించినట్టియీ, జాహ్నవీగుణములు సంతతంబు
మనసు వాక్కు దనువు ననఁ గలసాధనములఁ భజింపు భక్తిపూర్వకముగ.

తే. అట్టు లైన గంగాప్రసాదాతిశయమువలన సిద్ధుండ నై త్రిభువనములందు
నర్చనీయసంక్రీడన మవిహతముగ, సంచరించుమాహాత్మ్యంబు సంభవించు.

క. నిజధర్మనిరతుఁ డై తను, భజించుసజ్జనునిచిత్తపద్మము గృపఁ దా
భజియించి గంగ యతనిం, బ్రజనితచిరసౌఖ్యుఁ జేయుఁ బావనచరితా. 126

వ. అని యిట్లు గంగాగుణంబు లమ్మహాద్విజునకు వివరించి యాసిద్ధుండు గగనగమనం
బునం జనియె నవ్విప్రోత్తముండు నియతచిత్తుం డై గంగాసేవనం బాచరించి
యనన్యసులభ యగుసిద్ధిం బడసెఁ బాండవాగ్రజా నీవును గంగాభజనంబునం
బరమశుభంబు నొందుము. 127

క. అని చెప్పి శాంతనవుఁ డిట్లను గంగాస్తోత్రసహిత మై పరఁగినయి
వ్విను తేతిహాసముఁ బఠించిన వినినను రుజలు వాయుఁ జెంద వఘంబుల్.

క. అనిన విని యన్నరేంద్రుం, డనుజసహితముగఁ బ్రభూతహర్షసమున్మీ
లనకలనాసంవేశితమనస్కుఁ డై యాతనికి నమస్కృతి సేసెన్. 129

వ. ఇట్లు పరమహర్షంబునం బ్రణతుం డై ధర్మజుండు మందాకినీతనయుతో నెవ్వరు
సర్వజనపూజ్యు లెఱింగింపవే భవద్వచనామృతంబునఁ దృప్తి నసక యడిగెద
ననిన నమ్మహాత్ముండు వాసుదేవనారదసంవాదం బనునితిహాసంబు వినుము
నీయడిగినయర్థంబు దేటపడియెడు నని పలికి యతని కి ట్లనియె. 130

వాసుదేవనారద సంవాదప్రకారము.

క. తనకడకు నారదుఁడు వచ్చిన సత్కారము దగంగఁ జేసి ముకుందుం
డను సమధికబహుమానంబున నెవ్వారలకు నీవు మ్రొక్కుదు చెపుమా.

వ. అనిన నద్దేవముని య ద్దేవకీనందనున కి ట్లనియె. 132

సీ. వరుణు సమీరణుఁ దరణిఁ బర్జన్యుని, సప్తార్చి నీశాను షణ్ముఖుని మ
హాలక్ష్మి విష్ణుని నజు బృహస్పతిఁ జంద్రు, జలముల భూమి నెజ్జనము లెపుడు
నతిభక్తి సేవింతు రట్టివారలకు నే, మ్రొక్కుదు వేదపరులుఁ దపోధ
నులు దేవతాపూజనులు భూమిధనధాన్య, గోదానశీలురు నాదరంబు

ఆ. గల్గి యతిథిపూజ గావించువారలుఁ, బితృసమర్చకులును భిక్షితాన్న
పూతశాంతభావములు గలవారు సత్యవ్రతులును బూజ్యు లనఘ నాకు.

క. వినుత త్రివర్గనిరతులు, ననహంకారమమకారు లగుజనులు సువ
[1]ర్తనయుతులు నలోలురు బోధనులు నమస్కార్యు లద్రిధర విను నాకున్. 134

క. నీవును మత్సంపూజ్యజనావలిఁ జిత్తమున నెఱిఁగి యర్చనమును సం

1 ర్తననియతులును నలోలురు, ననసూయులు వందనీయు లగుదురు నాకున్.

సేవనము నడపు భూరిశు,భావహ మగు నవ్విధంబు యాదవసింహా. 135

క. అనియెం గావునఁ గుంతీ, తనయాగ్రజ నీవు నివ్విధములజనములం
గొనియాడుము వారలు శో,భనము లొసంగుదు రఘంబుఁ బాపుదురు కృపన్.

వ. అనిన విని యమ్మహీశ్వరుం డమ్మహాత్మున కిట్లనియె. 137

క. జనపతులకుఁ గర్తవ్యము, లనేకములు గలవు వానియన్నిటిలోనన్
వినుతప్రధానకృత్యం, బనఘచరిత చెప్పవే దయం దెలియంగన్. 138

క. అనుటయు నతనికి నతఁ డి, ట్లను సామ్రాజ్యాభిషిక్తుఁ డైననృపతికిన్
విను కర్తవ్యతమం బగు, పని బ్రాహ్మణపూజనంబు భవ్యవిచారా. 139

క. భూనాథ విప్రులు సమా,ధానంబున నున్నఁ బొదలు ధరణికి శుభముల్
మానార్హులగుట వారికి, మానన లేకున్న నలుఁగు మనుజాధీశా. 140

క. దైవంబు నదైవముఁ గ న,దైవము దైవముఁ గఁ జేయ ధరణీదివిజుల్
భూవర శక్తులు విను వా, రేవానికిఁ గూర్తు రతఁ డధీశత నొందున్. 141

క. కోపమునఁ బ్రసాదంబున, నాపదయును సంపదయును నప్పుడ తే వా
రోపుదు రింద్రున కైనను, శాపానుగ్రహము లానుచరితులలీలల్. 142

క. ద్రవిడ కళిం గాశీనర, యవన శక పుళింద నృపతు లవనిసురపరా
భవమునఁ గాదే ధరణీ, ధవ పొందిరి తొల్లి శూద్రతాదైన్యంబున్. 143

క. సోమాత్మకు లీశ్వరతా, శ్రీమహితులు సర్వసౌఖ్యసిద్ధిపరులు గో
త్రామరులు వారినెప్పుడు, భూమీశ్వర పూజనములఁ బోషింపు తగన్. 144

క. వినుతాచారుం డగువి,ప్రునకు సభక్తికము గాఁగ భోజన మిడినన్
విను దేవపితృసమూహము, లనూనపరితృప్తిఁ బొందు సతులచరిత్రా. 145

వాసుదేవభూదేవీసంవాదప్రకారము.

వ. అని చెప్పి భీష్ముం డాభూపతితో వెండియు నిట్లను భూసురవిషయంబై వాసుదేవునకుం బృథివికి సంవాదంబు గలిగె నది యితిహాసరూపంబునఁ జెల్లు దానిఁ జెప్పెద నాకర్ణింపుము వాసుదేవుం డొక్కసమయంబునం బృథ్వి నాలోకించి.

క. లోకజనని వగుటన్ నిను, నోకాశ్యపి యడుగవలయు నొక్కటి దెలియన్
నాకుం జెపుమా పాపము, లేకృత్యము సేసి గెలుతు రెల్లజనములున్. 147

ఆ. అనినఁ బృథివి యిట్టు లను విప్రసేవను, విప్రపూజనమున విప్రహితవి
ధానమునను బాపతతి నోర్చు మానవ,ప్రతతి యెందు నివి నృపాలుపనులు. 148

ఆ. అమరవిభుని భగసహస్రచిహ్నునిఁ గాఁగఁ, జేసినదియు నేత్రభాసురుండు
గా నొనర్చినదియుఁ గమలాక్షు విప్రున,ల్కయుఁ బ్రసాదసంపదయునుగావె. 149

క. అనిన విని మెచ్చి పృథివిం, గొనియాడె రథాంగపాణి గురునృపవర నీ
వనిశంబు మిగుల నుతి మ,న్ననలను విప్రులకుఁ బ్రియమొనర్పుము కృపతోన్.

క. అని మఱియు శాంతనవుఁ డి, ట్లను జననంబునన విప్రు నధిప మహాభా

గునిఁ గాఁ జెప్పుదు రార్యులు, జనులకు వంద్యంబు లతనిచరణాంబుజముల్.

వ. బ్రాహ్మణుల సృజియించి బ్రహ్మ వారలతోఁ జెప్పినవిధం బాకర్ణింపుము. 152

ఆ. అరయ మీకుఁ గృత్య మన్యంబు లే దాత్మ, కర్మ మూఁది యుక్తధర్మనిరతి
బ్రహ్మగోపనంబుఁ బాటింపుఁ డవ్విధ, మధికశోభనంబు నావహించు. 153

వ. బ్రాహ్మణ్యం [1]బెల్లవర్ణంబులకుం దారకంబు బ్రాహ్మి యైనశ్రీఁ దపస్స్వాధ్యాయంబుల వెలుంగం జేయుం డనియె నట్లు గావున రాజులకు బ్రహ్మవచనపరిపాలనంబు ప్రధానకర్తవ్యం బని చెప్పి వెండియు. 154

ఆ. అగ్ని నంట హిమవదచలంబుఁ గదలుప, గంగఁ గట్ట వచ్చుఁగాని విప్ర
రాజిఁ బరిభవింప రాదు విప్రులకొల్వు, కల్పవృక్షసేవకరణి యధిప. 155

వ. ఏతద్విషయం బైనది శక్రశంబరసంవాదం బనునితిహాసంబు గలదు వినుము శక్రుండు జటాసురనందనుం డైనశంబరుకడకుం బోయి తదీయగోష్ఠి నుండి యతనితో నీ వేమిట నున్నతిం బొందియుండు దనిన నతం డతని కిట్లనియె.

క. అలుకయు నసూయయును విప్రులయెడ లే వనఘ వారిఁ బ్రోతుం గాతున్
సొలయఁ దదీయారాధనములకట్టులు గావునన్ విభూతి వహింతున్. 151

వ. దేవాసురయుద్ధంబున విప్రానుగ్రహంబు దేవతల గెలిపించుట గని మజ్జనకుండు సోమునితో భూమిసురులు మహానుభావులు గదే యనుటయు నమ్మహాత్ముం డతని కిట్లను వారలు తపస్స్వాధ్యాయసిద్ధు లై యుండుదురు వారితెఱం గాకర్ణింపుము. 158

ఆ. అప్రవాసి యైనయవనీసురుని యుద్ధశాలి గానిధరణిపాలు నురగ
ములు బిలాంధకారమున నడంచినయట్లు, మెఱయ నీక భూమి మ్రింగు నండ్రు.

క. దాని నెఱింగి గృహంబున, మానిత మగుచదువునందు మనసు గొలుప కెం
దేనిఁ జని చదువుదురు శ్రుతు, లానంత్యమునకుఁ దపస్వు లగుదురు విప్రుల్.

వ. కావున వారలు సర్వాధికులు వారలయెడ బహుమానావమానంబు లెట్టివారికి శుభాశుభంబుల నొందించుటకు సందియంబు లే దనిన సోమునివాక్యంబులు పాటించి మజ్జనకుండు విప్రజనంబులం బూజించి తేజిష్ణుం డయ్యె నేనుం దదాచారంబునం బెంపు వడసితి నని పలుకుటయు నయ్యసురేంద్రునివచనంబు లూఁది సురేంద్రుండు భూసురులకుం బరితోషంబు గావించి సవిశేషసమున్నతిం బొందె నని చెప్పిన విని గాంగేయునితోఁ గౌంతేయాగ్రజుం డపూర్వచిరసమాశ్రితదూరాగతులలోన నధికతమం బగుపాత్రం బెవ్వ రని యడిగిన నప్పుడమితేనికి నప్పురుషవరుం డి ట్లనియె. 161

క. చెలులుం జుట్టలు సంబంధులు ఋత్విజులును బురోహితులుఁ దగుపాత్రం
బులు హింసాక్రోధేర్ష్యాదులు లేనిజనంబు లైన దురితవిదూరా. 162

---

1 బెల్లబ్రహ్మంబులకు ధారకంబు...; బెల్లవర్ణంబులకు నుత్తారకంబు బ్రాహ్మణి యైనశ్రీఁ దప.

క. దూరాగతులు నపూర్వులుఁ, గౌరవకులముఖ్య పూజఁ గనుటకు నర్హుల్
సారాసారము విద్యా, గౌరవముం గలుగఁ జూపు కరణీయ మగున్. 163

క. ఈమూఁడు తెఱంగులజను, [1]లా మెయిఁ జూచినను నళుచు లైనను బాత్ర
శ్రీమహితుల నిజభృత్య, స్తోమముజీవనము నడపి చుమ్మీ యోగుల్. 164

క. అనిన విని ధర్మసుతుఁ డి, ట్లను శంతనుసుతునితోడ నఘకోటికి నె
ల్లను మూలము వనితల య, జ్ఞనముల తెఱఁ గెఱుఁగఁ జెప్పు చాతుర్యనిధీ. 165

నారదపంచచూడాసంవాదం బనునితిహాసము.

వ. అనుటయు నతం డతని కిట్లనియె నశివలు నీచెప్పినట్టివార దీనికి నారదపంచచూడాసంవాదం బనం బరఁగునితిహాసంబు గలదు వనితాస్వభావవిషయం బయి యుండు దాని నాకర్ణింపుము దేవమునివరుం డగునారదుం డెందునుం జరించుచుండి పంచచూడ యనునచ్చరలేమ నొక్కెడం గాంచి. 166

క. ఏ నొక్కటి యడిగెదఁ జెపు, మా నలినదళాక్షి యనుడు మాకొలఁదులప
ల్కన సదుత్తర మిచ్చెద, నానతి యి మ్మనియె నది ప్రియం బెసఁగంగన్. 167

వ. అనుటయు. 168

క. వనితాస్వభావ మిట్టిది, యని తెలియం జెప్పు మనుడు నల్ల నగుచు న
వ్వనిత దగునయ్య వనితకు, వనితలదుశ్చేష్టితములు వాక్రువ్వంగన్. 169

క. అనిన విని నిక్క మాడిన, విను త ప్పించుకయు లేదు వివరింపు నిజం
బని ముని పల్కిన నయ్యం,గన యతనికి నిట్టు లనియెఁ గౌరవముఖ్యా. 170

వ. స్త్రీస్వభావంబులు నీ వెఱుంగని యవి లేవైనను జెప్పెద నవధరింపుము. 171

క. కులమును సమ్మాన్యతయును, గలిగి యొకనిభార్య యైన గౌరవలీలన్
మెలఁగుచు వెలిఁ జరియించుచు, నలన వలసినట్ల యే మనం గల దనఘా. 172

వ. అని పల్కి వెండియు. 173

సీ. యోషిజ్జనంబులు దోషంబులకు నెల్ల, మూలంబు వారల నేల చెప్ప
నడిగితి గానఁ గ న్నంత సెప్పెద విను, పురుషులమేలిమి పోలఁతు లెఱుఁగ
రది గాక నిర్లజ్జ లై కుత్సితుల భజి,యింతురు కదిసినయంతఁ జేసి
వర్జనీయులు లేరు వారల కెవ్వరు, దండభీతిన పాడి దప్పు కునికి

ఆ. యగ్ని గాఢమ్ముల మహాంబుధి యేఱుల, నంతకుండు భూతసంతతులను
వనజముఖులు పురుషులను దృప్తిఁ బొందుట, గలుగదండ్రు కోవిదులు మునీంద్ర.

క. కల [2]దొకరహస్యగోపన,మల సుమతీ వినుము పురుషు నన్యుం గనినం
బొలఁతులకు నేమి సెప్పుదుఁ, గలుగుఁ బదనుతోడి [3]కళలు గామగృహమునన్.

వ. అని వెండియు. 176

క. కుడుచుట కట్టుట పూయుట, తొడుగుటయును వివిధధనతతులు గూడుట యొ

1 లేమెయిఁ... నళుచు లేనియు. 2 దొకరహస్యదోషం, బల. 3 కడలు; కదలు.

క్కుడు వేడ్క సేయఁ జాలవు, పడఁతికిఁ బరపురుషుఁ గవయఁ బాఁటుటవోలెన్.

వ. అని చెప్పిన విని నారదుండు నిజంబ పల్కి తని పంచచూడ ననిపి నిజేచ్ఛం జనియె నని చెప్పిన విని ధర్మజుండు సుందరీజనంబులఁ గాచు తెఱం గెఱింగింప వే యని యడిగిన నాపగాతనూజుం డతనికిట్లను వారు మయశంబరాదిరాక్షసుల మాయలం గడచినమతకంబులు గలిగి నిరూపింప రాక యుండుదు రదియునుం గాక వేఱొక్కవిశేషం బాకర్ణింపుము. 178

తే. తొల్లి నిర్దోషచిత్తత నెల్లజనులు
వలచినప్పుడ దేవత్వవైభవంబు
నొందఁ జాలి యుండుదురు మాయోపయుక్తి
వనితలకు లేక సాధ్వులై యునికిఁ జేసి. 179

వ. దానికి దివిజు లసూయాగ్రస్తులై కపులయోనిం గానం జని నిజచిత్తప్రకారం బెఱింగించిన నతం డతివల మాయావతులం గావించి వారికిఁ గామం బగ్గలంబు గాఁ జేసినం బురుషులు వారిచిక్కులం బడి రోషాదిదుర్గుణదూషితు లగుటం జేసి విగతానుభావు లైరి దేవతలును బ్రియం బంది రట్లు గావున. 180

క. వనితలు మాయావిను లై, యనిరూపితచిత్తవృత్తి నంచితరక్షం
బనుపడ కుండుదు రైనను, వినినదికథ యొకటి నీకు వినిపింతుఁ దగన్. 181

దేవశర్మ యనుమునివరుభార్య రుచియనుదానిచరిత్రము.

వ. దేవశర్మ యనుమునిభార్య రుచి యనునంగన సర్వాంగసుందరి యై యుండుఁ దదీయరూపాతిశయంబు దేవగంధర్వాదులకును లోచనీయంబు. 182

క. అతఁ డొకనాఁ డొకయెడ నొక, క్రతువున కుపదర్శనంబు గావింపఁగఁ బో
వుతలంపు పుట్టి వికస, న్మతి యగుతనశిష్యు విపులనామకునిఁ దగన్. 183

వ. పిలిచి యేకాంతంబున నతని కి ట్లనియె. 184

క. రుచి నెపుడు వేచి తిరుగును, శచీవిభుఁడు దాని నెఱిఁగి సంరక్షణ మే
నుచితంబుగ నొనరింతు వికచకమలనిభాస్యఁ జేరఁ గానఁ డతండున్. 185

తే. నాకుఁ గ్రతువు సేయింపఁ జనంగ వలసి, యున్నయది పరదారసముత్సుకుండు
శక్రుఁ డటు గాన రుచికి రక్షావిధాన, మాచరింపుము నీవు దృఢావధాన. 186

క. అనిన విని యట్లు సేసెద, నని విపులుఁడు గురునితోడ నమరవిభుం డే
యనువునఁ జొచ్చునొకో పర, వనితాహరణమున కనియె వసుధాధీశా. 187

క. అనుటయు ననేకమాయలు, వొనరుపఁ గా నేర్చు రూపములు పెక్కులు గై
కొనుఁ బక్షిమృగాదిత్వము, లొనరఁగ నవి నియతి నరసి యుండఁగ వలయున్.

క. రుచిమీఁదం గన్నిడి యా, శచీవిభుఁడు దిరుగు విను మసంశయము సుమీ
యిచటికి నాతఁడు వచ్చుట, యచలితమతి నమ్మృగాక్షి నరయఁగ వలయున్.

క. అని యప్పగించి యోగం,బున కమ్ముని సనియె నవ్విపులుఁడును జిత్తం
బున నవధానము దృఢముగ, వనితం గాచికొని యుండె వసుధాధీశా. 190
వ. అట్లుండి యొక్కయనువు విచారించుకొని. 191
క. ఆవేశించెద యోగ, ప్రావీణ్యంబున మునీంద్రుభార్యం దప్పే
యావిశ్రుతాత్మునమున, కీవిజ్ఞానంబు దోఁచు నే వెఱ పేలా. 192
వ. అని వితర్కించి యమ్మునిచాతుర్యకారుణ్యంబు లూఁది శంక దక్కి [1]యక్కొమ్మ
కింత సంత నాసీనుం డై యుచితకథ లొక్కింతసేపు సెల్లించి యోగమాయా
బలంబునం జేసి నడపుటయు. 193
ఆ. పవనుఁ డాకసమునఁ బరఁగువిధంబున, నమ్మృగాక్షితనువునందుఁ గలయ
విపులునాత్మ దగఁ బ్రవేశించె నవ్వధూ, రత్నమునకు నెఱుఁగ రాకయుండ.
వ. ఇట్లు ప్రవేశించి యయ్యోగివరునాత్మ యన్నాతిచైతన్యంబు జడంబుగాఁ జేసి
కొని యుండె నట్టియెడం బురందరుం డతిసుందరం బగునాకారంబు దాల్చి
యచ్చటికి వచ్చి విపులునిశరీరంబు సూచి నిద్రితునిం గాఁ దలంచుచు నున్నదుం
డగుటం జేసి యొండు పరికింపక మునిపత్నిం జేర వచ్చి. 195
క. నీవు గతంబుగ నా దగు, భావంబును భావభవుఁడు వఱచుట యరయం
గా వలదే యని పలికిన, భూవర యప్పొలఁతి మూఢబుద్ధిత్వమునన్. 196
క. సముచితముగఁ బ్రత్యుత్థా,నము సేయను దగినపలుకునకుఁ జొరఁగను నే
రమి నూర కున్ననుం దమ,కము పెంపున నతఁడు మఱియుఁ గమలాననతోన్.
క. ఏ నమరేంద్రుఁడ నా దగు, మానముఁ గామశిఖ గ్రాఁచె మానిని దడయం
గా నేల నన్నుఁ దగ న,మ్మానింపుము నీకు సిగ్గుమాటిం కేలా. 198
వ. అనుటయు నత్తన్వితనువున నున్నవిపులుండు దనయోగమాయం జేసి యవ్వనిత
వాసవునితో నీకు నిందు రాఁ బని యేమి యని పలికి పరవశ యగునట్లుగాఁ
జేసినం జూచి యతండు వ్రీడాభయభరితచిత్తుం డయ్యె నయ్యవసరంబున. 199
ఉ. అమ్మునిశిష్యుఁ డయ్యువిదయంగము వాసి నిజాంగవర్తి యై
యమ్మరుదీశుతో మఱచి తా మును మూఁడినయబ్బగాంకిత
త్వ మ్మొకభంగి నీఁగు టిది దైవతసంయమిసేవనీయభా
వమ్ము గలట్టినీకుఁ దగవా [2]యిసిరో యని పల్కె వెండియున్. 200
తే. అవిజితేంద్రియబల కుత్సితాత్మ నీచ, యెట్లు పాపంబు దొడరుట కియ్యకొంటి
నాదుగురునికోపాగ్నిచే నీదు దేవ, గణవిభుత్వమహోన్నతి గ్రాఁగిపోదె. 201
వ. అనిన విని దివ్యబోధంబున విపులునియోగబలంబుతెఱం గెఱింగి వెలవెలం
బాఱునబ్బలవైరి నాలోకించి యత్తపోధనుండు. 202
క. ఏ నొల్లఁ గాక భస్మము, గా నిన్నుం జూతునే వికారీ యనుడుం
దా నెదురుపలుక కంతర్ధానము వెసఁ జేసె నతఁడు ధరణీనాథా. 203

1 యక్కాంత కింత. 2 యిసీ పొమ్మని పల్కె.

వ. తదనంతరంబ విపులుండు రుచిం బ్రబుద్ధం జేసెఁ బదంపడి దేవశర్మ వచ్చిన నాశిష్యోత్తముండు వినయాచారంబు నడపి యేకాంతంబున నమ్మునితోడ. 204

తే. నాకపతి యిచ్చటికి వచ్చి నాకతమునఁ, జిక్కువడి మది భయమును సిగ్గుగదురఁ జనియె ననవుడు నాతఁడు సంతసిల్లి, యభిమతం బగువర మిచ్చె నధిపవర్య.205

వ. ఇచ్చినం బ్రీతుం డై యవ్విపులుండు విపులతపం బాచరించె దేవశర్మయు దేవేంద్రువలనిశంక దక్కి సుఖం బుండె నొక్కనాఁ డయ్యాశ్రమంబుచక్కటి చదల దేవాంగన యోర్తు వోవ దానిచేతనుండి ప్రిదిలి భూరిపుష్పదామంబు.

ఆ. దివ్యపరిమళంబు నవ్యవికాసంబు, నుల్లసిల్ల వచ్చి యుర్విఁ బడినఁ గాంచి రుచి యుదీర్ణకౌతుకచిత్త యై, దానిఁ బుచ్చికొనియె మానవేంద్ర.

వ. తదవసరంబున నంగాధీశ్వరుం డగుచిత్రరథుం డయ్యాశ్రమంబున కరుగుదెంచె నతనిదేవియు రుచియుఁ దోడంబుట్టువు లగుటం జేసి నిజగృహంబునం గలిగిన యుత్సవంబున కతండు రుచిసహితంబుగా దేవశర్మం బ్రార్థించి పిలిచినఁ జంపానగరంబున కరుగుచుండి రుచి గై సేసి యద్దివ్యకుసుమదామంబునం గేశకలాపం బలంకరించికొనినం దత్సమాగమసమాచారంబు నడపి తద్భగిని దదీయకుసుమపరిమళంబునకు నచ్చెరు వంది. 208

ఆ. ఇట్టిసౌరభంబు నెన్నఁడు నెఱుఁగ ని, ప్పువ్వు లెచటఁ గలిగెఁ బువ్వుఁబోఁడి యనినఁ గలిగె నస్మ దాశ్రమంబున నని, పలికె దేవశర్మపాలి కరిగి. 209

వ. రుచి యప్పువ్వులకుం దనచెలియలు వేడుకపడుట యెఱిఁగించిన నమ్మహానుభావుండు విపులు రావించి యత్తెఱంగు దేటపడం బలికి యిట్టికుసుమంబులు గొని రావలయు నని పలికిన నతం డప్పువ్వులు గనినచోటు రుచి నడిగి చెప్పించికొని గురుప్రభావంబును నిజతపశ్శక్తియు నూఁది యప్పని పూని చనియె దైవికం బయి యచ్చట నెప్పటిచందంబుపుష్పదామం బున్నం బుచ్చికొని వచ్చునప్పు డొక్కయెడ నారీపురుషు లొండొరులచెట్లు వట్టికొని చక్రభ్రమణభంగిఁ దిరుగుచుండి యొక ల్లొకళ్లగతి యొప్పు దని పలికి కాలు దొడరిటి కడువేగ తిరిగి తని వివాదంబు పుట్టె యం దొకం డే నట్లు సేసితినేనిం బరలోకంబున విపులునిచన్నగతికిం జనుదు నని శపథంబు సేసిన నమ్మాట వినుచు విపులుం డట నవం జన మఱియు మార్గంబున నార్వురు జూదం బాడుచుండ వారైన నొకం డట్ల యొట్టిడిన నప్పలుకు నాకర్ణించి యత్తపోధనుండు చిత్తంబున విషాదంబు గదుర నేమిదోషంబు సేసితినొకో యని విచారించి రుచిశరీరంబునందుఁ బ్రవేశించుట గురునకు నెఱింగింపమి గా నోపు నని తలంచుచు నరుగుదెంచి యక్కుసుమమాలిక యొప్పించినం గైకొని యమ్మునివరుండు మఱఁదలికొసంగి సంతోషం బొలయించెఁ దదనంతరంబ తమయంత నున్నయవసరంబున నగ్గురుం డాశిష్యునితో ని ట్లనియె. 210

క. తెరువున నొకమిథునము జూ, దరులను గనుఁగొంటి నీ వధర్మము నీయం
దరసి కనినవా రై పలికిరి వారల నెఱుఁగుదే యకిల్బిషచరితా. 211

తే. నీవు రుచిఁ గాచునప్పటినిపుణవృత్తి, నాకు నెఱిఁగింపకునికి యన్యాయముగఁ ద
లంచిరో కాక దానిఁ గల్మషము గాఁగ, నేను దలఁచిన శాప మీా నెట్లు నీకు.

వ. అప్పని పాపంబు గాకుండ వరం బిచ్చితి నది మఱవు మమ్మిథునం బహో
రాత్రంబు లయ్యార్వురు ఋతువు లని పలికిన గురునిబోధంబునకు నాశ్చర్యం
బును బ్రసాదంబునకుఁ బ్రమోదంబునుం బొందుశిష్యునితో నతండు వెండియు.

తే. దినము రాత్రియు ఋతువులు మనుజుచేయు
సుకృతమును దుష్కృతంబును జూచు చుండుఁ
గాన యెంతరహస్యంపుఁగార్య మైన
నొరు లెఱుంగరు నన్నని యునికి మోస. 214

వ. అని మఱియును. 215

క. స్త్రీరతి సూక్ష్మ మీా వ, శ్లేమూపున నైన వంశహీనత మమ్ముం
జేరక యుండం దగఁ బరి, హారము సేసి తది యేల యవగుణ మయ్యెన్. 216

వ. దానితెఱంగు నా కెఱింగింప కున్న నేమి యనుపలుకు వలికి దేవశర్మ విపులు
న్నుల్లం బూఱడిల్లం జేసె నవ్వధూవరులును విపులుండును బుణ్యలోకంబులు వడ
సిరి పాండవాగ్రజా తెఱవలతెఱం గెఱింగించితి వారి రక్షించుటయు నిట్లరిది
యై యుండు నని చెప్పి భీష్ముండు. 217

క. పలువురు క్రీడింతురు భూ, వలయాధిప యరయ మంచివారును గల ర
క్ష్యలధర్మవతులకతమున, నిల నిరపాయత్వ మొంది యెసకం బెసఁగున్. 218

క. పాతివ్రత్యము గలిగిన, నాతి యనఁగ దైవ మన జనస్తుత వేత్తే
యాతతధర్మార్థసుఖ, ఖ్యాతులు సద్భార్యవలనఁ గాదే కలుగున్. 219

భీష్ముఁడు ధర్మజునకు గాంధర్వాదివివాహంబులతెఱఁ గెఱింగించుట.

వ. అనిన విని యజ్ఞనపతి జాహ్నవీనందనుతోఁ గన్యావరణప్రకారంబు విచార
ణీయం బైనకృత్యంబు దానితెఱం గెఱింగింపవే యనుటయు నతం డతని కి
ట్లనియె. 220

క. కులమును శీలము విద్యయుఁ, గలవానిం బిలిచి ప్రీతిఁ గన్నియ నీఁగా
వలయు నుదకప్రదానా, కలితంబుగ బ్రాహ్మకర్మగతి యిది యధిపా. 221

ఆ. క్షాత్రమంత్రు బుధులు గన్య పురుషుఁగోర, నతఁడుఁ గన్యమీాఁద నాససేయ
నచల మగుపరస్పరానురాగము గని, ప్రమద మెసఁగఁ జేయుపరిణయంబు. 222

క. కన్న మనంబును దనిసినఁ, గన్నియ యెవ్వానిఁ గోరు గాంధర్వం బా
యన్న నతని కిచ్చుట వెల, వన్నట యాసురము నూవె పౌరవముఖ్యా. 223

క. బలిమిమెయి వరుఁడు గన్నెకుఁ, గలవారిం బొడిచి కరము క్రౌర్యంబున న
ప్పొలఁతుక దుఃఖింపఁగ వా, రలు వొగులఁగఁ దెచ్చికొనుట రాక్షసము నృపా.

వ. ఇట్లు సెప్పంబడునట్టి. 225

ఆ. అయిదు దెఱఁగులందు నారయ మూఁడువి, ధముల ధర్మ్యకృతులు ధర్మపుత్త్ర
యాసురంబు రాక్షసాహ్వయంబును ధర్మ్య, దూరసంవిధాన దూషితములు.

తే. మాతృపితృహీన యైనను భ్రాతృరహిత, భావ మొందిన నబ్బాల పరిణయార్థ
వరణమున కర్హ గా దని కురుకులాగ్ర, గణ్య చెప్పుదురు పరిణయకల్పవిదులు.

ఆ. ఆత్మజాతియందు నవ్వులజాతులు రెంటఁ, గ్రమవివాహ మొప్పు బ్రాహ్మణునకు
ననఘ శూద్రవనితయందు నాతని కప, త్యంబు గలిమి పాప మనియుఁ గలదు.

తే. రాజునకు రాజవంశజరమణి యైన, వెనుక వైశ్య వరించుట విహితవిధము
వైశ్యునకు శూద్రునకుఁ దమవంశములన, పరిణయంబుగాఁ దగు నరపాలవర్య.

వ. రాజునకు వైశ్యునకును శూద్రకన్యావరణంబు సేయుటయును గలిగి యుండు
నని చెప్పిన విని యక్కౌంతేయాగ్రజుండు శాంతనవుతో బ్రాహ్మణునకు శూ
ద్రజాతియందు భార్యాపరిగ్రహంబు సేయం దగు నని విందు నతనికి భార్యలు
ముగ్వు రని నిర్దేశించితి రది యెట్లొకో యనుటయు నతం డమ్మహీపతి కిట్లనియె.

ఆ. అనఘ విషమ మైనయట్టికార్యంబు వా, టిలినఁ జూచి పెద్ద వలచి యైన
లోభమునను శూద్రఁ దా భార్యఁ గాఁ గొను, విప్రుఁ డధికపాపవృత్తి గామి.

వ. అవ్విధంబు నొక్కొక్కయెడం గల్గి దూష్యంబుగాక చెల్లు నని చెప్పి వెండియు.

క. ధరణీసురరాజవణి, క్తరుణులకును విప్రువలనఁ గల్గినతనయుల్
గురునాథా ద్విజు లనఁగాఁ, బరఁగుదు రది లేదు శూద్రభామసుతులకున్. 233

వ. అనవుడు ధర్మపుత్త్రుండు భీష్మునివలన నాలుగుజాతులనాతులకును బ్రసూతు
లైనసుతులకు నతనిధనంబునందు భాగం బెట్లుండు నని యడిగిన. 234

సీ. విను జనమేజయ మనుజేంద్ర యమ్మేది
నీశ్వరుతో భీష్ముఁ డిట్టు లనియె
బ్రాహ్మణునర్థంబు పదిపాళ్లుగాఁ జేయ
నాలుగు బ్రాహ్మణీనందనుండు
క్షత్త్రియాత్మజుఁడు భాగములు మూఁడును వైశ్య
తనయుండు రెండు శూద్రాతనూజుఁ
డొకపాలు గొనుటకు నొడయులు దుదివాఁడు
వలచి పెట్టఁగఁ గొనువాఁడు గాని

ఆ. తండ్రితోడఁ ద్రివిధతనయులతోడను, దనదు భాగమునకుఁ బెనఁగి కొనఁగఁ
దగదు వారలకును దగదు నిర్దయతఁ ద, ద్దశమభాగ మీక తార కుదువ, 235

వ. అనిన విని పాండవాగ్రజుండు దక్షిణవర్ణంబులవారిధనంబు లెట్లుగాఁ గలయవి
చెప్పు మనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె. 236

సీ. క్షత్త్రియుధనము భాగము లెనిమిది సేయ, భూపాలవైశ్యుల పుత్త్రికలకు
శూద్రపుత్త్రికకును సుతులైనయట్టివా, రోలి నాలుగుమూఁడు నొక్కటియును
గొనువారు పాళ్లలు కురుముఖ్య వైశ్యుని, సొమ్మున వైశ్యకు సూనుఁ డైన
యతఁడునాలుగునుశూద్రాత్మజుఁడొకటియుఁ,గాఁగనై దుగనంశకములుగొండ్రు

ఆ. పెనఁగి కొనఁగఁ దగమి వినుశూద్రకొడుకున
కెందుఁ గలదు వాని కీక కుడువఁ
గామియును సమంబ యేమిజాతులవారి
కయిన నిట్లు దెలియు మంశకృతులు. 237

తే. ఆలు నిజజాతియందు శూద్రాలి కెల్ల
సమములుగఁ బంచికొండ్రు భాగముల శూద్రి
తనయు లెందఱు గల్గినఁ దండ్రిధనము
ధర్మసంగ్రహతత్పర ధర్మతనయ. 238

వ. అని నిర్దేశించి వెండియు. 239

క. విను హవ్యకవ్యములు మ, జ్జనభోజనములును విప్రజాతివనిత దాఁ
బని సేయ నడపునది య, ప్పనులకుఁ బెఱసతులు గామి బ్రాహ్మణుఁడు నృపా.

భీష్ముఁడు ధర్మజున కౌరసాదిపుత్త్రభేదంబు తెఱంగు సెప్పుట.

వ. అనిన విని యుధిష్ఠిరుండు. 241

క. కొడుకులు బహువిధు లని యె,ప్పుడు విందును వారితెఱఁగు పురుషవరా యే
ర్పడఁ జెప్పవలయు నా కని, యడిగిన గాంగేయుఁ డిట్టులను నాతనితోన్. 242

తే. పరమసంస్కృత యగునాత్మ భార్యయందు
ధర్మవిధిఁ గలిగించిన తనయుఁ డనఁగఁ
దాన యౌరసుఁ డనునభిధాన మొప్పఁ
బరఁగు నుత్తముఁ డాతఁడు ప్రథముఁ డధిప. 243

తే. తగినవరునకు నిచ్చిన తనదుదుహిత, గనినపుత్త్రు నయ్యిరువురు వినఁగ నియ్య
కొనఁగ వీఁడు నాకొడుకనఁ గొడుకు వాని, పేరు పుత్త్రికాపుత్త్రుండు పౌరవేంద్ర.

తే. ధర్మపథమునఁ బనిచినఁ దనదుపత్ని, యర్హపురుషసంగతిఁ గన్న యాత్మజుండు
క్షేత్రజుం డనఁగా నిజ పుత్త్రభావ, మొందు ధర్మప్రపంచాభినందితాత్మ. 245

క. జననీజనకు లుదకదా, ననిరూఢము గాఁగ నిచ్చినం బడసినవం
దనుపేరు [1]దత్త్రిముం డని, మునిజనములు సెప్పుదురు విమోహావిదూరా. 246

ఆ. తల్లిఁ దండ్రిఁ బాసి తనయంత నెచ్చట, నేనిఁ దిరుగునట్టివానిఁ జూచి

1 దత్తకుం డనఁ

యాత్మసదృశుఁ డై నయాత్మజుఁ జేసికొ, నంగఁ గృత్రిముం డనంగఁ బరఁగు. 247
తే. ఎవ్వనికిఁ బుట్టెనేనియు నెఱుఁగకుండ, నొక్కనికిఁ బరభార్యయం దుదయమైన
సూనుఁ డాభార్యగలవాని సుతుఁడు వాని, పేరుగూఢజుఁ డనఁబడుఁ గౌరవేంద్ర.
క. విను తల్లిదండ్రు లొల్లక, తనయుని విడిచిన నొరుండు దనకుఁ దనయుఁ గాఁ
గొని నెమ్మి నడప నపవిద్ధనాముఁ డగు వాఁడు విమలధర్మప్రవణా. 249
ఆ. పెండ్లిగాక మున్న పితృగృహంబునఁ గన్య, సూనుఁ గనిన వినుము దానిఁ జేసి
కొనినయతని కతఁడు కొడు కగుఁ గానీన, నామకమునఁ బరఁగు నరవరేణ్య.250
క. విను గర్భిణి యగుటెఱుఁగక, యును నెఱిఁగియుఁ బెండ్లియైన నుదయించినన
దనుఁ డావరునకుఁ గొడు కగు, జననాథ సహోఢుఁ డనఁగఁ జనునండ్రు బుధుల్.
తే. విభునిఁ దాను దొఱంగిన వెలఁది విభుఁడు
విడిచి నట్టిసుమధ్యమ విధవ యయి
తాత్వదశ నెవ్వనికిఁ గనఁ దనయుఁ డాతఁ
డతనికొడుక పౌనర్భవుం డనఁగఁ బరఁగు. 252
క. జననీజనకులు లే కున్నను వారలు దన్ను విడిచినం దాన తనుఁ
దనయుఁడుగ నొరుల కిచ్చిన, నన ఘా యాతండు సను స్వయందత్తుఁ డనన్.253
ఆ. తల్లిదండ్రు లమ్మఁ దనయుఁ గా నొక్కరుఁ, డాత్మసదృశజన్ముఁ డైనవాని
విలిచికొనినఁ బొండ వేయుమహాత్మ,యక్కుమారుఁ గ్రీతుఁ డండ్రు బుధులు.254
క. అని భీష్ముఁడు వెండియు ని, ట్లను నాపన్నిరువురును ధరాధిప యోగ్య
త్వనిరూఢు లెల్లకర్మం,బున కౌరసుఁ డందులోన ముఖ్యుం డరయన్. 255
ఉ. వానిన పోలు నండ్రు బుధసర్యులు కౌరవనాథ పుత్రికా
సూనునిఁ దక్కనీ వినినసూనులు యోగ్యత గాంతు రుత్తమం
బై నకులద్వయంబును సమాగత మై విధిసత్ప్రయోగతా
నూనత గల్గనేని నిగమోదితకర్మకలాపయుక్తికిన్. 256

⟶ చ్యవననహుషసంవాదం బనునితిహాసము. ⟵

వ. అనిన విని ధర్మజుండు సంవాసంబునను దర్శనంబునను బుట్టెడిస్నేహంబు లెట్టివి
వానిని గోవులమాహాత్మ్యంబును నెఱుంగ వలతుం జెప్పవే యని యడిగిన న
ప్పుడమిఱేనికి భీష్ముం డి ట్లనియె. 257
సీ. చ్యవనునినహుషుని సంవాద మితిహాస, మై చెల్లు జగమున ననఘ నీకు
దానిఁ జెప్పెద విను దాన నీయడిగిన, యర్థముల్ దెలియు మహాత్ముఁ డైన
భార్గవచ్యవనుండు భాగీరథీయము, నలు గూడినెడ కేఁగి యలఘునిష్ఠఁ
బ్రంక్తి సుస్థిరుఁడయి కూర్చుండి యతులస,మాధిపరుం డయి మత్స్యకులము
ఆ. దనచుట్టు మెలఁగఁ దనువునఁ జెందంగ
మూరుకొనఁగఁ గృపయు ముదముఁ గదుర

భావవృత్తితోడఁ బండ్రెండువర్షము
లుండె నట్టు లుండ నొక్కనాఁడు. 258

క. జాలరులు వలల నచ్చటి, మీలఁ దిగుచు చుండి యయ్యమేయోగ్రతప
శ్శీలునిఁ గూడఁగఁ దిగిచి-భ,యాలోలమనస్కు లగుచు నమ్మునిపతికిన్. 259

ఆ. చాఁగి మ్రొక్కి తప్పు సైఁపు మెఱుంగమి,నింత పుట్టె సంయమీంద్ర మమ్ముఁ
బరమకరుణఁ జూచి పనుపుము దీనికి, నేమి సేయువార మింక ననుడు. 260

క. జలచరములపై నర్మిలి, గలిగెడుమదిఁ దాల్చి చేర్చి కారుణ్యము బో
యలమీఁద నించు కేనియు, నలుక వొడమ నీక యుండె నతఁ డవికృతుఁడై.

వ. ఏటిదరికిం దిగువంబడినమీలదెస వారికిం జూపి వారితోడ. 262

తే. వీనితోడిసంవాసంబు మానసమునఁ, జాల నర్మిలిఁ బెనిచె నిమ్మీలతోడఁ
గూడఁ బ్రాణంబువిడుచుటగూడదండ్రె, జనులు గావున నటు సేయుఁ డనఘులార.

వ. తగిన తెఱంగు సెప్పెద వినుండు. 264

క. ఇమ్మీలను నన్నును మీ, రమ్మఁగొనుఁడు సేయువెలల కనుటయుఁ గడుశీ
ఘ్రమ్మున నహుషుకడకుఁ జని, యమ్ముని తెఱఁ గెల్లఁ జెప్పి రలుకుచు బోయల్.

వ. చెప్పిన భయంబును సంభ్రమంబును బెనంగొన నమ్మనుజపతి మంత్రిపురో
హితసహితంబుగా నప్పరమమునిపాలికిం జనుదెంచి సాష్టాంగదండప్రణామంబు
సేసి బోయలు సేసినయపరాధంబు నేమిభంగి నీఁగువాఁడ నని విన్నవించిన నద్ద
యాళుం డిట్లనియె. 266

క. బోయలు నిజకులధర్మము, సేయుట యపరాధ మగునె చెప్పెద విను వీ
రాయాసపడిరి వీరికి, నాయొడలికిఁ దగినవెల జనస్తుత యీవే. 267

క. అనుటయు మునివరుమనమునఁ, గినుక యొకింతయును లేమికిం బ్రీతుండై
జనపతి [1]గిరాతులకు నిం,డని పనిచెను వేయుమాడ లాత్మసచివులన్. 268

వ. పనిచిన నప్పలుకులు విని యమ్ముని యమ్మనుజవిభునితోఁ దగ వెఱఁగి యిత్తు గా
కనవుడు నప్పుడమిఱేఁడు పది వేలు సెప్పిన నప్పరమసంయమి యప్పటిమాట
య యాడిన నారాజు లక్ష యొగ్గడించె దానికిం దపస్వి ముందటిపలుకె పలికిన
నతండు కోటి యిమ్మనియె నమ్మాటకు నమ్మహాత్ముండు. 269

క. తల విసరి వెల దగఁగ బో,యల కీ వలదయ్య యనిన నన్నరపతి వా
రల కిల సగ మిచ్చెద నని, పలికిన నప్పలుకు ద్రోపు వడ ముని వల్కెన్. 270

ఆ. రాజు దనదుసకలరాజ్యంబు బోయల, కిత్తు ననుడు నమ్మునీశ్వరుండు
నీవు మంత్రివరులు నెయ్యురఁ దలపోసి, యుచితమైనమూల్య మొసఁగుమనియె.

వ. అనిన విని విషాదంబుతో నహుషుం డవులం జని సచివులుం దానును నింక
నేమి సేయువాఁడ నని చింతిల్లుచున్నసమయంబున నయ్యెడకు గవిజాతుం డను

1 గైవర్తుల కిం,డని.

సంయమి సనుదెంచి వారలతో మీరు చింత విడువుఁ డే నిమ్మునిపతిమూల్యంబు
నిశ్చయించెద ననుటయు నయ్యవనీవిభుం డప్పరివారం బింతటితో నాపత్స
యోధి మునుంగ కుండునట్లుగా నన్నుం గావవే యనుపలుకు వలికిన నతం
డతని కి ట్లనియె. 272

తే. గోవునకు బ్రాహ్మణులకును గుల మొకండ
కమలజుఁడు రెండుదెఱఁగులు గా నొనర్చె
హవికిఁ బూర్వంబు గారణ మఖిలమంత్ర
ముల కధిష్ఠాన మపరంబు భూపవర్య. 273

క. వివిధాగమాశ్రయం బగు, నవనీదేవునకు మూల్య మని వాక్రువ్వ
శివునకును గాదు ధరణీధవ గోవును నట్టి దగుటఁ దగునది యొసఁగన్. 274

తే. అనినఁ బ్రియ మంది నృపతి సంయమిసమీప
మునకు వచ్చి మహాభాగ ననుఁ గృపార్ద్ర
దృష్టిఁ జూడుము భవదీయదేహమునకు
నింతవెల యన వచ్చునే యేరి కైన. 275

క. మునినాథ గోవు నిచ్చెద, ననవుడు వికచముఖుఁ డగుచు ననుగుణమూల్యం
బున సంప్రీతిం బొందితి, నని భృగుకులముఖ్యుఁ డిట్టు లను నహుషునితోన్.

క. గో వగ్నిమయ మమృతమయ, మోవసుధాధీశ వినుము హోమవిధాన
శ్రీవాహిని నిచ్చెన త్రిదశావాసంబునకుఁ బూజ్య మమరుల కైనన్. 277

చ. అని యిటు తేర్పడం బలికి యాతలఁ బెంతయు మేలు గోవు ని
మ్మనఘచరిత్ర యన్న విభుఁ డట్టుల చేసిన బోయ లప్డు నె
మ్మనములు మోద మంద గరిమంబున భార్గవుఁ జేరి మమ్ముఁ గ
న్గొనినది యాదిగాఁ గరుణ గూరెద వొక్కటి విన్నవింతుమే. 278

క. అని ప్రీతిఁ బలికి యమ్ముని, యనుజ్ఞఁ గొని మమ్ముఁ గావు మక్కటికమునం
గొన వయ్య గోవు మాచే, నన విని మొగమోట మనము నార్ద్రతఁ బెనుపన్.

తే. వేఁడికొనినట్టికృపణుపై వాఁడిచూడ్కి
యరయ నాశీవిషముచూపునట్ల కాన
చేయఁ బ్రార్థనాభంగంబు మీయభీష్ట
మాచరించెద నని గోవు నతఁడు గొనియె. 280

వ. కొని యంత నిలువక. 281

తే. దర్శనప్రీతి వారిపైఁ దగుల మీల, వలనియర్మిలి మనమున దళముకొనఁగ
మీరు మీలును సమ్మోద మార దివికి,నేఁగుఁ డని పల్కె భార్గవుం డెల్లవినఁగ.

వ. పలికినం దత్క్షణంబ. 283

తే. మీనములుఁ దారుఁ దనువులతోన నెగసి

నాకలోకంబునకుఁ బోవ నహుషనృపతి
సపరివారంబు గాఁగ నాశ్చర్యపూర
మగ్నమానసుఁ డయి యుండె మానవేంద్ర. 284

వ. అప్పుడు. 285

క. చ్యవనుఁడు గవిజాతుఁడు న, య్యవనీశ్వరుఁ దెల్పి వరము లడుగుము రెం డీఁ
దివిరితి మనుడు నతఁడు మీ, [1]యవిరళసంప్రీతికంబె నర్థము గలదే. 286

తే. అనిన విని యగ్గలం బైనయాదరమున, వారు ధర్మపరత్వంబు వాసవాభ
వైభవము నయ్యెడును నీకు వంశపావ, నాత్మ యనుచు నంతర్హితు లైరి వత్స. 287

క. మది నద్భుతంబుఁ బ్రమదముఁ, బొదలఁగ నమ్మునులమహిమఁ బొగడుచుఁ జని యొం
దదనంతరంబ పతి నిజ, సదనమునకు నెల్లజనులు సమ్మద మందన్. 288

వ. అని చెప్పి భీష్ముండు. 289

క. వినిపించితి సంవాసం, బున దర్శనమునను జిత్తమున నధికస్నే
హానిరూఢి గల్గుటయు గో, వృసందుఁ గలగౌరవముఁ జెవుల కింపెసఁగన్. 290

చ్యవనకుశికసంవాదం బనునితిహాసము.

వ. అనిన విని యక్కురువంశవర్యుం డాధర్మధురీణునితో నాకు నొక్కటి వినుటకుం గుతూహలం బెప్పుడుం గల్గి యుండు నుదాత్తబ్రాహ్మ్యనిధి యైనభార్గవాన్వయంబునం జిత్రతరక్షాత్త్ర చరిత్రుం డగుపరశురాముండు జనియించుటయు నుత్తమక్షత్త్రియత్వమహోష్మలం బైనకుశికకులంబునం బరమబ్రాహ్మణ్యవిశ్రుతుం డైన విశ్వామిత్త్రుం డుదయించుటయును నది యెట్లొకో యనుచుండుదుఁ దొల్లియుఁ గొంత వింటి నిస్సంశయంబు గాదు మహాత్మా మదీయచిత్తాయత్తంబుగా నత్తెఱం గెఱింగింపవే యనుటయు నయ్యనిమిషనదీనందనుండు గుంతీనందనాగ్రజుతోడం జ్యవనకుశికసంవాదం బనునితిహాసంబు వినుము దాన భవత్సంశయంబు వాయుఁ జ్యవనుండు నిజవంశంబునకుం గుశికకులంబు గారణంబుగా సంకరంబు గలుగఁ గలయది యని యెఱింగి యక్కుశికకులంబునకు నుత్పాతం బాపాదింపం గోరి కుశికభూపాలుపాలికిం జనిన నతండు. 291

క. భార్యాసహితముగా న, య్యార్యవరుని కనుగుణంపుటర్చన విధిన
చ్చర్యాపూర్వముగ వినయ, ధుర్యత వెలయంగఁ జేసె దోహల మమరన్. 292

క. పూజితునిఁ జేసి యతనికి, రాజవరుం డిట్టు లనియె రాజ్యవిభుత్వ
భ్రాజిష్ణుఁడ వైభృత్యుని, యోజను నను నడపి యేలు ముగ్వి మునీంద్రా. 293

క. ఏనును భార్యయు బంధులు, నానాజనసహితముగ సనాథతఁ గని య
ట్లైనం బెంపుం బొరయం, గా నిలుకుఁ బ్రమోద మొందఁ గైకొను మమ్మున్. 294

1 యవిరళసంప్రియముకంబె యన్యము.

చ. అన విని యమ్మునిప్రవరుఁ డాతని కిట్లను రాజ్యకాంక్ష నా
మనమున లేదు సద్వ్రతము మానితవృత్తిఁ జరించువాఁడ నై
జనవర వచ్చినాఁడఁ బరిచారము నీవును నీదుపత్నియుఁ
గొనకొని చేయఁగా వలయుఁ గోరిక యింతియ తీర్పు మోపినన్. 295

వ. అనిన విని యాదంపతులు ముదమ్మునం బొదలి యట్ల చేయువార మనిరి తదనంతరంబ. 296

క. అమ్ముని నభ్యంతరసదనమ్మునకుం గొని విభుండు నాతియుఁ దానుం
సమ్మోదమ్మునఁ జని హృద్యమ్మగునొకచోటు సూపి యాతనితోడన్. 297

ఆ. అనఘ యిచట నుండు మని పల్కి మృదులత
ల్పంబు నంచితాసనంబు నచటఁ
బెట్టఁ బనిచి యేము ప్రీతి నొనర్చెద
మిష్టభంగిఁ బనుపుఁ డెద్ది యైన. 298

వ. అనియె నంత నినుం డపరగిరి గడచనినం గాలోచితకృత్యంబు లాచరించి యమ్మహాత్ముం డాహారం బడిగిన నమ్మహీపతి మహితభోజనంబున నతనిం దృప్తునిం గావించిన. 299

ఆ. అతఁడు సెజ్జఁ జేరి యధిపుతో నియ్యెడ, నిద్రవోదు నేను నృపవరేణ్య
మీరు నిదుర దక్కి మేలపున నాచరణంబు లొత్తుచునికి నాకుఁ బ్రియము.

క. ఏ నైన మే ల్కనునంతకు, భూనాయకవర్య నన్ను బోధింపకుఁ డీ
మానినియు నీవు నని నిద్రానిరతుం డయ్యె వారుఁ దద్దయుభక్తిన్. 301

తే. కుడుపు నిదురయు వర్జించి యడుగు లొత్తు
చుండి రమ్మునివల్లభుఁ డొక్కప్రక్క
నచలగాత్రుఁ డై నిద్రింప నద్భుతముగ
దినము లిరువదియొక్కటి సనియె నధిప. 302

వ. ఇరువదిరెండవనాఁ డమ్మునివరుండు దనయంతన మేల్కని. 303

క. ఇలు వెడలి పోయె నేమియుఁ, బలుకక యాదంపతులును బరమశ్రాంతా
త్ములగుచు వెనుకన చని రక్కులపతి యించుకయు సరకు గొనఁ డవ్విధమున్.

ఆ. అట్లు వారివలన నాదరరహితుఁ డై, పురవరంబు వెడలి పోయి పోయి
యతఁడు సూడఁ జూడ నంతర్హితుం డైనఁ, బతియు సతియు మూర్ఛ పాలువడిరి.

క. కొంతవడికిఁ దెప్పిఱి యెద, లెంతయు వగ నూనఁ బురికి నేతెంచి గృహా
భ్యంతరము సొచ్చి కని రయ్యింతియును విభుండు నమ్మునీశ్వరు సెజ్జన్. 306

వ. మున్ను నిద్రించుప్రక్క దక్క యొండుప్రక్క నిద్రించుభార్గవు నట్లు గాంచి సంతోషించి పరిశ్రాంతి దిగఁ ద్రావి యెప్పటిచొప్పున నడుగు లొత్తుచుండ మఱియు దినంబు లిరువదియొక్కటి సనినం బ్రబుద్ధుం డై. 307

సీ. అతఁడు తైలాభ్యంగ మడిగినఁ బతి గమ్మ, నూనియు దెచ్చి మేను శిరము
నభ్యక్తములు సేయ నమ్ముని సెడ నాడి, యంతర్హితుం డయ్యె నపరఘటికఁ
దోఁచి వికారంబు దొడరక యున్నరాజును దేవులను గని సుముఖుఁ డగుచు
నాచరితస్నానుఁ డగుటయు వారు మ, హార్హంబు లగువివిధాన్నపాన
ఆ. ములు ఘటించి కుడువఁ బిలిచినఁ జని వాని
నెల్లఁ గాంచి యొక్క డేనిఁ బోయె
వార లడలు గదుర నూరక యుండి రా
పగలురేయుఁ గురునృపాలవర్య. 308

వ. ఆ భృగువంశవరుండు. 309

సీ. వేగినఁ బొడసూపి వేగంబ యరదంబు, వన్నింపు నీవు నీభామినియు వ
హింపఁగా రథికత యెసఁగఁ గాంచనరత్న, గోహయములయాచకులకు నిచ్చు
చును జనవలయు నాకనుడు భూపతి దేరు, సమకట్టి దాపటఁ [1]జాయ దాను
వలపటఁ బూని యావస్తువు లెల్లను, గొని వచ్చి యీ మంత్రి జనులఁ బనుప
తే. నెక్కి వారల నాసంయమీశ్వరుండు
నిశితతర మగుమునికోల నెత్తు [2]రొలుక
మోపుచును దీనకోటికి నాపదార్థ
చయము నెడ నెడ నొసఁగుచుఁ జనుచు నుండె. 310

వ. పెక్కుదినంబు లాహార నిద్రలు లేమి డప్పిఁ దూలు నమ్మహీపాలు నమ్మహిషి
నమ్ముని ములుకోలపోట్ల నట్లు పూచినమోదుగులచందంబు నొందింపఁ జూచి
జనంబు లల్లన తమలోన నిట్టితపోమహిమయుం గలదే యిది యన్యాయ్యం బని
యలుగను దగవు వలుకను దేఱిచూడను రా దయ్యెడు నీదంపతులధీరత్వంబును
నిష్పాపరత్వంబును నింత యొప్పునే దుర్వహం బగుభారంబు నిర్వికారు లయి
వహించుచున్నవా రనుచు నుమ్మలించుచుఁ బరివేష్టించి చనం జ్యవనుండు
పురంబు వెడలి వారిమనంబుల వికారంబులు గానక యచ్చెరువును మెచ్చును
బెనంగొనుహృదయంబుతోఁ నరదంబు డిగ్గి వారలశిరంబులం గట్టినపగ్గంబులు
విడిచి శరీరంబులు గరంబున సంస్పర్శించి యజ్జనపతియాననం బాలోకించి
దస్మితి గదే వరం బిచ్చెద వగవు దక్కి పురంబునకుం జను మేను గంగాతీర
వనంబున వ్రతచర్యాశేషంబు నిర్వహించెద నీవు మహిషీసహితంబుగా నెల్లి
నాకడకుం జనుదెమ్మని పలుకుటయు నాకు వగ పెక్కడి దని పలికి యవ్విభుండు.

క. తనతనువు వనితమేనును, గనుఁగొని యచ్చెరువు ముదముఁ గడలుకొనఁగ న
మ్మునితోఁ భవత్ప్రభావము, గొనియాడఁగఁ దరమె మాకు గురుతరకరుణా. 312

వ. అని వెండియు. 313

తే. శ్రమము లేదు ప్రతోదవ్రణములు లేవు

---

1 సతియుఁదాను. 2 రురుల.

నాతియును నేను నెలజవ్వనంబుఁ గంటి
మిది మహాద్భుతతర [1]మందుమే భవన్మ
హానుభావత్వ మేమి సేయదు మునీంద్ర. 314

వ. అని సవినయంబుగాఁ దానును దేవియు దండప్రణామంబులు సేసి యాసం
యమివరు వీడ్కొని సాద్భుతచిత్తులై నసకలజనులుం బరివేష్టింపఁ బురంబుఁ
బ్రవేశించి ప్రమోదమయమూర్తు లగుచు దివసవర్తనంబును రాత్రిచర్యయుం
గడపి సూర్యోదయం బగుటయు. 315

క. వారలు ప్రాతస్సమయా,చారంబులు నడపి భక్తిసంపద లొదవఁ
గారవమున మునినిర్ది, ష్టారణ్యమ్మునకుఁ బోయి రవనీనాథా. 316

ఆ. అచట మణిమయంబు నతిసుందరము దివ్య, సదననిభము నగువిశాలరమ్య
హర్మ్య మున్నఁ జూచి యచ్చెరు వందుచి, త్తములతోడఁ జనఁగ దానిచుట్టు.

చ్యవనుఁడు దనయోగబలంబునఁ గుశికునకు నాకలోకంబు సూపుట.

సీ. స్వాధ్యాయసంగీతసాహిత్యవర్తన, మాననీయము లగు మండపములుఁ
గోకిలశుకభృంగకులనాదముల నభి, రామంబులైనయారామములును
హంససారసరవాత్యంతమనోజ్ఞంబు, లై సొంపు మిగులుపద్మాకరములుఁ
జారుమయూరకేకారుతకలితంబు, లగుచు నొప్పారుక్రీడాచలములు

తే. వీనులకుఁ జూడ్కులకు నింపు వెల్లిగొల్ప
నేర్పు గలిగిన విభవంబు నెఱయ మెఱయఁ
గరము విలసిల్లు చునికి నాకంబు వేడ్క
నయ్యెడకుఁ గాఁపు వచ్చిన యట్టు లుండె. 318

క. సురలును గంధర్వులు న, ప్సరోనికాయములు వివిధ సరసవిహారా
దరలీలల నం దెడ నెడఁ, జరించుచుండిరి నితాంత సమ్మోదమునన్. 319

తే. అవ్విధంబున కారాజు నంగనయును
మనము లద్భుతరసమున మునుఁగు చుండఁ
గలయొకో యిది నిక్కమ కానినాఁడు
మిగుల ననుభవగోచర మగునె యిట్లు. 320

వ. అని వెండియు. 321

క. ఉత్తరకురుభూమియొ లో,కోత్తర మగునట్టినాక మొకొ తనువులతో
నిత్తాపసవరుసికరుణ, నిత్తెఱఁగున సంభవించె నిచ్చోటు సొరన్. 322

వ. అనుచు నమ్మహనీయహర్మ్యంబు సొచ్చి యందు మణిమయపర్యంకంబునం బవ్వ
ళించి యున్నయప్పరఃపమునిం గని రపరక్షణంబున నతం డంతర్ధానంబు సేసె
నతనితోడ యామేడయు మున్ను గన్నయశేషవిశేషంబులును నదృశ్యంబు
లయ్యె నయ్యిరువురు నిట్టట్టు మెలంగి యక్కాన నొక్కెడఁ గౌశబృసీసమా

1 మెందు నీభవన్మహాను భావంబునే ఘన వగు మునీంద్ర.

సీనుండును జపపరుండును నైనయాసంయమివరు నాలోకించి రట్లు గాంచి
భూవిభుండు భార్యతో ని ట్లనియె. 323

తే. ఉవిద మునియోగబల మిట్టి దుండునే య
నూనరాజ్యంబు సులభంబు మానవులకు
బ్రాహ్మణత్వంబుఁ దపము దుర్లభము దపము
కలిమిఁ జేయుచు నున్నాఁడు వలసినట్లు. 324

చ. అనునెడ నిందు రం డని సమాదర మొప్పఁగ వారిఁ బిల్చె న
మ్ముని [1]నరనాథుఁడున్ సతియు మోడ్చినచేతులతోడఁ జేరఁగాఁ
జని ధరఁ జాఁగి మ్రొక్కుటయు సంయమి దీవన లిచ్చి రాజునా
ననమున సుప్రసన్ననయనప్రభ పర్వఁగ నెమ్మి ని ట్లనున్. 325

ఆ. మనసు నింద్రియములు మనుజేంద్రయింత వ,శ్యంబు లగునె నీకు నరయఁ గీడొ
కింత యైన లేదు సంతస మందితి, నిత్తు వరము వేఁడు మెద్ది యైన. 326

క. అనిన విని యగ్నికల్పుఁడ, వనఁ జనునీమది ప్రసన్న మగునట్టులు గా
మునిజనవంద్యా కొల్వం, గనుకంటెను మిగుల మేలు గలదే కోరన్. 327

వ. అని పలికి కుశికుండు వెండియు. 328

తే. ఒకటి యడిగెదఁ గృప చిగు రొత్తఁ జెప్పు
వలయు మీరు మాయింటికి వచ్చి యొక్క
ప్రక్క క్రిందుగ నిరువదియొక్కదినము
లనఘ నిద్రించి తది మొద లైననీదు. 329

క. చరితం బద్భుతము మునీ,శ్వర దీనికిఁ గారణము విచారమున కగో
చర మెఱిఁగింపు మనుడు నా, ధరణీవల్లభునితో [2]నతం డి ట్లనియెన్. 330

వ. సురలు మునులు సురజ్యేష్ఠుం గొలిచి యుండం బ్రసంగవశంబున నప్పరమేష్ఠి వారలతో భృగుకుశికవంశంబులకు బ్రహ్మక్షత్త్రంబులు దడంబడి సంకరంబు వాటిల్లు నని చెప్పె నప్పు డే నచ్చట నుండి వినుటం జేసి యాసంకరంబున కోర్వక మీయన్వయంబు నిర్మూలంబు సేయువాఁడ నయి వ్రతంబునెపం బిడి భవద్గృహంబు సొచ్చి యిన్నిపోకలం బోయితి నలసి డస్సి యెప్పుడేని మీర లడ్డ మాడుదు రప్పుడ శపింతు నిట్టిద నాయొత్తికోలు మీయందు ధైర్యహానియు శోకంబును గోపంబును లేమికి మెచ్చి వరం బిచ్చియుం దనివి సనక తనువుల తోడన మీరు నాకలోకం బాలోకించునట్లుగా నీగంగాతీరంబున సంఘటించితి దానిం గని నరేంద్రత్వంబుదెస నుదాసీనభావంబు నొంది బ్రాహ్మణ్యంబు నందు సస్పృహుండ వై తది యెఱుఁగుదు నీకు మూఁడవవాఁడు బ్రహ్మతేజోదీప్తుం డయి జనియించు వరంబు వేఁడు మనుటయు నమ్మానవపతి దీనికంటెను గడచినవరంబునుం గలదే మదీయసంతానంబు బ్రహ్మత్వప్రాప్తమహత్త్వనిరూఢం

1 యవనీశుఁడున్. 2 డఁ దానిట్లనియెన్.

బును గాఢధర్మతత్పరంబునుంగా ననుగ్రహింపు మనిన నమ్ముని యట్ల యయ్యెడు మూఁడుము నీదుమనుమండు త్రిలోకపూజనీయుం డని పల్కిన నప్పతి వాఁ డేమికతంబున బ్రాహ్మణుం డగు నత్తెఱం గెఱింగింపవే యనవుడు నత్తాపసోత్తముండు విను మస్మద్వంశంబున ఋచీకుం డనువాఁడు జన్మించి నీతనయుం డైనగాధి యనియెడువానిపుత్త్రి భార్యగాఁ బరిగ్రహించు నత్తపోధనుండు దన నందనుం డగుజమదగ్నియందు సమస్తధనుర్వేదంబును నావహించు నవ్విశేషంబు తత్పుత్త్రునందు ఫలియించు నది యంతయు సకలక్షత్త్రియక్షయకారి యైన దైవంబుకృత్యంబు దానివలన ఋచీకగాధివధూజనానుష్ఠానపరివర్తనంబు గలుగు నదికారణంబుగా నుగ్రక్షత్త్రధర్ముం డగుపరశురాముండు జమదగ్నికిం బరమ బ్రాహ్మణ్యాగణ్యుం డయినవిశ్వామిత్త్రుండు గాధికి జనియింతురు బ్రహ్మపలుకు సత్యంబ యుష్మదన్వయంబు భార్గవకులసంబంధంబున జనశ్లాఘనీయం బయి వెలయం గలయది యేను దీర్ఘంబునకుం జనియెద నీవు సుఖివై యుండు మని చెప్పుటయు నప్పుడమిఱేఁడు భార్యాసహితంబుగ సవిశేషవినయం బగు వందనం బాచరించి వీడ్కొని చనియెఁ జ్యవనుండును నిజేచ్ఛం జనియె నిది పరశురామ విశ్వామిత్త్రజన్మప్రకారంబు. 331

భీష్ముఁడు ధర్మజునకు దానవిశేషముల నెఱింగించుట.

క. అని కురుపితామహుఁడు సె,ప్పిన విని ధర్మాత్మజుండు ప్రియ మందుచు నా
తనితో దానవిశేషము, లనఘా యెఱిఁగింపు మనుడు నతఁ డిట్లనియెన్. 332

సీ. కాంస్యోపదోహయుఁ గాంచనచారుశృం,గయు ధవళాంబరకలితయును స
దక్షిణయును నయి తగుగోవుఁ బాత్త్రత్వ, భవ్యవిప్రునకు సద్భక్తితోడ
నిచ్చిన దానికి నెన్నిరోమము లన్ని, దివ్యవత్సరములుఁ ద్రిదశలోక
మున వసింతురు కులంబున నేడుదరముల, జనములు సుగతికి ననుతు రధిప

ఆ. కన్య భూమి గృహము గనక మన్నము జల, మంబరంబు శయన మాసనంబు
వాహనంబు విప్రవరునకు నీఁగి లో,కములు రెంట సౌఖ్యకారి యండ్రు. 333

క. అనిన విని పాండవాగ్రజుఁ, డనఘా యిన్నింటికంటె నధికం బగుదా
ని నెఱింగింపు మనుడు న,జ్జనపతి కి ట్లను నతఁడు ప్రసన్నాత్ముఁడై. 334

తే. అర్థి గోరినవస్తువు లర్థితోడ, నీఁగి యెల్లదానములకు నెక్కు డరయ
నఖిలభూతమ్ములకు నభయంబు నిచ్చు, టంతకంటెను మే లందు రార్యజనులు.

వ. అని చెప్పి విను మని మఱియు ని ట్లనియె. 336

తే. వీరశయనంబు మేలండ్రు వీనికంటె, మఱియుఁ గొన్నింటికంటెను మనుజనాథ
దానముల కావు వెదకిన దానిఁ బోల, లేవు పుణ్యకర్మములలో నేవి యైన. 337

వ. అనుటయు ధర్మజుండు దమ్ములదెసం గనుంగొనిన వార లతనిచిత్తం బెఱింగి రణమరణస్తుతి సేయ నతండు సమరంబునం జచ్చినబంధుమిత్త్రజ్ఞాతిజనంబుల

వలనిశోకంబు వదలి వాహినీనందను వాక్యంబు లభినందించె నాదేవవ్రతుండు
వెండియు. 338

క. అరి యైన దీనుఁ డై తను, శరణం బని వేఁడినం బ్ర సన్నాత్ముఁ డై న
ప్పురుషునికోరిక దీర్చినఁ, బురుషోత్తముఁ డందు రతనిఁ బురుషవరేణ్యా. 339

క. అడుగక యున్నను నాలిం, గొడుకుల రక్షింప లేక కుతిలపడుచు నె
ప్పుడుఁ బేదతనము గలవరు, నెడ రుడుపఁగ వలయునది మహితగుణ మనఘా.

క. నిజదారపరులు సంతత, యజనరతులుఁ గామరోషహంతలు నగుస
ద్ద్విజుల నరసి ధన మిచ్చుట, త్రిజగత్పూజ్య మగు నం డ్రు ధీరవిచారా. 341

వ. అనినం బాండవాగ్రజుండు యాచనాయాచనంబులలో నెయ్యది దానార్హం
బగు నని యడిగిన నతనికిఁ బితామహుం డి ట్లనియె. 342

చ. అడిగిన నిచ్చుకంటెను నయాచకుఁ గాఁగ నెఱింగి యిచ్చు టె
క్కుడుఫల మిచ్చు దానవిధికోవిద వేఁడుట సావు వేఁడఁగాఁ
బడు టది పెద్దసావు దగు ప్రార్థన పూర్ణము సేయునాతఁ డా
యడిగినవానిఁ దన్నును దయారతిఁ గావఁగఁ జాలువాఁ డగున్. 343

వ. అనిన విని యుధిష్ఠిరుం డతని కి ట్లనియె. 344

క. దానము యజ్ఞక్రియ నాఁ, గా నతులితధర్మవిధులు గల వందు ధరి
త్రీనాథోత్తమ యధికఫ, లానూనం బై వెలుంగు నది యెయ్యదియో. 345

వ. విన వలతుం జెప్పవే యని యడిగిన నయ్యనిమిషనదీనందనుం డప్పాండునంద
నాగ్రజున కి ట్లనియె. 346

ఉ. భూసురకోటికిన్ వినయపూర్వముగా ధనధాన్యగోమణి
క్ష్మాసలిలాన్నముఖ్యములు సమ్మతి నీగి సుయజ్ఞ మానసో
ద్భాసితసత్క్రియన్ నడపు భవ్యుఁడు యజ్ఞములుం దపంబులుం
జేసినపుణ్యముం బడయుఁ జేయుము దానము లోపి నిత్యమున్. 347

క. అనవుడు నాతనితో ని, ట్లనుఁ గుంతీతనయముఖ్యుఁ డనఘా పెక్కుల్
వినఁబడు దానము లధికం,బునఁ దగియెడు దానమెద్ది యన్నిటిలోనన్. 348

వ. అని యడిగిన నయ్యాపగాసూనుం డమ్మానవపతి కి ట్లనియె. 349

భూదానమహిమాభివర్ణనము.

క. దానము లన్నిటికిని భూ,దానం బెక్కుడు సమస్త ధాన్యములుఁ బ్రభూ
తానేకవస్త్రధనర,త్నానూనత్వమును భూమి నవుటకతమునన్. 350

క. కనకము రజతము వస్త్రం,బును ధాన్యము వివిధరత్నములు నిచ్చినయ
వ్వినుతఫలంబుల నెల్లను, గను నుత్తమభూమిదానకర్త నరేంద్రా. 351

సీ. భూమి కెంతాయువు భూదానకర్తయు, నంతకాలము సుఖ మందు చుండు
నమరలోకంబున నల్ప మైనను భూమి, యిచ్చి బహుభూమి యేలు నతఁడు

రాజు విశేషించి రణమృతి నొందెను, భూదానకర్తృత్వ పుణ్య మొందెఁ
బడయంగవలయుఁ బాపంగ నోపు బ్రహ్మహత్యాదిపాతకముల నైన భూమి
తే. దాన మెంత పాపాత్ముచే నైన భూమి
గొనినఁ గల్మష మొందదు వినుము మహిత
మైనభూదానవిధియును నశ్వమేధ
[1]యాగమును సదృశంబు లం డ్రాదిమునులు. 352
క. దారిద్ర్యముచేఁ గుందుచు, నేరిని నడుగంగఁ బోవ కెంతయుఁ గృశతం
గూరినవిప్రున కుర్వర, వారనిదయ నీగిఫలము వాగ్గోచరమే. 353
తే. యాగకర్తయు శాంతుండు నైనయట్టి, విప్రుఁ బ్రార్థించి యైన నుర్వీప్రతిగ్ర
హంబుసేయించు టత్యధికంబు భూమి, దానవిధివిశేషంబులలోన నెల్ల. 354
క. విను మర్థ్యుఁ డైనవిప్రున, కనఘా గోచర్మమాత్ర యగు మేదిని ని
చ్చినఁ బోనియట్టిపాపము, నినుపొడుపునఁ జెడనితమము నెందును గలవే. 355
క. ఆజిప్రాప్తమృతులు గురు, పూజకులును మఱియు నెట్టి పుణ్యాత్మకులున్
రాజోత్తమ భూధాన, భ్రాజిష్ణునిఁ బోల రండ్రు పరమమునీంద్రుల్. 356
వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను భూదేవి జనులకు హితంబుగా నానతిచ్చిన
వాక్యంబులు భూగీత లనం బరఁగు వాని విని పరశురాముండు భూదానపరుం
డయ్యె నని విందుము పాండవాగ్రజా యవి నీ వాకర్ణింపుము. 357
క. నను నిండు రెండులోకము, లను జెడనియశస్సుఖంబులం బడయంగ గో
రినయ ట్లయినను దీనికి, నెన లేవు సుఁడీ తలంప నేధర్మములున్. 358
చ. ఇతరులదానమేనిఁ దమ యీఁగియ యేనిని నన్ను మార్తురే
మతి నరకాధివాసగతి మాన్పఁ దలంచుట గల్గినన్ సమం
చితముగ భక్తి నిచ్చుట కుశీలత మార్చుట నాకు హర్షభా
సితయుఁ బరాభవవ్యథయుఁ జేత సుఁడీ యిదె చాటి చెప్పెదన్. 359
క. వినుఁ డుభయలోకముల మే, లొనరింతుం గీడొకింతయును నిలువంగ నీ
క నిరాసంబు నొనర్తును, నను నిచ్చిన నెట్టిదుర్జనములకు నైనన్. 360
వ. అనియె నని యవ్వాక్యంబు లుపన్యసించి దేవవ్రతుం డన్నరదేవోత్తమునకు
మఱియుం జెప్పె నవ్విషయంబున నింద్రుం డడుగ బృహస్పతి సెప్పినవచనంబులు
వినుము చెప్పెద. 361
ఆ. భూమి రత్నగర్భ పురుహూత యటు గాన, కలుగు భూమిదాన కర్త యైన
వాని కశ్వహస్తి వనితాదిసర్వరత్నములు నిచ్చునట్టి యమితఫలము. 362
క. వసుదాయిని యైనవసుధ, నొసఁగినతనిఁ దన్ను తన్న యొసఁగె ననుచు సం
తసపడు భూతము లన్నియు, నసమానము భూమిదాన మమరాధీశా. 363
క. విను రాజులకు నవశ్యం,బును జేయఁగ వలయు నధిక భూదానము రా

1 యాగమునకు సదృశమందు రాదిమునులు.

జనువాఁడఘముల కాకర, మనఘా యది దక్కనొంట నది వ్యయ మగునే.

ఆ. పూర్వదత్త మైన భూమి నెవ్వఁడు పుచ్చి, కొనియె నతఁడు దనదు కులమువారి
నిరువదొక్కతరము నరకవాసులఁ జేయు, దాను [1]నడుము గాఁగ ధర్మనిరత.

క. మును దా విప్రున కిచ్చెద, నని భువి యీకుండుకంటె నధికపుఁ బాపం
బును నడుగ కిచ్చుటకు మిగిలినపుణ్యము నెందు నరయలే రండ్రు బుధుల్.

వ. అనిన విని యజాతశత్రుండు సురనదీపుత్త్రుతో దానపరు లయినమానవులకు దాతవ్యంబు లగువానివిశేషంబు లెఱింగింపవే యనుటయు నతం డన్నకనక పానీయప్రముఖంబు లైనపదార్థంబులవిశేషంబులు గల వవి యెఱింగించెద నొక్కనాఁ డన్నంబువిషయం బైనదానంబుప్రకారంబు. 337

క. ఏ నడుగఁగ నారదముని, మానితముగఁ జెప్పినట్టిమాటలు సువ్య
క్తానూనవృత్తిఁ జెప్పెద, భూనాయక యేకచిత్తమున విను వానిన్. 368

క. మునులును దివిజులు నన్నము, వినుతింతురు లోకతంత్రవిధి గ్రతువులు ద
క్కనుగలసర్వము నన్నం,బున నడచుం గాన యన్నము విశిష్ట మిలన్. 369

ఆ. అన్నదానసదృశ మగుదాన మొందు నె,న్నఁడును లేదు గావునను విధేయ
మన్నదాన మధికయత్నపూతంబుగాఁ, బూని దానిచేత పుణ్యతమము. 370

సీ. ప్రాణంబులకు విధారక మన్న మింటిజ,నంబుల కుడిగి యైనను సుభక్తి
నతిథికిఁ బెట్టుట యధికపుణ్యము శ్రాంతు, వృద్ధుఁ దాపసు బాలు వికలు వనితఁ
గడపఁగా దాఁకలి గదిరి యర్థించిన, గృహమేధి కనమతి గినుక దగదు
కాలంబుతోఁ గుక్క మాలఁడు దుది గాఁగ, నాఁకొని వచ్చిన ననుగుణముగ

ఆ. నాచరింపవలయు నాహారకల్పన, మునుల దేవపితృసముత్కరముల
నన్నదానవిధుల నాదరంబుగఁ బ్రియ, మొందఁ జేతఁ బోల వొండువిధులు.

క. కులమును విద్యయు వృత్తము, నలఘుమతీ యన్న మిడుటకై యడుగంగా
వలవదు విప్రుని [2]నాదర, మలరంగా నిడుట లెస్స యడిగినమాత్రన్. 372

వ. అని వెండియు. 373

తే. అజుఁడు గల్పాదియం దన్న మమృతమనియె, నన్నహాని బలాధికు నైన దుర్బ
లాత్ముఁగాఁ జేయుఁ గావున నన్నభుక్తి, సకలధాతువృద్ధికి నయి జనము గోరు.

క. అని యతఁడు వల్కెననియును, విని యన్నము సవినయముగ విప్రాదులకున్
మనుజేశ యిడుదు నీవును, మన మలరఁగఁ బెట్టుమీ సమస్తజనులకున్. 375

ఆ. అన్న మిడిన మణిమయావాసశయ్యాస
నములు నమృతభోజనంబు హృద్య
మాల్యలేపనములు మహనీయమహిళాను
భవముఁ జిరత నొందు దివమునందు. 376

---

1 మున్ను గాఁగ, 2 నుదరం, బలరంగా,

నక్షత్రదానమహిమాతిశయనిరూపణము.

వ. అనిన విని యుధిష్ఠిరుండు నక్షత్రవిషయంబు లైనదానంబులతెఱం గెఱింగింపవే యనుటయు నిట్లు దేవకీదేవి యడుగ నన్నారీరత్నంబునకు నారదుండు సెప్పిన వాక్యంబులయర్థంబు లుపన్యసించెద నాకర్ణింపుము. 377

సీ. [1]కార్తిఁ బాయస మబ్జగర్భునితార మా,షములు మాంసమ్ము నంజంగఁ గలుగు
నన్నంబు శశితారయందు గో వార్ద్రన, దితితారఁ బులగంబు దీపు గలయు
నట్టులు గురుతార నధిప సువర్ణ మా,శ్లేష రూప్యము మఖఁ జెల్లు నువ్వు
తిలలు భగుం డధిదేవత యగుతారఁ, జెఱకుఁ దేసియ నుపాసిక్త మైన
తే. భక్త ముత్తరఫల్గునిఁ బాలతోడ
షాష్టికాన్నంబు రవితార సకరిరథము
చిత్తనాఁడు శ్రీగంధపుఁజెక్క స్వాతిఁ
దనకుఁ బ్రియ మైనయది మేలు దానమునకు. 378

సీ. అనఘ విశాఖ నె ద్దనురాధఁ బైచీర, విను జ్యేష్ఠఁ దగఁ గఱివేము గూర్చి
ముల్లంగి మూల సన్మాలఫలంబుఁ బూ,ర్వాషాఢఁ బెరు వుత్తరాఖ్య మైన
యాషాఢ మాక్షికార్ద్రాన్నంబు హరివసు, జలతారకములఁ గంబళము గుజ్జు
లమరినబండియు [2]యవలుఁ బూర్వోత్తరా, [3]భాద్రపౌష్ణాశ్వినీభరణులందుఁ
తే. [4]గ్రొవ్వు గలమేఁకనంజుడు గొఱియ యొఱచి
గంచుకుండతో మొదవ పశ్వకలితశకట
మతులతిలధేను లీఁ బాడి యఖిలతార
కముల నీగులు నూర్ధ్వలోకములఁ జేయు. 379

వ. అని యెఱింగించి యమ్మానవపతితో నమ్మానినీయుం డిట్లనియె. 380

క. అలఘుతరసకలకామ్యం,బుల నిచ్చినయట్టిమహితపుణ్యం బై తా
వెలుఁగుఁ గనక మిచ్చుట యని, పలికెం గర్గజ్ఞుఁ డత్రి పరహితచరితా. 381

తే. కనక మాయుఃప్రదంబు పావనము భావ,శుద్ధి నొనరించు దాతకు సువ్రతమున
వేడ్కతో దాని నిచ్చుట వేఱ పొగడ, నేల యనియె హరిశ్చంద్రుఁ డిద్ధతేజ.

క. పానీయదాన ముత్తమ, దానం బని యఖిలధర్మతత్త్వదృక్పరి
జ్ఞానానూనుం డగుమను, మానవపతి సెప్పె నృపసమాజవరేణ్యా. 383

క. కావునఁ జెఱువులు నూతులు, బావులుఁ గొలఁకులును నెపుడుఁ బౌరవవర్యా
కావింప వలయు నవి గడుఁ, బావనములు పుణ్యలోకభాగిత నిచ్చున్. 384

క. అనఘా యెవ్వనికావిం, చినసలిలాశయమునందుఁ జెలఁగుచు గోవుల్
గొను నీ రాతనివంశం,బున కవి గాపించు నూర్ధ్వభువనప్రాప్తిన్. 385

1 కర్త్య. 2 నగలుఁ. 3 భాద్రలఁ బౌష్ణాశ్విభరణులందుఁ. 4 'గొఱలుఁరాజమాషంబులు గొఱియ.

తే. ఆఁక లేక యెవ్వానిజలాశయమున, మండువేసవియందును మనుజకోటి
యవభృథస్నానపానంబు లాచరించు, నతఁడువొందఁడు విషమదుర్గాభిగతులు.

క. యాగాదికర్మముల కుప,యోగింపంబడుటఁజేసి యుత్తమము ఘృతం
బాగుగ వస్తువు నిచ్చుట, యాగములకు నగ్నికిం బ్రియం బై యుండున్. 387

తే. గరగ లోసఁగిననరుఁడు భూసురు లొనర్చు
నాచమనముఖకర్మంబులందు షష్ఠ
భాగఫల మొందు నెగడికిఁ బాచనమున
కింధనము లిచ్చి ధనముల నెసక మెసఁగు. 388

ఆ. ఛత్త్ర మిచ్చి కాంచుఁ బుత్త్రులఁ బురుషుండు, సకలకామ్యదానసమము శకట
మిచ్చు టనఘ చెప్ప లిచ్చినఁ గంటకు, లైనరిపులఁ ద్రొక్కి యతఁడు దిరుగు.

క. తిలలు పితృభోజ్యములు గా, జలజభవుఁడు సేసెఁ బితృనిచయ మలరఁ గడుం
దిల లిచ్చిన శుచు లగుదురు, శోలఁగుం బర్వసురతాదిదోషము లెల్లన్. 390

తే. దివ్యముని యగు కాశ్యపుభవ్యగాత్ర,ము జనించి భవ్యంబు లై తిలలు వెలయు
నట్లు గావునఁ దత్కృతయజన మఖిల, వస్తుయజనంబుతో సరివచ్చు నండ్రు. 391

క. తిలదాన మఖిలదానం,బులకంటె విశిష్ట మెల్లమునులును నియతిం
దిల లర్ఘ్యము లగుపాత్రం,బుల కిచ్చియ కాదె పెంపు వొందిరి వత్సా. 392

వ. అని చెప్పి యాపగాతనయుం డొకవిశేషంబు వినిపింప నలసి ధర్మజున కిట్లనియె.

ఉ. దానము లాదిగాఁ గలుగుధర్మము లెల్లను జేఁతకుఁ దా నిజా
ధీనపుఁజోటు గా వలయు దేవతలుం మునులుం జతుర్ముఖుం
గానఁగఁ బోయి యజ్ఞముఖకర్మసమాచరణార్థ మై తదీ
యానుమతిం దగం బడసి యయ్యయిచోటుల నాచరింపరే. 394

క. కాననము గిరులు నదులును, నానాతీర్థములు భూజనంబుల కెల్లన్
భూనుత సాధారణములు, వానను ధర్మములు సేయ వచ్చు నిజేచ్ఛన్. 395

ఆ. అధిప నామునమునయందుఁ దోఁచినయది, యాచరింప వలయునర్థ మగుటఁ
జేసి దీని నీకుఁ జెప్పితి గోదాన, శస్తమహిమ వినుము విస్తరింతు. 396

సీ. గోవు లెక్కుడు తపోభావితాత్ములకంటె
ననినఁ దద్గౌరవంబునకు మేర
గలదె సత్యాఖ్యలోకంబున నవి సోమ
సంగతత్వంబున సంచరించు
వినుతహోమములు కెల్లను బాలుఁ బెరుగు నే
యును నిచ్చుఁ గర్షనంబునకు నొదవుఁ
దోలు శృంగంబులు వాలంబు రోమచ
యము శకృన్మూత్రము లఖిలవర్త

ఆ. నముల కుపచరించు శ్రమము శీతాతప, వ్యథయు లేమి నెపుడు నతిభరంపుఁ
బనులు సేయు గోవు బ్రాహ్మణుఁ డన నేక,తత్త్వ మగుటఁ బరపదంబుఁ గాంచు.

క. గోవుల విప్రుల కిచ్చిన, నేవిమనుపుగతులఁ బొరయు కేరికి నరుగం
గా వశము గానిలోకము, లావాసంబులుగ నిలుతు రతిసుఖవృత్తిన్. 398

క. గోవులపా లమృతం బని, దేవేంద్రుఁడు సెప్పెఁ గాన ధీరత్వనిధీ
గోవు నొసఁగ నమృతము స,ద్భావంబున నిచ్చినట్టిఫల మొసఁగూడున్. 399

తే. అనఘ గోవులు ప్రాణంబు లని సమస్తమునులు సెప్పుదు రట్లుగావునఁ దలంపఁ
బ్రాణదానవిధానసంప్రాప్త మైన, ఫలము గోదానకర్తకుఁ గలుగుఁ జూవె. 400

క. క్రూరునకు నాస్తికునకు దు, రారంభున కిచ్చినం బరమదుఃఖమునుం
గూరును గోవది దాతను, నారికిఁ జేయుం బరీక్షణము గడు వలయున్. 401

ఆ. గొడ్డు బడుగుఁ దెవులుగొంటుఁ గ్రే పెడలిన, దాని నెచ్చ లేని నూస మైన
యట్టిదాని నొకట నాయాసపడి యున్న, దాని నీరు గోప్రదానవిదులు. 402

క. విను పుణ్యలోకముల కా,నసఘా విప్రులకు గోచయంబులఁ బెక్కి-
చ్చిన నవి దాతకు మోక్షం,బును జేయఁగఁ జాలు నండ్రు పూర్వాచార్యుల్.

వ. అని చెప్పి గాంగేయుం డన్నపానీయదానఫలాతిశయంబులు వెండియు వినిపింప
వేడ్కసేసి యవ్విభున కిట్లనియె. 404

సీ. అధిప యింకను విను మన్నంబు జలమును, నిచ్చుట యీవుల కెల్ల నెక్కు-
డగుట నేఁ జెప్పెద నమృతసుధాస్వధా, నామముల్ సురలందు నాగకులము
నందును బితృకోటియందును వర్తిల్లు, నన్నంబునకు నోలి నట్లుఁ గాక
యది ప్రాణ మండ్రు మహాత్ములు గావున, దానిఁ బెట్టుట ప్రాణదానసమము

తే. విను విశేషించి తత్పాకమునకు జల ము
పాశ్రయము చంద్రునకుఁ బుట్టఁ బట్టు నయ్యె
జలము చంద్రుండు గాఁడె యోషధులఁ బ్రోచుఁ
గాన యుత్తమ మన్నంబుకంటె జలము. 405

వ. అని పలికి మఱియును. 406

క. తనకుఁ గలయట్టియన్నము, నన సురపితృపూజనములు నగునకు నడపం
జను నతిథితర్పణము దా, నన తగ నొనరించువాఁడు నరవరముఖ్యా. 407

వ. అని నిర్దేశించి తిలదానం బత్యాదరణీయం బని ప్రసంగించి యది వినినది
యైనను నేమి తద్విషయంబున నొక్కయితిహాసంబు గలదు చెప్పెద విను మని
పలికి యనిమిషనదీనందనుండు కుంతీనందనాగ్రజుతో ని ట్లనియె. 408

తిలదానవిషయక యమబ్రాహ్మణసంవాదము.

సీ. మధ్యదేశమున గ్రామంబు విద్వజ్జన, బహుళ మై యొక్కటి పర్ణశాల
యనుపేర నొప్పారు నందుల విప్రుని, శర్మనామునిఁ బ్రీతి జముఁడు పిలువఁ

బనిచి దానముల కెల్లను దిలదాన మెక్కుడు తిలలకుఁ బితృకోటి వేడ్క
సేయుఁ బాపంబులు సెందవు తిలభక్షిఁ, బుణ్యైకకృత్యంబు బుద్ధిఁ గోరు
తే. దేసిఁ దిల లెప్డు విప్రుల కిమ్ము భక్తి, ననియె వస్త్రదీపము లీగి యతులదాన
మనఘ చీరల దివియల నమరపితృస,మర్చనము సేత పరమధర్మమని చెప్పె.
వ. అని యిట్లు యమబ్రాహ్మణసంవాదంబు వినిపించి శాంతనవుం డమ్మహీకాంతు
నాననంబు సవిశేషాదరంబున నాలోకించి. 410
క. విను పృథివియును సరస్వతి, యును గోవును దానవిధికి నొక్కంతలు గా
విని యుండుదు వీనిం బో, లిన దాతవ్యములు నొండు లే వని విందున్. 411
ఆ. రాజముఖ్య తగుసరస్వతి శిష్యున, కొసఁగ భూమిదాన మూర్జితముగఁ
జేసినట్టిఫలము సిద్ధించు ధేనువు, నిచ్చుటయును భూమి నిచ్చినట్ల. 412
క. అనయముఁ గొంచెపువెలకుం, గొన వచ్చును సారభూత గోవును దానం
బున ఫల మధికము దానము, గొనినాతఁడు సుఖము దాన గొనుఁ జేసేతన్.
ఆ. దేవపితృసమర్చ నావాసములు గోశ,కృత్ప్రలేపనమునఁ గీర్తనీయ
శుచితఁ బడయు ననిన సువ్రత గోవుల, భూరిమహిమ వేఱ పొగడ నేల. 414
తే. కుడుపునకు ముంద రోష్ఠులగోవునకు స
మంచితగ్రాసముష్టి నిత్యంబు నేఁడు
గాల మిచ్చిన నతఁ డెల్లకామ్యములును
బ్రాహ్మణుల కర్థి నొసఁగిన ఫలము వడయు. 415
క. గోదానవిధము సుపథగ,మై దాతకు నెల్లమేలు నాపాదించున్
వేదప్రియ యది దురితో, త్పాదక మగు నాతనికి విపథగత మైనన్. 416

నృగచరిత్రము.

తే. దుష్టమైనగోదానంబు గష్టవృత్తిఁ, దెచ్చె నృగనాముఁ డగుజగతీవిభునకు
నత్తెఱం గితిహాస మై యవనిఁ బరఁగు, వినుము సెప్పెద దాని వివేకధుర్య.
క. ద్వారవతి నొక్కనూతం, దొరపుఁడను వక్కజ మగు తొండ నొకటి న
చ్చేరువ మెలఁగుజనులు గని, నీరిది గలఁగించు నిట్ల నిలిచెన యేనిన్. 418
క. అని బలుమ్రాకులు వేగమ, కొని వచ్చి తగిల్చి లావు గొని తిగువఁగ నా
ఘనజంతు వచలితం బై, యునికికి విస్మయము నొందునుల్లంబులతోన్. 419
తే. కృష్ణుపాలికిఁ బోయి యక్కీటమున్న, తెఱఁగు సెప్పినఁ జని దానిఁ దిగిచె వెడల
నమ్మహాత్ముఁ డెఱింగియు నర్థితోడ, నడుగ నది యేను నృగుఁడఁ జుమ్మనియె ననఘ.
వ. అనిన విని యద్దేవుండు నీ వనేకగోసహస్రంబుల విప్రజనంబుల కిచ్చి తని విందు
మిట్టిదుర్జన్మంబు నీ కేల వాటిల్లె ననుటయు నమ్మనుజవల్లభుండు. 421
సీ. ఉత్తమబ్రాహ్మణుం డొకనికి నొక్కనాఁ, డొకగోవు నిచ్చితి నుల్లమలర
నతఁడును గొనిపోయి నట మీఁత కర్థమా, కదుపులలోపలఁ గలసి వచ్చె

గోవుల మఱియును గోపాలకులు దాన,విధికి నై తెచ్చుచో విధివశమున
వానిలో నదియును వచ్చిన నెఱుఁగక, దానంబు సేసితి దాని మున్ను
ఆ. గొనినయతఁడు దడవి కని యిది నాదుగో
వని యొఁ బిదపఁ గొనిన యతఁడు పెనఁగి
నాకు నృపతి యొసఁగె నా నిద్దఱకును వా
దైన నన్నుఁ గాన నరుగుదెంచి. 422
వ. తమమందట తెఱం గెఱింగించి. 423
క. ఇచ్చినవారల కొనఁగా, వచ్చిన నష్టంబు గలదె వసుధాధిప యం
చిచ్చఁ గడు నొచ్చి పలికిరి, వెచ్చనినిట్టూర్పు లడర విప్రు లిరువురున్. 424
వ. మఱియుం బోడముమాటల నమ్మొదవుపోకడ నాకుఁ దెల్లం బగుటయు. 425
ఉ. దానికి నేను జిత్తమునఁ దాపము నొందుచు మున్ను గొన్నయ
మ్మానితవిప్రు వేఁడికొని మంచివి గోవులు నీకు నూఱు వే
యైనను నిచ్చెదన్ విడువ వయ్య మహీసురవర్య నెమ్మి న
ద్ధేనువు నన్న నాస్యమున దీనత దోఁపఁగ నాతఁ డిట్లనున్. 426
తే. పాలుగడుఁ బెక్కుఁ దాని[1]సబాము లెస్స, పెయ్యకర్మిలిగలదుమఱి ప్రియసుతుండు
పాల కేడ్చినయపుడ చన్పట్టనిచ్చు, నేది ప్రొద్దైన నట్టిగో వెందుఁ గలదు. 427
క. శ్రీవోలె నింటిలో నా, గో వుండఁగఁ జూతుఁ గాని కోటి మొదవులం
గావు సరి దాని కని భూ, దేవుఁడు వోవుటయు నేను దీనత దోఁపన్. 428
చ. కనకము ధేనువుల్ మణినికాయము లిచ్చెద నేమి యైనఁ ద
క్కును మది కిష్ట మైనయది గోరుము గోవున కంచుఁ జేరి త
క్కినధరణీసుపర్వునకుఁ గేల్పడి యెమ్మెయి వేఁడికొన్న నేఁ
గొన భవదీయరాజ్యమును గుత్సితవృత్తికి నియ్యకొందు నే. 429
తే. అని యొఁ గాని నామాట గైకొనఁడ యాతఁ,డట్టియెడఁగాలవశగతియామపల్లి
యమునికడ కేఁగ నాతోడ నతఁడు వికచ, జలజలోచన యి ట్లని పలికెఁ బ్రీతి.
చ. జనవర పుణ్యకర్మము లసంఖ్యము లీ వొనరించి తొక్క వి
ప్రునిధన మజ్ఞతం గొనుటఁ బొందె నకిల్బిషభావ మల్ప మి
ట్లొనరిన రెంట నయ్యెడ మహోన్నతి దుర్గతులందు మున్ను నీ
చను నెడ యెద్ది నావుడు న[2]సౌఖ్యపుఁ జో టని సమ్మతించితిన్. 431
ఆ. అట్టు లియ్యకొనిన యాక్షణమాత్రమ, స్తకము క్రిందు గాఁగ ధరణిఁ బడఁగ
వలసె నపుడు వింటి నలఘుకృపార్ద్రవ, ర్ణాలికలిత మైనయముని పలుకు. 432
వ. అది యెయ్యది యం టేని 433

1 సభాము. 2 అసహ్యపుఁజోటను.

తే. వాసుదేవుఁ డనేకసంవత్సరముల, కధిప నీయున్నచోటికి నరుగుదెంచి
యుద్ధరించు ని న్నట నిత్యసిద్ధసౌఖ్య, మైనలోకమునకుఁ జను దనఘ నీవు.

వ. ఇట్లు వినుచు నిలాతలంబునం బడి కృకలాసత్వంబు నొంది చరియించు చుండి నేఁడు దైవదత్తం బయినచిత్తవర్తనంబునం జేసి యిక్కూపంబునకు వచ్చినయపరక్షణంబునం గృకలాసంబులకు లేనిమేనిపెం పావహిల్లిన నుల్లంబు సవిస్మయం బగుచు నుండ యమప్రసాదంబున నెప్పుడును మాయనిపరిజ్ఞానంబు వర్తిల్ల నున్నంతం బరమయోగీంద్రభావ్యం బగునీభవ్యసన్నిధి దొరకొనియె నని పలికె నప్పు డప్పుడమిఱేనికిఁ బూర్వాచరితపుణ్యకర్మానురూపం బగురూపం బావిర్భవించిన దానికిం బ్రమోదభరితుం డై యతండు. 435

నృగుఁడు శ్రీకృష్ణువలనఁ బాపవిముక్తుఁ డై పుణ్యలోకమునకుఁ బోవుట.

తే. దేవ నీ దగుకారుణ్యదృష్టి యమృత
పూరమునుబోలె నామీఁదఁ బొలయుటయును
దీనదశ వాసె భవదనుజ్ఞానిరూఢి
నేను జనియెద సంచితస్థానమునకు. 436

క. అని సవినయప్రణామంబున నారాధించి వృష్ణిపుంగవుఁ దగి వీ
డ్కొని యానృగుఁడు విమానంబున నుత్తమలోకమునకుఁ బోయె నరేంద్రా.

వ. ఇవ్విధంబున. 438

క. భరితానందుఁ డగుచు నృగుఁ, డరిగిన లోకహితకారి యై కృష్ణుఁడు ని
ర్భరమధురతాతిహృద్యా, క్షరంబుఁ గా నిట్టు లనియెఁ గౌరవముఖ్యా. 439

క. ధరణీసురధనహరణము, దురితతమము నృపున కధికదోషము నృగగో
హరణముక్రియ విప్రస్వా, హరణము భూపాలవరున కాఁదఁ దెచ్చున్. 440

వ. అనియె నివ్వాక్యంబులు నీకుం జెప్ప వలసినదై న యితిహాసావసానవర్తి యగుటం జేసి వినిపించితి నని చెప్పి యప్పాండవాగ్రజుతో భీష్ముండు వెండియు. 441

క. సత్సంగతి సజ్జనులకు, నుత్సవ మొనరించు నృగున కున్నతిఁ ద్రిజగ
ద్వత్సలుఁ డగుకృష్ణుండు స, ముత్సుకతం జేరెఁ జనుట యొసఁగినమాడ్కిన్.

వ. అని పలికి మఱియును. 443

క. దానము సమగ్రఫలదము, భూనాయక గోవునెడ విబుద్ధత్వము గీ
డైనది గావున గోస, మ్మానన మేమఱక యుండు మది నేప్రొద్దున్. 444

వ. అనిన విని ధర్మజుండు గోవులయెడ విరుద్ధాచరణంబున నయ్యెడుదురితంబు తెఱం గెఱింగించితి గోదానఫలవిశేషం బింకను విన వలతుం జెప్పవే యను టయు ననిమిషనదీనందనుం డివ్విషయంబున నైనది యొక్క యితిహాసంబు గల దాకర్ణింపు మని యతని కిట్లనియె. 445

గోప్రభావవిషయకం బగునౌద్దాలకిపుత్త్రచరిత్రము.

సీ. [1]అనఘుఁ డౌద్దాలకి యనుమహాముని దన, తనయునిఁ బిలిచి యిధ్మములు దర్భ
కట్టయు జలపూర్ణకలశంబుఁ బువ్వులు, మఱచి వచ్చితి నేటిమడుఁగుమాఱఁ
గొని రమ్ము వేగంబ చని యన్న నాచికే, తాహ్వయుం డగునతం డరుగునంత
వాహిని పొంగిన వట్టోడి నవి వోయెఁ, గానక యాతండు క్రమ్మఱంగ

ఆ. నరుగుదెంచి కాన ననుటయు నాఁకలి, దనదుకర్మవైకృతంబు సైఁపఁ
జాల కలిగి యోరి జముఁ జూడఁ బొమ్మని, శాప మిచ్చెఁ దండ్రి భూపవర్య.

వ. ఇట్లు శపియించిన నబ్బాలకుండు గేలు మోడ్చి ఫాలంబున మోపికొనుచుఁ బ్రసన్నుండ వగు మని పలుకు పలుకఁగాఁ జేతనారహితుం డై పడుటయు నమ్ముని వగచెను. 447

క. కనుఁగొని పశ్చాత్తాపం, బున నుల్లం బెరియ నిట్లు పుత్త్రకు నే నే
పన్నైక చేసితి విగతా, సునిఁ గా నని మూర్ఛ మునుఁగుచుం బడియె ధరన్. 448

వ. పడి యొక్కింతసేపునకుం దెలిసి [2]తనయుం దెలిచూచి యశ్రులొలుక నబ్బాలకు నురంబున మొగంబు మోపి చేష్ట దక్కి యుండె నద్దినశేషంబును నయ్యామినియునుం జనియె సూర్యోదయసమయంబున. 449

ఆ. అతనికన్నునీర నాప్లుతం బై నయ్యా, శవము చేతసించి చలన మొంది
యెలమి నత్తపస్వి యీక్షించుచుండఁగ, నిద్రదెఱచె నిట్లు మగుడఁ దెలివి నొంది.

క. తనుఁ గనుఁగొని యెడిసుతుతోఁ, మునిపతి యిట్లనియెఁ బుణ్యములప్రోకవు నీ
వనఘ చని పుణ్యలోకముఁ, గని మత్పుణ్యమున రాక గలిగెను మగుడన్. 451

క. నీ దగుతనువు సదివ్యా, మోదము సాంద్ర మయి సోడు ముట్టెడు నత్యా
హ్లాదమహాశ్చర్యసము, త్పాది యగుచు నీగతాగతములం జెపుమా. 452

వ. అనిన విని యమ్మునిపతికిం బ్రణమిల్లి యక్కుమారుం డిట్లనియె. 453

సీ. నీయాజ్ఞఁ జని కమనీయవిశాలమై, మణిమయత్వంబున మహిత మగుచు
వెలిఁగెడుసమవర్తి కొలువుకూటముఁ బ్రవే, శించితి నాతఁడు చేరఁ బిలిచి
యుచితాసనము వెట్టించి భవద్గౌర, వాతిశయంబున నర్ఘ్యముఖ్య
పరిపూజనముల సంభావించె నతనితోఁ, నేలోకమున వసియించువాఁడ

తే. ననఘ యానతి యిమ్ము నా కంటి ననిన
నీవు సావవు నీతండ్రి నిన్ను జముని
జూడఁ బొమ్మని పనిచినఁ జూచి తండ్రి
యరుగు మమ్మునికడ కేఁగు మనియె నతఁడు. 454

వ. అనుటయు నట్లకాక మగిడిపోయెద నీకడకు వచ్చితి ధర్మమయుండ వగునిన్ను దర్శించితిం బుణ్యలోకంబులు దర్శింప వేడ్క పుట్టెడుఁ జూపవే యని విన్నవించిన.

---

1 శ్వేతకేతుం డనువిశ్రుతముని. 2 తనయుదేహం జూచి.

ఉ. అంచితవాహనాకలితయానముఁ దేరఁగఁ బంచి నన్ను నె
క్కించి సహాధిరూఢుఁ డయి కేల్ చన కేల నమర్చి సత్కథా
సంచయవర్తనుం డగుచుఁ జారుముఖాబ్జవికాస మొప్ప న
ర్తించుచుఁ బుణ్యలోకములు ప్రీతి యెలర్పఁగ నాకుఁ జూపినన్. 456

తే. నయనములకుఁ జిత్తమున కానంద మొసఁగు
[1]నట్టిమణిగేహవాపికోద్యానములును
బరమభక్ష్యభోజ్యాత్మకగిరులు హృద్య
దుగ్ధఘృతమయఘనసరిత్తులును గంటి. 457

వ. మఱియు గంధమాల్యదివ్యాంబరాభరణ ప్రముఖంబు లగుభోగయోగ్యపదార్థంబులు మహారాసు లై యుండ నాలోకించితి నీలోకంబు లేపుణ్యంబులు సేసినజనుల కనుభావ్యంబు లని యడిగితి నడిగిన ధర్మరా జిట్టిట్టివారి వని యెఱింగించి యిం దధికవిభవంబు లైనయట్టిమానసీయస్థానంబులు గోదానంబు లాచరించినవారల యవి భక్ష్యభోజ్యగిరులును దుగ్ధఘృతనదులును వారివ యని చెప్పి వెండియు.

క. మానితపాత్రము పదను,స్థానంబును ప్రీతిభక్తిసంపన్నతలుఁ
ధేనువుమేలిమియుం గల, దానముఫల మిట్టి దనఁగఁ బరమె యజునకున్. 459

తే. బలము లేఁబ్రాయమునురూపుఁ గలుగునట్టి,గనపయొద్దు సద్ధర్మవిప్రునకు నిచ్చి
నతఁడు సద్విధి గోదాన మాచరించి, నతనిపడసినగతిఁ గాంచు ననఘచరిత.

క. గోవులు సూర్యునియుజ్జ్వల,గోవులయ ట్లగుటఁ జేసి గోదానపరుల్
భూవినుతా సూర్యసదృశు, లై వెలుఁగుదు రిట్ల చెప్పు నాగమఫణితుల్. 461

క. అని పలికి వీడుకొలిపిన, మునివర యజ్ఞమునిచరణములు కెఱఁగి మునం
బున నచ్చితి నని జనకుని, మన మానందరసపూరమయతం బొంగన్. 462

ఇంద్రునకు బ్రహ్మ సెప్పినగోదానవిషయకవాక్యములు.

వ. అని చెప్పిన విని కుంతీతనయాగ్రజుండు గోదానకర్త లెందేని వసింతు రా లోకం బెట్టి దెఱింగింపు మనిన నన్నరదేవునితో దేవవ్రతుండు దీనికి బ్రహ్మ వాక్యంబులుఁ గల విట్లు యింద్రుం డడిగిన నతనికి బ్రహ్మ యి ట్లనియె. 463

ఆ. అడిగి మేలు సేసి తాలోక మెవ్వరు, నెఱుఁగ కునికిఁ దెల్ల మేను సువ్ర
తాత్ము లైనమునులు నతులపాతివ్రత్య, సతులు నెఱుఁగుదుము విశాలచిత్త. 464

క. విను మయ్యెడఁ గాలక్రమ,మును దప్పియు రోగములును ముదిమియు లే వ
వ్వినుతస్థానం బన్యయ,మును గేవలసారసంప్రమోదకరంబున్. 465

వ. దానిపేరు గోలోకంబు. 466

క. గురుశుశ్రూషకులును స,త్యరతులు శమదమవినిర్మలాత్ములు దుర్భ
క్ష్యరహితులును నిల్తు రను,త్తర మగునచ్చోట గోప్రదానపరులతోన్. 467

వ. అని వెండియు. 468

1 నట్టిమణిమయవాటికోద్యానములును.

ఉ. దాయధనంబు సంగరవిధానముపార్జితముం సధర్మకో
పాయసమాహితంబును శుభప్రతిపాదనలబ్ధముం దరు
న్నాయక వెండియుం గలుగునాయపుఁజొప్పులసొమ్ములుం దగం
గోయజనార్థసత్క్రియలకుం బెఱసొమ్ముల నైనఁ గీడగున్. 469

క. విను గోలోకంబును గడ,చినలోకము గలుగఁ దూఁది చెప్పరఁ బుణ్యం
బును గోప్రదానవిధి మిగి,లినయట్టిది వత్సయొండు లే దరయంగన్. 470

తే. ఆగమాధ్యయనంబు వ్రతాభిరతియు
నైజకర్మ[1]శీలము గురుపూజనంబు
మాతృపితృరక్షణముఁ బాత్రమహిమ లప్ర
తర్క్యఫలదాయి యైనగోదానవిధికి. 471

క. అని నిర్దేశించిన న,వ్వనరుహసంభవునిదివ్యవాక్యంబులు నె
మ్మనమున నిడి గోయజ్ఞము, లనూనవిధి నడపె నింద్రుఁ డమలచరిత్రా. 472

క. నీవును నవధానముతో, గోవుల మన్నింపు పాత్రకోటి కొసఁగు స
త్సేవితపుణ్యచరిత్రము, లావెరవునఁ బోల వెన్ని యైనఁ గుమారా. 473

క. అని యిట్లు గోవిశేషము, లనేకభంగులను బాండవాగ్రజునకు [2]శం
తనుసుతుఁడు సెప్పె నన విని, మునివర యేభంగి వాక్యములు మఱి చెల్లెన్.

వ. అని యడుగుటయు. 475

శా. ధర్మాధర్మవిదూరనీతిపరవిద్వచ్చిత్తయోగీ జగ
న్నిర్మాణస్థితితంత్రసంహరణధూర్నిర్వాహరాగీ మహా
శర్మాపాదనపాదపద్మనుతపస్స్వాధ్యాయసద్మా మనోం
తర్మ్యద్రాలతికాఫలత్వలసితా దాంతిస్ఫుటోద్భాసితా. 476

క. ప్రమదవిషాదాదిద్వం,ద్వమలాపిహితాంతరంగవాసా విశ్వా
గమవేద్యసముల్లాసా, శమరమ్యవిభాస నియమజనితవికాసా. 477

మాలిని. అకలుషహృదయాంతర్యాగసంసిద్ధిమూర్తీ
వికృతిదశకషట్కస్వీకృతిప్రౌఢవర్తీ
సకృపలసదపాంగోత్సార్యమాణాశ్రితార్తీ
సకలనిగమచూడాచారురంగైకవర్తీ. 478

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యానుశాసనికపర్వంబు
నందు ద్వితీయాశ్వాసము. 479

---

1 శీలత. 2. శాం, తనవుండు.

శ్రీరస్తు.

శ్రీగణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, తృతీయాశ్వాసము.

[1]మహిమదానకరుణా
భూమోద్భాసి [2]బహునామ పుణ్యస్తోమా
రామహృదయధామ వితత
ర్కామేయవిభూతిసీమ హరిహరనాథా. 1

ధర్మజునకు భీష్ముం డనుష్ఠేయంబులఁ జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు గోవులమహానుభావంబు విని పాండవాగ్రజుండు భీష్మునితో ధర్మంబులు దేటపడ ననుగ్రహించుచుం బుయిలోట వాపి నన్నుం గలిపికొని కృపకు భాజనంబుగాఁ జేయుటం జేసి కొంకక యింకను నడిగెదఁ దాత్పర్యంబున ననుష్ఠింప వలయునవి యెయ్యవి యెఱింగింపవే యనుటయు నతనితో నతండు. 2

సీ. విను నియమంబును వేదపాఠంబుఁ దద్ధరణంబు దమము నధ్యాపనంబు
నప్రతిగ్రహమును నాత్మీయకర్మనిష్ఠయు సకలేంద్రియజయము సత్య
నిరతియు శ్రుతదానపరతయు బ్రహ్మచర్యముఁ బితృశుశ్రూషణమును మాతృ
శుశ్రూషణము గురుశుశ్రూషణము ననుకంపయు గోవ్రతసంపదయును
ఆ. వత్స యాచరింపవలయునట్టివి యని, పలుకుటయును నా నృపాలవరుఁడు
గోప్రదానవిధి యకుంఠితకృప నాకు, నెఱుఁగఁ జెప్పవే సమిద్ధబుద్ధి. 3

వ. అని యడిగినయక్కురుపతికిం గురుపితామహుం డిట్లనియె. 4

ఆ. తనియ మేసి నీరు త్రావి మందకు వచ్చి, సౌఖ్య మెసఁగఁ బసులు శయన మొంది
యుండ నచట నియతి నుండి మాంధాతృండు, పరమభక్తి నమరగురునిఁ దలఁచి.

---

1 మహిత. 2 తవనామ.

వ. ఇట్లు యడుగం గలవాఁ డై కరంబులు మొగిచి బహువిధంబులం బ్రస్తుతించిన నాపురుహూతపురోహితుండు ప్రత్యక్షం బగుటయు నప్పుడమితేఁ డమ్మహాత్ముని పాదంబులకుం బ్రణమిల్లి యడిగిన నద్దేవగురుం డన్నరదేవోత్తమున కి ట్లనియె.

ఆ. పుణ్యదినమునందు భూసురానుజ్ఞతో, నుపవసించి గోవు లున్నమంద
కరిగి పరమనియతి నయ్యహోరాత్ర మ,గ్గోష్ఠమున వసించి నిష్ఠతోడ. 7

వ. మఱునాఁడు. 8

ఆ. సంగవాభిధానసత్కాలమునఁ దన,యిచ్చుగోవుఁ జేర నెలమిఁ బిలిచి
యజుఁడు గరుణఁ జెప్పినట్టియవ్వాక్యర,త్నముఁ బఠించునది యుదాత్తచరిత. 9

ఆ. తల్లి గోవు వృషము దండ్రి గర్భప్రదే,శంబు దివము ధరణి సంప్రతిష్ఠ
యని పఠించి యోగ్యుఁ డగువిప్రు నర్చించి, పలుక వలయు నీగికలిమి దెలియ.

వ. తదనంతరంబ. 11

క. సారము లగుగోవులు మ,ద్ఘోరసకలకల్మషములఁ ద్రుంచును సౌమ్య
త్వాగూఢంబులు శాశ్వత,సారోదారపద మిచ్చి సౌఖ్యముఁ జేర్పున్. 12

క. అని పలికి గోవు నిచ్చితి, ననుచు నుదకధారఁ బ్రీతి నవ్విప్రుకరం
బునఁ బోయ వలయు నర్ఘ్యం, బని చెప్పుదు రజ్జలంబు నాదిమునీంద్రుల్. 13

క. విను శిష్యుఁడు వ్రతశీలుం, డనఘుఁడు శాంతుండు దాంతుఁ డక్రోధనుఁ డీ
వినుతప్రదానవిధికిని, జననాథవరేణ్య యెఱుఁగు సత్పాత్రంబుల్. 14

ఆ. ఇవ్విధమున గోవు నిచ్చినయాతండు, చంద్రలోకవసనసౌఖ్య మొందు
నని సురేంద్రమంత్రి యమ్మహీపాలుతో, నాదరమున నిట్టు లనియె మఱియు.

ఉ. మానవుఁ డోపి యాశ్వయుజమాసము రెండవునష్టమిం దగం
బూని దినత్రయంబు పరిపూజితగోష్ఠతలంబునన్ వ్రతా
ధీనతఁ బెండ యన్నమును ధేనువుమూత్రముఁ బాలుఁ బానముం
గా నియతిన్ వసించి బహుకామ్యఫలంబులఁ బొందు భూవరా. 16

వ. అని చెప్పె నట్లు బృహస్పతి నిర్దేశించిన తెఱంగున మాంధాతృండు మహీసురులకు గోవుల నిచ్చి యుభయలోకంబులను వినుతుం డయి వెలింగె నవ్విధం బెఱింగి గోప్రదానపరు లైనభరతదిలీపభగీరథదాశరథిప్రభృతిభూపతులు పుణ్యలోకంబులు వడసిరి పాండవాగ్రజా నీవును దేవగురూపదిష్టంబు లయినయివ్వాక్యంబులు భావగతంబులు సేసికొని గోవిషయవిధిజ్ఞుండ వై విప్రోత్తములకు నుత్తమగోప్రచయంబుల ని మ్మనిన నమ్మనుమండు దాతకుం బ్రీతిం బ్రణామంబు సేసిన నమ్మహాత్ముండు వెండియు నవ్విభున కి ట్లనియె. 17

క. రేపకడ నీరుద్రావక, మేపు గొనక మున్న గోవు మిక్కిలి భక్తిన్
భూపాల యిచ్చునది ది,వ్యాపారసుఖంబుఁ బడయు నాత్మఁ దలఁచినన్. 18

క. మొదవులలో నెల్లఁ గపిల, మొదవు వరిష్ఠంబు రాజముఖ్య నియతిమై
నది విప్రున కిచ్చు టరయఁ, దుది దానంబులకు నడఁకు దురితాటవులన్. 19

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు కపిలగోవున కీవిశేషం బెట్లు గలిగె నెఱింగింప
వే యనుటయు గాంగేయుం డతని కి ట్లనియె. 20

గోవులకుఁ గపిలత్వంబు సిద్ధించినప్రకారము.

సీ. దేవత లాఁగొని దేవతాజ్యేష్ఠునిఁ, గానంగఁ బోవ నాకమలజన్ముఁ
డమృత మిచ్చిన ముద మారఁగాఁ ద్రావఁ ద, త్సురభిత్వసంపద సురభి పుట్టె
నది సౌరభేయుల నధిప యుత్పాదించె, నొకయప్డు హిమగిరియుపరితల మ
లంకరించుచు నవి శంక యించుక లేక, యున్నెడ వానిలో నొకటి లేఁగ

తే. చన్ను గుడువఁ దదాస్యనిష్యందమాన, మైనదుగ్ధఫేనము పవమాననిహతిఁ
దూలి తప ముగ్రముగఁ జేయుశూలిమౌళిఁ, బడిన నద్దేవుఁ డధికకోపంబు గదుర.

క. చిచ్చఱకన్నదరు తెగయు, విచ్చినఁ గపిలత్వ మొందె విబుధప్రకరం
బచ్చెరు వందుచుఁ గన్గొన, నచ్చేరువసౌరభేయు లమలచరిత్రా. 22

క. అవి బిట్టు బెదరఁ దక్కటి, యవియు నదరి బెదరె నిట్టు లగ్గోవులు వా
త్తె వెసను సోమునిపాలికి, నవనీశ్వర దాని నెఱిఁగి యజుఁ డేతెంచెన్. 23

సీ. ఏతెంచి నిభృతిమై నీశ్వరుచరణాంబుజములకు నెఱఁగి హస్తములు మొగిచి
యమృతసిక్తుఁడ వైతి వఖిలేశ గోవుల, కెంగిలి లే దిందుఁ డెట్టు లమృత
మొసఁగు నట్టుల గోవు లొసఁగు దుగ్ధంబులఁ, దద్వత్సపీతదుగ్ధంబు శుచియ
కాన కోపము దక్కి కరుణింపు మని యొక్క, కమనీయవృషభంబుఁ గప్పమిచ్చె

తే. శివుఁడు ప్రియ మంది దానిఁ గేతువును వాహ
నంబుఁ గాఁ జేసి సకలజనంబు నెలమి
వృషభకేతనుఁ డనియును వృషభవాహ
నుం డనియుఁ బేర్కొనఁగ నొప్పి యుండె నధిప. 24

వ. ఇట్లు ప్రసన్నుం డయి గోసంచారం బెందునుం గలుగునట్లుగా ననుగ్రహించిన
నాసౌరభేయీసముదయంబు మగుడ నన్నగంబునకు వచ్చి విచ్చలవిడి వర్తింపం
జూచి తనచూపునం గపిల లయిన గోవులకుం దక్కిన వర్ణంబులగోవులకంటె
నుత్తమత్వంబు గలుగ వరం బిచ్చి విరించిని వీడ్కొలిపె నట్లు గావునం గపిల
గోప్రదానంబు గోదానకల్పంబున కంతకు నధికం బని చెప్పి. 25

క. ఈకపిలాఖ్యానము సు, శ్లోకము దీనిపఠనంబు శ్రుతముఁ గలిమలో
శ్రేకంబుఁ బాచి సుతుల న, నేకధనంబులను బెంపు నిచ్చు నరేంద్రా. 26

వ. అనిన విని ధర్మపుత్త్రుండును దమ్ములును సమ్మోదంబు నొంది భీష్మునకుం

ప్రణమిల్లి గోప్రదానంబులు విధిసంపన్నంబులుగాఁ జేయువారై మనంబులం
బూని రక్షితామహుం డప్పాండవాగ్రజు నుద్దేశించి వెండియు నిట్లనియె. 27

సీ. సౌదాసుఁ డనఁగ నిక్ష్వాకుకులంబున, జనియించె నాతఁడు మునివరేణ్యుఁ
డైనవసిష్ఠుని నాత్మపురోహితు, వినతుఁడై యడిగెఁ బవిత్ర మెద్ది
యని దాని కాదర మతిశయిల్లఁగ నమ్మహాత్ముఁ డిట్లనియెఁ బుణ్యాత్మ వినుము
గోవు పవిత్రంబు గోవు హవిర్జన్మ, భూమి గో వరయఁగా భూతములకు
తే. నెల్ల నాధారభూత మహానీయవస్తు, వతులలక్ష్మికి మూల మత్యంతదురిత
జలనిధికి నోడ నిర్జరసద్మమునకు, ననఘ నిచ్చెన సురలకు మనికిపట్టు. 28

వ. అని చెప్పి మఱియును. 29

క. పదియును నూఱును వేయును, మొదవులు గలవారు దానములు గా నొకటిం
బదియింటి నూటి నిచ్చిన, నదియు నదియు నదియు సదృశ మగు ఫలము నెడన్.

క. విను గోవులను బ్రభాతం,బునఁ దలఁచుట తద్గుణములు వొగడుట భక్తిం
గనుఁగొనుట యధికపుణ్యము, లని యొఱిఁగించు జనములకు నాగమఫణితుల్. 31

ఆ. కిల్బిషంబు గోశకృన్మూత్రముల కేవ, పడుట సకలమాంసభక్షికైన
ఘోరపాప మండ్రు గోమాంసభక్షణ, మబ్జసంభవాదులైన సురలు. 32

క. జనములు దుస్స్వప్నంబులు, గని గోకీర్తనము సేయఁ గాఁ దద్దురితం
బునఁ బొరయరు గోమయయుత, వినుతాంబుస్నాన మతిపవిత్రం బనఘా. 33

చ. సురభులు సౌరభేయులును సుస్థితి నాకడ నుండుఁ గాత మేఁ
గరము వినీతి గోగణముఁ గన్గొను చుండెద నర్థి గోసము
త్కరమును నన్ను నెప్డుఁ గనుఁ గావుత మం చెద గోవులం దలం
తురు బుధబోధితుల్ భయము దోఁచినచోటులఁ దత్ప్రశాంతికై. 34

వ. అని నిర్దేశించి వెండియు నమ్మునీంద్రుం డానరేంద్రున కిట్లనియె. 35

క. అరుణధవళమేచకధూ, సరవర్ణాకలితగోవిషయదానంబుల్
ఖరకరసురపాగ్నిపవన, వరలోకసుఖముల నిచ్చు వసుధాధీశా. 36

క. విను తక్కినవర్ణంబులు, జనవర గంధర్వసిద్ధసాధ్యాదినివా
సనితాంతసౌఖ్యదము లగు, ననిమిషయోషిత్ప్రియత్వ మన్నియు నిచ్చున్. 37

క. ధేనుప్రమాణ యగుతిల, ధేనువు నిచ్చిననరుండు దీప్తుం డగుఁ బు
ణ్యానూనలోకసంవా,సానందోన్నతిఁ జరించు నప్రతిహతుఁడై. 38

క. బహురూపవిశ్వరూపక, మహితసురూపత్వదివ్యమహిమ గలుగు గో
మహనీయమూర్తి మన్మతి, సహిత యగుం గాత మనుట సంపద లొసఁగున్. 39

క. అని ముని సెప్పిన సౌదా, సనరేంద్రుఁడు గోప్రదానసక్తాత్ముం డై
యనితరసులభావ్యయసుఖ, జనకస్థానంబు వడసె జనసంస్తుత్యా. 40

క. అని గంగాపుత్రుఁడు గో, వినుతమహిమఁ దెలియఁ జెప్ప విని ధర్మసుతుం

దనఘచరిత్రా యిట్లుం,డునె గోవులపెంపు నావుడుం దగ మఱియున్. 41
వ. అమ్మహాత్ముం డమ్మహీపతితో గోవిశేషం బింకను విను మని యిట్లనియె. 42

వేదవ్యాసముని శుకునకుఁ దెలిపినగోప్రభావప్రకారము.

సీ. సర్వజ్ఞుఁ డగుపరాశరనందనునిపాద, పద్మంబులకు దృఢభక్తి నెఱఁగి
[1]యతనినందనుఁడు సమంచితమతియును, నవుశుకుం డెల్లవస్తువులకంటె
నధికతమంబును యజ్ఞమూలంబును, నగునది యెయ్యది యతులకరుణ
నా కెఱింగింపవే నావుడు నమ్మహా, త్ముఁ డివ్విధము మహానుభావ
తే. మనఘ యెందు నెక్కాలము నన్యవస్తువులకు లే దరయంగ గోవులకుఁ దక్కఁ
బుణ్యతమతయు యాగవిభూతిమూల, కారణత్వంబు వానిక కాక కలవె. 43
క. అని చెప్పి మఱియు నిట్లను, విను గోవులు పరమనియతి వేధ గొలువ నె
మ్మన మలర నతఁడు గనుఁగొని, మును వానికి లేనిశృంగములు గల్పించెన్. 44
వ. అల్లు గొమ్ము లొసంగి సురమునిలోకంబు నాలోకించి. 45
చ. పరమపవిత్రముల్ యజనభాజనముల్ దము విన్నఁ జూచినన్
దురితచయంబులం దొలఁగఁ ద్రోవఁగ జాలుఁ బ్రదానకర్తకు
త్తరగతిలాభవైభవము తంగెటిజున్నఁగఁ జేయు గోవు లె
వ్వరు దగ వీనిఁ గొల్తు రనివారణఁ జొత్తురు వారు నాకమున్. 46
వ. అనియె గోవులపావనత్వంబు విశేషించి చెప్పెద వినుము. 47
సీ. అమలాత్మ గోవుమూత్రముఁ బాలు నేయిని, బానార్హమగు పెండతోన వరుస
[2]మూఁడుదినంబులు మును ద్రావిమఱిమూఁడు, దివసంబులందు వాయువు భుజించి
యవలు నుగ్గుగ ధేనునివహంబుఁ ద్రొక్కించి, వెలవ నత్తెఱఁగునూకలన కాఁచి
నెలలుమూఁ డత్యంతనియతి నాహారంబు, గొన బ్రహ్మహత్యఁ బోలినవి యైనఁ
తే. బాయుఁ బాపముల్ దివిజులీపావనక్రి, యావిధానంబునన కాదె యసురగణము
గెలిచి రావులనేయి విప్రులకు నీగి, దాని వ్రేల్చుట ద్రావు[3]టుదాత్తతరము. 48
క. విమలాంబువుల నుపస్పర్శము నిర్వర్తించి గోప్రచయమధ్యమునన్
దమయుతముగ గోమతిచి, త్తమున జపించిన శుచిత్వధన మొదఁగూడున్. 49
తే. అగ్నిసన్నిధి గోనిచయంబునడుమ, బ్రాహ్మణులపాల గోమతీపఠన మాచ
రించినను విన్నఁ గోర్కి సిద్ధించు గోవు, గడచినట్టిది లేదు జగత్త్రయమున. 50
క. అని యిట్లుపన్యసించిన, జనకవచనరచనఁ గల్లుసార మఖిలముం
గని శుకుఁడు గోసమారా, ధనతత్పరచిత్తుఁ డయ్యె ధర్మతనూజా. 51
వ. అనిన విని పాండవాగ్రజుండు బ్రహ్మ విశ్వంబునకు విభుండు దదీయస్థానంబునకు
మీఁదు గోలోకం బని విందు నట్లు గాఁ గతం బేమి యని యడుగుటయు నాపగా

---

1 యతని నందనుఁడు నంచితమతియును నగు, శుకుఁడెల్ల పుణ్యవస్తువులకంటె. 2 మూఁడేసి దినములు; మూఁడేసిదినములు. 3 టుత్తారకములు.

తనయుం డతని నాదరభరితుం డగుచు నాలోకించి వినుము వివరించెద విశ్వకర్మ తపోనియతుం డయి యజ్ఞార్థంబును మోక్షార్థంబునుం గా నమృతమయమూర్తి యుఁ గామరూపిణియు నగుసురభి యనుకన్యకం దనమనోవృత్తిం గల్పించి మహాతేజోమయుం డగు నొక్కపురుషుని సృజియించిన దేదీప్యమానుం డగునాతం డతిమనోహరాకృతి యగునయ్యతివం గనుంగొని కామమోహితుం డయియార్తి నొందుటయు నఖిలలోకపావనుం డై నచతురాననుండు సన్నిహితుం డై మార్తాండ భవ యని పలికి యతనియార్తత్వం బుడిపి తనపల్కు కారణంబుగా మార్తాండ నామం బొసంగి యన్నారీరత్నంబు నిచ్చి యున్నలంతకు నీకును జనియించిన యపత్యంబులు యోగాపవర్గార్థసిద్ధిజనకంబు లై మదీయలోకంబునకు నుపరి భాగంబున వర్తింప వరం బిచ్చితి ననియె న ట్లొందినయయ్యిరువురకునుం బ్రభవించినసౌరభేయీకులం బాకమలాసనునిర్దేశించినట్టి దై సురాసురప్రముఖ నిఖిలజనంబులకు నమస్కార్యంబును సపర్యాభాజనంబును నయి రాజిల్లు నని చెప్పి వెండియు. 52

క. అది కారణముగ గోవులు, దుది ముట్టినపెంపు గలిగి దురితహరగుణా
స్పద మయి తమ్ము సభక్తిక, హృదయు లగుచుఁ గొలుచువారికిష్టము లొసఁగున్.

క. అని చెప్పినఁ బాండునృపతి, తనయుఁడు మార్తాండసురభిదాంపత్యమునఁ
మును పుట్టినప్రజ యెయ్యది, విన వలతు మహాత్మ చెప్పవే నా కనుడున్. 54

వ. భీష్ముం డి ట్లనియె. 55

తే. తపము పెంపున సురభి మార్తాండువలన
ధరణినాథ యేకాదశాత్మజులఁ బడసె
నిగమసంకీర్తనీయులు నిఖిలలోక
పతులు వారు బ్రాహ్మణులకుఁ బ్రకృతి సుమ్ము. 56

వ. వారల నేకాదశరుద్రులం గా నెఱుంగుము. 57

తరు. అనఘాత్మ యజపాదుఁడన నహిర్బుధ్న్యుఁ డనఁ గడు విలసిల్లి త్ర్యంబకుఁ డీతఁ
డనఁగ వృషాకపి యన నొప్పి శంభుఁ డనుపేరిపెంపున నమరి కపాలి
యనఁగ రైవతుఁ డన నతులానుభావ మతిశయిల్లఁగ హరుఁ డన బహురూపుఁ
డనఁ గీర్తిఁ గని యుగ్రుఁ డన విశ్వరూపుఁ డనఁ బేర్చి యారుద్రు లర్చితు లైరి.

వ. తదనంతరంబ సౌరభేయీప్రచయంబు ప్రభవించె నగ్గోకులంబువిశేషం బాక
ర్ణింపుము. 59

సీ. ఆననంబునను జిహ్వను శృంగముల బల, వైరి రంధ్రంబుల మారుతుండు
గకుదంబునందు శ్రీకంఠుండు పదముల, యంచు మరుద్గణ మనఘ కుక్షి
వహ్ని చన్నుల సరస్వతి పెండఁ బంచితమున లక్ష్మియును గీర్తియును గ్రమమున
రుధిరంబునందుఁ జంద్రుఁడు హృదయంబున, భగుఁ డనుదేవత పాల వేధ

తే. వెండ్రుకలయుం దనుస్థానవితతి దోఁక, ధర్ముఁ డక్షుల సూర్యుండు చర్మమునఁ ద
పంబు సిద్ధి తేజము సంధిపట్ల సిద్ధు, లునికి గల దటె గోవు నేమనఁగ వచ్చు. 60

వ. మఱియు నొక్కటి యక్కజం బగునది గోమహానుభావప్రకటం బయినయితిహా
సంబు సెప్పెద వినుము. 61

సుమిత్రుఁ డనుమునిచేఁ బోషింపఁబడినగోవులప్రభావము.

తే. త్రిశిఖరం బనుపేరిధాత్రీధరమును, బాంతమున రుద్రకల్పితం బైనకూల
హాభిధానకల్లోలిని శోభిల్లోప, కంఠ మై యొప్పుఁ దత్తీరకాననమున. 62

వ. భృగువంశసంభవు లగుసంయమీశ్వరులు గొంద ఱాశ్రమంబులు గావించుకొని
తపఃపరు లై యుండుదు రందు సుమిత్రుం డను పేరం బరఁగి పరమాచార
భవ్యుం డగునొక్కభార్గవునకు నంగిరసుం డనునొక్కమహాద్విజుండు సఖ్యంబు
నను సౌజన్యంబునను గోశర్కర యొసంగిన నమ్ముని తనగోవు నయ్యోషధి మేపి
పోషించిన నది సుపుష్టయు సుసర్వయు సురూపయు నై యొక్కవృషభంబు
పొందు వడసి గర్భిణి యై మిథునంబు నీనిన. 63

క. అమ్మిథునము బహుసంతాన మ్మయ్యెం బెరిఁగి క్రమమునను గోనిచయం
బిమ్మెయిఁ బెక్కుసహస్రము, లమ్మునికిం గల్గె గోవు లతఁడును వానిన్. 64

తే. వేడ్కఁ జూచుచు నెప్పుడు వెనుకఁ దిరిగి
మేపు నీరును గలచోటి కోపి వెలిచి
పాలు గ్రేవులు గుడువ సప్రమదుఁ డగుచుఁ
దాను గోస్తనఫేనంబు ద్రావి యుండు. 65

క. దాననచేసి యతనికిన్, ఫేనపుఁ డనునామ మొసఁగెఁ బ్రియమున మునిస
మ్మానితుఁ డగుగౌతముఁ డి, ట్లానిర్మలబుద్ధి గోసమారాధకుఁ డై. 66

వ. వర్తిల్లుచుండ నొక్కనాఁడు కామరూపిణు లగుగోవులు గొన్ని కాంతాకారంబు
లు గైకొని కమనీయం బగుకొలన జలక్రీడలు సలుపుచుండఁ దోడిధేనువు లచ్చట
మెలంగి కనుంగొని మీ రెవ్వ రని మానుషభాషణంబుల నడిగిన నయ్యంగనా
జనంబులు. 67

తే. ఏము గోవుల మనవుడు నిట్టియద్భు, తానుభావంబు మీ కెట్లు లావహిల్లె
ననిన విని వానితోడ నయ్యతివ లిట్లు, లనిరి మా తెఱఁ గేర్పడ వినుఁడు మీరు.

వ. హవ్యకవ్యంబులకు నతిథిపూజనంబులకు నిజాహారంబులకు సద్ద్విజావలి సంతో
షింప నింపారుపాలు వారికిం గురియుదుము కృషిక్రియాసర్వనిర్వర్తనంబులకు
మాపుత్త్రులం బనుతు మాసుకృతంబుల నివ్విశేషంబులు గలిగె మాకును గోలో
కంబు సులభంబు మీ రానుకర్మంబులు సూచి యసూయ సేయుదురు గావున.

క. క్రేపులు దోరా దుర్గతిఁ, బ్రాపింపఁగలార యిట్టి భావిచరిత ము
ద్దీపితబోధమునం గని, మీపై కృపఁ జెప్పవలసె మీకుం దెలియన్. 70

వ. అనుటయు నగ్గోవులు దీనాననలై. 71

క. గోవులకును గోవులు గతి, గావున మీ రరసి సుగతి గలుగుతెరువు మా
కేవిధి నైనను జెప్పం, గా వలదే యనిన నట్ల కా కని వారల్. 72

తే. రంతిదేవుండు వేవత్సరములు సేయు
నధ్వరమునకుఁ బశువులై యరుగుఁ డతఁడు
విశసనము సేయ గోలోకవిభవ మొందఁ
గాంతు రని నెమ్మిఁ బల్కిన సంతసిల్లి. 73

సీ. అగ్గోవు లవ్విభు నధ్వరంబునకుఁ బో, నుత్సహించుటయు నందొక్క గోవు
మనము సుమిత్రనిధన మాతఁ డనుమతి, సేయక యెట్లు వోఁ జెల్లు ననిన
నాతనిఁ జంపుడ మతఁడును గోలోక,మున కేఁగుదెంచుఁ గా కని కడంగి
చని మునిఁ దేఱిచూడను జాల కంతంత, నతిభీతిఁ గ్రమ్మఱి యరుగుటయును

తే. గొన్ని కపిలధేనువు లతిక్రూరచిత్త, లేము వధియించెదము మాకు నేమి మేలు
సేయువారలు దగ మీరు సెప్పుఁ డనిన, నన్నిమొదవులు నేకవాక్యత్వ మొంది.

ఆ. సకలవర్ణధేనుసమితికి నెల్లను, గపిలగోవు శ్రేష్ఠ గాఁగఁ గపిల
నీగి గోశతంబు నిచ్చినయట్లుగా, వరము మీకు నిచ్చు వార మనియె. 75

వ. అనిన విని కరంబు ప్రియంబునం గామరూపిణు లైనయగ్గోవులు రూపాంతరం
బులు గైకొని యాభృగువంశవర్యపాలికిం బోయి యేము గోమాతలము నీదగు
గోసమారాధనంబునకు మెచ్చి వరం బిచ్చువార మై వచ్చితి మిష్టం బెయ్యది
యడుగు మనుటయు నమ్ముని యిప్పటియట్ల యెల్లప్పుడును గోవులవలన భక్తి
స్నేహంబులు గలుగ నిం డనియె నమ్మాటకు నవి యట్ల యయ్యెడుఁ గాక యని
పలికి వెండియు నిట్లనియె. 76

క. ఈలోకం బేటికి మన, గోలోకంబునకు రమ్ము కులవర యనుడుం
జాలుదునే మద్గోర, త్నాలి విడిచి యందు రాక కని ముని వల్కెన్. 77

క. విని యాధేనువు లాతని, తను వాకసమునకు నెత్తి తమయోగబలం
బునఁ జైతన్యముఁ బాపి య,వనిమీఁదఁ గళేబరంబు వైచి రయమునన్. 78

క. కొమ్ములఁ గాళ్లం బిండిగఁ, గ్రుమ్మి మగిడి పోయి పూస గ్రుచ్చినగతి మూఁ
తమ్ముం బనిచినగోవుల, కమ్ముని తెఱ గెల్లఁ జెప్పి హర్షమొనర్చెన్. 79

వ. గోలోకంబునకు ముఖ్య లగుగోమాత లంతయు నెఱింగి తమకడకుం జనుదెంచిన
సుమిత్రు నాదరించి సుదతులై విహరించినగోవులు మొదలుగా సకలగోవుల
తెఱంగు నతని కెఱింగించి నీకు నిది మేల కాక యని పలికి యతనిం బ్రీతునిం

జేసి బ్రహ్మఘాతిక లయినయస్నిగోవులకును మీవంశం బశుచివదనం బయ్యెడు
మని శాపం బిచ్చిన నాధేనువులు రంతిదేవునికడకుం బోయి సుగతి వేఁడి తమ్ముం
బశువులం గా విశసింపు మని మానుషభాషణంబులం బ్రార్థించుటయు. 80

క. మిమ్ముఁ దెగఁ జూచి సద్గతి, కెమ్మెయిఁ బోవంగ నేర్తు నే నని వినయా
ర్ద్రిమ్ముగ మ్రొక్కుచుఁ బలికిన, నమ్మానవపతికి నిట్టు లను నగ్గోవుల్. 81

క. జ్ఞానుల యూపని క్రైనినుఁ, గానఁగఁ బుత్తెంచి రట్లు గావున సుమనో
మానితగతి నీకును నగు, భానునిభా నీయశంబుఁ బరఁగు జగములన్. 82

క. నావుడు మీలోపల నొక, గోవైనను మోహవశతఁ గూరుటయు మఖం
బావేళఁ బరిసమాప్తము, గా వలయును వినుఁడు సమయకల్పన దెలియన్. 83

క. అని యవ్విభుండు నలికిన, విని గోవులు సమ్మతింప విశసించుచు వే
ల్చె నతఁడు యజ్ఞానలమున, ననేకగోచయములం [1] గ్రమాకలనమునన్. 84

క. ఒకనాఁడు గో వొకటి లేఁగకుఁ జన్నిచ్చుచును దానిఁ గనుఁగొని నీ విం
దకటా యెక్కుడఁ జేరెద, నకృపులు వచ్చెదరు చంప నని పల్కుటయున్. 85

-:ఓ గోవులు రంతిదేవుయజ్ఞపశువు లై గోలోకంబునకుఁ బోవుట. ఓ:-

వ. మహానుభావుండు గావున నప్పలుకులు విని రంతిదేవుం డయ్యాగంబు సుప్ర
యోగంబుగా సమాప్తంబు గావించెఁ గొన్ని గోవులు కడమపడి పుడమిన నిలిచె
నధ్వరోపయోగంబు వడసిన గోగణంబులు గోలోకంబునకుం బ్రమోదంబునం
బోయెఁ దదీయచర్మాస్థిశ్రేణులు దటంబులై తనరం బ్రభూతరక్తమేదఃక్లేదంబు
లేరై పాఱి చర్మణ్వతి యనుపేరం బరఁగె నారంతిదేవభూపతియును యజ్ఞ
సమృద్ధుండై నృధ్రశ్రవునితోడిసఖ్యంబునం బొలిచి యక్షయనాకంబున సు
శ్లోకుండై యుండె ఫేనపాఖ్యుండును గోలోకంబున శాశ్వతుండై నసించె నని
చెప్పి భీష్ముండు వెండియు. 86

సీ. మానవనాథ యీఫేనపాఖ్యానంబు, బదరికాశ్రమమున బాదరాయ
ణుఁడు ప్రీతి నారాయణునకుఁ జెప్పిన నమ్మహాత్ముఁడు గోయజనార్థియగుచు
నిది గొనియాడంగ [2] విదితమై జగమునఁ, బరఁగెఁ బుణ్యతమంబు పావనంబు
దీనిఁ బఠించిన వీనుల నించిన, దురితవర్గంబులఁ బొరయ నలదు

తే. పూరునృపకులభూషణ పూతచరిత, నీవు నతిభక్తి గలుగుము గోవులందుఁ
బరమనియతి నీమంత్రంబు పఠనవిధియు, నేతదాకర్ణనంబును నెపుడుఁ జలుపు.

క. అనిన విని యట్లు చేసెద, ననఘా గోమహిమ యిట్టు లాకర్ణింపం
గనియును దనివి సనదు నా, మన మింకను జెప్పు నీవిమలవాక్యములన్. 88

క. అని ధర్మతనయుఁ డడిగిన, ననయంబుఁ బ్రియంబుఁ బొంది యమరనదీనం
దనుఁ డిట్లను సత్యవతీ,తనయునివాక్యములు సెప్పెదను వినుము నృపా. 89

ఆ. గోవిశేష మర్థి నీవు న న్నడిగిన, యట్ల శుకుఁడు దండ్రి నడిగె దాని

---

1 గ్రియాక్రమయుక్తిః. 2 నెసక మై.

కాత్మఁ బ్రియముఁ బొంది యామహాసంయమి, యాసుబుద్ధి కిట్టు లనియె నధిప.
సీ. స్థావరజంగమాత్మక మైనభూతజా,లంబు సుస్థితి గోగణంబునాశ్ర
యమునన తత్సంభవమును గోవులయంద, యవి మూలసంతానమజున కొల్లఁ
గాక సిద్ధులసాధ్యగణములమాత లి, ట్లగుట యెఱింగినయతఁడు బ్రహ్మ
లోకగోలోకాది[1]లోకాంతరములకుఁ, దనయింటి కరుగుచందమున నరుగుఁ
తే. బరమగతిఁ గోరువారలు పాపముక్తి, యష్టివాక్చిత్తముల గోవు నభిభవింప
కుండ వలయు నివ్విద్యఁ బద్మోద్భవుండు, సెప్పె నది యాత్మపావన శిష్టసేవ్య.
క. పావన మని శ్రుతి సెప్పిన, యేవస్తువు నాశ్రయించి యెక్కుడయిరి భూ
తావలులకు సుర లట్టిది, గోవు దదీయ మగు మహిమకుఁ గుఱి గలదే. 92
క. వీణాకాహళవేణు,క్వాణప్రతిమములు ధేనువర్గధ్వను ల
క్షీణసుకృతంబు నిర్మల,వాణి తదాకర్ణనంబు వర్ణనవిధమున్. 93
క. క్షీరము దధియును ఘృతము సు,ధారూపము లగుట దేవతాప్రీణనయ
జ్ఞారంభంబులు విమలా,చారా గోదోహనైకసాధ్యము లయ్యెన్. 94
ఆ. శ్రుతులు నౌపనిషదసూక్తులు గోస్వరూ,పంబు లని సరోజభవుఁడు సెప్పె
ధర్మపరత పరమతపము మహాధ్వర, మనఁగఁ బరఁగు గోసమర్చనంబు. 95
క. ఈవాక్యంబులు భూదే,వావలిసన్నిధిఁ బఠించునాతఁడు పుణ్యుం
డై వెలయు విన్నవారలు, పావనగుణ తత్క్షణంబ పాతు రఘములన్. 96
తే. గోఘృతంబు ప్రాశించియు గోకరీష
సువిహితస్నానుఁ డయ్యు భూదివిజుఁ డధిక
భక్తి నిత్యంబు గోమతీపఠన మాచ
రించియును గల్మషముల నిర్జించు నసఘు. 97
చ. అనిమిషులున్ మహామునులు నయ్యయిపెంపులు గోమతిం బఠిం
చినసుకృతంబునం గనిరి శ్రీయును శత్రుజయంబుఁ బేర్మియుం
దనయసమృద్ధియుం గలుగుఁ దత్పఠనంబున బంధుకోటిబం
ధనమునఁ బాయు మార్గమునఁ దప్పు మృగార్తియుఁ జోరబాధయున్. 98
వ. అనిన విని యమ్మునిపతికి శుకుం డిట్లనియె. 99

→ వేదవ్యాసముని శుకునకుఁ జెప్పినకపిలగోమహానుభావము. ←

క. తమజాతికిఁ దగుకర్మ,క్షమతలు లేకున్న యట్టిజనములు గపిలా
సమధికపూజనతద్దా,నము లొనరింతు రవి [2]వాచు నాదురితములన్. 100
సీ. అనుటయు సందియం బది యేల కపిలఁ బూ,జించినఁ బ్రీతి నిచ్చినను జెడని
యఘములుఁ గల్గునే యనియెఁ బరాశర,తనయుఁ డవ్వాక్యంబు విని తదీయ
తనయుండు గపిల కంతటిపెంపు రాఁ గతం, బేమి నావుడు నమ్మునీశ్వరుండు

1 లోకోత్తరములకు. 2 వాపు.

విను మని యి ట్లను ననిమిషసంఘంబు,నొకకారణమునఁ బావకుఁడు మొఱఁగి

ఆ. యరిగి తనదుగుప్తి యర్థించి గోవుల, నాశ్రయించె నవియు నగ్నిగోప
నంబు సేసె నవ్విధంబున శిఖ యున్కి,సుర లెఱింగి [1]కెల్లచోటు నరసి. 101

వ. ఎఱింగి కూడుకొని గోవులకడకు వచ్చి వానితో నగ్ని దాఁచుట యఖిలజగ
జ్జనంబులకు నహితంబు సేయుట గాదె చూప కుండుట దగ దని పలుకుటయుఁ
బయిలోడి గోవు లప్పావకుం జూపిన నాసుపర్వులు సంతోషించి వానికి వరం
బీ వలయు నని యవ్వాయుసఖుం బ్రార్థించిన నతండు దా నగ్గోవులయందు
డాఁగి యుండ నవి కపిలచ్ఛాయం బ్రాపించి యునికిం గనుంగొని గోవుల
కెల్లను గపిల యెక్కు డగుటయుం దదీయారాధనంబునుం దద్దానంబునుం
బుణ్యతమంబు లై దురితంబుల దమియించి యుత్తమలోకంబుల నిచ్చుటయు
వరంబులుగా నిచ్చె నని చెప్పి వెండియు. 192

తే. కపిల యిచ్చినవానిన కాదు నిజము, కొన్నవానిని బుణ్యాత్మకుఁడుగఁ జేయు
నీవుఁ గపిలాసమర్చనానిరతమాన,సుండ వగు టెంతయును మేలు సుప్రశాత్మ.

వ. అని చెప్పుటయు నప్పరమమునీశ్వరుతో నమ్మునికుమారవరుండు గపిలాలక్షణం
బెఱింగింపవే యనిన నతం డతని కి ట్లనియె. 104

తే. కర్ణశృంగాక్షిఖురనాసికాపుటములు
గపిలములు గుత్తుకయును ముష్కములు గపిల
[2]పట్టు లొందు నెం దేనొకపట్టు కపిల
మైనఁ గపిలాత్వగుణమున కదియ చాలు. 105

క. మే నెల్లఁ గపిల మైనను, దానిం జెప్పంగ నేల తగదు కపిలలక్
మానితగుణ పిదికి గుడుపఁ, గా [3]నేబలి కైనఁ గాక కట్టఁ బెఱికకున్. 106

ఆ. కాలఁ గేలఁ గోలఁ గపిల దండించిన, నరకవాసమునకు నరుగవలయుఁ
బూరి నీరు లెస్స యూరసి యగ్గోవు, సత్కరింప సుగతి సంభవించు. 107

క. అనఘ కపిలాప్రదానం,బునకు ఫలం బిట్టి దనఁగఁ బోలున కమలా
సనుఁడు మహానందప్రద, మని వెలుచుచుఁ జెప్పె దాని నట యే మందున్.

వ. అని వెండియు. 109

క. వసుధామరగాయత్రీ, వసంతములు సత్యగోసువర్ణంబులు నే
కసముద్భవంబు లని తా,పసవర్యులచేత విందుఁ బావనచరితా. 110

క. కావున భూమియుఁ గనకము, గోవును దానార్హవస్తుకోటికి నెల్లక్
ధీవినుతా యెక్కు డగుట, నీవిమలోదాత్తబుద్ధి నెలవుకొలుపుమీ. 111

క. అని మునిపతి సెప్పినఁ ద,త్తనయుఁడు ప్రియ మందె ననుడు ధర్మసుతుం డే
విని యుండుదు సిరి గోమయ,మున నుండుట దాని కెద్ది మూల మగునొకో.

---

1 కెల్లచోట్ల. 2 పట్టు లేదు లేకయుఁ దోఁకపట్టు. 3 సేవనికైనఁ గాఁడి గట్టం బెఱికిన్.

గోశ్రీసంవాదము

వ. అనుటయు గాంగేయుండు గోశ్రీసంవాదం బనునితిహాసంబు విను మయ్యర్థంబు
దేటపడు నని పలికి యి ట్లనియె. 113

సీ. సిరి ధేనువులలోని కరిగిన నెవ్వత, నని యువి యడిగిన నమ్మహాత్మ
శ్రీ నేను మీలో వసింపఁగా వచ్చితి, ననవుడుఁ జంచల వైననిన్ను
నొల్లము మాలోన నునుపఁగా ననియె న,గ్గోవులు దాని కద్దేవి వగచి
యేను బాసిన సర్వదానవకులముఁ గీ,డ్పడియెఁ బొందినసురల్ ప్రభుతనొంది

తే. రేను వచ్చుట గోరి కాదే తపంబు, లాచరింతురు నన్నిట్టు లభిభవించు
టుఱవె మీ కన్ననఘులార మొల్లమనుట, యభిభవమె నీకుఁబోలినయచటి కరుగు.

క. అని గోవును వలికిన సిరి, విని మీచే నిట్లు పరిభవింపఁగఁబడి యేఁ
జనిన నను నెవ్వరును గై,కొనరు శరణ మగుఁడు వేఁడికొనియెద మిమ్మున్.

తే. మీసమీపమునం దున్కి మేలు దాని, నింపు నా కని [1]నడిగిన నెంతయేని
నాదరంబున నగ్గోవు లంతవట్టుఁ,గూడి యి ట్లను లక్ష్మికిఁ గురువరేణ్య. 116

క. మామూత్రపురీషంబులు, భామా వేదంబు లెఱుఁగు పావనములు నీ
వీమేలివస్తువులు ప్రియ,[2]ధామము లై యుండు మింపు దలకొన మాకున్. 117

తే. అనుటయును సిరి నాదుపుణ్యమునఁ జేసి
కంటిఁ బడయంగ మీయనుగ్రహము ననుచు
నట్లు వసియించె నిది గోమయప్రభావ
మూల మిట్టిది గోవునమోఘమహిమ. 118

వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నాకర్ణింపుము. 119

ఆ. సురభి దపము సేయ సరసిజాసనుఁడు ప్ర,త్యక్షమై మనోరథంబు సెప్పు
మిచ్చు కౌతుకమున వచ్చితి ననవుడు, నిట్టు లనియె నది మహీశవర్య. 120

క. మీ రిట్లు ప్రసన్నమతిఁ, గారవమున వచ్చినంతకంటెను మే లేఁ
గోరంగ వలయునట్టిది, కారుణికప్రథమగణ్య కలదే నాకున్. 121

వ. అనిన నత్యంతసంతుష్టస్వాంతుం డై సురజ్యేష్ఠుండు సురభిం జూచి సురలో
కాదిదివ్యలోకంబుల కెల్లను గోలోకంబు మీఁదు గా వరం బిత్తుం గాక యని
తలంచి యవ్విశేషంబు మున్న తనవలన సిద్ధం బగుట సంస్మృతిగోచరం
బగుటయు. 122

తే. గోవులకు మేలు సేయంగఁ గోరు నాదు,చిత్తమున మద్వరంబున సిద్ధ మైన
తెఱఁగ యొలసె దైవిక మయి దీని పెంప,యూహించెద నని యిచ్చె నవ్వరంబు.

క. వనరుహసంభవుఁ డ ట్లెఱఁ,గునఁ దనలోకంబుకంటె గోలోకము స
జ్జనవినుతచరిత మీఁదై, యునికి వెలుఁగఁ జేసె నది మహోజ్జ్వల మయ్యెన్.

వ. అని చెప్పి. 125

---

1 యాడిన నెంతయేని. 2 ధామములుగ నుండు.

క. గోవిషయవాక్యపఠన, శ్రావణసంశ్రవణములు ధరావర యాయు
శ్శ్రీవిభవకీర్తిసుగతిస,మావహములు దత్పరుండ వగు మిక్కుథలన్. 126

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవుతో మహాత్మా గోవులమాహాత్మ్యంబు దేటపడం బెక్కుభంగులం జెప్పి నన్నుం గృతార్థుం జేసితి సర్వయజ్ఞంబులందును దాతవ్యం బత్యంతంబు సువర్ణం బని యిందు వేదంబులు సువర్ణదక్షిణేతి యై యని చెప్పెడు భూమియు గోవులుఁ గాంచనంబును నీవిషయంబు లైనదానంబులు నుత్తమంబు లని వేదవ్యాసువచనంబులకలిమి నీవ చెప్పితి సువర్ణవిశేషంబు విన వలతుం జెప్పవే యనుటయు నతం డతని కిట్లనియె. 127

—: భీష్ముఁడు ధర్మజునకు సువర్ణదానమహిమాతిశయంబు సెప్పుట. :—

సీ. శంతనునృపతి లోకాంతరగతుఁ డైన, విను తదీయశ్రాద్ధవిధి యొనర్పఁ
బూని గంగాద్వారమున కేఁగి మాతల్లి, గంగ సాహాయ్యంబు గారవమున
నాచరింపంగఁ గ్రియాకలాపం బెల్ల, నడపఁ బిండప్రదానంబుసమయ
మగుటయు దర్భవిన్యాస మొనర్పనం, గంగుళీయకకంకణాంగదములఁ
ఆ. గాంతమైనయొక్క కరము వొడమి యటఁ,జేయి నాఁచుటయును జిత్తమద్భు
తంబుఁ బొంద దానిఁ దప్పక చూచి య,య్యధిపుబాహు వగుట నాత్మ నెఱిఁగి.

క. జనకుఁడు వేడుకఁ జేసాఁ,చినయంతన సంతసిల్లి చేతం బిండం
బనుమానింపక యేఁ బెట్టిన శాస్త్రవిధానగతి ఘటింపమి వచ్చున్. 129

తే. పితృకరంబునఁ బిండంబు పెట్టు మనదు
శాస్త్ర మంచితమగు కుశాస్తరణమునన
పెట్టఁ జెప్పు నట్లగుట నేఁ బెట్టఁ జేత
నని మనంబునఁ దలఁచి వంచనము సేసి. 130

క. అమలం బగుకుశసంస్తర,ణమునం బిండంబు వెట్టినం దోఁచినహ
స్తమదృశ్య మయ్యె మత్పితృ,సమితి ముదము మోములం దెసఁగఁ బొడసూపెన్.

క. పొడసూపి ధర్మమార్గం, బెడపక నీ విట్లు పిండ మిడుటకు హర్షం
బడరినఁ జనుదెంచితి మె,క్కుడుతృప్తిం బొందితిమి ప్రగుణ్యచరిత్రా. 132

వ. అని పలికి వెండియు. 133

క. భూమికి గోవులకును నై, హేమ మిడుట యస్మదీయహితమును దేవ
స్తోమప్రియమునుం బావన, తామహనీయంబుఁ జుమ్ము ధర్మవిధిజ్ఞా. 134

క. పావనము సువర్ణము వం,శావలికిం దనకు నిర్మలాత్మత నిచ్చున్
నీ వది యెఱిఁగి సకలయ,జ్ఞావసరములను సువర్ణయాజివ యగుమీ. 135

క. అని చెప్పి చనిన నాదగు,మనము [1]సువర్ణప్రదానమహిమ కెలయఁ ద
ద్వినుతానుష్ఠానపర,త్వనిరూఢుఁడ నైతి నేను ధర్మతనూజా. 136

వ. అని పలికి యాభూవల్లభునితో భీష్ముండు వెండియు నిట్లను నిది యేను గనినది

---

1 సువర్ణప్రధాన మహిమ కెలయు న, ద్వినుతా.

సువర్ణదానంబుమహిమ మఱియును వినినదియునుం గల దాకర్ణింపుము. 137

సీ. పరశురాముఁడు గిన్క నిరువదియొక్కమాఱదయుఁ డై రాజుల వెదకి వెదకి
వధియించి కృప పుట్టి వాజిమేధంబు ప్రాయశ్చిత్తముగఁ జేసి యంతఁ దనివి
సనక వసిష్ఠాదిమునివరేణ్యులఁ గూర్చి, కల్మషపంకంబు గడిగి పురుషు
నత్యంతవిమలుఁ జేయంగ నెయ్యది యోపు, ననిన వసిష్ఠుఁ డి ట్లనియె నతని
ఆ. కనఘ విను సువర్ణ మగ్నిమయంబు దేవతలు నగ్నిమయత నతిశయిల్లు
వారు గావునను సువర్ణదానంబు దేవతల నీగియట్ల శ్రుతులు సెప్పు. 139

క. కావున సువర్ణ మసదృశ, పావనతాస్పదము దాని భక్తిమెయిన్ వి
ప్రావలి కిచ్చిన యతనికిఁ, బావనతం గొఱఁత గలదె పావనమూర్తీ.

—: వసిష్ఠుండు పరశురామునకుఁ జెప్పినసువర్ణమహిమము. :—

వ. ఏను బ్రహ్మముఖంబున వినినది సువర్ణవిషయం బైనవిశేషం బొక్కటి యెఱిం
గించెద నవహితుండ వై వినుమని పలికి యమ్మునిపతి యమ్మహాత్మున కి ట్లనియె.

క. గిరిజయు గిరీశుఁడును నొండొరువులకై తప మొనర్చి యొకళు లొకళ్లన్
బెరయం బడసి పరమసుఖభరితాత్మకు లైరి జగము ప్రమదం బందన్. 141

వ. కొండొకకాలంబునకు నయ్యాదిమగృహస్థుని తేజం బాపరమగృహిణినిమిత్తంబుగా రేతోధాతురూపంబునం బ్రస్కన్నం బై యమ్మహేశ్వరుమానసవృత్తిం జేసి యగ్నియందు నిలిచి యుండ నత్తఱిం దారకుం డనునొక్కరక్కసుచేతం బెక్కువిధంబులబాధలం బడి యనిమిషులును మునులును గమలయోనిం గానం జని యద్దానవుండు దమ్ముం బఱిచినపాటెల్ల నెఱింగించిన నద్దేవుండు వారితో దీని నెఱింగి యేను మున్న మీకు శోభనం బయ్యెడుతెఱంగు సమకట్టినవాఁడ మీ రగ్ని నాశ్రయించి మాకు శుభంబు సేయ వలయునని సంప్రార్థనంబు సేయునది యతండు కర్తవ్యం బెఱుంగు నరుగుం డని నియోగించిన సంతోషించి యట్ల చేసెద మని యవ్విధాత వీడ్కొని వార లగ్నికడకుం బోవ నుత్సహించి. 142

స. ఆతనియున్నెడ యారసికొని చను, నప్పు డాతండు నిద్రాతిశయము
నూని ప్రచ్ఛన్నుఁ డై యుండుట వారలు,గానక యున్నంతఁ గప్ప యొకటి
యగ్ని పాతాళంబునం దున్కి యెఱిఁగింప, నప్పావకుఁడు డాఁగి పిప్పలమున
కేఁగెడునెడ శాప మిచ్చె జిహ్వాస్ఫూర్తి, లేక రసాలివివేక మొదలి
తే. యుండెడుమ కప్ప లని బొక్క లెండ నెండి
చచ్చియును నీరు వచ్చినఁ జావు బొంకు
సేసి యెలుఁగులు సెలఁగఁగఁ జెలఁగ వరము
వారు గప్పల కిచ్చి రవార్యతేజ. 143

వ. ఇవ్విధంబున విబుధులు మునులు నమ్మండూకంబుమఱుకువ యుడిపి మఱియును.

క. అనలుని నన్వేషింపఁగ, వనగజ మొక్కండు రావివలను చతురతం

గను గీటి చూప వా రవ్వనస్పతిం జేరఁ జనఁగ వారనియుంగకన్. 145

వ. అయ్యగ్నిదేవుండు గజంబులకు జిహ్వ దిరుగంబడ శపించుచు శమీగర్భనివాసి యయ్యె నది మొదలుగా నగ్నికి శమీగర్భంబునం దుత్పత్తిగలిగె నద్ద్విజులును దాపసులును గజంబులు ప్రతీపజిహ్వంబు లయ్యును సర్వరసజ్ఞానంబు గలిగి మాననీయంబు లగువరంబులం జేసి రాజితంబు లగునట్లుగా ననుగ్రహించి య గ్గజంబువిషాదంబు మాన్చి రంత నొక్కశుకం బెఱింగింప శమీగర్భంబున నగ్ని యునికి యెఱింగి యందఱుం గ్రందుకొనం గడువేగంబునం బొదివికొనిన నిదుర సెడుటకుం గోపించి. 146

ఆ. జిహ్వ మరలఁబడఁగఁ జిలుకల నగ్ని శపించె సురలు సెవులు కించునట్టి
పలుకు వాని కొసఁగి చిలుక నానందింపఁ, జేసి యాకృశానుఁ జేరఁ జనిన.

వ. అతండు వారి నాలోకించి మీరు వచ్చినకార్యం బేమి యని యడిగిన వారు దారక దైత్యుచేయుబాధ లెఱింగించి వాని దేమియుపాయంబునం దెగటార్చు నత్తెఱం గాపాదింపు మని నిన్నుం బ్రార్థింప వచ్చితి మని పలికి వెండియు. 148

క. మాకుం గుశలము గోరుము, నీకును మే లివ్విధంబు నీదుమహిమ గా
లోకంబు లెల్ల మనములఁ, జేకొని కీర్తించునట్లు సేయుము కరుణన్. 149

సీ. అనినఁ బ్రసన్నత నట్టులు సేసెద, నూఱడుం డని వారి నూఱడించి
తనయందు వెలుఁగుశంభునివీర్య మిడియె గం, గాగర్భరూపంబు గాఁగ నాతఁ
డది యతిపరివృద్ధ మగుటయు ధరియింప, నోర్వక నిర్జరపర్వతంబు
తటమున శరవణస్థంబుగా గంగ యు,త్సృష్ట మొనర్ప నాశిఖరి సతరు

తే. వల్లరీగుల్మకముగ సువర్ణమయము, వెలుఁగ బాలుఁడై వెలిఁగె నవ్వీరగర్భ
మచ్చటికివచ్చి కృత్తికలాఖ్యరును మదీయపుత్త్రకుఁ డనుచు నెత్తికొని రనఘ.

వ. ఇత్తెఱంగున నొక్కట నెత్తికొనుటయు నక్కుమారుండును షణ్ముఖుండై యొక్క పెట్ట సకలకృత్తికాస్తన్యపానం బాచరించె నట్లగ్నిసంభవ గాంగేయ కార్త్తికేయ త్వంబు లొందినయయ్యిందుమౌళితేజంబు సదంపది బ్రహ్మాదిదేవతలు పూజింప దేవసేనాధిపతిత్వంబునం బేర్చి యర్చిర్మహిత యయిన మహాశక్తిం దారకుం బరిమార్చి బృందారకమునిబృందంబుల కానందం బొనర్చె నని యిట్లప్పరమ ముని పరశురామునకుం జెప్పి పురహరుం డగు నప్పురుషుండు హిరణ్మయుం డగుటయు నద్దేవదేవుండు దాన తనూభవుండై తోఁచుటయుం దథావిధరేతో ధారణంబున వహ్ని హిరణ్యాత్మకరేతోమూర్తియై హిరణ్యరేతుం డనం జను టయు నతండు తద్రేతఃకలనంబునం దన్మయుం డగుటం జేసి పురహరునకు వహ్నిరేతుం డను నభిధానంబు గలుగుటయుం దేటపఱచి యవ్విధంబున రూప వంతం బైనదిగావున సువర్ణంబు జాతరూపనామకం బై పరఁగుటయు నెఱింగించి.

క. సహితాత్మక యేతాదృశ, మహిమంబు సువర్ణ మది సమంచితతేజో

మహనీయము తద్దానము, మహత్త్వ మాశివుఁడ యెఱుఁగు మాకుం జూడన్.
వ. అవ్విశేషంబున నశేషకల్మషంబులం బాసి నరుండు విధూమత్వంబున వెలుంగు
శుచియునుంబోలె శుచిత్వసంపద సొంపారం బెంపారు నని యుపదేశించె
నవ్వసిష్ఠమునివరువచనంబు లూఁది యమందాదరవర్ణనీయుం డై సువర్ణదాన
పరంపర లాచరించి. 153

క. ఆరాముండు శుచిత్వశ్రీరాజితుఁ డయ్యె నట్లు సేయుము నీవుం
గౌరవముఖ్యా యది భవపారావారఘనయానపాత్రము సుమ్మీ. 154
క. అని యనిమిషతటినీప్రియతనయుఁడు సెప్పుటయు ధర్మతనయుఁడు హృదయం
బునఁ బ్రమదము నిండార నతనితో నతిభక్తివినయధామం బగుచున్. 155
వ. పితృయజ్ఞప్రకారం బెఱింగింపవే యనుటయు నక్కురువరుఁ డన్నరనాథున
కి ట్లనియె. 156

క. పితృపూజ సమగ్రము దైవతపూజనమునకు మనుజవల్లభ పితృదే
వతలఁ గొనియాడుదురు దేవత లాదిగఁ గల్గునెల్లవారును భక్తిన్. 157
వ. విశేషించి మనుష్యులకుఁ బితృసమారాధనంబు సర్వశుభసాధనంబు. 158

—భీష్ముఁడు ధర్మజునకుఁ బితృపూజావిధానం బెఱింగించుట.—

క. అమవస నమవసఁ బితృయజ్ఞముఁ దగఁ బిండప్రదానసహితముగా భ
క్తిమెయిం జేయునతఁడు నిత్యముఁ జేసినవాఁడ యగు సమంచితచరితా.
వ. పితృయజ్ఞంబునకుఁ దిథివిశేషంబు సెప్పెద. 160
సీ. పాడ్యమిఁ బితృయజ్ఞపరుఁ డైనఁ జారుకాంతాపతి విదియఁ గాంతలకుఁ దండ్రి
తదియను జవితిని దా [1]వాజిధనకుండు, పశుభాగి పంచమి బహుసుతుండు
షష్ఠి[2]భానాత్ముండు సప్తమిఁ గృషిభాగి, యష్టమి వాణిజ్య పుష్టుఁ[3]డు నను
గజధర్మవిష్ణుచిత్తజలిఘుం డేక, శఫజంతువులును గోచయముఁ గుప్య
తే. ములును వగ బ్రహ్మవర్చస్విపుత్త్రికులును
ధనము గలవాఁడు విను చతుర్దశి రణైక
భాగి పున్నమ నమవస భవ్యసర్వ
కామ్యఫలభాగి యగుఁ జువ్వె కౌరవేంద్ర. 161
క. అపరం బగుపక్షంబును, నపరాహ్ణము మేలు పితృసమర్చనమున కా
ద్యపుఁదిథి దశమి చతుర్దశి, నృపవర యప్పక్షమునను నింద్యతఁ బొరయున్.
క. అనిన విని ధర్మసూనుం, డనఘా యెద్దానఁ బితృసమర్చన మొనరిం
చిన నధికఫలం బగు నవ్వినుతద్రవ్యములఁ జెప్పవే తెలియంగన్. 163
వ. అనుటయు దేవవ్రతుం డతని కి ట్లనియె. 164

---

1 వందిజనకుండు. 2 హీనాత్ముండు. 3 దురగ, ధర్మశివార్కచిత్తజలిఘు.

క. తిలపాయసఘృతములు పితృకలశములకు నుత్తమములు గవ్యంబు మహా
ఫల మెద్ది యైన మత్స్యంబులు మాంసము విహితవిధిఁ బ్రభూతఫలంబుల్.

తే. గొఱియనంజుడు ఖడ్గంబు నెఱచి గండ,మృగము నందలి పలలంబు మేఁకమాంస
మొక్కఁ డొకటికి ఫలమున నెక్కుడండ్రు, పితృసమర్చనవిదు లైన పెద్ద లధిప.

వ. నక్షత్రవిశేషం బాకర్ణింపుము. 167

సీ. [1]కార్తెఁ బైతృక మగుకర్మ మొనర్ప నిశ్శత్రుత రోహిణిఁ బుత్రలబ్ధి
శశితారకమున నోజఃప్రాప్తి యార్ద్రఁ గ్రూరపువర్తనము పునర్వసువునందుఁ
గృషిఫలోదయ మనిమిషగురుతార సుపుష్టి యాశ్లేష నుత్కృష్టవీర
తనుజలాభము మఖఁ దనకులమున పెంపు, పుబ్బ సౌభాగ్యవిస్ఫూర్తిసిద్ధి

తే. యర్యమునితారఁ బెక్కపత్యములపుట్టు, హస్తమునఁ గర్మసఫలత యవులతార
సుందరాకారయుతు లగుసుతులకనుట, యనిలతార వాణిజ్యవర్ధనము గలుగు.

సీ. వినుము విశాఖ సత్తనయబహుత్వ మ
నూరాధ రాజాధికార మైంద్ర
మునఁ బ్రభుత్వము పెంపు మూలఁ బూర్వాషాఢ
నారోగ్యమును నుత్తమాతిశయము
నుత్తరాషాఢ శోకోదయరహితత్వ
మభిజిత్తునందు విద్యాభియుక్తి
శ్రవణకాలమునఁ బరమగతిసిద్ధి ధ
నిష్ఠ రాజ్యము జలనిధిపతార

తే. మొదలుగాఁ దారకంబులు మూఁట నగన
కార్యఫలములు సహజావికములు గోవు
లవుల మూఁటను గుప్య[2]వృద్ధ్యశ్వకాయు
వులు శుచిశ్రాద్ధకర్తకుఁ గలుగు నధిప. 169

వ. అనిన నప్పుడమితేఁ డప్పురుషవరునిం బితృపూజనంబులకుఁ బాత్రంబు లెట్టివి
గా వలయు నని యడిగిన నయ్యమరనదీనందనుం డి ట్లనియె. 170

క. దైవికకృత్యంబులకును, భూవర భూసురుల సూక్ష్మముగ శోధింపం
గా వలదు గాని పితృపూ,జావిధికిఁ బరీక్ష వలయు సమ్యగ్భంగిన్. 171

వ. కావున నీ వడిగి మేలు సేసి తాకర్ణింపుము. 172

తే. కులవయోరూపశీలవిద్యల నుదాత్తు,లనఁగఁ దగువారు పంక్తిపావనులు దద్గు
ణమ్ము లారయ లేనిజనములు పంక్తి, దూషకులు పైతృకమునకు దోషదూర. 173

వ. మఱియును బంక్తిదూషకులం జెప్పెద నాకర్ణింపుము. 174

1 కర్తృ. 2 వృద్ధ్యతిశయాయు.

సీ. జూదరి గరదుండు వేదంబు సదువని,వాఁడు వర్ధికి నిచ్చువాఁడు గాయ
కుండు గ్రామముపనిఁగుడుచునాతఁడు గృహ,దాహి కుష్ఠము గలతనువునాతఁ
డఱుఁ దెవుల్ గొన్నాతఁ డఖిలవస్తువులును, నమ్మెడునతఁడు సోమమ్ము విక్ర
యించినయతఁ డబ్ధిసంచారలాభోప,జీవకుం డుర్వీశసేవకుండు

తే. భార్యయును దాను బుత్త్రులఁ బంచికొన్న
వాఁడు పసులఁ బె క్కేలెడువాఁడు కపట
కృత్యములఁ మ్రుచ్చిమిని శిల్పికృతుల బ్రదుకు
వారు పంక్తిదూషకు లండ్రు పౌరవేంద్ర. 175

వ. అని చెప్పి వెండియు. 176

క. తలఁ జీర సుట్టియును జెప్పులు దొడిగియుఁ జేసినట్టిభోజనముఫలం
బలఘుచరిత పద్మజుఁ డసు,రలభాగం బని విధించెఁ బ్రకటఫణేతులన్. 177

తే. పలుదెఱంగులవంటకంబులఁ బ్రమాద
జాతమై యశుచిత్వంబు సంభవించి
నప్పు డసురలు గొండ్రు క్రియాఫలంబుఁ
దిలలు పైఁ జల్ల నశుచిత దొలఁగు నండ్రు. 178

క. శాంతుఁడు సువ్రతశీలుఁడు, దాంతుం డధ్యాపకుండు దయగలవాఁ డ
త్యంతప్రబోధసంప,ద్వంతుఁడు పావనులు భూపవర పంక్తులకున్. 179

క. వ్యాకరణధర్మశాస్త్రవి,వేకములుఁ బురాణజాతవేదిత్వము బ్ర
హ్మైకత్వబోధనము నధి,పా కలిగినవారు పంక్తిపావనులు గడున్. 180

తే. మేలిగుణములు గనియు నమిత్రజనము,శ్రాద్ధపాత్రంబుఁ జేయంగఁ జన దమిత్ర
దత్తమైనది భస్మహుతంబుఁ జేట, నిడినవిత్తునుబోలె నై చెడు నృపాల. 181

క. మును ముట్ట నెఱిఁగి శ్రాద్ధం,బునకుం గైకొనుట మేలు భూసురునిం గై
కొని యరసి కాఁ డనిన నా,తని యుమ్మలికంబు సెఱచు ధార్మికు నైనన్. 182

క. ఈతెఱఁగు లెల్ల నెఱిఁగి సు,నీతంబుగ శ్రాద్ధ మధికనియతి నడపు ని
ర్ధూతమగతుండు నడచుఁ బ్రి,యాతిశయం బెసఁగ దేవయానమున నృపా. 183

వ. అని చెప్పి శాంతనవుండు గాంతేయాగ్రజుతో మఱియు నిట్లను బ్రహ్మమానస
పుత్త్రుం డగు నత్రిమునీంద్రువంశంబునకుం దొడ వగుదత్తాత్రేయనందనుండు
నిమినామధేయుం డగుసంయమికొడుకు శ్రీమంతుం డనుపేరివాఁడు మృతుం
డగుటయు. 184

క. నిమి యక్కుమారునకు శ్రా,ద్ధము సేయుచు నుండి భక్తిఁ దలఁచినఁ గృప న
త్రిమునీంద్రుఁడు వచ్చి క్రియా, సమీక్షణము సేసె మది నెసఁగునర్మిలితోన్.

వ. అట్లు పావకక్రియాకలాపం బనుసంధించి యాసంయమివరుండు, 186

అత్రిమహాముని నిమి కెఱింగించిన శ్రాద్ధక్రియావిశేషము.

ఆ. పరిగృహీతు లైనబ్రాహ్మణుల్ పంక్తిపావనవరిష్ఠు లగుట వారి కిడిన
దర్భవిష్టరములు దక్షిణావర్తంబు, లగుటఁ గ్రియలు దిలసమగ్ర లగుట. 167

క. అమలినతరదర్భన్యాసము లెందును దక్షిణంబు సాఁగ నిడినయ
గ్రములు గలిగి యుండుట మంత్రము లర్ఘ్యోవిధుల కంచితముగ నడచుటన్.

ఆ. [1]మునగ యుల్లి యడవిమునగ దుర్మాంసము, లానుగమ్ము మలిన మైనయుప్పు
గఱియజీలకఱ్ఱ గఱివేము [2]గుగుజ యింగువ ప్రవర్జనీయకోటి యగుట. 189

క. శునకంబు రజస్వల యగు, వనిత పతితుఁ డంత్యజాతివాఁ డాక్రియప
ట్టున కెయిది తవులఁ జేరక, చనఁ జేయుట నుగ్గడించి సంభావించెన్. 190

క. కావున శ్రాద్ధక్రియలకు, భూవల్లభ యట్టిభంగి పూజ్యత నిచ్చుం
దా వినిపించెం బితృదేవావలి నత్రి నిజవంశుఁ డగునిమికిఁ దగన్. 191

వ. అత్తెఱం గెఱింగించెద నత్రి నిమితో నిట్లను శ్రాద్ధంబున నర్యమవరుణసోమా
గ్నులకు భాగంబులు బ్రహ్మ గల్పించె విశ్వు లగు దేవతలు పితృదేవతలతోఁ గూడం
దత్క్రియోపయోగ్యతం దోఁతురు వారలకును భాగకల్పనం బొనరించె దేవ
తలయందుఁ గొంద ఱుష్మపు లయినమహాభాగులం బితృత్వనిర్దేశంబున నేర్పరించె
నవ్విరించి వివరించిననామంబులు సెప్పెద వినుము బలుండు ధృతి విపాప్ముండు
పుణ్యకృత్తు పావనుండు పార్ష్ణిక్షేముండు సమూహాలుండు దివ్యసానువు విప
స్వంతుండు వీర్యవంతుండు హ్రీమంతుండు కీర్తిమంతుండు కృతుండు విద్యు
ద్వర్చసుండు సోమవర్చసుండు సూర్యశ్రీ సోమపుండు సూర్యసావిత్రుండు ద
త్తాత్ముండు పుండరీయకుం డుష్ణినాభుండు నభోదుండు విశ్వాయువు దీప్తి చమూ
హారుండు సురేశుండు వ్యోమారి శంకరుండు భవుం డీశుండు కర్త కృతి దక్షుండు
భువనుండు దివ్యకర్మకృత్తు గణితుండు పంచవీర్యుం డాదిత్యుండు రశ్మిమం
తుండు సప్తకృత్తు సోమపూర్వుండు విశ్వకృత్తు కవి యనుగోప్త సుగోప్త నప్త
యీశ్వరుండు జితాత్ముండు మునివీర్యుండు దీప్తరోముండు భయంకరుం డను
కర్ముండు ప్రతీతుండు ప్రదాత యంశుమంతుండు శైలాభుండు పరమక్రోధి
ధీరోష్ణిభూపతి స్రజుండు వజ్రి వరి వీరలు భాగార్హు లని చెప్పి వెండియు. 192

క. గిరివనదుర్గములందును, సరిదుత్తరణంబునపుడు శ్రాద్ధవిధిసమా
చరణసమయమున వీరిం, బరికీర్తించినయతండు వడయు శుభంబుల్. 193

ఆ. పూరిపంటప్రాలు [3]నారుగబియ్యంబు, జంబువునఫలంబు శ్రాద్ధకృతికిఁ
గావు తుమ్మ నేడ్వఁగాదు శ్రాద్ధక్రియాచరణసమయములఁ బ్రశాంతి వలయు.

వ. అనియునుం జెప్పె నని చెప్పి సరిత్సూనుండు ధర్మజుతో మఱియు నిట్లనియె.

---

1 మునుఁగ. 2 గురిజ యింగువు. 3 ఆరిక.

సీ. ఒకతఱి మునివర్యు లొక్కటఁ బెక్కండ్రు, శ్రాద్ధముల్ సేయ భోజ్యములు పెక్కు
లనుభవించుటఁ దమ కఱుగమి పుట్టుట, యును బితృదేవతల్ సనిరి సోము
కడ కట్లు సని తమ కాఱియ సెప్పిన, నతఁడు పద్మజుపాలి కరుగుఁ డనియె
వా రట్ల కా కని బోరన నరిగి ప,ద్మజునిఁ గాంచి యజీర్ణదశ యెఱుంగ
తే. విన్నవించినఁ దనయొద్ద వెలుఁగుచున్న
యగ్నిఁ జూపి యిక్కడి తేఁ డపహరించు
ననిన నగ్ని మత్సహితు లై కొనిన నఱుగఁ
జేయువాఁడ నాహారముల్ సిద్ధ మదియు. 196

క. అని పలికినఁ బితృదేవత, లనలుఁడు ముఖ్యుఁడుగ నెపుడు నాహారంబుల్
గొని సుఖజీర్ణ్యానందం,బు నొందుదురు సూవె భరతభూపవరేణ్యా. 197

క. కావున సాగ్నికుఁ డయి తగ, నేవాఁ డొనరించు శ్రాద్ధ మీడ్యం బది సం
భావింతురు పెద్దయుఁ బితృ,దేవత లసురలకు రాదు తేఱియుఁ జూడన్. 198

ఆ. అనఘ పితృపితామహప్రపితామహ, పూజనములు శిష్టపూర్వకముగఁ
జేయవలయు నియతి దాయ దొడ్గినజన్ని,దంబుతోడ భక్తిధాము డగుచు.

తే. పిండసంబంధమునఁ బాయుఁ బ్రేతభావ
మది సుగతి నిచ్చు గయఁ బిండ మట్లు గాన
యరుగునో గయ కొకఁ డైన నని కదా య
నేకపుత్త్రులఁ గోరుదు రిద్ధచరిత. 200

క. గౌరి యగుకన్య వరదా, నాహూఢం జేత నీల మైనవృషభముఁ
గారవమున విడువు ముదం, బారంగాఁ జేయుఁ బితృచయముచిత్తములన్. 201

క. శ్రాద్ధంబుప్రకారంబును, వృద్ధాచార్యోక్తభంగి వివరించితి నీ
బుద్ధిం దోఁచినదాని స,మిద్ధగుణోదార యడుగు మెయ్యది యైనన్. 202

క. అని నిర్జరాపగానం,దనుండు పలుకుటయుఁ బ్రియము దళుకొత్తఁగఁ బాం
డునృపాలునగ్రనందనుఁ, డనూనవినయమున నమ్మహామతితోడన్. 203

క. తప మని యార్యులు సెప్పుదు, రుపవాసవ్రతము నదియె యొండు గలదొ సా
రపుఁదపము తెలుఁగు నాకుం, గృప నెఱిఁగింపుము విధూతకిల్బిష యనుడున్.

ఆ. అమ్మహాత్ముఁ డిట్టు లనుఁ బెక్కుదివసంబు
లుపవసించి యునికి తపము చొప్పె
దాన విను తపస్వి గా నేరఁ డది యాత్మ
ఘాత మగుట నరుఁడు గౌరవేంద్ర. 205

క. సత్త్యంబు బ్రహ్మచర్యము, నిత్త్యశుచిత మాన మతులనియమము దయ శు
ద్ధత్త్యాగంబుఁ దపస్సం,పత్త్యాకృతు లండ్రు బుధులు పౌరవముఖ్యా. 206

వ. అనిన విని కురుపతి కురుపితామహునితో మహాత్మా దానశీలుని యప్రతిగ్రాహ

కునివిశేషం బెట్టిది యెఱింగింపు మనవుడు నాదేవవ్రతుం డీవిషయంబునకు సప్తర్షివృషాదర్భిసంవాదం బనునితిహాసంబు గల దని చెప్పి యమ్మనుజపతి కి ట్లనియె. 207

సప్తర్షివృషాదర్భిసంవాదం బనునితిహాసంబు ప్రకారము.

తే. కశ్యపాత్రివిశ్వామిత్రగౌతములును
వినుఁ భరద్వాజజమదగ్నులును వసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ బేర్కనినఋషులు
వారి సప్తర్షిగణ మండ్రు కౌరవేంద్ర. 208

వ. వసిష్ఠునిదేవి యగునరుంధతి యొందును నతనితోడన తిరుగు నయ్యందఱకుం బరిచారిక యై [1]గండ యనుచేడియ వర్తించుఁ దద్వల్లభుం డగుపశుసఖుండును వారలకుం బరిచారకత్వం బాచరించు నప్పుడుండ్రును దపశ్చరణపరు లై ధరణిం జరించుచుండ నత్యంతఘోర యగునానావృష్టి దోఁచి జీవనసాధనంబు లగుపదార్థంబులు దుర్లభంబు లై జనంబులకుఁ బ్రాణంబులు రక్షించికొనుట దుష్కరం బై చెల్లెం గశ్యపాదులు నతిక్షుధార్తు లై యాహారం బన్వేషించు నెడ శిబిసూనుం డైనయాజ్యనామధేయుండు దొల్లి యజ్ఞదక్షిణార్థంబుగాఁ దనకొడుకు నీలుం డనువాని ఋత్విగ్జనంబుల కిచ్చినం దద్వశగతి నుండి కాలం బగుటయు మృతి నొందినం దదీయశవంబు. 209

క. సొదపై నుండఁగ వారలు, పదుండ్రునుం జూచి దాని భక్షింపంగా
మదిఁ గోరి చేరి చుట్టుం, బొదివినసమయమునఁ గాటిపొంత తెరువునన్. 210

ఆ. వేఁట వోయి మరలి విభుఁడొక్కరుఁడు వృషాదర్భినాముఁ డతులదానపరుఁడు
పోయి పోయి కాంచిపోవక నిలిచి యమ్మునులతోడ నధిక వినయ మొసఁగ. 211

క. మీ రాఁకలి పెల్లున నాహారంబున శమముఁ గొనుట కడరితి రి ట్లే
లా రం డిచ్చెద మీ కాహారంబులు వలసినట్టి వని తా మఱియున్. 212

క. బహువిధములధాన్యములును, బహురసవర్గములు మీకు భక్తి నొసఁగెదఁ
బహుతురగశకటగోగణ, బహుళబహుగ్రామములును బహుమతి నిత్తున్. 213

వ. అనిన వార లతని కి ట్లనిరి. 214

తే. రాజవర రాజుదెసఁ బ్రతిగ్రహము విషముఁ
గల్లుఁ గాఁ జూతు మిట్టులు గాంచి యున్న
యట్టిమాకు నీ విచ్చెద ననుట మావి
ధం బెఱుంగమి యింతియ తప్పు గాదు. 215

క. అనుడు విషాదముతోడం, జని కృత్రిమవనఫలములు సమకట్టి తగన్
జనపతి మంత్రుల ఋషులకుఁ, గొని పొం డని పంప వా రకుంఠితభక్తిన్ 216

[1] చంప.

వ. వానిం దెచ్చి యమ్మహాత్ములకు సమర్పించిన. 217

ఆ. వారు పట్టిచూచి వాని ప్రేఁగున హేమగర్భకంబు లగుట గాంచి [1]నవ్వి
పుచ్చుకొనక యున్నఁ బోయి భూపతికి న, త్తెఱఁ గమాత్యకోటి యెఱుఁగఁ జెప్పె.

క. విని యతఁడు రాజసంబునఁ, గినలు వొడమి కృత్తి వేల్వఁగాఁ దగువారిం
బనిచిన నప్పుడ హోమం,బున రాక్షసి యోర్తు పుట్టె భూపవరేణ్యా. 219

వ. పుట్టి యప్పుడ మీతేని ముందట నిలిచి పని యేమి పనుపు మనిన నతండు ప్రీతుం డై కశ్యపాదులం గనుపుగొట్టు మని పనిచిన నది వార లున్నెడ రోసి పోయె నంతకు మున్న వారు వనంబున మూలంబులు ఫలంబులు వెదకి తిరుగు చుండ శునస్సఖుం డను పరివ్రాజకుండు వచ్చి వారిం గని వందనంబు సేసిన వార లభినందించి రతండు నమ్మునులం గలసి యేకార్థుం డై సంచరించె నట్లు చరించు నమ్మహాత్ము లతిక్షుధాన్వితు లై తామరతూండ్లు పుచ్చికొని నమలుటకై యొక్కనలినాకరంబునకు సత్వరగతి నరుగుచు నున్ననా రక్కసి యక్కొలని కడ్డంబుగాఁ బోయి పొడసూపి నిలిచిన. 220

క. ఈకమలవనము చేరువ, నేకార్యము సేయఁ జూచె దీ వెవ్వత వం
చాకొలను సొరఁగ నమ్ముని, లోకము సేరుటయు నమ్మెలఁత యెలుఁ గెసఁగన్.

వృషాదర్భి పుత్తెంచినకృత్తి శునస్సఖునిచే మృతిఁ బొందుట.

వ. ఏ నెవ్వత నైతి నేని యిక్కొలని కావలి యున్నదాన ననుటయు నమ్మునులు వెల్ల నై యాఁకట నలందిరి యుపజీవింప నొండేమియు లేమిం జేసి యీసరోవరంబున బిసంబులు వెదకికొని భక్షించువార మై వచ్చితి మనిన నవ్వనిత మీమీపేళ్లు సెప్పి మఱి పద్మవనంబుఁ బ్రవేశించువా రని పలికిన నప్పరమమును లన్నాతి యాతుధాని యగుటయుం గృత్తి యగుటయు వధింప వచ్చినది యగుటయు నెఱింగి కశ్యపాదు లగుపదుండ్రును దానికి దుర్బోధత్వంబు దోఁచునట్లుగా నిర్వచనసహితంబుగాఁ దమనామంబులు సెప్పి రప్పాపవర్తన వెఱఁగుపడియుంత శునస్సఖుండు దనయభిధానం బభివ్యక్తంబుగా నుగ్గడించినం గృత్తి నీపేరు దెలియం జెప్ప విది యేమి యనవుడు నతండు దేటపడం జెప్పియుండం జెప్ప వనియెద వి ట్లంట తప్పుగాదె యిట్టియుద్దండవు మత్త్రిదండంబు పాలు వడు మని బ్రహ్మదండనిభం బగునిజహస్తగతదండంబున దానిశిరంబు బెట్టు ప్రేయుచుఁ బాపకర్మురాలా పడుము భస్మంబ వగు మని నిష్ఠురాక్షరంబుగా నిర్దేశించిన దుర్దశ యగుచుం బడి యారక్కసి భస్మీభూత యయ్యె నప్పుడప్పదునొకండ్రునుం బ్రమోదంబునం బయోజషండంబు సొచ్చి. 222

తే. బిసము లాదట నందఱుఁ బెఱికి రొంపి
పోవ నీట[2]ఁ దెమల్చి మోపుగ నమర్చి

---

1 యవియు. 2 విదిల్చి కోపుగ.

తీరమునఁ బెట్టి నియమముల్ దీర్పఁ జొచ్చి
తీర్చి యాఁకలి దముఁగొని తినఁగఁ గూడి. 223

క. కొలను వెడలి బిసము లిడిన, నెలవునకుం బోయి యచట నిగిడించినచూ
డ్కుల కవి దోఁపక యున్నను, గలయం బరికించి యెట్లుఁ గానక తమలోన్.

వ. ఒండొరుల శంకించి శపథంబులు వలుకుదము గాక యని నిశ్చయించి శున
స్సఖుని వినువానింగాఁ జేసికొని రప్పు డత్రి యి ట్లనియె. 225

తే. మొదవుఁ దన్నుట రవియభిముఖత దనకుఁ
గలుగ మూత్రపురీషమోక్షణము సేఁత
యధ్యయన మనధ్యయనమునందు నడవు
టగు బిసంబులు ముచ్చిలి నట్టు లైన. 226

వ. అనుటయు వసిష్ఠుండు. 227

క. శ్రుతి సదువమి సన్న్యాస, స్థితిఁ గాముకుఁ డగుటఁ గుక్కఁ జేకొని తిరుగన్
మలి రోయమి నయ్యెడుదు, ర్గతి దూఁడులు ముచ్చిలించుకష్టునకు నగున్.

వ. అని వెండియు. 229

క. సుత నమ్మికొనుట శరణా,గతుఁ జేకొన కునికి నిచ్చు కారుణికుదరి
ద్రతఁ జూచియు వేఁడుట నగు, గతి బిసములు డాఁచికొనుట గల్గినఁ గల్గున్.

వ. అనియెఁ దదనంతరంబ. 231

చ. పలలవృథోపభుక్తి [1]సభఁ బక్షముఁ బల్కుట దుష్టదాన ము
గ్మలి దివసంబునం గవయుకష్టత విప్రజనంబు లుబ్ధతా
కులితముఁ జేఁత యెల్లసరకుం గొని యమ్ముట కాదె దూఁడుతీఁ
గలపొది ముచ్చిలించు టని కశ్యపసంయమి వల్కె భూవరా. 232

వ. పదంపడి. 233

క. జ్ఞాతులయెడ గోవులయెడ, గోతులయెడ ధర్మ మెడలి క్రూరుఁ డగుట కా
ర్యాతురవిప్రోపేక్ష, నీతి బిసము లపహరించునిపుణత యరయన్. 234

క. అని పలికి భరద్వాజుం, డను మఱియు హవిస్సు గ్రంప యగ్ని నిడుట యొ
జ్జ నధఃకరించి చదువుట, యను నివి సరి యా బిసాపహారణంబునకున్. 235

వ. అని పలుకుటయు. 236

తే. ముట్టునను భార్యఁ గవయుట మూత్రమును బు
రీషమును నీర విడువు విద్వేషయుక్తి
యోషిదుపజీవనము మృణాళోత్కరంబు
ముచ్చిలుటఁ [2]బోలుకల్మషములె తలంప. 237

క. అని జమదగ్ని మఱియు ని, ట్లను నన్యోన్యాతిథిత్వ మసహాయపువై

---

1 కరి పక్షముఁ. 2 బోలుకల్మషములు తలంప.

రనిరూఢి పాఁడిమొదవుం, గనలి యడుచు టీఁడె బిసనికరచోరతకున్. 238

వ. అనవుడు గౌతముండు. 239

క. ధృతవేదత్యజనానల, వితతిస్పృధాత్యాగసోమ విక్రయవృషలీ
పతితా [1]దుర్గ్రామాజీ, వితలు బిసస్తేయకష్టవృత్తికి నెనయే 240

వ. అని నిర్దేశించిన విశ్వామిత్రుం డి ట్లనియె. 241

క. తగుభృత్యులఁ బ్రోవ కునికి, దగనిభటులఁ బ్రోవు కపటధార్మికవృత్తిన్
జగతీపతిఁ గొల్చుట లెస్సగఁ బోలఁగ నేర్చునే బిసస్తైన్యంబున్. 242

వ. నావుడు నరుంధతి యల్ల నవ్వుచు. 243

క. సతతంబు నత్త దూఱుటఁ, బతియెడ దుశ్చిత్త యగుటఁ బరమాన్నము నొ
క్కతె సేవించుట నగుదు, ర్గతి బిసములు డాఁచి కొన్నకష్టకుఁ గలుగున్. 244

సీ. అనుడు వంటకము సేసినయింతి దాముద్ను, గుడుచుట పనియెడఁ[2]గుటిలయగుట
బొంకులు వలుకుట పుత్రిక వెల గొని, యిచ్చుట సుజనుల కెగ్గు సేఁత
యొట్టిదుర్గతిఁ దెచ్చు నట్టిద కల్గు బి,సావలి ముచ్చిలినట్టు లైన
నిట్లు గాకయుఁ బుట్టు వెల్ల దాస్యంబు నీఁ,గక పోవు నక్కడు గలనికృష్ట

తే. యనిమో [3]గండ యసంతానుఁ డగుట గర్భ
దాసుఁ డగుట దరిద్రత్వ తప్తుఁ డగుట
చెందుఁ దూఁడులకట్ట ముచ్చిలినకష్ట
నరుని కని పల్కెఁ బశుసఖనాముఁ డధిప. 245

వ. అని యి ట్లందఱుం దన కభిముఖు లై పలికిన వారితో శునస్సఖుం డి ట్లనియె.

క. ఛందోజ్ఞున కై నను దన, నందన నధ్వరధురీణు నకు నై నను నా
నందముగ నిచ్చుటం బో,లుం దూఁడులకట్ట ముచ్చిలుట దలపోయన్. 247

తే. అనిన నయ్యందఱును బుణ్య మైనకర్మ,మనఘ శపథంబునకు విషయముగ నీవు
నలికి తటు గాన బిసలతాప్రతతి నపహ,రించినాఁడవు మమ్ముఁ గాఁగింప కిమ్ము.

సీ. అనిన నిక్కం బిది యందఱు నొండొరు, నే మనియెదరొ పీ రీబిసముల
పొదివేను డాఁచి చూచెద నని డాఁచితి, నిదె కొనుఁ డని దాని నిచ్చి మీకు
నలిగి వధించుట కై హోమవహ్నిఁ బు,ట్టించి వృషాదర్భి పంచెఁ గృత్తి
నది మున్న కాంచి రక్షార్థి నై వచ్చి యా, రక్కసిఁ జంపితి నిక్కమునకు

ఆ. వాసవుండ లోభవర్జనముఖభవ,త్సద్గుణములఁ జేసి శాశ్వతంపు
నెలవు గలిగె రండు నెగయుండు పుణ్యలో,కముల కని సమాదరమునఁ బలికె.

వ. అట్లు పలుకుటయు. 250

చ. అనయముఁ బ్రీతిఁ బొంది ముని లట్టుల చేసెన మంచు నింద్రు ప
జ్జన తగ నేఁగి దేవపరిషత్పరిపూజ్యపదస్థు లై వెలిం

---

1 దుష్కృపా...బిసస్తైన్య కష్ట. 2 గుటిలపడుట. 3 జండ.

గి నిఖిలలోకనిత్యపరికీర్తితమూర్తుల నొప్పి రింతయు
నీవును మపరిగ్రహంబుమహనీయత నైనది సూవె భూవరా. 251

క. కావున లోభము విడుచుట, కేవియు సరి గావు గుణము లిగుణము మహీ
దేవునకు వలయుఁ బెద్దయు, నీవిధమున కమరసంఘ మెంతయు మెచ్చున్. 252

వ. అని చెప్పి భీష్ముండు వెండియు. 253

ఉ. ఈయితిహాస మార్యసభ నెవ్వఁడు సమ్మతిఁ జెప్పు వాఁడు దీ
ర్ఘాయువు శ్రీయు ధర్మము సమంచితకీర్తియు వృద్ధిఁ బొంద సౌ
ఖ్యాయతనాత్ముఁడై మను సురావలియుం బితృకోటియుం బ్రియ
శ్రీయలరారఁ గీడతనిఁ జెందక యుండఁగఁ జేయు నెయ్యెడన్. 254

ఉపానద్దానవిషయక సూర్యజమదగ్నిసంవాదము.

వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్త్రుతోఁ బితృకార్యాదులయందు గొడుగులుఁ జెప్పులు నిడుట యుత్తమప్రకారం బని చెప్పుదురు వానివిశేషంబు తెఱంగెఱింగింపవే యనుటయు నమ్మహాత్ముం డమ్మహీపతి కిట్లను సూర్యజమదగ్నిసంవాదం బనునితిహాసంబు వినుము దాన నీయడిగిన యది దేటపడు జమదగ్నిమహాముని క్రీడార్థియై శరాసనంబు ధరించి రేణుకాదేవి బాణంబుల కట్టఁ గొని తనతోడం జనుదేర నివాసంబు వెడలి యొక్కబయల నయ్యంపపొది నిలువనై పించికొని దూరాపాతనం బాచరింప నక్కుసుమకోమలి సని యమ్ము లేఱికొని వచ్చి యిచ్చుచుండు. 255

తే. ఇవ్విధమున వినోదింప నినుఁడు గగన
మధ్యగతుఁ డయ్యె నప్పు డమ్మగువయమ్ము
లేఱి తేరంగఁ బోయి యొక్కింత దడసి
యరుగుదెంచిన నాతఁ డయ్యబలతోడ. 256

క. లోలాక్షి యిచట నిమ్మరి, యేల తడసి తనుడఁ బేర్చునినుతేజమునన్
నేలకు వేఁడిమి దనికినఁ, జాలన వెసఁ ద్రొక్కఁ దలయుఁ జాలఁ దపించెన్. 257

క. ఇమ్మెయి నలంగి యొకవృక్షమ్మునక్రీనీడ నిలిచి చనుదెంచుట నా
కిమ్మరి దడయ వలసె నని, యమ్ముద్దియ సెప్పెఁ జెమట యాడరఁగ మేనన్. 258

క. విని యే మేమీ నొంచెనె, యినుఁడు నినుం దత్ఫలంబు నిప్పుడ కుడువం
గనియెదుఁ గా కస్త్రానల,ముఁ బొదివెద నతని ననియె ముని గోపమునన్. 259

ఉ. దాని నెఱింగి భూసురతఁ దాల్చి వెసం జనుదెంచి యర్కుఁడ
మ్మానితసంయమిం గని యమత్సరభావము దోఁప రోషముల్
మానుము నావుడుం బలుకు మానుము నీ వటు వాయు మేసెదన్
భానుని నేలఁ గూల నని పల్కె మునీంద్రుఁడు శోణితాక్షుఁడై. 260

చ. పలికిన బ్రాహ్మణుం డొదుఁగఁ బాఱక నిల్చి మునీంద్ర యిట్టు లీ

ట్టల మగు క్రూరవృత్తికిఁ గడంగుదురే సవిత్రుండు రశ్ములన్
జల మొసఁగంగ నోషధులసంపద [1]హవ్యమహత్త్వ మొంది వే
ల్పులకు బలంబు నిచ్చు నది లుప్తము గాదె యతండు నొచ్చినన్. 261

చ. అనినను శాంతి లేమికి భయం బెసఁ గూరఁగ మ్రొక్కి యాతఁడే
నినుఁడ సహింపు నావలన నెగ్గులు గల్గెనయేని నీకు న
మ్మనము దయామయం బని సమస్తజగంబులు సంస్తుతింపఁగా
విని ముద మందుదున్ శరణు వేఁడెదఁ [2]గావుము నన్మునీశ్వరా. 262

చ. అనినఁ బ్రశాంతుఁడై తపను నాభృగుముఖ్యుఁడు ప్రీతి గారవిం
చినఁ బ్రమదంబునన్ గొడుగుఁ జెప్పులు మానసవృత్తిఁ దెచ్చి య
మ్మునికడఁ బెట్టి యుత్తరణి మున్నివి లే వని పల్కి దీన మైఁ
దనుకదు వీనఁ బాదములఁ దాఁకదు నా దగు వేఁడి యేమియున్. 263

మ. నయ మిట్లారఁగ నాతపత్త్రము నుపానద్ద్వంద్వముం జూపి చె
ప్పి యపూర్వం బగుసృష్టిఖేలనమునం బెంపారునవ్వస్తువుల్
దయ సద్విప్రున కీగి యైహికసుఖాదాత్త్యంబు నాముష్మిక
ప్రియముల్ దాతకు సుస్థిరంబులుగఁ గల్పించున్ మునీంద్రోత్తమా. 264

మ. అనినన్ మోమలరన్ దినేశ్వరునిఁ దా నామంత్రితుం జేసి య
మ్మునిశార్దూలుఁడు వల్లభాసహితుఁడై మోదంబునం దేలుచుం
జనియెన్ నాఁడు జనంబు లెల్లను బ్రహర్షం బందుచున్ వానిఁ గై
కొని రవ్వస్తువు లిట్టి వేర్పడఁగ నీకుం జెప్పితిన్ భూవరా. 265

చ. దినకరచిత్తసృష్టములు దివ్యమునీశ్వరలాలితంబు లీ
వినుతపదార్థముల్ గరుణ విప్రునకున్ యతిసాధువృద్ధస
జ్జనులకు నిమ్ము నీ వది సుసారపుధర్మము సూవె దానఁ గ
ల్గును విను గోకులాకలితలోకము లోనగుపుణ్యలోకముల్. 266

క. దానప్రవణ యుపాన,ద్దానంబును నాతపత్త్రదానము సురస
మ్మానభాజనము లగుట, నానాబుధజనులచే వినంబడు నెపుడున్. 267

క. అనిన విని పాండుభూవర, తనయోత్తముఁ డిట్టు లనియెఁ దాతకు శూద్రుం
డనఘా యెమ్మెయిచరితం,బున నిహపరపరమసౌఖ్యములఁ జెందఁ గనున్. 268

వ. అనుటయు నతం డతని కిట్లనియె. 269

శూద్రున కవశ్యానుష్ఠేయం బైనధర్మంబు నిరూపించుట.

క. లోకహితార్థంబుగ ముని, లోకోత్తముఁ డాత్మశిష్యలోకమునకు సు
శ్లోకుఁడు పరాశరుఁడు ధ,ర్మాకారము లెఱుఁగఁ జెప్పె నంచితచరితా. 270

వ. అవ్వాక్యంబులు సెప్పెద నందు భవత్ప్రశ్నవిషయం బయినయర్థంబు ననగతం

1 హవ్యహయత్వ 2 గావుం సన్మునీశ్వరా.

బగు నాకర్ణింపుము. 271

సీ. కరుణాఢ్యుఁ డగుపరాశరమునివరుఁడు శిష్యులకు నిట్లను నింద్రియోత్కరంబు
గెలిచి యంతశ్శత్రుకుల మైనకామాది,వర్గంబు నోర్చి గర్వంబు వదలి
త్రైవర్ణికుల యెడ భావంబు భక్తిమ,యంబుగా శుశ్రూష యాచరించి
శూద్రుఁ డైహికసుఖసుగతులఁ బడయు వే,దాధీతితపముల నాచరించె

ఆ. నేని నుభయలోకహీనాత్ముఁ డగు భూమి, సురనృపాలవైశ్యశూద్రులకును
నధ్యయనము బలసమగ్రత వాణిజ్య, మనుచరత్వ మధికధనము లరయ. 272

క. ఇవి శాస్త్రదృష్టమార్గము, లనని సురప్రభృతు లీసదాచారంబుల్
సువిహితములుగా నడపిన, భువనద్వయమునను బడయుఁ బోలుం బెంపుల్.

తే. ఇట్లు గా కాత్మధర్మంబు లెడల విడిచి
వర్ణములు నాలుగింట నెవ్వార లైనఁ
దొలఁగఁ ద్రొక్కనఁ బాటిల్లు దుష్టగతులు
మన్నకాలంబు పదపడి చన్న యపుడు. 274

వ. అని పలికి శౌచవిధి యెఱింగింపం దలంచి యి ట్లనియె. 275

క. మూత్రపురీషోత్సృష్టికి, రాత్రి పగలు దక్షిణోత్తరదిశాముఖతా
సూత్రణము వలయునది సం,ధ్యాత్రయమును నుత్తరంబ యగు నప్పనికిన్. 276

క. పలుక వలదు శౌచక్రియ, సలుపక మును సలుపునపుడు జలములు దొడలం
జిలుకుట యొప్పదు మృత్తిక, వలయు నపానంబునం ద్రివారంబు లిడన్. 277

క. గుదతలము నొవ్వఁ దోమినఁ, గడపరుసు రోగంబు లేపగంధాపగమ
ప్రద మగుకొలఁదిన శౌచము, సదురుగ నాచెప్పినట్ల చలుపఁగ వలయున్.

తే. అంబరంబున శౌచజలంబు వడుట, చెట్ట శౌచ మల్లల్లన చేఁత మేలు
వామకరశుద్ధి దొల్తఁ ద్రివారమృత్తి, కాకలనమునఁ దద్ద చేయంగ వలయు.

క. కుడిచేతఁ బిదప డాచేఁ, గడిగి పొరిఁ సప్తమృత్తికాకలనమునం
గడుగునది కరయుగము మఱి, కడుగ వలయు గుహ్య మల్పకమృదాకలనన్.

క. ఇమ్మెయి గుహ్యతలము శుద్ధమ్ముగ నొనరించి కేల్ పదంపడి జలధా
తమ్ముగఁ జేసి సముత్థా,నమ్ము పిదపఁ బాదశోధనము సేయఁ దగున్. 281

క. జనములు సూచుచు నుండఁగఁ, జనదు మలము మూత్రమును విసర్జింపఁగ న
ప్పనులకు శౌచాచరణం,బునకు నవశ్యంబు నోలములు గావలయున్. 282

ఆ. ఆపత్సమయంబున శౌ,చాపాదన మిట్టిభంగి సబ్బమి మలసం
లేపనగంధము వోవఁ గ్రి, యాపరుఁ డై చేయునది మృదాకలనంబున్. 283

సీ. బుద్బుదవిరహితంబుగ వారిఁ గరమున
[1]గొనకొని పోరి డెందమునకుఁ జేరు

1 గొనికొన్నిపోసి డెందమునఁ జేరు, మినపగిం జొగి ముస్గునువు దోఁచు.

నట్లుగ నిశ్శబ్ద మై యుండ ముమ్మాఱు
ద్రావి యిమ్మాఱు తిర్యగ్విధమున
నాస్యంబు దొడసి నీ రంఘ్రులు శిరమునఁ
బ్రోక్షించి యోష్ఠసంపుటము ముట్టి
నాసికాపుటములు నయనముల్ చెవులు మూఁ
పులు హృదయము నాభితలము మఱి

ఆ. ముట్ట వలయు హస్తములు పానయుగమధ్య,గతములుగ నుదఙ్ముఖత్వమొండెఁ
బ్రాఙ్ముఖత్వ మొండెఁ బ్రాపించి యిమ్మెయి, నాచమనము సేయు టార్యమతము.

సీ. ముమ్మాఁటిజలపానమున నోలి ఋగ్యజు,స్సామవేదంబులు సంతసిల్లుఁ
దొలితొలి వక్త్రంబు దొడయ నథర్వహ,ర్షంబును రెండవుసారె ధర్మ
శాస్త్రేతిహాసప్రమోదపురాణ,సంప్రీతులును గల్గుఁ జరణయుగముఁ
బ్రోక్షింపఁ బుండరీకాక్షుండు ప్రియమందు,నయనంబు లంటిననలినహితుఁడు

తే. సమ్మదంబునఁ దేలు నాచమనసంప్ర,యోగ మిట్టిది వస్త్రయజ్ఞోపవీత
ధరణముల నన్నపానతంత్రముల మున్ను,సేసి పిదపను నిది యనుష్ఠింపవలయు.

తే. ఆస్యశుద్ధి యొనర్చిన [1]యపుడు వోక, భక్ష్యభోజ్యలవంబులు పంక్తనడుమ
నిలిచి పదపడి పోవుట గలిగెనేని, నాచమన మాక్షణంబ చేయంగ వలయు. 286

వ. శౌచవిధి సమస్తవర్ణసామాన్యధర్మంబు శూద్రునకు నాచమనం బోష్ఠపుటం బొకమఱి ప్రోక్షించుకొనుటయు దానిం గరంబున నక్షం బొకమఱి దొడయుటయు నింతియ. 287

క. తాను శుచిత్వం బేమిట, నైనను నేమఱక నియతి నతులితశుశ్రూ
షానిరతుం డై శూద్రుఁడు, మానితవిప్రులకు నోడి మనఁగా వలయున్. 288

సీ. అవనీసురుఁడు జపయజ్ఞుఁ డధ్యయనోప,జీవి తపశ్శోభి భూవరుండు
ప్రారంభయజ్ఞుండు పరమదండోపజీ,వకుఁడు పాలనశోభి వైశ్యుఁ డమల
హవ్యయజ్ఞుఁడు విక్రయాజీవి యాతిథ్య,పరిశోభి శూద్రుండు పరిచరత్వ
యజ్ఞుండు శుశ్రూషణాజీవి దక్షత్వ,శోభి యట్టులు గానిచొప్పు లఖిల

ఆ. వర్ణజాతులకు నవశ్యంబు నాలవ, వాని కెమ్మెయిం ద్రివర్ణభక్తి
వలయు నడప యతులవలన విశేషించి, నిత్యభజనపరత గృత్య మరయ. 289

క. యతి సర్వాశ్రమచరణ, స్థితులకు నుత్కృష్టుఁ డతని తెరు వూఁదిన శ
క్తత గలిగినవారు శ్రుతి, స్మృతివిహితాచారు లగుట మే లరయంగన్. 290

సీ. ప్రియవాదితయునుశాంతియును దాంతియు ననా,లస్యంబు నతులశీలంబుఁగలిగి
నా కిది వలయు దీన సుదుస్తరంబును, ఘోరంబు నైనసంసారజలధిఁ
గడతు నే నని భిక్షుకజనంబులకు నెవ్వ, హితము లప్పనులు సంతతముఁ జేయు

1 యప్పు డొకట, భక్ష్య...పంఙ్లయొకల.

చదుగు లొత్తుచు [1]నిష్ఠమడుఁగుచు నీచత,ననుచరించుచు ధర్మమున నుపార్జి
ఆ. తంబు లైన యట్టిద్రవ్యసంచయములఁ, దృప్తి సేసి దేహగుప్తి నడపి
పగలు రేయు నాకపరిచర్య నొనరించి,శూద్రుఁ డిహపరములసుఖము వడయు.
క. దానోపవాసముల స, న్మానితగతి లేదు శూద్రునకు యతి దెస స
మ్మాననమునఁ దత్పూజా, ధీనరతిం గాని యెన్ని తెరువులఁ జూడన్. 292
తే. తెరువుఁ దప్పి తూఁగాడుచు నరుగుదెంచు
యతిఁ గనుంగొని మనమున [2]నడలు వొడమ
నెదురుకొని డప్పి దీర్చి సమ్మదము సేఁత
శూద్రునకు ధర్మవిధి యని శ్రుతులు సెప్పు. 293
చ. యతి రుజఁ బొందినం దొలఁగ నౌషధకృత్యముఁ బథ్య మై సమం
చిత మగునట్టిభోజనము సేర్చుటయుం మలమూత్రముల్ జుగు
ప్సితములు గానిభంగి గలచిత్తముతో జలకార్య మొపి వ
ర్ణితముగఁ జేఁతయుం గలచరిత్రము శూద్రున కిచ్చు సద్గతిన్. 294
క. ఏవిధమున నోపిన యతి,భావముదుఃఖంబు వాపు పని సాదరచే
తోవృత్తిఁ బూని చేయం, గా వలయును శూద్రుఁ డది సుగతి నొందించున్.

సర్వవర్ణసామాన్యధర్మనిరూపణప్రకారము.

వ. అని చెప్పి సర్వజాతిసామాన్యంబు లగుధర్మంబు లెఱింగించు నాదరంబున నమ్ము
నివరుం డిట్లనియె. 296
సీ. పరధనంబుల కాసపడక యొల్లెను దన,యట్ల కాఁ జూచుచు నఖిలవస్తు
వులుఁ దోఁచు నడఁగు వీచులచందమున మెఱుం,గులభంగి నని కనికొనుచు నెందు
నాసక్తి లేక భూతాలిపై దయ గల్గి, నడచుట హితము దో నడచుఁ జేసి
నది మేల చేయుట చదురు గీ పవశతఁ, దొడరఁ బ్రాయశ్చిత్తదోహలమున
తే. వేగ తొలఁగించు టొప్పెడు వెరవ యెమ్ము, లేనిజంతువుఁ జంపి త్రిస్నానములను
ద్వాదశప్రాణసంయమనాదరమున, నొక్క యుపవాసమునఁ బాపయుక్తి వాయు.
ఆ. అస్థి గలిగి హీనమగుజంతు వైనఁ ద, ద్ద్విగుణవృత్తి వలయుఁ బ్రగుణజంతు
వునకు నలుమడించుకొనునది నరమాత్ర, హింస యష్టగుణకృతిహఁ బాయు.
క. హీననరునట్ల గుఱ్ఱము, నేనుఁగును మనుష్యవధ మనేకాబ్దికభి
క్షానిరతిప్రభృతిసుకర్మానుష్ఠానములఁ గాని యఱుగ దలఁతులన్. 299
తే. కల్లు ద్రావుట గురుతల్పగమన మధిక, పాతకము లివి ప్రాణముల్ వాయఁ బెట్టి
చేయుప్రతికారములఁ గాని చెడవు గోధ,రాద్యధికదానముల నైన ననఱుగ వండ్రు.
క. ఇవి యెఱిఁగి యెవ్వుడుఁ బరలో,కవిభీతి మనంబునందుఁ గల్గి సకలభూ

1 నిష్ట మడుగుచు. 2 నడలు వొడమ.

తవిషయదయ నూనినయట్టివాఁడు గీడెల్లఁ బో నడిచి మే లొందున్. 301

క. ఈనెఱిఁ [1]గనికొని శూద్రుం, డైనను గ్రమవృత్తి నవ్యయం బగుపదముం
గానం బడయుట గల్గును, వానికి నియమములత్రోవ నలవక యునికిన్. 302

వ. అని నిర్దేశించి యరిష్టంబు లెఱిఁగింప ననుకంప పుట్టుటయు. 303

సీ. పురుషు హిరణ్మయునరుఁ డెవ్వఁ డుత్తరమునఁ గాంచు దక్షిణముఖత నుండ
నతనికి వర్షత్రయమున మృత్యువు వచ్చు, రవిమండలంబు నిష్ప్రభము గాఁగఁ
గనిన రెండేఁడులఁ గౌముదిఁ దననీడఁ, దూఁటు సూచిన నొక్క యేఁట నది వి
మాళిమై యున్న షణ్మాసమాత్రంబునఁ, గర్ణముల్ గరములఁ గదియ మూసి

ఆ. కొనినయపుడు మ్రోఁతవిన కున్న నెలనాళ్లఁ, గర్ణములును నాసికయును బట్టు
గదల వికృతవర్ణకత పంట్లఁ గన్నులఁ, గలుగ నాఁడ మరణ మొలయు నండ్రు.

వ. అట్లు వర్తిల్లునరిష్టంబులం దెయ్యవి దోఁచినం గలంకం బొరయనియంతరంగంబు
తోడఁ దృష్టాకలితం బైనసంసారంబునందలియాసంగంబు వదలి హృదయం
బేకాగ్రంబు గావించి మునీంద్రనిర్దిష్టనిర్మలధ్యానకర్మంబులం దగిలి యుండె
నేనిం గాలాంతకప్రసాదంబు వడయుం దెలివుకొఱంతం గాలగోచరత్వంబు
నొంది వైశ్యరాజన్యవిప్రకులంబులం దత్తద్విధసంపత్సమృద్ధంబులుఁ బ్రబుద్ధం
బులు నగువంశంబులం గ్రమంబున జన్మించి. 305

క. అయ్యైకర్మంబులదెస, నెయ్యం బెసలారఁ గలిగి [2]నియమనిరూఢుం
డియ్యైన యన సుకృతంబుల, నయ్యైదుసౌఖ్యంబు నిహామునందుఁ బరమునన్.

తే. అనుభవించుచు గమనంబు నాగమనము
నాచరించుచు బ్రహ్మసభాంత మైన
పుణ్యలోకనికాయంబుఁ బొంది యెల్ల
నెఱిఁగి యూహించి యిట్లని యెదఁ దలంచు. 307

క. ఇవి యెల్ల నశాశ్వతములు, భవమరణాకలితములును బటుసంసారో
ద్భవదుఃఖయుక్తములు సుఖ, లవయుతములు వీనియందు లౌల్యం బేలా. 308

వ. అని తలంచి యపునర్భవకారియు ననధికంబును నచలంబును నగుధర్మంబు
గోరుచుండు నకృతకర్మఫలంబు నొందను గృతకర్మఫలంబు దొఱంగను నెవ్వరికి
వశంబు గామి ధ్రువం బగుటం జేసి కృతకర్మవిశేషంబున నతండు వాసవాది
వరిష్ఠసహవాసంబున వర్తించి. 309

తే. పుణ్యఫలకాలమునయంతమున నింతాంత, సంప్రబుద్ధజనంబువంశమునఁ బుట్టి
బ్రహ్మసంస్కారముల నెల్లఁ బడసి యతిథి, దేవపితృకోటులకుఁ బరితృప్తి సేసి.

తే. భార్య పుత్త్రు లాదిగఁ గలపాశసంచ
యంబు నిరసించి యతిధర్మ మాచరించి

---

1 గైకొని. 2 నిత్యవిధిజ్ఞం.

యిలు వెడలి గురుశుశ్రూష నలఘుసాంఖ్య
యోగశాస్త్రరహస్యైక యోగ మొంది 311

సీ. పుణ్యంబు లైనయరణ్యంబులను శూన్య,గృహముల దేవతాగృహములందు
గుహలను నిలుచుచుఁ గుడుపు భిక్షనొనర్చి,యొకచోటమరుగక యొల్లమియును
వలపును వెడలి నిర్ద్వంద్వత వాటించి, మమత యహంకృతి మాని నిత్య
తృప్తాత్ముఁడును జనాధీనత్వరహితుండు, నై గమ్యదిశ యొక్కఁ డనఁగ లేక
ఆ. మెలఁగుచుండి పక్వఫలము దొడిమఁ బాయు,పగిది గుణచయంబుఁ బాసియక్ష
యంబు నచలమును నిరామయంబును నగు,పదముఁ జెందు శుద్ధభావమొసఁగ.

వ. అని చెప్పి. 313

క. భిక్షుకుఁ డిమ్మెయి నీడముఁ, బక్షి విడుచునట్లు మాయఁ బాసి యభేద్యం
బక్షర మనుతత్త్వంబును, సాక్షాత్కృతిఁ గూర్చి నిలుచు శాశ్వతపదవిన్. 314

వ. అమ్మహానుభావుండు సంసారసాగరంబు గడచుటయ కా దాశ్రితులనుం గడపం
జాలి యుండు. 315

ఉ. కావున భిక్షుఁ జెంది ప్రియకారిత శూద్రుఁడు గొల్చునేని సం
భావితుఁ డైనయాతనికృపారస మాని తదీయసంగవి
ద్రావితకల్మషుం డయి చిరక్రమవృత్తిత నూయి గ్రొచ్చి నీ
ర్వ్వవిరి గన్నయట్టులు శివం బగుతత్త్వము గాంచు నెమ్మెయిన్. 316

తే. అఖిలజనులకుఁ బరమపదాభిలాష
వృత్తి సామాన్య యది యొండువెంట శూద్ర
జనములకు నెట్లు వొరలిన సఫల గాదు
దాని భిక్షుకసేవ సత్ఫలతఁ గూర్చు. 317

పరాశరమునిప్రణీతధర్మవిశేషంబు భీష్ముండు ధర్మజునకుం జెప్పుట.

తే. వర్ణముల కెల్ల నింద్రియవ్యాప్తినిగ్ర
హంబు వలయు నియ్యది గన్నయంతఁ దృప్తిఁ
బొంది యొం డాసపడ కున్న నొందు సాధు
జనులు వెదకుననామయసత్పదంబు. 318

తే. పరమ మైనయీధర్మంబు వట్టి పాప
యోను లగుకామినులును వైశ్యులును శూద్రు
లును సుగతి గాంతు రనిన సజ్జనతఁ బరఁగు
బ్రాహ్మణులకు రాజులకును బ్రాఁతె సుగతి. 319

వ. అని చెప్పి వెండియు. 320

సీ. బోధ మక్షీణపాపునకుఁ గల్గదు సద్గు,రుండు సెప్పంగ సంశ్రుతము లైన
పనులఁ బాపంబులు వాసిన నిర్మల, జ్ఞానోదయం బగు దాన గర్వ

ముదయింప వచ్చిన నుడువంగ వలయు గర్వంబున గురుసమారాధనంబు
వదలిన నాబోధవైభవ మెడలిన, యంతటఁ శోక కీడావహిల్లుఁ

ఆ. బరమబోధమునకు ఫల ముపశాంతిగా, నెఱిఁగి యెంతబోధ మెక్కు డయ్యె
నంతశాంతుఁ డగుచు ననవరతంబును, గురునిఁ గొలిచి మేలుపురుషుఁ డొందు.

సీ. రక్షించునది యుదరంబు శిశ్నము ధృతిఁ, బాణిపాదములు దృక్పాటవములు
వినుఁ డింద్రియంబుల మనమును మనమున, బుద్ధి నిల్పినఁ బ్రబోధవికచ
హృదయస్థుఁ డై ధూమమెడలినశిఖివోలె, వెలుఁగుదేవునిఁజూచువెరవుగలుగు
యుక్తుండుగా కేలయొనవు మహేశ్వరుఁ, గనుటయుక్తాత్ముండు గను సుభక్తి

తే. నట్టిభంగికిఁ జాలినయట్టిఁ డైన
వికృతిషోడశకంబును బ్రకృతిసప్త
కంబు మూలప్రకృతిఁ జిత్తకలన నరయు
వికృతియును బ్రకృతియుఁ గానివిభునిఁ గాంచు. 322

క. ఇది సాంఖ్యానము దీనిని, మది కలవడఁ జేసికొనుచు మఱివక గురు ని
ర్మదుఁ డై కొలువఁగఁ గేవల, పదము నతనికరుణపెంపు ప్రకటము సేయున్.

తే. భిక్షుభావంబుఁ బొంది యీశిక్ష యూఁది
మెలఁగునర్హత త్రైవర్ణికులకుఁ గలదు
శూద్రునకు భిక్షుసంసర్గసులభ మమల
పదము వానికి భిక్షుతఁ బరఁగఁ జనదు. 324

క. పరమజ్ఞానులయొద్దను, బరఁగిన నజ్ఞుఁడును బోధభరితుఁ డగు నిరం
తరమేరుసమీపస్థితి, హిరణ్యరుచిఁ గాక మెసక మెసఁగినపగిదిన్. 325

క. గురుశుశ్రూషామహిమం, గరుణఁ జతుర్వర్ణహితము గా నిమ్మాడ్కిం
బరివర్ణితంబు సేసెం, బరాశరమునీశ్వరుండు పౌరవముఖ్యా. 326

వ. అని సకలధర్మోపదేశధుర్యుం డైనభీష్ముండు పరాశరమునివర్యువాక్యసంచయంబు
సెప్పినం బరితుష్టుం డయి పరమవినయంబునం బాండవాగ్రజుం డక్కురు
కులాగ్రగణ్యుతో నరులు సురలకు వంద్యు లగువారును గల రని విందు
వారలవర్తనం బెట్టి దెఱింగింపు మనిన నతం డతని కిట్లనియె. 327

సీ. ఇట్లు మాతలి యమరేంద్రుని నడిగిన, ధర్మార్థకామముల్ ధర్మచరిత
వర్తనఁ జెల్లించువారు వామాక్షులు, గోఁగాఁ దగురూపగుణసమృద్ధి
గలిగియు వర్జితకాము లయ్యెడువారు, విద్యాధనైశ్వర్యవిషయగర్వ
విరహితు లగువారు విజితేంద్రియులు నిజదారతృప్తులుఁ దపోధనము గాఢ

తే. తత్పరతఁ గూర్చుఘనులు సత్యవ్రతులును
బరమశౌచులు బహుకార్యపరత లేని

గూఢ ధర్మలు సన్న్యాసకోవిదులును
దనకు నభివంద్యు లగుట యతండు సెప్పె. 328

వ. అనిన విని ధర్మతనయుండు తటాకనిర్మాణరూపం బగుధర్మంబువిశేషంబు విన వల
తుం జెప్పవే యనుటయును ననిమిషనదీనందనుం డాదరభరితుం డై. 329

—భీష్ముఁడు ధర్మజునకుఁ దటాకనిర్మాణఫలవిశేషంబు సెప్పుట.—

సీ. దేవతిర్యగ్జనుర్ధస్థావరాశ్రయము దటాకంబు విను మట్లుఁ గాక యందు
గోకులంబులు నీరు గొని [1]దానికర్తకు, లము నెల్లఁ బుణ్యలోకమున కనుచు
నీలోకమున శ్రీయు నెక్కుడు కీర్తియు, నతనికిఁ జేయు వర్షాగమమున
నీతున వేసవిఁ జెలువులో నీ రున్న, నగ్నిహోత్రాదిమఖముజ్జ్వవాజి

ఆ. పేయఫలము లోలి నాయన కగుఁ గట్టఁ, దగినతరువు లిడిన సుగతి గలుగు
నిహసుఖంబుఁ బొందు విహగాదిబహుభూత,వాససౌఖ్యమతఁడు సేసెఁ గాన.

క. సలిలాశయములు సేసిన, నలఘుప్రియ మందుఁ బితృచయము లూర్ధ్వగతుల్
గలుగును దానం దమ కను, తలఁపున నది గోరుచుండు ధర్మతనూజా. 331

తే. ఛాయ నతిథివర్గంబుఁ బుష్పముల సురగ
ణంబుఁ బండులఁ బితృనివహంబుఁ బ్రమద
మందఁ జేయు వృక్షంబు లట్లగుట వృక్ష
రోపణక్రియ మేటిధర్మువు కుమార. 332

క. అనిన విని ప్రీతుఁ డై యు, జ్జనవిభుఁడు గృహస్థధర్మసాకల్యజ్ఞా
ననిరూఢి నాదుచిత్తంబున నొలయింపు భవదీయపుణ్యఫణితులన్. 333

క. అనవుడుఁ దాత యలరి య,న్మనుమనితో నిట్టు లనియె మహియును విష్ణుం
డును జేసినసంవాదము, విను మది నీకోర్కెఁ దీర్చు విశ్రుతకీర్తీ. 334

తే. నన్ను నీ వడిగినయట్లు వెన్నుఁ దర్థి, బుజ్జవంబులు మున్నుగ భూమిదేవి
నడిగె దానికిఁ బ్రియ మంది యమ్మహాను,భావ యిట్లని చెప్పెఁ దద్భావ మలర.

క. దేవా హుతవహపరిచ,ర్యావిధి యొనరించి బలిసమాచరణము భ
క్త్యావేశంబునఁ జేయఁగ, దైవతసంఘంబు సమ్మదంబునఁ దేలున్. 336

తే. అన్నమున దుగ్ధమునఁ బండ్ల నైన మూల, కోటి నైనను దనుపారు నీట నైన
నిత్యమును జేయునది పితృకృత్య మోపి,నైశ్వదేవ మవశ్యనిర్వాహ్య మనఘ.

క. ఆచేతపిదప దానం, బాచరణీయంబు శక్తి కనుగుణముగ భి
క్షాచర్య సేయువిప్రుల, వేచి యిడఁగ వలయు నెపుడు వేగమ భిక్షల్. 338

తే. అప్పటికి వారు లే కున్న [2]నగ్ర మగ్ని, ముఖమునం దైన నిడునది సఖుల బంధు
జనుల నతిథుల గురుల భోజనవిధాన, తృప్తులుగఁ జేసి బలివిధిఁ దీర్పవలయు.

---

1 దానిక్రంతకు,లము. 2 నన్న మగ్ని.

వ. బలు లుభయప్రకారంబులు వానియందు ధర్మాధర్మౌషధివనరక్షోజనాదివిషయం
బైన శ్రౌతబలి యేను మున్ను నిర్దేశించిన యది యిప్పుడు సెప్పిన యది పశుపక్షి
చండాలప్రభృతిగోచరం బగుస్మార్తబలి యని నిర్దేశించి వెండియు. 340

ఆ. విను గృహస్థధర్మ విధ మిది యీభంగి, నడపి పిదప భోజనంబు సేయ
వలయు విప్రుఁ డిట్టివాఁ డొందు నిహపర,సౌఖ్యసంపదలఁ బ్రశస్తచరిత. 341

క. అని చెప్పినఁ గృష్ణుఁడు నెమ్మన మలర గృహస్థవిధిసమాచరణము ని
ష్ఠ నడపెఁ గర్మశ్రద్ధా,ఘన నీవును నట్ల నడపు గార్హస్థ్యంబున్. 342

క. అది దురితనిరాసము న,భ్యుదయానందంబుఁ జేయుఁ బుణ్యయశస్సం
పద నిచ్చు నూర్ధ్వలోక, ప్రద మగు దానిఁ గొనియాడు భరతవరేణ్యా. 343

వ. అని యిట్లు భీష్ముండు భీమాగ్రజునకుఁ గృహస్థధర్మప్రకారం బెఱింగించె నని
చెప్పుటయు నప్పౌరవకులోత్తముల సంప్రశ్నోత్తరంబులు మఱి యెత్తెఱంగునం
జెల్లెం జెప్పవే యనుటయు. 344

చ. అపగతకామరోషహృదయాంతరఖేలనకల్య నిర్జపా
జపమహితవ్రతైకపరసంగధురాధికలౌల్య చంద్రమ
స్తపనమయాక్ష కౌస్తుభనితాంతరుచిస్ఫురితాస్థిదామదీ
ప్తిపటలచారువక్ష మునిధీస్ఫుటభావిత దేవసేవితా. 345

క. సత్త్వాధిష్ఠాన కృతశు,భ తత్త్వప్రకటాభిధాన భక్తాధీనా
తత్త్వంపదార్థరూపా, తత్త్వసదనదీప ధూతదైత్యాటోపా. 346

మాలిని. జగదవనవినోదా సత్యజాతప్రమోదా
సగుణవిగుణభంగీ సంయమారామసంగీ
విగతవికృతమూర్తీ [1]విశ్వభూతప్రవర్తీ
సుగమగహనభూమా సోమపింఛాభిరామా. 347

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్రి కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారతంబున నానుశాసనికపర్వంబు
నందుఁ దృతీయాశ్వాసము. 348

---

1 విశ్వలోకప్రవర్తీ.

శ్రీ ర స్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్ర మహాభారతము

ఆనుశాసనికపర్వము, చతుర్థాశ్వాసము.

పరమమహిమనిశ్చల
తాపాదనకేళికౌతుకాతిశయమనో
వ్యాపారనిరూఢ స్తు
త్యాపాంగవిలాసలలిత హరిహరనాథా. 1

ధూపదీపనైవేద్యంబులఫలవిశేషము భీష్ముఁడు ధర్మజునకుఁ జెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. అట్లు గృహమేధిధర్మతత్త్వాగమము, దనకుఁ గలుగంగఁ జేసిన తాత కెఱఁగి
మనుమఁ డూర్జితభక్తియు వినయగౌర, వంబు సమధికతానైభవంబుఁ బొంద. 3

వ. మహాత్మా సుమనోధూపదీపనైవేద్యంబు లుత్తమంబు లగుపూజాసాధనంబు లని వానిం గొని దేవతలం బూజింతురు తద్విశేషం బెఱింగింపవే యని యడుగుటయు నతం డాదరభరితుం డయి దీని శుక్రుండు బలిదానవేంద్రునకు బలి మనువునకు మనువు సువర్ణుం డనుతపోధనునకు సువర్ణుండు నారదునకుం జెప్పి రప్పరమముని నాకుం జెప్పె నత్తెఱంగు సెప్పెద నాకర్ణింపు మని పలికి యప్పుడమిఱేని కిట్లనియె. 4

సీ. ఓషధు లమృత మయ్యుత్తమవస్తుసం, తతిలోనఁ బుష్పవంతములు మేలు
పుష్పముల్ గొని సురపూజ లొనర్చిన, మానవులకు మంచి మనసు గలుగు
నట్లు గావున సుమనోభిధానము పుష్ప, ముల కయ్యెఁ దద్దివ్యపూజ లిచ్చు
నరులకోర్కులు సుమనస్కతఁ దీర్చుట, నమరులు సుమనస్కు లనఁగఁ జనిరి

ఆ. కంపు రూపుఁ దెలుపుఁ గలిగి యకంటక, భూరుహాదులందుఁ బుట్టినట్టి
పుష్పములఁ బ్రియంబుఁ బొంది కైకొంద్రు ని, ర్జరులు పూజనములఁ గురువరేణ్య.

క. నలినంబులు జాజులునుం, దులసీదళములుఁ బ్రభూతతోషము గీర్వా
ణులకుం జేయును యక్షా,దులకు జలోద్భవము లెల్లఁ దుష్టి యొనర్చున్. 6

క. అరుణంబులును సకంటక, తరుభవములుఁ గటుకగంధధామములు నొన
ర్తురు శాత్రవాభిచారిక, కరణమున నథర్వమాంత్రికతఁ గుసుమంబుల్. 7

తే. భూతరక్షోగణములకు భూపవర్య, తీక్ష్ణగంధపుష్పంబులు దృప్తిఁ జేయు
నలఁప దీపు [1]వలచి పరిమళసుకాంతి, భరితములు నగుపువ్వులు నరులమెచ్చు. 8

క. విను దేవాలయమునఁ బితృ,వనమునఁ బుట్టుకుసుమములు వలదు వివాహం
బునకును శాంతికపౌష్టిక, వనితాజనరంజనాది వర్తనములకున్. 9

తే. కుసుమములగంధమున దేవకోటి వాని
దర్శనంబున యక్షులు దదుపభోగ
మున భుజంగప్రతాన మీమూఁడుదెఱఁగు
లను మనుష్యులు ప్రియ మందు టనఘ కలుగు. 10

క. దేవత లర్హకుసుమపూ,జావిధిఁ బ్రియ మంది యపుడ జనులయెడల సం
భావించి వారికోర్కులు, గావింతురు సఫలములుగఁ గౌరవనాథా. 11

తే. సల్లకీజాతనిర్యాస మెల్లదేవ,తలకు మే లంతకంటె గుగ్గిలము లెస్స
యగలు గంధర్వయక్షోరగాదులకుబ్రి,యంబు ధూపదానమునెడ నధిపవర్య. 12

వ. ధూపదానంబులయందు నధికతరంబు గర్పూరధూపం బని చెప్పి మఱియును.

క. సమధురమును గటువును దీ,క్ష్ణము నగుగంధములధూపకలన వరుస హృ
ద్యములు సురయక్షరక్ష, స్సమితులకును దత్ప్రకారజాతులకు నృపా. 14

తే. తగినయట్టిధూపము దేవతలకు నిచ్చి
పరమపుష్టియు నాయువుఁ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్నగరాక్షసులును
ధూపమున మెచ్చి కోర్కు లిత్తురు కుమార. 15

క. మలయజము నగలు మఱియుం, గలుగు సురభివస్తువులు నికామప్రియదం
బులు వైహారికధూపం,బులయెడ మానవులచిత్తములకు నరేంద్రా. 16

ఆ. [2]దైవతార్చ లపుడు తామసభూతర,క్షోముఖంబు లైనకుత్సితంపు
జాతు లెల్ల దీప సన్నిధి నడఁగు, న ట్లగుట దీపదాన మధికఫలము. 17

క. ఆలోకదాన మన భూ,పాల పరఁగు దీప మీఁగి భావము సద్ధ
ర్మాలోకనశీలం బగు, నాలెస్స యొనర్చినట్టియతనికి నధిపా. 18

---

1 గలిగి. 2. దైవతార్చనపుడు.

తే. ఘృతము సాలమి వర్తి నికృష్ట యగుట, దగ సమర్పించి పెంచుట ధరణినాథ
కానియవి దీపదానవిధానమునఁ బ్ర, కాశవస్తువు దృఢదీప్తికముగ వలదె. 19

వ. అని వెండియు. 20

క. ఒరు లిచ్చినదీపం బప, హరించి తత్పాతకమున నంధుం డగు భూ
వర [1]రథ్యాసభ గుడిపై, గిరి దీపం బిడి విభూతికిం బాత్ర మగున్. 21

తే. ఆలనేయి ముఖ్యము మహిషాదిమేష
జనితఘృతములుఁ దైలంబు మనుజనాథ
మధ్యమము లగుమేదోస్థిమాంసరసము
లరయ నింద్యముల్ దీపసమర్పణమున. 22

క. జ్యోతిస్సాలోక్యకులో, ద్ద్యోతనమహితప్రకాశయోగంబులు పు
త్త్రి తెచ్చు దీపదానము, దాత కొసఁగు నమరపూజితసుఖత్వంబున్. 23

క. దేవతలకు నగ్రపుసం, భావన నుపహార మిచ్చి పదపడి కుడువం
గా వలయు నట్లు సేయని, ధీవిరహితుఁ డసుర యగుట దెల్లం బధిపా. 24

వ. కావున. 25

క. తనయింటఁ గలుగునన్నము, మును దేవతలకు నివేద్యముగఁ జేసి ప్రణా
మనియమసహితసమర్పణ, మునఁ గృతకృత్యుఁడుగ వలయుఁ బురుషుం డనఘా.

వ. పూజకుండు శక్తిసంపన్నుం డయి యొనర్చిన. 27

క. తిలపిష్టము దధిదుగ్ధం, బులు మఱియును ధూపములును బుణ్యపరిమళం
బులు నగుపదార్థములు విబు, ధులకుం బ్రియ మొసఁగు బలివిధులఁ గురుముఖ్యా.

క. ఉపహారసమర్పకుఁ డగు, సుపురుషు గృహదైవతములు శుభములఁ గూర్చున్
నృపవర తత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫలకృత్యుం జేయున్. 29

ఆ. రక్తమాంససహితభక్తపిండముల నుల్లసితలోహితాక్తలాజములను
సురను బలి యొనర్ప నురగయక్షాసుర, ప్రముఖభూతములు శుభంబు లొసఁగు.

క. సౌమ్యాసౌమ్యబలులు విను, సౌమ్యాసౌమ్యప్రకారజనకృత్యంబుల్
సౌమ్యనృపోత్తమ యయ్యై, కామ్యముఁ దత్తత్ప్రపూజ్యకరణిం జేయున్. 31

క. అగ్రప్రదాయి వర్ణస, మగ్రుఁడు బలయుతుఁడు బుద్ధిమంతుఁడు లోకా
నుగ్రహపాత్రము శాత్రవ, నిగ్రహశక్తుండుఁ దత్త్వనిష్ఠుండు నగున్. 32

వ. అనిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రుతో సుమనోధూపదీపబలిప్రదానం
బుల ఫలవిశేషంబు లింకను విన వలతుం జెప్పవే యనుటయు నప్పురుషవరుం

---

1 సభ గుడిపైలోపల, గిరి.

డాకురువంశవరున కిట్లను నహుషువృత్తాంతంబున నది విస్పష్టం బగు వినుము
చెప్పెద. 33

—— భీష్ముఁడు ధర్మజునకు నహుషునిధూపదీపదానవిశేషంబు సెప్పుట. ——

సీ. నహుషుఁడు భూపాలనము సేయు చుండి రా,జన మించుకయు లేక సత్త్వనిష్ఠఁ
బుష్పంబులను ధూపముల దీపముల నివే,ద్యంబుల నమరుల కర్చ లిచ్చుఁ
బితృసంతతికి దీనఁ బ్రీతి యొనర్చు రా,క్షసయక్షభూతభుజంగమాది
తర్పణంబులు సర్వ తానిరూఢములు గా, నివి గోని యొనరించు నిట్లు నిత్య
తే. నిరతిఁ జెల్లించి తత్ఫల[1]పరిణతి ప్ర
దీప్తతేజోవిశేషసంప్రాప్తదేవ
రాజ్యుఁ డై సురమునిగణపూజ్యభావ
మహిమఁ బొందియు దీనిఁ దా మఱవఁ డధిప. 34

క. సురలఁ బితృదేవతలఁ ద, త్పరతను మున్నట్టు లట్ల పన్నుగ సమ్య
క్పరితృప్తులఁ గాఁ జేయుం, బరమకుసుమధూపదీపబలిదానములన్. 35

తే. దానఁ జేసి తదీయమహానుభావ, మంత కంతకు నగ్గల మగుటకతనఁ
దగియె మునివరవాహనత్వంబు నమ్మ,హాద్యుతికి వేయు నేల యవద్యరహిత. 36

క. విను మనుజేంద్రుల కెవ్వరి,కిని లేనివిశేష మతనికిం గలుగుట గ
ర్వనిరూఢి నొంది దుర్వ,ర్తనపరుఁ డై యాతఁ డజగరత్వముఁ బొందెన్. 37

వ. అట్టియెడ బూర్వంబునను జేసిన పుష్పాదిదానపుణ్యవిశేషంబుల మహానుభావం
బువలన నవ్వసుమతీశ్వరు శపించినమునీశ్వరుండు సహాయుం డయి శాపమోక్షం
బు నిర్దేశించెఁ దత్ఫలవిశేషంబునన యశేషదోషనిరసననిపుణుండ వగు నీవప్పు
ణ్యానుష్ఠానంబున కొడవి తని చెప్పి వెండియు. 38

తే. పాండవాగ్రజ నహుషుండు బ్రహ్మసభకు, నాత్మగృహమున కరిగినయట్ల యరిగె
నట్టిపెంపును జనవిభుం డవ్విశిష్ట, దానఫలమునఁ జూవె పొందంగఁ బడసె. 39

క. అని పలికి భీష్ముఁ డిట్లను, విను మెందును దీపదానవిధి మే లనిశం
బును జేయ నూర్ధ్వలోకం,బును గర్తకుఁ బరమదివ్యబోధము నిచ్చున్. 40

క. ఎన్నినిమిషములు దైవత, సన్నిధి వెలుఁగంగఁ జేయు జనుఁడు ప్రదీపం
బన్నిసురవత్సరములు సు,ఖోన్నతి సన్నుతుల నాతఁ డొప్పు దివమునన్. 41

క. అనిన విని ధర్మజుఁడు శం,తనుతనయునితోడ విప్రధనము నపహరిం
చినయాతఁ డేగతిం జను, ననుటయు నతఁ డిట్టు లనియె నన్నరపతికిన్. 42

క. దురితమ్ము లనేకములు గల, వరయఁగ లోకమున వానియన్నిటికం టెన్
ధరణిసురధనము పాపపుఁ,దెరువునఁ గొను టధిక మండ్రు ధీరవిచారా. 43

---

1 పరిణతిని బ్ర, దీప్త.

క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశ మగుట సిద్ధము దానం
జేసి యగును జండాల, త్వాసంగము నపరభవమునందు నరేంద్రా. 44

వ. ఒక్కయితిహాసంబు సెప్పెద నాకర్ణింపుము. 45

ఆ. క్షత్త్రబంధుఁ డనఁగఁగలఁ డొక్కనరపతి, యతఁడు మాలవాని నధికదుఃఖ
భాగిఁ గాంచె గాలిఁ బఱచువిప్రక్షేత్ర,తలము రేణువునకుఁ దలఁగిచనఁగ. 46

క. కని యాధూళికిఁ గడు రో,సినకారణ మేమి యనుడుఁ జెప్పె నతని కి
ట్లని యమ్మాలఁడు దొలుబా,మున నే నొకవిప్రుఁ గొడుక మునులు నుతింపన్. 47

ఆ. పరమనిష్ఠతోడ బ్రహ్మచర్యవ్రత, మాచరింతు భిక్షితాన్న మొక్క
నాఁడు వేడ్కఁ బుణ్యనదితీరమున భుజిం,పంగఁ దలఁచి చనఁగఁ బాపమడరి. 48

క. ధరణీదేవక్షేత్రము, పరాగపటలంబు బహుళపవనంబుగతిం
బరఁగి నరనాథ నా దగు, కరంబునన్నమునఁ బట్టెఁ గడు సాంద్రముగన్. 49

క. ఆదూళితోడఁ గుడిచిన, నీదుర్జన్మంబు వచ్చె నిది యెఱిఁగెదుసం
వేదనము పూర్వపుణ్యఫ,లోదయమునఁ గలిగె నిన్న యొకకల గంటిన్. 50

వ. దానిం జెప్పెద నవధరింపుము. 51

క. ఒకవిప్రవరుఁడు ననుఁ గని, యకటకటా యనుచు నిలిచి యడలకు మీదుః
ఖకలాప మెల్లి వాయును, సకలంబును క్షత్త్రబంధుసంవాదమునన్. 52

క. అనియె నని చెప్పి వీడ్కొని, చని మృతుఁ డై తొంటిబహుళసత్కర్మంబుల్
దను నుత్తమపదమునకుం, గొనిపోయిన నిత్యసౌఖ్యకుం డై యుండెన్. 53

వ. అనిన విని యజాతశత్త్రుండు గంగాపుత్త్రుతో నాకలోకం బేకప్రకారమనో
హారి యై యుండునో బహుప్రకారప్రమోది యై వెలుంగునో యెఱింగింపవే
యనుటయు నతండు పుణ్యకర్మంబు లనేకవిధంబులు గావే కావునం దత్తదను
రూపానేకస్థానం బై నాకంబు నిశ్శోకంబును నస్తోకసుఖకరంబును నై కరం
బొప్పుచుండు గౌతమశతక్రతుసంవాదం బను నితిహాసంబు విను మది భవదీయ
ప్రశ్నంబునకుఁ బ్రాదేశవిశదీకరణం బగునుత్తరం బై యుండెడు గౌతముం డను
మహాద్విజుండు వనంబునం దపంబు సేయుచుండి శుండాలశిశువుం దల్లి లేని
దాని నొక్కెడం గని కారుణ్యంబు వొడమ పుత్త్రునింబోలెఁ బెనిచె నయ్యేనిక
కొదమ కాలక్రమంబున మేటియేనుం గయి మెలంగుచుండె నక్కాలంబున భూ
పాలనంబు సేయుధృతరాష్ట్రుం డనురాజు నాకారంబు దాల్చి నాకపతి య
య్యేడకు వచ్చి యవ్వారణపతిం బట్టి తనకుం గొనిపోవువాఁ డై దీని నా కి
మ్మని యమ్మునిపతి నడుగుటయు నతండు. 54

తే. ఇధ్మములు దెచ్చియిచ్చు నేనిచట లేని, సమయమునఁ గాచు నీపర్ణశాలమ ర్త్య
బుద్ధియుత మిది యీదంతిఁ బుత్త్రుఁబోలెఁ, బెనిచినాఁడ నీకీఁ జాల మనుజనాథ. 55

ఇంద్రునకు మతంగమహామునితో నైనసంవాదము.

వ. అనుటయు నాక్షత్రియజనవిభుండు. 56

చ. మునులకు నేనుఁ గోటికి సమూల్యపుగోవులఁ బుచ్చికొమ్ము వే
యనఘ పసిండి నీవలసినంతయు నిచ్చెద నన్న శైశవం
బున నిది దల్లి లేకునికిఁ బుట్టినయక్కటికంబు పెంపునం
బెనుచుటఁ జేసి దీనిపయిఁ బ్రేమము నామదిఁ గల్గు భూవరా. 57

క. కావున నొల్లను బదివే, ల్గోవుల నిచ్చినను నిష్కకోటి యొసఁగినం
బోవయ్య యేను మొఱ యిడఁ, గా వావిరిఁ గొనఁగఁ దగునె కరిపతి నీకున్.

క. అని మునిపతి పలికిన న,జ్జనపతి వాహనము గాఁగ సామజముం గై
కొనఁ దగదె రాజునకు ని,ట్లనఁ దగునే నీకు విడువు హస్తిఁ బ్రియమునన్. 59

వ. అని రాజసంబు దోఁపం బలుకుటయు నప్పరమద్విజుండు పుయిలోట దక్కి
యి ట్లనియె. 60

తే. పుణ్యకర్ములు హర్షంబుఁ బొందఁ గనుట, పాపకర్ములు శోకార్తి పాలుపడుట
యెచటఁ గల్గు నజ్జముసభ కేఁగుదెమ్ము, దంతి నచ్చట నిచ్చెద ధరణినాథ. 61

వ. అనుటయు నతండు. 62

సీ. వినుము నాస్తికు లగుజనులుఁ బాపాత్మకు,లును గాక యేను వత్తునె మునీంద్ర
యచటికి నన్న నయ్యముఁడు పుణ్యుఁడు తదీ,యాదరం బొప్పదే యనియె విప్రుఁ
డమ్మాట కవ్విభుం డప్పఁ బ్రోచునతండుఁ, దల్లికిఁ దండ్రికి నత్యంతభక్తి
గలవాఁడు నమ్మేలు గను నందు రా నొల్ల, నని పల్కెఁ బల్కిన నత్తపస్వి

తే. రమ్ము మందాకినికిఁ దత్తటమ్ముపొంత, హస్తి విడిచెద ననుమాట యాడ నాతఁ
డతిథిశిష్టాన్నభోజులు నప్రతిగ్ర,హులును గంద్రది సరకు సేయుదు నె యచట.

క. అనినను ముని మేరువనం,బున నీ కొప్పింతు గజముఁ బోద మనుడు న
జ్జననాథవరేణ్యుం డా,తనిమోములఁ జూడ్కి నిగుడ దరహాసముతోన్. 64

క. మృదువులు సత్యోపేతులు,సదయులు భూతహితు లందుఁ జనులజనములు నా
కది యేల వేడ్క నిదె వ,చ్చెద నొండొకమంచిచోటు సెప్పు మనవుడున్. 65

క. నారదమునినాయకునివి,హారస్థల మైనవనమునం దిచ్చెద నీ
వారణము నచటు కిన్నర, ధీరమ్యం బప్సరోమతిప్రియ మనఘా. 66

సీ. అనిన గౌతముపల్కు విని గీతనృత్యాది, చతురులై దేవతాసన్మునీంద్ర
హర్షంబు గావించునట్టివా రచ్చటి, కరుగుదురే నొల్ల నచ్చ టనియె
నరపతి యుత్తరకురుభూము లనిమిష, కమనీయములు సర్వకామ్యవర్షి
యగు నందు వాసవుఁ డట వచ్చికరి నొప్పఁ, గొను మని పలికె నమ్మునివరుండు

తే. గామహింసారహితులకుఁ గాక నాకుఁ
దరమె తత్ప్రదేశం బని దర్పఫణితి
నాడెఁ బతి దాని కాభూసురాగ్రగణ్యుఁ
డిందుగృహమున నిత్తు ర మ్మిభము ననుడు. 67

క. దానరతులు నక్షయము లా,దానవిముఖు లందుఁ జోవుతరముజనులు నా
కా నెలవు సెలవు లే దని, మానవపతి నలుక ముని సమధురవచనుఁ డై. 68

వ. అన్నరనాథుతోడ. 69

సీ. రవిపాఁ నిచ్చెద రమ్ము కుంజరముఁ జే
కొనుటకు ననిన నజ్జనవిభుండు
నుతతపస్స్వాధ్యాయరతులకు గంతవ్య
మచ్చోటు నా కేల యనుడు వరుణు
పురిఁ గుంభిఁ గై కొను పొన మన్న మునిఁ జూచి
యగ్నిహోత్రము నిష్టియజనములును
గలవా రరుగుదురు గాక యన్నెల వొల్ల
నని యాడె భూపతి యతని కాతఁ

తే. డింద్రుకడ మర్త్యకోటికి నిష్ట మచట,గారు నీకిత్తు నని చెప్ప శూరయాజి
వేదిశతవర్ష పురుషులు వోదు రందు, దాని నేఁగోర నని పల్కె ధరణివిభుఁడు.

వ. పలికిన నప్పరమతపోధనుండు. 71

క. రదిఁ గొను మచ్చోటను వే, పొద ప్రాజాపత్యలోకమున కనవుడు నా
కది యేల యశ్వమేధుల,పద మనియెం బతి తపస్విపతి యాతనితోన్. 72

చ. అపగతమోహశోక మగునట్టిది గోగణలోక మిత్తు మ
ద్దివ్యపదు నందు నీ కనినఁ దీర్ఘనిషేవులు గోప్రదానపు
ణ్యపరులు బ్రహ్మచర్యనియమాఢ్యులు నచ్చటి కేఁగువారు దా
నిపయిఁ బ్రియంబు నాదు మది నెక్కొన దక్కడ కేల వచ్చెదన్. 73

సీ. అని ధృతరాష్ట్రుఁ డాడిన ముని శీతోష్ణ, సుఖదుఃఖమిత్రారిముఖము లైన
బహువిధద్వంద్వముల్ పరఁగవు బ్రహ్మలో,కమున నయ్యెడ సామజము హరింతు
గాని రమ్మనుడు నమ్మానవపతి యసం,గులుఁ గృతాత్ములు వ్రతాచలితమతులు
నధ్యాత్మనిరతులు నందుఁ బోదురు గాక, యచ్చటు గాన శక్యంబె నాకు

తే. నవనిసురవర్య యన రాజు నతఁడు సూచి
మునిమహాత్తురుఁ డే నిన్ను ననిమిషేంద్రుఁ
గా నెఱింగితి నెల్లలోకములఁ దిరుగు
దెచట నైనఁ బొందదు గదా యెగ్గు నిన్ను. 74

చ. అనవుడు మ్రొక్కి యింద్రుఁడు మహాత్మ మతంగజహేతువాదవ
ర్తను [1]నను బంపు నీపనుపు దక్కొని చేసెద నన్నుఁ బుత్త్రుఁ డీ
వనకరి నాకు సాధుజనవత్సల యిమ్ము కరంబు నెమ్మి దీ
ని ననియె సాంత్వనంబుగ మునిప్రవరుండు గులప్రదీపకా. 75

వ. అనిన విని యింద్రుం డిట్లనియె. 76

తే. కరి సెలంగి నీమీఁదఁ బుష్కరము సాఁచి
మూరుకొనియెడు నడుగులమ్రోల నిల్చి
ముద్దు గురియుచుఁ బలుమఱు మ్రొక్కు నిట్టి
దాని నిన్నేల పాపుదు మానసీయ. 77

మ. నను నే డాఁచెద నన్న నేబుధులుఁ గానం జాల రక్షీణబో
ధనసంపత్తి నెఱింగి తేర్పడ మునీంద్రా రండు నీవున్ భవ
త్తనయుం డీకరియున్ నితాంతసుఖనిత్యుం బైననాకంబునం
దనపాయస్థితి నత్సుఖత్వమునఁ బెంపారం బ్రవర్తింపఁగన్. 78

ఆ. అనుడు సంతసిల్లి యట్లకా కనిన న,మ్మునివరుండుఁ గురియు మున్ను గాఁగ
నేఁగె దివమునకు మహేంద్రుండు సమ్మోద,భరితుఁ డగుచుఁ గురునృపాలవర్య.

క. అనిన విని భీష్ముతో న,జ్జనపతి యి ట్లనియెఁ దపము సారపుధర్మం
బని యూఁది మీరు సెప్పుదు, రనఘా లేకుండు నే తదధికం బొకఁడున్. 80

వ. అనుటయు నాదేవవ్రతుం డానరదేవోత్తము నర్మిలి నాలోకించి. 81

భగీరథునకు బ్రహ్మతో నైనసంవాదప్రకారము.

సీ. వినుము ధర్మము లెల్ల వినుతకృత్యంబులు, తప మెన్ని యెన్నఁగా ధర్మమొందుఁ
గలదు తపం బనఁగా నియతాశనత్వము భగీరథుఁడు పద్మజునిసభకు
నరిగిన నతనితో నద్దేవుఁ డిందుల, కతులనిర్మలతప మాచరింప
కరుగుదేరంగ నెవ్వరికిని రా దెట్లు,వచ్చితో యనిన నవ్వసుమతీశుఁ

తే. డేను గోదానములును భూదానములును
గన్యకాదానములుఁ దీర్ఘకలనములును
రాజసూయాశ్వమేధాధ్వరములుఁ బెక్కు
సేసినాఁడ వచ్చుట దానఁ జేసి కాదు. 82

మ. అవనీదేవత లొక్కెడం గ్రతువిధివ్యాసక్తులై యుండఁ ద
త్ప్రవిఘాతంబులు దోఁచె నేను రణసంరంభంబునన్ వారి కు
త్సవ మొందించితి వానిఁ బాపి ముద మందన్ వారు నన్ బ్రహ్మపా
లవరిష్ఠావ్యయసౌఖ్య మొందు మని లీలం జెప్పినన్ వచ్చితిన్. 83

1 గుని సూచుచుఁ.

తే. ఆఁకలియు నీరువట్టును నాదరింప
కేను విప్రులపని సేసి యిట్టిమహిమఁ
గంటి నియతాశనత్వము గాక తప ము
నంగ వే ఱొండె ధర్మాభినంద్యహృదయ. 84

చ. అనుటయు బ్రహ్మ యవ్విభున కర్థన లిచ్చి తగంగ గారవిం
చె నధిప నీవు విప్రుల భజింపుము సంయమితాశనుండ వై
యని దివిజాపగాసుతుఁడు సాదరభాషణవృత్తిఁ జెప్పిన
న్విని ముద మంది ధర్మజుఁడు నెమ్మి దలిర్పఁగ నమ్మహాత్ముతోన్. 85

క. పురుషుఁడు శతాయు వనుశ్రుతి, పురుషవరా బాలురైనఁ బొందుదురు మృతిం
జిర మగు నేమిట నాయు వ,చిర మగు నెద్దానఁ దెలియఁ జెప్పుము కరుణన్.

వ. అనుటయు నయ్యఖిలధర్మవేది యవ్విభున కిట్లనియె. 87

తే. అనఘ యాచార మాయువుఁ బెనుచు నదియ
కాదు శ్రీయును గీర్తియుం గలుగఁ జేయు
విను దురాచారుఁ డాయువు పెనుపుఁ బొందఁ
డతని సర్వభూతంబులు నభిభవించు. 88

క. కావున నాచారపరత, భూవర మేల్ సాధుజనులు వోవు తెరువు సం
భావించుట యాచారము, దా వర్ణాశ్రమసమర్థితం బరఁగు నృపా. 89

ఆ. గురునిమాట సరకు గొనమి దుశ్శీలత
పిట్ట పుడుక గోరు పిసుకఁ ద్రుంపఁ
గలవ మఱుగు టుదయకాలాస్తమయసమ
యముల భానుఁ జూచు టాయు వడఁచు. 90

క. విను క్రోధంబును హింసయు, ననృతంబును లేమి సంధ్య లైనం దదుపా
సనము సురపూజనము రే, పొనరించుట చిరతరాయు వొనరించు నృపా. 91

క. పరదారగమన మెప్పుడు, పురుషున కది యెల్లపాపములకంటె నరే
[1]శ్వరవర యాయుస్సంక్షయ, కరంబు దద్వర్జనంబు గడు మే లరయన్. 92

క. [2]పరదారలయందును సఖు, గురువృద్ధనృపాలబాలకులబాంధవభూ
సురవైద్యభృత్యబుధనా,గరకులసతు లాయువునకుఁ గడుఁ జేటనఘా. 93

వ. అని చెప్పి. 94

క. మే లివి గీ డివి యని భూ,పాలక యేఁ జెప్పినట్టిపను లెఱుఁగుము నీ
వోలిన యాయువుఁ బెనుపం, జాలు ననియు నపహరింప శక్తము లనియున్.

తే. తగనియది యెద్ది యైన వ్రతంబు పూని
మాన నోపిన నాయువు మాల్పకుండు

1 శ్వర పరమాయుస్సంక్షయ. 2 పరదారిమయులందును.

నంతటన పోవ దాయు వత్యంతవృద్ధిఁ
జేయుఁ దగినది సేసినఁ జెప్ప నేల. 96

వ. అని పరిభాషించి. 97

క. దేవగృహముకడ వీథిని, గోవాటమునందు రచ్చకొట్టముపొంతన్
భూవర సస్యములను వి, ప్రావిసృజన మొప్ప దండ్రు చారిత్రవిదుల్. 98

ఆ. ప్రాఙ్ముఖుండు నార్ద్రపాదుండు నై భోజ
నంబు సేత మే లనంగ విందు
నిలిచియుండి కుడువు నింద్య మమ్మెయి మూత్ర
సర్జనంబుఁ బాపసరణి యండ్రు. 99

క. అనలము గోవును బ్రాహ్మణుఁ, జన దెంగిలితోడ ముట్టఁ జంద్రార్కుల్ఁ జూ
పను నమ్మెయిఁ దగ దాసన, మును గాంస్యము నవఘ భిన్నములు వర్జ్యంబుల్.

ఆ. వృద్ధు వచ్చునపుడు విను బాలుప్రాణంబు
లెగయఁ జూచు నతని కెదురులేచి
ప్రణతిఁ జేసెనేనిఁ బాదునఁ బడి యవి
దొంటియట్ల నిలుచు దురితదూర. 101

తే. అధ్యయనమున మస్తకం బంటుటయును
నిద్రయును నశుచితతోడ నింద్యకోటి
శిరముఁ గ్రోకంగఁ దగ దిరుసేత మస్త
కంబు తైలంబుఁ బూయఁగాఁ గాదు మేన. 102

సీ. వైరనిర్బంధంబు వలవదు గురునితోఁ, నతఁడు కోపించిన ననుసరించి
తేర్చుట మేలు నిందించుట గురునెడ, నన్నృతమాడుట యాయు వపహరించు
విప్రగోక్షత్రియవృద్ధదుర్బలభార, నహగర్భిణులకు నీ వలయుఁ దెరువు
మాన్యభూదేవుని మంగళంబుల వన,స్పతులను వలగొని చనఁగ వలయుఁ

తే. బంచదశిని జతుర్దశిఁ బద్మమిత్త్ర
వసుతిథుల జన్మతిథులందు వలయు బ్రహ్మ
చర్య మడుగు లొండొంటితోఁ జనదు తోమ
దోషములు గొండియముఁ గ్రూరభాషణంబు. 103

తే. అంగహీను దరిద్రు విద్యావిహీను, రూపహీనునిఁ దెగడుట పాప మండ్రు
వేదదేవతానిందలు వేతనార్థ,కముగ జోస్యంబు నడపుట కల్మషములు. 104

సీ. దంతధావనము మూత్రపురీషసర్జనం,బులు మౌనియై చేయవలయు నుభయ
సంధ్యల నిద్రింపఁ జనదు తండ్రికి రేపు, మ్రొక్కి యాచార్యవిప్రులకు వరుస
మఱి మ్రొక్కునది వీరి కెఱుఁగుట దక్క దే,వార్చనంబునకు ము న్నన్యుకడకుఁ
జనఁ గాదు గర్భిణీసంయోగ మొప్పదు,పరిణయంబునకు ముం సురతసుఖము

తే. ననుభవించిన నవకీర్ణ యండు రట్టి,యఘము వోవుఁ బ్రాయశ్చిత్త మాచరింప
నుత్తరము పడమర దలయుఁగ శయింపఁ,దగదు శీర్ణతల్పంబునిద్రయును గీడు.

క. సితపీతంబులు ధార్యము, లతులమతీ కుసుమకోటియందుఁ గృతస్నా
నత రే పాపము శుచితా,చ్యుతుఁ డగు సుస్నాతుఁడేని నొడలు దొడసినన్.

తే. నీళ్లనాడక మును పూఁత నింగితంబు, చీర తడితో విదిర్చుట సెట్ట యొరులు
గట్టి విడిచినవస్త్రంబు గట్టఁగాదు,మడత మార్చు టొప్పదు [1]కడుమాపు డైన.

క. వలవదు వటపిప్పలముల, ఫలములు సమలంగ మేడిపండ్లును దగ దా
వుల మేఁకల నెమిళులయొఱ, చులుఁ గానివి యవిహితంపుఁజోటుల నధిపా. 108

క. విను[2]మొరుచూచిన మూచూ,చినభోజ్యము నింద్య మన్యచిత్తముతోడం
గొనఁదగ దాహారము పొ,త్తునఁ గుడుచుటయఘముగూడుదూషించుటయున్.

క. చేతఁ గొని యుప్పు [3]నమలుట, రాతిపయిని నుప్పు గొనుట రాత్రి దధిమధూ
పేతంబుగఁ గుడుచుట ధ,ర్మేతరములు సేయి సక్తు వెగ్గు నరేంద్రా. 110

క. ఒకళులు సూచినయది వా, రికిఁ బెట్టక నమలుటయును బ్రీతిం బసపం
క్తికిఁ దెచ్చినచుట్టలు నే, ఱొకభంగిం గుడువఁ గుడుపు నుఱు విషభుక్తిన్.

క. నేయి మధువు సక్తువు దధి, పాయసము జలంబు భుక్తపరిశిష్టము భూ
నాయక యెరికి నిడఁ దగ, దాయువు పెంపారఁ గోరు టాత్మఁ గలిగినన్. 112

తే. అంగుళాగ్రముల్ సిటికెనలందు మొదళు
లనఘ దేవర్షితీర్థము లనఁగఁ బరఁగు
వరుస వలకేలియుప్పలవాయి పైతృ
కంపుఁదీర్థంబు తర్పణకార్యమునకు. 113

క. ఆచమనపూర్వకంబుగ, నాచరణీయంబు సర్వ మగుతర్పణముల్
వాచగపరుషత క్రోధం, బాచారవిధిజ్ఞ లఘము లంద్రు కుమారా. 114

క. దినమునసురతం బెయ్యెడఁ,జవదు చెడిపఁ గన్యఁ గవయఁజవదు పతిత నం
టనిదాని నగ్నఁ జూడం, జన దుమిసిన వార్పు కునికి సత్యుతుఁ డైనన్. 115

ఆ. అట్టియెడలఁ దనకు నాచమనము దొర
కొసక యున్న సూర్యుఁ గనుచుఁ బ్రణవ
కలనతోడఁ గూడ వలచెవి ముట్టుట
శుచిత నిచ్చు నండ్రు సూరిజనులు. 116

ఆ. భగిని గురుని మిత్త్రుఁ బండితు వంశజుఁ, బేదవడినఁ దెచ్చి ప్రియముతోడఁ
దనగృహమునకల్మి కనురూపముగఁ బ్రోవు, పెనుపు సేయు నాయువునకు సిరికి.

క. పారావతములు శుకములు, శారికలును బుష్పలతలు జనవర పసిఁడిం
దారమున నైనముట్టులు, నారయ గృహమంగళంబు లాదర్శములున్. 118

---

1 క.ఉమాపు డైన. 2 మాచూచిన; మాన్పూచిన. 3 నంజుట.

తే. గ్రువ్వ గ్రద్ద దివ్యాయుపుఁబ్రువ్వ గూబ
యిల్లు సొచ్చిన శాంతి సేయింప వలయుఁ
జదువుఁ గుడుపును సందెలఁ జనదు రాత్రి
యైనఁ బితృకార్యములు సేయు టఘముఁ జేయు. 119

క. కులమును రూపము శీలముఁ, గలకన్య వరించి యందుఁ గనినయపత్యం
బులకుఁ దగ నడపునది మం,గళములు గృతదైవపైతృకక్రియుఁ డగుచున్. 120

తే. వలయుఁ బ్రాఙ్ముఖోదఙ్ముఖత్వముల నొకటి
తారకంబులుఁ దిథులును వారములును
జోస్యు లెఱిఁగించినవి మేలు సువ్రతైక
లోల మంగళిపనికిని దైలమునకు. 121

క. వినుము సపిండీకరణ,మ్మున నేకోద్దిష్టముననుభోజనవిధి వ
ర్జన మొప్పు నావఁటింపక, చన దామెతఁ గుడువఁ బోవ సజ్జనవినుతా. 122

క. తల్లికిఁ దండ్రికి సుతులకు, నెల్లవిధంబులను వలయు హితములు సెప్పన్
మల్లకుఁడు గాక కర్జము, [1]సల్లభ్యము గాఁగఁ జూచి సౌజన్యనిధీ. 123

సీ. క్షత్త్రియుం డశ్వంబు గజమును రథమును, నెక్కనేర్పులు గనుఁ బెక్కుగఱచి
నానాయుధాభ్యాసనైపుణంబునఁ బొల్చి, యుద్ధతంత్రములకు నోహటింప
కుండెడుమదిఁ బేర్చి దండనీతికి బోధ,కం బగునట్టిశాస్త్రంబు మొదలు
గాఁగ గాంధర్వంబుఁ గామతంత్రంబు లో,నుగ శాస్త్రములనెల్లఁ దగినభంగి

ఆ. నలవరించి మున్న యధ్యయనంబునఁ, జొరవు గలిగి ధర్మచరణవేది
యై ప్రజాభిరక్ష యధ్వరకరణంబు, వలను మెఱసి నడప వలయు నధిప. 124

క. విను వర్ణాచారంబుల, ననఘ యిచటఁ దెలుపఁ దొడఁగ నైనను మును లీ
వను లాయుర్వృద్ధికరము, లనుటకతన వానె నీకు నై చెప్పంగన్. 125

సీ. అధిప రజస్వల నంటుట కల్మష, మాచరితస్నాన యైనసతిఁ జ
తుర్థదినంబున దోషాసమయమునఁ, జెందంగఁ దగు నండ్రు గొంద ఱార్యు
లేనవునాఁ డొంద నింతియు షష్ఠాహ,మునఁ బొంద మగవాఁడుఁ బుట్టు వినుము
మఱియును సమవిషమము లగుదివసంబు,లం దోలిఁ బురుషుండు నంగనయును

తే. సంభవింతు రిట్టులు షోడశంబుదాఁక, నెల్లనాఁడును ఋతుశక్తి యెడలకుండ
నెట్టకార్యము గల్గిన ఋతుమతీస,మాగమము దప్ప నీ కున్ననాయ మెక్క.

క. విను మాచార మవశ్యం,బును నడపఁగ వలయు ధర్మమున కది మూలం
బనఘా ధర్మం బాయువుఁ, బెనుచును లక్ష్మిని యశంబుఁ బెం పొందించున్.

తే. ఇన్నియాచారములలోన నెక్క డండ్రు
సకలభూతంబులందును సదయుఁ డగుట

1 సల్లాపము గాఁగ.

యాదిమును లట్లు గావున నఖిలవర్ణ
ములకు దయకల్మి పెద్దయు వలయుగుణము. 128

క. ఈయాచారాధ్యాయం, బాయుశ్శ్రీకీర్తికారి యగుఁ బాపంబుల్
వాయం జేయును బృథివీ, నాయక సద్భక్తిఁ జదివినను దగ వినినన్. 129

తే. అనినఁ బ్రీతుఁడై పాండునృపాగ్రతనయుఁ
డమరతటినీతనూజుతో నన్నదమ్ము
లేమివిధమునఁ దమలోన నెనసి నడచు
వార లెఱిఁగింపు మనుటయు గారవమున. 130

వ. అతం డతని కిట్లనియె. 131

క. విను భక్తియు వెఱపుఁ గలిగి, యనుజన్ములు పెద్దవాని నారాధింపన్
జనవర యతండుఁ దమ్ములఁ, గొనియాడన్ సిరికిఁ బట్టగుదు రుజ్జ్వలులై. 132

క. అనుజుఁ డొకఁడు వెంగలి యైనను దప్పెడుఁ గాని పెద్దనకుఁ గార్యజ్ఞా
ననిరూఢి లేక తక్కిన, ననుజన్ములు సిక్కువడుదు రవనీనాథా. 133

చ. జనవర యన్నదమ్ములు ప్రసన్నమతిం గలకల్మి పంచి కు
డ్చిన వినుతించు లోకమును శ్రీయుఁ బొరిం బొరిఁ బెంపు నొందు లో
భనిరతిఁ బెద్ద కాసపడి పాడి దొఱంగినఁ బ్రాణగోష్ఠపుం
బను లగు నవ్విధంబు మనపట్టిది గాదె జగం బెఱుంగఁగన్. 134

తే. తండ్రిపిమ్మట నన్నయ తండ్రి పిన్న, వారలకు నెల్ల నాతనివనిత దల్లి
దల్లిగడచన్న నని చెప్పి తాతమఱియు, మనుమనికి నిట్టు లను నభిమన్యుపౌత్ర.

క. మానవనాయక యగ్రజుఁ, డైనను ననుజన్ముఁ డేని నన్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ, డైన నతఁడు దండ్యుఁ డండు రవనీపతికిన్. 136

వ. అని సహోదరప్రకారంబు సెప్పి వెండియు 137

క. విను మప్పఁ దల్లియట్లుగఁ, గొని నడపఁగ వలయుఁ జన్ను గుడిపి పెనిచె నె
వ్వనిత యదియు నాతనికిని, జననీసమ యండ్రు బుధులు సౌజన్యనిధీ. 138

క. జనకుండధికుఁ డుపాధ్యా,యునకుఁ బదిమడుంగు లెక్కు డుర్వీనాథా
జనకునకు దశగుణంబులు, జనని గురుత్వమున నిది ప్రశస్తము శ్రుతులన్. 139

క. జననీజనకులచే నగు, జననం బాగమము దనువిషయ మనిచెప్పన్
విను మాచార్యువలన నొం,దినపుట్టజరామరంబు దివ్యంబు నగున్. 140

వ. కావున గౌరవంబున నాచార్యుండు సర్వాధికుండు 141

క. అని యిట్లు సుప్రసంగం,బున గురుజనతారతమ్యములు సెప్పినఁ దా
విని శంతనుతనయున కి,ట్లనుఁ బాండునృపాగ్రతనయుఁ డతులితభక్తిన్. 142

క. భూసురులకు నృపులకు నుప,వాసము దగుఁగాని యన్యవర్ణులకుఁ గదీ
యాసక్తి గలిమి పెద్దయు, దోసం బని విందు ధర్మధుర్యస్వాంతా. 143

భీష్ముఁడు ధర్మరాజున కుపవాసవిధివిశేషంబు సెప్పుట.

వ. ఉపవాసవిధియోగ్యతయును దత్ఫలవిశేషంబును విన వలతుం జెప్పవే యనుట యు నప్పురుషవరుం డప్పుడమితేనితో దీని నీవు న న్నడిగినట్ల యే నంగిరసు నడిగిన నమ్మునిపతి నాకుం జెప్పె నత్తెఱంగు సెప్పెద నాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 144

క. రాత్రిత్రయంబు బ్రహ్మ,[1]క్షత్రియులకు నుపవసింపఁ జనుఁ దదధికముఁ గా
గాత్రస్థితిఁ దప్పింపని, మాత్ర[2]సయిన మేలు కురుసమాజవరేణ్యా. 145

క. విను వైశ్యులకును శూద్రుల,కును నాలుగుగుడువు లుడుగుకొలఁదికి మిగులం
జన దుపవసింప నుపవా,సనిరూఢత పెంపు కల్మషము వారలకున్. 146

ఆ. పౌర్ణమాసిఁ బూర్వపక్షాష్టమీచతు,ర్దశుల నుభయపక్షవశత వచ్చు
షష్ఠిఁ బంచమిని సునిష్ఠమై నుపవాస,మున్న వివిధశుభము లొలయు నండ్రు.

సీ. ఏకభుక్తవ్రత మెంతయు నిష్ఠ మా,సం బెల్లనడపిన సద్ద్విజుండు
సుభగాకృతియురూపశోభితాంగనయు స,త్సుతులును ధనధాన్యతతులు భోగ
ములు సద్గుణంబులు భూరియశంబును, మొదలైన బహుశుభంబులకుఁ బాత్ర
మగు నేడుకాల మయ్యతులవ్రతము సల్పి, యఖిలభూలోకసౌఖ్యములుఁ ద్రిదివ
తే. మోదమును గంద్రు రెండును మూఁడునాళ్లు
నీక్రమంబున నోపిన క్లెక్కినట్టి
దినము లెడ పెట్టి కుడుచుచు ధృతి నోకేఁడు
నడపువారల తెఱఁగు లేర్పడఁగ వినుము. 148

క. ఎక్కుడుదినముల శుభములు, నెక్కు నఖిలవైభవములు నెక్కు దినమునం
దక్కక యుండెడుకాలము, నెక్కు మహత్త్వతయు నెక్కు నిభపురనాథా.

తే. వత్సరం బెల్లఁ బక్షోపవాసనియతిఁ, గడపినతనికిఁ బుణ్యలోకంబు లెల్ల
వాసభూములు మాసోపవాసవృత్తి, నైన బ్రహ్మలోకంబుసౌఖ్యంబు గలుగు.

ఆ. ఎంతనిష్ఠ గలిగె నేనియు మాసంబు, లోనియంత యెక్కుడైనదినము
లధిప యుపవసింప నగుఁ గాని మాసాధి,కోపవాసవృత్తి పాప మండ్రు. 151

వ. యుగసామర్థ్యంబునను బురుషమహానుభావవిశేషంబునను జేసి యుపవాస వ్రతంబు మహాధికకాలకృతం బయినను గీడుం జేయక యత్యంత ఫలప్రదం బై యుండు. 152

తే. మాతకును వేదమునకు ధర్మంబులకును
బరము లగుగురుశాస్త్రలాభములు లేవు
తపము లే దుపవాసవ్రతంబుకంటె
నధిక మైనది యండ్రు మహాత్ము లనఘ. 153

1 క్షత్రమునకు. 2 మయిన మేలు.

తే. పావనంబులలో నెల్ల బ్రాహ్మణుండు, పరమపావన మను శ్రుతి పౌరవేంద్ర
యట్లు గావున భూదేవతార్చనంబు, భక్తిసంభృతముగ నడపంగ వలయు. 154

వ. అప్రసక్తం బైనను నీయర్థంబు విన వలయునట్టిది గావునం జెప్పితి నని పలికి
వెండియు. 155

చ. అనశననిష్ఠఁ జేసి సుర లాదిమునుల్ మహితానుభావు లై
రనఘ సహస్రవర్ష సమనంతరకల్పిత మైన యేకభు
క్తనియమతంత్రముల్ నడపి గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియె మహోపవాసములఁ [1]గాని ఫలంబులు లేవు భూవరా. 156

క. కావున నుపవాసవ్రత, సేవనము శరీరమునకుఁ జిత్తంబునకుం
బావన మైహికమహిమయు, దేవనిలయసుఖము నివ్విధిఁ దనుకూరున్. 157

క. పర మగునీవ్రతమున కం,గిరసుఁడు దర్శకుఁడు తత్ప్రగీతవిధమునన్
నరు లెవ్వరు దర్శకు లగు,దురు వారిం బొరయ వేమిదుఃఖములు నృపా. 158

క. ఈతంత్రంబు పఠించినఁ, బ్రీతి వినినఁ బాయు బహుదురితములు దిర్య
గ్జాతులభావ లెఱింగెడు, నాతెలి వగు నపరభవమునందు నరులకున్. 159

వ. అనిన విని ధర్మజుండు సర్వధర్మజ్ఞానమాననీయునితో యజ్ఞకర్త యగుట మేలని
మీరు పెక్కెడలం జెప్పితిరి యజ్ఞంబు ధనధాన్యవిభవసహాయసంపన్నులకుం
దక్కం దక్కటివారలకుం జేయ శక్యంబు గామి నెల్లం బెల్లవారికి ననుష్ఠింప
నయ్యెడునట్టిపుణ్యకర్మం బెయ్యది యుపదేశింపవే యనుటయు నమ్మహీపతికి
నమ్మహాత్ముం డి ట్లనియె 160

క. నరవర యర్థంబులునుం, బరివారము లేకయును శుభస్థితిఁ జేయన్
దొరకొని యుండుట గని యం,గిరసుం డుపవాసముం బ్రకీర్తించెఁ దగన్. 161

క. ఉపవాసాయాసంబును, నృపముఖ్యా దుస్సహముగ నీవు దలఁచి య
జ్ఞపరత్వము దుర్ఘట మను,నెప మిడి యి ట్లడిగి తని మనీషం గంటిన్. 162

వ. అనశనవ్రతంబులందును జులుకని తెఱం గెఱింగించెద. 163

చ. పగలును రేయుఁ గుడ్చి జలపానము లోనుగఁ గుడ్చునష్ట తు
ష్టిగ నొనరించి మర్త్యుఁ డొకటిన్ నడుమన్ మఱి యెప్పు నంట కే
మిగతిని బాపముం బొరయమిం దలకొల్పుచు హోమకార్యముం
దగుమెయిఁ జేయుచున్న విను తంగెటి జు న్నగు నూర్ధ్వలోకముల్. 164

వ. ఇది మేలితెఱంగు గొందఱు దుష్కరంబుగాఁ దలంతు రట్టివారలు దమ
యోపినభంగుల నంగిరసుం డుపదేశించినయుపవాసవ్రతవిశేషంబు లనుష్ఠించు
వా రని చెప్పిన నప్పౌరవోత్తముం డయ్యుత్తమబోధనిధికి నమస్కరించి

1 గానిపదంబులు.

యధ్యాత్మికవిద్యాబోధకప్రకారంబు లగువాక్యసంచయంబులు పెక్కుడలం
గృష్ణద్వైపాయనాదిమునీంద్రులును గృష్ణుండును నాకర్ణింప నుపన్యసించితిరి
కృష్ణశ్రోతృత్వంబు మహార్హతమంబు గృష్ణునియున్నరూ పెఱుంగుటయు
నత్యంతసంభావనీయంబు. 165

ఆ. ఎవ్వఁ డెఱుఁగఁబడిన నెఱుఁగంగఁ బాలివి, యైనయెల్లయవియు నవగతంబు
లగుట నాపరాశరాత్మజుఁ డాశ్రిత, కోటి కర్థిఁ గృష్ణుగుఱించి చెప్పె. 166

క. కావున నధ్యాత్మికవా,క్యావలికిం జేరుగడ మహామహిమపదం
బై విలసిల్లెడుఁ గృష్ణుఁడ, యే వినఁగా పలతు నమ్మహితవాక్యంబుల్. 167

వ. అని పలికి యింకను నధ్యాత్మవిద్యావివరణంబు లగువాక్యంబు లనుగ్రహింప
వలయు నని సంప్రార్థనంబు సేసిన నప్పార్థివాగ్రగణ్యుతో నక్కురువరేణ్యుండు
హరసనత్కుమారసంవాదంబు సెప్పెద నది యధ్యాత్మవిద్యోపకారప్రకారంబు
లైనయుపన్యాసంబుల నొప్పి యుండు విను మని యిట్లనియె. 168

హరసనత్కుమారసంవాదప్రకారము.

చ. హరుఁడు సనత్కుమారుకడ కర్థిమెయిం జనుదేర నమ్మునీ
శ్వరుఁ డుచితాసనాదు లుపచారవిధిజ్ఞతఁ దా నొనర్చి యా
దరభరితాత్ముఁ డై యభిమతం బగుకార్య మనుగ్రహింపు త
త్పరమతి నిర్వహింతుఁ' దగ దానిఁద్రిలోచన మృత్యుమోచనా. 169

తే. అనిన నీతోడిగోష్ఠికి నర్థి పుట్టి, యరుగుదెంచితిఁ దమ్ముఁడ యని ప్రమోద
మెసఁగఁ బల్కి యప్పరమేశుఁ డిట్టు లనియె,నఖిలలోకార్చితుం డగునతనితోడ.

క. ధ్యానమున దర్శనీయుం, బై నది యేవస్తు వెన్ని యనఘచరితస
మ్మానితతత్త్వంబులు సం,ఖ్యానము యోగంబు నెట్టిగతులం జెల్లున్. 171

వ. చెప్పుము మఱియు నధ్యాత్మవిషయంబు లగువిశేషంబులును వివరింపు మనుట
యు నయ్యంభోజసంభవసంభవుం డయ్యభవున కి ట్లనియె. 172

క. అరయఁగఁ దత్త్వము లనునవి, యిరువదినా ల్గండ్రు గొంద ఱిభదనుజహరా
యిరువదిమూఁ డనుటయుఁ గల, దిరువదియే నండ్రు వాని నే నె ట్లనినన్.

క. ఇరువదిమూఁ డనువార, ల్గిరిజేశ్వర ప్రాకృతుల్ నలీమసవిధ మ
త్తెరువు మనోబుద్ధులు వా, రరయఁగ నొక్కండ యందు రది యట్లుండెన్.174

క. ఇరువదినా ల్గనువారలు, నరసి మనశ్శుద్ధి బుద్ధియనుకానొప్పన న
ప్పురుషునఁ బలికెద రేఁ గను, తెరువున విను తత్త్వవిధము దేవస్తుత్యా. 175

తే. పంచవింశ మధిష్ఠానభావ మొంది, విలసనము నిచ్చుఁ దగఁ జతుర్వింశతికిని
దన్న కని తనయందు డిందంగఁజేయు, దాన నప్పిండు గలయదిలేనియదియు,

వ. చతుర్వింశతితత్త్వంబులు వివరించెద. 177

తే. అవధరింపుము భూతంబు లయిదుఁ దద్గు
ణములుఁ బదియింద్రియములు మనంబు బుద్ధి
యును మహేశ యహంకారమును బ్రకృతియు
నాఁగఁ దత్త్వంబు లిరువదినాల్గు వొలుచు. 178

వ. ఆచతుర్వింశతితత్త్వంబుల నధిష్ఠించి యుండుతత్త్వంబు నిర్దేశించెద. 179

క. [1] దేహం బని యెడ నెరవున, నూహించును బుధుఁడు దాన నుండుం గాష్ఠ
స్వాహాప్రియుక్రియఁ బురుషుఁడు,సోఽహమనినకాన్పురుద్రయతనిఁగనుటగున్.

క. ఈనెఱి నిలుచుట గలుగదు, మానేర్పావంతు లైనమానవులకు ని
ష్ఠానూనతపోవర్తకు, లైనను గార్హస్థ్యబహుముఖాత్మకు లగుటన్. 181

వ. శ్రుతి పురుషు నమృతార్థతత్త్వం బనియు బ్రహ్మంబనియు నిర్దేశించి. 182

తే. అన్ని తత్త్వంబులకు నమృతార్థతత్త్వ, మెక్కు డది యీశ్వరంబు ననీశ్వరంబు
సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ,గనిన మృత్యుజాలముచిక్కు గడవ వచ్చు.

క. అనఘ యనులోమమునఁ దోఁ,పునుబ్రతిలోమమున లయమువొందుటయును గ
ల్గును సర్వతత్త్వముల కవి, యొనయిక బ్రహ్మమును గలయు నేకత్వ మగున్.

తే. ఉత్తమశ్రద్ధ లేకున్నఁ జిత్త మేక,ముఖముగా కున్న నింద్రియముల జయింప
కున్న వేదంబు సదివక యున్న సతని, కీపరిజ్ఞాన మీఁ దగ దిద్ధచరిత. 185

వ. అని చెప్పి తదనంతరంబ యధ్యాత్మంబుల నధిభూతంబుల నధిదైవతంబుల నుప
న్యసించె నాసనత్కుమారుండు దత్ప్రపంచంబు నారదునకుం జెప్పుట యేను
నీకెఱింగించి యప్పరిపాటి నిన్ను మున్న వినిపించితి ధర్మనందనా యమ్మునిపతి
మఱియు నప్పశుపతితో ని ట్లనియె. 186

ఆ. సకలజంతువులకు సామాన్య మధ్యాత్మ, మాది గాఁగఁ గల్గునంతవట్టు
నిట్లు గాఁగ నెఱుఁగు టెఱుఁగుట యొండుమైఁ,గనుట యెఱుక గాదు కామదమన.

క. విను మధ్యాత్మప్రభృతులు, గని రేము న్నమరదనుజగంధర్వులునుం
గనుటయుఁ గల్గునె బ్రహ్మం,బునయున్నిజంబు తత్ప్రబోధం బసదే. 188

క. ఓంకారవాచ్య మది యన, హంకారనిరూఢభావనారాధ్యము ని
ష్పంక మశీత మనుష్ణము, శంకర మఖిలంబునకుఁ దృపాహారము శివా. 189

తే. అప్రమేయ మవిజ్ఞేయ మచల మాది, విరహితంబు నితాంతంబు విమల మవ్య
యంబు పుండరీకాక్ష మనక్షువిషయ, మచ్యుతము సదసత్పరమైక్యభాసి. 190

క. అది నారాయణుఁ డోకనికి, విదిత మతనివలన సురలు వివిధమునులు ని
ర్మదసిద్ధసాధ్యగణములు, మొన లగునర్హాలసుబోధములపోల మయ్యెన్. 191

1 దేహమని యెట్టి వెరవున; దేహం బనియెడి వెరవున.

వ. అట్లయిన నాతత్త్వంబుదృశ్యత్వంబు నిగూఢంబు గా దెట్లనిన వినుము బంధ
విముక్తుండు గదా కనువాఁడు. 192

చ. స్మరహర పొందు నింద్రియసమాజయుగంబు మనంబు బుద్ధియుం
బరువడి మై నహంకరణబంధము వాసినజీవుఁ డత్సము
త్కరసహితంబు గా నతఁడు దాఁ బరతత్త్వమునందు లీనతం
బొరయును దాని నెవ్వరు ప్రబోధముగాఁ గనువారు సెప్పుమా. 193

క. భూతము లన్నియు నడఁగిన, యాతఱిఁ దనుఁ దాన కనుచు నంజనరహిత
త్వాతిశయ మెసఁగ వెలిఁగెడు, నా తెలి వాతత్త్వమునకు నమరు మహేశా.

ఆ. అని సనత్కుమారుఁ డభవుతో మఱియు నిట్లనియె దేహవర్తు లైనదైవ
తముల నెల్ల నాదరమున నాకర్ణింపు, మేర్పరింతు యోగహితము గోరి. 195

సనత్కుమారుఁడు శివునకు దేహాంతర్గతదైవతములం దెలుపుట.

సీ. జిహ్వ సోముఁడు వాణి శిఖి ఘ్రాణమున గాడ్పు, దానంబునందు శతహ్రదాలి
వ్యాన స్తనాంతరవర్తు లై పర్జన్య, గగనముల్ బలమునఁ గౌశికుండు
మతి నపానమున సమానంబునందు నీ,శానమిత్త్రాప్సరస్సమితు లక్షు
లందు సూర్యుఁడు మేన నంఘ్రులఁ జెవి భూమి, ధరణిధరుండు దిక్తతి యుపస్థ

తే. మునఁ బ్రజాపతి బుద్ధియం దనఘ బ్రహ్మ
యుండు నింతకు బుధ్యమానుం డనంగ
వెలుఁగునాత్మ యధిష్ఠాత విను ప్రబుద్ధుఁ
డన నబుద్ధుండు నా నొప్పు నతఁడు మఱియు. 196

క. ఈదైవతముల సన్నిఁటి, నాదరమునఁ గనుచు యోగి యచలితనిష్ఠన్
[1]వేదమయా మూర్ధగతుం, డై దక్షిణపేర్మి నిలుపుఁ బ్రాణము లచటన్. 197

తే. అపుడు బుధ్యమానునిఁ గనునవ్వరిష్ఠ
తత్త్వ మవ్యక్త మంత్రు తద్దర్శి యగుఁ బ్ర
బుద్ధుఁ డాతని నతని నబుద్ధుఁ డెఱుఁగు
చుండు నివి యాత్మదశ లతఁ డొకఁడ యనఘ. 198

క. ఇవ్విధము గాంచుయోగికి, నెవ్వరు సరి గారు యతు లనేకు లచలు లై
యవ్వస్తువు గోరుదు రది, దవ్వారులకు యోగితతికిఁ దక్కు మహేశా. 199

ఆ. క్షరుఁడు నక్షరుండుఁ బరుఁడును నందు ర,వ్వినుతదశలఁ బంచవింశకుఁడు ప్ర
బుద్ధనాముఁ డతఁ డబుద్ధునిఁ [2]గనుఁ బురు,షవిధము గను ప్రకృతిసంగ మెఱుఁగు.

క. విను షడ్వింశుఁ డబుద్ధుం, డనఁ జను వాఙ్మనసములకు నందక యునికిం
దనుఁ గా నాతత్త్వంబుం, గనిన ప్రబుద్ధుండ యతఁడు కామధ్వంసీ. 201

---

1 వేదమయోర్ధ్వగతుండై, ప్రాదక్షిత. 2 గనియెఁ బూ, ర్ష విధము.

క. వేఱుగఁ గనినం బ్రకృతికి, జూఱ విడిచినట్లు తనదు సుజ్ఞానము న
క్కాఱు విడిచి తనకంటెను, మీఱ నొకటి లేమి గాన్పు మెయికొనవలయున్.

వ. అని చెప్పి. 203

తే. తత్త్వమునఁ గల్గుమూఁడవస్థలను దెల్ల
ముగ భవద్భవ్యసన్నిధి నిగదనమునఁ
గూర్చు టఖిలేశ నీ వెఱుంగుటయు నాకు
నెల్లయోగిజనంబులు నెఱుఁగు టయ్యె. 204

వ. అని పలికి మునిజనకృత్యంబులు వివరించెద నవధరింపు మనుమాటయు సువ్య
క్తంబుగా నాడి యాక్రీడాతపస్వికి నప్పరమయశస్వి యిట్లనియె. 205

క. ముని వనమున శూన్యాలయ,మున నైన గుహానికేతమున నేనిసి నా
సనబంధధీరుఁడై మన,మునఁ గొని యింద్రియమువిషయమునఁ బెడఁబాపున్.

క. గురునుపదేశము నడపుం, బురహర విణ్మూత్రవేగముల నాఁకలితోఁ
బొరయం డయ్యైభ్యసనము, గురువుగ నాహార మెపుడుఁ గొనఁ డేచవులన్.

క. కుడిచినయప్పుడ యోగము, దొడఁగుటయును వలదు మనసు దూలకయుండక్
మృడ వినుము బుద్ధిఁగొని యెక్కుడునిష్ఠను వలయు దానిఁ గుదియింపంగన్.

క. అది గుదిసిన విజ్ఞానము, గదలక నిర్వాతదీపకాంతియుఁబోలెం
బొదలును జిత్తంబును నుప, లదశాసంప్రాప్తి నిశ్చలం బగు దానన్. 209

తే. అనఘ నిర్జననిశ్శబ్ద మైనయట్టి,చోట హృదయస్థుఁ డగు దేవుఁ జూచుపనికి
వలయు లే కున్న శబ్దసంకలితమేని, సజ్జనాన్వితస్థల మార్యసమ్మతంబు. 210

క. విను తమము నిస్తమముఁ జే,తనారహితచేతనానుధామయతాస్థా
ననిరూఢము నగుతత్త్వము,గను నిన్నియుఁ గలుగు యోగి కరుణామూర్తీ. 211

క. మదనహరా యోగనిరతు, లది గని దుఃఖములఁ దొఱఁగి యజరామరతా
స్పద మగు నెలవున నిలుతురు, పొదలుదు రణిమాదిచయవిభూతిపదమునన్.212

వ. అని మఱియును. 213

తే. యక్షగంధర్వసిద్ధసాధ్యాదిభూత
కోటికంటెను మిగిలి యోగులు నిజేచ్ఛఁ
బరఁగుదురు భవ్యయోగతత్పరుల మేము
నిట్టు లగుట యోగీశ నీయెఱుఁగుపనియ. 214

వ. అని నిజసహజన్ములయినసనకసనందనసనత్సుజాతులం దలఁపించినవాఁ డయి
వెండియు. 215

తే. యోగధర్మంబుకంటెను నుత్తమంబు, గలుగ నేరదు ధర్మ మొక్కటియు నపున
రాగమం బగుపదమున కరయ నిదియ, మేటినిచ్చెన సంయమికోటి కెల్ల. 216

క. యోగంబు తెఱఁగు సెప్పితి, భోగివరాభరణ సాంఖ్యమును జెప్పెదఁ ద
ద్భాగు లగునైష్ఠికులు భవ, సాగరముం గడతు రైక్యసంబోధమునన్. 217

సనత్కుమారుఁడు రుద్రునకు సాంఖ్యయోగంబు తెఱం గెఱింగించుట.

వ. కావున సత్యాదరంబున నాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 218

ఆ. ఇంద్రియములకంటె నీశాన మన మహం, కారతత్త్వ మంతకంటె దాని
కంటె బుద్ధి బుద్ధికంటెఁ బ్రకృతి యెక్కు, డిన్నిటికిని బురుషుఁ డెక్కు డరయ.

తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియము లిరుదెఱఁగు బాలేందుమౌళి
మన సహంకారబుద్ధు లి ట్లొనరి ప్రకృతిఁ
గలయఁ దత్త్వచతుర్వింశకత్వ మొందు. 220

క. చేతనుఁ డగుపురుషుని ని, శ్చేతన యగుప్రకృతి పొంది చేతనతాప్ర
స్ఫీత యగుం బెఱతత్త్వము, లాతత్త్వం బనుమహాబ్ధియందలితరఁగల్. 221

క. గుణములఁ బొందఁడు పురుషుఁడు, గుణమహితా ప్రకృతి యిచ్చుగుణములకేమే
గుణములు దానను గుణులై, గుణిత్వ మానిర్గుణాత్మకున కొలయించున్. 222

తే. వీని నెల్ల నసత్కోటిఁ గా నెఱింగి
కొనుచుఁ బ్రకృతి నుపేక్షించి తనకుఁ దాన
కాని యొం డెద్దియును లేమి గాంచినపుడు
పురుషుఁ డపగతధూమాగ్నిఁ బోలి వెలుఁగు. 223

తే. అట్లు గాక యహంకార మావహిల్లి
ప్రకృతి దా నని సృష్టికిఁ బ్రళయమునకుఁ
గర్త యైన వికారాత్మకత్వ మొందుఁ
బ్రకృతివికృతులు గానియా ప్రభువు [1]నపుడు. 224

క. ధృతి పూనమిఁ బ్రకృతికి వశ, గతుఁ డగుచుఁ దమోమయుత్వ కలితం బగున
వ్యతతాసుఖతత్త్వము సుఖ, మతిఁ బురుషుం డనుభవించు మదనధ్వంసీ. 225

క. నేరిమి దాని నుపేక్షం, జేరుప షడ్వింశభావసిద్ధిఁ గోరయు గౌ
రీరమణ పంచవింశుఁడు, సారామలనిపుణమతిఁ బ్రసన్నాత్మకుఁ డై. 226

క. [2]సత్త్వాశ్రయమునఁ బురుషుఁడు, దత్త్వాశ్రయమునను సత్త్వ తత్త్వములవివే
కిత్త్వాలేపత్వములన, విత్త్వము జత్త్వంబు నొందు విశ్వాధారా. 227

1 నడపు. 2 సత్త్వానాశ్రయపురుషుఁడు, సత్త్వాశ్రయుఁడును నసత్త్వసత్త్వము లైక, ర్తృత్వాలేప.

క. నానాత్వైకత్వము ల,జ్ఞానజ్ఞానజము లనపజయ కండ్రు బుధుల్
వాని నవిద్యయు విద్యయుఁ,గా నివి విను పంచవింశకస్థావస్థల్. 228

క. విద్యామయు షడ్వింశుఁడు, విద్యావిద్యావిభేద విరహితుఁ డజరుం
డాద్యుఁ డనంతుం డచ్యుతుఁ, డద్వయతనుఁ డనాది గేవలాత్మకుఁ డరయన్. 229

ఆ. అని యుపన్యసించి యమ్మునిపతి యను, శంభుతోడ మఱియు సాంఖ్యయోగ
శిష్టమానసుల కరిష్టపరిజ్ఞాన,వైభవాతిశయము వలసి యుండు. 230

వ. ఎట్లనిన దృష్టారిష్టవికృతు లయి యాసుకృతు లవిచ్ఛిన్నాత్మానుసంధానంబునం దదీయదురవస్థం ద్రోవం జాలుదు రరిష్టంబు లవధరింపు మనుపలుకు వలికి వాని నెల్లను వివరించెద నని పరాశరసంయమీశ్వరుండు శిష్యుల కుపదేశించిన విధంబు లై యుండు నంతవట్టును మును నీ వాకర్ణించి తని యమ్మునివరుండు మఱియు నమ్మహాదేవుతో నరిష్టంబులం గాంచి యోగిజనంబులు సర్వాంగధారణసహితంబును బరమహితంబును నగు నేకత్వాకలనకృత్యంబున మృత్యువు జయింతు రని నిర్దేశించి. 231

క. జలమున మీను నుదుంబర,ఫలమున మశకములుఁబోలె బ్రకృతిం దా ని
మ్ముల నునికి దెలిసి వేర్పా,టలవఱచినపురుషుఁ డన్యయత్వముఁ బొందున్. 232

తే. కమలదళమున నున్నజలమువిధమునఁ, బ్రకృతి నుండి తదీయసంబంధవికృతి
లేనితనుఁ గని వెలుఁగు నిర్లేపనిశ్చ, లాజరామరపదవి జీవాహ్వయుండు. 233

ఆ. ప్రకృతి నిట్లు వాసి పంచవింశుండు ష,డ్వింశభావ మొంది విమలశివని
రంజనస్వరూపుఁ డై వెలుఁ గొందు న,త్తెఱఁగు ముక్తి యండ్రు దేవదేవ. 234

క. ఈపరిబోధం బభవా, కాపిల మస్మద్గురుండు గపిలుఁ డతని శి
ష్యాపరిణతి బహుశిష్యులు, దీపితవిజ్ఞాను లైరి దృఢనిశ్చయతన్. 235

క. ఏనును శిష్యుల కివి,జ్ఞానము పెక్కంత్రగుం బ్రసన్నమతిని గా
ధానూనంబుగఁ దెలిపితి, మానిత మిది దివ్యమునిసమాజముచేతన్. 236

వ. గార్గ్యగౌతమకాత్యాయనాదులు దీనన చేసి దీప్తబోధు లయి వీతాతంకులును విజ్వరులును నిర్లేపులును నిర్భరానందులు నై రని చెప్పి వెండియు నిట్లనియె.

క. సంగము బంధ మఖిలని,స్సంగత మోక్షంబు బహువిచారము లేలా
పింగజటాజూటకలిత, గంగాబాలేందుమహిత గౌరీసహితా. 238

క. అని యిట్లు శివునకును న, మ్ముని విజ్ఞాపించి గగనమున కెగసి వెసం
జనియె శివుండును నిజది,వ్యనిరర్గళచిత్తపథవిహారుం డయ్యెన్. 239

క. అని చెప్పిన భీష్మున కి, ట్లను ధర్మతనూజుఁ డెక్కుడై నశుచిత్వం
బొనరింపఁ జాలుతీర్థం, బనఘా యెఱిఁగింపవే దయం దెల్లముగన్. 240

సీ. అనవుడు నాతఁ డమ్మనుజవల్లభుతోడ, వినుము తీర్థము లెల్లవియును మేల
సత్యాభిధాన మై శౌచాతిశయముఁ జే,యఁగఁ జాలు మానసం బైనతీర్థ
మది ధృతి యనుమహాహ్రదమున శోభిల్లు,దమము రజస్సును దఱియఁద్రోచి
కొనుచుసత్యమునూఁతగొనిచొచ్చి యాచరి,తస్నానుఁ డై శుచిత్వమునవెలుఁగు

ఆ. నరుఁడు వీతరాగపరిహృతేంద్రియవృథ, [1]వ్రతలసద్వివేకు లతిశయిల్లు
విమలతీర్థములు సవినయత వారలఁ, జెందుటయును దీర్థసిద్ధి యధిప. 241

క. దమమును దపము నహింసయు, శమమును దీర్థముల వాన శౌచాతిశయం
బమలగుణ కలుగు రిత్విజ,లములం దోఁగిన శుచిత్వలాభము గలదే. 242

వ. అని వెండియు. 243

క. దొరకొనినదానిఁ గోరక, దొరకొనినందును మమత్వతుష్టహృదయతం
బొరయక విగతస్పృహు లగు,పురుషులు శుచు లేల తీర్థములు వారలకున్.

క. అనినఁ బ్రియ మంది తాతకు, మనుమఁడు ప్రణమిల్లి బోధమహితా యేవ
ర్తనమున నుత్తమపదముం,గను నం ద్రది యెఱుఁగఁ జెప్పు కరుణ దలిర్పన్.

వ. మృతుండు మేను విడిచి యెయ్యది సహాయంబుగాఁ జను నదియును విన వలతు
నని యడిగిన నమ్మహానుభావుం డాభూవల్లభున కి ట్లనియె. 246

క. [2]నీయడిగినగూఢము లగు, నీయర్థము లెఱుఁగఁ జెప్ప నింద్రగురుఁడు గా
కేయెడల నొరుఁడు గలఁడే, యాయన యిట వచ్చునిపుడ యడుగుము ప్రీతిన్.

క. అనుసమయంబున నయ్యెడ, కనిమిషగురుఁ డరుగుదెంచె నతనికిఁ గుంతీ
తనయాగ్రజుండుఁ దమ్ములు, జనపతులును గేశవుండు సత్కృతిమెయిన్. 248

వ. ఎదుర్కొని ప్రణామపూర్వకంబుగా సముచితోపచారంబులం బ్రీతాత్ముం జేసి
యాసీనుం డై యున్నెడం గురుపతి యగ్గురునిం గురుపితామహు నడిగినయట్ల
యడిగిన నతం డతని కి ట్లనియె. 249

ఆ. తనకుఁ దాన కలఁడు జననంబునప్పుడు, మరణమునను సుగతి నరకమునను
దల్లి దండ్రి దక్క నెల్లబంధులు శరీ,రంబు ననుగమించి క్రమ్మఱుదురు. 250

క.. ఉత్తమపథంబు ధర్మా, యత్తము ధర్మంబు మృతుల కధిప సహాయం
బెత్తెఱఁగున ధర్మక్రియఁ, జిత్తంబునఁ జేర్పవలయు జీవించుతఱిన్. 251

క. అది లేనివాఁడు నరకా, స్పదుఁ డగు నటు గాన ధర్మపరుఁ డగుటయ యొ
ప్పిదము మనుజునకు నేఁ జె,ప్పెద మఱియును వలయువానిఁ బ్రీతి నడుగుమీ.

వ. అనిన నజ్జనపతి శరీరంబు విడిచి చనియెడుజీవుని ధర్మం బె ట్లనుగమించు ననుట
యు నయ్యాంగిరసుండు. 253

తే. భూతపంచకశక్తులు బుద్ధియును స, ధర్మకంబుగ జీవుతోఁ దగిలి యరుగు

---

1 వ్రతహాసద్వివేకు. 2 నీయడిగినరూఢము లగు

ననుడు రేతః ప్రకార మె ట్లనియె నృపతి
యతని కి ట్లని చెప్పె నయ్యమరమంత్రి. 254

తే. దేహాగతభూప్రభృతిపంచదేవతలును, మనసు నన్నుసంతృప్తిఁ బొందిన నృపాల
కల్గు రేతస్సు పురుషుఁడుఁగామినియును, బొందఁగా నదిగర్భత్వ మొందుఁ జువ్వె.

న. అని చెప్పి మఱియును. 256

తే. పుణ్యపాపానుగుణభంగిఁ బుట్టిసౌఖ్య, దుఃఖమయసంసరణమునఁదొడరునరుఁడు
వినుము కేవలధర్మవర్తన సుఖైక, భాజనత నొందు ధర్మైకపరత మేలు. 257

క. జనవర కృమిగర్దభముఖ,జననంబులఁ బొంది నరకసంవాసముఁ జెం
దు నధికపాపాత్ముం డగు, మనుజుఁడు కర్మసవిశేషమహిమఁ దెలిపెదన్. 258

క. జననీజనకగురులయెడ, నొనరించినమేలుఁ గీడు నొదవించుసుఖం
బునకును దుఃఖమునకు నిం,తని కొలఁది యిడఁగ వశంబె యజునకు నైనన్. 259

క. మాతృపితృగురులు దక్కఁగ, నేతెరువునఁ బాప మొలసెనేనియు దానిం
బాతుకు ప్రాయశ్చిత్త,స్థితులు దద్విషయ మైనఁ జెడ దల్పములన్. 260

క. కొలు చపహరించునన్నరుఁ, డెలుకయుఁ బందియును నైనఁగూాదుర్జననం
బులఁ బొందు నంతఁ బాపము, వొలియక యాతనికిఁ గుక్కపుట్టువుఁ గల్గున్.

క. పరదారగమనదోషము, నరుసన వృకకంకగృధ్రవలిముఖశవభు
క్త్రిరతంబు లైనభవములఁ, బొరయించుం గృమియుఁగాఁగఁ బుట్టించుఁ దుదిన్.

సీ. తనయ నొక్కని కిచ్చి మనసు మరలఁబడి, యన్యున కిచ్చినయట్టివాఁడు
కృమి యగు దేవకార్యము సేసి మఱి పైతృ,కంబు సేయక భోజనంబు సేయు
నతఁడు కాకం బగు నన్నఁ దిట్టినఁ గ్రౌంచ,మై పుట్టు బ్రహ్మకులాభిజాతఁ
గవసి శూద్రుఁడు నరకపుగుంటపు ర్వగు, నంతకుకింకరు లంటఁ బట్టి

తే. కట్టి కొని పోయి కోసియుఁ గాల్చియును గృ
తఘ్ను నుగ్రకంటకసముచయముమీఁదఁ
గ్రంద నదిమియు మఱియు దుఃఖములఁ బెట్టు
తెఱఁగు లెన్ని యన్నింటను బఱుతు రధిప. 263

క. ధనవాంఛ నిరాయుధుఁ జం,పిన గాడిద మొదలు గాఁగఁ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శ,స్త్రనిహతిఁ దోడ్తోఁ మరణదశ వాటిల్లున్. 264

ఆ. ఆఁడుదానిఁ జంపినతఁ డేకవింశతి, దూష్యనరకవాసదుఃఖ మొందు
నన్నదధిపయోఘృతాపూపహరణముల్, మక్షికాదికీటమయత సేర్చు. 265

ఆ. ఫలము నినుము వెండిఁ బసిఁడి ముచ్చిలికొన్నఁ
గ్రోఁతి వాయసంబు గ్రువ్వ సీచ
కృమియు నగు సదంబరము హరించిన శశ
జనన మొందు నరుఁడు మనుజనాథ. 266

తే. నమ్మి యిల్లడ వెట్టినసొమ్ము గొనిన
మీను లోనగునీచపుయోనులందుఁ
బుట్టు గంధవస్తువులు గొన్నట్టివాఁడు
వినుము మఱుపుట్టువునఁ జుంచుతనము నొందు. 267

తే. వనిత లీపాపములు సేసి వానివాని, పత్ను లై జనియింతురు పాపభీతిఁ
దెరువు దప్పక నడచిననరులు సౌఖ్య,మందుదురు రెండులోకంబులందు నధిప.

వ. అని చెప్పి యి ట్లనియె నేనుం గొన్ని దెఱంగు లెఱింగించితి మఱియు ననేకపదా
ర్థాపహారణంబులకు బహువిధంబు లగుఫలంబులు వాటిల్లు వాని నెల్లను శాస్త్రాం
తరశ్రవణంబున నెఱింగెదు గాక యనిన విని యక్కురుపతి బృహస్పతితోఁ
బాపంబులం బాసికొను తెఱం గెఱింగింపవే యనుటయు నతం డతని కి ట్లనియె.

క. విను దానంబులఁ బాపము, లనఘా చెడు దానములకు నన్నిటికిని స
జ్జనసేవ్య యన్నదానము, మును లధికం బండ్రు పాపములఁ బాపు నెడన్. 270

క. న్యాయార్జిత మగునన్నము, వేయింటికిఁ బెట్ట వలయు విప్రజనము హా
ర్దాయత్తంబు గ దానం, బాయనిపాపములుఁ గలవె పౌరవముఖ్యా. 271

తే. తిరిసియేనియు నన్నంబు దెచ్చి శిథిలు
లైనవిప్రులయాఁకలి యుపహరించు
పురుషుఁ డూర్ధ్వలోకంబులపురుషవరుల
కర్చనీయుఁ డై వెలుఁగుచు నంద యుండు. 272

క. వేదాధ్యయనార్థప్రతి,పాదనమున విప్రవరుఁడు బ్రహ్మావిషయస
ద్భూదానంబుల నరపతి, యేదురితము లైనఁ గౌరవేశ్వర పాచున్. 273

తే. నేర్చి యలజడిఁ బడినవాణిజ్యవిధులఁ,బడసి వైశ్యుఁ డన్నం బిడి పడయు సుగతి
చచ్చునంతలు వడి సిరి దెచ్చికొని చ,తుర్థు లన్నంబు వెట్టి కాంతురు దివంబు.

తే. దివము వంధ్యంబు గా కుండఁ దివిరి యన్న
పానదానంబు లొసవినభంగిఁ జేసి
మఱి భుజించుటఁ బోలెదుమహితధర్మ
కార్య మొం డొకఁ డెందును గలదె యరయ. 275

తే. అన్నదానంబు ధర్మంబులన్నిటికిని,ముఖ్య మింత యెఱుఁగు కురుముఖ్య యనుడు
ననిమిషాధిపమంత్రికి నమ్మహీశుఁ, డి ట్లనియె భక్తివినయంబు లెసక మెసఁగ.

క. ధ్యానం బింద్రియవృత్తుల, మానించు టహింస గురుసమర్చనవిధి ని
త్యానుష్ఠానము దప మను, వీనఁ బరమసేవ్య మెద్ది వినఁగా వలతున్. 277

వ. వినిపింపు మనిన నమ్మహాత్ముండు. 278

క. ఈయాఱును మంచితెరువు, లై యుండు నహింస యున్నయెడిటికిఁ బవి
త్రాయతన మట్లు గాకయు, నేయుత్తమధర్మములను నిది వెలిఁగించున్. 279

వ. అని పలికి యామంత్రణంబు సేసి వాసవమంత్రి యమరనగరంబునకుం జనియెఁ
దదనంతరంబ. 280

ఆ. ధర్మనందనుఁడు పితామహునితో సర్వ, దేవతలును భూమిదేవతలును
మునివరులు నహింసఁ గొనియాడుదురు దాని, తెఱఁగు సెప్పు నాకుఁ దేటపడఁగ.

వ. అనుటయు నమ్మహనీయుం డమ్మనుజపతిం బరమాదరంబున నాలోకించి. 282

భీష్ముఁడు ధర్మజునకు నహింసాస్వరూపనిరూపణంబు సేయుట.

ఆ. దంతియడుగులోనఁ దక్కినజంతుచ, యంబునడుగు లెల్ల నడఁగి యుండు
నట్ల ధర్మకోటు లన్నియు లోనగు, నిర్ధగుణ యహింస కింత నిజము. 283

వ. అదియును. 284

క. అరయఁగ నాలుగువిధములఁ, బరఁగుఁ జతుష్పాదవృత్తిఁ బరఁగినగోవృ
దొరయుచు నం దొకఁ డెడలిన, నరవర సద్ధర్మవర్తనము గుంటువడున్. 285

తే. మనసునను వాక్కునను గాయమునను హింస
నడపు మాంసంబు దినుటతో నాలు గయ్యెఁ
దెఱఁగు లవి సువ్వె హింస వర్తింపఁ జేయుఁ
గాన కడుఁ గీడు మాంసభక్షణము దలఁప. 286

క. ఈనాలుగు దెఱఁగులఁ దగ, మానుట యేఁ జెప్పినట్టి మహితాహింసా
నూనచతుర్విధములు మాం,సానేకరుచిప్రముగ్ధుఁ డది యెట్లుడుగున్. 287

క. కావున మాంసముపైఁ దగు, లేవిధమున నుడుగుటయ యహింసారూపం
బై వఱలుఁ జుమీ భూవర, నావుడు నక్కురువిభుఁడు వినయమయుఁ డగుచున్.

వ. మాంసంబు పితృదేవతలకుం బ్రియంబు శ్రాద్ధంబు మాంసముఖ్యంబుగా నడప
వలయు నని చెప్పుదురు వధింపక యమాంసలాభం బెట్లు గలుగు ననుటయు ననిమి
షనదీనందనుం డానరనాథున కిట్లనియె. 289

తే. వాజిమేధంబుకంటెను బూజనీయ,కర్మ మందురు మాంసభక్షణము విడుపు
వినుము చంపుటయును జంపఁ బనుచుటయును,గల్మషంబులకెల్ల నగ్గలము లధిప.

క. పితృకార్యయజ్ఞముఖముల, శ్రుతిచోదితహింసఁ గీడు సొర నేరదు వి
శ్రుతగుణ మాంసముచవి గోరి తినం బ్రాణిఁ దెగటార్చు క్రియఁ బాప మగున్.

క. తను నమలినవాని నములు, నని మాంసము తెఱఁగు సెప్పు నాగమములు గా
వునఁ దద్భక్షణ ముడిగిన, ననఘ తపంబునకుఁ జాలు నది యొక్కండున్. 292

క. జనవర మాంసముచవిఁ గడ,చినచవు లరయంగ లేమిఁ జేసి చవి యెఱిం
గినవాఁ డది యుడిగిన నా,తని దేవసమానుఁ డండ్రు ధర్మవిధిజ్ఞుల్. 293

ఉ. ప్రానను దాతనుం గలదె మాంసము ప్రాణులమేనఁ గాక య
మ్మేనుల నొంచునప్డు దమమేనులు సోఁకినమాత్ర నెట్లగున్
దానిఁ దలంపఁగా వలదె తా నది మానిన హింస లన్నియున్
మానవె యంచు నుత్తముఁడు మాంసము మాను దయార్ద్రచిత్తుఁడై. 294

ఆ. మాంస మాన కునికి మనుజేశ ప్రాణివ,ధాభిరతి వొఱంగు టగుటఁ జేసి
యట్టివాని కభయ మఖిలభూతంబుల,వలన నెపుడు నెందుఁ గలిమి నిజము. 295

క. స్వాయంభువుఁ డనుమనువును, నీయర్థము సెప్పె లోకహితముగ మార్కం
డేయాదులు మాంస ముడుగు, టాయుశ్శ్రీరూపకారి యగు నని రథిపా. 296

క. విను మాంసము గోరునరుఁడు, దనుజుఁడ చూవె ఋను దేవతలు మాంసంబుం
దిను టుడిగి కాదె దానవ, జనితభయముఁ బోవఁ ద్రోవఁ జాలిరి వత్సా. 297

క. దానము ధర్మము దప మి,జ్యానిష్ఠ యనంగఁ గల్గుసత్క్రియ లెల్లన్
మానవనాథ యహింసా, నూనాకృతు లండ్రు శ్రుతుల నూనినపెద్దల్. 298

క. శతపర్వ దుష్కరతపః,కృతి నంజుడు దినమి నగు సుకృత మివి రెండున్
మతిఁ దలఁప నొక్కరూ పని, శ్రుతివేదులు సెప్పుదురు కురుక్షితినాధా. 299

క. తపముల దానంబుల బ్ర,హ్మపురినివాసంబు దప్ప దన రాదు జనా
ధిప మాంసము నమలనిపు,ణ్యపురుషునకు సులభ మందు రానెల వార్యుల్.

తే. అధిప యాషాఢముఖ్యంబు లైన నెలలు
నాలుగింటను మాంసంబు నమల కుడుగు
టాయురారోగ్యబలకీర్తు లనుఫలములు
నాలుగింటిని నిచ్చు నన్నరున కండ్రు. 301

ఆ. సగరనలదిలీప నృగభగీరథముఖ్య, నృపులు వార్షికంపు నెలలు నాల్గు
మాంసభక్షణంబు మానుట నుభయలో,కంబులందుఁ బెంపు గాంచి రండ్రు. 302

వ. అనిన విని యజాతశత్రుండు శంతనుపుత్త్రుతో నిమ్మెయి మహానీయం బయినమాం
సవర్జనంబు వాటించి తక్కినయపూపాదులు ఫలప్రభృతులు నగుభక్ష్యంబు
లాచరించి యేల వర్తింప రెల్లజనంబులు ననుటయు. 303

మాంసభక్షణమందలిరుచివిశేషంబు మానుట దుష్కరం బని చెప్పుట.

సీ. అతనికి నతఁ డిట్టు లను మాంసములచవి, మరిగినవారికి మాన వశమె
యట్లు గాకయు సురతాసక్తునకు బల, మొలయు నధ్వశ్రాంతుఁ డుల్లసిల్లు
క్షతము శీఘ్రమునలోపిత మగుఁ గృశునకుఁ, బుష్టి వేగమ వచ్చు భూపవర్య
విను మాంసభక్షణంబున నపూపఫలాదు,లం దవ్విశేషంబు లరయఁ గలవె
తే. మాంస మానినదోషంబు మహితదాన,విధులఁ బాయు దివిజపితృవిధివిశిష్ట

మైనయెఱచి గీ డొలయదు యజ్ఞములకుఁ
బశువిధానంబు వేదంబుపనుపు గాన. 304

వ. ఇట్లు గాన నంజుడు నమలుటయు నధికదోషంబులు గానియెడలునుం గలిగి యుండు నగస్త్యుండు రాజులకు వేఁట విధించెం గావునం గుతూహలంబుఁ గోపంబు ననియెడుభావంబులం బొరయక లోకరక్షణార్థంబుగాఁ గ్రూరమృగ వధంబును స్వహస్తవిక్రమార్జితమాంసంబున దేవపితృప్రీణనం బొనర్చుటకుం గాఁ బక్షిమృగమారణంబును జేయుభూనాయకుండు దురితంబులం బొందు కుం డు విశేషంబు వినుము. 305

ఆ. అన్యమాంసమున నిజాంగమాంసంబుఁ బో
షింతు ననుటకంటెఁ జెట్ట లేదు
మాంసభక్షణంబు మానుటకంటెను
మేలు లేదు కర్మజాలకమున. 306

తే. మాంసభక్షణదోషంబు మాను దాన
మహిమ ననుటయు మాంసంబు మఱి భుజింప
కున్నఁ జూవె ధర్మము లెవ్వియును దలంప
దయకు సదృశంబులే కురుధరణినాథ. 307

తే. ఆత్మసదృశత ప్రాణభయంబునందుఁ
బ్రాణులకు నెల్లఁ గని మాంసభక్షణంబు
మాను దయ నార్ద్రమానసుం డైనపురుషుఁ
డాతనికి బ్రహ్మలోకాదు లాటపట్టు. 308

క. భూతముల కెలుగునతనికి,భూతము లఖిలములు నలుగు భూతహితార్థి
భూతముల కభయ మిచ్చిన,పూతాత్మున కభయ మిచ్చు భూతావలియున్. 309

ఆ. దానమును దపంబు ధర్మంబు యజ్ఞంబు, శౌచమంత్రతంత్రసత్యములును
బుధు లహింసరూపములు గాఁగఁ జెప్పుట, నెల్లకల్మి సుమ్మహింసకలిమి. 310

క. నరనాథ యహింసాగుణ,పరిగణనము గొంతమాత్రఁ బలికితి ధర్మో
త్తర యగునహింసమేలిమి, యరయం గడుఁబెద్ద దాని నలవఱపు మదిన్. 311

ఆ. అనిన సంతసిల్లి యమ్మహీపతి తాత, కధికభక్తి మ్రొక్కి యస్మదీయ
సంగరంబునందుఁ జచ్చినవారల, కేదిగతియొ నాకు నెఱుఁగఁ జెప్పు. 312

క. బ్రదుకును జావును సుఖదుః,ఖదములు గా జంతుకోటి గరుణామూర్తీ
మదిఁ దలఁచుఁ బ్రాణలాభము, నదలు టరిది గాన యట్టివారి నడిగితిన్. 313

క. అనుటయు లెస్సగఁ దలఁచితి, విను మొకకీటంబునకును వేదవ్యాసం
బున లోకహిత మొనర్చిన,మునికి నయినసత్కథనము మునినుతచరితా. 314

వ. దాన నీయడిగినయర్థంబు దెల్లం బగు నని పలికి భీష్ముం డి ట్లనియె. 315

క. శకటపథంబునఁ గీటం, బొకటి వెసం బాఱఁ గాంచె యోగీంద్రుఁడు జం
తుకలాపమానసదశా,ప్రకారసంవేది బాదరాయణుఁ డధిపా. 316

వ. కాంచి నిరూపించి యాకృష్ణద్వైపాయనుం డక్కీటకంబుతో నీవు భయంబున
రయం బెసఁగఁ బాఱెదవు కారణం బేమి యని యడిగిన నది యమ్మునీంద్రున
కి ట్లనియె. 317

తే. తెప్పదెరలంగ బండు లేతెంచుచున్న
యవి మహాత్మ తన్నేమిజాతారవములుఁ
గడఁక నెల్లను దఱిమి గొప్పెడునరాలి
యులివు విని యుల్లమునఁ గడునులుకు పుట్టె. 318

వ. బ్రదుకును జావును బరమసుఖంబును నత్యంతదుఃఖంబునుం గాదె కావున. 319

క. క్రందున మేను సిదియు నను,గొందలపా టొంది ప్రాణగోష్ఠ మగుటఁ ద
ప్పం దొలఁగఁ బాఱెదను ముని,బృందారక యసదె ప్రాణభీతి దలంపన్. 320

చ. అన విని దాని కిట్లు లను నమ్మహితాత్ముకుఁ డెంతలెస్స నీ
మనికి దలంప నింద్రియసమాజసుఖంబులఁ బొందఁ గీటము
ల్గను టది లేదు దుఃఖబహుళం బిది యీయెడ లేల చావు నీ
కనయము సౌఖ్యకారి యగు నత్తెఱఁ గీవు దలంచి చూడుమా. 321

వ. అనుటయు నక్కీటంబు. 322

తే. అనఘ కీటంబులకు విషయజము లైన
సౌఖ్యములఁ బొంద లే దనుచదువు గలదె
వినుము తమతమతెరువుల ననుభవింపఁ
గలదు చావును భీతికిఁ గారణంబు. 323

వ. నీవు నామనం బరసి తింతియ కాక యింత యెఱుంగవే యది య ట్లుండె నా
తెఱం గవధరింపు మేను దొలుమేన నొక్కశూద్రుండ ధనవంతుండ. 324

సీ. ఆచారహీనత యతిలోభ మన్యథ, నాపేక్ష క్రూరత యవినయంబు
మొద లైనదుర్గుణంబులకు నెల్లను నెల, వై యుండి మాతకు నధికభక్తిఁ
బ్రీతి యెప్పుడు నొనరింతు బ్రాహ్మణమాత్రుఁ,డతిథి యొక్కరుఁ డొకయప్పు డరుగు
దెంచిన నతనిఁ బూజించితి నది కార,ణముగ జాతిస్మరణంబు గలిగె

తే. మంచికర్మము సుఖము నొందించు టిపుడు, గాన వచ్చె మునీశ్వర కరుణ నాకు
నత్తెఱం గెఱిఁగింపవే యతివిశదము, గాఁగ ననవుడు నాతండు గారవమున. 325

వ. ఆజంతువుం గనుంగొని నీవు సెప్ప నేల దుష్కర్మకోటివలనం గీటంబ వగు
టెఱింగితి భవదాచరితంబు లైనసత్కర్మంబులుం గాంచితి నమ్మేలునకు సంతో

షించి కాదె నీతోఁ సంభాషించితి మదీయతపోవిశేషంబున నీ దయినకీటత్వం బపనయించెద విషాదం బపనయింపుము తపోబలంబును గడచిన బలంబులుం గలవే మనుష్యజన్మంబు నొంది మే లొనర్చెద ననుకోర్కి నీకుం బుట్టుటమేలు మానవులకుం గర్మభూమికృతంబు లైనసదసత్కర్మంబులం జూవె దేవతలును గీటంబులు నగుట వాటిల్లెడు నని పలికి వెండియు. 326

క. సుకృతము లమ్మెయిఁగల్గుట, నకట జని స్మృతియుఁ గల్గె నస్మత్సంద
ర్శకతయు నీకు నొదవె నో, డకు మున్నతపదము నిచ్చుటకు మెయికొంటిన్.

వ. అత్తెఱం గాకర్ణింపుము. 328

వేదవ్యాసుఁడు గీటంబునకు నుత్తమజన్మములు గలుగ ననుగ్రహించుట.

ఆ. నీచశూద్రవైశ్య నృపజన్మములఁ గ్రమ, వృత్తి నొందు మెపుడుఁ జిత్తమునకుఁ
బు ట్టెఱుంగునట్టిపోఁడిమి నొసఁగితి, ధర్మపరుఁడ వగుదు దానఁ జేసి. 329

క. అని సాత్యవతేయుఁడు గృప, నెనసి సుధాధారఁ బోలు నీక్షణముం ద
త్తనువున నిగిడించిన న,మ్మునిపతిఁ గీర్తించె భూతములు ప్రీతము లై. 330

క. అక్కీటంబును భక్తిన్, మ్రొక్కి శిరం బతనిపాదముల మోపి మనం
బెక్కుడుప్రమోదమునఁ గడుఁ, జొక్కఁగఁ దదనంతరమ యసువులం దొఱఁగెన్.

వ. కారుణికత్వధుర్యుం డగునప్పారాశర్యుం డట్లనలీల మే లొనర్చి కీటంబు గృతార్థంబుం జేసి నిచ్చం జనియె నగియు నమ్మహానుభావునిర్దేశించిన తెఱంగున జనియించుచు ననేకపుణ్యంబు లాచరించుచు నృపజన్మంబునం బూజ్యం బైన రాజ్యంబు నొంది. 332

సీ. ఏనుంగు నెక్కి పెక్కేనుంగు లిరుగడ, రాఁ దురంగంబుల[1]రమణ యొప్ప
గొడుగులుం[2]బడగలు ముడివడ గాయక,నందిపాఠకులరవంబు లెసఁగ
భూషణంబులరత్న పుంజంబుదీప్తులు, దిక్కుల నెల్లను దీఁటుకొనఁగ
సామంతకవిజనసీమంతినీముఖ, పరివారవైభవస్ఫురణ మలర

తే. దేవపతివోలె సాత్యవతేయునాశ్ర,మమున కేతెంచి తత్పాదకమల మాత్మ
ముకుటసంగతముగఁ జాఁగి మ్రొక్కఁ గరుణ, నాతఁ డెత్తి తన్మస్తక మక్కు సేర్చె.

వ. ఇట్లత్యాదరంబున సంభావించి శిష్యజనంబు నియోగించి. 334

క. రాజన్యసముచితం బగు, పూజావిధి యాచరించి పురుషోత్తమ నీ
వీజన్మంబున సన్ముని, రాజికి వెఱఁ గగుతపశ్చరణ మొందవనా. 335

క. గోవులకై యొండెను వి,ప్రావలికై యుండె నిర్భరాహవకేలీ
ప్రావీణ్యము మెఱసి విడువు, నీ వసువులు దాన నధికనిర్మలత యగున్. 336

వ. ఇట్లు నిష్కల్మషత్వంబు సిద్ధించిన. 337

క. ధరణీసురజననమహిమ, దొరకొను నీ కని విధించి దుర్దాంతరిపు

---

1 రవణ మొప్ప. 2 సుదరిండ్లు.

స్ఫురణహరణపరిణతు న,న్నరపతి వీడ్కొల్పి మునిజనంబులు వొగడన్. 338
తే. అతఁడు నానందసంభరితాంతరంగుఁ, డగుచు దండప్రణామంబు లాచరించి
యరిగి యమ్మునిచెప్పిన యట్లచేసి, భూమిసురజన్మలాభంబుఁ బొందె నధిప.339
వ. ఇవ్విధంబున నద్విజుండై. 340
క. పుణ్యస్థలముల నెల్ల న,గణ్యము లగుయూపములు ప్రకాశములుగఁ గ
ర్మణ్యతయు వివిధరత్న హి,రణ్యాదికదానములను బ్రస్తుతి కెక్కన్. 341
తే. అధ్వరంబు లనేకంబు లాచరించి
యతఁడు మఱియును బాదరాయణునిఁ గాంచె
సదయచిత్తత నప్పరాశరసుతుండు
వీడుకొలుపంగఁ జని యశోవిభవ మెసఁగ. 342
క. వ్రతశీలతఁ బరఁగి తుదిఁ, శతమఖునకు నగ్గలంపుసఖుఁడై యమరా
ర్చితసంస్తుతభవ్యపద,స్థితి నవ్యయపరమసౌఖ్యసిద్ధిం దనరెన్. 343
వ. అని చెప్పి భీష్ముండు. 344
క. మనుజేంద్ర కురుక్షేత్రం,బున నద్భుతఘోరసమరమున నమ్మాడ్కిం
దనువులు దొఱఁగిననృపులకు, ననంతసుఖగతులు గల్గు టనుమానంబే. 345
వ. భవదీయబంధు లందఱు నూర్ధ్వలోకప్రాప్తుల నీ వేమియు ననుమానింపకు
మని పలికినం బాండవాగ్రజుండు పరమసంతోషభరితాంతఃకరణుం డై సుర
సరిత్స్నానతో విద్యాతపోదానంబులలో నెయ్యది విశేషం బెఱింగింపవే
యనుటయు నమ్మహీపతి నమ్మహామతి గౌరవంబునం గనుంగొని. 346
తే. వ్యాసమైత్రేయపుణ్యసంవాద మనఘ, వినిన నీప్రశ్నమున కది విశద మైన
యుత్తరం బగు నేకాగ్రచిత్తవృత్తి, వగుమ నీ వని పల్కి యి ట్లనియె నధిప.

వ్యాసమైత్రేయ సంవాదము భీష్ముఁడు ధర్మరాజునకుఁ జెప్పుట

సీ. వ్యాసమునీంద్రుండు వారణాసీపురి, కరిగి ముక్తి మైత్రేయుఁ డచట నునికి
నాతనియున్నెడ కప్రకాశతఁ జన్న, నెఱిఁగి యమ్మహితాత్ముఁ డెఱిఁగి భక్తిఁ
బూజించి యుత్కృష్టభోజనంబునఁ దృప్తి, సేసిన నధికవికాసరుచిర
ముఖుఁ డైనయమ్మహామునిఁ జూచి మోదమ్ము,గ్గలమయియిూయం దుఁ గానఁబడియెఁ
తే. గారణం బేమొకో యని గౌరవమున, నాతఁ డడిగిన నతఁ డధికాదరమునఁ
దపము శ్రుత మాదిగాఁ గల ధర్మకోటి, లోన నెల్లను నధికంబు దాన మనియె.
వ. అని మఱియును. 349
క. దానార్హవస్తువులలో, మానిత మన్నంబ యన్నమయము లసువులుఁ
మేనుఁ దదీయబలంబును, గాన బుధులు దానిఁ దద్ద గైకొండ్రు మదిన్. 350
క. తప ముల్లముకల్మషముల, నపగతములఁ జేయు విద్య కాస్పద మగు నా
తపసి మహితదానంబున, నుపచిత మగువిద్య దపము నుత్కర్షించున్. 351

క. కాన తపంబును విద్యయు, దానాద్యాత్మీయప్రవర్ధితంబులు విద్యా
నూనత్వం బచ్యుతుఁ గను,దానికి దీపంబు సర్వకృత్యప్రవణులకున్. 352

ఉ. కావున నన్నదానమునఁ గా కెటు లుండు మహాప్రమోద మ
త్యావిలచిత్తుఁ డైనను మహాత్తరదానమునన్ విశుద్ధస
ద్భావత నొందు నిక్క మని పల్కె నరేంద్ర తపంబు విద్యయున్
దైవతపూజనీయములు దానము వానికిఁ బోషకం బగున్. 353

క. అని శాంతనవుఁడు సెప్పిన, విని కౌంతేయాగ్రజుండు విమలమతీ యం
గనలసమాచారంబులు, వినఁగ నే నలతుఁ జెప్పవే తెలియంగన్. 354

వ. అనిన నతండు కైకేయీశాండిలీసంవాదంబున నిది యెల్లం బగుం జెప్పెద విను
మని యిట్లనియె. 355

తే. సుమన యనియెడు కైకేయి యమరపురము,నందు శాండిలిఁ గని భవ్యమైనదివ్య
పదవి యేవ్రతమునఁ జొప్పడియె నీకు, నతివ చెప్పుము నా కని యడిగె నధిప.

వ. అని యడిగిన యామెను కయ్యంగన యిట్లనియె. 357

సీ. మామకు నత్తకు మార్పల్క దేవపి,తృతిథిపూజనములయందు సోలయు
[1]నిలునడిఁ దలవాకి లెప్పుడు నెఱుఁగక, పెలుచ నవ్వక శుద్ధివెలయ విప్ర
భిక్ష [2]యోపిక గల్గి పెట్టుచు నర్తింతు, నలయు కార్యములకు వెలఁది మగుడఁ
బతి వచ్చునప్పుడు భక్తియు వేడ్కయుఁ, బొదల నాసనపాద్యములను సుముఖ

ఆ. భావమునను సేన వాటింతు బిడ్డల, శిశు నడలఁ దిట్టఁ జెట్టఁ గనియు
నాకు వేఱ ప్రియము మనఁగ లేదు పతిమెచ్చు,వంటకముల చవిగ వండి యిడుదు.

చ. వరుఁ డొకవెంట నెన్నఁడు ప్రవాసగతుం డగు నాఁటఁగోలె న
ప్పురుషుఁడు వచ్చునంతకును బూవులు పూఁతలు మేలిచీర లా
భరణము లెక్కుడుంజవులపాకవిశేషము లాదరింప నె
ప్పరుసునఁ [3]గొల్చుఁ గూడుకున బంధులకుం దగ నెమ్మి సల్పుదున్. 359

క. గోవులు మొదలగుతిర్య, గ్జీవులసుఖవృత్తు లరసి చెల్లింతు గృహ
శ్రీవర్తనంబునకుఁ బతి,భావము సంకటపడంగఁ బలుక నొకటియున్. 360

తే. అగ్ని యోపి రక్షింతు రహస్య మైన
దాని వెలిపుచ్చ గర్భంబు దాల్చి యున్న
యపుడు వాచవు లెల్లను నవులఁ బెట్టి
దాని కెయ్యవి పథ్యముల్ వానిఁ గొందు. 361

క. అని చెప్పి యట్టిచందం,బున నడచిన సతికి లోకములు రెండును సౌ
ఖ్యనిరూఢి యొసఁగుఁ బొగ డొం,దు నరుంధతివోలె నవ్వధూటి నరేంద్రా.

క. నృప యీయాఖ్యానము ప,ర్వపుదినమున భక్తిఁ జదువువారలు విను పు

1 'ఇలువాడి' 2 లెక్కటి యేన పెట్టుచు. 3 గొల్చి కూడుగురుబంధు.

న్యపురుషులును నాయుశ్శ్రీ, లపరిమితము లొంది యమరు లగుదురు విదపన్.
వ. అనిన విని ధర్మనందనుండు సర్వశాస్త్రసారం బై శ్రేష్ఠం బగుననుష్ఠేయం బెయ్యది పితామహా యనుగ్రహింపు మని యభ్యర్థించిన నాపగేయుండు గృపావిధేయుం డై నారదపుండరీకసంవాదం బాకర్ణింపుము దాన నీయడిగిన యర్థంబు దెలియును దీర్ఘపరుండును జపతత్పరుండును బుండరీకాభిధానుండును నైనమహాద్విజుం డొక్కయెడ నారదమహామునిం గని భక్తిం బ్రణతుం డై యుత్తమంగుడనాయుడుగ నతం డతని కిట్లనియె. 364

నారదపుండరీకసంవాదం బనుపరమేతిహాసప్రకారము.

సీ. పరమేష్ఠి సెప్పిన పరమధర్మం బల్ప, ఫణితి మహార్థంబు భవ్యమతికి
శ్రోతవ్యమును బరిజ్ఞాతవ్యమును దాని, విను ప్రకృతికిఁ బర మనఁగఁబడిన
యిరువదేనగుతత్త్వ మరయంగ జీవాత్ముఁ, డాతండ సర్వభూతాత్మకుండు
నరుఁ డన వెలుఁగు నప్పురుషునివలనన, కలిగి నారము లన వెలసినట్టి
తే. యన్యతత్త్వంబు లతనికి నయన మగుట
నతఁడు నారాయణుం డన నతిశయిల్లు
విశ్వమును దనయంద యావిర్భవింప
విలయ మొంద నద్దేవుండు విభుతఁ బొల్చు. 365
క. పరమబ్రహ్మం బనఁగాఁ, బరతత్త్వం బనఁగఁ బరమపద మనఁగా నీ
శ్వరుఁ డన విష్ణుఁ డన జగ, ద్భరితత నారాయణుండు దా వెలుఁ గొందున్.
ఆ. అతఁడు వాసుదేవుఁ డన నాత్మ యనఁగ వే,దాంతవాక్యబోధ్యుఁ డై వెలుంగు
నగుల కప్పదములు నామాంతరంబు ల,ర్థాంతరంబు లేనియట్టి వనఘ. 367
ఆ. సర్వశాస్త్రవాక్యసమితి నాలోడించి, ఋషియు దృఢవిచారమహిమఁ దెలిసి
నిశ్చయింపఁబడియె నిష్ఠ నారాయణు, నెపుడుఁ దలఁపవలయు నిది యొకండ.
వ. కావున. 369
క. పరమానుష్ఠేయం బిది, నరోత్తమా నీవు నెపుడు నారాయణుఁ ద
త్పరతఁ దలఁపు చొరకు నవి, స్తరశాస్త్రార్థములక్రందుఁ గలపోఁతలకున్. 370
క. విను మొకయించుక సేపై,నను నారాయణునిఁ దలఁచినను సుగతిఁ గనుఁ
మనుజుఁ డనిన మది నెప్పుడు, నునిచినయాతనికి బ్రాఁతె యుత్తమధిషణా. 371
క. ప్రణుత యగునమోనారా,యణాయ యనునక్షరాలి నంతప్రాప్తి
క్షణమున జిహ్వకుఁ దెచ్చినఁ, బ్రణవార్థం బైనపదముఁ బడయుదురు నరుల్.
క. నారాయణపదవాచ్యం, బారయ బ్రహ్మంబు దాని ననిశము వినియుఁ
సారమతిం దలఁచియు నిం,పారఁగఁ బొగడియు రమించు టతులహిత మగున్.
తే. విందు నారాయణపరాయణుండు పాత,కముల గెలిచి వెలుంగుటె కాదు తన్ను
నాశ్రయించినవారికి నతుల మైన, వెలుఁగు నొసఁగంగఁ జాలుట వేధచేత.

క. చతురాశ్రమములలోపల, నతులమతీ యెందు నిలిచి నతనికి భక్తిన్
మతిఁ గేశవుఁ గూర్పక స, ద్గతి పెఱకర్మముల నేల కల్గఁగ నేర్చున్. 375

క. కను టరిది యెందుమెయి విష్ణుని భక్తిం గనుము నీవు సువ్రత యద్దే
వుని వినుము భక్తవత్సలుఁ, డనునామము గలిమి దృశ్యుఁ డగు భక్తులకున్.

క. అని నారదుఁ డుపదేశించిన నానైష్ఠికుఁడు నియతచిత్తుం డై వి
ష్ణుని నర్చించు సభక్తిక, మసనవిశేషమున నెపుడు మనుజాధీశా. 377

తే. శంఖచక్రగదాధరు శార్ఙ్గిఁ బుండ, రీకదళసన్నిభాక్షుఁ గిరీటకుండ
లాభిరాము శ్రీవత్ససంశోభితక్షుఁ, గౌస్తుభోజ్జ్వలుఁ గలలోనఁ గను నతండు.

క. చిరకాలంబున సాక్షాత్కారంబును గల్గు దానఁ గాననిపదముం
బారయనిశుభముం గలవే, కురువర నీవు నతిభక్తిఁ గొలువుము విష్ణున్. 379

క. అనిన విని హర్షపూరం,బునఁ జిత్తము దేల ధర్మపుత్త్రుం డాశం
తనుసుతునకుఁ బ్రణమిల్లెం, దనువునఁ బులకాంకురప్రతతి జాదుకొనన్. 380

వ. ప్రణమిల్లి యతనితో దానప్రియవచనంబుల రెంటియందును నధికరంజనం బెయ్యది సెప్పవే యనుటయు నద్దేవవ్రతుం డన్నరదేవోత్తమున కి ట్లను రెండును మంచితెఱంగుల యెదిరిచందం బెఱింగి నడపునది దానంబు రంజకం బగుట దెలుపవలవదు సామవాదంబుగుణంబు దెల్లం బగునట్టియితిహాసంబు వినుము చెప్పెద బుద్ధిసంపన్నుం డగునొక్కబ్రాహ్మణుండు విజనం బగువనంబునం గార్యవశంబున మెలంగఁ దన్మాంసం బాహారంబు గొనుటకయి దారుణుం డగుదానవుం డతనిం బట్టికొనిన సాంత్వనభాషణంబులు ప్రయోగించువాఁ డయి యవ్విప్రుండు గలంకయుఁ గొందలంబును లేనిడెందంబుతో నద్దానవు నాననంబు గనుంగొనిన నాధైర్యధుర్యుం గనుంగొని తదీయం బగునుదాత్తత్వంబునం జిత్తంబు రంజిల్లి యద్దనుజుం డద్ధరాదివిజునితో మదీయం బగు ప్రశ్నంబునకు సదుత్తరం బిచ్చితేని నిన్నువిడిచెద ననుపలుకు నలికి తనశరీరంబు డయ్యుటకు వెలుకంబాఱుటకుం గారణం బేమి యని యడిగిన నమ్మహీసుర వరుండు వేగిరపడక కొండొకసేపు విచారించి మహాపురుషా నీయట్టికృపాపగుం డడుగం దోఁచినతెఱంగునం జెప్పుట మేలు గాదె యాకర్ణింపు మని సౌముఖ్యంబు నొంది. 381

సీ. చుట్టాల నీ దగుచెట్టతనంబునఁ, బాసి పశ్చాత్తాపపరుఁడ వగుట
లేమి గల్గిన దుర్లభామేయధనములు, గోరుట మొగమోట గూరి యొరుని
చేఁ బడ్డనిన్ను గెల్చితి నని యాతఁడు,బ్బుట కృప నుపకారమునకుఁ బాత్ర
ముగ నీవు సేసిన పురుషుఁ డామేల్ దన, యలఘుపౌరుషమునఁ గలిగె ననుట

ఆ. కుమతిజనులు నీచగుణములు గొనియాడ, సిగ్గుపడుచు బుధులచేతఁ బొగడు
గాన మరుగు చునికి వీనిలో నొక్కటఁ, గార్శ్యపాండురతలు గలుగు ననఘ. 382

వ. అని వెండియు. 383

సీ. ఉచితంబుగా నెఱి నుగ్గడించినమాట, సభ యియ్యకొనమి వల్లభకు నీదు
తప్పు దెల్లం బయి తాపంబుఁ బొందఁగఁ, దేర్పంగ నేరక త్రిప్పికొనుట
నీసొమ్మునకు నొరుఁ డాసించుచుండంగ, దానికిఁ దగరక్ష దలఁచు చునికి
దులువ పిమ్మట నిన్ను దూషించుపలుకులు, కులజులు నిజముగాఁ గొనుట నీవు

తే. మానుషంబుల నడపంగ మాయకానిఁ, గాఁగఁ జెలువుగాంచుట నగకలిమిపేర్మి
దాని వెలిపుచ్చనోపమి వీన నొకటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

వ. అని మఱియును. 385

సీ. భార్య పుత్త్రికుఁ దల్లిఁ దార్యవృత్తము లేమిఁ, గ్రుమ్మరించుట జనకుండు దల్లి
సోదరుల్ నడయుట యుర్వీసురుని గోవుఁ, దొలుమేనఁ జంపుట దుష్టబుద్ధి
భూసురదేవార్థములు పుచ్చికొనుట యర్థము గోలుపోక బాంధవులచావు
బాలిశు మొగమోటఁ బనిగొనఁగాఁ దప, కుశమున కంతరాయంబు గలిమి

తే. పెద్దకాలంబు యత్నసంపీడ నొంది, చెల్లఁ జేసినపని యొక్క పొల్లపగతు
చే నసిద్ధతఁ బొందుట వీన నొకటఁ, గార్శ్యపాండురత్వంబులు గలుగు ననఘ.

క. అని యిట్లేర్పడఁ జెప్పిన, విని యద్దనుజపతి మెచ్చి విడిచెం గుంతీ
తనయాగ్రజ భూసురసాంత్వన మిట్టిది యడుగు మింక వలసినదానిన్. 387

వ. అనిన నజాతశత్రుండు గంగాపుత్త్రునదనంబునం జూడ్కి నిలిపి మోడ్చినకరం
బులు శిరంబునం గదియించి. 388

తే. మమ్ము సంసారవార్ధిపారమ్ముఁ జేర్చు, యానపాత్త్రంబు నీకరుణాతిశయము
యఖిలకల్మషములఁ బాపు నట్టిదాని, వినఁగఁ గోరెద నొకపురావృత్త మనఘ.

క. మునిమనుజపతులసన్నిధి, నిను నీకృష్ణుండు మాననీయచరిత వే
డ్క నుపాసించుచు నున్నాఁ, డనుత్తమప్రీతి దాని నాకర్ణింపన్. 390

క. సమ్మోదమ్మున నేనుం, దమ్ములునుం దేల సత్కథాకథనపర
త్వమ్మాదరింపు మునివర్గమ్ము నృపచయమ్ముఁ బులకరాజి వహింపన్. 391

వ. అనుటయు భీష్ముండు. 392

క. పుణ్యం బగునితిహాస మ్మగణ్యగుణా నీకుఁ జెప్పఁ గనుసుకృతముఁ గా
రుణ్యనిధి సర్వలోకశరణ్యుఁడు కృష్ణుండు వినువరంబుఁ బడసితిన్. 393

క. పారాశర్యాదిమునులు, నీరాజన్యులును వినికి యెంతకు లేదీ
గారాము నాకుఁ బరమో, దారపదావాప్తి గాదె ధర్మతనూజా. 394

వ. నీయడిగినయట్టిదానికి నొకయితిహాసంబు గల దది యుమామహేశ్వరసంవాదం

బనం బరఁగుఁ బౌరవోత్తమా యప్పురావృత్తంబు ప్రవర్తించుటకుం గతం
బైనకథ మున్ను సెప్పి మఱి దానిం జెప్పిన నొప్పి యుండుం గావున నప్పరి
పాటిం జెప్పెద నవధానపరుండ వయి యాకర్ణింపు మనిపలికి హరికిం బరమ
భక్తిం బ్రణమిల్లి యప్పాండవముఖ్యముఖచంద్రికం దనవిలోచనచకోరంబు
లాన నమ్మానవపతికి నమ్మాననీయమతి యి ట్లనియె. 395

భీష్ముఁడు ధర్మజునకు శ్రీకృష్ణునిచిత్రచరిత్రంబు సెప్పుట.

క. తనయునిఁ బడయుటకై తప, మొనరింపఁగ రుక్మిణియు సముత్సుకవృత్తిం
దనతోఁ రాఁ దుహినాద్రికిఁ, జనియెం గృష్ణుండు మునులు సంతస మందన్.
వ. ఇట్లు సని ద్వాదశవార్షికవ్రత [1]క్లిష్టుం డై యున్నకృష్ణుం గాన మునీంద్రులు
నారదపర్వతవ్యాసవాల్మీకిదేవలకాశ్యపప్రభృతులు శిష్యవర్గంబుతో వచ్చిన
వారలం బాద్యాసనాదిసముచితార్చనంబుల సంభావించిన వార లద్దేవునిం
బరివేష్టించి పుణ్యగోష్ఠి నడపుచున్నసమయంబున. 397
తే. అతనిముఖమున వెడలి మహాగ్ని యమ్మ,హీధరమువిపినంబుల నేర్చెఁ బక్షి
మృగయుతంబుగ సిద్ధసాధ్యగణములు స,మాకులత్వంబుఁ బొందఁ బెల్లడరియధిప.
క. ఆకృష్ణుఁడు నిజసౌమ్యా,లోకనమున నాశిఖిని మలుఁగఁ జేసెం బూ
ర్వాకారత నవ్వనము ని,రాకులతం బొల్చె నది మహాద్భుత మయ్యెన్. 399
తే. దాని కమ్మునులెల్లఁ జిత్తమున భయము, విస్మయంబును బెనఁగొన వెఱఁగుపాటు
గదిరి చిత్రరూపంబులకరణి నుండ, వారిఁ గన్గొని రుక్మిణీవల్లభుండు. 400
వ. మీ రీయనలంబు తెఱం గేమిగా నెఱింగితి రున్నరూ పెఱింగింప వలయు ననుట
యు వారలు సభక్తికంబు లగుచిత్తంబులతోడ. 401
క. దేవా విశ్వము గలుగుట, నీవలనన యడఁగుటయును నీయందు భవ
ద్భావాధీనము సకల,స్థావరజంగమసమూహితత్త్వం బెల్లన్. 402
తే. నీవు మమ్ము బోధింపఁగా నేర్తు గాక, యిమ్మహానలస్ఫురణంబు నిట్టి దనఁగ
నేము నేర్తుమె యేమియో యెఱుఁగ కునికిఁ,గాదె నివ్వెఱపడితిమి కమలనాభ.
వ. అనుటయు భవదీయచేతఃప్రసన్నత గాదె జగంబులవర్తనంబులకు నాధారంబు.
క. కావున మీకుం బ్రియముగ, నీవహ్నితెఱంగు దెలియ నెఱిఁగించెదఁ జ
త్తావిలత విడువుఁ డని కమ,లావరుఁ డి ట్లనియె వారలకుఁ గురువర్యా. 405
క. ఒకదానవుఁడు జగన్నా,శకుఁ డిత్తెఱఁ గలఁడు వానిఁ జంపుట కేఁ బూ
నక యునికి గలిగె వాఁడు, స్త్రీకళాపదుఁ డగుట నాకతంబున నగుటన్. 406
క. కడుఁ గ్రొవ్వి వాఁడు లోకము, నుడుకులఁ బెట్టంగ నిసివి యుగ్రతపమునం
గొడుకుం బడసి యద్దనుజునిఁ, బొడవడఁగింపం దలంచి భూరివ్రతమున్. 407
చ. నడప మదాత్మ యగ్ని యయి నాననంబున నిర్గమించి యె
క్కుడుపడి పద్మగర్భకడకుం జనె నమ్మహితుండు మన్మథుం

1 నిష్ఠుండై.

గొడుకుఁ గఁ బంచి వేతను మగుడ్పఁగ వచ్చెఁ గడంగి పోవున
ప్పుడు వన మేర్చె నేను గృపఁ బూర్వవిధం బొసఁగఁగూడఁ జూచితిన్. 408

వ. ఇది యస్థానంబు తెలియం గని చెప్పి యప్పరమపురుషుం డమ్మునివరులతో
మఱియును. 409

సీ. లోకత్రయంబున మీకు నవిదితంబు, లేదు త్రికాలసంవేదులార
యుత్తమం బగుపురావృత్తంబు సెప్పి కృ, తార్థుఁ జేయుండు న న్ననిన వారు
సవినయంబుగఁ గృతాంజలు లయి య మ్మెంత, పెద్దసేయుదె నీవు పెద్దలకును
బెద్ద వయత్నసంభృతజగత్త్రియుఁడవు, విశ్వప్రకారసంవిదుఁడ వేము

తే. నీయెఱుంగనియితిహాస మేయుగమున, నెఱిఁగి చెప్పఁదు మనవుడుఁ జెఱుతనగవు
మోమునకుఁ జెన్ను సేయ నమ్మురహరుండు, వారలకు నిట్టు లనుఁ గురువంశవర్య.

క. మానుషయోని జనించితిఁ, గాన మదీయ మగుబుద్ధిగౌరవము దదీ
యానుగుణతోవపహితము, గా నెఱుఁగుఁడు మీరు సెప్ప కత విను టసదే. 411

చ. అనుటయు వార లందఱుఁ బ్రియంబున దానికి నియ్యకొన్న నె
మ్మనములతోడ నీపనికి మాన్యచరిత్రుఁడు నారదుండు త
క్కిన పెఱవారు సాలరు ప్రకీర్త్యవివేకుఁడు కృష్ణుఁ డర్థితో
వినఁగఁ బురాతనం బయినవృత్తము నిమ్ముని సెప్ప టొప్పగున్. 412

చ. అని తగ నేకవాక్యతఁ బ్రియంబున నాతనితోడ నీవు మున్
కనినది విన్నయట్టిది ప్రకామకుతూహలచిత్తుఁ డైనకృ
ష్ణుని వినిపింపు నావుడు మనోజ్ఞకథాకథనంబునందు వే
డ్క నిగుడ నమ్మునీంద్రుఁడు వికాసమునన్ మొగ ముల్లసిల్లఁగన్. 413

—⇝ ఉమామహేశ్వరసంవాదం బనునితిహాసము. ⇜—

క. నారాయణసౌహార్దో, దారత్వవిభూతి మున్న తనకుఁ గలిమి స
న్నారాయణునిమనోరథ, మారం బూరించె శంకరాంబికలకథన్. 414

వ. అత్తెఱంగు వినరించెద నట్లు సమస్తసంయమిసంఘంబును బ్రస్తుతిపూర్వకంబు
గా నియోగింపం బ్రియంబునం బురాతనకథాకథనంబునకుం బూని యద్దేవ
ముని యద్దేవకీనందనునకు వందనం బాచరించి [2]తదభివందనంబు వడసి య
వ్విభున కిట్లనియె.. 415

తే. తీర్థభజనంబునకు నెందుఁ దిరుగు చుండి, యిత్తుషారనగంబున కేను వచ్చి
కంటి రమణీయ మగు కేళికావనంబు, సకలతరువల్లరీగుల్మచారుతలము. 416

క. కోకిలకులగంధర్వా, సీకధ్వను లెనసి బెనసి నిగుడఁగ నమరీ
లోకభ్రమరీమండలి, కాకలకలనాదములును గలసి చెలంగన్. 417

వ. ఒప్పునవ్వనంబునం గనకస్థలంబున శార్దూలచర్మవసనభుజగాభరణభసితాంగ

1 మగుడ్పవచ్చె. 2 తదభివాదనంబున.

రాగవిరచితాలంకారచారుదివ్యదేహుం డగుమహాదేవుండు సురసిద్ధసాధ్య
విద్యాధరమునిపుంగవభూతగణపరివృతుండయి యున్న నప్పరోలగంబున నేనును
సముచితప్రకారంబున నయ్యనిరూపణీయప్రకారుం గొల్చి యుండితి నట్టిసమ
యంబున. 418

సీ. పుణ్యాంగనాకారములు దాల్చి పుణ్యనదీనివహంబులు దిశలు గొల్చి
చనుదేర శంకరసదృశపరిష్కారకల్యాణతను వైనగౌరి వచ్చి
వెనుకదిక్కున మెలుపునఁ జేరి మోమున, కలఁతి నవ్వుమడిచెలువు నొసఁగఁ
దమ్మిఱేకుల నుల్లస మ్మాడుతమ్ముదు, కరయుగ్మమునను శంకరునినేత్ర
ఆ. యుగ్మ మల్ల మూసి యున్నంత లోక మ
నర్కచంద్రతారకాగ్ని నైమ
హాంధకారమగ్న మగుటయు సంక్షోభ
మందె భూతసముదయంబు లెల్ల. 419

ఉ. అప్పుడు ఫాలలోచనము నప్పరమేశుఁడు విచ్చె విచ్చినం
గప్పె దదగ్నిజిహ్వలు నగం బఖిలంబును గౌరిదేవి య
ట్లొప్పమి దండ్రికైనఁ గని యుల్లము బెగ్గిల నీశునంఘ్రిలం
గప్పఁగ మౌళిభూషణముకాంతి ప్రణామము సేసెఁ జేసినన్. 420

ఆ. హరుఁడు కరుణఁ జూచె నాహిమవన్నగ, దాహ ముడిగి శోభితత్వ మొలసె
నార్య పరమవిస్మయముఁ బొంది యాసర్వ, భువనకర్తఁ జూచి సవినయముగ. 421

సీ. నిటలంబుకను దెఱచుటకుఁ గారణ మేమి, సర్వేశ యిది రహస్యంబు గాక
యున్నేనిఁ జెప్పవే యన్న నద్దేవుండు, గాంత నీ కెఱిఁగింపఁ గానియట్టి
పని యెందుఁ గల్గునే వినుము లోకాత్మకత్వము నాకుఁ గల్గుటవలనఁ జేసి
న న్నేది వొందిన నన్నిలోకంబుల, నది వొందుఁ గాన నాయంబకములు
తే. నీవు మూయంగఁ దిమిరంబు నిఖిలలోక
చయముఁ గప్పిన భూతముల్ భయముఁ బొందె
నీకరంబులు ద్రోచక చీఁకటియును
దెఱచుటకు ఫాలనేత్రంబు దెఱవ వలసె. 422

వ. అనిన విని యంబిక దనకు నడుగవలయునట్టివి యడుగుటకు [1]నది యవసరంబుగాఁ
గనికొని యక్కపర్దికి ట్లనియె. 423

క. నాలుగుముఖములు నీకు, న్ఫాలనయన కలుగఁ గారణం బేమి మధు
శ్రీలాలిత్యాస్పదనా, క్యాలికలనమున నాకు నానతి యీవే. 424

వ. అనిన విని యమ్మహాదేవికి నద్దేవుం డిట్లను దైత్యులు సుందోపసుందు లన నిద్దరు
గలరు వార లవార్యభుజవీర్యశౌర్యసంపన్నులు నస్త్రశస్త్రవిద్యులునై యుండు

1 నిది సమయం బని యుక్కపర్దికి.

దుసు వారలవినాశంబునకై మయుండు లోకంబులం గలయొప్పులం దెల్ల నుత్తమ సారంబులు దిలప్రమాణంబు లాహరించి యొక్కకామినిం గావించి తిలోత్తమ యనుపేరిడి నాకడకుం దెచ్చిన నచ్చెలువ నాకుం బ్రదక్షిణంబుగా వచ్చునెడ నే నిది దేవకార్యంబు సేయ నోపుఁ బొమ్మను తలంపుతోడ నత్తరుణి దిరిగినదిక్కు దిక్కున కొక్కొక్క మొగంబుదాల్చి దానిం బరీక్షించితి నాఁటంగోలెఁ జతుర్ముఖుండ నై యుండుదు 425

చ. అన విని గౌరి నీకు భువనాధిప కంఠమునందుఁ గప్పు గ
ల్గినకత మేమి నాకు నెఱిఁగింపుము నావుడు దేవదైత్యు లం
బునిధి సుధార్థమై తరువఁ బుట్టె విషంబు త్రిలోకభీకరం
బనితర సాధ్యమై యొదవినత్తఱిఁ దాల్చితి దానిఁ గుత్తుకన్. 426

తే. అట్లు కంఠంబునందు మహావిషంబుఁ, దాల్ప నీలత గల్గిన దానఁ జేసి
కమలజాదిసురులు నీలకంఠుఁ డనుచు, నన్నుఁ గొనియాడి రప్పుడు నలినవదన.

వ. అనిచెప్పి శంకరుం డింక నేమి యడుగ వలె తడుగు మనుటయుఁ బినాకం బెల్లాయా యుధంబులకంటె మెచ్చు పుట్టెడు దీనికిం గతం బెయ్యది యని యడిగిన నామృడుం డామృడాని కిట్లనియె. 428

సీ. ఆదియుగంబున నబల కణ్వుం డను,సంయమి దపము నిష్ఠానిరూఢి
మెయిఁ జేయఁ బెరిఁగె వల్మీకంబు దనువు[1]ము,నంగ నప్పుట్ట వేణువును బుట్టె
విను లోకసామాన్యఘనత గాకుండ మ,హోద్భుతాయామంబు నధిక మైన
పరిణామమును గల్గె బ్రహ్మ యమ్మునికిఁ బ్ర,త్యక్షమై వర మిచ్చె నతనిమీఁదఁ

ఆ. బెరిఁగియున్నవెదురు గర మర్థిఁ దాఁ బుచ్చి,కొని జగద్ధితంబు గోరి చేసె
నాకు విష్ణునకుఁ బినాకశార్ఙ్గము లగ్ర,ఖండమున నొనర్చె గాండివంబు. 429

వ. ఇవ్విధంబున విండ్లు మూఁడు గావించి లోకహితం బాచరించి యవ్విరించి యమ్మూఁడవవిల్లు తాఁ గైకొని తనలోకంబునకుం జనియె నిది పినాకంబు సంభావనీయం బైన తెఱంగని చెప్పిన. 430

క. విని గిరితనూజ పెఱవా,హనముల నొల్లక వృషంబు నఖిలేశ్వర నె
మ్మనమునఁ గైకొని యెక్కుదు, వినఁగా నే వలతుఁ జెప్ప వే కారణమున్. 431

వ. అనిన నద్దేవుఁ డమ్మహాదేవి కిట్లనియె 432

సీ. హిమవన్నగంబునం దేను లోకహితార్థ, మైనమహాతప మాచరింప
గోవులు సుట్టుఁ దేఁకువ సెడి తిరిగి నన్, సంకట పెట్టినఁ బంకజాక్షి
కోపించి చూడ సంతాపాకులత్వంబుఁ, బొందె గోకుల మరవిందభవుఁడు
నమరులుఁ జనుదెంచి ప్రార్థించి వృషముఁ గా,నిక యిచ్చి కరుణ జనింపఁ బలికె

1 ము,నుఁగఁ గప్పటయును వేణువును

తే. నాకు గోపతి యనియెడు నామ మిచ్చి
రపుడు గోబాధ మాన్చి రయ్యమలవృషము
వాహనముఁ గేతువును గా శివప్రచార
మాచరింతు నెల్లెడ నద్ధి యాది గాఁగ. 433

వ. అనుటయు నంబిక యప్పరమేశుతో నీవు పరమశుచులును రమణీయంబులు నగునివాసంబుల వసియింపక యశుచియుఁ గేశాస్థికపాలదుర్గంధదుర్దర్శంబు నైనశ్మశానంబున నునికికిఁ గతం బేమి యనిన నతం డిట్లనియె. 434

శివుఁడు పార్వతికిఁ దనశ్మశానవాసితకుఁ గారణంబు సెప్పుట.

ఉ. క్రూరపుభూతముల్ జనుల ఘోరవిధంబుల ముట్టి యెప్పుడున్
మారణ మాచరింపఁగ సమస్తజనంబులు నాశ మొందఁగా
వారిజసంభవుం డెఱిఁగి వచ్చి ననుం దగఁ గాంచి తత్ప్రతీ
కారము సేఁతకై వినయగౌరవ మొప్పఁగ వేఁడె వేఁడినన్. 435

వ. నిశ్చితంబుగా నొక్కచో నుండి లోకంబులు రక్షింప వలయు నని తలంచితి నట్టియెడ 436

తే. మోక్షపరులు శుచిస్థానముగఁ బ్రశంస, సేయుదురు విజనత్వవిశేష మెఱిఁగి
కాన యింపైశ్మశానంబుమానసమున, నొలసెఁగావున నయ్యెడ నునికిగలిగె.

చ. అచటన యుండి లోకముల నన్నిటి నాత్మఁ దలంచి రక్ష సే
యుచు విహరింతు భూతచయ మొక్కటఁ గూడి చరించు చున్కికిం
బ్రచురకుతూహలుండ నయి రాగముఁ బొందుదు నట్లు గాన రా
కచటు నివాస మయ్యె విను మన్యతలంబులు దానిఁ బోలునే. 438

తే. అనిన భసితాంగరాగంబునస్థిఫణధ,రాభరణములుఁ బరశుశూలాయుధములు
నైమహోగ్రత భీకర మైనరూప,మభవ యేల కైకొంటి వీ వనియె గిరిజ. 439

వ. అనుటయు నమ్మహేశ్వరుం డాపరమేశ్వరితోడ 440

సీ. లోకస్వరూపంబు లోలాక్షి రెండువి,ధమ్ములు శీత ముష్ణమ్ము నాఁగఁ
జను నివి రెంటను సకలంబు గ్రథితమై,యుండు సౌమ్యాగ్నేయయోగకలిత
మఖిలజగంబు సౌమ్యము విష్ణుఁడాగ్నేయ,మేను వహింతు మయ్యును దెఱంగు
నెనయుటఁ గొని భరియింతు నే విశ్వంబుఁ, గావున నాగ్నేయభావరూప

తే. మైనయాకృతి లోకహితార్థముగ వ,హించినాఁడ నిం కెయ్యది యీవు నన్ను
నడిగె దడుగుము నావుడు నార్యసోముఁ,దలఁ బ్రియంబున నేటికిఁ దాల్చితనియె.

చ. అనవుడు దక్షుయజ్ఞమున కల్గిననాఁడు సురాలి కేను బీ
డన మొనరించుచోట వికటంబుగ సోముని మేను ద్రొక్కఁగా
నను శరణంబు వేఁడిన మనంబున నక్కటికంబు పుట్టి చే
సినదురితంబు సోము నటు సేయక పో దని మౌళిఁ దాల్చితిన్. 442

చ. అన విని కొల్చి యున్నమును లందఱు నీసుదయావిశేషము
న్మనముల మెచ్చి పొంగి యభినందనపూర్వము గాఁగ భక్తియుఁ
వినయము నుల్లసిల్లఁ బదివేలవిధంబులఁ బ్రస్తుతించి ర
య్యనుపమధాము గౌరి సమయం బిది నా కని మోడ్పుఁగేలితోన్. 443

తే. లోలలోచనదీప్తులు బాలచంద్రభూషణునివదనంబునఁ బొలయ మునుల
మానసంబులు సంప్రీతి నూన సాంత్వనస్వరంబున నిట్లను నలిననాభ. 444

క. వర్ణాశ్రమధర్మము లఖి, వర్ణింపుము వేదనిరతవత్సల యని నా
కర్ణములతో నఖిలజన, కర్ణంబులఁ బొంది పుణ్యకర్తృత యొసఁగున్. 445

వ. అనియె నని యిట్లు గౌరి లోకహితార్థంబుగా వర్ణాశ్రమధర్మంబులు పరమేశ్వరు నడుగుటయు నారదముని గృష్ణునకుం జెప్పిన తెఱంగు భీష్ముండు ధర్మజునకుఁ జెప్పుట యుపన్యసించిన నాకర్ణించి. 446

క. మునివర నా దగుచిత్తంబునఁ గౌతూహలము సాల మొలతెంచి తలి
ర్పున నెలరారెడు నేర్పష, వినిపింపుము మీఁదికథ సవిస్తారముగన్. 447

వ. అని యడుగుటయు. 448

మ. [1]స్ఫుటతత్త్వోదయసంభృతైకమధురా భూతైకరక్షాధురా
తటినీపింఛమనోజ్ఞమౌళిలలితా దాంతాత్మసంకీలితా
త్రుటితాతత్త్వసమున్నతాశ్రితజనా దూరాంజనా సువ్రతో
త్కటశీలావనలోలదివ్యహృదయా [2]ధర్మప్రసన్నోదయా. 449

క. దేహాభిమానసంభృత, మోహాతమోనిరసనాభిముఖభూరివివే
కాహీనమహాతత్త్వస, మాహితచిన్మాత్రరూపమధురిమసుభగా. 450

మాలిని. త్వరితవిహితగాఢధ్యాయిసమ్మోదవాదా
స్ఫురదరిదృఢశూలస్ఫూర్తిసంశస్తహస్తా
తరణిశశిమయత్వోదారతాచిత్రనేత్రా
పరమనియతినిష్ఠాభవ్యహృత్పద్మసద్మా. 451

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్రి కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బైన శ్రీమహాభారతంబున ననుశాసనికపర్వంబు నందుఁ జతుర్థాశ్వాసము. 452

---

1 స్ఫుటితత్త్వామలసంభృతైక్యమధురా. 2 ధర్మప్రసంపద్ధయా, ధర్మప్రతీపాలయా.

శ్రీ ర స్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆనుశాసనికపర్వము, పంచమాశ్వాసము.

కాళీత్వాదరసు
శ్లోకాలోకనవిలాససుస్థిరభవనా
శోకముదాద్యవధూతి
వ్యాకోశవివేకభవన హరిహరనాథా. 1

-: శివుఁడు పార్వతికి వర్ణాశ్రమాచారంబులఁ దెలియఁ జెప్పుట. :-

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

తే. అట్లు గంగాత్మజుండు ధర్మాత్మజునకుఁ, జెప్పి యి ట్లనుఁ గౌరవశ్రేష్ఠ పద్మ
నాభుతో నవ్విధంబున నారదుండు, పార్వతీదేవి ప్రశ్న ముపన్యసించి. 3

వ. ఇట్లనియె నప్పర్వతరాజపుత్రి ప్రార్థించిన నప్పరమేశ్వరుఁడు పరమాదర
భరితుం డై. 4

సీ. అజుఁడు మున్ లోకహితార్థంబుగా బ్రాహ్మణులను సృజంచి రాజులను వైశ్య
లను శూద్రులను గ్రమం బొనరంగఁ గల్పించె, నాజాతులకు నోలి నతనిముఖము
బాహువులు నూరులుఁ బదములు సంభవ, స్థానంబు లగుటయుఁ దారతమ్య
భాగిను లగు నని పార్వతి కాతండు, తత్తదాచరణీయ ధర్మములును

ఆ. వినుము విస్తరించె విప్రులు లోకధారకులు వారియెడఁ బరాభవంబు
సేఁత యెల్లచేటుఁ జేయు సమ్మానదానములు సకలశోభనము నొసర్చు. 5

చ. ప్రియ మఱి యజ్ఞనేనియు దరిద్రునినేనియు విప్రుఁ గండఁ జేఁ
త యుభయలోకసౌఖ్యములు దప్పఁగఁ జేయుఁ దదీయ మైనని౦
దయు నను బెట్టు దిట్టుట యధర్మత నాతనిసొమ్ము పుచ్చికొం
టయును మదర్థముం గొనుట డాఁపక చెప్పితి[1] నిక్క మింతయున్. 6

వ. అని పలికి యిట్లనియె. 7

---

1 దోషమింత.

సీ. అధ్యయనంబును యజనంబు దానంబు, నధ్యాపనంబును యాజనముఁ బ్ర
తిగ్రహంబును బ్రశాంతియుఁ దపస్సత్యశౌ,చంబులు విప్రధర్మంబు లాప
దలఁ దక్క నతనికి వలవదు వాణిజ్య, మగ్నికార్యంబు శూద్రాన్నవర్జ
నము నిజదారసంగమనియమంబును, నిరుప్రొద్దు గుడుపును హంసలేమి
ఆ. యును నివాసశుద్ధియును సతిథిప్రియ,త్వంబు బ్రాహ్మణులకు వలయుఁ దపము
పేర్మిసాధనముగ ధర్మమూలముగ వా,రల సృజించెఁ గాదె నలినభవుఁడు. 8
ఆ. క్షత్త్రియులకు విప్రసంరక్ష ముఖ్యధ,ర్మంబు ధరణి వారిరక్షణమునఁ
గాని బ్రదుక దమ్మహానుభావుల పాల,నంబు సేయ శోభనంబు నొందు. 9
క. రమణీ యధ్యయనము యజ,నము దానము సాధుపోషణము దుర్జనులన్
దమియించుటయు సముత్సా,హము కల్మియు ధృతియు నృపులకగుధర్మంబుల్.
తే. శస్త్రజీవికయును సరిషష్ఠభాగ, మాహరించుటయును భృత్యు నరయుటయును
బ్రజవివాదంబు వినుచోటఁ బక్షపాతి, గామియును రాజులకుఁ గృత్యకర్మకోటి.
సీ. వణిజులు లోకప్రవర్తనంబుల కెల్ల, నుపకారకులు కృషియును ననేక
భంగి బేహారంబుఁ బసులఁ బెంచుటయుఁ గృ,త్యంబులు వారల కధ్యయనము
యజనంబు దానంబు సర్వకర్మంబులు, దైవవర్ణికిద్విజత్వమ్ముకతన
నాతిథ్యములు విధేయములు వారికిఁ దిల, గంధరసములవిక్రయము దగదు
తే. మూఁడుజాతుల శుశ్రూషమూలకార్య, గతి దదుపయుక్తిశూద్రుల కలిమినడచు
వారు శుశ్రూషకులు విప్రవంచనంబు, వినయమశ్రూరులగుట తద్విహితకృతులు.
క. తనతనవర్ణంబునకుఁ ద,గినయాచారంబు నడపె కిల్బిషరహితుం
డనఁ బరఁగు నెల్లవారికి, విను ము న్ననుజన్మసౌఖ్యవిభవము గల్గున్. 13
వ. ఇవి వర్ణధర్మప్రకారంబు లింక నాశ్రమధర్మంబులు వివరించెద నాకర్ణింపు
మని పలికి పార్వతికిఁ బరమేశ్వరుం డిట్లనియె. 14
సీ. బ్రహ్మచర్యవ్రతపరమనిష్ఠయు గురు, నాశ్రయించుటయు నధ్యయనకృతియు
నగ్నికార్యంబు గురువర్థిసంచారంబు, భైక్షచర్యయుఁ గమలాక్షి బ్రహ్మ
చారిధర్మంబు లాశ్రమముల కెల్ల నా,శ్రయణీయ మై గృహస్థత్వ మొప్పు
శౌచంబు నిజదారసంతుష్టియును బంచ,యజ్ఞంబులును నిగమాభిరతియు
తే. దానహోమదయాతిథిమాననములు, వలయు గృహమేధికిని వనవాసవన్య
భోజనబ్రహ్మచర్యజటాజినప్ర,ధారణములు వానప్రస్థధర్మకోటి. 15
చ. కనియమి సంగవర్జన మకించనభావము దాల్మి విప్రవా
సనము ప్రశాంతి యార్జవము శౌచము సద్వ్రతనిష్ఠ భైక్షభో
జన మిలనిద్ర సేత కృప సంతతతత్త్వవిచింతనంబు మా
నిని యతిధర్మముల్ శ్రుతి గణించినభంగిన యేను జెప్పితిన్. 16
వ. అని యిట్లాశ్రమధర్మంబులు సెప్పిన విని యప్పరమేశ్వరుతోఁ బార్వతి దపం

బు దపం బనుచు మునిజనంబు లాచరింతురు దాని తెఱం గెఱింగింపవే యనిన
నద్దేవుం డి ట్లనియె. 17

→ శివుఁడు పార్వతికిఁ దపస్స్వరూపంబు సెప్పుట. ←

సీ. భోగార్థు లై తపంబునకుఁ జొత్తురు తపం, బనఁగ వానప్రస్థు లాచరించు
ధర్మంబు లింద్రియకర్మనిగ్రహముతోఁ, నుభయకాలములను యోగసేవ
ఫలకాంక్షఁ జేత తపస్స్వరూపంబుగా, నడపి కాలం బై ననాకమునకు
నరిగి తద్భోగంబు లనుభవింతురు పుణ్య,మనసిత మగుడు మర్త్యత్వమొంద
తే. వత్తు రధికనియతి నుపవాసములను, జపముఁ బంచాగ్నిమధ్యవాసంబుఁ గలుగు
తపముఁగలదప్సరఃప్రియత్వం బొనర్చుఁ,గర్త కది వాఁడుఁదుదివచ్చుఁగాని మరలి.

వ. అని చెప్పి మఱియు. 19

ఉ. ధారయుతంబుగా నడచు తాపసముఖ్యు లహింసపేర్మికై
కారుణికత్వ మగ్గలము గల్గి తలంతురు సర్వజీవులుం
దారును నొక్కరూపుగఁ బదంపడి పుత్త్రకళత్రయుక్తిఁ బెం
పారుదు రూర్ధ్వలోకమున నజ్జనముల్ మఱి వచ్చుఁ గ్రమ్మఱన్. 20

వ. అనిన భవాని వనవాసవ్రతవిశేషంబులుం దదీయఫలప్రకారంబులు నేర్పడ నాన
తీయవే యనుటయు నభవుండు భరితాదరుం డై. 21

సీ. ఉపవాసములు మౌన మూర్ధ్వశయత్వ మా,సన మూర్ధ్వబాహుకస్థాపనంబు
నియమితాహారత్వనిష్ఠ క్రమంబున, శశిమరుద్భక్షవాసముల నిలుపు
గంధర్వదేవనాగస్థానముల నుక్కి,యును బహుసౌఖ్యసంయుతము గాఁగ
నానాసహస్రాబ్దమానసీయంబుగఁ, గావించు సంక్షేపగణనఁ గొన్ని
తే. మహితనియతులు సెప్పితిమఱియు నేమి,వ్రతము గలిపినఁ బాపనిర్వారణ మగుటఁ
బుణ్యగతికల్మి దప్ప దరణ్యవాసి, కడుగు మింకను వలసినయట్టి వనుడు. 22

క. యాయావరుల సమరినం,ద్యా యేర్పడఁ జెప్పు మనియె నంబిక దేవుం
డాయమ కి ట్లనుఁ దీర్థప,రాయణు లుపవాసవిధిసమధికులు వారల్. 23

వ. అది యె ట్లం టేని. 24

క. నానాతీర్థసతతసు,స్నానంబులఁ బల్ల లైనజడలును భిక్షా
నూనోపవాసకృశ మగు,మేనులు నై వారితపము మిక్కిలి మెఱయున్. 25

క. మాసోపవాసవిధులం, జేసి తృణజధాన్యభుక్త సల్లింతురు వా
రేసురలకు లేనిసుఖా,వాసమ్ములఁ జరితములను వఱలుదురు తుదిన్. 26

వ. అనిన విని యవ్వనితారత్నంబు వైఖానసులవిధంబు వివరింపు మనుటయు నవ్వి
రూపాక్షుండు. 27

సీ. వైఖానసులు ఖరవ్రతు లెట్టు లంటేని, శిలఁ దృణధాన్యముల్ సిదుక నడిచి

కొందఱుపండులఁగొఱికి కొందఱు[1]గన్న,గుఱుముల గువ్వల తెఱఁగు దోఁపఁ
నప్పటి కప్పటి కాననంబున నైచి, కొనికొంద ఱాకు లెండినవి యేఱి
కొని కొంద ఱంబువుల్ గొని కొంద ఱనిలంబు,గొందఱాహారంబుగొందురట్లుఁ

తే. గాక యాహారపరులును గలరు వార
లింద్రునకుఁ బూజనీయు లై యెక్కుడైన
పదవిఁ జిరకాలబహుసౌఖ్యభాగు లగుదు
రని మహేశ్వరుఁ డుమకు నిట్లనియె మఱియు. 28

వ. ఇవి యెల్లను వానప్రస్థనియమనిష్ఠాభేదంబులు దపంబు దపం బని మును లాచ
రింతురు దాని తెఱం గెఱింగింపు మని నీవు దొల్త నడిగి(నవిధంబు)నం దొడంగి
నాచెప్పినవిధంబు లిన్నియుం దపం బనుశబ్దంబున కర్థంబు లై యుండు నని చెప్పి
యంగుష్ఠప్రమాణదేహులు మృగాజినవసనులు నిర్ద్వంద్వులు నై వాలఖిల్యు
లనుపేరం బ్రసిద్ధుల గుమునులు దినకరదీప్తులతోడం గూడి వర్తించుచుండుదురు
వారలతపోవైభవంబునం గాదె జగంబులు సుస్థిరంబు లై యున్నయవి యెందు
మెయి దుర్లభంబు లైనట్టివి తపంబున సులభంబు లగుం దపంబు గడచిన
ధర్మంబుఁ గలదే యని పలికి యాదరాతిశయంబున శివుండు శైలేంద్రతనయ
తో ధర్మంబులు మఱియు నెఱింగించెద నవహిత వై యాకర్ణింపు మని యి
ట్లనియె. 29

ఉ. అంబుజసూతి యేర్పడ గృహస్థసమర్హ్యముగాఁ బ్రవృత్తిధ
ర్మంబు నొనర్చె నార్యజనమాన్యము దాని తెఱంగు నాల సూ
క్ష్మం బతికాంక్ష లేక తగుకాలమునన్ సముచిత్తవృత్తిని
త్యంబును ధర్మముఖ్యముగ నర్థముఁ గామముఁ జల్పు టొప్పగున్. 30

చ. అతఁడు నివృత్తిధర్మము ప్రయత్నమునన్ వివరించె మోక్షనో
ద్యత మది తత్ప్రకారములు దాంతియు భూతచయంబుపై దయా
రతియును సత్యదృష్టియు విరాగత యింద్రియకోటికిన్ దృఢ
స్థితముగఁ జేసి యోగనిరతిం బరిశాంతి యొనర్చికొంటయున్. 31

వ. అని మఱియును. 32

తే. క్షుత్పిపాసలచేఁ గడుఁ గుందినట్టి,యతిథి వచ్చినఁ బ్రియమున నతనిడప్పి
వోవు నట్లుగ సముచితభోజనంబు, వెట్టు టెల్లపుణ్యములకుఁ బెద్ద దలఁప. 33

క. దీనికి నఖిలాశ్రమువి, ధానంబులకును గృహస్థతయ నెల వగుటన్
దానిపదాఱవపాలిస,మానము గా దరయ నాశ్రమం బెయ్యదియున్. 34

క. అన విని గృహస్థునకు నే, పని ముఖ్యం బనియె గిరిజ పశుపతి జననీ
జనకారాధన మతనికి, ననుత్తమం బైనధర్మ మని రూపించెన్. 35

1 ముక్కు, చెఱమల గువ్వల.

వ. అద్దేవుండు వెండియు. 36

క. పతిభక్తి ముఖ్యధర్మము, సతి కనవుడు దేవి నరుఁడు జననీజనకుల్
మృతులైనను నాతి విగతపతిత్వ మొందినను జేయునను లెయ్యవియో. 37

వ. అనుటయు నభవుండు వారివర్తనంబు లెఱింగించెద విను మని యిట్లనియె. 38

క. దేవాతిథిపితృపూజలు, గావించుట భావశుద్ధికలిమి నరునకున్
దేవీ వలయును నారికి, నేవిధమున బ్రహ్మచర్య మేమఱమి దగున్. 39

వ. అని నిర్దేశించి మఱియును. 40

ఆ. పంచపర్వసురతపరిహృతితో నిజ,దారతృప్తుఁ డగుచు ధాన్యకోటి
పక్షి మెలుక దినిన బ్రదుకుఁగా కనుగ్రహ,పతికి నశ్వమేధఫలము గలుగు. 41

వ. అని చెప్పి. 42

ఆ. ఎచట మెలఁగె నేమి యెట్లుండె నేమి దా, నేమి సేసె నేమి యెల్లసంగ
ములును విడిచె కుడుపునాలన నియతి గల్గు, యతికి మోక్షవీధి యూటపట్టు. 43

వ. అనిన విని సంప్రీతయై శైలరాజపుత్త్రి పురహరునితో రాజనువానికి భూజనంబులయట్ల శరీరంబును భోజనాదులును నట్ల యుండియు నతం డెల్లవారల చే మ్రొక్కు గొనుటకు నిగ్రహానుగ్రహంబులకుం జాలి సర్వాధికత్వంబున శోభిల్లు దానికిం గారణం బేమి యెఱింగింపవే యనుటయు నీశానుం డిట్లనియె.

శివుఁడు పార్వతికి రాజత్వమహిమాతిశయంబు సెప్పుట.

సీ. అధికపుఁదపమున నైనది రాజత్వ, మట్లు గావునఁ జేర్మి యతిశయిల్లు
జనములచే మ్రొక్కు గొనుటకు నిగ్రహం,బునకు ననుగ్రహంబునకు శక్తుఁ
డై యుండు నతఁడు తదీయసునీతియు, వినుము మదమున రాజు వినయపరునిఁ
జేసి యెల్లజనంబు శిక్షించు నింద్రియ,జయమును నరివర్గజయముఁ బడయు

తే. నెఱిఁగి యుపధావిశుద్ధుల నిడు నమాత్య
పదవి కనురక్తసారవర్గులముఁ బ్రోచు
హితపరుల మిత్త్రులు గఁ గొను నిలకు మేలొ
నర్చు దుర్గంబు రక్షించుఁ గూర్చు ధనము. 45

వ. ఇవ్విధంబున సప్తాంగసంపన్నత్వంబు నొంది. 46

క. చేయఁ డపాత్రవ్యయములు, సేయుం బాత్రవ్యయంబు సేయున్ నిజరా
కాయత్త మెల్ల తెఱఁగులఁ, బాయక ధర్మంబు సేయుఁ బాపము దొలఁగున్.

ఆ. ఆచరించు దంభ మక్రోధకాముఁడై, చారదృష్టిఁ జూచు శత్రుకృత్య
ములను నాత్మ దేశపురపరివారవి,ధముల సత్యభాషణముల నెగడు. 48

క. ఉద్యోగము ప్రియవాదిత, విద్యాపరినిష్ఠ సంధివిగ్రహవిహితా
పద్యత దీనానాథవి,పద్యాపన మాజ్ఞ వెరపు వాటించుఁ దగన్. 49

ఆ. కయ్యమునకు నెపుడుఁ గాలుద్రవ్వఁడు దగ, నైనరణము శూరుఁడై యొనర్చు
యజ్ఞదానవిధిపరాయణుఁడై యుండు, నిత్తెఱంగువృత్తముత్తమంబు. 50

క. ఈనీతులకు విరుద్ధము, లైనపనుల నరకములకు నరుగు నృపతి పా
పానీతదుఃఖ మొకటఁటె, మాను నొరుల కతని కెపుడు మానక యుండున్. 51

ఆ. భావశుద్ధి గలిగి యావినీతులఁ బూని, ప్రజల కెవ్వఁ డతులరక్షణంబు
సేయు నట్టివిభుఁడు సిరియునుగీర్తియుఁ, గాంచుఁ బుణ్యలోకగతియుఁ బడయు.

క. అనుటయు ధర్మరహస్యము, వినఁ గోరెద ననిన శాంభవికి శంభుం డి
ట్లనియె నహింస రహస్యం, బనఁ బరఁగును ధర్మజాత మఖిలమునందున్. 53

వ. అనిన విని యాజగన్మాత యవ్విశ్వధాతతో హింసావర్జనం బెజనులకుం జెల్ల
దని చూచెద నహింస తెఱం గెఱింగింపవే యనిన నద్దేవుం డది నీతలంచినట్ల
నేలం బిపీలికాప్రముఖంబుల నాకసంబున మశకాదుల మఱియుం బేను నల్లి
నీరవేను లో నైనజంతువులం జంపక యెవ్వరికి మాన రా దట్లు గావున. 54

చ. ఫలము దళంబునుం దొడిమఁ బాయుట రాలిన వానిఁ గొంచు నాఁ
కలి కెరసేసి గోరసముకార్యము నట్టుల నిర్వహించి బు
ద్ధులు వెలి లేక నిశ్చలతఁ దోయజపత్రనిభాక్షి చిత్రగూ
పులొకొ యనంగ నుండుశమపుణ్యులు సూవె యహింసనాత్మకుల్. 55

తే. అదియుశ్రుతిచేత ధర్మరహస్యమనఁగఁ, బడియెననిచెప్పి మఱియునుభవుఁడు దేవి
కిట్టులను నట్లుఁగాక యహింస తెఱఁగు, గలదు వినుమువిశేషించి కమలనయన.56

తే. విధివశంబున మృతిఁబొందువివిధజంతు, నిచయము నం దనహంకారనిష్ఠుఁడైనఁ
బురుషుఁ గల్మషమేమియుఁ బొంద నేర, దెట్టు లంటేని విను మదియేర్పరింతు.57

సీ. దివియలోఁబడుఁ బ్రువ్వు దివియయొత్తినవారిఁ, బాపంబు వొందునే యోపి దున్న
నాఁగేటిమొనఁ జచ్చు నానావిధప్రాణు, లన్నగుఁ బొందునే యఘము వారు
నమపనుల్ సేయు విధాతృవశమున నా, యువు దెగినట్టిజంతువులు సచ్చు
నేము సంపితి మని యించుకేనియు నహం, కారంబు వారికిఁ గలుగ దట్లు

ఆ. గాన చూవె నారిఁ గల్మష మొందదు, పుణ్యపాపములకు బుద్ధి మూల
మని శివుండు మఱియు నను హింసవోలెనై, యధికధర్మమైనవిధము వినుము.58

క. దైవగతిఁ జేసి తమకుం, జావ వలసి గోవు లొండుసా వొల్లక స
ద్భావమున రంతిదేవుని, కావించుమఖమునఁ బశుతఁ గైకొని నెమ్మిన్. 59

వ. అనేకసహస్రంబు లరుదెంచి. 60

క. తము విశసించుట కాఖ్యూ, రమునుని వేడంగ నతఁడు రాజీవాక్షీ
క్రమమున విశసింపఁగఁ జర్మములు దరులు గాఁగఁ బాఱె రక్తము నది యై.

క. ఆచర్మణ్వతి యనునది, గోచరమే వర్ణనమునకుం బ్రియ మగుకం
పై చవి చేయం బొలిచి య,నీచమహితసలిల మయ్యె నెత్తురు సుదతీ. 62

క. స్నానమునఁ బానమున నా, కానందము సేయు నమ్మహానది గోసం
తానము దివికి నరిగె న, మ్మానవపతిఁ జెప్ప నేల మధురాలాపా. 63

క. పరబలము పై నడరి నె,త్తురు వఱ్ఱులు వాఱఁ జంపుదురు దురమున న
ప్పురుషఁదనంబును బుణ్యో, త్తర మని వేదములు సెప్పెఁ దనుతరమధ్యా. 64

క. పోరులయందలిమరణము, మారణముం బుణ్యలోకమహితమహిమకుం
గారణ మెఱుఁగు మహింసా, కారం బిట్టి దని నీవ కమలదళాక్షీ. 65

సీ. అని చెప్పి వెండియు హరుఁడు పార్వతితోడ, నిట్లను వేఁటకు నెలయు టఘము
గాదు సస్యములు మృగములచేత నశించు, జగ మెల్ల నిర్మనుష్యంబు గాఁగఁ
గోరు మృగము లది కారణంబుగ మృగ,హతి రాజులకు ధర్మ మయ్యె నట్లుఁ
గాక మృగములకుఁ గలుగు సద్గతి రాజు,చే మృతిఁ బొందినఁ జెలువ వినుము

తే. దండ్యు దండింప కుండుట దండ్యు దండ,నంబు గూర్చుట విప్రుమనంబునొచ్చు
నట్టిపని సేత నపరాధి యైనయతని, తనువు నొంచుట సూ హింస ధరణిపతికి.

వ. అని బోధించి. 67

క. భూసురుల కలుక పుట్టం, జేసిన హుషముఖ్యనృపులు సెడుట ప్రసిద్ధం
బాసురపతి విప్రునలుక, గాసిఁ బడఁడె తెలచి పడసెఁ గాదె నయనముల్. 68

క. కావున విప్రారాధకుఁ, డై వెలయు విభుండు రాష్ట్రమతనిధనము సై
న్యావలి బంధుత విప్రుల, దీవనలం బొదలు నింత దెల్లము దేవీ. 69

వ. అని నిర్దేశించి కపర్ది గౌరితో వెండియు. 70

ఆ. పరమమంత్రవిధులఁ బశువులు యూపంబు, లందుఁ గట్టఁబడి మహాశుచిత్వ
విభవమొందు విహితవిశసనక్రియ మేను, విడిచి దివ్యసుఖమువడయుఁ బొలఁతి.

క. హోమవిధులఁ దన్మాంసము, లామిషములు గాఁగ నొసఁగి యమరుల నగ్ని
ష్టోమాదులఁ బ్రోవఁగఁ బర, మామితసౌఖ్యములు గల్గు యజమానులకున్.

క. శ్రుతివిహితహింస హింసగ, మతిఁ దలఁపఁగ రాదు మునిసమాజం బిది దు
ష్కృతతతిఁ బాపెడుపరమసు,కృత మని కొనియాడుఁ గాన గీర్వాణసుతా. 73

ఆ. అని యహింస తెఱఁగు లన్నియు నెఱిఁగించి, యింక నేమి వినఁగ నిచ్ఛ సేసె
దనిన రుద్రు నడిగె నద్రిజ జనులజీ,వనము తెఱఁగు లెల్ల వనజనాభ. 74

సీ. అడిగిన నద్దేవి కద్దేవుఁ డి ట్లనుఁ, గాంత మానుష్యంబు గర్మభూమి
సుఖదుఃఖమూలముల్ సురతిర్యగాత్మక,త్వంబు లట్లగుట వి త్తంబు వలయు
మనుజుల కెల్లన్న విను ధర్మకామముల్, వి త్తసాధ్యంబులు విద్య వార్త
సేవ కారుత యర్థ సిద్ధికి మూలముల్, విద్యవానికి ననవద్యతయును

ఆ. గర్షకునకు నేల కాల మెఱుంగుట, జట్టికాని కేది సంభవించె
నందు విలువమొదల నగులాభమును నెడ, వ్యయముగల్గుటయుశివప్రదములు.

క. పసులం బాలించునతఁడు, విసువక యేమఱక వానివిధము లెఱిఁగి ప్రో

చి సమర్థుం డగు వెరవునఁ, బసిఁ గను సేవకుఁడు ధనముఁ బడయుఁ బొగడుతోన్.

క. వంచనయును జాడ్యంబును, నించుకయును లేక ప్రభువు నిష్ట మెఱిఁగి తాఁ
బంచినపని వెరవునఁ గా, వించినకర్మకుఁ డొందు విపులధనంబుల్. 77

వ. అని వెండియు. 78

క. [1]పరధనపరదారల నపహరింపమియు దేవపితృసమారాధనముం
గరుణయు నతిథిసపర్యయు, గిరితనయా యెల్లవారికిం గృత్యంబుల్. 79

శివుఁడు పార్వతికి వర్ణకర్మపరిపాకంబులతెఱం గెఱింగించుట.

వ. అనిన విని యపర్ణాదేవి వర్ణంబులకర్మంబులు పాకంబుఁ బొందుప్రకారంబు సెప్పు
మని యప్పరమేశ్వరు నడిగిన నతం డిట్లనియె 80

చ. తమతమకర్మముల్ వెరువు దప్పక చేసినవారు దేవలో
కమున సుఖంబు వొందుదురు క్రమ్మఱ వచ్చియుఁ బూర్వజాతిజ
న్మమున మహర్ధిఁ బొందుదురు మానిని యిమ్మెయిఁ దప్పి యెట్టికృ
త్యములుఁ జరించి రజ్జనులు కట్టికులంబునఁ బుట్టు వాటిలున్. 81

క. ఎంతెంత మేలు సేసిన, [2]నంతంతియు కులము నెక్కుడై సమకూరుం
గాంతా విప్రుఁ డయిన న,త్యంతానంద మగులోక మతనికిఁ గలుగున్. 82

వ. అని చెప్పి మఱియును. 83

ఉ. ఆపదఁ దూలపోక సిరి నంది మదింపక శౌర్యవృత్తిమైఁ
బాపుల గెల్చి యార్జనము బంధుజనాలికి నార్యకోటికిం
జూపుచు దీనులం గరుణఁ జూచి తగం గలమాత్రఁ బ్రోచుచుం
గోపము లేక మన్కి గలుగున్ దివిజాంశమునన్ జనించినన్. 84

క. అనిన విని గౌరి గొందఱు, మనుజులు సంపద సుఖించి మనఁ గొందఱు లే
మి నలంగి దుఃఖపడుదురె, విన వలతుం గారణంబు వినిపింపు శివా. 85

చ. అనుటయు శంభుఁ డిట్లను దయన్ బలి భిక్షము వెట్టి లేమిఁ గుం
దినచెలిఁ జుట్టముం బిలిచి దీనత వాపి యపాపవృత్తిఁ జె
ల్లినతొలుబాము గల్గునరు లెస్సగ [3]మంచు విధాత నిష్కృపా
త్ముని నతిలోభదూషితుని దుర్గతిదుఃఖితుఁ జేయుఁ బార్వతీ. 86

క. విను మలుకయుఁ గూర్మియు లే, వనవద్యా యెజ్జనంబులందును విధికిన్
మును సేసినకర్మముఫల, మనుభవగోచరము సేయు నంతియ తఱితోన్. 87

వ. అని యెఱింగించి వెండియు 88

ఆ. ధనము గలిగి యుండి ధవళాక్షి కుడువక, కట్ట కుండు పరమకష్టజనము
[4]లొరువు లొత్తి చెప్ప నుపకారులై తొలు, పుట్టునందు మనినయట్టివారు.

ఆ. తమకు ధనము లేక తగుభోగముల కెవ్వ, రైన నడప మనుసుఖాఢ్యజనులు

1 పరధనపరదారము లపహరింప. 2 నంతంతయుఁ. 3 మఱ్ఱ విధాత. 4 లొరుల యొత్తి.

దొల్లి పేదవార లుల్ల మర్థుల కెప్పుఁ, బెట్టఁ గోరుచుండి నట్టివారు. 90

సీ. ఆయాసపడ కుండ నర్థంబు సేరెడు, వారు పాత్రజనంబుఁ దార పిలిచి
తొలుమేనఁ బెట్టిన యలఘుదయాధ్యులు, ధనసిద్ధి బహులయత్నమునఁ గలుగు
మనుజులు పూర్వజన్మమున నర్థులు దమ్ము, నడుగ దాఁపక యిచ్చినట్టి వార
లాయాసమునను విత్తాగమం బెడలెడు, జనులు ముందరిపుట్టువునఁ గృపావి

తే. హీనులై యాచకుల నలయించి పిదప,నిడనిలోభులు ముదిసి ధనేశుఁ డగున
రుండు ప్రాయంబునాఁ డీకగం డడంగి, తొంటిభవమున నీగికిఁ దొడఁగినతఁడు.

తే. కలిగి యుండియుఁ దెవుళుల కతన భోగ,ములు భుజింపఁగ లేనిమర్త్యులుగిరీంద్ర
తనయ తొలుమేన రోగముల్ దనికి చచ్చు,నపుడు దానంబుసేసినయట్టివారు.

తే. అధికసౌందర్యములు గలయట్టి జనులు
దొల్లి మాంసభోజనములు దొఱఁగి యున్న
వారు రూప విహీనులు దారు రూపు
గలిగి తొలుమేనఁ గొనటులఁ బలికినారు. 93

తే. విను సౌభాగ్య సమేతుఁడు, మును నిజదారైకపరుఁడు ముందటి జన్మం
బున భార్యకుఁ బ్రీతి యొన,ర్పని మనుజుఁడు సుభగతావిరహితతఁ బొందున్.

క. అమితజ్ఞానము విజ్ఞా,నముఁ గలిగియుఁ బేదయైననరుఁడు సనినజ
న్మమున వినికి గలిగియు దా,నము తెరువునఁ బోనివాఁడు నలినదళాక్షీ. 95

క. తగుబుద్ధి లేక సంపద, మిగులఁ గలుగువాఁడు దొంటిమేనఁ గరుణమై
విగతప్రజ్ఞుం డయ్యును, దగ దీనులఁ బ్రోచినతఁడు దళితాబ్జముఖీ. 96

సీ. మేధావియై విన్కి మిగిలి విద్యలఁ బొల్చు, నరుఁడు దొల్బామున గురున కధిక
భక్తుఁడై తన దైనపాండిత్య మొరులకుఁ, గావించువేడుక గలుగుసుజనుఁ
డభ్యసింపంగ విద్యాయుక్తి లేకుండు, నాతఁడు దొల్లి విద్యాధికత్వ
మున గర్వమై శిష్టజనులకు సభ భంగ, మొనరించి కుందఁ జేసినయతండు

తే. భార్యయును బిడ్డలును దాను బహుధనముల
భోగులై రోగములు లేక పొల్చువార
లమలినాచార పాత్రదానములు సత్య
కరుణలును దొంటిభవమునఁ గలిగినారు. 97

ఆ. అలు బిడ్డ లొఱటులై లేమిఁ గుందుచుఁ, దెవులుచేతఁ బడుచు నవయుజనులు
మున్ను క్రోధలోభముల నాస్తికతఁ బర,పీడనంబు సేసి పేర్చినారు. 98

సీ. కాంతజాత్యంధుండు[1]గన్నులు సెడువాఁడు,తనయొప్పుమెఱయుచుఁ దగిలియొరుని
వనితఁ దొల్మేనఁ జూచినవాఁడు కర్ణరో,గార్తుండు గటుక వాక్యములఁ దొల్లిఁ
శిష్టు నొప్పించిన కష్టుండు గడుపునఁ, దెవులైనతఁడు పూర్వభవమునందు

1 గడు సుందరుం డయి, తిన.

గరదుండు గోశ మశ్మరిని శర్కరను బాధితుఁ డగునరుఁ డన్యసతిని గన్య

ఆ. మహిషి గోవుఁ దురగి మదనాతురత మున్ను, గవిసినాఁడు శోషి దివిరి యొరువు
లనుభవింపఁ దెచ్చుకొనినమాంసము దొంటి, పుట్టువున హరించినట్టి నీచు. 99

ఆ. ఉలుముగొన్నవాఁడు దొలుమేన నాఘాత,బంధనముల నొరులప్రన్నఁదనము
సెఱచినాఁడు పంగు [1]వొఱవగఁ గాలుసే,విఱిచి సాధుజనులఁ బఱిచినాఁడు. 100

క. పిలకాదుల [2]గంతులచే, నలమటఁ బడువారు బడియ నడిచియు ముష్టిం
జలమునఁ బొడిచియు సాధులఁ, దొలుబామున నొంచినట్టి దుష్టచరిత్రుల్. 101

ఆ. పాదరోగు లశుచిపదముల దేవాల,యములు మెట్టుటయును నసదువారిఁ
దప్పులేక క్రొవ్వి తన్నుటయును దొలు, పుట్టునందుఁ గలిగినట్టివారు. 102

చ. జ్వరమున గుల్మపీడ నతిసారమునన్ బలుపుండులన్ మహో
దరమున వాత పిత్త కఫదారుణ రోగములన్ నిరంతరా
తురు లగువారు నిర్దయతఁ దొల్లి వినోదము గాఁగ జీవులం
దరమిడి [3]చంపినారు గురుఁ దల్లడపెట్టినవారుఁ బార్వతీ. 103

తే. గూనివాఁడును బిచ్చుకకుంటు[4]గుజ్జు, గొలుచులమ్ముచో[5]గ్రచ్చులు గలిపి సరకు
దూఁచిపెట్టెడుచోటులఁ దూన్కిఁ దరపి, పూర్వభవమున లాభంబుఁ బొందినారు.

సీ. వెట్టులు దొలుమేన వెడ్డున సాధుజ,నము మోసపుచ్చి ధనంబు గొన్న
జను లనపత్యులు వినుతొల్లి పితృకార్య,దూరులు బాలఘాతులును జువ్వె
పోలఁతి నపుంసకుల్ పూర్వభవంబున, నెద్దుఁ బట్టినవారు నేమితప్పఁ
బొరయ కుండఁగఁ గోపమునఁ ద్రికచ్ఛేదంబు, గావించినారును గామసుఖము

తే. విఘ్నపఱిచిన తులువలు విధవ దొంటి
జన్మమునయందు భర్తృవంచన మొనర్చి
ధనము గూర్చిన యదియు మదంబు పేర్మి
నోర్తుమగని హరించిన యుగ్మలియును. 105

తే. [6]ప్రయతులై పుట్టి యేవంపుఁబనులఁ గడుపుఁ
బ్రోచికొనువా రహంకారమునను గర్వ
మానమదదంభములఁ దొల్లి మాన్యజనులఁ
బరిభవించినతుచ్ఛులు పద్మనయన. 106

సీ. దాసత్వ మొంది యదల్పులఁ దిట్టుల, నాటులఁ బడుచుండునట్టినీచు
లప్పాటఁ దొలుమేన సతిగర్వులై ప్రల్ల,దమ్మునఁ బెక్కండ్రఁ దప్పులేక
తిట్టియు నడిచియుఁ దిరిగినవార లా,పాలువలపైఁ గృప గలిమిఁ మేలు
ధనికగృహద్వారమునఁ బ్రతిహారి ద, మ్మాఁగంగ నుండి దైన్యమున దుఃఖ

---

1 పఱవంగ గాళ్సేయి విఱిచి ; వొఱవైనఁ గాళ్సేయి, విఱచి 2 గ్రంతులచే. 3 నొంచినారు. 4 గునుకు, 5 గ్రంచులు. 6 పాత్రులై.

తే. పదుజనంబులు భోగైక పరతఁ దొల్లి, మాననీయుల కవసర మీనివారు
రాజదండితుఁ డకృతాపరాధుఁ గ్రూర, దండదూషితుఁ జేసినతండు సూవె.

క. విను నష్టసకలధను లగు, జనములు నిక్షేప మిడిన సరకులు దొలుబా
మున మగుడ నీక నెప మిడి, కొనినట్టి యసత్యలోభకుత్సితు లతివా. 108

క. తమబంధులుఁ దారును నొ,క్కమరియ తెగటాఱువారు కరుణారహిత
త్వమునఁ దొలుమేన వెసపగ, నమేయనరవధము సేసినట్టిదురాత్ముల్. 109

వ. అనిన మెఱింగించి యీశ్వరుం డీశ్వరితో ని ట్లనియె. 110

సీ. ఇంతి నాచెప్పిన యిప్పాపకర్ము లం,దఱకును నరకంబు దప్ప దండుఁ
బడుపాటు లెల్లను బడి వచ్చి నరు లైన, యప్పుడు వాటిల్లునట్టి తెఱఁగు
లివి యట్లు గాకయు నెక్కుడు గానిపా,పంబుల మానుషభవము గలుగు
[1]ని ట్లైన నమ్మేన నేకర్మమునఫల, మైనను మానవు లనుభవింప

ఆ. రోపి మునులు దేవయోనులు న త్తను,వునన తపముఫలము లనుభవింతు
రనిన దేవి యెఱుఁగ నయ్యెమీఁదయుఁ జొక్కు, లర్థములు గృతార్థ నైతి ననియె.

వ. అని వెండియు నద్దేవునితో మనుజు లపరజన్మంబునం గాని కర్మఫలంబు లనుభ
వింప రంటిరి తప్పు సేసిననరుల నరపతు లిట్టితప్పున కిట్టిదండం బనునిరూపణంబు
న దండించెద రని యక్కర్మంబుఫలం బప్పుట్టువునన యనుభవించుటగాదె య
నిన గౌరికి గంగాధరుం డి ట్లనియె. 112

సీ. జనపతుల్ దమరాజసంబున దండించి, నారు [2]గా నొల్లక నగులతప్పు
లకుఁ దగుదండంబు లన వారిఁ బఱుతురు, తక్కొరు తెవ్వరుఁ దప్పు సేయ
వెఱచుటకై యట్టి విధి మూఁడు టది పూర్వ,కర్మంబువలనన కాని యపుడు
గలిగినతప్పునఁ గాదన్న నాదేవి, యవనీశదండితుఁ డైననరున

తే. కఘము వాయునొ పాయదో యనిన నీశ్వ
రుండు నృపదండితుఁడు యమదండమునను
బడఁడు లేనితప్పున నరుఁ బఱచినతనిఁ
బఱుప కున్నాతనిని యమబాధ నొందు. 113

వ. అని నిర్దేశించి వెండియు. 114

క. విను తమచేసినకర్మం,బునఫల మెవ్వరికిఁ బ్రోచి పుచ్చఁగ రా దె
ట్లును గుడుపక పో దది యన,విని పార్వతి యిట్లు లనియె విభునకుఁ గృష్ణా. 115

తే. కర్మఫలములు గుడిచినఁ గాని పోవ, వంటి వానిఁ బ్రాయశ్చిత్త మపహరించు
నందు రశ్వమేధంబున నఖిలపాప,ములును జెడు ననఁగా విందు భూతనాథ.

వ. అని పలికి యిది యెట్లొకో యనుటయు భవుండు. 117

---

1 న ట్లైన నమ్మేన నొకర్మముఫల. 2 గా కొల్లక.

ఆ. అతివ కామకృతము లైనకర్మంబుల, ఫలము లనుభవింప వలయు వినుము
కామకృతము సేడుట గలుగుఁ బ్రాయశ్చిత్త, మాచరింప సంశయంబు వలదు.
క. కావునఁ గుడువక పోలియదు, దేవాసురమునుల కైన దేవి కర్మో
ద్భావితఫల మీయర్థము, నీ వలవఱపుము భవన్మనీషఁ దిరముగన్. 119
వ. అని చెప్పి యప్పరమేశ్వరుండు వెండియు. 120
వ. సుకృతముల నరుఁడు నాకము, నకుఁ జను నవి గొంచె మైన నరుఁడ యగును వా
నికి దివి కేఁగి డిగినయత, నికి మానుషవైభవములు నెఱయం గల్గున్. 121
వ. అని నిర్దేశించి యుద్దేశరూపంబునం గర్మంబుల తెఱం గెఱింగించి యింక నేమి యడుగ వల తడుగు మనిన నంబిక గర్మకరణంబు జంతునశంబు గ్రహవశంబు నా రెండు దెఱంగులం జెప్పుదు రం దెయ్యది దృఢం బని యడుగుటయు మృడుం డి ట్లనియె. 122
తే. నాతి విను గ్రహచారంబు హేతువులు గ
నశుభములు శుభములు నరుఁ డాచరించు
గ్రహము సేయించునే తాన కాక చేత
కొడయఁ డటు గాన ఫలములు గుడువ వలయు. 123
వ. అనినఁ జా వనునది యేమి యని యుమ యడుగ నీశానుం డి ట్లనియె. 124
తే. నిత్యుఁ డాత్ముండు దేహ మనిత్య మతఁడు
ముదిమిఁ దెవులున వికృత మై యది వికలతఁ
బొందుటయు దానిఁ దొఱఁగి తాఁ బోవునట్టి
దశకు మరణ మ న్పేరయ్యెఁ దనులతాంగి. 125
క. జీవుఁడు జీర్ణశరీరముఁ, బో విడిచి నవంబుఁ బొందఁ బు ట్టనుపేరం
దా వెలయుం దద్దశ జీ, వావలి వర్తించు నిటు [1]గతాగతపర యై. 126
వ. అనిన విని పార్వతి శర్వునితో బాలురు సచ్చుటకును వృద్ధులు పెద్దకాలంబు బ్రదుకుటకును గారణం బేమి యనుడు నతండు. 127
తే. మేను జీర్ణముగాఁ జేయుఁ గాని మరణ
మొందఁ జేయదు విను కాల మెందు నరుని
పూర్వకర్మంబు లాయువుఁ బొదలఁ జేయు
సన్నముగఁ జేయ బ్రదుకును జావుఁ గలుగు. 128
వ. అనిచెప్పిన నాయు వేమిటం బెరుఁగు నెద్దానం దఱుఁగు ననిన విని యుమకు నుమాపతి యి ట్లనియె. 129

శివుఁడు పార్వతికి నాయుర్వృద్ధిక్షయంబులకుఁ గారణంబులు చెప్పుట.

తే. క్షమయు సత్యంబుఁ గృపయు శౌచమును గురుల
వలనిభక్తియు నాయువు పొలుపు నిచ్చు

1 గతాగతపదవిన్.

నలుక బొంకు క్రూరత శుచితాపగమము
గురువిరోధ మాయువుఁ గడుఁ [1]గుందఁ జేయు. 130

తే. తపమునను బ్రహ్మచర్యవ్రతమున హితమి
తాశనమున రసాయనాభ్యాసమునను
బెరుఁగు నాయు వాక్రియలపై నరుఁడు ప్రీతి
గలుగుటయుఁ బూర్వభవకృతకర్మఫలము. 131

క. తనలావున కధిక మయిన, పనిసేయుట[2]యుక్తమును నపథ్యము నగుభో
జనములు హరించు నాయువు, వనిత యవియుఁ బూర్వకర్మవశతనకలుగున్. 132

వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద. 133

ఆ. సుకృతు లమరలోక[3]సుచిరవాసులు నిట
దిగి చిరాయువులును నగుదు రితరు
లతిచిరముగ నరకగతు లయి తుది నాయు
వల్ప మగుమనుష్యు లగుట గలుగు. 134

క. నా వినీ భవాని పురుష, స్త్రీవిధములు రెండు గలవు త్రినయన వానన్
జీవుఁడు వర్తించు తెఱఁగు, నీ వేర్పడఁ జెప్పవే యనియెఁ గంసారీ. 135

వ. అనిన విని మహాదేవుండు మహీధరతనయ కి ట్లనియె. 136

క. తాత్త్వికము లైనపురుష, స్త్రీత్త్వంబు లేవు పార్వతీ జీవున కా
తత్త్వమున కహంకృతిఁ గర్మ, త్త్వ మొలసి భావ్యవిధపు మెయికొనుచుండున్.

వ. అని మఱియును. 138

ఆ. కర్మములకుఁ గర్త గాఁ డాత్మఁ డతని స, త్త్వము రజస్సుఁ దమము వాతపిత్త
కఫము లెట్లు మర్త్యకాయగతము లగు, నట్ల పొందుఁ గర్త లవియ చూవె.

తే. సత్యశౌచదయాదులు సాత్త్వికములు
రమణి లోభసంగాదులు రాజసంబు
లనృతహింసాపరత్వభయాలసత్వ
ధైర్యహానినిద్రాదులు దామసములు. 140

క. ఇవి నానాముఖములఁ బుస,షు వికారముఁబొందఁ జేయుచుం బరఁగును హై
మవతీ కావున సర్వం,బు వినుము గుణకృత్య మిట్టిబోధం బొప్పున్. 141

తే. తన్వి సాత్త్విక రాజస తామసాత్ము
లైనవారలఁ బుణ్యలోకానుభవము
మనుజభావంబు నిరయపీడనముఁబొందు
మోక్షలక్ష్మి నిర్గుణునకు మునుఁగ మునరు.

వ. అని వెండియు. 142

---

1 గ్రుంగఁ జేయు. 2 యుత్కటము నపథ్యము. 3 సురుచిరవాసులీ, యిలకు డిగి చిరాయువులును నగుదు, రతి దురితులు నరక.

సీ. ఎట్టివి కర్మంబు లట్టివ నరుల శుభాశుభసంప్రాప్తు లట్లుగాక
పరవిప్రియమున మేల్ వడయుటయును గల్గుఁ, బతిభృత్యతతిఁ బటుభర్త్సనముల
నాజ్ఞ శిష్యులఁ దర్జనోక్తుల వెజ్జు రోగార్తుల నానావిధౌషధముల
నలమటఁ బొందింతు రవ్విధంబుల చేత, లన్నియు సుకృతంబు లై ఫలించు
ఆ. నని మఱియును జెప్ప నఖిలేంద్రియోపేత, మగు జరాయుజంబు నండజంబు
నువిద చోఁకు నెఱుఁగు నుద్భిజ్జములు స్వేదజముల కదియుఁ జూపుసంభవించు.
క. నరుఁడు జరాయుజములలోఁ, దరుణీ విను ముత్తముఁడు శ్రుతము లేకున్నన్
సరి నతఁడుఁ బశువుఁ గావున, వరిష్ఠ మగు నట్టివినికి వలయు నరునకున్. 144
క. ఇరుదెఱఁగు విను తమము శార్వరమును దేహజము శార్వరము దేజస్సం
స్ఫురణమునఁ బాయు శ్రుతమునఁ, బరిహృత మగు దేహజంబు పర్వతపుత్రీ.
ఆ. బ్రహ్మయాతమంబుఁ బాపుటకై తపో, వ్యాప్తిఁ బడసె శ్రుతులు సంగములును
గాన కార్యములు నకార్యంబులును వానఁ, దెలిసికొనఁగ బుద్ధికలఁక దేఱు.
తే. క్రోధకామాదు లైనదుర్గుణములెల్ల, వాయుహతి మేఘపటలంబు వాయుపగిది
శ్రుతముచేఁ బాయు నరులలో సురలకరణి, శ్రుతయుతులు దేజరిల్లుదు రతిశయిల్లి.
తే. శ్రుతమునరునిఁ బరిజ్ఞానయుతునిఁ జేయు, [1]వానిసుకృతమల్పమును ననూనఫలము
నిచ్చు నజ్ఞానిసత్కర్మమెంతయైన, నఫలమగుఁ గాన శ్రుతవంతుఁడగుటవలయు.
వ. అని నిర్దేశించి సర్వేశ్వరితో సర్వజ్ఞుం డిట్లనియె. 149
సీ. మృతిఁ బొందివేగ జన్మించినఁ బూర్వదేహికములన్నియుబుద్ధినెలయువాఁడు
జాతిస్మరుం డనఁ జను నయ్యెఱుక [2]పెద్ద, వాఁడు గాఁగాఁ జెడు వనిత వినుము
పుట్టెఱుంగుటకిల్మి బోధించుటగు నాస్తికులమును జన్మంబు గలుగు తెఱఁగుఁ
జచ్చిపోయినవారువచ్చి యత్తనువొంది, మెలఁగుటొక్కొకచోటఁ గలిగియుండు
తే. నట్టితెఱఁగు వెంగలు లైనయమునిదూత
లొరులఁ జని కొనిపోయినఁ గరుణతోడ
నమ్మహాత్ముండు మగిడి పొమ్మన్న నరుగు
దెంచు టని నీ వెఱుంగు సందియము లేదు. 150

శివుఁడు పార్వతికి స్వప్నాదుల తెఱం గెఱింగించుట.

వ. అని తెలిపిన గౌరి కల యనునది యేమి యెఱింగింపవే యనుటయు నతండు. 151
ఆ. స్వప్న మనఁగ సుప్తజనముమన శ్చేష్ట, యదియుఁ గాంచు [3]నొగిననాగతములఁ
గాన కలలు సూచకము లగు భావిశు, భాశుభోదయముల కనుచుఁ జెప్పె. 152
వ. చెప్పిన విని భవాని భవునితోడ. 153
సీ. దైవంబొ కర్మవర్తనము జనంబును, త్సాహంబొ యనిన నతండు దైవ
మోపి కర్మంబు సేయుట లేదు దైవసంకలన ఫలం బిచ్చుఁ గాని వినుము

1 వాని సుకృత మనల్ప మనూనఫలము. 2 పెద్ద వాఁడు. 3 మన మనాగతముల.

దేవి పూర్వకృతంబు దైవనామకమునఁ, బరఁగు నప్పటిచేఁతపౌరుషంబు
గృషివోలె నుండుఁ బౌరుషగతి వర్షసద్వాయువు లట్లదైవప్రకార

తే. మెఱుఁగు ఖననమథనముల నెట్లుజలముఁ, జిచ్చుఁబుట్టు నమ్మెయి నరుచేష్ట దైవ
యోగమునసిద్ధిఁబొందు నుద్యోగరహితుఁ, డెత్తెఱంగున దైవసమృద్ధిఁబడయు.

క. కావున నుద్యోగంబును, దైవంబును గారణములు దామరసాక్షీ
యేవిధమునఁ గర్మముల ఫ, లావాప్తికి దీన సంశయము వలదనుమీ. 156

తే. అనిన నంబిక గర్భంబు నాత్మఁ డెట్లు, సొచ్చు ననవుడు నభవుఁడు సురతబీజ
రక్తదైనముల్ సూవె కారణము లాత్మ, గర్భసంవేశనమునకుఁ గమలనయన.

క. మాయారహితుఁ డహంకా, రాయత్తతఁ జూవె పుట్టు వనుచెఱఁ బడి నా
నాయాసంబులఁ బడు నా, జ్ఞాయుతుఁ డై యాత్మఁ డింత చర్చింపు మదిన్. 158

సీ. అని చెప్పి దైవరహస్యంబు వినిపింతు, విను మని పలికి యి ట్లనియె శివుఁడు
దొల్లి మనుష్యులు దొలుమేనికర్మంబు, లెఱుఁగఁగాఁ జాలుట నెల్లవారు
మేలు సేయఁగ ననిమిషలోకమున నధి,కం బగుసందడి గాఁగ మనుజు
లమరులై పేర్చిన నజుఁడు వేల్పులసంక,టము వాయుటకు నుపాయము దలంచి

తే. మానవుల కయ్యెఱుకకల్మి మాన్చి కామ,రోషముల నొలయించిన దోషకృతుల
వారు నరకాదిసమ్మర్దకారు లగుదు, రదియుఁ గా దని చింతించి యనువు గాంచి.

క. సరిగా నా రెండెడలకు, నరులు సనుట గోరి మనమునం గానమియుం
బరలోక విధము శాస్త్రము, వెరవునఁ గనుటయు నొనర్చె విధి వారలకున్.

వ. అనినం బార్వతి పునర్జన్మంబు గలదు లే దనుసంశయంబుతోన పొట్టుపోర లగు
దురు నరులు దాని తెఱంగు నిశ్చయింపవేయనుటయు నంధకారాతి యిట్లనియె.

క. కలదో లేదో యనియెడు, తలపోఁతయు కాని నిశ్చితము గాదు సురా
దులకుఁ బునర్జన్మంబున, కలిమియు లేమియును నరులు గానమి దప్పే. 162

క. కల దది యూరక కానఁగ, నలవియె శ్రుతివాక్యసమితి యర్థంబులపై
నిలిచినశ్రద్ధం గ్రమమునఁ, దెలి వొందినఁగాక యెట్టి ధీమంతులకున్. 163

వ. అనిన విని గౌరి గంగాధరున కిట్లనియె. 164

క. మృతు లైనవారలు నిరా,కృతు లై యుందురు వారిఁ గీనాశభట
ప్రతతి గొని చనుట యాపితృ,పతి శాసించు టవి యెట్టిభంగులు దేవా. 165

వ. అని యడిగిన నద్దేవుం డి ట్లనియె. 166

సీ. తఱి యైన మనుజులఁ దనువులు విడిపించి, మాయాశరీరసమన్వితులు గ
నొనరించి దూతలు గొని పోదు రందును, ధర్మనరులు సుగంధంబు మృదువు
నైనమార్గమున మధ్యపువారి నిర్బాధ, నరణిఁ బాపాత్ములఁ బరుసదనము
ముఱికియుఁ గలపథంబున నడపింతు రి,ప్పగునునఁ జని పితృపతికిఁ జూప

ఆ. నతఁడు పుణ్యలోకగతియును మానవ,త్వంబు ఘోరనరకవాసమును వి

ధించి పుచ్చు వారిఁ దెలిచి మన్నించి భర్జించి వరుసతోడఁ జిగురుఁబోఁడి. 167

వ. అని చెప్పిన నగేంద్రతనయ చంద్రశేఖరునితోడ. 168

క. నరకం బెట్టిది కల్మష, కరులన్ జముఁ డెట్టిభంగిఁ గాఱియఁబెట్టున్
వరదా చెప్పు మనుడు నప్పురహరుఁ డిట్లనియె వృష్ణిపుంగవ ప్రీతిన్. 169

సీ. రౌరవం బనఁగ ధరాస్థలి క్రింద మహారౌరవం బన నవుల దాని
కావలవిను కంటకావనం బన నుండుఁ, గ్రమవృత్తిఁ బేర్చుదుఃఖములు గలిగి
యగ్నికుండంబు నా నట పంచకష్టంబు, నాఁ గల విట్లున్న నరకతలము
లైవందుఁ బాపక్రియాతారతమ్యంబు, లూహించి యంతకుం డనుపఁ బనుచుఁ
తే. దగినయెడలఁ బాపాత్ములఁ దద్భటాలి
దహనకర్తనబంధన తాడనములఁ
బఱుప వారలఁ గుక్కలు గఱచుఁ గ్రిములు
దొలుచు గ్రద్దలు నొప్పించుఁ దుంచనిహతి. 170

వ. మఱియును యమదూతవ్రాతంబు నానావిధవేదనలం బెట్టి దండించుచుండు.

ఉ. అమ్మెయిఁ బాపముల్ వొలియునంతకు దుఃఖము లంది కీటజ
న్మమ్ములఁ బక్షియోనులఁ గ్రమంబునఁ బొంది మృగత్వమానుష
త్వమ్ముల నోలిఁ బొందుదురు వారిను మెంతయుఁ గ్రాఁగి కల్మష
త్వమ్ము దొఱంగుమాడ్కి ననతామరసప్రతిమాననలోచనా. 172

వ. అనిన విని పార్వతి పాపంబు లనునవి యెట్టివి యెఱింగింపవే యనుటయు
నీశానుం డిట్లనియె. 173

శివుఁడు పార్వతికి మానసవాచిక కాయికము లను త్రివిధపాపములఁ దెల్పుట

సీ. మానిని త్రివిధముల్ మానసవాచిక, కాయికంబులఁ బాతకంబు లందుఁ
బరధనాపేక్షణ పాపానుమోదధర్మ, ద్వేషముఖములు మానసంబు
లనృతదారుణభాషణాదులు వాచికములు వధంబును బంధమును నభక్ష్య
భక్షణంబును నన్యభామారతము మద్యపానంబు మొద లైనపాపకృతులు
తే. గాయికంబులు విను మధికం బపేయ
పాన మది దుష్కృతంబులలోన నెల్లఁ
బానమున నిందతో వచ్చుఁ బ్రాణగోష్ఠ
ములును జేటులు నరకాబ్ధి మునుఁగుటలును. 174

క. లోకము నిర్మర్యాదత్వాకుల మై చెడదె సజ్జనావలి మధుపా
నాకాంక్ష దొఱఁగ కున్న గుణాకల్పా యేమి సేయు దక్కఁడు నరున్. 175

క. కావున నేవిధమున సుర, సేవింపక యుడుగు టొప్పుఁ జెలువ సకలవ
ర్ణావలికి దానఁ గీర్తి, శ్రీవైభవపుణ్యగతులు చేర్చికొన నగున్. 176

క. అన విని యంబిక సుకృతము, లనునవి యెట్టి వని యడుగ నద్దేవికి ని

ట్లనియెం జంద్రార్ధధరుం, డనుమోదోల్లాసి యగుచు నంబుజనాభా. 177

తే. ఔపరమికాభిధానంబు నంబుజాక్షి
నిరుపకరణాఖ్యమును సోపకరణనామ
కంబు నయి లోకమున సుకృతంబు వరఁగుఁ
ద్రివిధముల వానిఁ దగ వివరింతు వినుము. 178

సీ. ఔపరమిక మనునది పాపవర్జన, మకట కానఁగ నేర రజ్ఞజనులు
యత్నంబువలదు వ్యయం బేమియును లేదు, పరలోకభీతిఁ బాపములఁ దొఱఁగి
నంతన సుగతిసౌఖ్యం బొడఁగూడెడు, నదియు నాత్మాధీన మట్టిదాని
సుకరత్వ మెఱుఁగక చొత్తురు నరకంబు, వెరవరుల్ శ్రుతమున వృద్ధయోగ

తే. మునను ధృతికల్మి నింద్రియవినియమమున
నది దమకుఁ గలిగింతురు యమ మనంగఁ
బరఁగు నది దాన నాకంబుఁ బడయ వచ్చు
ననినఁ జెప్పంగ నేల ధర్మాభియుక్తి. 179

ఆ. నిరుపకరణ మనఁగఁ బరఁగు శౌచంబు స,త్యంబుశాంతి దాంతి యార్జవంబు
వ్రతనిగూఢి సముపవాసంబు బ్రహ్మచ,ర్యంబుకల్మి నియమ మంద్రు దాని. 180

సీ. అభ్యంతరంబు బాహ్యము ననఁగాశౌచ, మిరుదెఱఁగై యుండు హృదయసుకృత
మాభ్యంతరము విను మాహారశుద్ధియు, నంగశోధనము బాహ్యంబు సత్య
మన్నది గన్నది విన్నది యున్నరూ,పున నుక్త మగుట యంభోజవదన
శాంతి బుద్ధీంద్రియసన్నివారణ దాంతి, కర్మేంద్రియములయోగ్యప్రవృత్తి

తే. యార్జవము గుటిలుఁడు గామి యగు వ్రతంబు
మంచిపని పూని నడపుట యంచితోప
వాస మశననిగ్రహ మనవద్య మైన
బ్రహ్మచర్యంబు గామునిఁ బారిఁ బడమి. 181

ఆ. నాతి తీర్థసేవనంబును నియమవి,శేష మగుట దానిఁ జెప్ప వలయు
సకలనదులఁ దీర్థసంజ్ఞలు గల వబ్ధి, కరుగునట్టి విచ్చు నధికఫలము. 182

తే. వానియందును మునిపదమాననీయ,దేశములు నబ్ధిసంయోగదేశములును
దెలియ మన్యోన్యసంగమదేశములును, బరమతీర్థంబు లగుఁ బద్మపత్త్రనయన.

క. వనధి మహాతీర్థం బం,దును సంయమివరులచేతఁ దొల్లి ప్రియమునం
గొనియాడఁ బడినచోటులు, విను ముత్తమతీర్థములు వివేకాభరణా. 184

క. వెలి శుచియై మఱి తీర్థం,బులు సొచ్చుట మేలు నియమములు దీర్చితగఁ
బెలుడినయెడ దేవార్చన,ములు విప్రార్చన లవశ్యమును గృత్యంబుల్. 185

క. చెరువతీర్థముకంటెను, దూరపుఁదీర్థంబు మేలు తోయజవదనా

శారీరాయాసము దత్కారణ మై వేదవాక్యగతి యిట్లుండున్. 186

క. విను సోపకరణ మనునది, ధనధాన్యాదికసమగ్రతను గృహమేధుల్
గొనియాడు దెలుఁగు దానం,బున వైదికపైతృకాది పుణ్యక్రియలన్. 187

సీ. న్యాయార్జితం బైనయర్థంబు వేదవి, త్త్వము శాంతి మొద లగువరగుణములు
గలవిప్రునకుఁ బుణ్యకాలపావనదేశ, కలితంబు గా భక్తి గలిగి యీగి
మేలిదానము శక్తిమిగులుట శక్తికిఁ, దగుట దానికిఁ గడుఁ దగమి యుత్త
మము మధ్యమము నధమము నగు దానవి,ధానంబు విను మిట్లు దైవికంబుఁ

తే. బైతృకంబును లోనైన పనులఁ దాను, వేడ్కఁ జేయువస్తువుఁ గొనువిప్రుకోర్కి
కనుగుణం బగునదియును నర్థి నిచ్చు, టధికతర మైనఫల మిచ్చు నంబుజాక్షి.

తే. చేయు టింతయుమే లైనఁ జేసి పిదప, వగచినట్టిదానము దినుఁ బొగడికొన్న
దానవిధి నిష్ఫలంబులు గాన రెండు, నుడుగుదాత మహాఫల మొందఁగాంచు.

వ. అనుటయు దాక్షాయణి దాతవ్యంబు లెయ్యవి సెప్పు మనిన భవుం డిట్లనియె.

శివుఁడు పార్వతికి దానఫలవిశేషంబుల నెఱిఁగించుట.

సీ. అన్నంబుఁ దోయంబు నఖిలజంతువులకుఁ, బ్రాణముల్ గాన యప్పరమవస్తు
వులు మేలు దాతవ్యములలోన నెల్లను, నతిథుల కివి యిచ్చు టమరలోక
చిరమహాసౌఖ్యంబుఁ జేయుఁ గాంచన మగ్ని, యగుటఁ దద్దాన మత్యంతపావ
నము సర్వకామప్రదము గోవు సద్విప్రు,నకు నీగి తద్రోమ నికరసంఖ్య

ఆ. వరుస నాకలోకవాసంబు గావించు, నందుఁ గపిల నిచ్చునాతఁ డిరువ
దొక్కతరమువారి నూర్ధ్వలోకమునకు, ననుపఁ జాలు వికచవనజవదన. 191

క. విను భూమిదానకర్తకు, ననిమిషలోకమున నిలువ నగు సౌఖ్యంబుల్
దనరుచు నుండఁగ నెఱపెం,పున భూమి గలంతకాలమును గిరితనయా. 192

ఆ. భూమి నఖిలమగువిభూతివిశేషజా,తంబు గలుగుఁ గాన తత్ప్రదాన
మెల్లవస్తువులును నిచ్చినయ ట్లగు, దానఁ బోనిపాపతమము లేదు. 193

క. అతివా కన్నియ నిచ్చినఁ, బితృపతి ముద మందు సురలుఁ బ్రీతు లగుదు రం
చితగతి గర్తకు దొరకొను, నతితేజశ్శ్రీయశస్క మగు నబ్భవమున్. 194

తే. విద్య యిచ్చుట సత్పాత్రవిషయ మైన, నవ్యయానందపదముఁ జేయంగఁ జాలుఁ
దగఁగదక్షిణ యిచ్చి పేదలకు విద్య, యీనియోగించుటయుఁ దత్సమానకృతియ.

సీ. తులరాశి యిచ్చినఁ గలుగు నగ్నిష్టోమ, ఫలము వాసోదానఫలము చిరత
రాయువు గొడు గీగి యఖిలపీడలఁ బాపు, దాసదాసీజనదానమహిమ
గర్మవిమోక్షంబుఁ గలిగించు దీపదా,నముఫల మాత్మాతివిమలభావ
మంబుప్రవాహంబు నధిగమింపఁగఁ జేత, నిఖిలవ్యసనముల నిస్తరింపఁ

ఆ. జేయుఁ జెరువు లెస్స సేయుట సంతాన, మిచ్చు నౌషధంబు నిచ్చు టెల్ల
తెవులుఁ బాపు సాదుఁ జెఱు నరికునికిప, ట్టొసఁగు టొసఁగుఁ దనుసుఖోదయములు.

వ. అనిన విని యజ్ఞంబు తెఱం గెఱింపఁగింపవే యని పార్వతి ప్రార్థించినం బరమే
శ్వరుం డి ట్లనియె. 197

సీ. విను మింతి వైదికంబును లౌకికంబును, నన రెండుదెఱఁగులు యజ్ఞవిధులు
వర్ణయోగ్యార్జన వర్ధనాంచితధన,ధాన్యముల్ గొని దేవతలకుఁ దృప్తి
యగునట్లుగా ఋత్విగర్చన మొప్పఁగాఁ, గావించునది వైదికంబు దేవ
తలకు మహోత్సవంబులు సేయుటయు గీత,వాద్యనృత్తము లనవద్యములు గ

ఆ. సంఘటించుటయును సద్గంధమాల్యధూ,పప్రదీపభోజ్యభక్ష్యములు స
మాదరంబుతో నివేదించుటయు లౌకి,కంబు రెండు నమరఁ గణహితములు. 198

తే. ధర్మములు దానములును సద్వ్రతచయంబు
సదృశములు గావు వినుము యజ్ఞమున కరయ
యజ్ఞకర్త లోకోత్తరుం డతని కిచ్చు
టతనిచేఁ గొను టధికపుణ్యములు చెలువ. 199

ఉ. మానసకృత్యముల్ సురసమాజ మెఱుంగఁగఁ జాలుఁ గావునన్
మానస మెక్కడేనిఁ జన మంచిగఁ జేసిరయేని యజ్ఞముల్
దానము నాది యైనసుకృతంబులు లగ్గ ఫలింప నీదు త
ద్ధ్యానపరత్వపూతసుకృతంబులకున్ ఫల మిచ్చు మెచ్చుచున్. 200

క. అని చెప్పిన హిమవద్గిరి, తనయ త్రిపురవైరితోడ దైవికవిధు లే
వినఁ గని సంతోషించితి, వినిపింపుము పైతృకంబు విధము వృషాంకా. 201

సీ. అనిన నాసర్వజ్ఞుఁ డద్దేవి కిట్లను, గయ గురుక్షేత్రంబు గంగ యాది
యగుపుణ్యదేశంబు లతిఫలదంబులు, మాఘభాద్రపదాఖ్యమాసములు బ
హుళపక్ష మపరాహ్ణ ముత్కలి యమవస, [1]తేరసి నవమాద్య తిథులుఁ దుష్టిఁ
బితృదేవతల కిచ్చుఁ గుతపదాహిత్రతి,లలు నితాంతపవిత్రములు పితృక్రి

తే. యలకు శౌచ మక్రోధ మవ్యగ్రభావ, మర్హములు శుక్లపక్షపూర్వాహ్ణయుగ్మ
దివసజన్మదినములు నిందితము లాజ్య, ముద్గపాయసాపూపముల్ ముఖ్యకోటి.

క. శ్రోత్రియు లరోగు లవికల, గాత్రులు పాత్రములు పైతృకములకు సచ్చా
రిత్రత్వము ముఖ్యంబు స,గోత్రు మృతకళత్రు నన్యకులుఁ గొన రతివా. 203

ఆ. గంధపుష్పమాలికాధూపదీపవ,స్త్రముల నర్చ లిచ్చి తగఁగ భోజ
నములు నిర్వహించి క్రమవృత్తిఁ బిండప్ర,ధానవిధి యొనర్చు టెను మెత్తు.

వ. అని యెఱింగించిన మేనకాత్మజ మృడునితో ని ట్లనియె 205

క. మృతిఁ బొంది పునర్జన్మము, నతిర్యగ్గుణజంతుకోటి యప్పుడ పొందుం
బితృపూజన మని యెవ్వరి, కితవుగఁ జేయుదురు దీని నెఱిఁగింపు శివా. 206

ఆ. అనుడు నచట నున్న మునిజను లెల్లను, నగతనూజ నాత్మఁ బొగడి యభవుఁ

---

1 ఇట త్రయోదశికిఁ 'దేరసి' యని రూప మెఱుఁగునది.

డిచ్చు నుత్తరంబు నేర్పడ వినువేడ్క, గదుర నుండి రపుడు కంసదమన. 207

సీ. అంబిక కిట్లను హరుఁడు సందేహింపఁ, దగునది యిది గుహ్యతమము వినుము
దివిజులట్టుల పితృదేవతలును దేవ, బృంద ముత్తరదిశఁ బితృచయంబు
దక్షిణదిశ నుండు దత్పూజనంబులు, వరుసన హవ్యకవ్యంబు లందు
వచ్చినవారికి శ్రాద్ధంబుసేయఁగా, నాపితృసంఘంబు హర్ష మొంది
తే. యాయువును శ్రీయుఁ గీర్తియు నాదియైన, యైహికంబులును గతియు నాదరమునఁ
గర్తకొసఁగు సురాసుర గరుడయక్ష,తతులకును బూజనీయంబు పితృగణంబు.

వ. అని నిర్దేశించి వెండియు. 209

క. తమతమసారములకుఁ దగఁ, గమలాక్షి చేయుదానకల్పనలవిశే
షము నొక్కరూప యగుఁ ద,త్ప్రమాణరూపణము సేసి పలికెదఁ దెలియన్.

క. విను మొకకుంచెఁడుధాన్యము, దన కాయతి గల్గునతఁడు దాని నొసఁగినఁ
ధనకోటి గల్గువాఁ డ,ద్ధన మొసఁగిన నొక్కరూప తత్తత్ఫలముల్. 211

క. పరమత్వము లే కంతః,కరణంబున శుద్ధి సాలఁ గలిగి ప్రియము పొం
పిరివోవఁ జేత దానము, పరమోత్కృష్టంబు పద్మపత్రనిభాక్షీ. 212

క. అని చెప్పి కొన్నిధర్మము, లనఘా యెఱిఁగింతు నీకు నవధానముతో
విను మని పలికి శివుం డి,ట్లను విశదము గాఁగఁ గూర్చి యంబుజనాభా. 213

చ. తెవులులఁ గొన్నవారి కవి దీఱుట కౌషధ మిచ్చి దుర్గతుల్
దవులుజనాళిఁ బ్రోపు సుపథంబుగఁ దైర్థికకోటి నన్ను బాం
ధవరహితత్వదీనశవదాహము దుఃఖితు లైనవారిఁ దే
ర్చు వెరవు నోర్పుఁ గల్మియును బ్రస్తుతి కెక్కినమేటిధర్మముల్. 214

వ. అని పలికినఁ బార్వతీదేవి పరమప్రియంబు నొంది. 215

శివుఁడు పార్వతికి ధర్మవిశేషంబులతెఱం గెఱింగించుట.

సీ. ధర్మంబు నానావిధంబులఁ బరఁగు నం, దవి యెఱిఁగింపవే యనుడు హరుఁడు
వితతంబు లగుశ్రుతిస్మృతులచేఁ జెప్పఁగా, బడినతెఱంగులు పడఁతి వినుము
జాతిధర్మములు దేశజధర్మములు కుల,ధర్మంబులును గణధర్మములును
గాయంబువికృతులఁ గాలపర్యయముల, వచ్చునాపద్ధర్మ వర్తనములుఁ
ఆ. గాఁగ నిట్లు ధర్మగతు లైదు గల వని, చెప్పుటయును గౌరి శివునితోడఁ
బుణ్యలోకకలితభోగంబు లె ట్లుండు, ననిన నిట్టు లనియె హరుఁడు కృష్ణ. 216

సీ. ఎల్లపుష్పంబులు నెక్కాలమును దద్ద, విలసిల్లఁ గల్పక వృక్షజనిత
మనులేప మాహార మమృత మంబరములు, నిత్యామలినములు నిరుపమాన
భంగిదీప్తంబు లాభరణముల్ వాన ర,మించుచు నన్యోన్య మిత్త్రభావ
మొప్పంగ మేనుల యొప్పును మనముల, మార్దవంబును గుణమాన్యతలును
తే. గలిగి పురుషులుఁ గాంతలుఁ గామహర్ష, లీల లెసఁగఁ గ్రోధాదులు లేక రుజయు

జరయు నెఱుఁగక నలిఁ జరింతురు దివంబు, నందు నంతతనిర్భరానందమొంద.

వ. అనిన విని హైమవతి సుగతిదుర్గతులకుం జనం గలవారిం జూచి వీ రిట్టివా రని నిశ్చయింప వచ్చుట రామి యెఱింగింపు మనవుడు మృడుండు విను మని యి ట్లనియె. 218

చ. జనులకుఁ గీడు రోయక యజస్రము ధర్మరతిం జరించి స
జ్జనగురుపూజనంబులును సత్యహితోక్తులు దీనపోషణం
బును నతిథిప్రియత్వమును భూరిదయార్ద్రతయుం గలట్టివా
రనిమిషలోకగాము లని యూత్మ నెఱుంగుము మేనకాత్మజా. 219

చ. [1]పరుసనిపల్కు బొంకు లగు పల్కులు నన్యధనాభిలాషముం
బలవనితావిలోలతయు బాంధవసజ్జనవిప్రియంబు దు
శ్చరితులతోడిమైత్రియును సంతతధర్మరతాభ్యసూయయుం
గరినిభయాన ఘోరనరకంబున కేఁగెడివారిచిహ్నముల్. 220

క. అని చెప్పిన విని హిమగిరితనయ వృషధ్వజునితోడ ధర్మంబులు పె
క్కనుపమమూర్తి పరమం, బనఁ జాలెడుధర్మ మెద్ది యన్నిటిలోనన్. 221

వ. చెప్పు మనిన నప్పరమేశ్వరుం డి ట్లనియె. 222

క. రమణీ వర్గత్రయధర్మము లిచ్చు సుఖములు దుఃఖమయము లచిరముల్
గమనాగమకరములు నిత్యమహాసౌఖ్యంబు మోక్షధర్మం బిచ్చున్. 223

సీ. కావున విను త్రివర్గంబుకంటెను మేలు, దలపోయ మోక్షంబు దానిఁ బడయు
తెఱఁ గెఱింగించెదఁ [2]దెలిన గృహస్థధర్మంబున నిల్చి ఋణంబు లెల్లఁ
బాచి వనమునకుఁ బరమశాంతత నేఁగి, సద్గురుముఖమున సాంఖ్యయోగ
విదుఁ డగునది పంచవింశతి జ్ఞానంబు, సాంఖ్యంబు ధర్మనిశ్చలత యోగ

తే. మానసమాచారయుగళి మేకాధికరణ, మస్ఖలితముగ మది నడి యలవరించి
ధ్యానపరుఁడయి శీతోష్ణ హర్ష శోక, సుఖములగువివిధ ద్వంద్వములఁదొఱంగి.

ఉ. శౌచము బ్రహ్మచర్యమును శాంతియు లఘ్వశనంబునై [3]యిళం
జూచుచు నంతరాత్మనెపెడు పొచ్చినవిఘ్నవిశేషముల్ ధృతిం
దోచుచు భక్తియుక్తి గురుండు ప్రమోదమయుండు గాఁగఁ ద
ద్గోచరతం జరింపఁగ నకుంఠితమోక్షసుఖంబు పొప్పడున్. 225

తే. అది సదాభ్యాసకలన నత్యంతనిర్మలంబు నవ్యయమును నచలంబు ఘనము
నై జరావ్యాధిమరణజన్మాదిదుఃఖ, బహుళసంసారచక్రంబుఁ బాప నేర్చు. 226

వ. అని యుపదేశించి వెండియు. 227

క. విను సంసారమునకు విసు, వనిమర్త్యుఁడు శోకమోహవశగతుఁ డై మో
క్షనిరూఢిఁ బడయ నేరఁడు, మనము విరక్తముగ విసివి మఱి ముక్తి గనున్.

వ. అట్టిదశ చింతావివర్జనంబునను భూతాస్థిరత్వపరిజ్ఞానంబునను దృష్ణారాహిత్యం

---

1 పరుసఁ దనంబు. 2 దేవిగృహస్థ 3 మనం, జూచుచు.

బునను గాని కలుగదు గావున వానిభంగులు ప్రకటించెద. 229

సీ. ధనములు సెడిన బాంధవులు సచ్చినఁ దదీ,యములగుగుణములయందు మనసు
వెట్టకయున్నది యెట్టన్న వగచినఁ, దాపంబు వొందుట దక్క నొండు
గలుగునే సుఖము దుఖంబును దోడివ, యవి మార్చివచ్చును నరుగుచుండుఁ
గేవలసుఖము లే దావాసవునకైనఁ, జేటు దృశ్యములకు సిద్ధ మగుట

తే. మున్న కని యున్నవగ చిత్తమున జనింప, దరయఁగీడు పరిగ్రహ మది సమగ్ర
మైనతఁడు పొత్తినూలి ప్రుష్వట్లతాన, తనకు బంధంబు గావించికొను లతాంగి.

ఆ. విను ధనార్జనంబు ధనరక్షణంబు ధ,నవ్యయంబు ధనవినాశనముఁ బ్ర
గాఢదుఃఖదములు గావున దుఃఖభా,జనము ధనము గాల్పు మనఁగవలయు.

క. రమణీ తృష్ణాసమదుఃఖమును బరిత్యాగసమసుఖముఁ గలవే కా
యము ముదిసిన ముదియదు ప్రా,ణము గొనిపోఁ జాలుతెవు లనం జనుఁదృష్ణన్.

క. కామములు భోగములఁ దెగు,నే మెలఁతుక నేత నాఱునే చిచ్చు ధృతిం
గామములఁ దొఱఁగుసౌఖ్యము, నేమిటి సౌఖ్యములుఁ బోలు నే యరయంగన్.

క. విచ్చలవిడి నింద్రియముల, నెచ్చటికైనను జనంగ నిచ్చిన నరకం
బచ్చుపఱుచుఁ గుదియించినఁ, దెచ్చుసుగతి నరున కది సతీమాళిమణీ. 234

తే. కామరసమున నతితృష్ణుఁడై మనుష్యుఁ, డర్థతృష్ణాపరీతాంతరంగుఁడైన
గొఱియనడవిలో నెత్తెడు కోలుపులియుఁ, బోలె మృత్యు వాతనిఁ గొనిపోవు దేవి.

వ. అని పలికి జరామృత్యువులఁ ద్రోసం జాలుమే లెయ్యది యంటేనిఁ జెప్పెద
నాకర్ణింపు మనుపలుకు పలికి యిట్లనియె. 236

తే. ధనములును దానములుఁ దపో ధనమువాజి, పేయరాజసూయంబులు వేయునోపి
చేయుటలుగావు మోక్షవర్తిత్వమొకఁడ, మందు జరకు మృత్యువునకు నిందువదన.

తే. జాములును దివసములు మాసములు నేండ్లు
నైనకాల మాయువుఁ గొని యరుగుచుండు
నెల్లి సేయుపనులు నేఁడ యింతి మాపొ
నర్పుపని రేప చేయుట నామతంబు. 238

తే. మేలు గడు వేగ చేయరు కాలపాశ,బద్ధులై యేమఱుటఁ జేసి పడఁతి మనుజు
లింత యెఱుఁగుట సంసార మెడలఁ ద్రోచు,నట్టివిసువుటఁ బుట్టించునది హితంబు.

వ. ఇవ్విధంబున. 240

క. ఈ తెరువు లాదరింపఁగఁ, జేతోగతికిని విమర్శసిద్ధి యొదవుఁ ద
జ్జాత విరక్తియు ముక్తికి, నాతెరువ సమీపవర్తి యచలేంద్రసుతా. 241

క. వైరాగ్యంబు ప్రశాంతికిఁ, గారణము ప్రశాంతి ముక్తిఁ గను మోక్షానం
దారాము జరామృత్యువు, లేరూపునఁ జేర నేర విద్ధచరిత్రా. 242

క. అని చెప్పి మఱియు శివుఁ డి,ట్లను హిమగిరిసుతకు సాంఖ్య మమలినహృదయా

విను వివరించెద సంసృతి, యనురోగంబునకు వైద్య మది యరయంగన్. 243

శివుఁడు పార్వతికి సాంఖ్యప్రకారంబు దెలుపుట.

ఆ. జ్ఞానమున విముక్తి సాంఖ్యులు నడయుదు, రరసి చూడఁగా నిరర్థకంబు
ఘోరతరము సంద్రు శారీర మైనత,పంబుఁ బంచవింశభజన మూఁది. 244
సీ. ప్రకృతి కవ్యక్తనామకమును గల దందు, మహదహంకారతన్మాత్రలును మ
నమునింద్రియములుభూతములు జన్యములుగా, నోలిన యిరువదినాలుగయ్యెఁ
బంచవింశకతత్త్వభావితక్షేత్ర మా, తత్త్వసంతానంబు సత్త్వమును ర
జస్సుఁ దమస్సు నాఁ జనునిజగుణములఁ, బ్రకృతిదాఁగరణరూపములు గాఁగఁ
ఆ. గొని సృజించు లోకకోటి నయ్యవ్యక్త, మణువు నిత్య మేక మక్రియం బ
హైతుకంబు చక్షురాదుల కగ్రాహ్య, మది ప్రధాన మనఁగ నతిశయిల్లు. 245
తే. సౌఖ్యతుష్టిప్రకాశముల్ సాత్త్వికములు
మోదఖేదాదికద్వంద్వములు లతాంగి
రాజసము లప్రకాశసంత్రాసమోహ
ములును దంద్రియుఁ దామసములుగ నెఱుఁగు. 246
క. ధృతివిజ్ఞానశ్రద్ధలు, నతివ యసమ్మోహమును దయయు హర్షము నం
చితసత్త్వవృద్ధిఁ బరివర్ధితంబు లగు సత్త్వ మరుగఁ దెరలుం దాఱున్. 247
తే. క్రోధలోభకామానృతద్రోహచింత, తాపములకు రజోభివర్ధనము వృద్ధిఁ
జేయు వానికి నెల్ల సంక్షీణభావ, మావహిల్లు రజఃక్షయ మావహిల్ల. 248
తే. సంశయంబు విషాదంబు జడత నిద్ర, విను తమస్సువర్ధింపఁగాఁ బెనుపు నొందు
నది విహీనతఁ బొందిన నవియు హీన, భావ మొందు వికస్వరపద్మనయన. 249
సీ. ఒక్కఁ డొక్కనిచేత నెక్కుడగుఁదఱుఁగుచుఁ, ద్రిగుణంబులును బ్రవర్తించు వీన
జనితంబు లగుప్రీతిసంతాపమోహాదు, లొదవినఁ దత్తద్గుణోదయములఁ
గని యుపేక్షించుచు [1]మనము నూనఁగ నిమి, కార్యంబు ధర్మార్థకామములకు
నమరమనుష్యతి[2]ర్యగ్జననములకు, మూలముల్ సత్త్వాదు లోలి నెఱుఁగు
తే. బుద్ధి యనఁగ మహత్తత్త్వమునకు నామ
మది వివేకవిజ్ఞానచిహ్నంబు భూత
జని యహంకారమునకు లక్షణ మహంక
రణము దొఱఁగుట మోక్షకారణము దేవి. 250
ఆ. అన్నియింద్రియములనడరింప మగుడఁ జే,యంగ మనసు సాలునవియు నదియు
భూతతద్వికారములును దేహము దద,న్యుండు దానఁ బరఁగియుండు దేహి. 251
క. విను దేహియు దేహము వే,ఱనునిశ్చయదృష్టి గల్గు నాతఁడు సాలుఁగ
మనసు మగిడింప నది నిర్మనస్కతఁ బొనర్చి మోక్షమార్గముఁ జూపున్. 252
వ. అప్పుడు ప్రకృతిం దొఱంగి పంచవింశకుండు వెలుంగు నాతత్త్వంబు పరమ

1 మనమున నూఁదంగఁ, గార్యంబు 2 ర్యగ్జంతువులకును.

హంసుం డనం బరఁగుఁ దద్విజ్ఞానంబు శాంతిసాధ్యంబును బరమశాంతిప్రదంబు
నై యుండు. 253

మ. రసగంధాదిగుణాలిలేమి నవికారత్వంబునన్ సర్వసం
నసనవ్యాప్తి నణుత్వభంగిని మహత్త్వస్ఫూర్తిఁ జక్షుఃప్రభృ
త్యసమాలంబితఁ దేజరిల్లు పరమాత్మాఖ్యంబు షడ్వింశకం
బు సమత్వంబునఁ జూచుశాంతుఁ డతివా పొందున్ విమోక్షస్థితిన్. 254

వ. ఇది కపిలాదిపరమర్షిసేవితం బైనసాంఖ్యధర్మంబు యోగప్రకారంబు వివరించెద.

సీ. విను మింద్రియంబులు మనసును బుద్ధియు, నాత్ముండు నొక్కటియగుటఁ గాన్పు
యోగపరిజ్ఞాన ముగ్గలి యగ్నిస,మారాధనంబును నధికవాగ్వి
వర్జనంబును సత్త్వవత్త్వంబు దానాధ్య,యనములు శౌచసత్యములుఁ బాప
ములఁ బాపుఁ బాపసన్ముక్తుఁడై మఱియోగ,మాచరింపఁగ యోగ్యుఁడగునరుండు.

తే. మనసు వట్టుట ముఖ్యపుటనువు దాని
కామిషము గాలగాని కైట్లట్ల శుచియు
నజనమును నగుచోట హృద్వాసనమునఁ
గాయమున కార్జవముభంగి గలుగ నుండి. 256

క. మనమున నై దింద్రియములు, నునిచి మనం బాత్మ నల్ల నొదిఁగింపఁగ నె
క్కొని ప్రాణంబు నపానం,బును వశ్యత నిలుచు యోగమునసిద్ధికినై. 257

తే. అవహితుం డయి తద్దశ యనుభవింపఁ, గా నపానమిశ్రప్రాణగతికి మూర్ధ
మతివ యమ్మెయి నెలవగునతఁడ చూవె,జీవుఁ డనఁ బరమాత్ముండు నావెలుంగు.

వ. అని వెండియు. 259

ఉ. ప్రాణు నపానునందును నపానునిఁ బ్రాణునియందు నిల్పి ని
ర్వాణము గోరి చిత్తము దిరంబుగఁ బట్టఁగఁ బ్రాణసంయమా
క్షీణత దేహమధ్యశిఖఁ జిమ్మఁగఁ దత్త్రయ మొంది మూర్ధపా
రీణతఁ గోర్కి నల్లు నపరిస్ఫుటిఁ దగ్గతుఁ డైనయోగికిన్. 260

వ. అని చెప్పి వెండియు. 261

చ. అలసతయున్ విచిత్తతయు నత్యశనాదరణంబు రోగముం
గలయును లోభమున్ భయముఁ గామముఁ గ్రోధము లౌల్యమున్ విరో
ధులు విను యోగసేవకు నదుష్టతఁ బేర్చిన యోగ మిచ్చని
ద్ధు లెనిమిదింట నప్రతిహతుం డయి యోగి చరించు నెల్లెడన్. 262

ఆ. నిద్ర పెంపు నిద్రనిగ్రహించుటయును, గొలఁది మీఱు కుడుపుఁగుడువమియును
యోగి కొప్పు నతఁడు యుక్తవర్తనుఁ డైన, నువిద దుఃఖహారి యోగమొందు.

వ. ఇట్టిది యోగధర్మం బనిన నంబిక సాంఖ్యయోగశ్రవణంబునఁ బరిజ్ఞాతపర
మార్థ నైతి భవదీయసాయుజ్యంబు భక్తు లెట్టిపరిచర్యం బడయుదు రెఱింగింప
వే యని యడిగిన మృడుండు మృడానికి ట్లనియె. 264

-శివుఁడు పార్వతికి నాత్మసాయుజ్యప్రాప్తిసాధనంబులు దెలుపుట.-

క. విను మవిచింత్యుఁడ సురలకు,మునులకు నేనియును యోగమును సాంఖ్యము నా
యొనరించినయవి యీశుఁడ, సనాతనుఁడ నవ్యయుండ సత్యాత్ముండన్. 265

క. ఏను బ్రసన్నుఁడ నైనం, గానిది లే దర్చకులకుఁ గావున మత్ప్రీ
ధ్యానస్తుతివందనముఖ, నానాభజనముల వలయు నైష్ఠికత శివా. 266

ఆ. నాలు గాశ్రమముల నలువురు విప్రుల, కతిన పాశుపతమహావ్రతంబు
తెఱఁగు లేనుదొల్లి దెలిపితి శిష్యప్ర,శిష్యసరణి నది ప్రసిద్ధ మయ్యె. 267

క. మంగళరంహోశుచితా, లింగార్చనయోగ్యతలు ఫలించుటకై భూ
తిం గావించితిఁ దల్లి, ప్తాంగులును గపాలధరులు నై శాంతిమెయిన్. 268

తే. బ్రహ్మచర్య [1]భిక్షాశనపరత గలిగ, జటితయొండె ముండితయొండె సంభరించి
మనసు నాయంద తిరముగానునిచి యొండు, వస్తువులదెస నొల్లమివర్తిలంగ. 269

క. చరియించుభక్తజనులకుఁ, బరమానందైకతాను భవ మొసఁగుదు న
న్వేరవున మత్సాయుజ్యము, దొరకొను వారలకు వికచతోయజవదనా. 270

వ. ఇది సాయుజ్యావాప్తిప్రకారం బని చెప్పి వెండియు. 271

క. శివలింగస్థాపనముఁ ద్రి,భువనములం బరమహితము పొంటెం గరుణన్
ధవళాక్షి చేసితిం ద, త్ప్రవిమలలింగమున నన్ను భావించు టుఱున్. 272

చ. కలమెయిఁ బాల నేతి నుదకంబులనేని వరాభిషేకమం
గళము నొనర్చి భక్తిరతి గంధము మాల్యము ధూపదీపసం
కలసములున్ నివేద్యమును గాఢసమర్పణ మొందఁ జేసి [2]లిం
గలసితమూర్తియందు ననుఁ గాంచి భజించిన ముక్తిసేకుఱున్. 273

క. అని పలికి నీవు దేవాం,గన లాదిగఁ గలత్రిలోక కాంతలకును మ్రొ
క్కనకుం బాత్రం బగుపద,వనజంబులు గల్గి యొప్పు వరసతివి శివా. 274

క. చతురవు వివేకవిభవో,న్నతచిత్తవు వ్రతవిధాననైష్ఠికతాసం
యుతమతివి లౌకికజ్ఞా,నితామహిమసహజమతి వనిందితవరయన్. 275

క. కావునఁ గాంతాధర్మము, నీవలనం దెలియువేడ్క నెమ్మనమున నా
కావిర్భవించెఁ జెప్పం,గా వలయును దాని వికచకమలదళాక్షీ. 276

ఆ. అనిన సిగ్గుతోడి యలఁతినవ్వొలసిన, చెన్ను మొగము వింత చెలువు దాల్ప
వాంచి యెత్తి గౌరి వరునితో నిట్లను, నేను మీకుఁ దెల్ప నెంతదాన. 277

క. ఐనను మీ రడిగిన మ,న్జ్ఞానసబోధంబుకొలఁది మగువల తెఱఁగుల్
పూని వినిపింప కుండుట, దాన తగదు గాన చెప్పె దను సర్వజ్ఞా. 278

క. అని పలికి మఱియు నిట్లను, నను నెప్పుడుఁ బాయ కుండు నదు లెల్లను స
వ్వనితలతోడ సమాలో,చన మొనరించి వఱి చెప్పఁ జను నితెఱఁగున్. 279

వ. అని విన్నవించి గంగ యమున గోదావరి కౌశికి కావేరి కృష్ణవేణి పెన్న నర్మద

1 భిక్షాటనఁ. 2 లిం,గలలితమూర్తి.

బాహుద రేవ తమస మొదలైననదులు మున్న తనతోడన వచ్చియున్న
సన్నాతుల గుఱించి యీశానుం డిట్లడిగెడు నెట్లు సెప్పెద ననిన గంగాదేవి
నీకంటె నే నెఱుంగుదునె నీ వెఱింగిన తెఱంగున నంగనాధర్మం బెఱింగించి
పతిం బ్రీతునిం జేయు మేము భవదీయవాగమృతంబు వీనుల నినిచెద మనుట
యుఁ బార్వతి ప్రసన్నచిత్తయై వల్లభువదనంబునం జూడ్కి నిలిపి. 280

క. దేవా నీదుప్రసాద, శ్రీ వచ్చినయొఱుక సుందరీవిధము భవ
ద్ధ్యానంబునకుఁ బ్రియంబు గ, సేవాధర్మంబుఁ దెలియఁ జెప్పెద ననియెన్.

తే. అనిన విని సురల్ మునులు ప్రియంబుఁ బొంది, రమరగంధర్వసిద్ధసాధ్యాంగనాజ
నంబు వినువేడ్క వచ్చి యన్నలినవదన, వెనుకదెస నుండె దేవకీతనయ యపుడు.

వ. అని చెప్పి యప్పురుషోత్తమువీనులు వికసిల్లుచుండ నారదుం డిట్లనియె. 283

పార్వతి శివునకుఁ బతివ్రతాధర్మంబుల తెఱఁ గెఱిఁగించుట.

క. వనితలుఁ బురుషులుఁ బ్రియమునఁ, దను వినుతింపంగ శైలతనయ సమాక
ర్ణనకౌతుకి యగునీశా, నునితో మృదురీతి నిట్లనుం గమలేశా. 284

సీ. ఋతుమతి గాక శుద్ధతయుఁ గల్గినయింతి
కన్య తత్పరిణయకరణమునకు
నొడయులు విను తల్లియును దండ్రియును దండ్రి
తోఁబుట్టినతఁడు మాతులుఁడు సోద
రుండును యోగ్యవరునిఁ జూచి వారిలో
నెవ్వ రైనను బ్రీతి నిచ్చువారు
పతి యంతనుండియుఁ బ్రభువు దానికి నట్లు
గావున నాతండ దైవ మనుచు

తే. సతతనియతమూఁది దేవతాపితృసమర్చ, నములు నతిథిపూజనము సన్మతిసమాచ
రించుచును బతిహితము వాటించి నడపు, సతి పతివ్రత యిహపరసౌఖ్యమహిత. 285

వ. ఏతద్విషయం బయినయొక్క నిదర్శనం బవధరింపుము. 286

సీ. బ్రాహ్మణుఁ డొకనికి భార్య లిద్దఱు గల, రం దొకభామిని యతనిహితము
నడపెడునవధాన మెడలి యాతఁడు పంప,గయుఁ దాన సురపితృకార్యపరత
నడచుఁ దక్కటియింతి నాథుఁ బాటించుచుఁ, దన్మతంబునఁ జేయుధర్మవిధులు
వారు మువ్వురు విధివశమున నొక్కట, మృతిఁ బొంది రాపతివ్రత వరుండు

తే. సనిసనుగతికిఁ జనెఁ బెఱవనిత జముఁడు
నీకుఁ బోలేదు మరలుము నీశరీర
మునకె యని యాఁగె నది శోకమున సబాష్ప
యైనఁ గన్గొని యతఁడు దయార్ద్రుఁ డగుచు. 287

క. పతిమతము గొనక ధర్మము, నతివ నడపు టొప్పు దింక నైనను బతికిఁ

హితము లగువానిఁ జేసిన, నతనిఁ గలయు దనినఁ జనియె నదియును మరలన్.
వ. కావునం బతికి ననువ్రత యగుట గృహిణికి ధర్మం బని పలికి వెండియు. 289
క. లలన యిలువాడి నాథుఁడు, వలచినచవివంటకములు వండి యిడి తనుం
గలయఁ దలంచిన మెయిఁగొని, యెలమిం గైసేసి హృదయ మిడ వలయు శివా.
తే. పనులయెడ మాఱు పలుకక యనవధానుఁ, డైనపతిఁ దలఁపించి ధర్మార్థకలిత
కృతులునడపుచు సవతి గల్గినను బోరి, తంబులే కొక్కపైయున్కి దగవు సతికి. 291
క. సవతాలికిఁ బతి వలచిన, నవుఁ గాక ని యతనియిచ్చ కనురూపముగాఁ
దివిరి నడచుసతి దైవము, శివ యది దగు నెల్లజనముచే మ్రొక్కఁ గొనన్. 292
క. తనచేతికి నిచ్చినవస్తునికాయము [1]నిల్లురువున చొప్పున మగుఁడం
గొన వచ్చి భార్య పతి దె, మ్మనినప్పుడ యిచ్చు టొప్పున కపటవృత్తిన్. 293
క. పతి దనకు నేమి యిచ్చిన, నతిముదమునఁ బొంద వలయు నాత్మజుఁ డైనన్
మతిఁ గొంకక యేకాంత, స్థితి నేకాసనత నున్కి సెట్ట ప్రమదకున్. 294
క. ధని యధనుఁడు రూపసి యొ, ప్పనివాఁ డవివేకి మూఢ భావుఁ డరోగుం
డనుగతరోగుఁ డనక యం, గన పతిఁ బాటింప వలయుఁ గామధ్వంసీ. 295
క. బలి భిక్షము గడప కిడ, స్వాలయును దేవపితృపూజనంబులకాలం
బులఁ బతి శుభ మందుటఁ ద, త్ఫలంబు గాఁ గోరు టొప్పిదము సతికి శివా.
క. గతి పతియ చువ్వె భార్యకు, నతనిఁ గడచినట్టిసత్పరాయణము గృపా
యుత కలదే కావునఁ దా, నతనికి భక్తియగు టిచ్చు నఖిలశుభంబుల్. 297
వ. అని చెప్పి యప్పరమేశ్వరునకుం బార్వతి భార్యలయధర్మంబులు వివరించు
నదియై యిట్లనియె. 298

→ పార్వతి శివునకుఁ బతివ్రత కనర్హంబు లగుధర్మంబులఁ దెలుపుట ←

సీ. పరమేశ యాసురి పైశాచి రాక్షసి
యనుపేళ్లుగల నధర్మాంగనలకు
వ్యభిచారతత్పరత్వంబు వారికి నెల్ల
గల [2]దసురాంశజ క్రౌర్యనిరత
దనయిచ్చఁబొలియించు ధనధాన్యములు చల
హృదయ భోగపరాత్మ గుబార్హ్య గలదు
పైశాచి క్రోధన భర్తృపుత్రులయందు
నిస్నేహ గృహకార్య నిపుణ గాదు
తే. కలహశీల రాక్షసి సయికంబు లేదు, బొంకు పల్కు నెప్పుడు నిద్రవోవు పీత
లజ్జ యిందఱు నాథకులంబువారి, దురిత మొందించి పోదురు నరకమునకు. 299
ఆ. ఎఱుక గలిగి పిదప నేనియుఁ బతిభక్తి, గలిగి ధర్మమోపి చలిపి శాంతి
గలిగి యున్న మున్ను గలపాపములు వాసి, పురుషుతోడదివికి బోవఁగంద్రు.

---

1 నిల్లడమున చప్పున. 2 దాసురాంగన కౌర్య.

ఆ. అట్లుఁ గాక పతుల యంతిమసమయంబు, నందుఁ జింతఁ దక్కి యనుమరణము
సేసి రేని సుగతి సిద్ధించుఁ బతిసమేతంబు గాఁగ నన్నితంబినులకు. 301

క. ద్విజభామినికి సధర్మము, ప్రజఁ గాంచినపిదప నయ్యపత్యము శోకో
ద్విజితయుఁ బతిభక్తియు నై, త్యజించి యనుమరణనియత యగుటమహేశా. 302

క. అని చెప్పి గౌరి పతి కి, ట్లను నాదగుచాపలమున నఖిలేశ్వర నీ
వినిపించితి నేఁ గొన్నివచనముల నీతప్పు నాకు సైఁపుము కరుణన్. 303

క. అని సిగ్గునఁ జెన్నగునా, నన మించుక వాంచి యెత్తు నగతనయ శివుం
డును మునులును మునిపత్నులు, వినుతించిరి మధురవాక్య విభవం బెసఁగన్.

క. సురగంధర్వఖచరికిన్నరకింపురుషోరగాది నారీజనముల్
పరమప్రీతిని బొగడిరి, పరమేశ్వరి నెలుఁగు లడరఁ బంకజనాభా. 305

క. అని చెప్పి నారదుం డి, ట్లను నగ్గోవిందుతోడ నప్పుడు ప్రియ మా
ననమునఁ బొదలఁగఁ బార్వతిఁ, గనుఁగొని సర్వేశ్వరుండు గారవ మొప్పన్. 306

క. నానీసంవాదము శుచి, యైనైష్ఠికజనుల కెవ్వఁ డాదర మెసఁగం
గా నలినాక్షీ చెప్పును, వానికి నిత్యామరత్వవైభవ మొదవున్. 307

క. మనసంవాదం బెవ్వరు, వినిరి నియతి సజ్జనులకు విభవముఁ దేజం
బును గీర్తియు నాయువు శ్రీ,యును నారోగ్యంబుఁ గల్గు నుత్పలనయనా. 308

క. అని నిర్దేశించి శివుఁడు, సనియె శివయుఁ గొలువుతోన చనె నిర్దేసకుం
జని రన వశమే యద్భుత, మనిరూప్యం బప్రతర్క్య మది శ్రీరమణా. 309

క. అని పలికి నారదుఁడు నా, వినినకనినయద్భుతంబు వినిపించితి నీ
కనియెం గృష్ణుని సభ్యుల, మనంబు లానందపూరమగ్నము లయ్యెన్. 310

వ. అని యిట్లు భీష్ముం డుమామహేశ్వరసంవాదం బనుపుణ్యకథ సెప్పిన ధర్మ
తనయుండు సోదరసహితంబుగాఁ బ్రమోదరసభరితుం డై. 311

-: భీష్ముఁడు ధర్మజునకుఁ బరప్రాప్తిహేతుభూతం బగుజపవిశేషంబు దెలుపుట. :-

సీ. అతనికిఁ బ్రణమిల్లి యనఘ పరప్రాప్తి, యెద్దాన సమకూరు నెఱుఁగఁ జెప్పు
మనిన నతండు నారాయణధ్యానపూజాస్తుతితత్కథాశ్రవణనిరతి
యమ్మేలు గావించు నధిప విద్వజ్జన, సంరక్షణము గల్మషములఁ బాపు
వేశ్యయొక్కత దొల్లి విద్వాంసునొకరుని, ముచ్చని తలవరుల్ మోదఁజూచి

తే. యితఁడు మావాఁడు మీరిది యేటి కాగ,డంబు సేసెద రనిమోక్షణంబు సేసి
యాసుకృతమున బ్రాహ్మణి యైజనించెఁ, దగఁగ నర్చింపుమీవు విద్వజ్జనముల.

వ. అనిన విని యుధిష్ఠిరుండు దారిద్ర్యవ్యాధిశోకంబులకు శాంతి సంపాదింపం
జాలు జపం బెయ్యది సెప్పవే యనుటయు ననిమిషనదీనందనుండు బ్రహ్మవిష్ణు
మహేశ్వరులను వినాయకవిశాఖవహ్నివాయుచంద్రాదిత్యులను శక్రవరుణ
యమకుబేరులను సురభిని సముద్రంబులను గంగాదిమహానదులను మరుదశ్వి

వసురుద్రాదిదేవతలను బితృదేవతలను వాలఖిల్యాదిసిద్ధులను వేదవ్యాసవాల్మీకినారదాగస్త్యగౌతమకశ్యపాత్రికణ్వాదిమహామునులను రంభాద్యప్సరస్స్త్రీలను ధర్మతపస్సత్యములను నహోరాత్రంబులను దారాగ్రహంబులను నశ్విన్యాదితారకంబులను మాససంవత్సరంబులను వైనతేయకాద్రవేయులను గాశీక్షేత్రకురుక్షేత్రాదిపుణ్యక్షేత్రంబులను నైమిశారణ్యదండకారణ్యాదిపుణ్యారణ్యంబులను మేరుహిమవత్కైలాసాదిప్రభూతశైలంబులను దిఙ్నభోభూములను బుణ్యభూరుహంబులను భూసురులను జక్రవర్తులను రాజులను బరమభక్తిం దలంచి కీర్తించి నమస్కరించి యీసమూహం బంతయు నన్ను రక్షించి నాకు నాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి పరమానందంబు లభినందనపూర్వకంబుగా నిచ్చుఁగావుత మని యిచ్చఁ గోరి "యోం నమో భగవతే వాసుదేవాయ నమః పురుషోత్తమాయ నమ స్సర్వలోకగురవే నమ స్సర్వలోకపిత్రే నమ స్సర్వలోకపితామహాయ నమ స్సర్వలోకప్రపితామహాయ నమ స్సర్వలోకప్రధానాయ నమ స్సర్వలోకేశ్వరాయ నమ స్సర్వలోకవిశిష్టాయ నమ స్సర్వలోకసుఖప్రదాయ నమ స్సర్వలోకకర్త్రే నమ స్సర్వలోకభర్త్రే నమ స్సర్వలోకహర్త్రే నమ స్సర్వలోకనిధయే నమ స్సర్వలోకనిధానాయ నమ స్సర్వలోకహితాయ నమ స్సర్వలోకహితకరాయ నమ స్సర్వలోకోద్భవాయ నమ స్సర్వలోకోద్భవకరాయ నమో విష్ణవే ప్రభవిష్ణవే" యని పఠించుట మహాజపంబు. 313

క. పాపంబులును భయంబులు, నాపదలుం బాయు నిమ్మహాజపమున ధా
త్రీపాలోత్తమ శుభములు, ప్రాపించును ధర్మతత్పరత సిద్ధించున్. 314

వ. అని యిట్లు గంగాపుత్త్రుం డజాతశత్రునకు సర్వసిద్ధికరం బయిన యిమ్మహాజపం బుపదేశించె నని చెప్పి తదనంతరసత్కథ లాకర్ణింపు మని పలికి జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 315

తే. మనుజనాథ యశేషధర్మములు సర్వ
పావనములు శాంతనవుఁడు బహువిధములఁ
జెప్ప నిమ్మెయి విని యుధిష్ఠిరుఁడు భక్తి
నమ్మహాత్ముని నిట్లని యడిగె మఱియు. 316

చ. అతఁ డొకరుండ లోకముల కన్నిటికిన్ మహనీయ మైనదై
వతముఁ బరాయణంబు ననువైభవ మెవ్వని కొప్పు నర్చన
స్తుతిరతి నెవ్వనిం గొలిచి శోభన మొందు జనంబు మేలు నా
నతిశయ మొంది నీకు మత మై చను నెయ్యది ధర్మకోటిలోన్. 317

తే. జపములం దెల్ల నుత్తమజపము నాఁగ, నంచితం బయి తన్ను జపించుజంతు
వునకు జన్మసంసారబంధనము లోఁపి, పాపు నెయ్యది యెఱిఁగింపు పరమబోధ.

వ. అని యడిగిన నాభూపతికి భీష్ముం డిట్లనియె. 319

భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్రధ్యానం బవశ్యానుష్ఠేయం బని చెప్పుట.

సీ. అఖిలజగత్ప్రభు వగు దేవదేవు ననంతునిఁ బురుషోత్తమాభిధాను
సంచితనామసహస్రకంబున సంస్తుతించుచు సంతతోద్ధితమనస్కుఁ
డై యజమానుఁ డవ్యయుఁ డైనయాతని, నర్చించుచును దృఢధ్యాననిరతుఁ
డగుచు నమస్కృతి యాచరించుచు ననాద్యంతు నవ్విష్ణు నధ్యక్షు నెల్ల
తే. లోకములకు బ్రహ్మణ్యుఁ ద్రిలోకకీర్తి, వర్ధనుని సర్వధర్మజ్ఞు వరదు లోక
నాథు భూతభవోద్భవు నమ్మిభక్తిఁ, గొలిచి సర్వదుఃఖంబులం దొలఁగఁ ద్రోచు.
తే. ప్రస్తుతులఁ బుండరీకాక్షుఁ బరమభక్తిఁ, దలఁచి యర్చించుటయ నామతంబు సర్వ
ధర్మములకును సమధికతమము నైన, ధర్మ మింత యెఱుంగుము ధర్మతనయ.
సీ. పరమతేజంబును బరమపదంబును, బరమైన బ్రహ్మంబుఁ బరపరాయ
ణముఁ బవిత్రంబులు నాఁ దగువానికి, నెల్లఁ బవిత్రంబు నెల్లమంగ
ళంబులకును మంగళంబును నెల్లదేవతలకుఁ బరమదైవతము భూత
సమితికి నవ్యయజనకుండు నగునట్టి, వాఁ డెవ్వఁ డెవ్వానివలనఁ దోఁచు
తే. నాదియుగమున నాగమముల నంత్యవేళ, నడఁగు నెవ్వనియందుఁ జరాచరములు
విశ్వలోకప్రధానుఁ డవ్విష్ణు వేయు, భవ్యనామంబులును బాపభయహరములు.
తే. భూరిగుణయోగవిఖ్యాతములును బుషిస
మాజపరిగీతములును నై మహిమఁ దనరు
నమ్మహాత్ముని నామంబు లధికతరవి
భూతికై చెప్పెదను విను భూపవర్య. 323

వ. అని పలికి 'విశ్వంబు విష్ణుండు వషట్కారుండు భూతభవ్యభవత్ప్రభు' వను నివి మొదలైన రథాంగపాణి యక్షోభ్యుండు సర్వప్రహరణాయుధుం డనియెడునివి తుదగాఁ గల సహస్రనామంబు లుపన్యసించి. 324

ఆ. కీర్తనీయుఁ డైన కేశవు దివ్యనామంబు లివి భవద్ధితంబుఁ గోరి
తరతరంబ కీర్తితంబు లయ్యె నశేషభంగి వేయుఁ గురునృపాలవర్య. 325

భీష్ముఁడు ధర్మజునకు విష్ణునామప్రభావంబు దెలుపుట.

సీ. విష్ణునామంబులు వేయును నిత్యంబు, వినినఁ బఠించిన మనుజుఁ డిహము
నందుఁ బరమ్మున నశుభంబు నొందక, యత్యంతశుభముల ననుభవించు
విప్రుండు వేదాంతవిదుఁ డగు రాజు విజయము నొందు వైశ్యుఁ డక్షయధనంబు
వడయు శూద్రుఁడు సుఖభాగిత వెలయు ధర్మార్థకామప్రజాభ్యర్థిజనులు
తే. గాంతు రయ్యై తెఱంగు లేకాంతభక్తి, శౌచియై విని కీర్తించి సారయశము
నచలలక్ష్మియు వంశవర్యతయు మేలి, పెంపుసొంపును గలిగి శోభిల్లు నరుఁడు. 326

సీ. పురుషోత్తముని నామములు వేయుఁ గీర్తించు, నాతఁ డొక్కెడను భయంబుఁ బొందఁ

డమితవీర్యమునఁ దేజమునఁ గాంతిని బల, రూపగుణంబుల రూఢి కెక్కు-
రోగబంధాపదార్తులకుఁ బఠనమాత్ర, నయ్యయిదురితము లడఁగు వాసు
దేవాశ్రయుఁడు వాసుదేవపరాయణుఁ,డును నగుమర్త్యుఁ డవ్వినుతనామ

ఆ. కము లుపన్యసించి కల్మషంబుల నెల్లఁ, దొలఁగి దుర్గతులకుఁ దొలఁగి జన్మ
మరణములకు రోగజరలకు నందని, పరమ మైన బ్రహ్మపదము నొందు. 327

క. స్మృతిసౌఖ్యక్షాంతిశ్రీ, ధృతికీర్తులు గలుగు దుర్మతియుఁ గ్రోధము లు
బ్ధతయును మాత్సర్యము లే, వతిపుణ్యాత విష్ణుభక్తు లైనజనులకున్. 328

సీ. చంద్రార్కనక్షత్రసహిత మైననభంబు
సచరాచరోర్వియు జలనిధులును
సురదైత్యగంధర్వ గరుడయక్షోరగ
వ్రజములు హరివశవర్తనములు
బుద్ధియు నింద్రియములును మనంబు స
త్త్వంబును బలముఁ దేజంబు ధృతియు
క్షేత్రంబుఁ దద్గతక్షేత్రజవస్తువు
లరయఁ గా వాసుదేవాత్మకంబు

తే. లాగమోదితాచారమయంబు ధర్మ
మచ్యుతుండు దత్ప్రభువు సాంఖ్యమును యోగ
తంత్రమును శిల్పవేదశాస్త్రములుఁ గర్మ
ములు జనార్దనువలన సముద్భవించె. 329

ఆ. విష్ణుఁ డొక్కరుండ వినుమహాభూతంబు, దక్కభూతతతులు పెక్కుగలవు
సరిఁ ద్రిలోకములను బరఁగి విశ్వంబు భూ, తాత్ముఁ డమ్మహాత్ముఁ డనుభవించు.

ఆ. వ్యాససంప్రణీత మైనయీవిష్ణుస్త,వంబు సకలశోభనంబులును సు
ఖములుఁ గోరుపురుషుఁ డమలినబుద్ధిఁ బ,ఠింపవలయు భక్తి పెంపుతోడ. 331

క. అజు విశ్వాధీశ్వరు స,ర్వజగత్ప్రభవాప్యయప్రవర్తనకరు నం
బుజలోచను నెవ్వారలు, భజింతురు పరాభవమునఁ బడ రప్పుణ్యుల్. 332

క. కావున విష్ణునిపేర్లను, [1]నీవేయుఁ బఠింపు నీకు నెప్పుడు నాయు
శ్శ్రీవిభవారోగ్యంబులు, భూవర సిద్ధించుఁ బరమబోధముఁ గలుగున్. 333

క. అని యిట్లుపదేశించిన, విని మోదము నెమ్మనమున వెల్లిగొనఁగఁ బాం
డునియగ్రసుతుఁడు గాంగే,యుని కభివందన మొనర్చి యుచితవినయుఁ డై. 334

వ. పూజానమస్కారంబులకు నెవ్వరు భాజనంబు లెవ్వరికిఁ జెట్ట నేసినం జేటు
వాటిల్లు నెవ్వారలు సంతోషించిన శుభంబులు సొప్పడుం జెప్పవే యనిన
నతం డతని కి ట్లనియె. 335

1 నీవేయుఁ బఠింపు నీవు నిచ్చలు.

బ్రాహ్మణపూజానమస్కారంబులు పరమోత్కృష్టంబు లని చెప్పుట.

సీ. పూజానమస్కారములకుఁ బాత్రములు బ్రా
హ్మణులు వారలకుఁ గీ డాచరించి
వాసవుండును జెడు వారిసంతసమున
నఖిలశుభంబులు నావహిల్లు
ధర్మసేతువు లోకధారకం బఖిలశా
స్త్రప్రవర్తకము విప్రవ్రజంబు
దపమును వాక్కును ధనము విప్రుల కొక్క
కుడుపుమాత్రన పాపకోటిఁ బాతు
తే. రమ్మహాత్ములు సొప్పరు లఖిలమార్గ, ములకు విను దేవతలు దేవతలకు బాలుఁ
డజ్ఞుఁ డన లేదు పూజకు నర్హు లనిన, నధిప వృద్ధులఁ బ్రాజ్ఞుల నడుగ నేల. 336

వ. అనిన విని యజాతశత్రుండు బ్రాహ్మణులఁ బూజించుటవలన విశిష్టం బయిన శుభం బెయ్యది దృష్టం బయ్యె వారలయందు వర్ణనీయం బగువర్తనం బేమి గానంబడియె నీ విట్లు వారలం గొనియాడె దెఱింగింపవే యనుటయు నాపగాపుత్త్రుండు పవనార్జునసంవాదం బనునితిహాసంబు విను మది భవత్ప్రశ్నంబునకు సదుత్తరం బై యుండు నని పల్కి యజ్జనపతి కిట్లనియె. 337

పవనకార్తవీర్యార్జునసంవాదంబు భీష్ముండు ధర్మజునకుం జెప్పుట.

సీ. అధిప సహస్రబాహార్జునుఁ డేడుదీవులు నేలి యద్భుతబలపరాక్ర
మములఁ దనర్చి మత్సము లెవ్వరును నెందు, లే రని యత్యవలేపయుక్తి
నాడిన నొకభూత మాకాశమున నుండి, యెఱుఁగక పలికెద వెల్లవారి
కధికులు గారె ధరామరు లనవుడు, నతఁడు వారలు రాజు నాశ్రయించి
తే. నడపికొందురు మనుగడ పుడమితేని, కంటె నె ట్లెక్కు డైరట్లుఁ గాకయేను
మనుతుఁ గూర్చినఁ జెఱుతు నల్గినసమస్త, భూతముల నన్న వెఱచియాభూతమరిగె.
వ. అట్టియెడం బవనుండు గగనంబున నుండి తన్నెఱింగించికొని యన్నరపతితోడ.
సీ. భూదేవశక్తిన కాదె రాజులు ప్రజా, రక్ష యొనర్చుట బ్రాహ్మణులకు
నధికులు గలరె యహల్యకై యింద్రుండు, గౌతముఁ డలిగినఁ గాసిఁ బడఁడె
కుంభసంభవుచేత నంభోధి యడఁగదె, యనలుండు భృగుశాపహతుఁడు గాఁడె
యన విని [1]మఱుమాట యాడక యున్నయర్జునునకుఁ బవనుఁ డిట్లనియె మఱియు
తే. నాంగిరసవంశసంభవుం డగునుచథ్యుఁ
గోరి నిజపుత్త్రి సోముఁడు గారవమున
నిచ్చె నాదంపతులు దమయిచ్చ వనము
నందు వసియించి మునిహృదయంబు లలర. 340

వ. వర్తించు నెడ నొక్కనాఁ డమ్ముని యమునానదీస్నానంబునకుం జనుటయు మున్న

1 మాఱుమాటాడక.

యవ్వనితం గామించి వేచి తిరుగువరుణుండు. 341

క. ఎత్తికొని పోయి తనపురి, నత్తామరసాక్షి నునిచె నమ్మునికడకుం
మెత్తన చని నారదముని, యత్తెఱఁ గెఱిఁగింప నాతఁ డాతనితోడన్. 342

తే. [1]తాన దిక్పతి దన కిట్లు దగునె యొరుల,భార్యఁ గొని పోవ నీవేఁగి పలుకు మిట్ల
యనినఁజనినారదుండు సెప్పినను విడువఁ, డయ్యెఁగామాంధుఁ డై సతి నబ్ధివిభుఁడు.

వ. విడువ కున్న నమ్ముని యుచథ్యుకడకు మగిడి వచ్చి. 344

సీ. ఇంతిఁ దా విడువని యంతియ కాదు నన్, బెడతల వట్టి త్రోపించె వరుణుఁ
డని చెప్పుటయు నల్గి యతఁడు సర్వజలంబుఁ, ద్రావిన వరుణపురంబు ధూళి
మయమైన భయ మంది మానినిఁ గొని వచ్చి, యొప్పించి ప్రణమిల్లి తప్పు వాపి
కొని మునికృప గాంచి చనియె నాదిక్పతి, ధరణీశ రాజులో ధరణిసురులో

ఆ. యెక్కుడనిన వినియు నక్కెళ్లు వడి యున్న, యతనితోడ ననిలుఁ డమరు లసుర
సమితి కోడి వచ్చి శరణు సొచ్చిన నగస్త్యుండు విజయలక్ష్మి నొసఁగుటయును.

వ. గంగాతీరంబునం గ్రతువు లొనరించుగీర్వాణులం బూర్వగీర్వాణులు గాసి చేసిన వసిష్ఠునికడకు వారలు వలియం బాఱుదేరం గోపించినయత్తాపసోత్తముని రోషానలజ్వాలలు [2]సాకారంబు లయి యాదైత్యలోకంబు నేర్చుటయుం జెప్పి యక్కుంభసంభవుండును వసిష్ఠుండును శ్రేష్ఠు లగుట రాజుల కొడఁ బాటు గాదొకదే యనినను బలుక కున్నయన్నరపతితోడం బవమానుండు మఱియు ని ట్లనియె. 346

—⟶ పవనుఁడు గార్తవీర్యార్జునునకు నత్రిప్రభృతులమహిమ సెప్పుట. ⟵—

సీ. ఒకతఱి దేవతలకు దైత్యులకు మహా, రణ మయ్యె నపార రాహునస్త్ర
సమితిచే నర్కుండుఁ జంద్రుండు సొలసిన, వెలు గడంగుడుఁ దమ మొలసి వెగడు
పడినయద్దివిజుల వడి నంటఁ దాఁకి య, య్యసురలు నొప్పింప నత్రికడకుఁ
బాఱి మమ్ముం గావు పరమదయాత్మక, యనుడు నతండు చంద్రార్కతనువు

ఆ. లక్షితములు సేసి యసురసైన్యము సూపు,మాపె నిజకటాక్షమాత్రమునన
యతని నృపులకంటె నధికుఁ డంచ మొ హీను, డంద మోనిజంబ యధిప చెపుమ.

సీ. అనిన నూరక యున్నయర్జునుతోడ స,దాగతి యి ట్లను ధరణినాథ
సురపతి యాశ్విను ల్ సోమపానంబున, కర్హులు గా రన్న నాశ్రయంబు
వాటించి వారికై భార్గవచ్యవనుండు, దనమంత్రములబల్మి ననిమిషులకు
నగ్గు సేయంగ నయ్యింద్రుండు వోటున, వ్రేటున నాతని గీటడంచు

తే. బుద్ధి నొకశైలమును వజ్రమును రయమునఁ
గొని మహోగ్రతఁ గవియ నమ్మునివరుండు
జలము సల్లిన శైలవజ్రములుఁ దాను

1 తాను...యొరుల, భార్యఁ. 2 సాయకాకారంబు లై.

[1]ముడుఁగఁబడి యబ్బలారాతి మూర్ఛవోయి. 448
వ. ఒక్కింత సేపునకుఁ దెలిసె నంతకు నమ్మునివరుండు మదుం డనువాని శతయోజన దీర్ఘ సహస్రదంతుని సృజించి పంచిన. 349
ఆ. వాఁడు సురగణంబు వాసవుఁ గబళింప, వారు శరణు శరణు వరమునీంద్ర
యనిన వారిఁ గాచె నమ్ముని వా రిచ్చి, రపుడు సోమపాన మాశ్వినులకు. 350
క. నీ వాచ్యవనుండును ధా, త్రీవరుసరి గామి యెట్లుఁ దెలుప కుడుగు దే
నా వినియు నొక్కమాటయు, నావిభుఁ డాడండ దాని కలయక మఱియున్.
వ. వాయుదేవుం డన్నరదేవువలనికరుణం జేసి యతనిచే టోర్వనివాఁ డై. 352
సీ. అకట దత్తాత్రేయునకు భక్తి శుశ్రూష, సేసి కాదే యివ్విశిష్టబలప
రాక్రమంబుల నొంది రాజుల కెల్లను, నెక్కుడై తాకృత మేల మఱవ
విను మీ వొకండవే యనిమిషాదిసమస్తభూతంబులును వృద్ధిఁ బొందు టవని
దివిజులకృపన యీ తెఱఁ గెల్లజనములు, నెఱిఁగినపని శాంతిఁ గొలిలి విప్ర
తే. కులము దైవస్వరూపం బగుట మనంబు,నందు దృఢముగ నిల్పి తదాశ్రయమున
వెలయువాఁడవై నను మేలు వినుము నాదు, బుద్ధి యనవుడు నతఁడు ప్రబోధమొలసి.
క. నీపనుపు సేసి బ్రదికెద, నేపు నహంకృతియు విడిచి యెల్లవలన మే
లాపాదించుచు విప్రుల, శ్రీపాదము లాశ్రయించి చెందెద శాంతిన్. 354
ఆ. అనిన సంతసిల్లి యనిలుఁ డానృపు బుద్ధి, గలిగి బ్రదుకు మనుచు గారవించి
వీడుకొల్పి చనియె విప్రులపెం పిట్టి, దని యెఱుంగు కురుకులాగ్రగణ్య. 355

భీష్ముఁడు ధర్మజునకుఁ గృష్ణుని ప్రభావం బుపన్యసించుట.

వ. అనుటయు నవ్విభుండు బ్రాహ్మణమహానుభావం బింకను విన వలతుం జెప్పవే యనుటయు నప్పుడమిఱేనికి భీష్ముండు దనకు నింద్రియంబులును వాఙ్మనసంబులును నపుడు దుర్బలంబు లగుట యెఱింగించి యినుండు దక్షిణాయనంబు తుది సేరుచు వచ్చె [2]దేహన్యాసంబు తడవు లేమి దోఁచు చున్నది కృష్ణుండు నీకు విప్రజనవిశేషంబు వివరించువాఁ డని పలికి యి ట్లనియె. 356
తే. ఏను గృష్ణు నెఱుంగుదు మానవేంద్ర, యెత్తెఁ గ్రీడావరాహమై యిద్ధరిత్రి
నిది యొకండును జెప్పఁ గా నేల కృష్ణు, లీలఁ గాదె భూమ్యాదిభూతాలి గలిగె.
వ. కృష్ణుండు. 358
తే. బొడ్డుతామరయం దొక్క పురుషుఁ డుద్భ, వించునట్లుగఁ [3]జేసి తద్విరచనాని
భమున నఖిలచరాచరప్రభవ మయ్యె, నరయ సామాన్యమే కృష్ణుపరమలీల.
క. విను మెత్తఱి ధర్మంబులు, దనుజులచే బాధఁ బొందుఁ దత్సమయమునన్
జనియించి యద్దురాత్ములఁ, దునుముం గృష్ణుండు ధర్మధుర్యులఁ గాచున్. 360
క. శూలియునుం దాన దిశా, పాలురునుం దాన విశ్వపతియును గురుభూ

1 ముడిఁగిపడి. 2 దేహత్యాగంబుతడవు. 3 జేసిఁ దద్విరచనావి,భవము నఖిల.

పాలవర లౌన కృష్ణుఁడు, కాలము దిక్కులును దాన కలఁ డఖిలములన్. 361
ఆ. అరయఁ గృష్ణుఁ డధ్వరాత్మకుఁ డఖిలాగ, [1]మోక్షమంత్రతంత్రయుక్తి నతనిఁ
బ్రస్తుతించి మేలు వడయుదు రధ్వర, కర్తలైనజనులు కౌరవేంద్ర. 362
క. చయనంబుల ఋుగ్వేదం, బయమహితసువర్ణనాముఁ డగుకృష్ణుగుణో
దయము వినుతించు యజ్ఞ, క్రియానిరతులైనసురలు ప్రీతిం బొందన్. 363
క. విను ఋుగ్వేదము గృష్ణుని, వినుతించుట యఁ అదె యఖిలవేదంబులుఁ ద
జ్జనితవిలాసంబులు వే,దనిరూపితవస్తువు ననఁ దాన కుమారా. 364
తే. అగ్నులును యజమానుఁడు నాహుతులును
యాగఫలరూపమును గృష్ణుఁ డని యెఱుంగు
మినశశాంకతారకముల నెసఁగుతేజ
ములును గృష్ణమయంబుల భూపవర్య. 365
క. పరమజ్యోతి యనఁగ నిర్జరామరపదం బనంగ సత్యం బన భూ
వర యమృత మనఁగ దేవకి, వరసుతుఁడు వెలుఁగువేదవర్గముతుదలన్. 366
క. అని యిట్లుప దేశించిన, విని మోదము నొంది పాండువిభునగ్రసుతుం
డనిమిషతటినీసుతునకు, వినతుం డై నెమ్మనమున వేడ్క దలిర్పన్. 367

కృష్ణుఁడు ధర్మరాజునకు బ్రాహ్మణప్రభావంబు సెప్పుట.

వ. కృష్ణునకుఁ బ్రణమిల్లి దేవా భూదేవమాహాత్మ్యంబు వినవలతు నాన తీయవే
యని[2]వినయసంభృతుం డగుచుఁ బ్రార్థించిన నప్పార్థివునిమీఁదఁ గరుణామృతమ
యం బగునాలోకనం బొలయ నద్దేవుం డాదరభరితుం డై యిట్లనియె. 368
క. ననుఁ బ్రద్యుమ్నుం డివ్విధ,మున నడిగిన వానికేను ముద మందుచు నా
తనిహితము గోరి కుంతీ, తనయాగ్రజ యున్నరూప తగ నిట్లంటిన్. 369
సీ. వర్గత్రయము నపవర్గంబు సాధింప, నమరపితృప్రీతు లాచరింప
నైహికసుఖము లుపార్జింప వలసిన, వారికి విప్రుల చేరుగడలు
దివిజులకైననాయువుశ్రీయుఁ గీర్తియుఁ, దనరుట తత్ప్రసాదమునఁ జూవె
యలిగి భస్మము సేయవలచి పెంపొసఁగంగ,నవనీసురులు శక్తు లట్టు లగుట
తే. వారిఁ గోపింపఁ జేయక వారలకుఁ బ్రి
యంబు సేయుచు వారు ప్రహర్ష మొందఁ
దనకుఁ గలభంగి నిచ్చునతండు రెండు
భువనములయందుఁ బెంపును బొగడుఁ బడయు. 370

దుర్వాసుఁడు కృష్ణునిమనశ్శుద్ధి పరీక్షించి యనుగ్రహించినప్రకారము.

వ. నా కనినయాశ్చర్యంబు సెప్పెద నాకర్ణింపుము స్వతంత్రప్రవర్తనుం డగుదుర్వా
సుండు మనమందిరంబునకు వచ్చి మందహాసంబుసేయుచుఁ గోపించుచు

1 మోక్షమంత్రితతుల భక్తియుక్తి. 2 సవినయుంబుగఁ బ్రార్థించిన.

సుముఖుండగుచు విముఖత్వంబు నొందుచు గుడువ నొల్లననుచుఁ బెక్కండ్రకుం గావించినకూడుగూరఁ దా నొక్కరుండ భుజించుచు సెజ్జ నిద్రించుచు భూమి శయనించుచు నెందేనిం బోవుచు మరలి వచ్చుచుఁ బ్రవర్తించుచుండి యొక్కనాఁడు కృష్ణా నాకుం బాయసంబుమీఁద వేడుక పుట్టెడుఁ బెట్టింపవే యనఁ దత్క్షణంబ కావించినం గొంత గుడిచి కొంత దనయొడలం బూయుమనినం బూసితి నచ్చేరువ నున్నరుక్మిణిం జూచి కొంత యక్కాంతమేనం దాన పూసి రథ్యరూపంబుగా రథంబున నప్పొలఁతిం బూన్చి రథారోహణంబు సేసి వీథికి వెడలి యమ్ముద్దియను ములుకోలం బొడుచుచు రథంబు నడపింప నాకుం గోపంబు నీర్ష్యయు నించుకయు జనియింపకుండె నేనుం జూచుచుం దోడన నడచితి నప్పుడు యాదవు లాశ్చర్యకోపభయాయత్తచిత్తులై యనేకప్రకారంబులం దమలోఁ బలుకుచుం జేయునది లేక కెలంకుల వచ్చుచుండ. 371

ఆ. రథము దివిచి డస్సి రమణి మేదినిమీఁద, మ్రొగ్గతిలఁగఁ బడిన డిగ్గనుఱికి
దానిమీఁద ధూళి దాఁజల్లి వెసఁ బాఱె, నమ్మునీశ్వరుండు యామ్యదిశకు. 372

క. పాఱిన నాతనివెనుకన, పాఱితి సంప్రార్థనాప్రభాషణములతోఁ
దేఱి మరలి యమ్ముని మిముఁ, గారియ వెట్టితిఁ గదే యకట యనుచు దయన్.

వ. నన్నుం గనుంగొని నీవు కోపంబు జయించితివి నీకు వరం బిచ్చెదఁ గైకొనుము.

ఆ. ఎల్లవారుఁ దమకు నెంత గూర్తురు నీకు, నంత గూర్చి నిన్ను ననుసరించు
వారు గాత లోకవంద్యుండవై యెందు, మాఱులేకయతులమహిమ మనుము.

వ. అని నిర్దేశించి మఱియు నిట్లనియె. 376

క. నాయంగంబుల నెల్లం, బాయసమతిభక్తిఁ బూసి పాదతలమునం
బూయవు గావునఁ గలుగు న,పాయం బఱకాల నీకు నవిలంఘ్యం బై. 377

క. విను పరమపదప్రాప్తికి, ననుగుణమై యుండుఁ గాన యదియును నశుభం
బన రాదు నీవు బ్రాహ్మణ,జనముల యెడ నడపు మిట్టిచందమ యెపుడున్. 378

వ. అని పలికి రథవహనపరిశ్రాంత యగు మీతల్లిం జూచి నీవు సౌందర్యసౌభాగ్యంబుల నప్రతిమానవై మాననీయత్వంబునం గృష్ణునిషోడశసహస్రాంతఃపుర కాంతలకంటె నెక్కుడగు మని దీవన యిచ్చి యమ్ముని యంతర్హితుం డయ్యె.

ఆ. రుక్మిణియును నేను రుచిరసంపద నప్పు,డతిశయిల్లు నస్మదంగకములఁ
జూచికొనుచు మిగులఁ జోద్య మందుచుఁ బ్రియ, మెసఁగ నెలకొనంగ నింటికరిగి.

ఆ. అందు వస్తుచయము మునుపటికంటెను, బహుళమును మనోజ్ఞభంగికంబు
నగుటఁ జూచి యద్భుతాయత్తచిత్తుల, మైతి మిట్టివార లవనిసురులు. 381

క. కావున వారికి భక్తుఁడ, వై వెలయు కుమారయనిన నతఁ డట్టిఁడ యై
తా వెలసె నీవు నట్టిఁడ, వై వెలయుఁగ వలయుఁ గౌరవాన్వయముఖ్యా. 382

వ. అని చెప్పినం బ్రముదితమానసుం డగుచు నమ్మానవనాథుండు మాధవుతో
దుర్వాసుండు శర్వాంశసంభవుం డని విందు శర్వునిమహిమ వినవలతుం జెప్పవే
యనిన నప్పురుషోత్తముండు భరితాదరుం డై. 383

→ కృష్ణుఁడు ధర్మజునకు శివునిమహిమ సెప్పుట. ←

ఆ. అడుగవలయుదాని నడిగితి నీవు న, న్నధిప నామనము ప్రియంబుఁ బొందె
శివునిఁ దలఁచి మ్రొక్కి శివుదివ్యమహిమ సె, ప్పెద నితాంతవిమలహృదయకమల.
వ. ఏకాగ్రచిత్తుండ వై యాకర్ణింపు మని ధర్మజున కిట్లనియె. 385
క. శతరుద్రీయము నేనరుఁ, డతిభక్తిని శివుని మనమునందు నిలిపి యం
చితముగఁ బఠించు సులభం, బతనికి సర్వంబు నిందు నందు నరేంద్రా. 386
వ. అని వెండియు. 387

సీ. అమరు మహాదేవుఁ డనుపేరు శివునకు, నప్పరమునకు మీఁ దరయ లేదు
తతోక్తపద్ధక్తుల ధర్మవిరుద్ధపు, జాతుల నెల్లను సమయఁ జేయు
దేవతల్ మునులు నతిప్రయత్నంబునఁ, గావించుదక్షయాగమున శివుని
మఱచిన నయ్యజ్ఞ మఱవఱ లై పోదె, భగనేత్రనాశ మాదిగ ననేక
తే. భంగములు గావె వారి కాప్రభువుచేత, శరణు వేఁడినఁ గావఁడే కరుణ నట్టి
వారి నీశుపెం పేమన వచ్చు మఱియు, వినుము తద్దివ్యలీలలు మనుజనాథ.
సీ. ప్రబలదైత్యులు పురత్రయనాయకులు జగ, త్త్రయము [1]నప్రతిమప్రతాపలీల
బాధింప దివిజులు ఫాలలోచనుఁ గాంచి, కావుము కృప దేవదేవ మమ్ముఁ
బశువుల మగువారిఁ బశుపతి వైనసీ, ననుచు మహాక్రోశ మాచరింప
నప్పురంబులుమూఁటి నస్త్రమొక్కటన భస్మము గాఁగఁ జేసి యమ్మార్గణంబు
తే. నంకమున నిడ నది బాలుఁ డైన నీతఁ
డెవ్వఁ డని [2]సూప వెఱఁ గంది యెల్లసురలు
వినుతి సేయ బ్రాహ్మణమూర్తి వెలుఁగునతని
కిడియె దుర్వాసుఁ డనునామ మీశ్వరుండు. 389
తే. అతఁడు నూవె మాయింటికి నరుగుదెంచి, యంత సేసినాఁడనవుడునచ్చెరువును
భక్తియును మదిఁబెరిగొనఁ బొందునగ్రసుతుఁడు నిభృతిమై దేవకిసుతునితోడ.
క. శివముఖ్యనామములు ప్ర, స్తవనకృతిఁ భోగమోక్షదము లగు నని విం
దు విమలబోధ మెఱింగింపవె వానినిరుక్తి ననినఁ బరమప్రీతిన్. 391
వ. అతం డి ట్లనియె. 392
క. శివదేవు ముట్టఁ గొల్వఁగ, నవనీశ్వర యతనిపేళ్లయర్థ మెఱిఁగి సం
స్తవనకృతిఁ గూర్ప నాకై, నవిధాతకు నైన నరిది నామదిఁ జూడన్. 393
వ. అయినను. 394

---

1 నుబ్రథితప్రతాప. 2 చూచి,

క. నీ విట్లు నన్ను నడిగితి, గావున నాయెఱిఁగినట్టిగతిఁ జెప్పెద న
ద్దేవాదిదేవువరనా, మావలి విను మచల మైనయవధానముతోన్. 395

ఆ. అగ్నివాయువాసవాదిత్యవసుమరు,దాదిదేవతామయాత్ముఁ డైన
శివునిమహిమఁ బ్రీతిఁ జెప్పుట వినుట స,ర్వార్థసాధకంబు లగు నృపాల. 396

కృష్ణుఁడు ధర్మజునకు శివనామనిర్వచనంబు సెప్పుట.

క. వినుము నరేంద్ర మహత్త్వం,బున నుండను నీశ్వరత్వమున నఖిలమహా
మునిజనములును మహేశ్వరుఁ, డని కొనియాడ హరుఁ డొప్పు నప్రతిముం డై.

సీ. ఉగ్రత్వమునఁ బ్రతాపోన్నతి రుద్రనా,మముఁ దాల్చె దేవసంఘమున కెల్ల
మహతినాఁ బొలుపారు మహనీయదేవత, గావున విను మహాదేవుఁ డయ్యె
నఖిలసత్కర్మఫలాకారశుభములు, సేయువేడుకకల్మి శివుఁ డనంగఁ
జనియె సుస్థిరతేజమున వెలుఁ గొందుట, నంచితస్థాణుసమాఖ్యఁ బరఁగె

తే. జంగమస్థావరాత్మక సకలభూత
రూపబహుళత నొందుట బహురూపనామ
ధేయుఁ డై యొప్పె ధూమ్రపుంజాయజటల
వలన ధూర్జటి యనుపేర వఱలె హరుఁడు. 398

ఆ. వినుము విశ్వ లనఁగఁ జనుదేవతలు దన,యంద పొడమి రట్టు లగుట విశ్వ
రూపనామకమున దీపితుం డయ్యె నా,త్రిపురమర్దనుండు నృపవరేణ్య. 399

సీ. బహునేత్రములు మేనఁ బ్రజ్వరిల్లుట సర్వ,తశ్చక్షురాహ్వయోదాత్తకీర్తిఁ
బరఁగు భూతము లెల్లఁ బశువులు దాఁ బతి,గావునఁ బశుపతి నా వెలుంగు
విషనుస్థుఁ డై యున్కి వృషవాహనుఁడు మృత్యు, వనఁ జనుఁ బ్రాణపాలాఖ్యసమత
నొంది వహించు వేదోక్తాభిధానముల్, మఱియుఁ బెక్కులు వానిమహిమ వేద

ఆ. వేత్త లైనవారు వివరించి యన్యోన్య,బోధకత్వమునఁ బ్రభూతసౌఖ్య
లగుచు సంతతము శివారామతానిరూ,ఢాత్ము లై చరింతు రధిపముఖ్య. 400

క. ఈనామనిర్వచనములు, మానవుఁడు పఠించినను సమాహితమతి యై
వీనుల నించిన సౌఖ్యము, నానందము నిందు నందు నతనికిఁ గల్గున్. 401

వ. అని చెప్పి మఱియును. 402

క. వ్యాసమహాముని లోకహి,తాసక్తిని శివునివిషయ మై పర్యముగాఁ
జేసె నుపస్థాన మొకటి, యాసమధికపుణ్యవాక్చయము విను మధిపా. 403

సీ. సర్వజగన్నిత్యసాక్షి లోకైకశు,భావహమూర్తి నిరామయుండు
ప్రథమభూతములకుఁ బ్రథమతమంబు ను,దాత్తంబు నయినభూతంబు శివుఁడు
దసముఖంబున నగ్నిజనియించెఁ దను సభ,క్తికసమారాధనకృతుల నియతిఁ
బాటించువారికి భవమోక్షణంబు గా, వించు వేడుక మది నించువాఁడు

తే. వితతచతురాత్మకత్వవిశ్రుతి వహించి, కరుణ దత్తత్పదస్థిరాకలనకల్యు
లగుసపర్యారతులకు సమ్యగ్విధంబు, నీశ్వపదవుల నొసఁగు మహేశ్వరుండు.

తే. ఈయుపస్థాన మచలిత హృదయవృత్తి
నసుఁడు శివలింగసన్నిధానమున వాఙ్మ
యూథముగఁ జేసి యాయురారోగ్యసకల
కామ్యవైభవైశ్వర్యముల్ గలిగి నెగడు. 405

భీష్ముఁడు ధర్మజునకు ధర్మసూక్ష్మప్రకారంబు సెప్పుట.

వ. అనిన విని యత్యంతసంతోషంబు నొంది కుంతీతనయాగ్రజుండు శాంతనవుతో ధర్మంబులు బహుప్రకారంబులు గలవు పరమానుష్ఠేయం బగుప్రకారం బెయ్యది దాని నెఱింగింపవే యనుటయు నజ్జనపతికి జాహ్నవీనందనుం డిట్లనియె. 406

ఆ. ధర్మములకు సంజ్ఞ దద్వేదు లగుమహాత్ములు దగంగఁ జెప్పుదురు నరేంద్ర
వినుము కాలపాకమున నది యన్యథాత్వంబు గలిగి యవిశదత్వ మొందు.

వ. ఎట్లంటేని. 408

క. అనఘ యధర్మము ధర్మం, బనుమతిఁ బుట్టించుఁ దృణసమావృత మై ప్ర
చ్ఛన్నతలముచందమునఁ దోఁచిన నూయుంబోలె సూక్ష్మది త్తత లేమిన్. 409

క. తప్పక కాన్పఁగ లేమిం, జెప్పెడు వారలును దద్విశేషము దప్పం
జెప్పఁగ ధర్మంబు తెరువు, దప్పు నది క్రియాపరులకు దైన్యము దెచ్చున్. 410

వ. కావున ధర్మంబు సూక్ష్మప్రకారంబు. 411

క. శ్రుతముఁ బరిత్యాగముఁ గల, మతిమంతుల నడుగు లోభమదమోహసమా
వృతబుద్ధులు గానిసమంచితచరితులవలనఁ దెలియు శీలనిరూఢా. 412

క. కామార్థంబులు మోహోద్దామతకృత్యంబు లని యెఱంగని ధర్మ
స్తోమమునఁ దగులు జనముల చే మేలుగ నెఱిఁగి కొనుము సిద్ధవివేకా. 413

తే. అనఘ యంచితస్వాధ్యాయమునను యజ్ఞ
మున సమాచారమున నిష్ఠ వోనుఁగుపడక
యుండు నెవ్వారలకు వార లోపి నడపు
నదియు కనుము ధర్మము సూక్ష్మపదవి గాఁగ. 414

క. అన విని యుధిష్ఠిరుఁడు నా, మన ముప్పుడు మీరు సెప్పుమాటల సందే
హనిరూఢ మయ్యె ధర్మము, గని కొన నలయుటకు బహుముఖత్వముకల్మిన్.

క. పారంబు లేనిధర్మాచారంబున మునుఁగు మాదృశక్షుద్రులకుం
దీరం బిట్టిది యని తెలి, పార భవాదృశుల తగుదు రర్మిలిఁ జెప్పన్. 416

తే. ఆగమోక్తవిధంబుఁ బ్రత్యక్షమును సమాచరణముఁ బృథగ్విధవ్యాకులములు
ధర్మసూక్ష్మత యిమ్మాటఁ దథ్య మిట్టిదనఁగ రాని యట్లున్నది యనఘచరిత,

వ. అనిన నాపగేయుండు గాంతేయాగ్రజుతో నిట్లనియె. 419

క. ఇవి మూఁడు దెఱంగులు ధర్మపుసూక్ష్మత నిశ్చయింప ముఖ్యపదంబుల్
దివిరికొని యివియ చూచుట, యవనీశ్వర పూర్వమునులయందుఁ గలుగుటన్.

క. అనుమానింపకు మంధుండును నిశ్శంకాత్ముఁడును జడుండును బోలెన్
జననాథ యేను బల్కెద, విని దృఢముగ నూఁదు మింక వేయును నేలా. 420

క. విమలాత్మ యహింసయు దానము సత్యముఁ గ్రోధవర్జనంబును విను ము
త్తమధర్మరాశి యిది ధర్మమునపరమసీమ దీని మరుపుము మదికిన్. 421

తే. బ్రాహ్మణారాధనమునఁదత్పరుఁడవగుము, దక్కు మొండువిచారముల్ ధర్మపుత్త్ర
యనిన మానస మానంద మంద నాతఁ, డతని కతిభక్తి వందనం బాచరించి.

వ. ఎవ్వరు ధర్మంబునెడ ననూయ సేయుదు రెవ్వరు దాని నుపాసింతు రెఱింగింపు
వారివారి పొందుగతులును విన వలతుం జెప్పు మనిన నప్పౌరవోత్తమునకు న
ప్పురుషసత్తముం డిట్లనియె. 423

సీ. వినుము రజస్తమో విశ్రుతులఁ దగిలిన, మానసంబులు గలమానవులకుఁ
గలుగు ధర్మద్వేషకలనంబు వారలు, నరకవాసార్హులు ధరణినాథ
సత్త్వపరాత్ములు సతతంబు ధర్మము,పాసింతు రూర్ధ్వలోకాధివాస
మునకు వా రుత్తలు మునుమును పుట్టిన, సుతుఁడు ధర్మము పద్మజునకు దాని

తే. పాకసంపద సుమతు లుపార్జితగ ను,పాసనముసేయుదురు తియ్యపంటిపరువ
మాదరించి తదుపచార మాచరించు, వెరవు గలయట్టి జనములవిధము దోఁప.

వ. అనినం గాంతేయాగ్రజుండు శాంతనవుతోడ సాధులు నసాధులు ననవెట్టివారు
చెప్పు మనుటయు నమ్మహాత్ముం డిట్లనియె. 425

భీష్ముండు ధర్మజునకు సాధ్వసాధుజనుల నిరూపించి చెప్పుట.

సీ. తమయంత నెఱుఁగరు ధర్మంబు సదుపదే,శమునను గాన రసాధుజనులు
ధర్మబోధం బివ్విధంబులు రెంటను, గలిగెడువారు సాధులు తదీయ
చరితంబు విను విడువరు మలమూత్రంబు, లర్హంబు గానిచో నధిప యతిథి
భోజనశిష్టాన్నభోజులు దెరు విచ్చి, తగినవారలకుఁ బ్రదక్షిణముగ

తే. నరుగుదురు నడపుదురు సత్కార్జవములు
శరణు సొచ్చినఁ గాతురు సురతగుష్టి
పరులు నిజదారతృప్తులు గురువినీతు
లమలహృదయులు సంతోష మారెఁ గలరు. 426

వ. అని వెండియు 427

తే. సాధు లింద్రియవిభ్రాంతి సంహరింతు
రఘము దెలిసి ప్రాయశ్చిత్త మాచరింతు
రప్రకాశంబు గా ధర్మ మాచరింతు

రఖిలభూతదయాళుత్వ మారఁ గలరు. 428

వ. అనిన విని యజాతశత్రుం డపు శంతనుపుత్త్రుతో నప్రయత్నులకు నర్థంబు సిద్ధిం చుట గలుగు ధర్మపరులును నీతివిదులును నైనబలవంతులు బహుమార్గంబు లగు సదుపాయంబుల నర్థంబు లాకాంక్షింప సిద్ధింప కుండెడుఁ గొందఱకు సిద్ధిం చియు నవి భోగంబుల కుపయోగ్యంబులుగా కుండు శిశులు పెద్దలేకయుం గొన్ని చిత్తంబులందు విద్య లలవడ శిక్షితు లయ్యును నిర్విద్యు లగుటయునుం గలుగు దెవుళ్ల నోసియుం బోట్లం బడియును గొందఱు సావరు పూరిపుడుక దాఁకి బలాధికులు సచ్చుట చూచెద మిట్లు గాఁ గతం బేమి యెఱిఁగింపవే యనుటయు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 429

⟶ శుభాశుభంబులు పూర్వజన్మకృతపుణ్యపాపంబులచేఁ గల్గు నని చెప్పుట. ⟵

క. మొలవం బెట్టని యట్టిది, మొలచునె తొలుమేని దానముల నానార్థం
బులు సిద్ధించుఁ బ్రయత్నం,బులు లేకయు నింత నిజము భూపవరేణ్యా. 430

తే. అలఘుతపములు దొలుమేనఁ గలిగెనేని
వెదకికొని వచ్చు నన్నరు విపులభోగ
ములు పురాకృతవృద్ధసేవల ఫలించు
బుద్ధికలిమియు విద్యలఁ బొలుచుటయును. 431

క. తొలుమేన నహింసారుచి, గలిగిన దీర్ఘాయు వొందుఁ గారణభూతం
బులు భూవర యివి యాగుణ,ములు లేమియు కీడులకును మూలం బరయన్.

వ. కావున. 433

తే. వినుము దానంబుఁ దపమును వృద్ధసేవ
నము నహింసయు నియతకృత్యములు సర్వ
జనుల కిమ్మహాగుణములు మనమునందు
దృఢముగా నిల్పి నడపుము ధీరవర్య. 434

వ. అని యుపదేశించి యాపగానందనుండు వెండియుఁ బాండవాగ్రజున కి ట్లనియె.

సీ. ఎప్పుడు ధర్మంబు నెడ నాదరము గల,వానికిఁ గాలంబు దాన యిచ్చు
ధర్మతత్త్వప్రబోధముఁ బరిస్ఫుటముగాఁ, గావున సుస్థిరభావశుద్ధి
సహితతపశ్శ్రుతస్నానదానజపంబు,లను దేవతాపూజలను నమోఘ
కాలుఁ డై వర్తింపఁ గా ధర్మయోగంబు, సమకూరు ధర్మంబు సాధనత్వ

తే. మొంది చేయించికొని చెప్పుఁ బొందు నిర్మ
లాత్మకుండు సంసారపారాత్మకంబు
సత్య మజరామరము బోధ నిత్య మచ్యు
తము పరానంద మగునప్పదంబు నసఘు. 436

వ. అని నిర్దేశించి మఱియును. 437

తే. కనువెలుంగు వేదవ్యాసమునివరుండు
నధిప కృష్ణుండు నీకుఁ బరాయణంబు
చింత దిగఁ ద్రావి పాలింపు శాంతవృత్తిఁ
బ్రజల సర్వంబునందును విజయి వగుము. 438

క. అని యిట్లుపదేశించిన, యనిమిషతటినీతనూజునతులవచనముల్
విని మోముల రగఁ బులకలు, దనువున జాదుకొన నొప్పె ధర్మజుఁ డధిపా. 439

సీ. అపుడు వీక్షించి సత్యవతీసుతుండు శం,తనునందనునితోడ ధర్మజుండు
దెలివొందె భవదుపదేశామృతంబున, ననుజులుఁ గృష్ణుండు నాప్తసకల
రాజన్యులును ధృతరాష్ట్రుండుఁ దానును, దగ ని న్నుపాసించి దయకుఁ బాత్ర
మయ్యె వీడ్కోలుపు మి య్యనఘునిఁ దతితోడఁ, గ్రమ్మఱ నితఁడు నీకడకు వచ్చు
ఆ. వాఁడు గాక యనిన వాత్సల్యమున నార్ద్ర, మైనచూడ్కి నమ్మహాత్ముఁ డతనిఁ
జూచి పురికిఁ జనుము శుభపరంపరలకు, భాజనంబ వగుము రాజముఖ్య. 440

భీష్ముఁడు ధర్మజు నూఱడించి కరిపురంబునకుఁ బంపుట.

వ. అని యనుజ్ఞ సేసి వెండియు. 441

సీ. నీబుద్ధి ధర్మైక నిష్ఠ గావుతమ స,మగ్రదక్షిణబహుయజ్ఞములు య
థాతిచందమున శ్రద్ధాన్వితంబుగఁ జేయు, రాజధర్మంబునఁ బ్రకృతిరంజ
నము నాచరింపు చుట్టములును జెలులును, బండితవృత్తంబుఁ బక్షికులము
లె ట్లట్ల ని న్నాశ్రయించి సుఖించువా, రర్కునియుత్తరాయణము వచ్చు
తే. టరసికొని యుండి నాకడ కరుగుదెమ్ము
పొమ్ము తల్లియుఁ దమ్ములు భూవరుండు
నీవు సుఖుల రై యుండుఁడు నృపవరేణ్య
యనుడు నానంద మొంది ధర్మాత్మజుండు. 442

వ. అట్ల చేయువాఁడ నని సవినయంబుగాఁ బలికి దేవవ్రతునకు దండప్రణామం
బాచరించి యిట్లు వీడ్కొని. 443

క. మును లనుపఁగఁ గృష్ణాదులుఁ, జను దేరఁగఁ దోడఁ బురికిఁ జని యెం ముదితు లై
జను లెదుర్కొనఁగఁ బుణ్యాం,గనలును విప్రులును వచ్చి కని దీవనతోన్. 444

క. సేనలు సల్లఁగ మహిమో,ద్భాసితుఁ డై యిట్లు వోయి ధర్మజుఁడు నిజా
వాసంబు సొచ్చి గాంధా,రీసంభావన మొనర్చి ప్రియము దలిర్పన్. 445

ఆ. తల్లి కెఱఁగి ముదము ద్రౌపది కొనరించి, సకలపౌరజనుల జానపదుల
జెలిమి యొలయ వీడుకొలిపి భూసురులకు, దానవిధుల సమ్మదం బొనర్చి. 446

వ. విపతు లై ననతులకు సమగ్రధనంబు లొసంగి ధృతరాష్ట్రునిం బ్రభూతపూజా
కర్షణంబునం బరితుష్టునిం జేసి. 447

తే. తమ్ములును గృష్ణుఁడును బ్రమోదమునఁ దేల
సమ్మహీశ్వరుఁ డపుడు రాజ్యాభిషేక

మంగళము నొందినట్లు నెమ్మదిఁ దలంచి
గట్టి యైనయూఱట పెంపుఁ గాంచి పొలిచె. 448

వ. అట్లు శోభిల్లి వారల నుచితప్రకారసమాచరణంబులకుం జన నియోగించి య
భ్యంతరమందిరంబున కరిగె న ట్లజాతశత్రుండు [1]సమ్యగంగీకృతసామ్రాజ్యుం
డయి జనసంపూజ్యం బగుచరితంబున సంప్రవర్తిల్లుచుండఁ బంచాశద్వాసరా
నంతరంబ వాసరపతి యుత్తరాయణగతుం డగుటయు. 449

ధర్మజుండు కృష్ణాదులం దోడ్కొని భీష్మునియొద్దకుం బోవుట.

సీ. అక్రూరవేశ్వరుం డప్పుడు గదలి గాంధారిని ధృతరాష్ట్రధరణివిభుని
గొంతిని మున్నిడుకొని కృష్ణుఁ దమ్ముని, దనతమ్ములను విదురుని యుయుత్సు
సంజయులను గృపాచార్యధౌమ్యుల మంత్రకోవిదు లగుయాజకులను దోడఁ
గొని వస్త్రచందనాగురుపుష్పఫలఘృత, కుండముల్ వట్టించుకొని యనేక
తే. రత్నములుఁ గాంచనంబుఁ దోరాఁగ నగ్ని
యంచితంబుగఁ దా సంఘటించి యోగ్య
జనసమానీతముగఁ జేసి సకలపరిజ
నంబుఁ గొల్వ మహావిభవంబు మెఱయ. 450

వ. చని భీష్ముని వీరశయనస్థానంబున కనతిదూరంబునం దేరు డిగ్గినం గృష్ణాదులును
రథావతరణంబులు సేసిరి తానును వారును బారాశర్య నారద దేవలప్రభృతి
పరమసంయమిసముపాస్యమానుం డగు నమ్మానసీయుం జేర నరిగి మునిజనంబు
లకు వినతుం డయి తదభినందితుం డగుచు నాధర్మనందనుం డయ్యమరనదీ
నందనునకు నభివందనం బాచరించి సమీచీనధ్యానతత్పరుం డైన యద్దేవవ్రతు
నుద్దేశించి. 451

తే. అనఘ వచ్చితి ధర్మనందనుఁడఁ బ్రణతి, యాచరించెద నాపలు కవధరింప
నవసరం బేని విను సమయంబు వార్చి, యగ్ని మొదలుగఁ దేఁ దగునట్టివాని.

సీ. తెచ్చితి ఋత్విజుల్ వచ్చిరి వారియు నీ, తనయుఁడు ధృతరాష్ట్రుఁడును సమస్త
బంధులుఁ గలమహీపతులు విప్రులుఁ బౌరజనులు నేతెంచిరి సదయహృదయ
వీరిఁ జూడుము కను విచ్చి నావుడు నమ్మహాత్ముఁ డందఱఁ జూచి యానృపాలు
కేలు దెమల్చుచు మేలు సేసితి దైవయోగంబు గాదె నీ వొదవు టరయ
ఆ. మనుజనాథ [2]మాఘమాసంబు శుక్లపక్షంబు నామనమున సంప్రమోద
మావహిల్లఁ జేసె నని యభినందించి, యతని కధికహర్ష మావహించె. 453

వ. తదనంతరంబ ధృతరాష్ట్రునితో ని ట్లనియె. 454

తే. వేదశాస్త్రపరిజ్ఞానవృద్ధసేవ, నములు గలిగి యశేషధర్మములు నెఱిఁగి
వ్యాసమునిపతి దేవరహస్య మర్థిఁ, జెప్ప విని నిష్కళంకత నొప్పితనఘ. 455

1 సమ్యగ్భంగీకృత 2 పుణ్యమాసంబు.

క. కావున భవితవ్యములకు, నీ వడలఁగ వలదు పాండునృపపుత్త్రులు స
ద్భావమునఁ జూడ నేర్చిన, భూవర తగ నీవు గన్నపుత్త్రులు గారే. 456

క. వీరిం బరిపాలింపుము, వీరలశుశ్రూషఁ జిత్తవృత్తి ముదమునం
గూరఁగ ధర్మసుతునిపైఁ, గారుణ్యము గలిగి పనులు గలుపుము నెమ్మిన్. 457

తే. ఏ నెఱుంగుదు నితఁడు నీయెడఁ బ్రియంబు
భక్తియును గల్గి యక్రూరభావుఁ డగుట
నీవు వత్సలత్వమున నీనృపతిఁ బంచి
పనులు గొనుము కౌరవకులభారధుర్య. 458

క. విను నీతనయులు దుర్యోధనాదు లవినీతిపరు లధర్మజ్ఞులు క్రో
ధను లతిలుబ్ధులు వారల, మనమున నిడి వగవ వలదు మనుజాధీశా. 459

వ. అని పలికి కృష్ణు నాలోకించి. 460

భీష్ముఁడు శరీరంబు విడుచుటకు శ్రీకృష్ణు ననుజ్ఞ గొనుట.

తే. దేవదేవ జీవాత్మక దేవవంద్య, శంఖచక్రగదాపద్మచారుహస్త
వాసుదేవ త్రివిక్రమ వరద పరమపురుష ప్రణతి యొనర్చెదఁ గరుణఁ జూడు.

వ. అనుచు నమస్కరించి. 462

ఆ. బలము నీవ నాకు భక్తుండ నీయెడ, నాలు బిడ్డ లేనియట్టివాఁడఁ
గావు నన్ను నధికకారుణ్యమున నిమ్మ, నుజ్ఞఁ గమలదళమనోజ్ఞనయన. 463

వ. అని వెండియు. 464

సీ. మాధవ పాండుకుమారవర్గమునకు, గతి నీవ రక్షింపు కరుణ మెఱయ
దుర్బుద్ధి యైనయాదుర్యోధనునితోడఁ, గృష్ణుఁ డెక్కడనుండు గెలుపు గలుగు
నక్కడ కంటినేఁ బెక్కుమాఱులు నట్లు, సెప్పఁగా నాపంపు సేయ కతఁడు
దమవారి నెల్లను సమయించి తానును, సమసె నిన్నెఱుఁగుదు నమితమహిమ

తే. నరుఁడు నారాయణుఁడు నను పరమమునులు
జగము రక్షించుటకుఁ గేలి జన్మ మొంది
సంచరించెద రని పరాశరసుతుండు
నారదుండును జెప్పిరి నాకుఁ దొల్లి. 465

వ. అనిన విని వాసుదేవుండు దేవవ్రతువదనం బత్యాదరంబున నాలోకించి. 466

ఆ. కీ డొకప్డు లేదు కృతపుణ్యుఁడవు తండ్రి, వలనిభక్తి పెంపు గలవు దానఁ
గాదె బంటుఁబోలె గాంగేయ మృత్యువు, నీవశమున నిలిచె నిర్భరముగ. 467

భీష్ముఁడు శరీరంబు విడిచి నాకలోకగతుం డగుట.

వ. నీకు నే ననుజ్ఞ యిచ్చితి వసువులం బొందు మనినం బరమానందంబునం బొంది
పాండునందనులను ధృతరాష్ట్రునిం దక్కటివారలనుం గనుంగొని మీచేత

ననుజ్ఞాతుండన కదా యని పలికి యందఱం గౌఁగిలించుకొని యానృశంస్యంబు
ను సత్యంబును నిత్యంబులుగాఁ బాటించి బ్రదుకుం డని చెప్పి తాను దొల్లిరా
జుల గెల్చి తెచ్చినధనంబులు విప్రజనంబుల కిచ్చి ధర్మతనయుం జూచి యెల్లబ్రా
హ్మణులునుం బూజనీయులు ఋత్విజులు నాచార్యులు వృద్ధులు విశేషించిపూజింప
వలయువా రని నిర్దేశించి యూరకుండి ధారణానుక్రమంబున సమాహితాత్ముం
డయి వాయువుల సన్నిరుద్ధంబు సేసిన నవి యూర్ధ్వగతిం గైకొనియె నమ్మహాత్ముం
డవయవంబులం బ్రాణంబులు వాపికొనుచు వచ్చునయ్యె న్యచోట్లు శల్యరహితంబు
లగు చుండె నట్లగుటం గాంచి కృష్ణాదు లగునఖిలజనంబులు నాశ్చర్యభరితాం
తఃకరణు లగుచుఁ గీర్తించి రాసంయమచతురునిచే సర్వాయతన సన్నిరుద్ధం బై
యాత్మ మూర్ధంబు భేదించి మహోల్కాకారంబున నాకసంబున కెగసి కొంతద
వ్వరిగి యంత నంతర్హితం బయ్యె నప్పుడు పుష్పవృష్టి గురిసె దేవదుందుభులు
మొరసె నంబరంబున సిద్ధులుఁ సాధ్యులుం బొగడుచుం బ్రమోదంబు నొంది రిట్లు
దేవవ్రతుండు దివంబునకుం జనుటయు. 468

—⇒ పరలోకగతుం డైనభీష్మునకు నగ్ని సంస్కారంబు సేయుట. ⇐—

సీ. ధర్మపుత్త్రుండును దమ్ములు విదురయు,యుత్సులు నగుసుకాష్ఠోత్కరంబుఁ
జందనదారుసంచయమును గొని సమ,స్థలి సమంచితచితి యలఘుభంగి
విరచించి రయ్యుధిష్ఠిరుఁడును ధృతరాష్ట్రుఁ,డును నమ్మహన్నదీతనయుపుణ్య
గాత్రంబు సుస్నానకలితంబు విహితాను, లేపంబుఁ బుష్పదామోపశోభి
తే. తంబు నుత్తమక్షౌమావృతంబు నుజ్జ్వ,లాభరణభూషితంబుఁ గా నధికభక్తిఁ
జేసి రప్పుడు సామంబు సెలఁగ హోమ,మాచరించిరి యాజకు లగ్ని యలర. 469

క. కనకములు మణులు భూసుర, జనసంఘంబున కజాతశత్రుఁడు శ్రద్ధా
వినయప్రీతియుతంబుగ, ననేకములు వేడ్కఁ నొసఁగె ననహిత మతియై. 470

వ. తదనంతరంబ. 471

క. తలదిక్కుఁ గవలుఁ బాదం,బులదెస ధృతరాష్ట్రపాండుభూపాగ్రతనూ
జులుఁ బట్టి యధికవిభవో,జ్జ్వల మగుపాడెపయి నిడిరి శవరత్నంబున్. 472

వ. అమ్మెయి నన్నలుఁవురును వహించిరి భీమసేనార్జునులు ధవళచామరంబు లిడిరి
యుయుత్సుం డుత్తమచ్ఛత్త్రంబు వట్టె వృద్ధ లగు కౌరవస్త్రీ లాలవట్టంబులు వట్టిరి
ధౌమ్యుండు క్రియాకలాపంబు నడపె నట్లు సొద సేర్చి దేవవ్రతునిదేహంబు
శ్రౌతాగ్ని కాహుతి సేసి బహుకుండంబులెత్తి ఘృతంబు ప్రయోగించి ప్రజ్వ
లింపఁ జేసి రివ్విధంబునం బితృమేధంబు విభవసమహితంబును విధివిహితంబునుం
గా ననుష్ఠించి యక్కౌరవు లపసవ్యంబుగాఁ దిరిగి కృష్ణద్వైపాయన నారద
దేవలప్రభృతు లనుగమింప భాగీరథికిం జని సర్వభరతభార్యాసమేతంబుగా
నగ్గాంగేయునకుఁ దిలోదకప్రదానంబు లాచరించి రట్టి సమయంబున. 473

పుత్రశోకాతురయైన గంగాదేవి కృష్ణాదులం గనుంగొని దుఃఖించుట.

సీ. ఉదకంబులందుండి యుత్థితయై శోక,విహ్వలత్వంబున వికలగమన
యగుచు నెమ్మోముపై నశ్రులు గ్రమ్మంగఁ, జనుదెంచి కౌరవసమితియెదుర
నిలిచి భాగీరథి యలఘుండు దనకొడు, కిలఁ బరికింపంగా నెట్టిభంగి
వాఁ డయ్యెఁ జరితంబు పోఁడిమి మీ రెల్ల, నెఱుఁగుదు రైనను నేను గొంత
తే. సెప్ప వినుఁడు దృఢవ్రతశీలుఁ డమల,బుద్ధి రాజన్యవృత్తాఢ్యుఁడు భూరికృపుఁడు
గార్యసంవేది పితృభక్తిధుర్యుఁ డార్య, సమ్మతుండు విద్యాపరిశ్రమఘనుండు.

తే. కాశిరాజకన్యలకుఁ గాఁ బెనంగి, [1]వానిచే గాసి యైరి భూవరులు పలువు
రంబకై పూని వానిమహాబలంబు, జామదగ్న్యుండుఁ దెరలుపఁజాల కరిగె. 475

వ. అని విలాపంబు సేసి వెండియు. 476

తే. అంతవాఁడు శిఖండిచే నట్టు లగుట
గనియుఁ బెక్కులు పఱియలు గాక యునికి
కతనఁ జేసి వజ్రమయుంబు గాఁగ నోపు
నని తలంచెద నాడెంద మన్నలార. 477

వ. అని పగచిన గంగాదేవికి దేవకీనందనుం డి ట్లనియె. 478

పుత్రమరణదుఃఖిత యగు గంగను కృష్ణద్వైపాయనుం డూఱడించుట

తే. నీవు శోకంబు దక్కుము నీసుతుండు, పరమగతి నొందె శాపసంప్రాప్తిఁ జేసి
వసువు మర్త్యుఁడై వర్తించె నసదృశప్ర,భావుఁ డాతఁడు పగ పేల దేవి నీకు.

చ. అతని శిఖండి యేల యమరాధిపుఁడున్ సమయింపఁ జాలునే
యతఁడు నిజేచ్ఛఁ జేసి నరునంచితదివ్యశరంబు లంగసం
గతములు సేసి పాన్పుగ సుఖస్థితి మృత్యువు మాన్చి యుండి కీ
ర్త్యతిశయ మొంది తా వలచి నప్పుడు వోయె విషాద మేటికిన్. 480

వ. అని యూఱడిల్లం బలికెఁ గృష్ణద్వైపాయనమునివరుండును బరమాదరణీయతత్ప
రవచనంబుల నజ్జాహ్నవీదేవికి నానందం బాపాదించెఁ దదనంతరంబ యాత్మీయ
సలిలసాంగత్యంబు నొందు నమ్మందాకినిచేతం గృష్ణాదులు నందఱుజనపతులును
ననుజ్ఞాతులు నాశీర్వాదప్రీతులు నై మునులునుం దోడ నడవనది వెడలి రని యిట్లు
భీష్మునివృత్తాంతంబు వైశంపాయనుండు జనమేజయునకు జెప్పిన నప్పుడమితేఁ
డి త్తెఱంగున నత్తాతకు వలయువిధానం బాచరించి చరితార్థుం డైన యప్పార్థివ
ముఖ్యుండు మఱియెట్టిచందంబునం బ్రవర్తించె మునీంద్రా యెఱింగింపవే యని
యడుగుటయు. 481

చ. సకరుణదివ్యచిత్త పరిశాంతమహత్త్వవిధానవిత్త ని

---

1 యతిచే గాసి యైరి భూపతులు పలువు.

ర్వాకృతివిలాసహృద్యశ్రుతివిస్తరవిస్ఫురణైకవేద్య పా
వకబహుభవ్యనామ పరివర్ధనసంతుష్టియదూరధామ వి
శ్వకలితతోషణా సుభగసాత్యవతేయవచోవిభూషణా. 482

క. [1]సత్సేవ్యచరణ శమవ, ద్వాత్సల్యాభరణ ధర్మతత్త్వోద్ధరణా
హృత్సంగతభక్తికదురి,తోత్సారణధుర్యదృఙ్మయూఖవిసరణా. 483

మాలిని. స్మయవిరహితపూజ్యా మంత్రగీతాధిరాజ్యా
నయనహిమగుసూర్యా నైష్ఠికక్షేమధుర్యా
దయితభువనరక్షా [2]దాంతిసంపద్యతాక్షా
నియమనికటవర్తీ నిష్కళానందమూర్తీ. 484

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాజనవిరాజ
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యానుశాసనికపర్వంబు
నందు సర్వంబును బంచమాశ్వాసము. 485

శ్రీ మ దాం ధ్ర మ హా భా ర త ము న ం ద లి

యానుశాసనికపర్వము సమాప్తము.

---

1 సత్సేవ్యాచరణ సము, ద్వాత్సల్యా. 2 దాంతిసువిత్సుదక్షా ; దాంతిసంపత్సుదక్షా ; దాంతిసిధ్యత్పవిమోక్షా.

శ్రీరస్తు.

శ్రీగణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, ప్రథమాశ్వాసము.

నామకపార్వత్యభి
ధానకమాధుర్యధుర్యతత్త్వశ్లేషా
పానీతనిరంతరసాం
ద్రానందప్లావితాత్మ హరిహరనాథా. 1

శోకమగ్నుం డగుధర్మజుని గృష్ణాదులు ప్రబోధించుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లమరనదీనందనున కుదక కర్మం బాచరించి ధర్మనందనుండు ధృతరాష్ట్రపురస్సరంబుగ భాగీరథి యుత్తరించి తత్తీరదేశంబున. 2

ఉ. ఉమ్మలికంబునం బొగులునుల్లముతోఁ బొరి లోచనంబులం
గ్రమ్మఁగ నశ్రువారి ధృతిగారవ మేద మహోగ్రబాణపా
తమ్మున మ్రొగ్గనేనుఁగువిధమ్మున నేలకు వ్రాలఁ బట్టె వే
గమ్మ వృకోదరుండు మురఘస్మరుపంపున నమ్మహీశ్వరున్. 3

ఆ. పట్టి యతఁడు దనదు పైచీర యాస్తరణంబు సేసి భూస్థలంబునందుఁ
బెట్టె మానసములు పెద్దయు నలఁదురి, యర్జునాదిసోదరాలి వొదివె. 4

వ. కృష్ణుం డుచితవచనంబుల నాభూపాలుం బ్రబోధించె నప్పుడు ధృతరాష్ట్రుండు గదిసి కూర్చుండి యక్కురుపతితోడ. 5

సీ. క్షత్త్రధర్మంబునఁ గైకొంటి మేదిని, యుమ్మలికింపక తెమ్ము వత్స
యనుజవర్గము నీవు ననుభవింపుము శోక,కాలంబు గా దిది యేల వగవ
నని పల్కి విదురహితాలాపములు దన, వినకుండుటయు సుయోధనుసకీడు
నద్దుష్టబుద్ధిఁ దా ననుసరింపఁగ ధర్మ, మెడలినకతమున నింత పుట్టె
ఆ. ననియుఁ దెలియ నాఁడె తనకుగాంధారికి,వగలు మిగులఁబొగుల వలయుటయును
నుగ్గడించి మమ్ము నొంటికగ్గులఁ గనుం,గొనుము వంత దీర్పు మనియె నధిప. 6

వ. అనిన విని యూర కున్నం గని శౌరి య క్కౌరవపతితో బంధువులు శోకంబు నొందిన మృతకోటికిం బరితాపంబు వాటిల్లు నట్లుం గాక భవదీయజ్ఞాతులు సమరంబున ననివర్తు లై యూర్ధ్వలోకవర్తు లైరి వారికి శోకింపం బని యేమి శోకించిన వారలు మగిడి వత్తురే యని పలికి వెండియు. 7

క. విన వలయు వాని నెల్లను, జననాయక వింటి వీవు శాంతనవునిచే
వనట యుడుగు మింక దుర్మతి,యును బోలెను వగచుచుండు టుచితమె నీకున్. 8

వ. వ్యాసనారదాదులును నిన్ను బోధించిరి వారివాక్యంబు లూహింపుము. 9

చ. అతులితదక్షిణాన్వితమహాధ్వరకర్తవు గమ్ము దేవతా
పితృనివహంబులం గరము ప్రీతియు భక్తియు నుల్లసిల్ల న
ర్చితములు సేయు ముర్విఁ బ్రజఁ జేకొని రక్ష ఘటింపు బంధుసు
స్థితు లొనరింపు మెప్డు నతిథివ్రజపూజ లొనర్పు భూవరా. 10

వ. అనిన విని ధర్మనందనుండు సాత్యవతేయు మొగంబు గనుంగొని దేవా భవదీయ దయాప్రేమంబులు నాపై నెప్పుడు నత్యంతగాఢంబు లై యుండు నన్నుఁ బెక్కు భంగుల రక్షించితి రిట మీఁద వనంబున కరుగ ననుజ్ఞ యిచ్చుట నాకుం బ్రియం బగుగని య ట్లయినం బితామహకర్ణులం జంపించినక్రూరకర్మునకు శాంతి యెట్లు గలుగు నమ్మహాకల్మషం బేమిటం బాయు నయ్యనుష్ఠానంబు విధియింపుం డని పలుకుటయు నాధర్మధుర్యునకుఁ బారాశర్యుం డి ట్లనియె. 11

సీ. నిష్ఠించి యిబ్భంగి నీ కేము సెప్పిన, వాక్యంబు లెల్లను వఱదఁ గలసి
పోయెనే నీ దగు బుద్ధి యిం తొప్పదో, కాక మర్త్యుఁడు గాఁడు కర్త యీశ్వ
రునినియోగమున మేలును గీడు నొనరించుఁ, గాన నీమదిఁ బాపకర్మశంక
గలిగెనేనియును యాగముల దానంబుల, నది వాపికొన రాదె యశ్వమేధ

తే. మధికదక్షిణాన్వితముగ ననఘ చేయు
మంతతో భవదీయచిత్తానుతాప
మంతయును బాయు రఘురాము నట్లఁ బూరు
భరతులును బోలె దానతత్పరుఁడ వగుము. 12

చ. అన విని యమ్మునీశ్వరున కానృపుఁ డి ట్లను నశ్వమేధయా
గనిరతి భూమిపాలు గతకల్మషుఁ జేయఁగఁ జాలు నాఁగ ము
న్నును వెడ వింటి సజ్జనమనోజ్ఞవచోమహనీయ నీవు సె
ప్పినపలు కూఁడ యాక్రతువు ప్రీతి నొనర్చెద నెల్లభంగులన్. 13

వ. అని పలికి మునీంద్రా యొక్క విన్నపం బవధానంబుతో నవధరింపు మశ్వమేధం బధికదక్షిణాన్వితంబు గావలయు ననుట దెల్లంబుగా మీరు నాన తిచ్చితిరి నా కర్థంబు లేదు కయ్యంబున మృతు లయిననరపతుల సుతులు శిశువులును

శోకాక్రాంతులునుం గావున వారలవలన ధనాహరణం బత్యంతాకరణీయంబును దుర్లభంబునునై నది దొల్లి దుర్యోధనుండు మాతోడియీసునం జేసి పెక్కండ్రు రాజులను ముక్కడిమూఁకలనుం గూడఁ బెట్టి ధనంబు వ్యయవెట్టి భూమియు బండారంబునుం బాడుచేసె నివ్విధంబున నిర్ధనత్వంబు వాటిల్లె ధనార్జనంబునకు నొండొకవెరవు దొరకొన దిట్టిది కర్తవ్యం బని యెఱుంగకున్నవాఁడ మంత్రులరై నాకుఁ గార్యం బెఱింగింప వలయునని ప్రార్థించిన నమ్మహాత్ముం డమ్మహీపతిం బరమాదరంబున నాలోకించి కొండొక విచారించి. 14

సీ. అనఘ మరుత్తుండు యజ్ఞంబు సేసి మ,హాధనరాసుల నవనిసురుల
కిచ్చె వా రవి గడు నెక్కుడై యుండుటఁ, ద్రవ్వితంశంబులు దమగృహముల
నిడికొని పెఱధన మెల్లను నిధియుఁ గా, ని హైమనెలవున నిడుచు నుండి
యందఱు నేకవాక్యత దీని నెవ్వరు, గనినను నిది వారిధనమ యనిరి
ఆ. మానవేంద్ర యమ్మహానిధానము దెచ్చి, వలసినట్లు నీవు వ్యయము సేయు
మనిన ధర్మతనయుఁ డతఁ డెట్లుపార్జించె, నంత కాంచనము మహాత్మ చెపుమ.
క. అనుటయు నాసత్యవతీ, తనయుండు మరుత్తుపుణ్యతరచరితంబుల్
వినఁ గోరుట మే లెంతయు, వినిపించెద నీను లలర వినుము నరేంద్రా. 16

వ. అని పలికి యిట్లనియెఁ గృతయుగంబున దండనీతిప్రవర్తకుం డగుమనువునకుఁ [1] ప్రజాని యనుతనయుం డుదయించె నతనికి క్షుతుం డుద్భవించె నాతనికి నిక్ష్వాకుండు ప్రభవించె నాభూపతికి నూర్వురు సుతు లుదయించి రం దగ్రజుం డగువింశునకు వివింశుం డుదయించె నప్పుడమితేనికిం బదియేవురు గొడుకులు పుట్టిరి వారిలోనం బెద్దవాఁ డగుఖనీనేత్రుం డధికబలశౌర్యుండును నకార్యపరుండును నై సోదరులం గలిపికొని నడవక పదునలువురం జెఱచి సామ్రాజ్యంబుఁ గైకొని యుండి. 17

సీ. మంత్రి విద్వేషంబు మాన్యపరాభవం,బును ప్రజాపీడనంబులును గలిగి
మొక్కలీఁ డగుటయు మ్రుచ్చిలి మంత్రు లా,తనిఁ బాపి యతనినందనుని రాజ్య
మునకుఁ బట్టముగట్టికొని రక్కుమారుండు, దమయయ్యచేటు చిత్తమునఁ దలఁచి
సచివప్రభృతు లగుసర్వజనంబుల, యాత్మల ననురాగ మావహిల్ల
తే. సత్యమును బాడియును నొప్పు నిత్యధర్మ, పరత వర్తిల్లె నమ్మహీశ్వరుఁడు సతత
దానతత్పరుఁ డై కల ధనము లెల్ల, విప్రులకు నిచ్చి దారిద్ర్య వికలుఁ డయ్యె. 18
క. దానఁ గడు డస్సె నాతని, సేన యరాతు లది యెఱిఁగి చెచ్చెర బలసం
తానముతోడం బైకొని, యానరపతిఁ జెఱిచి గాతఁ డొప్పులుఁ దానున్. 19
క. [2] వనమునకు నేఁగె సంయము, జనములు నచ్చెరువు నొందుచందంబున న
జ్జనవిభుఁడు నియతి నట తప, మొనరించి మహాప్రభావ మొంది కడంకన్. 20

---

1 ప్రసంధి. 2 వ: మునకు నేఁగి ..చందంబున నుగ్రనియతి శోభిల్లం దప.

క. అమలమతిఁ గరముఁ బ్రోలుఁగ, సమరిచి మానితతపోమయాధికశక్తిఁ
ధమనక్రియ యొనరించిన, నమితగుణా చెప్పఁ జిట్ట లయ్యెను దానన్. 21

వ. ఆకర్ణింపుము. 22

క. భటతురగసామజరథో, ద్భటసేనాసముదయములు బహుళరుచిసము
త్కటకాంచనరాసులు న,చ్చటఁ బొడమెం జూడ నక్కజం బగుభంగిన్. 23

వ. ఇట్లు బలంబును ధనంబునుం గల్గుటయును. 21

క. ఆనరపతి రయమున రిపు,భూనాథులమీఁద నడచి పోరుల వారిన్
సేనాయుతముగఁ జంపియుఁ, గానలకుం దోలియును బ్రకాశత నొందెన్. 25

క. కరధూనునంబున నాతఁడు, కరంధముఁ డనంగఁ బరఁగి గౌరవమునవి
స్ఫురణము విభవము శౌర్యముఁ, గగుణయు ధైర్యంబు వెలయఁగా నిలయేలెన్.

తే. శమము దమమును సత్యశౌచములుఁ గలిగి,యజనశీలత నశ్వమేధాధ్వరంబు
లంగిరసుఁ డుపదర్శకుం డై నయింపఁ, జెక్కొనర్చెలోకములు సంప్రీతిఁబొగడ.

వేదవ్యాసమునీంద్రుండు ధర్మజునకు మరుత్తుని చరితంబు సెప్పుట.

క. అతనిమనుమఁడు మరుత్తుం, డతులయశుఁడు విష్ణుసదృశుఁ డనఁ దగు నాగా
యుతబలుఁడు ధర్మతత్త్వ, స్థితివిదుఁడు సమిద్ధబహుళతేజుం డధిపా. 28

ఉ. అమ్మనుజేశ్వరుండు విభవాతిశయంబు వెలుంగ నశ్వమే
ధ మ్మొనరించు చుండి వివిధస్ఫురితాలయముల్ ప్రదీప్తభాం
డమ్ములు సత్పదార్థము లిడం దగుతక్కును గల్గుసిద్ధపా
త్రమ్ము లసంఖ్యముల్ పసిఁడిఁ బ్రస్తుతి కెక్క ఘటించె భూవరా. 29

వ. అట్లు సమకట్టి యతండు. 30

చ. హిమగిరిసానుదేశమున నెక్కుడు వైభవ ముల్లసిల్ల య
జ్ఞము దగఁ జేసి భూమిసురసంఘము లెల్లను దృప్తిఁ బొంద హే
మ మొసఁగెఁ గుప్పఁగూరలు సమగ్రకుతూహలుఁ డై కనత్సువ
ర్ణమయగృహక్రియోపకరణప్రకరంబులు నిచ్చె భక్తితోన్. 31

వ. అని చెప్పి యిది మరుత్తునియాభిజాత్యంబును తదీయవిత్తవిశేషంబును నెఱిం
గించుట యవ్విత్తం బతనికి దొరకొనిన తెఱంగును నెఱింగించెదఁ దదంచితక్రతు
క్రియాప్రకారంబును జెప్పెద విను మట్లు కరంధముఁ డనం బరఁగి మనువంశ
దీపకుం డై పేర్చినయాభూపతి నిజతపఃప్రభావంబునను మహానుభావుం డగు
నంగిరసుండు దన కుపద్రష్ట యయి యనేకాశ్వమేధంబులు సేయించుటం జేసి
యావహిల్లినమాహాత్మ్యంబునను మహీపతు లెల్లఁ గొలువం బూజ్యసామ్రా
జ్యం బనుభవించి తనవలచినయప్పుడ తనువుతోడన యూర్ధ్వలోకంబునకుం
జనియె నమ్మనుజపతితనయుం డవిక్షిన్నామధేయుండు ధరాభారధౌరేయుం

డై యతనిన పోలి ప్రజలం బాలించె. 32

చ. అతనిసుతుండు సూవె మనుజాధిపసత్తమ యమ్మరుత్తుఁ డా
పతి దనతండ్రిపిమ్మటఁ గృపారతుఁ డార్యుఁడు దండనీతివి
శ్రుతమతి దానశీలుఁ డన రూఢికి నెక్కి తదీయరాజ్యసు
స్థితి వెలుఁ గొందె వాసవునిఁ జీరికిఁ జేకొనఁ డీసు పెంపునన్. 33

క. వాసవుఁడును నవ్విభు నెడ, నీసు గలిగి తన్ను మిగుల నీ నని తచ్చిం
తాసక్తుం డై మంత్రిని, వాసమునకుఁ జనియెఁ బూరువంశప్రవరా. 34

వ. చని యతనితోడ. 35

సీ. అనఘ మరుత్తుండు నిను వరింపఁ దలంచుఁ, దనయజ్ఞమున కుపద్రష్ట గాఁగ
నమరాధిపతి యగునట్టినాకును జేసి, యుపదర్శనం బింక నొక్కమర్త్య
నకుఁ జేఁత నీపెంపునకు హాని గాదె నన్,విడిచి యాతనియజ్ఞవిధులు నడపుఁ
డాతనిఁ దొఱఁగి సుదాస్తత మెఱయు పె, క్కాఁడంగ నేటికి ననుడు నతని

తే. పలుకులకు నవ్వి యాబృహస్పతి మహాత్మ, యెఱుఁగ నేనిన్ను నన్నునీవింత సెప్ప
నేల సర్వలోకముల కధీశుఁ డైన, నీగురుం డొరు నాసించునే మహేంద్ర. 36

వ. అని వెండియు. 37

ఆ. అగ్ని సల్ల నైన నబ్జమిత్రుఁడు మైల, పడ్డ నుర్వి వొరలఁ బడిన మేరు
నగము సంచలించినను బొంకు వొరయునే,నాదుపలుకు నెమ్మనమున నమ్ము. 38

క. అన విని ప్రమదంబునఁ దే,లినచిత్తముతోడ సమదలీలం జనియెం
దనమందిరంబునకు సుర, లనురాగముఁ బొంద నింద్రుఁ డమలచరిత్రా. 39

సీ. అది యంతయును విని యమ్మరుత్తుఁడు త్రిద,శాచార్యకడ కేఁగి యతనితోడ
నీకు నెఱింగించి నీపంపువన యేను, సంభారముల నెల్ల సంఘటించి
యజ్ఞాచరణమున కమరి యున్నాఁడ నీ, వుపదర్శనంబు సేయుటకు రమ్ము
నావుడు నింద్రుండు ననుఁ దనయాగము,నకు మున్న వరియించినాఁడు నాకు

తే. నెట్లు రావచ్చునని యె నాయింద్రమంత్రి, యట్లు పలికిన మాతాత కనఘ నీదు
తండ్రి సంప్రీతితో నుపద్రష్టయయ్యె, నట్ల కృపసేయు మని పల్కె నవ్విభుండు.

చ. విని ధిషణుం డమర్త్యులకు విన్నను వొప్పఁ గ్రతుప్రయోగముల్
మనము దలిర్పఁగా నడపి మర్త్యనియోగమునొజ్జఁ గాఁగఁ జా
ల నిది నిజంబ యింక ననులాప మొనర్పక పొమ్ము వేఱ యొ
క్కని నుపదర్శనంబునకుఁ గైకొను మారసి నీవు నావుడున్. 41

వ. అజ్జనపతి లజ్జితుం డై మగిడి వచ్చి యెదుర నారదుం గని వినయం బెసంగ
వినతుం డై నిలిచిన నమ్ముని యతనిం గనుంగొని యెట వోయి వచ్చె దేల
విన్న నై యున్నవాఁడవు నీ తెఱం గెఱింగింపు మెవ్విధంబున నైన నీవిషాదంబు
మాన్పెద ననుటయు నమ్మనుజవరుండు మదీయాధ్వరంబునకు నాంగిరసు నుపా

ధ్యాయుండుగా వరియింపం బోయితి నద్దేవగురుండు నన్ను దూషించి పరిత్యజించె
నింక నేటిబ్రదు కని పలికిన నప్పరమసంయమి యప్పుడమిఱేనితో బృహస్పతి ని
న్నొల్లకున్న నేమి యంగిరసునిపిన్నకొడుకు సంవర్తుం డాధిమణుచేత ధిక్కరింపం
బడి సకలంబును విడిచి వెడలి వైరాగ్యంబు పెంపున దిగంబరుం డయి తిరుగు
చున్నవాఁ డతనిపాలికి నరుగు మమ్మహాత్ముండు భవన్మఖంబునకు నుపదర్శనం
బాచరించు ననవుడు సంతసిల్లి యాభూవరుం డిట్లనియె. 42

క. మునివర బ్రదికితి సంవర్తుని నెచ్చటఁ గాంతు నెవ్వరుసునం దగ నా
డిన నతఁడు ద్రోహ్రు సేయక, ననుఁ గైకొను నెఱుఁగఁ జెప్పునాకుం గరుణన్.

వ. అని ప్రార్థించినయప్పార్థివోత్తమునకు నత్తపోధనసత్తముం డిట్లనియె. 44

సీ. భూపాల యతఁడు కాశీపురిఁ బాయక, వర్తించు నున్మత్తవర్తనమున
నతని నెఱింగెడునట్టియుపాయంబు, వినుము పురద్వారమున శవంబు
నిడికొని నీ వుండు మేతెంచి చూచి నివర్తించువాని సంవర్తుఁ గాఁగ
నెఱుఁగుము మరలి య ట్లేఁగంగ వెనుకన, పొమ్ము నిశ్చలభక్తిపూర్వకముగ

ఆ. నెచట నైన నీకు నేకాంత మొదవిన, శరణు సొరుము వినయభరితవృత్తి
నాదుగుఱుతు సెప్పినా రెవ్వ రనినను, జెంప నారదుండు సెప్ప ననుము. 45

—— మరుత్తుఁడు సంవర్తునిఁ దనయజ్ఞమున కుపద్రష్టఁ గా వరియించుట. ——

సీ. ఇప్పుడు నారదుం డెం దున్నవాఁ డని, యడిగినయ ట్లైన నతఁడు నాకు
ని న్నెఱింగించి యగ్నిప్రవేశము సేసె, ననుము శంకింపక యనుడు నమ్మ
హీపతి వారాణసీపురంబున కేఁగి, దిక్కుమాలినపీనుఁ గొక్కచోటఁ
బడి యున్నఁ గని దానిఁ బట్టించికొని పుర,ద్వారప్రదేశంబు సేర నరిగి

తే. యచట నక్కుణపము నిడి యంతనంత, వేచికొని యుండఁగా నొక్క వెఱ్ఱివాఁడు
వచ్చిశవముఁ గనుంగొని వాటువడ్డ, పసరమునుబోలెఁ గ్రమ్మఱి పాఱుటయును.

వ. వాని సంవర్తుం గా నెఱింగి యజ్ఞపతి యతనిపజ్జన చనం జన నతండు మరలి
చూచి పై ధూళి సల్లియు నుమిసియు వేఁదుఱుచందంబు భావింప నాభూ
వల్లభుండు. 47

క. వినయముతోఁ గేల్ మొగుచుచు, ననుగమనం బుడుగ కరుగ నాతండును ని
ర్జన వాగుప్రదేశమునకుం, జని యొకవటవిటపినీడఁ జదికిలఁ బడియెన్. 48

వ. డప్పి భావించుకొని యమ్మహాత్ముం డట్లు గూర్చుండుటయు. 49

సీ. ఆరాజు సేరి సాష్టాంగప్రణామంబు, సేసి నిల్చిన ననుఁ జెప్పి నిన్ను
ననఘ పుత్తెంచినయతనిపే రెఱిఁగింపు, నిజ మైన సిద్ధించు నీమనోర
థంబు బొంకగు నేనిఁ దల యేడువ్రయ్య లై, పడు ననిన యమ్మౌని వలుకుటయును
నారదుఁ డెఱిఁగించె నాకు మి మ్మని నిజ, మాడిన సంవర్తుఁ డాతఁ డెచట

తే. నేమి తెఱఁగున నున్నవాఁ డెఱుఁగ వలయుఁ
జెప్పు మనుడు మీ తెఱఁ గెల్లఁ జెప్పి నన్ను
నిందుఁ బుత్తెంచు నప్పుడ యయ్యాఢ్యధర్మ
పరుఁడు సొదఁ జొచ్చె నని చెప్పె నరవరుండు. 50

వ. చెప్పిన నప్పరమముని యప్పుడమి తేనియాననం బాలోకించి. 51

క. ననుఁ గానఁగ నీవచ్చిన, పని యెయ్యది యనిన నానృపతి నాయజ్ఞం
బునకుఁ గృప మీఱ లుపద్రష్టనముం జేయంగ వలయు సంయమినాథా. 52

వ. ఏను మరుత్తుం డనువాఁడ భవదీయజనకుం డుపాధ్యాయుండు గాఁ గ్రతుకర్త యైనకరంధమునిపౌత్రుండ ననుటయు సంవర్తుండు సంప్రీతి నాతనితో నీవు నీకార్యంబు నాకుం జెప్పితి నా తెఱంగు వినుము మాయన్న యగుబృహస్పతి దనతపోబలంబున నన్ను నవమానించిన మదీయగృహధనాదివస్తువు లెల్లను విడిచి యిట్లు దిరిగెద ననుబోఁటివీనుంగు నీ కుపద్రష్ట యైన నయ్యేడు పెంపునుం గలదె యన్మహాత్ము నీవు వరియింపు మట్లు గాక యేన కావలయు ననుతలంపు గలదేని. 53

ఆ. అన్న నాకు మాన్యుఁ డాతండు వనుపంగ, నాచరింతు నీదుయాగమునకు
నొజ్జతనము వేగ మూర్వీశ యగ్గురుఁ, గని యనుజ్ఞ వడయు మనిన విభుఁడు. 54

సీ. ఆతనికడకు ము న్నరిగితిఁ గృప వుట్టఁ, బలికితి నతఁడు నాపలుకు సరకు
గొనక యమర్త్యయాజనము ననుష్ఠించు, నేను మర్త్యనియోజ్య నేల యగుదు
ననియె నాతోడ యీయూసున వాసవుఁడు గురు, నుడిపినకతమునఁ గడఁగి గురుఁడు
నను ధిక్కరించె నిం కనఘ యందే మని, పోదు మీమాహాత్మ్యమునను వాస

ఆ. వుని నతిక్రమింతు నని నమ్మి యున్నాఁడఁ, గైకొనంగ వలయుఁ గరుణ వెలయ
ననిన మునియు నట్ల యయ్యెడుఁ గాకని, పలికె మఱియు నానృపాలుతోడ. 55

*తే. అయ్యెడుం గాక యిపుడు నీ కనుచు నీవు, సంచలించినయప్పుడ శాప మిత్తు
నీకుఁ గీడును బాటిల్లు నింత దలఁచి, సుస్థిరుండవు గావలె సుజనవర్య. 56

వ. ఏను నీయధ్వరంబున కుపదర్శనంబు సేయుచుండ నద్దివస్పతియు బృహస్పతియుఁ బ్రద్వేషించి రోషంబు వాటింతురు దానికి నులికి నీవు సంచలించిన మదీయ శాపంబునం గీడు నచ్చు నింత దలంచి సుస్థిరనిశ్చయుండవు గావలయు విచారించుకొ మ్మనిన నమ్మహనీయుతో నమ్మహీనాథుండు. 57

సంవర్తుండు మరుత్తునియజ్ఞమున కుపద్రష్ట యగుట.

సీ. నీకృప గాంచితి నాకు నిం కొండువి, చారంబు లేటికి సంయమీంద్ర
యాదివస్పతియు బృహస్పతియును నేల, పశుపతి విద్వేషపరతఁ గలఁచె

---

* ఈపద్యము వ్రాఁతప్రతులందుఁ జూపట్టదు.

నేనియుఁ గలఁగుదు నే యని పలికి మీఁ, సంగతి వాసిన సరసిజాప్త
చంద్రతారకకులాచలములు గలయంత, కాలంబుఁ బుణ్యలోకములు లేక
తే. పోవు నని శపథము శుద్ధభావవృత్తిఁ
బలుకుటయు మెచ్చి యమ్మునిపతి మహేంద్రు
కంటె నిను ధనవంతునిఁ గా నొనర్చి
క్రతువు నడపుదు నని చెప్పి ప్రమద మెసఁగ. 57

వ. మఱియు నిట్లను నెత్తెఱంగున నేను ధనవంతుండ నగుదు నం టేని వినుము హిమవంతంబు నుత్తరభాగంబున ముంజనంతం బనుపర్వతంబు గల దందు శివుండు శివాసహాయుం డై సురసిద్ధగరుడగంధర్వాదిసమస్తభూతజాలంబు సేవింప విహరించు చుండు. 58

క. మరణజరారోగములు ల, [1]గ్గిరియేడిపవులను లే వఖిలగుల్మలతా
తరువులఁ గుసుమఫలంబులు, గర మొప్పుచు నుండు నెల్లకాలములందున్. 59

తే. ఆనగంబుపార్శ్వంబుల నరుణకిరణ, రుచివితానంబు ననుకరించుచు వెలుంగు
శుద్ధకాంచనమయశిలాస్థూలవాలు, కాప్రభాజాల మాశ్చర్యకారి యగుచు. 60

వ. మన మయ్యెడకుం బోయి. 61

సీ. శ్రీకంఠు రుద్రుని శివుఁ బూషదంతఘ్ను, హరునిఁ గపర్ది శంకరుని నంత
కాంతకు వరదుని నాదిదేవునిఁ ద్రిలో, చను సహస్రాక్షుని శాంతమూర్తిఁ
[2]చీరవాసుని ధన్వి సిద్ధు దండధరు మృ, గవ్యాధు నుష్ణీషిఁ గనకబాహుఁ
బశుపతి వృషు భూతపతి మాతృభక్తుని, నజు నగ్నివక్త్రుని నభవు భవుని
ఆ. భక్తిఁ బ్రస్తుతించి ప్రణతులఁ దేల్చిత, త్కరుణ వడసి పసిఁడి ద్రవ్వి తండ
ములు నృపాల పెక్కు మోపులు దెత్తము, రమ్ము భారవహులఁ దెమ్ము చాల. 62

క. అని పలికి యమ్మహాత్ముఁడు, గొనిపోవఁగఁ బోయి శివు నకుంఠితకరుణం
గనక మసంఖ్యము మోపులు, గొని వచ్చె నతండు మంచుకొండయివులకున్.

వ. ఇట్లు మహాధనవంతుం డై మరుత్తుండు సువర్ణమయంబులుగా యజ్ఞవాటంబును భాండప్రముఖసకలక్రియాసాధనంబులును శయ్యాసనాదులుం గావించుకొని తత్ప్రదేశంబున నతిమానుషం బగువిభవం బెసంగ యజనంబున కుపక్రమించుటయు బృహస్పతి యంతయు నెఱింగి నుంగంబు గృశం బై వెలరు వాఱునట్టి వగం బొందిన సంక్రందనుండు సూచి యవ్వాచస్పతి కిట్లనియె. 64

ఆ. తెలివి వొంది యున్నదియె నీదుచిత్తంబు, సురలబ్రదుకు తెరువు లరసి నడపు
చున్నవాఁడవే సముత్సాహమున వారు, నీకుఁ బ్రియ మొనర్చి నేర్చి మంద్రె.

వ. అనుటయు నాచార్యుండు సర్వంబు సంపన్నంబ యనిన ననిమిషపతి యతనితోడ.

క. నీయొడలు పస్సి వెలువెల, నై యున్నది నీకు నిట్టి యధికపువగపుం

---

1 గ్గిరియం దెయ్యెడ లే. 2 చీరవాసుని ధన్విఁ బినాంతు సిద్ధు మృగవ్యాధు.

చేయఁగ వెలివనినీచులఁ, జేయుదు దండితులఁ గాఁగఁ జెప్పుము వారిన్. 67

వ. అనవుడు నాచార్యుం డట్టిది లేదు మరుత్తుండు మహనీయం బగుమఖం బొనరింప నుద్యోగించినవాఁ డతనికి మద్విరోధి యగుసంవర్తుండు యాజకుం డయి యది నడపువాఁ డయ్యె నని వింటి మద్విషాదంబునకు మూలం బిది యట్లుగాకుండం జేయ వలయు నజ్జననాయకు నియమించి సంవర్తుని యాజకత్వంబు నవశ్యంబును మానుపు నది యని పలికినం బాకశాసనుండు పార్శ్వంబున నున్నయగ్నిదేవు నాలోకించి నీవు మరుత్తుపాలికిం బొమ్మతండు క్రతుకరణంబున కుత్సహించినవాఁడు తదీయం బగునుపవర్శనంబు బృహస్పతి యాచరించువాఁడు గా సంఘటించి రమ్మని నియోగించిన. 68

ఆ. అట్లు సేయువాఁడ నని యగ్ని నిజతను,స్ఫురణ మతిశయిల్ల నరుగుటయును
నుల్లమచ్చెరువున నూన మరుత్తుండు, ప్రణతి యాచరించి భక్తితోడ. 69

అగ్నిదేవుం డింద్రసందేశము మరుత్తున కెఱింగింప వచ్చుట.

సీ. సంవర్తుఁ బిలిచి యాసనపాద్యముఖ్యోప,చరణముల్ నడపించి పరిసరమున
నున్న నయ్యనలుఁ డయ్యుర్వీశ్వరునితోడ, బలవైరి పనుప నీపాలి కనఘ
యరుగుదెంచితి దూతనై యన్న నవ్విభుం, డవ్వాసవుండు సౌఖ్యమున వెలుఁగు
చున్నాఁడె యమరసముత్కరం బతనికిఁ, బ్రియ మాచరించి వర్తించుచున్నె
ఆ. యాదరంబు గలదె నాదెస నాసహ,స్రాక్షునెమ్మనంబునందు హవ్య
వాహ యనుడు నతఁడు వసుమతీపతికి ని,ట్లనియెఁ గౌరవాన్వయాగ్రగణ్య. 70

క. సురనాథుఁడు దద్దయు సుఖి, సుర లాతనికిం బ్రియంబు సొలయక యొనరిం
తురు నీదెస నాదర మ,ప్పురుమనరున కగ్గలంబు భూపవరేణ్యా. 71

వ. నావచ్చినపని సెప్పెద నాకర్ణింపుము. 72

క. నీజన్మమునకు ధిషణుఁడు, యాజకుఁడై మర్త్యు నిన్ను నమరత్వదశా
భాజిష్ణుఁ జేయు నమ్మెయి, రాజితముగ నాచరింపు క్రతుకార్యంబున్. 73

వ. ఇది యింద్రుండు నీతోడం జెప్పు మన్నకార్యం బనుటయు నమ్మనుజనాథుం డమ్మహాత్ముతోడ. 74

ఆ. అనఘ యేడుమ్రొక్కు లాబృహస్పతికి మ్రొ,క్కెద నతండు నన్ను నదయవృత్తి
నపహసించి తాను యాజకత్వమునకు, నెట్లు జొరక యున్న నేను బోయి. 75

క. అనుజుం డతనికి ననుపెను, పొనరినసంవర్తు భక్తి నోడఁబఱచి తగం
గొని వచ్చితి మత్క్రతుయాజన మీయోగీశ్వరుండ చాలుం జేయున్. 76

ఆ. అనిన నగ్నిదేవుఁ డమరగురుం డుప,ద్రష్ట యైన వజ్రధరుఁడు నీకు
నలఘుపుణ్యలోకములు సులభ్యములుగ, లీలఁ జేయు నట్లు మేలు గాదె. 77

క. అనవుడు సంవర్తుఁడు గడుఁ, గనలి యనలుతోడ నిట్టిగతి నీ విం కా

డిన మద్దారుణదృష్టిని, నినుఁ గాల్తుఁ మగుడు మిప్పనికిఁ దిరుగకుమీ. 78

చ. అనుటయు భీతి నగ్ని యమరాధిపుపాలికిఁ బోయి యే మరు
త్తునిఁ గని నెమ్మి నీ దగుక్రతుక్రియకుఁ గురు యాజకుండు గాఁ
గొను మని చెప్పితిఁ విని యకుంఠితనిశ్చయుఁ డై నయవిభుం
డనిమిషమంత్రికిఁ వెఱతు నాతని తమ్మునిఁ గోరి తెచ్చితిన్. 79

వ. ఈయోగీశ్వరుండు మదీయాధ్వరంబునకు యాజకుం డనుపలుకు వలికి సంవర్తుం
జూపె నే నంత నిలువక పురుహూతునకుం బ్రియం బొనరించిన నీకుం బుణ్య
లోకంబులు సిద్ధించునట్లు సేసిన మే లని తఱిమి చెప్పినను నప్పుడమిఱేఁ
డొడంబడండు. 80

చ. అన విని యింద్రుఁ డి ట్లనియె నగ్నికి నిమ్మరి పోయి చెప్పు మ
జ్జనపతితోడ నాపలుకు సమ్మతిఁ జేయక తక్కె నేని నేఁ
బనిచెద వజ్రముఁ జమునిపాలికి నన్నరనాథు వేగమే
యనుచుట కింతయెల్లిగమె యాతనికిఁ మనయాజ్ఞ యారయన్. 81

వ. అని పలుకుటయుఁ బావకుండు పాకశాసను నాలోకించి. 82

సీ. ఇంక వచ్చిన దారుణేక్షణదగ్ధుఁ గా,వింతుఁ జుమ్మీ యని విపులకోప
మూర్తి యై పలికె సంవర్తుండు గావున, వెఱతు నే నట పోవ వేఱొకండు
పోవుఁ గా కనవుడు దేవేంద్రుఁ డన్యుల, నీవు దహింతు గా కేవిధమున
నొరులు నిన్నుదహింతురో పేదమాట యి, ట్లాడుదే యనుటయు నగ్నిపలుకు
ఆ. మూఁడులోకములును వాఁడిమగంటిమి, నేలుచున్నవాని నెట్లు వృత్రుఁ
డాక్రమించె నిన్ను నదియును గాక ప,ర్జన్య మఱియు వినుము బ్రహ్మబలము. 83

సీ. సర్యాతిక్రతువున నశ్వినుల సోమ,పానంబు నీకొడఁబాటు గాక
పాయంగఁ బెట్టిన భార్గవచ్యవనుండు, వారికిఁ గా సురవర్గసహిత
ముగ నిన్ను బాధితుండుగఁ జేసె నిజమంత్ర,బలమున దానికిఁ బలిగి వజ్ర
మెత్తెఱఁ గొని యమ్మునీశ్వరు సాధింపఁ,గడఁగిన నగుచు బెట్టడఁచెఁ గాదె
తే. యతఁడు పుడిసెఁడునీరనయప్పు డతనిఁ, దెలచి సోమ మాశ్వినులకుఁగలుగఁజేసె
తరయ నెందును బ్రహ్మబలాతిశయముఁ, గడచినట్టిబలంబులుఁ గలవె యనఘ.

క. అనవుడు బ్రహ్మబలము గడు,ఘన మగు టెఱుఁగుదు మరుత్తుఁ గాఱియఁ బెట్టం
జన దే నా కని శక్రుఁడు, పనిచెను గంధర్వలోకపతి ధృతరాష్ట్రున్. 85

వ. పనుచునప్పు డతని కి ట్లనియె. 86

తే. నీవు పోయి మరుత్తుని నెమ్మిఁ గాంచి, గురుని నీకుయాజకుఁడుగఁ గొనఁగవలయు
నట్లు చేయక యున్న వృత్రారి క్రోధ,దీప్తుఁ డై కులిశంబుఁ బుత్తెంచు ననుము.

వ. ఈమాట సంవర్తునిసన్నిధిన యాడు మని పలికిన నాధృతరాష్ట్రుం డియ్యకొని

చని సంవర్తసహితుం డై యున్నమరుత్తునిం గని తాను గంధర్వుం డనియును
ననిమిషపతిపంపున వచ్చితి ననియునుం జెప్పి యప్పుడమితేనితో మఱియు
ని ట్లనియె. 88

చ. వినుము మదీయబుద్ధి పృథివీవర యాజకుఁ గాఁగ నీమఖం
బునకు బృహస్పతిం గొనుము పూర్వదిశాపతి కవ్విధంబు ప్రీ
తి నొసఁగు నట్లు సేయ కవధీరణ చేసితయేని వజ్రముం
బనుచు నతండు నీపయి సభాసదులున్ వినఁ జాటి చెప్పితిన్. 89

సీ. అనిన మరుత్తుఁ డయ్యమరగురుండు నా,యాగంబు నడపుట కాత్మ రోసి
రా కున్న సంవర్తుఁ బ్రార్థించి తెచ్చితి, నింక నట్టులు సేయ కెట్లు వచ్చు
ననఘ మిత్రద్రోహ మధికపాపముగాదె, యిది నీవెఱుంగు దయ్యింద్రుఁ డెఱుఁగు
సిద్ధసాధ్యాదిప్రసిద్ధులు నెఱుఁగుదు, రిమ్మాట గురునకు నియ్యకోల
తే. యనుడు గంధర్వుఁ డదె వినవయ్యె వజ్ర
ఘోరనాదంబు నీ కోర్వఁ గొలఁది యగునొ
కాదొ నీవ యెఱుంగుదు మేదినీశ
యనుటయును నృపుఁ డాలించి విని భయమున. 90

వ. సంవర్తున కెఱింగించి. 91

క. కులిశము వచ్చుచు నున్నది, యలు కొందెడు నామనంబు ననఘచరిత స
భ్యులు సంత్రాసము నొందిరి, తలకొని రక్షింప వలయు దయ మ మ్మెల్లన్. 92

వ. అనిన విని యమ్మహాయోగీశ్వరుండు. 93

సీ. ఇంద్రునిదెస భయం బించుకేనియు వల, దతఁడు న న్నెఱుఁగఁడే యధిప వినుము
సంస్తంభవిద్యాప్రశస్తవైభవమున, వజ్రంబు నడఁతు నవ్వాసవాది
దైవతంబులయాయుధంబులు నాచేతఁ, బ్రతిహతిం బొందు దుష్పవనచండ
వృష్టిప్రముఖమహావికృతుల బాధింతు, ననుడు మ్రోయుచు నిదె యరుగుదెంచె
ఆ. భిదుర మెవ్విధమున భీతి దొఱంగుదు, ననియె నృపతి యాతఁ డల్ల నగుచు
దాని సరకుగొనకు తగువర మడుగు నా,తపము పేర్మి నిత్తు ధరణినాథ. 94

చ. అనిన మరుత్తుఁ డిట్లనియె నాతనితోఁ భయ మెల్లఁ బాసె నే
నిను వర మర్థి వేఁడెద మనీష విరోధము దక్క యధ్వరం
బున కిట వచ్చి దైవతవిభుండు నిజోచితహవ్యభాగముం
గొనియెడు నట్లు గాఁగ మునికుంజర చిత్తమునం దలంపవే. 95

క. తమభాగంబులు దక్కిన, యమరులునుం బ్రీతిఁ గొనఁగ యాగంబు ప్రయో
గము సుప్రణీతమయి లోకమనోజ్ఞము గాఁగ వలయుఁ గారుణ్యనిధీ. 96

క. అనుటయును మదాహ్వానం,బున నింద్రుఁడు సోమపానమున కేతెంచుం
జను దెంతు రతనితోఁ ద,క్కినయమరులుఁ దొడఁగు యజ్ఞకృతికి నరేంద్రా. 97

మరుత్తునియజ్ఞంబున హవిర్భాగంబులు గొన నింద్రాదులు వచ్చుట.

వ. అని పలికి దవ్వులన యవ్వజ్రంబు వారించి గంధర్వునకు వీడుకోలు సేయించి యయ్యోగీంద్రుండు దేవేంద్రుని దేవతలనుం బిలిచె నమ్మహాత్మునిమహనీయమంత్రశక్తి నాహూతు లైనయప్పురుహూతప్రభృతిబృందారకులు ప్రియంబున నరుగుదేర నమ్మునిపతి యజ్జనపతి వారల నెదుర్కొను తెఱంగు నడపి తానును గూడ నడచి వారికి నర్ఘ్యపాద్యాదిపూజనంబులు విధివిహితప్రకారంబునం జెల్లించె నమ్మరుత్తుండును మరుత్పతికిం బ్రణమిల్లి దేవా నీవు విజయంచేసి నా జన్మంబు సఫలంబు సేసితి కృతార్థుండ నైతిం గృపాధామ నామీఁదియలుక మాని నన్నుం జల్లనిచూడ్కిం జూడు మని ప్రార్థించి సంవర్తుం జూపి యిత్తాపసపతి బృహస్పతిస్వరూపంబ కావునం గ్రతుయాజకుండు గాఁ బ్రతిగ్రహించితి నని విన్నవించుటయు ననిమిషనాథుండు నీవలనం బ్రీతిం బొందితి నీతం డయ్యమరగురునమజుం డతనియ ట్లగుటకు సందియం బేమి యనుచు వికచవదనుం డై కనుంగొనిన నమ్మునివరుం డాదివిజవరున కిట్లనియె. 98

ఆ. అఖిలలోకభర్త వమరేంద్ర నీ విట్టు, లాదరమున వచ్చు టరయ నాత
పంబుఫలము గాదె పావనమూర్తి యీ, రాజు క్రతువుఁ బుణ్య రాశి యయ్యె.

చ. సకలవిధానదక్షుఁడవు సర్వము నారసి చేయఁ బంపు నీ
సకృపవిలోకనంబులను [1]సార్థము లై క్రతుమంత్రతంత్రముల్
వికలత లేక చెల్లు జనవిశ్రుతుఁ డీనృపుఁడున్ భవద్దయన్
సుకృతులలోనఁ బెంపు గని చూడఁ గనుం దగఁ బుణ్యలోకముల్. 100

వ. అని యిట్లు నిభృతుం డై యభివర్ణనపూర్వకంబుగా సంభాషణం బాచరించిన.

సీ. భూరిహర్షంబునఁ బొంది పురందరుం, డమృతాశనులఁ గలయంగఁ జూచి
యజ్ఞవాటం బుదాత్తాభిరామంబుగఁ, జేయింపుఁ డప్సరస్త్రీజనంబు
నాట గంధర్వులపాటఁ జెల్లింపుఁడు, నావుడు వా రట్ల నడపి మఱియు
సకలకర్మములకు సాహాయ్య మాచరిం, పంగ వేఱొకయగ్నిభంగి వెలిఁగి
తే. లసితసముచితపీఠ మలంకరించి, వేడ్క సంవర్తముని హవిర్విధి యొనర్ప
యాగ ముజ్జ్వలమునుసుప్ర యోగకంబు, నగుచునొప్పారె భరతకులాగ్రగణ్య.

తే. [2]ప్రీతిఁ బేర్వేరఁ బిలిచి చేసేత సోమ, మమ్మహాయోగి యందీఁగా నెమ్మిఁ బాన
మాచరించి సహస్రనేత్రాదు లైన, యమరు లానందమున దేలి రధిపముఖ్య.

వ. ఇట్లు మరుత్తుండు మరుత్పతికిం బరమతృప్తిఁ గావించి యామంత్రణంబు సేయ నయ్యందఱు నభినందించి నిజనివాసంబులకుం జని రజ్జననాథుండు. 104

చ. యజనము సెల్లుకాలము సమాప్తతఁ బొందిన నాఁడు దద్దయ
క్కజ మగుభంగిఁ బ్రస్ఫురితకాంచనరాసు లనేకముల్ బహు

1 సాధ్యములై. 2 ప్రీతి రట్టింపఁ బేర్వేరఁ బిలిచి సోమ.

ద్విజులకు భక్తియుక్తియును వేడుకయున్ వినయంబు నొప్ప సం
భజనపరాత్ముఁ డై యొసఁగెఁ బౌరవవంశపయోధిచంద్రమా. 105

తే. అంతఁ బోవక హేమమయత్వమహిత, యజ్ఞవాటభాండాదిపదార్థములను
బ్రాహ్మణావళి కిచ్చె న ప్పాట నతఁడు, హిమగిరిప్రాంతమునఁ గ్రతు వేలిమిఁ జేసి.

వ. సంవర్తునిచేత ననుజ్ఞాతుం డై నిజపురంబునకు నరుగుదెంచి వార్ధివేష్టితవసుం
ధరావలయంబుం బుణ్యపరత నెలయం బాలించె బ్రాహ్మణులు దమ యోపినంత
యుం బసిండిద్రవ్వి తండంబులు దెచ్చుకొని తక్కనదాని నచ్చట నొక్కెడనిధిగా
నిక్షేపించి దీనిం గాలాంతరంబున నెవ్వరేనిం గని రిది యక్కనినవారిధనంబ
యని రమ్మహాకాంచనసంచయంబు గొని వచ్చి విచ్చలవిడి నశ్వమేధయాగంబున
సకలదేవతలం దృప్తులం జేయు మనియె నట్లు వేదవ్యాసమునీశ్వరుండు సెప్పిన
వచనంబులు వినియును బంధువిషయశోకంబునం గ్రమ్మఱం దెలివి నొందియు
నొందక ధూమంబు వొదివిన యనలంబునుంబోలె నున్నపాండవాగ్రజుం గనుం
గొని కమలనాభుండు. 107

తే. వంక యైనతలం పెల్ల వసుమతీశ, యరయ మృత్యుపదం బగు నార్జవాన్వి
తంబు బ్రహ్మపదం బింత తథ్య మేల, యీఱఱతాఱతలంపుల బీఱువాఱ. 108

క. కర్మానుష్ఠానంబును, నిర్మలముగ నడపఁ బడదు నీచే విను మో
ధర్మతనూభవ వగయును, నిర్మూలము సేయ విది మనీష గలిమియే. 109

వ. వగ [1]నిర్మూలము సేయమి యెట్లంటేని నీ వంతశ్శత్రుల నెఱుంగవు గాదె కావున
నేతద్విషయం బైన యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 110

శ్రీకృష్ణుఁడు ధర్మరాజునకు మనస్తాపోపశమంబు సేయుట.

సీ. అవని యెల్లను వృత్రుఁ డాక్రమించి తదీయ, గుణ మగుగంధంబు గొనిన వజ్రి
వానిపై వజ్రంబు వైవఁ గ్రమంబున, నంబుతేజఃపవనాంబరముల
యందుఁ బ్రవేశించి యందుల రసరూప, సంస్పర్శశబ్దముల్ చండవిక్ర
ముం డై నయతఁడు సముద్ధతిఁ గొనఁ గొనఁ, దోస్తోడ నమ్మహేంద్రుండు గులిశ

ఆ. నిహతి వెలువరింప నిర్భరవేగుఁ డై, యతనిలోను సొచ్చె నసుర దాన
మూర్ఛవోయె దివిజముఖ్యుండు బోధితుఁ, జేసె మంత్రవిధి వసిష్ఠుఁ డతని.

వ. ఇట్లు వసిష్ఠప్రయుక్తమంత్రశక్తిం బ్రబుద్ధుం డై నవృద్ధశ్రవుండు శరీరాంతర్గతుం
డై నవృత్రు నదృశ్యుం బైనవజ్రంబున వధియించె నవ్వాసవుం డీధర్మరహస్యంబు
తెఱంగు మునుల కెఱింగించె మునులు నాకుం జెప్పిరి మానవేశ్వర దీని నీవు
దెలిసికొను మని పలికి యప్పాండవాగ్రజునితో నప్పుండరీకాక్షుండు వెండియు
నిట్లనియె. 112

సీ. శారీరమును మానసంబును నా రెండు, దెఱఁగు లై వ్యాధి వర్తించు నందు

---

1 నిర్మూలముసేయు టది యెట్లంటేని.

వినువాతమును బిత్తమునుశ్లేష్మమునుసమత్వంబుఁబొందినయప్డు స్వస్థుఁ డగున
రుం డవి మూఁడు నొక్కం డైన వికృతినొందిన శరీరవ్యాధి యనఁగఁ బరఁగు
సత్త్వరజస్తమస్సమత సుస్థితి విమ, మత మనోవ్యాధి యాద్విత్రయమునకు
ఆ. నొంటి దోఁచు నిపుడు నొదవ దన్యోన్యసం,జనకజన్యభావ సక్తఁజేసి
వికృతికాల మొకట నొకటి దోఁచునది వా,తాదులందు గుణములందు నధిప.
వ. ఇది సూక్ష్మకర్మానుష్ఠానప్రకారంబు దీని నీ వలవరింపవు గావునం గర్మానుష్ఠానం
బును నిర్మలంబుగా నడపంబడ దంటి నని పలికి మఱియును. 114
క. వాతాదులందు గుణములు, నీతెఱువునఁ దక్కు నగుట యొక్కు డగుట నీ
[1]చేతఃప్రసక్తిఁ దోఁచి నృ,పా తెలియఁగ వలయు సమశపరశాంతికి నై. 115
సీ. అమ్మెయి గాక వాతాదులు సత్త్వము,ఖ్యములును దివిచినఁ గలఁగు దేని
నది నీస్వభావ మే మనఁ గల దింకను, జెప్పెద నవధాన మొప్ప వినుము
సభ కేకవస్త్ర రజస్వలఁ బాంచాలిఁ, గొని రాక మఱవు కానవములోన
నిడుమలు గుడుచుట నెగ్గెఁ బెట్టకు జటా,సురసైంధవాదులదురితకృతులు
తే. దలఁపకుము మాత్స్యపురమున దైన్యపడుట, బుద్ధిసేయకు భీష్మాదియుద్ధతంత్ర
మారయంగ యుద్ధంబు గా దందుఁ బుట్టు, కీడు మేలేమియును జిత్తగింపకుండు.
వ. దాని నెట్లు యుద్ధంబు గా దనియె దంటేని నది మిథ్యాయుద్ధంబు సత్యయుద్ధం
బాకర్ణింపుము. 117
ఉ. అమ్మెయి బంధుమిత్త్రులసహాయతకల్మి ప్రయోజనంబు లే
దమ్మహనీయయుద్ధమున కాత్మయ తోడు మనంబు శత్త్రుఁ డీ
వెమ్మెయి నైన శాంతి ఘటియింపుము లోపగఁ దీర్పు మందు శాం
తమ్ము చమూ మనోవిజయితన్ వెలుఁ గొందుము శాంతబుద్ధి వై. 118
తే. అంతరం బగునిక్కయ్యమునధిప గెలువ, కిట్లు యోగతిఁ బోయెదో యెఱుఁగ దీని
నీవ కనికొని సద్బుద్ధినిశ్చయప్ర,వీణుఁడవు గమ్ము మాటలు వేయు నేల. 119
వ. అని చెప్పి కౌంతేయాగ్రజునితోఁ గృష్ణుండు వెండియు నిట్లను రెం డక్షరం
బులు మృత్యువు మూఁ డక్షరంబులు బ్రహ్మం బవియెయ్యవి యం టేని వినుము
మమ యనునవియును నమమ యనునవియును నై యుండు భూతంబులచేతం
గానంబడక యాబ్రహ్మమృత్యువులు పోరు చుండు. 120
క. తత్త్వ మనశ్వర మశరీ,రత్వంబునఁ బరఁగు భూతరాశి నియతనా
శిత్వంబు హింసకత్వము, దాత్త్విక మై లేదు దేహదళనమున నృపా. 121
క. శరధిపరివేష్టితక్షితిఁ, బరిపాలించినను దానిపై దృఢమమతం
బొరయక వర్తించిన నప్పురుషుని దురితంబు లెట్లు పొందఁగ నేర్చున్. 122
క. వనమున నన్యాహారం,బున వర్తించినఁ బదార్థములపై మమతన్

1 చేతఃప్రసక్తిఁ దోఁచి నృపా తెలఁ గెఱుఁగ నగు సమతి.

మనమున విడకుండిన నమ్మనుజుఁడు మృత్యుముఖవర్తి మనుజాధీశా. 123

క. వెలిపగఱ గెలుపు గెలుపే, యలఘుమతిఁ గెలువవలయు నభ్యంతరశ
త్రులఁ దద్విజయము మోక్షము, నలవఱుపం జాలు నొంట నమ్మేలగునే. 124

క. విను మంతశ్శత్రులలో, ఘనుఁ డగుఁ గాముఁడు నిరస్తకామం బగున
ర్తనము విరల మధ్యయనయజనదానంబులును గామసహితములు గదా. 125

వ. ఇవ్విషయంబునం గామగీత లను వాక్యంబులు గలవు వాని నాకర్ణింపుము
కాముండు లోకంబు నుద్దేశించి యిట్లనియె. 126

క. అనపాయుం డగు నెవ్వం, డును నను బాధింపఁ జాలఁడు ప్రయత్నము నా
ధన మగునె వేదవేద్యుం, డ నయి పరఁగుచున్న నాయెడను విహితికి నై. 127

క. [1]ధృతి నెవ్వఁడు నన్నుం బ్రవి, హతుఁ జేయఁగఁ జూచు [2]భావమగుదు నతని కే
నతఁ డది యెఱుఁగఁడు గాన వి, హతి బొంకై పోవఁగా జయము లే కుండున్.

క. ననుఁ దపమునఁ బ్రహరించెద, నని యెవ్వఁడు దొడఁగు నతనికా తపముఫలం
బున దెసఁ గోరిక నై యే, జనియింతుం జెఱుపఁగా వశమె యెవ్వనికిన్. 129

క. నను మోక్ష మూఁది చెఱిచెద, నని యెవ్వఁడు దలఁచు వానియందే మోక్షా
ర్థనమై యునికి నవధ్యుఁడ, సనాతనుఁడఁ ద్రోవ నొకఁడుఁ జాలఁడు నన్నున్.

క. అని యివ్విధమునఁ గాముఁడు, దనుఁ జెఱుపఁగ రామిఁ జెప్పెతలఁ పొందినఁ జె
ప్పినభంగి నెదను దోఁచెను, విను మవధానమునఁ బాండవేయ ప్రవరా. 131

చ. పనివడి పూఁచి పట్టమి సుబంధురధైర్యము నిర్వహింతు నే
ననుమతి సొన్పు కుండుట సమగ్రతపంబున తత్ఫలేచ్ఛ లే
కునికి విమోక్షతృష్ణభర మొందమి కాము నడంచుఁ గాన యి
య్యనువులు లేని సువ్వె యనపాయత గాఁ నతఁ డాడె భూవరా. 132

క. విను పెక్కు తేల కోరిక, మనమునఁ జొరనీక యున్న మడియుం గాముం
డనవద్య యశ్వమేధం, బొనరింపుము గోరకుండు మొక్కటియు మదిన్. 133

ఆ. అశ్వమేధమఖమునం దట్ల యనఘ య, లోలుపత్వగుణవిశాలబుద్ధి
శాలి వై ఫలాభిసంధి లేక కర్మము, ధర్మగాఁ బొనర్పు ధర్మతనయ. 134

క. చచ్చినబంధులఁ గొని రా, వచ్చునె తలఁపకుము నీవు వారిం గ్రతువుల్
విచ్చలవిడిఁ జేయుము నిను, మెచ్చు జగంబు సమకూరు మీఁద సుగతియున్.

వ. అని యిట్లు కృష్ణుండు సెప్పెఁ బారాశర్యుండు బోధించె దేవస్థానుండు నారదుం
డును హితవచనంబు లుపదేశించిరి భీమాదులు నలువురును ద్రౌపదియును దగిన
మాటలు సెప్పిరి శాస్త్రచక్షుర్మహితులైన మహీసురులు యోగ్యవచనంబు
లుపన్యసించి రివ్విధంబుగ నందఱవాక్యంబులు నాకర్ణించి శోకంబు విడిచి
యాభూకాంతుండు ధరణీపాలనాధ్వరకరణంబుల కియ్యకొని యశుచిత్వనివృత్తి

1 ధృతి మెయి నెవ్వఁడు ననుఁ బ్రతి. 2 భావనుగుడు.

కై గంగాతీరంబునఁ గొన్నిదినంబులు నిలుచువాఁ డయి మునివర్గంబునకుఁ
బ్రదక్షిణంబును బ్రణామంబునుం జేసి. 136

క. మీ కారుణ్యంబున నా, శోకం బంతయును బాసె సుమనస్కృత సు
శ్లోకాత్ములార కలిగెఁ, నాకుఁ బిచ్ఛ్రేయుఁ డింక నను మఱవకుఁడీ. 137

వ్యాసనారదాదిమునులు ధర్మజు వీడ్కొని స్వస్థానములకుఁ బోవుట.

వ. అని పలికి విశేషించి వేదవ్యాసమునివరుపాదంబుల కెఱంగి భవత్ప్రసాదంబునం
గందువ గనినకసకమ్ము మిమ్ముం బురస్కరించుకొని పోయి చేకొనం గలవాఁడ
నప్పటికి సన్నిధి సేయవలయు నప్పెన్నిధికి నాశ్రయం బైనహిమగిరి మహీధరం
బులలోన నెల్లను బరమాశ్చర్యనిధి యని సవినయంబుగాఁ బ్రార్థించి నాపైఁ
జెక్కులు కళ్యాణకరణకల్యంబు లగుమాట లాడితిరి మహాభాగ్యవంతులకుఁ
గాక యిట్టివారికారుణ్యంబు దొరకొనునె మీ కరుణయు నన్ను భాగ్యవంతుం
డని తెలిపెడు నని [1]బహుప్రకారంబులం బ్రస్తుతి సేసె న ట్లామంత్రితులై
యమ్మహాత్ము లందఱుఁ గృష్ణాజ్ఞనామంత్రణంబు గైకొని యంతర్ధానంబు సేసిరి
పదంపడి భీష్మునకుం బరలోక క్రియలు ధృతరాష్ట్రసహితుం డై యాచరించి
కర్ణప్రభృతికురుప్రకరంబునకు నూర్ధ్వలోకసాంద్రసౌఖ్యసిద్ధ్యర్థంబుగా నానా
విధదానవిధులు నిర్వర్తించి కృతకృత్యుం డై కతిపయదినంబుల క చ్చోటు
గదలి పాండవాగ్రజుండు పాండునృపాగ్రజు నగ్రేసరుం గావించుకొని కరి
నగరంబున కరిగి యతనిం బూజించి తదనుజ్ఞాశోభితుం డగుచుఁ గృష్ణుండును
భీమాద్యనుజులు మోదంబునొంద జనులు నభినందింపఁ బెం పారి [2]వసుం
ధరాపరిపాలనధురంధరుం డయ్యె నని చెప్పిన విని జనమేజయుండు వైశంపాయ
నున కి ట్లనియె. 138

ధర్మజుఁడు ధరణిం బాలించునపుడు కృష్ణార్జునుల వర్తించువిధము.

తే. ఇవ్విధంబున ధర్మజుం డెలమి ధరణి, పాలనము సేయఁగాఁ గృష్ణపార్థు లెట్టి
తెఱఁగు వార లై యెచట వర్తించి రెఱుఁగఁ, జెప్పవే నాకు సజ్జన సేవనీయ.

వ. అని యడిగిన వైశంపాయనుం డి ట్లనియె. 140

సీ. ధర్మజుం డిమ్మెయి ధరణిఁ బాలింపంగ, ననఘ యింద్రప్రస్థమున వసించి
కృష్ణుండుఁ గ్రీడియుఁ గ్రీడాపరత సరి,త్కాననపర్వతసాను దేశ
ములఁ జరించుచు విప్రపూజలఁ బుణ్యక,థాశ్రవణముల సత్కావ్యగోష్ఠిఁ
బ్రొద్దు పుచ్చుచుఁ దమపూర్వవృత్తము లైన, సమరతంత్రప్రముఖములఁ జెప్పి

తే. కొనుచునుండుదు రాత్మీయతనయు నరుఁడు, దలఁచి వగచినశోకంబు దలఁగునట్టి
వాక్యసంతతి నావృష్ణివరుఁడు దేర్చు, సముచితోక్తుల ధర్మజుశాంతి వొగడు.

క. [3]విను మయకృతసభఁ గ్రొత్తగఁ, [4]గని యచ్చో నొక్కయెడ సకౌతుకనానా

---

1 నూనృతిప్రస్తుతిసేసె 2 పృథివిం బాలించె నని చెప్పిన. 3 వినుమా మయునిసభ. 4 గనుఁగొని
యం దొక్కయెడ.

జనపరివృతులై యుండుదు, రనూనవిభవమునఁ బ్రమద మారఁగ వారల్.
వ. ఒక్కనాఁ డప్పుండరీకాక్షుండు గాండీవితో నిట్లనియె. 143
సీ. సమరంబు ధర్మవిజయపరికీర్త్యంబు, గాఁ జేసి భూమి నిష్కంటకముగఁ
బాలించుచున్నాఁడు ప్రజ ప్రీతి నొందంగ, నిద్విజ్జనంబులు వివిధసుఖము
లనుభవించుచుఁ దన్ను వినుతింపనెగడెదు, శాంతియు సమతయు సకలజనముఁ
గొనియాడు సిద్ధులు మునులు సేవింతురు, ధర్మనందనుఁ డిట్లుదాత్తుఁ డగునె
తే. యతని కున్నతి గావించి రనిలజుండుఁ, గవలు నెంతయు నీచేతిగాండివంబు
లీల గల్గి మహాధర్మశాలి సత్యనిత్యుఁ డమ్మహీపతి గృతకృత్యుఁ డయ్యె. 144
వ. అని యగ్గించి యతనియాననం బాలోకించి. 145
ఉ. నీవలనన్ మహాత్మ వినుు నిర్భరచిత్తుఁడనైతిఁ జూడఁగాఁ
బోవుతలంపు పుట్టెడుఁ బ్రభూతగుణున్ బలదేవు వత్సలన్
దేవకి నార్ద్రచిత్తు వసుదేవుని మద్గతరాగసాంద్రస
ద్భావుల సర్వయాదవులఁ బార్థ ననుం దగనన్పి పుచ్చవే 146
క. ద్వారకకుఁ బోయివచ్చెదఁ, గౌరవపతి కిత్తెఱంగు[1] కార్యజ్ఞానో
దారుఁడ వగునీ వొచి, త్యారూఢము గాఁగఁ జెప్పు మగు సమయమునన్. 147
తే. అవ్విభుఁడు వోయి వత్తుగా కనక పోను
మేనుఁ బ్రాణంబుఁ దనయులు మిత్త్రగణము
బంధులును నర్థచయము నపార్థివేంద్రు
సొమ్ము తదనువర్తనము వ్రతమ్ము నాకు. 148
వ. కావున. 149
క. మనము కరినగరమునకుం, జని పుణ్యాత్ముని నజాతశత్రుని నెలమిం
గని తగునవసరమున నిప్పని విజ్ఞాపించి యతని పనిచినభంగిన్. 150
క. నడతము పోద మనుడుఁ గవ్వడి గొండొకవడి విచారవన్మానసుఁడై
కడు మే లటు సేయుద మని, యొడఁబాటుంబలుకు వలికి యొయ్యన పిదపన్.
వ. అమ్మహాత్ముతో ని ట్లనియె. 152
చ. అనికిఁ [2]దొడంగునప్పుడు మదాత్మ గలంగినఁ గొన్ని తత్త్వబో
ధనమహనీయవాక్యము లుదాత్తకృపం దగ నీవు సెప్పితే
మనమున వానియర్థములు మాధవ నిల్పఁగఁ జాల నైతి న
వ్వినుతవచస్సుధారసము వీనుల నింకొకమాఱు నింపవే. 153
క. అనిన నగుచు నొకకేల నతని గౌఁగిటఁ జేర్చి బుద్ధి తత్త్వవిహీనుం
డును శ్రద్ధారహితుఁడు నై, తని దూఱి ముకుందుఁ డిట్టు లను నాతనితోన్.
తే. [3]బ్రహ్మపద వేదనమునకుఁ బరమహేతు

---

1 కార్యవిధిజ్ఞో, దారుఁడ. 2 గడంగునప్పుడు. 3 బ్రహ్మపదవిత్త్వమునకును.

భూతములు నాఁటివాక్యముల్ బుద్ధిఁ దన్మ
హార్థములు నిల్ప వైతి శక్యంబె యింక
నవ్వచనములు సెప్పంగ నలఘుశౌర్య. 155

శ్రీకృష్ణుం డర్జునునకుఁ దత్త్వజ్ఞానస్థిరీకరణము సేయుట.

వ. తద్విషయం బగునది యొక్క యితిహాసంబు గల దాకర్ణింపుము నాకడకు నొక్క
విప్రోత్తముండు వచ్చిన నేనును దత్త్వజ్ఞానంబు తెఱం గుపదేశింపవే యనుట
యు నతండు కాశ్యపనామధేయుం డగు నొక్క ధరామరుం డొక్కెడ విజితేం
ద్రియుండును జ్ఞానవిజ్ఞానశాలియుఁ ద్యక్తసంసారపరిగ్రహుండును బ్రబుద్ధ
సేవితుండును నగు నొక్క సిద్ధునిం గాంచి సంభృతవినయుం డై శిష్యత్వంబున
భక్తి నాశ్రయించిన నమ్మహాద్విజునకు నమ్మహనీయుండు సెప్పినవాక్యంబులు
సెప్పెద నవధానంబుతో వినుమని పల్కి మదీయవదనంబునం జూడ్కి నిలిపి
యి ట్లనియె. 156

ఆ. అట్లు భక్తిఁ దన్ను నాశ్రయించిన శుచి,త్వాధికుండు నిర్మలాత్మకుండు
నతులవినయపరుఁడు నగువిప్రవరుని వీ,క్షించి యిట్టు లనియె సిద్ధవరుఁడు. 157

సీ. పుణ్యంబు లగుకర్మముల నెప్పుడును జేసి,యింపారు చుండు నైహికసుఖంబుఁ
ద్రిదివంబుఁ బడసితి ధీయుత యత్యంత,యత్నలబ్ధం బైన యట్టిపదము
పదపడి యొకమాత్ర భ్రంశంబు నొంది కా,మక్రోధముఖచిత్తమలవిశేష
ములఁ బొరిఁ బొరి జన్మమును మరణంబును,గలుగంగ నేను దల్లులను దండ్రు

తే. లను సహోదరులను బుత్త్రులను ననేక,జాతికలితులఁ గాంచితిఁ జన్నుఁబాలు
వివిధభంగులదానిఁ ద్రావితి సుహృద్వి,యోగధననాశదుర్దశలొందెఁ బెక్కు.

క. మానసశారీరము లగు, నానావేదనల వివిధనరకగతుల దుః
ఖానేకత్వ మొనర్చువి,మాననవధబంధనప్రమర్దనకృతులన్. 159

వ. అనుభవించుచు నుండి విసివి లోకతంత్రంబు పరిత్యజించితిఁ బదంపడి యాత్మ
ప్రసాదంబున నిట్టిసిద్ధి వడసితి నింక లోకంబుల నాలోకింప నాకుం బ్రజాసర్గంబు
గలయంతగాలంబును శుభంబ నిరంతరం బై కలుగుచుండు నే నంత కంతకు
నెక్కుడులెస్స యగుదశలను బొందుదు బ్రహ్మసంగంబు సులభంబ యని పలికి
మఱియును. 160

ఉ. ప్రీతుఁడ నైతి నీదెసఁ బరిస్ఫుటభంగిని జెప్ప మెద్ది నా
చేత నుపాస్తిమైఁ బడయఁ జేరితి నీ కది గల్గునట్లు గాఁ
జూతు నవశ్యముం వినయసుందర నన్ను నెఱింగి వచ్చి తీ
వీ తెలి వస్మదీయమతి కించిన నిన్నుఁ బరిగ్రహించితిన్. 161

క. అనుడు నతఁడు హర్షించుచు, ననుఁ బరతత్త్వప్రబోధనమునఁ గృతార్థా
త్మునిఁ జేసి జన్మమృతిదుః,ఖనిరాస మొనర్చు పరమకారుణ్యనిధీ. 162

వ. అనుచుం దచ్చరణంబులు గరంబుల నవలంబించి ప్రణతి యాచరించి కేలు
మొగిచి యున్న నయ్యుర్వీసురోత్తముతో నాసిద్ధసత్తముండు నీకుం బరిపాటిం
జెప్పెద సావధానమానసుండ వై యాకర్ణింపు మని యిట్లనియె. 163

ఆ. ధర్మసాధనంబు దనువు ధర్మము పరిజ్ఞానదాయి యట్లు గాన తనువు
నోమ వలయు మర్త్యుఁ డేమిట నేమఱ, కాత్మహితము గోరి యనఘచరిత.

వ. ఏమఱుటల తెఱంగు వివరించెద. 165

సీ. తనసత్త్వమును బలంబును దన కయ్యెడు,కాలంబు నారయఁగాఁ దలంపఁ
డాహారములు గొను నవియును నగునవి, గానివి యనువివేకంబు బుద్ధిఁ
జొనుపఁడు బహుళభోజన మొకమరి సేయు, నొకమరి దుర్భిక్ష నుపవసించు
గతకాలమును నపక్వంబును గురుదుష్ట, విషమవిరుద్ధమువిపులరసము
తే. నైనయన్నము దా నరయక భుజించుఁ
గుడుపుపైఁ గుడ్చు దిన నిద్రఁ గూరు సురత
పరత నొందుఁ బెల్లాయాసపడు విమూఢుఁ
డతని బాధించు దోషత్రయంబుఁ గెరలి. 166

వ. అని చెప్పి. 167

శ్లేష్మాదిరోగవికారంబుల నిరూపించుట

ఆ. అర్హాకర్మలోప మవచయ మొనరించు, ననఘ దేహమున కనర్హావేగ
ధారణములు రోగతతి జనింపఁగఁ జేయుఁ,గామరోషములను గాయ మెడలు.

క. అత్యంతప్రబలంబులు, పైత్యవికారములు రేఁగి ప్రాణములకు శీ
ఘ్రాత్యయముం జేయు మహా,ద్ధత్యంబున నెలవు వెడలఁ దఱిమి సుచరితా.

తే. అవ్వికారంబు లెక్కుడై యడరి యచ్చ
టిచటు భిన్నంబు సేయు నయ్యెడలు మర్మ
నామకంబులు మర్మభిన్నత్వ మెట్లు
సేయ కుండుఁ బరిచ్యుతి జీవమునకు. 170

క. వినుము తెలియంగ శ్లేష్మం, బనుదోషం బారఁ బరఁగి యవయవములు జా
డ్యనిరూఢంబులుగాఁ జే,యును లోపలిబయలు నెల్లనొయ్యన కప్పున్. 171

వ. పదంపడి. 172

క. కుత్తుకకు నడ్డపడు నో, ర్పొత్తిలి పోనీక యూఁగు నూర్ధ్వశ్వాసం
బెత్తఁగఁ జేయును జీవుం, డత్తనువున నుండ నేర కంతట వెడలున్. 173

క. స్రోతోమార్గంబులఁ జూ, వే తమ కర్హంబు లైనవిషయంబులఁ బ్ర
స్ఫీతమతిం జాతురో,పేతము లై యింద్రియంబు లేనును బుట్టున్. 174

క. స్రోతోమార్గములు గఫము,చేత నిరుద్ధంబు లైనఁ జెడు నింద్రియజా

తాతతశక్తులు దానను, వీతము లగుఁ జేష్టితములు విను మనుజులకున్. 175

తే. వాయు వంగంబులందు దుర్వ్యాప్తిఁ గదిరి
నొవ్వుఁ దెవులును బుట్టించుఁ గ్రొవ్వు సెఱచు
సందు లెడలించుఁ గ్రమమున నెందుఁ బరఁగి
తనువు [1]మ్రానుగఁ జేసి జీవుని వెలార్చు. 176

క. నాలుక యాడుట కేలుం,గాలు ముడుఁపఁ జాఁప నగుట కాయంబునయం
దీలీలలు వాయుగతు, ల్మే లే నివి గలుగుఁ దక్కుమే లమలాత్మా. 177

క. ఎక్కటి యిట్టివి దోషము, లొక్కొకమరి రెండుమూఁడు నొగవి బెరయుఁ దా
నక్కడు సన్నిపాతం, బక్కజముగఁ దనువుఁ బాపు నది జీవాత్మున్. 178

క. ఈవిధమున వెడలి చనిన, జీవుఁడు నిజకర్మజాలసిద్ధగతులకుం
బోవుం దద్భవసుఖదుః,ఖావేశముఁ బొందు చుండు నయ్యైయెడలన్. 179

క. కృతకర్మఫలము దెగఁ గుడి,చి తనకుఁ దగినట్టిపుట్టు సెందు మగుడ ని
ట్టి తెఱంగున జీవాత్ముఁడు, గతాగతము లనుభవించుఁ గల్మషరహితా. 180

క. పాపాత్ములు నరకముఁ బు,ణ్యోపేతులు దివము విధినియుక్తి నవశతం
బ్రాపింతురు గావున ని,ర్లేపం బగుమోక్ష మొంద లే రట్టిజనుల్. 181

తే. ఊర్ధ్వగతి కేఁగుమానవు లుండునట్టి, నెలవు లార్యులు శాస్త్రసునిశ్చయమునఁ
గని యెఱింగింతు రవి నీవు వినుము నీకుఁ, దెలియునట్లుగఁ జెప్పెద ధీసమగ్ర.

తే. సోముఁడనఁ దారకము లనసూర్యుఁ డనఁగఁ, గలుగు తేజస్విమూర్తుల నెలవులందు
ధర్మపరులుండుదురు తారతమ్యములకు, మనసు లెరియునట్టివిగడుమంచివగు నె. 183

క. అదియును గాక ఫలంబులు, దుది ముట్టఁగఁ గుడిచి వెడలఁ ద్రోవఁ బడుదు ర
ట్టిది సౌఖ్య మగునె శాశ్వత,పదంబు మోక్షంబ కాక భవ్యవిచారా. 184

వ. అని చెప్పి గర్భావాప్తిప్రకారం బెఱింగించెద విను మని పలికి సిద్ధుం డాభూ
సురున కిట్లనియె. 185

తే. అశుభములును శుభమ్ములు నైనకర్మ,ములఫలంబులు గుడువక పోవఁగాదు
మన్యువశగతమైనయాత్మకు నుదాత్త,చరితయది కారణము సువ్వెజన్మమునకు. 186

క. ఎనయఁగ శుక్లము శోణిత,మును బెరసి వెలంది గర్భమున నెలకొను న
ప్పని బ్రహ్మశక్తి బీజ,త్వనిరూఢిం బొనరు నవి వొదలుఁ బిండం బై. 187

క. విను మాబీజము పిండము, తనువునఁ జైతన్యరూపతం బరఁగి శిరం
బును గేలుఁ గాలు నుదరం,బు నురము వెన్ను ననునంగముల నేర్పఱుచున్. 188

వ. అని చెప్పి. 189

క. జననార్హవేళ వెలువడి, తనతొల్లిటికర్మములకుఁ దగినవివిధవ
ర్తనములఁ బొందు నవి దెగినఁ, జని మఱియుం బుట్టుఁ గర్మసంతతికిఁ దగన్. 190

---

1 మానుగఁ. 2 ల్మలైనం గలుగు దక్కులే విమలాత్మా.

క. నరుఁ డెంతకాలమేనిం, బరమం బగుముక్తిపదముఁ బడయక యుండుం
బురుషవర యంతకాలముఁ, బోరిఁ బోరి నిబ్భంగిఁ జావుఁ బుట్టువు నొందున్.

సీ. కావున ముక్తికిఁ గారణం బగుదాని, నేర్పడఁ జెప్పెద నెఱిఁగికొనుము
దానంబు శమమును దమమును బ్రహ్మచర్యంబును వ్రతపరిరక్షణంబు
దయయును బరధన దారవర్జనమును, [1]నియమయమేంద్రియనిగ్రహములు
జననీజనకగురుజనపూజలును దేవ, తాతిథిపితృదేవతార్చనములు

తే. సత్యమును శౌచమును శుభసంవిధాన
నిరతియును ధైర్యమును క్రౌర్యనిరసనమ్ముఁ
గలిమి పుణ్యవృత్తం బిది గలుగునరుఁడు
మొనయు దీని నూఁతగఁ గొని మోక్షమునకు. 192

క. పదపడి ధర్మాచరణము, వొదలుం దత్సూక్ష్మవిధము బుధజనులకడం
గదలక నిలిచి యెఱిఁగికొన, విదితం బగు వారిశీలవృత్తములఁ గడున్. 193

క. వారలు సెప్పెడిశాంతో,దారవచనసమితి వినఁగఁ దద్గతబహుళగం
భీరార్థము లంతఃకర,ణారూఢము లైనఁ బొరయ దాపద లెందున్. 194

సీ. వ్రతపరినిష్ఠమై వర్తించుచుండి యిం,ద్రియవిజయమును శాంతియును గలిగి
బ్రహ్మైకభజనతత్పరుఁ డగుచుండెడు,నతనికి బ్రహ్మంబు హుతవహుండు
సంస్తరంబును యోగ్యసమిధలు జలమును,మంత్రంబు గురుఁడు బ్రహ్మంబ యుట్టి
సచ్చరణంబు సూక్ష్మబ్రహ్మచర్యంబు, దీనియం దుత్తమస్థిరత గలుగు

తే. వాఁడు హర్షశోకోద్దామవాయుహతుఁడు
గాఁడు మేదురమోహాంధకారమున వె
డంగుపడఁడు సంసారనిస్సంగసిద్ధిఁ
బొందుఁ గాలక్రమమున సప్పురుషవరుఁడు. 195

వ. అని చెప్పి మఱియును. 196

తత్త్వజ్ఞానవిశేషప్రదర్శనము.

సీ. ఆదిసృష్టిఁ బ్రధాన మనుతత్త్వ మంబుజా,సనుఁడు గల్పించి చేతన మొనర్చె
క్షర మండ్రు దానిఁ దత్పర మగుతత్త్వంబు,నక్షర మనియును నమృత మనియు
నార్యులు సెప్పుదు రమ్మిథునంబున,యందు సంపన్నంబు లఖిలభూత
జాలంబులకును సంజనకంబు లై నబీ,జము లిది శ్రుతివాక్యసంభృతార్థ

తే. మతఁడు గలిగించె గమనము నాగమనము
జీవరాశికిఁ గావున నావిధమున
నది భ్రమించుచు నుండఁ బుణ్యాతిశయము
కతన జీవాత్మఁ డొకఁడు దక్కఁ గాంచినపుడు. 197

---

1 నియమంబు నింద్రియనిగ్రహంబు.

క. విను సుఖదుఃఖము లచిరము, లనియుం దను వశుచి యనియు నఖిలపదార్థం
బును నశ్వర మనియుం గర్మనిరూఢత జాడ్య మనియు మది నూహించున్.
క. ఊహించి తన్నుఁ గప్పెడు, [1]మోహావేశంబు ద్రోచి మోక్షపదప్రా
ప్తీహను సంసారాబ్ధ్యవ,గాహనముం జేయ కుండు గతకల్మషుఁడై. 199
వ. అని పలికి వెండియు. 200
క. జనిరుగ్జరామరణములు, గని ప్రకృతివిధంబు లెస్సగా నెఱుఁగుటఁ ద
జ్జనితక్లేశమునకు విసి, విన మర్త్యులు పరమపదము వెదకుదు రనఘా. 201
సీ. అట్టివా రిట్టివారగుట మేల్ గనికొని, యజనంబుఁ బూతంబు నైనచోట
నాసీనుఁడై హృదయంబున నొకచింత, యును లేక యూఱడి యుండ యడరి
తోఁచుతోఁపుల నెల్లఁ దోడ్తో నడంచి ని,రాలంబనుం డైనయతఁ డొకండు
సర్వమిత్త్రుండును సర్వసహుండును, నిర్జితేంద్రియుఁడును నిర్భయుఁడును
తే. గామకోపవిహీనుఁడు శమఘనుఁడు నైన
యతఁ డొకండు మానాభిమానాపగమము
సర్వభూతాత్మకత్వదర్శనముఁ గలుగు
నతఁ డొకండు వీరలు గందు రనఘ ముక్తి. 202
సీ. బలయులాభాలాభములుఁ బ్రియద్వేషంబు,లును సుఖదుఃఖములును సమంబు
లై యుండు నెవ్వని కాసపాటును నవ, జ్ఞతయు నెందును లేక సర్వధర్మ
తంత్రలోలుండును ధర్మశీలుండుఁ గాఁ, డెవ్వఁడు గూర్చువా రొవ్వ కుండు
వా రని తనకు నెవ్వరును గల్గక త్రివ,ర్గేచ్ఛ యెవ్వనిచేత నీఁడ విడువఁ
తే. బడు నకర్మభావంబుఁ దాపత్త్రయాప
గమము వైరాగ్యసుస్థిరత్వమును గల్గు
నరయ నెవ్వనియం దేని నతఁడు నతఁడు
నతఁడు నతఁడును గందు రవ్యయపదంబు. 203
క. అసమాలంబ మశబ్దము, రసగంధస్పర్శరూపరహిత మగుణ ము
ల్లసితగుణ మగు వెలుఁగు ప్రభ్యసననియతిపరుఁ డొకండు వడయుం బుత్త్రా.
తే. సర్వసంకల్పవర్జనశాలి యగుచుఁ, బరమశాంతి చిత్తంబునఁ బట్టుకొల్పు
నతఁ డనింధనానలమున ట్లల్లఁ బొందు, వికృతివర్జిత మైననిర్వృతి కృతాత్మ.
వ. అని నిర్దేశించి యోగిజనానుభావ్యం బైననెల వెఱింగించెద నని పలికి యోగులు దాన నాత్మదర్శనానందంబు నొందుదు రనధావంబున నాకర్ణింపు మని యిట్లనియె. 206
ఆ. అనఘ ముంజగర్భ మగునిషీక నిదర్శ,నంబు గాఁగఁ గనుఁగొనంగ వలయుఁ
దనువు ముంజ మాత్మ దదిషీక నిష్కర్ష, విధము సుప్తు యోగవిదునివెరవు.
క. తనువువలన నిష్కర్షం, బొనర్చి జీవాత్ముఁ గాంచు యోగివరుండ

1 మోహాతిశయంబు.

య్యను బొదవి యట్లు దన్నుం, గనినప్పుడు జననమరణగతులం దొఱఁగున్.

క. ముక్తుండు జరామరణవి, యుక్తుం డై హర్షశోకరోగ మెడలి స
ద్భక్తులకును నప్పద మీ, శక్తుం డగుఁ జువ్వె బ్రహ్మచర్యముపేర్మిన్. 209

ఆ. ఒడలి యస్థిరత్వమూహించి యాత్మయం, దధికనిష్ఠ గలుగునతఁడు సకల
భూతకోటివలనఁ బొందఁడు భయము రా,గాదిదుఃఖములకునగపడండు. 210

క. విను యోగయుక్తునకు శ, స్త్రనిహతి జలబాధ యగ్నిదాహము మొదలై
చనునవ్వికారములు లే, వనఘ యతఁడు గోరఁ డైంద్ర మగుపద మైనన్. 211

క. తనయంద తన్ను లెస్సగఁ, గనుటం గడచినసుఖంబు గలుగదు లోకం
బున నెందు దాని కయ్యోఁడు, వినుతానుష్ఠానమునకు విసువమి వలయున్. 212

వ. అయ్యనుష్ఠానం బెట్టి దనిన. 213

క. తనయెఱిఁగిన తెరువున నె,మ్మన మంతర్వర్తిఁ జేసి మఱి బాహ్యగతిం
జన నీ కుండఁగ నది యెం, దనువునఁ బడు నిలుప వలయు నచ్చట దానిన్.

వ. అది యెట్లనిన. 215

తే. దంతములు జిహ్వ గుత్తుక తాలుతలము
గంఠనాళంబు హృదయం బగణ్యచరిత
మఱియు లోపల నెచటికి మనసు మొఱఁగెఁ
దాఁ గదల్పక యచటన యాఁగవలయు. 216

వ. అని చెప్పె నని చెప్పి నాతో శిష్యుం డని మఱపువం బలికి తలంచికొని కొండొక నవ్వుచు నవ్విప్రుండు నా మొగంబు సూచి యచ్యుతా యాసిద్ధుం డనువాఁడ నేన కదా నీయెఱుంగనియదియునుం గలదె మఱియు నక్కాశ్యపనామధేయుం డడిగిన తెఱంగు దానికి నుత్తరంబు నాయిచ్చినవిధంబును విను మని యి ట్లనియె. 217

ఆ. కేలు మొగిచి వినయశాలి యమ్మేధావి, విశదకరుణఁ జెప్పవే మహాత్మ
పరమమోక్షకరణపరిణతం బైనయు,దాత్తసూక్ష్మసుకరధర్మ మనియె. 218

వ. అనిన నవహితుండ వై యాకర్ణింపు మని పలికి యి ట్లంటి. 219

ఆ. పాలకడవ పెక్కుపసులలో డించిన, యాతఁ డెట్లు దాని నరసికొనుచు
నుండు నట్లు లోన నునిచినమనసు నే, మఱక యాత్మ వెదకు తెఱఁగు మేలు. 220

క. ఈ తెఱఁగున నుద్యుక్తుం, డై తెలి వొందినమనంబునతులవివేక
ఖ్యాతి మరిగించి శశ్వ,ద్ద్యోతిత మగు బ్రహ్మముం జతురయోగి గనున్. 221

తే. అయ్యనాదితత్త్వము చక్షురాదికంబు, లైనయింద్రియములకు గ్రాహ్యంబుగాదు
సకలమలనిరాసాజ్యప్రసన్నతరమ,నఃప్రదీపంబు దద్దర్శనం బొనర్చు. 222

క. కలయంగ నెల్లయెడలం, దలలును లోచనములును బదంబులు హస్తం
బులు నై యాతత్త్వం బుజ్జ్వలభంగి వెలుంగ యోగవంతుఁడు గాంచున్.

క. తను నేర్పరించి కేవల,మును శాంతము నైనతత్త్వమును సంతతముం
గనుచున్నఁ దన్ను నెఱుఁగం, గనుఁ జీకటిఁ బాపువెలుఁగు గలుగుం బుత్త్రా. 224

వ. బ్రహ్మవిద్యారహస్యంబు సర్వంబు నీకుం జెప్పితి నీ వింక సుఖవి గమ్ము పొమ్ము నేనుం బోయెద నని యామంత్రణంబు సేసిన నపాస్తసంశయుం డయి యా శిష్యుం డరిగె నిట నిన్ను దర్శింప వచ్చితి నని పలికి యమ్మహాద్విజుం డంతర్హితుం డయ్యెఁ బరమహితం బైన యీవాక్యసంతానంబు సమవధానంబున వినంబడియెనే పాండవమధ్యమా నాఁడు రథస్థుండ వయి నిన్ను నేతదీయం బయిన యర్థజాతంబు వినిపించితినని యప్పురుషవరుతోడం బురుషోత్తముండు వెండియు ని ట్లనియె. 225

సీ. వ్యామిశ్రమతి యగువతనికి నకృతాత్ముఁ, డైనవానికి నవధానరహిత
చేతస్కునకు నిది సెప్పఁగా దేఁ దొల్లి, దెలియంగఁ జెప్పితి దేవతలకు
గాండివి నీవు దక్కఁగ నిది మర్త్యులా,కర్ణింపఁ దగువారు గలరె యొరులు
పరమరహస్య మీపరిపాటి దీని న,య్యమృతవస్తువు గని యఖిలదుఃఖ

ఆ. ములుఁ దొఱంగి నిత్యముక్తత వెలుఁ గొందు, నరుఁడు వైశ్యులైన నాతులైన
శూద్రులైనఁ గంద్రు సువ్వ యిమ్మెయి ముక్తి, బ్రాఁతె బ్రాహ్మణులకు రాజులకును.

క. వినిపించితి నిను బోధం,బునకు నుపాయంబు ఫలసముదయము మోక్షం
బును సౌఖ్యనిర్ణయము ని,క్కనుట గడవ సుఖము లొందుగలవే యరయన్.

ఆ. శ్రద్ధ గలిగి లోకసంగ్రహసంగంబు, నీడ విడిచి యెవ్వఁ డీయుపాయ
ముల భజించు వాఁడు మోక్షలక్ష్మికిఁ బతి, యగు నొకింత సందియంబు వలదు.

క. చెప్పం గలయది యెల్లను, జెప్పితి నీ కింత గడవఁ జెప్ప నొకఁడు లే
డిప్పాట నెలల నాఱిటఁ, జొప్పడు యోగంబు నియతిశుద్ధాత్మునకున్. 229

వ. అని యిట్లు కృష్ణుండు జిష్ణునకు నధ్యాత్మవిద్యావిషయంబు లగువాక్యంబులు సెప్పె నని చెప్పిన విని యన్నరనారాయణులు మఱియు నెవ్విధంబున వర్తించి రని యడుగుటయు. 230

చ. గుణసమతానుభూతివ్యాతికోవిదసారవివేకభవ్య చా
రణసురసిద్ధసాధ్యఖచరప్రముఖాఖిలభూతసేవ్య వీ
క్షణకలనాకృతార్థమునిసార్థబహుస్తుతివాక్యరత్నభూ
షణమహనీయఖేలన నిసర్గకృపాకృతలోకపాలనా. 231

క. నవ్యత్వపురాణత్వన,శావ్యపనయదున్నిరూపసౌందర్యా వే
దవ్యాసవాక్ప్రకాశిత, దివ్యధురాధుర్య యోగిధీసత్కార్యా. 232

మాలిని. భువనభవనదీపస్ఫూర్తితేజోవిలాసా
సవితృశశిమయత్వస్ఫారచక్షుర్వికాసా

వివిధనిగమవిద్యావేద్యసూక్ష్మ ప్రభాసా
పవనవిజయలీలాప్రౌఢచేతోనివాసా. 233

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యశ్వమేధపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, ద్వితీయాశ్వాసము.

శ్రీసుఖనిష్పాదనకే
లీనసక్తపదారవిందలీలా సతతా
ధ్యానవికాసిసమాధిస
మాసాదితశాంతిలోల హరిహరనాథా. 1

బ్రాహ్మణగీతలు.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 2

ఆ. అట్లు శౌరి పార్థు నంచితబ్రహ్మవి,ద్యాప్రబోధకంబు లైనయట్టి
వినుతవాక్యములు సవిస్తరముగ విని,పించి యతనివలని ప్రీతిఁ జేసి. 3

వ. వెండియు నిట్లని బోధించు. 4

సీ. భర్తృభార్యాకృతభవ్యసంవాదంబు, నభయనామకము నై యతిశయిల్లు
నట్టిది యొకయితిహాసంబు విను పార్థ, జననుతసమధికజ్ఞానవర్ణి
తాత్మకుఁ డైనమహాద్విజుఁ డొకఁడు వి,విక్తప్రదేశసేవిత్వనిరతి
నున్నెడ నల్ల నాసన్ననై వినయంబు, భక్తియు నెసఁగఁ దత్పత్ని ప్రణతి

తే. యాచరించి మహాత్మ యధ్యాత్మబోధ, భరితఁగాఁ జేయవే నన్నుఁ గరుణ పల్ల
వింప నని దయ వుట్టంగ వేఁడుటయును, మందహాసవిభాసియై మగువఁ జూచి. 5

క. ఈమాటకుఁ జారుముఖీ, నామది ముద మందెఁ గాన నాతికి నిది యే
లా మేటితలం పనుత్రో, పేమియు లే దోపి వినుము హితవచనంబుల్. 6

వ. నాయెఱింగినభంగిఁ జెప్పెద నని పలికి యయ్యతులవ్రతుం డాపతివ్రతకిట్లనియె.

సీ. వినను గానను జేయ వెర నైనయవి కర్మ,ములు వానిఁ గర్మకర్తలు సమస్త
సిద్ధిప్రదము లని చెప్పుదు రజ్ఞాన,తిమిరాంధు లై విను ధీరచిత్త
జగమున లేదు నిష్కర్మత్వ మెందేనిఁ, గలిగె నేనియును మౌర్ఖ్యముగ దాని
నిందింతు రెక్కుడు నెలఁ వడి యాత్మ నేఁ, గందు బ్రహ్మంబు నిష్కళత నందు

తే. వెలుఁగు నగ్నితో సోముండు గలసి మిథున
ధర్మమం దెప్డు నడపి భూతములఁ దాల్చు
నజుఁడు మొదలుగ నక్షరోపాస్తి యందుఁ
జేయుదురు శాంతి నింద్రియజిత్త్వ మొంది. 8

వ. అక్షరంబు తెఱం గెఱింగించెద. 9

సీ. స్పర్శంబు రసము రూపంబును శబ్దంబు,గంధంబుఁ గా కున్కి కారణముగఁ
ద్వక్కున జిహ్వ నేత్రమున శ్రోత్రంబున, ఘ్రాణంబునను బరిగ్రహవిధాన
మాచరించుటకు లోనై యుండ దాతత్త్వ, [1]మమలినబుద్ధ్యవగమము దానిఁ
బ్రాపించుఁ బ్రాణాది పంచవాయువులును,విను దానిలన వర్తనముఁ బొందు

తే. నంద డిందుఁ బ్రాణంబు నపానమును స
మాననామకవ్యానమధ్యమున నడచు
మెలఁగుచుండుఁ బ్రాణాపానములకు నడిమి
దెస నుదానంబు శ్రుతి యిట్లు దేటపఱిచె. 10

క. నెలకొని ప్రాణాపానం,బులఁ బురుషుఁడు సుప్తుఁ డైనఁ బొలఁతి విలీనం
బు లగు సమానవ్యానం,బులు యోగులు సంశయంబుఁ బొందరు దీనన్. 11

క. విను తెలియంగ నుదానం,బున సుప్తుం డైనఁ బ్రాణము నపానంబున్
వనజనిభలోచనా పురు,షుని విడువవు యోగిజనుల చూపి ట్లుండున్. 12

అంతర్యాగప్రకారంబు నిరూపించి చెప్పుట

వ. ఇవ్వాయువు లేనును మనంబును బుద్ధియుం గూడ నీయేడును వైశ్వానరునకు జిహ్వాలు వైశ్వానరుం డనఁ బ్రాణులదేహంబులం దగ్నిరూపంబున వెలుంగుచున్నయాత్ముండు ఘ్రేయంబును భక్ష్యంబును దృశ్యంబును స్పృశ్యంబును శ్రావ్యంబును మంతవ్యంబును బోద్ధవ్యంబును నగునీసప్తసంఖ్య సమిధలు ఘ్రాతయు భక్షయితయు ద్రష్టయు స్ప్రష్టయు శ్రోతయు మంతయు బోద్ధయు నయిన యీయేడ్వురును వరుసన ఘ్రేయాదు లయినహవిస్సు లేడింటిని వేల్చు ఋత్విజు లిది సప్తహోత్రృవిధానప్రకారంబు వైశ్వానరువదనంబులు పది యుదిగ్వాయుసూర్యచంద్రపృథివీపావకశక్రవిష్ణుప్రజాపతిమిత్రాత్మకంబులు శబ్దస్పర్శరూపరసగంధవక్తవ్యకర్తవ్యగంతవ్యవిసర్గానందంబులు హవిస్సు లీపదింటిని గ్రమంబున నాహుతులు సేయుహోతలు శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణవాక్పాణీపాదపాయూపస్థంబు లయినదశేంద్రియంబు లిత్తెఱంగు దశహోత్రృవిధి యీరెంటిని నెఱింగి యిం దేవిధంబుననేనియు జీవాత్ముం డుపద్రష్టగా నంతర్యాగంబు నడపుయోగిజనంబులు జననమరణవిముక్తు లగుదురు బహిర్యజ్ఞపరులు గమనాగమన భ్రమణంబులం బొందు చుండుదు రని చెప్పి వెండియు. 13

1 మమలినబుద్ధ్యుపగమము.

క. విను ప్రాణవాదికరూప, త్వనిరూఢిం బుట్టు వాక్కు దాని వెనుదనుక
మనము పురుషార్థబుద్ధిం, బను పడి యని చెప్పె సతికి బ్రాహ్మణుఁ డనఘా. 14

క. విని యావిప్రునితో ని, ట్లను నయ్యేలనాఁగ మన మనఘ ప్రేరేపం
గ నెగయు వాక్కు దదనువ, ర్తనము మనంబునకు నెవ్విధంబునఁ గలుగున్. 15

వ. అనవుడు నతండు. 16

చ. మనసు నుదానవాయువును మానిని గూడి వెలార్చు వాక్కు నా
త్మునివలనన్ భవద్వచనమున్ జనతానుభవంబు [1]చొప్పవై
నను విను కార్యమున్ గుఱిచినం దగ వాగనువర్తనంబు సే
యన వలసెన్ మనంబునకు నమ్మెయి గల్గుట నట్లు సెప్పితిన్. 17

వ. అని పలికి మఱియు నమ్మహీసురోత్తముం డిట్లనియె. 18

క. మనసును [2]వాక్కును మాలో, ననఘచరిత యెక్కు డెవ్వ రని యంభోజా
సను నడిగిన నతఁ డెక్కుడు, మన మనవుడు వాణి యక్కమలభవు తోడన్. 19

వ. ఏను నీకుం గామదోహిని నయి యుండ నన్నెట్లు దక్కువగాఁ బలికి తనిన నతండు స్థావరంబును జంగమంబును నన నాకు రెండుమనస్సులు గల వందు స్థావరంబు నాయొద్దను జంగమంబు నీకడను నిలుచు భవద్గోచరత్వంబునం బరఁగువర్ణంబు మంత్రంబు స్వరంబు జంగమమనస్సుగా నెగడు దానికంటె నీ వెక్కుడు నీకంటె నెక్కుడు స్థావరమనస్సు గావున నిమ్మాట యాడం గల దానవుగా వని నిర్దేశించె. 20

క. విను మమ్మెయినిర్దేశం, బున నవ్వాగ్దేవి మూర్ఛవోయినయ ట్లే
మిని బలుక కుండి పదపడి, వినయంబున నజుని శరణు వేఁడె లతాంగీ. 21

వ. అనిన బ్రాహ్మణి పతితో బ్రహ్మమాటకుం గొఱవోయినవాణి యేమిటం దేఱె నని యడిగిన బ్రాహ్మణుం డిట్లనియె. 22

క. ప్రాణాపానంబులయెడ, వాణి నిలుచుఁ గాన ప్రాణవాయు వొదవి త
త్త్రాణత్వ ముడిపె నది గీ, ర్వాణజ్యేష్ఠప్రభావవాసిత యగుటన్. 23

వ. ఇట్టి వని వాఙ్మనసప్రకారంబు లెఱుంగుట మోక్షంబునకు మూలం బింకను వాణీమనస్సుల తెఱంగు సెప్పెద వినుము. 24

తే. ప్రాణుఁ బొదువుట వాణి యపానుఁ జెంది
తా నుదానభూతాత్మయై తనువు విడిచి
వ్యానచేష్టితసర్వసంవ్యాప్తి నొంద
మనసు సుస్థితి నొందు సమానునందు. 25

వ. మనసు సుస్థితిం బొందుట ముక్తికిం గారణం బని చెప్పి వెండియు. 26

సీ. ఘోషిణి నాఁగ నఘోషిణి యన రెండు, తెఱఁగులు గలిగి వాగ్దేవి పరఁగు

---

1 చొప్పు మై. 2 వాకును దమలో.

సందఘోషిణి గరీయసి యుత్తమరసంబు, గోవుచందంబునఁ గురియుచుండు
నవ్యయరూపదివ్యప్రభావోజ్జ్వల, బ్రహ్మవాదిని యిట్లు బ్రాహ్మివిధము
గనుట మహానందకర మని చెప్పి య, విప్రుండు మఱియు నవ్వేలఁదితోడ

తే. వినుము ఘ్రాణాదికము లైదు మనసు బుద్ధి
యొకయధిష్ఠానమున నుండియును నెఱుంగ
వబల యొం డొంటివిషయంబు నలఘుకొనఁగ
ననిన వివరింపు మా తెఱం గనియె నింతి. 27

వ. అనుటయు నయ్యవనీదేవుం డయ్యువిద కిట్లనియె. 28

సీ. గంధంబు ఘ్రాణంబ కాని తక్కినయాఱు, నధిగమింపఁగ నోప వధిగమించు
రసము జిహ్వయ యితరము లాపనికిఁ గావు, రూపంబుఁ [1]జక్షుస్స యోపు నెఱుఁగఁ
బెఱయవి యెఱుఁగవు తెఱన సంస్పర్శంబుఁ, గాంచుఁ జర్మంబ తక్కటివి గానఁ
జాలవు శబ్దంబుఁ జాలుఁ బట్టంగ శ్రోత్రంబ యన్యములు దత్కారణమునకు

తే. వెరవు లేవు సంశయితసంవేదనంబు
మనసుకృత్యంబ యిక్కార్యమునకు నొంప్లు
సొరవు నిష్ఠ బుద్ధిన యగుఁ జొరఁగ నేర
వి త్తెఱంగున కపరంబు లెఱిఁగికొనుము. 29

ఇంద్రియమనఃపరస్పరసంవాదప్రకారము.

వ. అని చెప్పి మనస్సునకు నింద్రియంబులకుం దొల్లి గలిగినసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మింద్రియంబులు మనస్సుతో నేము నీవు నొక్కరూప యనుటయు మనస్సు వాని కిట్లనియె. 30

చ. చన దిటు లంట గం పెఱుఁగఁ జాలదు నాసిక [2]జిహ్వయుం జవుల్
గొన వెర వేదు రూపు గనుఁ గొంటకుఁ గన్ను వలంతి గాదు సో
కు నెఱుఁగుశక్తి చర్మమునకుం బ్రభవింపదు శబ్దజాతము
న్వినఁ జెవి కల్ప మేనియును నే ర్పొపఁ గూడదు నేఁ దొఱంగినన్. 31

వ. నిజంబుగా నేను దొఱంగితినేని. 32

ఆ. అప్రయోజనంబు లై యుండు నాఱిన, నిప్పులట్లు శూన్య నిలయములును
బోలె మీస్వరూపములు గాన మనలోన, నెక్కుడేన చూవె యింత నిజము.

వ. అనిన విని యింద్రియంబులు మనంబున కిట్లనియె. 34

సీ. ఇంతన ట్టిట్టిద యి ట్లైనయంతన, కలుగ నేర్చునె యధికత్వ మేము
తొలి గాఁగ నీ వొకవిషయంబు నేనియు, ననుభవించితయేని నధిక మగుట
గానంగ వచ్చు మాలో నొకం డడఁగిన, ననుభవింపుమ తదీయార్థ మట్లుఁ

1 జక్షునయోపు, 2 జిహ్వాకం జవుల్, గొనుటకు లేదు రూపు

గాక ఘ్రాణంబున గంధంబ జిహ్వ రసంబ చక్షువున రూపంబ వినుము
ఆ. చర్మశక్తిఁ జేసి సంస్పర్శవిషయంబ, శ్రోత్రయుక్తి శబ్దమాత్రకంబ
కాని యొంట నొంటిఁ గబళింపఁ జాల వె, ట్లధికతానిరూఢి కానపడితి. 35

క. మును మే [1]మాలంబించిన, వెనుకఁ గదా నీకు ననుభవింప వశం బో
మనసా [2]నీ వెంగిలి కా, దనుమా యవ్విషయ మెక్కడయ్యెడు మనలోన్. 36

క. నీ వడఁగిననుం బ్రాణముఁ, గానఁగ మాయంద బోధకం బగు ద్రవ్యం
బావర్తింపఁ గఁ జేయుట, గావించును నీకుఁ దెలివుఁ గనికొను మిదియున్. 37

సీ. అట్లు గా దిట్లని యనుశాసనము సేయఁ, గడునేర్చు శిష్యులకడకుఁ బోయి
వినిపింపఁ దొడఁగి యవ్వినుతార్థములు వార, లుగ్గడింపఁగఁ గనునొజ్జవోలె
మముఁ గొని విషయోత్కరము నీవు భోగ్యంబు, గాఁ జేసికొందు నీకలలు గన్న
యప్పుడు మాలేమి నవ్విషయంబు బొం, కైన వాకిలి లేనియాలయంబుఁ
ఆ. జెంది మరలినట్లు సేడ్పాటు నొరయుదు, గాక సత్యభుక్తి గలదె నీకు
నింతవట్టుఁ గాన్పు మేమును నీవును, గలసి పరఁగ భోగకలన గలుగు. 38

వ. అని యివ్విధంబున మనంబును నింద్రియంబులును సంవాదంబు సేసె నని
యప్పురుషునవరుం డానరవర్ణినితో వేఱొక్కండు విను మని యి ట్లనియె. 39

సీ. ప్రాణప్రభృతు లగుపవను లంభోరుహా, గర్భుని నొక్కటఁ గానఁ బోయి
యెక్కుడు మాలోన నెవ్వఁడు నావుడు, నవ్విభుం డెవ్వార లడఁగ నడఁగుఁ
దురు పెఱవార లెవ్వరికిఁ బ్రవర్తన, మొందిన నెల్లవారును జరింతు
రధికు లందఱకును నట్టివారలు మీకు, సనుఁ డని పలికినఁ జనక నిలిచి

ఆ. ప్రాణుఁ డాది గాఁగ [3]నందఱుఁ దమతమ, వలన నవ్విధంబు గలుగఁ దెలుప
నాతఁ డే నెఱుంగనా యది యట్టిద, వినుఁడు మీవిశేషవృత్తిభంగి. 40

తే. ఎప్పు డెవ్వరివలన నే చొప్పు గలుగు
నపుడ వా రెక్కుడగుదు రన్యోన్యమైత్త్రి
భావమునఁ దాల్పుఁ డొండొరుఁ బవనులార
పోరిఁ బరస్పరభావనాపరుల రగుఁడు. 41

వ. ఇత్తెఱంగున మీకు భద్రం బగుం బొం డని పుచ్చె న ట్లుపదేశించిన బ్రహ్మ
వాక్యంబుల వాయువులు సమత నొందె నని చెప్పి వాయువిషయం బైనయది
నారదదేవమతసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మని బ్రాహ్మణుండు బ్రాహ్మణి
కి ట్లనియె. 42

తే. దేవమతుఁ డనువిప్రుండు దేవమునివ,రేణ్యుఁ డగు నారదుని నొక్క పుణ్యభూమిఁ
గాంచి వినతుఁడై యాతనికరుణ నడసి, భక్తిరసము వొంగారఁ దత్ప్రాంతమునకు.

సీ. అల్లన చన నాతఁ డాదరంబున నిందు, రమ్ముండు మనుచుఁ గరమునఁ జూపు

---

1 మవలంబించిన. 2 నీవ యెఱిఁగి కా, దనుమా యెవ్విషయ. 3 బవనులుఁ దమతమ.

నెడ సమాసీనుఁడై కడు వినయంబున, హస్తముల్ మొగిచి దయాసమగ్ర
యెఱిఁగింపు పవనంబు లేనింటియందును, జాయమానం బగుజంతువునకుఁ
దొలితొలి యెద్ది దాఁ దొడఁగు వర్తింపంగ, ననవుడు నారదుం డతనితోడ
తే. వాయు వెయ్యది గర్భసంవాసమునకుఁ, జొనుపు జీవునిఁ దజ్జంతుజననవేళఁ
దొలుత దాని కనంతరకలితమైన,మారుతంబు ప్రవర్తించుమఱియు వినుము. 44
తే. పురుషునందు సమానంబుఁ బొలఁతియందు
వ్యానమును జువ్వ పొడమించు వరుస ననఘ
శుక్లమును శోణితంబును జాలు గల్గు
నయ్యుగంబును విధిచేర్పు నమరఁ బొంద. 45
క. విను సృష్టశోణితంబునఁ, బనుగొనుశుక్లంబువలనఁ బ్రాణుఁడు దగ వ
ర్తన మొందుఁ బ్రాణశుక్లము, లనూనహేతువులు గానపానుఁడు నడచున్. 46
క. చనుఁ బ్రాణుఁ డధోగతి నూర్ధ్వనిరూఢి నపానుఁ డివ్విధము గలయిూరెం
టను నగ్నిమయోదానం,బును వ్యానంబును సమానమును వర్తించున్. 47
ఆ. పావకుండు సర్వదేవాత్మకుండు ప్రాణంబునకు నపాననామమునకు
నంతరమున వెలుఁగునాభవ్యమూర్తియు, దానరూప మండ్రు తజ్జ్ఞజనులు. 48
సీ. విను మహోగాత్రంబులును శుభాశుభములు
సత్యానృతంబులు సదసదాహ్వ
యములును నైనద్వంద్వములు ప్రాణాపాన
ములకు నామాంతరంబులు దదీయ
మధ్యవర్తిత నొప్పుమహనీయవహ్ని యు
దానంబు దాని నిర్ద్వంద్వభావ
మాంతరయోగవిద్యాప్రవీణులు గండ్రు
పరమశాంతి యనంగ బ్రహ్మ మనఁగ
తే. నరయ భేదంబు లేదన్నయట్టు లుండు, నమ్మహావస్తువును నుదానాకృతియు య
నంగఁ జెవి యార విందుము నలినగర్భ, చేత నని దివ్యముని యిట్లు సెప్పెఁగరుణ.
వ. అని చెప్పి యింద్రియమనఃపవనంబులభంగులు గనుంగొనుట యాతత్త్వంబులకుఁ
బరమం బయినతత్త్వంబు గనుటకుఁ గతం బై యుండు నని పలికి యద్ధరామరుం
డారామారత్నంబును సదయంబుగా నవలోకించి యుత్తమరహస్యంబు సెప్పెద
నాకర్ణింపు మని యిట్లనియె. 50

జీవాత్మస్వరూపనిరూపణప్రకారము.

సీ. కరణంబు గర్మంబు గర్త యన్నేతద్వి, రాజితకారకత్రయముచేత
సకలంబు సంవ్యాప్తమైయుండు ఘ్రాణాదు,లునుమనంబునుబుద్ధియును బ్రవరులు
గరణహేతువు లండ్రు గంధాదివిషయసం, తతియు మంతవ్యబోద్ధవ్యములును

గర్మహేతువు లగుఁ గంపు గొనఁగ నానఁ, గాన ముట్టఁగ వినఁగాఁ దలంప
తే. నిశ్చయము దగఁ జేయంగ నేర్పు[1] లేదు
గలవు జీవాత్మునకు నవి కర్తృహేతు
భూతములు [2]వాన విషయానుభూతి నతఁడు
దొఱఁగునిష్ఠలు మోక్షహేతువులు సుమ్ము. 51

వ. కరణకర్మకర్తృకారకాత్మకుం డగుజీవాత్ముండు భోక్త యగుటఁ దక్క వివిధవిష
యమూర్తు లగుహవిస్సుల నుదాసీనత్వస్రుగ్గతంబులు సేసి వేల్చునిష్ఠ నాత్మ
స్వరూపం బగునవలంబు ప్రజ్వలితం బయి యవిద్యాధూమరహితం బగుచుం
బోలుచు నది మోక్షప్రకారం బట్లు గాక భోక్త యగునేని నట్టిద బంధప్రకారం
బని నిర్దేశించి ముక్తభావంబునకు మూలం బయినయోగయజ్ఞంబునం దేను
ప్రవృత్తుండ నై యున్నవాఁడ దానికి సర్వపరిత్యాగంబు దక్షిణ దాన సకలాత్ముం
డగునారాయణుండు ప్రీతుం డై స్వీకరించు నద్దశపేరు మునులు ముక్తి యని
చెప్పుదు రని చెప్పి యవ్విప్రుండు వెండియు. 52

సీ. శాస్త్ర మొక్కఁడ తచ్ఛాసనంబునన యేఁ, జరియింతు నొక్కఁడ గురుఁ డతండు
సెప్పినయర్థంబు చిత్తంబులో నుంతు, శ్రోత యొక్కఁడ తజ్జ్ఞాతబుద్ధి
నెగడుదు నొక్కఁడ నగవంగ విద్వేష్ట, హాని [3]ప్రాల్చినదిక్క ప్రాలి యెడరుఁ
గడపుదు గడవంగఁ గారణ మయ్యేడు, నెఱఁగు పెద్దలచేత నెఱిఁగినాఁడ
ఆ. వినుము దేవతలును మునులును బరమేష్ఠి, యొద్ద కరిగి మాకు నెద్దిహితమొ
యనిన నావిధాత యక్షరోపాసన, మనియెఁ గాన దుర్గ మబల కడతు. 53

వ. ఇంక నెక్కడ గడచెద మున్న కడచితిఁ గ్రోధతిమిరంబును లోభవ్యాళంబును
గామదస్యుదూషితంబును నగుదుర్గంబు గడచి యొకవనంబు ప్రవేశించితి ననిన
విని యవ్వనిత యవ్వనం బెట్టి దని యడిగిన నమ్మహాద్విజుం డి ట్లనియె. 54

ఉ. అంతకుఁ జిన్నలుఁ గా వెడక నంతకుఁ బెద్దలు లేవు దుఃఖ మ
త్యంతముఁ జేయ సౌఖ్య మెస లార నొనర్పఁగ నొండొకంటియం
దంతటి నేర్పు లేదు వెఱ పన్నది యేమియు నవ్వనంబు ని
శ్చింతతఁ జొచ్చి యున్ననరుఁ జెందదు నిర్వృతి సెందు నుగ్మలీ. 55

తే. కొన్నిటికిఁ బంచవర్ణముల్ గుసుమఫలము, లాదుఁ గొన్నిటి కేకవర్ణాంచితంబు
లవనిదములు గొన్నిటికి నవ్యక్తవర్ణ, కములు సౌరభ్యమాధుర్యసమధికములు. 56

వ. అవ్విపినంబున. 57

క. వృక్షంబులకుం గలుగును, దీక్షాగుణములును నతిథితృప్తికృతియుఁ బ
ద్మాక్షీ యతిథులు బ్రహ్మాస, దృక్షులు సౌఖ్యంపునిట్టఁ దేలుదురు మునుల్. 58

---

1 లేదు, కలదు జీవా. 2 వాని విషయానుభూతి. 3 ప్రాలినదిక్కు.

ఆ. కెలఁకులకును మింటికిని మేర లివి యన, రాదు గాన యయ్యరణ్యభూమి
వెలుఁగు లొండ్లు సొరవు వినుము క్షేత్రజ్ఞుండు,రవి దదీయసేవ భవముఁ బాచు.
క. మృగనయన బ్రహ్మసంభవ, మగుజలము వహించుచుండు నందులనదులున్
నగములు విను దానఁ దప,స్విగణం [1]బవ్యయపదంబుఁ జెందం గాంచున్. 60
వ. అట్టి దవ్విపినంబు. 61
ఆ. మానసీయనియతిమహితతపోధన,నంతు లైనయట్టివారు శాంతి
దాంతినిస్స్పృహతలుదలకొన సుసమాహి,తాత్ము లై వసింతు రందు సాధ్వి. 62
వ. అని చెప్పి మఱియును. 63
సీ. వినుము మూర్ఖుఁ జవిగొన దర్శనస్పర్శ,నము లాచరింప వినంగ నెలయ
నేమిసంకల్పంబు నెడఁ జేర్ప నిష్టార్థ,[2]ములను ననిష్టార్థములను గోరు
టయును నొల్లక త్రోచుటయును స్వభావకృ,త్యములవి గనుఁగొంచు నబల వానఁ
బొరయ నెట్లన్న మేల్ దొరకొనుఁ గోరక,యును బోదు కీడు ద్రోచినను దీని
తే. నెఱిఁగి యేను స్వభావంబు నెపఁ బయోజ,పత్త్రగతజలబిందువుభంగిఁ దాల్తు
నని యెఱింగించి బ్రాహ్మణుఁ డతివతోడ, మఱియు నిట్లను శాస్త్రవమథనకల్య.
వ. ఒక్కయెడ నధ్వర్యునకు యతికిం గలిగినసంవాదంబు సెప్పెద నాకర్ణింపు మధ్వ
ర్యుండు పశువుం బ్రోక్షించు చుండ యతి నిరీక్షించి యిది హింస గాదే యనిన
నతండు. 65
తే. ఛాగ మిది యరయంగ నాశంబుఁ బొంద, దూర్ధ్వలోకసుఖంబులనొందుఁగాని
శ్రుతులవాక్యముల్ నీకెక్కసూనృతంబు, లగున యేని నీవిట్లంట యనుచితంబు. 66
వ. అని వెండియు నప్పశువు నుద్దేశించి. 67
క. భూతములు నింద్రియంబులు, నాతతగుణ యాత్మ యోనులందుఁ గలయఁ బిం
డేతరుఁ డగుజీవుఁడు సౌ,ఖ్యాతిశయం బొందు నధ్వరాతిశయమునన్. 68
క. అని పలుకుటయును యతి యి,ట్లను ఛాగము పుణ్యగతికి నరిగెడుఁ బో యి
ప్పుని నీ కెవ్విధము ప్రయో,జనంబు సిద్ధించుఁ జెపుమ సమ్యక్ఫణితిన్. 69
వ. అనుటయు నధ్వర్యుం డతని కిట్లనియె. 70
క. ఆగమము పశువిధిం దగ, యాగ మొనర్చినఁ ద్రివిష్టపానేకమహా
భోగానుభూతిభవ్యస,మాగమ మది యనుట బొంకె యాగమవేదీ. 71
చ. అనవుడు హింస పాప మని యాగమవాక్యము లంద కాదె యేఁ
గని యిటు లంటి నన్న యతిఁ గన్గొని నీవు సమాధిఁ బ్రాణరో
ధనము మనోలయంబు సుకృతంబులు గా నొనరించి వెండి యో
గనిరతిఁ బొందె దత్తెఱఁగు గా దొకొ హింస దలంచి చూడఁగన్. 72
వ. అని పలికిన నయ్యధ్వర్యునకు నయ్యతిముఖ్యుం డిట్లనియె. 73

1 బవ్యక్తపదము. 2 ములను గోరుమ నుల్క మొదలఁ గోరు,

చ. పరమతపంబు గాఢపరిపాకము నొందినఁ జిత్సుఖాత్మకా
[1]క్షరము నచిత్తభూతగుణజాలతనుల్ క్షరముల్ వివేకితా
పరిణతిఁ బాపి చూచి యనపాయసుఖస్థితి నూఁది పొల్లలం
బొరయక త్రోపు హింస యనుబుద్ధి విమూఢత గాక బోధమే. 74

చ. అనవుడు నాతఁ డార్యవచనామృత మానినవాఁడు గీడు మేల్
గనుగొనఁజాలు నేను బశుకార్యమునప్పుడు మీ రనుగ్రహిం
చినక్రియఁ జూడ నేర్తుఁ జిదచిద్ద్వయముల్ విభజించి దాన హిం
సనము నొకింతయుం బొరయ జన్నము సేయుదు మేలు నొందుమన్. 75

క. అనుటయు నతనికి యతి యి, ట్లనుఁ బశుయజ్ఞమునకంటె ననఘ తపోయ
జ్ఞనిరూఢి మేలు గావున, వినిపింపఁ దలంచి యంటి వేయును నేలా. 76

వ. అనవుడు నమ్మాటకు నయ్యధ్వర్యుం డొడంబడియె నని చెప్పి యాభూసురవర్యుం
డాభామినితో నీయర్థంబున కొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము సహస్ర
బాహుం డగునర్జునుండు దుర్జయప్రతాపంబున నఖిలద్వీపంబులు నేలి వ్రాలి
తనకు నెదురు లేకున్న విజృంభించి పరశురాముం దొడరి యతనికి నత్యంతం
బప్రియం బాచరించిన నతండు బహుశాఖోపశాఖాశోభితం బయినపాదపంబు
నుఱుముగా నఱికి పడవైచినచందంబునం బరశుఖండితసర్వాంగునిం జేసె నంత
నిలువక తత్పక్షంబురాజులుం గూడికొని తదీయతనయులుం దారు నారాముని
యసన్నిధి నతనిజనకుం డగుజమదగ్నిం జంపినం బెంపారుకోపంబున నాటోపం
బెసంగ నాజామదగ్న్యుండు రాజుల నెల్లం దర మిడి యిరువదియొక్కమాఱు
పరశుధారపాలు చేసిన నతనికిఁ బితృదేవతలు సన్నిధి సేసి. 77

ఆ. పరశురామ నీవు బ్రాహ్మణుండవు నరే
శ్వరులఁ జంప నేల నలవ దుడుగు
మయ్య యనుడు నాతఁ డట్లన కుండుఁ డీ
రేను రాజపశువిధానమునను. 78

క. సారనియతిఁ బాటించి మ,హారోషాగ్ని పరితృప్త మగునట్టులు గా
వీరాధ్వరంబు సేసెద, వారింపక యరుగుఁ డనిన వా రాతనితోన్. 79

క. యజ్ఞంబులలోనఁ దపో,యజ్ఞం బుత్తమము దాని నాదరణమునం
బ్రాజ్ఞోత్తమ చేయుము స,ర్వజ్ఞుఁడు ప్రీతుఁ డగు శాంతరస మొప్పఁ జుమీ. 80

వ. అని చెప్పి మఱియు నిట్లనిరి తొల్లి యలర్కుం డనురాజు మనస్స్పృష్టంబు
లగునింద్రియంబుల కలిగి దివ్యాస్త్రంబులు ప్రయోగింపం జూచిన నవి
యయ్యవనిపతితో నయ్యస్త్రంబులం దారు సెప్ప మనియును రోషావేశంబునం
బ్రయోగించిన నతండ చెడు ననియునుం బలికి యొప్పుదేని నీతపోమయంబు

1 క్షరమునఁ జిక్కి భూతగణజాలతనుక్షరముల్.

లైనయస్త్రంబులు సంధింపు మనిన నతండు క్రోధంబుదక్కి యోగంబున శాంతి నొంది వానిం దద్రూపతపఃఫలాస్త్రసాధితంబులం జేసె నీవునుం దపంబున నంతశ్శత్రుజయసౌఖ్యం బనుభవింపుము బాహ్యశత్రుజయంబు జయంబుఁ గాఁ గొనకుము. 81

క. అని నిష్ఠించి పలుక న,వ్విసుతచరిత్రుండు శాంతివిభవంబున నూ
నినమనసుతోడ మునిమా,ననపాత్రం బైనతపమునన మేలొందెన్. 82

సీ. అని చెప్పి బ్రాహ్మణుం డయ్యెంతి కిట్లనుఁ, దొమ్మిదిగుణములు గొమ్మ కలవు
స్తంభాతిమానహర్షంబులు సాత్త్వికములు క్రోధసంరంభములును శోక
మును రాజసంబులు మోహాతంద్రాస్వప్నములుదామసములిట్లుగలుగురిపులఁ
దునుమ నేయస్త్రంబు లను వగు వాన న, య్యంతరశత్రుచయంబు నెల్లఁ
తే. దునిమి యేనింద్రియంబుల మనము నొచ్చి
శాంతి నొంది శ్రేయస్సిద్ధిసాధనం బొ
నర్చునది ముఖ్యవై రినిర్ణయముఁ జేయు
నంబరీషగీతలు విను మంబుజాక్షి. 83

వ. అంబరీషుం డనురాజు రాజనీతిపరత్వంబునం బరమప్రభుత్వంబు నొంది యరాతుల నెల్ల విగతాసులం జేసి పూజ్యం బగురాజ్యంబు పరిపాలించుచుండి యొక్కనాఁడు విద్వజ్జనంబులతో ని ట్లనియె. 84

తే. అరుల నెల్లజయించియు నది జయంబు,గాఁగొనక యున్నవాఁడనగ్గలపుఁబగజ
యింపకున్కిఁగద్విజయవిహీనుఁ దృష్ణ,జనిజరామృత్యువశగవర్తనునిఁ జేయు. 85

క. [1]అంతటిలోభము గెలువక, శాంతి గలదె యని తదీయశక్తి నడచి ని
శ్చింతత్వ మొంది యాభూ,కాంతుఁడు సామ్రాజ్యమున సుఖస్థితి వడసెన్. 86

జనకునకు విప్రరూపధరుం డైన ధర్మునితో నైనసంవాదము.

వ. అని వెండియు నవ్విప్రుం డిట్లను జనకచక్రవర్తికి నొక్కబ్రాహ్మణునకుం గలిగిన సంవాదంబు సెప్పెద నాకర్ణింపుము జనకుండు దనకట్టెదుర బ్రాహ్మణుండు గొఱగామి సేసిన నతనితోఁ నీవు నావిషయంబున వసియింప వలదు పొ మ్మనిన నతండు. 87

క. నీవిషయ మెంతవట్టది, యే విని పరవిషయమునకు నేఁగెదఁ దెలియం
గా వినిపింపు మనుడు నా, భూవల్లభుఁ డూర కుండెఁ బుణ్యచరిత్రా. 88

ఆ. ఊర కుండి మూర్ఛ నూని యొక్కింతసే,పునకుఁ దేఱి యిట్టు లనియె నాదు
తాతతండ్రితరము ధరణి మద్వశ్యత,నుండ నాకు మమత యొలయ దందు. 89

వ. మిథిల నెప్పుడు వసియించెద నిష్ఠురంబును మదీయం బని యంగీకరింపంబడదు కావున నిది నావిషయంబన లేమిం జేసి మున్ను నీతోఁ నాడినమాటం బుట్టినవగ

1 అంతర్లోభము.

పెంపున మూర్ఛ వచ్చె ననిన విని యవ్విప్రుం డాభూవిభునాననం బాలోకించి.

క. నరనాయక నీయేలెడు, పురమున భూమిని మహత్త్వబుద్ధి గలుగ కి
ల్లిర వై యుండుటకుఁ గతం, బరయఁగ నెద్ది వినిపింపు మది విశదముగన్. 91

వ. అనుటయు నజ్జనపతి యతని కి ట్లనియె. 92

తే. అరయ నివి [1]యెట్లుఁ జెడియెడునవియ కాన
వినుము మద్ధన మిది యని వీనిలోన
నొకటియందు నంగీకార మొలయ దెల్ల
విషయమును నాయదియ యనువిధము గలదె. 93

వ. ఎట్లంటేని ఘ్రాణాదులకు గోచరంబు లయినను గంధాదులు పెక్కం గలయవి గావున నాయవి యన కుండుటం జేసి భూమ్యాదిభూతంబులు నాచేత నిర్జితంబులై [2]మద్వశగత్వంబు నొంది యుండు. 94

చ. అనవుడు బ్రాహ్మణప్రవరుఁ డల్లన నవ్వుచు నిన్ను నారయ
న్మనమున వేడ్కఁ బుట్టి నరనాయక వచ్చితి నేను ధర్ముఁడం
[3]బనుపడునివ్వివేకపరిపాకము గాఢనిరూఢభావ మొం
ది నిలుచుఁ గాత నీదగుమదిన్ సతతంబును శాంతికారియై. 95

వ. అని ధర్మదేవత జనకునకు వరం బిచ్చి యంతర్ధానంబు సేసె నని చెప్పి యాధరణీసురోత్తముం డయ్యుత్తమాంగనతో హితోపదేశంబు సేసెద నవహితవయి యాకర్ణింపు మని పలికి యి ట్లను సంసారవర్తనంబు వదల విడిచి యేనేకతంబ యున్న యెడ నీవు ముచ్చిలి వచ్చి మదీయవైరాగ్యంబు మాన్పఁదలంచి నాకు నధ్యాత్మబోధంబు గలుగం జేయు మని యభ్యర్థించిన నీతలం పెఱింగియు నెఱుంగనివాఁడపోలె నధ్యాత్మవిద్యాబోధకప్రకారంబులైనవాక్యంబులు సెప్పితి నే నింక లోకంబులం గలసి చరించువాఁడం గాను నిక్కపుబ్రాహ్మణుండ నయితి బ్రహ్మచారి నయితి జీవన్ముక్తుండ నయితి మిముబోంట్లకొలఁదిగా నన్నుం జూచెద వది నాతెఱం గెఱుంగమి యేను జగంబు సమస్తంబును వ్యాపించి యున్నవాఁడ నాయున్నభంగికి నాబుద్ధి సకలపృథ్వీరాజ్యంబును నాకలోకాధిరాజ్యంబును సరిగా వని తలంచు నాబుద్ధియ నాకు ధనంబు దారువుల నగ్ని యున్నచందంబున సర్వజంతువులయందును నంతర్గతయై సిద్ధి యున్నది గురువాసగృహవాసవనవాసపరు లగుబ్రాహ్మణుల కెల్లను శ్రేయఃప్రాప్తికిం దెరువొక్కండ యం దఱును సరిత్తులు సాగరంబుఁ బ్రాపించినతెఱంగునఁ బరతత్త్వంబు నొందుదురు బుద్ధి నిమ్మార్గంబు నధిగమింప నగుఁ గాని శరీరంబున వశంబు గాదు కర్మంబు లాద్యంతవంతంబులు శరీరంబు గర్మబంధనకరం బింత యెఱుంగుదుం గాన నాహృదయంబునం బరలోకభయంబు లేదు నాచెప్పిన

1 యెల్లఁ. 2 మద్వశగతంబు లై యుండు. 3 బనుపడియువివేక.

యధ్యాత్మవిద్యావిషయవాక్యంబుల తాత్పర్యంబు చిత్తంబున నెలకొలిపి భావనానిరత వయి యుండుము [1]నన్న పోలెదు వెఱవకు మనినఁ బత్ని సాష్టాంగదండప్రణామం బాచరించి కేలు మొగిచి. 96

సీ. నీవు చెప్పినమహనీయవాక్యనికాయ, మతిగహనం బకృతాత్ములకును
నర్థగ్రహణశక్తి యనఘ కల్గునె కృతా, త్ములకైన [2]గ్రమ్మనఁ దెలియవచ్చి
యుండ దయ్యెఱుకకు నుదయింపఁ బట్టైన, యట్టియుపాయంబు నాదరమున
నాకుఁ బ్రసాదింపవే కరుణాకర, నావుడు నాతఁ డన్నాతితోడ

ఆ. నరణి బ్రాహ్మణుండు గురుఁ డుత్తరారణి, [3]దపము శ్రుతము నిర్మథన మొనర్ప
జ్ఞానవహ్ని పుట్టు మానిని యని చెప్ప, వనిత యిట్టు లనియె వల్లభునకు. 97

క. జనవినుతచరిత బ్రాహ్మణుఁ, డనఁగా క్షేత్రజ్ఞుఁ డగుట యొప్పుము దోఁచెన్
మనమున నతని నరణిగాఁ, గొను టవ్వస్తువు నెఱింగికొని పిదపఁ గదా. 98

వ. అనిన నతం డిట్లనియె. 99

ఆ. అతనిఁ దోఁపఁ జేయునట్టిసాధనము లే, దింద్రియముల కందఁ [4]డేమి లక్ష
ణములు లేవు నిర్గుణత్వనిరూఢుం డ, హంత లేమిఁ దోఁచుఁ గాంత కనుము.

వ. అని నిర్దేశించుటయు క్షేత్రజ్ఞవిషయసంశయంబు వాసి యయ్యింతి శాంతి వొందె నని గోవిందుండు సెప్పిన గాండీవి యాబ్రాహ్మణుండు బ్రాహ్మణియు నిట్టివా రగుదురె వా రెచ్చటివారు వారల నా కెఱింగింపవే యని యడిగిన నద్దేవుం డతనియాననం బాలోకించి. 101

క. నామనమును బుద్ధియును గృ, పామహితా బ్రాహ్మణుండు బ్రాహ్మణియు హృషీ
కామేయ మైనక్షేత్ర, జ్ఞామలవస్తు వన నేన యనియె నరేంద్రా. 102

గురుశిష్యసంవాదంబు గృష్ణుం డర్జునున కెఱింగించుట.

వ. అనిన విని యర్జునుం డచ్యుతునితో భవత్ప్రసాదంబున మదీయమతి యతివిశదయును సూక్ష్మగ్రాహిణియు నయి యున్నయది పరమం బైనవేద్యం బగు బ్రహ్మంబు నెఱింగింపవే యనుటయు నాకృష్ణుండు గురుశిష్యసంవాదం బనునితిహాసంబు విను మది నీప్రశ్నంబునకు నుత్తరం బయి యుండెడు నత్తెఱంగున మేధావి యగునొక్కశిష్యుండు సంశితవ్రతుం డయినగురు నడిగిన నగ్గురుండు ప్రజాపతి భరద్వాజ భార్గవ గౌతమ కాశ్యప వసిష్ఠాత్రి విశ్వామిత్రప్రముఖు లగుమునిజనంబు లాంగిరసుం బురస్కరించికొని విరించికడకుం జని తచ్చరణంబులకుం బ్రణమిల్లి హితం బెయ్యది తత్ప్రాప్తికి సుపథం బెట్టిది వివరింపవే యని విన్నవించిన నన్నలినాసనుండు గృపాధురీణం బైనచిత్తంబుతో నత్తపస్విసత్తముల కెఱింగించిన తెఱంగు నీకుం జెప్పెద నవహితుండ వయి

1 నన్నుంబోలెదు. 2 గ్రమ్మఱఁ. 3 దపముచేతనిర్మథన. 4 డెలమి లక్షణములుఁ లేమి నిర్గుణత్వ.

యాకర్ణింపు మని పలికి యి ట్లనియె. 103

ఆ. ఆదరార్ద్రుఁ డగుచు నలరినమోముల, కాంతి వింత గాఁగఁ గమలగర్భుఁ
డాతపస్విజనుల యాననంబులు గల, యంగఁ జూచి యిట్టు లనియె వత్స. 104

తే. సత్యమునన భూతంబులు సంభవించు, నంద వర్తించు దానన యడఁగు నిదిగు
ణత్రయాత్మకసత్యచరిత్ర మనుల, బుద్ధులార సత్యంబుప్రసిద్ధి వినుఁడు. 105

క. శ్రుతి యనఁ దప మనఁగఁ బ్రజా, పతి యన సత్యంబునకు నపరనామంబుల్
వ్రతులార సత్య మన న, విశ్రుతమహిమ [1]మైనపరమవేద్యము సుండీ. 106

క. కావునఁ గామక్రోధస,మావేశము లెడల విడిచి యనవరతంబున్
సేవింతురు సత్యము వృథ, భావాకలనమున యోగపరినిష్ఠాత్ముల్. 107

వ. అది హితంబు దత్ప్రాప్తికి సుపథంబు సెప్పెద వినుండు. 108

క. చతురాశ్రమములును జరణ, చతుష్టయము గాఁగ వర్ణసముదయసంసే
వ్యత నొప్పెడుధర్మము సుం, ఽతులంబు శివప్రదంబు నగుపథ మరయన్. 109

వ. నాలు గాశ్రమంబులకు సామాన్యంబ యధ్యాత్మవిత్త్వంబు లేక పరతత్త్వంబు
నొంద రామి మాఱుతాదిత్యేంద్రప్రజాపతులకును లోనుగా నిట్టిద యధ్యాత్మ
దర్శనం బనం జతుర్వింశతితత్త్వావలోకనంబు గావున దత్త్వంబులు వివరించెద.

తే. అంబరాదిభూతములు శబ్దాదిగుణము
లింద్రియము లిరుదెఱఁగు మునీంద్రులార
మన మహంకారబుద్ధు లిట్లొనరి ప్రకృతి
గలయ దత్త్వచతుర్వింశకత్వ మొందు. 111

క. వినుఁడు ప్రభవవిలయజ్ఞా, ననిరూఢము గాఁగ వీని నైజ మఖిలముం
గనిన భవమోహ మొందఁడు, గనుఁ బరతత్త్వంబు నతఁడు గతకల్మషుఁడై.

వ. అని నిర్దేశించి యద్దేవుండు వెండియు. 113

క. వ్యక్త మనిర్వాచ్యం బ, వ్యక్తము సుస్థిరము ధ్రువము [2]వ్యాపిత్వధురా
యుక్తము కలితగుణత్రయ, శక్తి నవద్వారపుర మసాధ్యము సుండీ. 114

క. తత్సాధనంబు దద్గత, చిత్తులభత్వప్రసిద్ధిఁ జేయుఁ ద్రిగుణసం
పత్సారవంత మది గుణ, జిత్సువ్రతు లైనవారిచే సాధ్య మగున్. 115

సీ. సంయమివరులార సత్త్వరజస్తమో, నామరూఢములు గుణంబు లవియు
నన్యోన్యమిథునత్వ మన్యోన్యసంశ్రయ, మాన్యోన్యసంకలితానువృత్తి
భావ మన్యోన్యోపజీవనాచరణంబు, గలిగి దుర్భేధత్వగాఢభంగు
లై యుండుఁ దమము నియమితమైనరజస్సుఁ, దన్నియమమున సత్త్వంబునడచు

తే. సత్త్వ [3]మడఁగినచోఁ దమ శ్చరిత మెసఁగు
లోభశోకసమ్మోహనిద్రాభయములు

1 మైన పదమువేద్యము. 2 వ్యాపిత్వవశా, యుక్తము. 3 మెడలించోఁ

వికృతిదుర్ధ్యానమౌఢ్యపాపకృతికోప
[1]శాఠ్యమాత్సర్యములు దమస్సంభవములు. 116

ఉ. పాములుఁ దేళ్లునుం బసులుఁ బందులుఁ గుక్కలు మీలుఁ గోళ్లులుం
జీములుఁ గాకులుం గ్రిములు జింకలు నక్కలు గొంకనక్కలు
ద్దోమలు మ్రాఁకులుం బొదలు నోవులఁ బీడలఁ బొందువారు మున్
దామసభాగు లట్ల మఱి తద్విధజంతువు లెన్ని యన్నియున్. 117

క. ఇవి తామసంబు లని గుణ, నివహములోఁ గీడు వాప నేర్చునతఁడు త
ద్వివిధవికృతినిరసనహే, తువివేకము గలుగఁ గా నధోగతి దలఁగున్. 118

చ. బలమును శౌర్యమున్ [2]మదముఁ బ్రాభవమున్ సుఖదుఃఖభాగితా
కలనముఁ జెల్మి సేఁతయును గాంక్షయు నొల్లమియుం బ్రతాపముం
గలహము నీర్ష్యయున్ బహువికల్పపుభాషలుఁ గామినీజనం
బులయెడ గాఢరాగతయు బొంకును నుబ్బు రజఃప్రభూతముల్. 119

చ. అవి దొలుబామునం గలుగునట్టిజనంబులు నీతు లిట్టి వి
ట్టివి యవినీతు లన్మతిపటిష్ఠత గల్గి త్రివర్గవర్తనం
బువెరవు నొంది యర్థములఁ బొంపిరి వోవుచుఁ గామసౌఖ్యవై
భవములఁ గ్రాలుచున్ మనుజభావనిరూఢతఁ బొల్తు రెంతయున్. 120

క. రాజసగుణములకుం గల, నైజ మెఱుఁగు వారు తజ్జనకవైకృతముల్
దీజితములు గావింపఁగ, నోజ గలిగి శుభదవృత్తి నొందుదు రెందున్. 121

సీ. సంతోషమును బ్రకాశత్వంబుఁ బ్రియమును, నానందమును గరుణాభిరతియు
క్షమయును సత్యంబు శౌచంబు ధృతియు న, కార్పణ్యమును దితిక్షయునహింస
యునునార్జవంబును ననసూయయును గ్రోధ, రాహిత్యమును నసంరంభతయును
సమత దాక్షిణ్యంబు శ్రద్ధధానతయు న, క్రూరభావంబు హ్రీగౌరవంబు

తే. సత్త్వజాతంబు లివి పూర్వజన్మసంక, లితము లైనట్టివా రహంకృతి మమత్వ
మర్థతృష్ణ గామార్తి లే కతులబోధ, భరితు లైయూర్ధ్వలోకవైభవముగంద్రు.

క. వినుఁ డాగుణంబు లన్నిటిఁ, గనిగొని తత్తదనుషక్తి గలుగనివాఁ డ
ప్పునిచే భుజింపఁ గాఁ బడఁ, డనఘాత్మకులార మ్రింగు నతఁ డారాశిన్. 123

వ. అని చెప్పి యప్పరమేష్ఠి మఱియును. 121

సీ. వేర్వేఱ యుండవు వినుఁడు గుణంబు ల, న్యోన్యసంకలితంబు లగుచుఁ బరఁగు
సంగతత్వమునన సంసారయాత్రాప్ర, వర్తనం బొనరించు వానిలోన
నెయ్యదిమిగులఁదోఁ పిచ్ఛేదజ్జన్యంబు, లొలయు బాయుటయునొక్కొక్కమాటు
గలుగు [3]దమం జెఱుఁ గలి యధికం బైన, స్రోత స్సధోముఖస్రుతి రజస్సు

ఆ. వెరిఁగినపుడు మధ్యసరణి సత్త్వము వృద్ధిఁ, బొంద నూర్ధ్వవృత్తిఁ బొందు వీని

1 శౌర్యమాత్స. 2 ముదము. 3 దమంబుపేర్కొని.

మును [1]ప్రకారభేదమున నెఱింగించితి, నవి సదుత్తరంబు లనఘులార. 125

క. స్రోతస్సున [2]జీవగమన, హేతు వగునదశావిశేష మీగుణమునఁ దా
నీతెరువు నొందు నని కనుఁ, డాతతమతులార కరణ మగు నది త్రోవన్. 126

వ. గుణత్రయంబునుం ద్రోచుట మెలఁది ద్రోపువడునట్టివితృష్ణత్వంబు లేకుండునేని.

క. సాత్త్వికులకు దివము రజో, మత్త్వకలితవర్తనులకు మధ్యభువనవా
సిత్త్వముఁ దామసులకు నీ, చత్త్వకరాధోజగంబు సంప్రాప్తమగున్. 128

క. ధర్మార్థకామగోచర, కర్మములకు సాత్త్వికాదికప్రకరవికా
రోగ్మలు హేతువు లగు నిష్కర్మత కేవద్వ్యధూతి గారణము సుఁడీ. 129

క. క్రమమునఁ బ్రాణంబు నపానము నత్త్వంబును [3]రజస్సు నాకుం జూడఁగ
యమిపరులార యుదానము, సమ మిట్టుల శ్రుతియు సువిదితంబుగఁ జెప్పున్.

క. జపమును దానము యజ్ఞముఁ, దపమును గర్తృజనచిత్తదశలను సత్త్వ
వ్యపహితము లగుట నడచుం, ద్రిపథంబుల సాత్త్వికపుగతియ మేలెందున్.

క వినుఁ డెక్కుడ దక్కుడ లే, కనయము నెనసినగుణత్రయంబును జూరే
వినుతావ్యక్తం బనఁగాఁ, జనుతత్త్వము శివ మచలము శాశ్వత మరయున్. 132

క. సదసత్ప్రకారనిత్యం, బది దాని తెఱం గెఱుంగునాతఁడు విజ్ఞా
నదశావధూతగుణుఁ డై, యదీనగతిఁ బొందఁ గను నిరామయపదమున్. 133

వ. అని యుపదేశించి విరించి నెండియు. 134

మనోబుద్ధ్యహంకారాదితత్త్వప్రకారము.

సీ. అవ్యక్తమునను మహత్తత్త్వ మునయించు, నది బుద్ధి మతి ధృతి ఖ్యాతి సంవి
దుపలబ్ధినామంబు లొంది యెందును గని, విని చని కావించి విభుత నొప్పు
దాన నహంకారతత్త్వంబునకుఁ గల్గుఁ, బ్రభవంబు వినుఁడు తద్భావితాత్మ
కం బై ప్రవర్తించుఁ గార్యనీతుల లోక, మఖిలంబు వర్ణత్రయప్రజనితు
తే. లధ్యయనమును వ్రతమును నధ్వరంబుఁ
దపము మొదలై నక్రియ లందుఁ దగిలి నడచు
నెల్ల దద్వ్యాప్తిఁ జేసియ తెల్ల మింత
జగము రంజిల్లు దాని తేజంబువలన. 135

క. వినుఁ డాతత్త్వంబుల సంజనితము లగు మేదినియును జలమును దేజం
బును వాయువు నాకాశము, ననఁగ మహాభూతములు నిరతిశయమహిమన్. 136

తే. తద్గుణంబులు నూరె గంధంబు రసము, రూపసంస్పర్శశబ్దముల్ రూఢభంగిఁ
బరఁగునివ్విషయములపాల్పడ్డమనసు, గలుగుజంతువు మోహాంధకార మొందు.

---

1 ప్రకారభేదముల నెఱిం.. నవి సుదుత్తరంబు. 2 ద్రిదివగమన. 3 రజస్సునకుఁ జూడఁగ సంయమి.

క. దీన సకలజంతువులును, లీనము లగుచుండుఁ దమ మలీనస్మృతిధా
రాధ్యానం బగునిర్మల,మానసమునఁ బొరయ నీకు మహితార్యజనుల్. 138

క. విషయంబులు నశ్వరములు, విషసన్నిభములు సమగ్రవికృతిజనకముల్
ధిషణాగుణముల నెల్లఁ గ,లుషములుగాఁ జేయు మోహలోభకరము లై. 139

ఆ. మాంసశోణితాస్థిమయశరీరంబులఁ, దాకు గాఁగ [1]లగ్గ దలఁచునట్టి
కృపణజనులు వీని కీడు గానఁగ లేక, చిక్కి చెడుదు రింత నిక్కువంబు. 140

వ. పండితులు వీనిచేతం జెడ రని పలికి పద్మసంభవుండు వెండియు. 141

తే. అంతరాత్మ యనంగఁ బ్రాణాదిపంచ,కమును వాఙ్మనోబుద్ధులుఁగా నిరూఢి
గలుగు నీయష్టకంబు లోకమున కెల్లఁ,దా నుపాదానకారణత్వము వహించు.

వ. ఇవ్విధంబునం గనుంగొనుట బోధంబునకు నిధానంబు. 143

సీ. వినుఁ డహంకారసంజనితంబు లగుచక్షు,రాదికబుద్ధీంద్రియములుఁ బాయు
ముఖ్యకర్మేంద్రియములును మనంబును, నేకాదశేంద్రియానీక మీక
డిందిసందడిఁ బడి కుందకి యం దెది, యింపేనిఁ దనవంక కీడ్వఁ జాలు
బుద్ధితత్త్వము గల్గుశుద్ధాత్మకుఁడు పర,తత్త్వంబు గనుటకుఁ దా వలంతి
తే. యనియెఱింగించి మఱియు నిట్లనుచు నండజ,స్వేద ముద్భేద మండ మన్వీనఁ బుట్టు
నధమమధ్యమోత్తమదశ లైనభూత, రాసు లత్యుత్తమములు జరాయుజములు.

వ. భూతతారతమ్యజ్ఞానంబు మాననీయం బగుట నిట్లు సెప్పితి నధ్యాత్మాదులం
జెప్పెదఁ దద్వేదిత్వంబు విద్యామూలం బై యుండు నవధానంబుతో వినుండు.

క. అంబర మాది యనిల తే,జోంబుధరలు వరుసతోడ నగుఁ జూరె ద్వితీ
యంబుఁ దృతీయంబుఁ జతు,ర్థంబును బంచమము భూతతతి య ట్లుండున్. 146

వ. అధ్యాత్మాదులు భూతాధిష్ఠానంబులు గావున భూతంబుల ము న్నుపన్యసించితి.

సీ. శ్రోత్ర మధ్యాత్మంబు నూరె శబ్దం బధి,భూతంబు దిశలు ప్రబుద్ధులార
యధిదైవతము చర్మ మధ్యాత్మ మందలి,సంస్పర్శ మధిభూతసంజ్ఞకంబు
దానికి నధిదైవతంబు విద్యుత్తు నే,త్రంబు దా నధ్యాత్మకంబు రూప
మధిభూత మాదిత్యుఁడధిదైవతము జిహ్వ, యధ్యాత్మకము రస మారయంగ
తే. దానియధిభూత ముడుపతి తదధిదైవ,తంబు ఘ్రాణమధ్యాత్మంబు దలఁప గంధ
మంచితాధిభూతము తదీయాధిదైవ,తంబు మారుత మంప్ర విద్వజ్జనములు. 148

వ. ఇది బుద్ధీంద్రియప్రపంచంబు. 149

సీ. పాదపాయూపస్థపాణివాగ్వర్గంబు, కర్మేంద్రియములు సత్కర్మలార
యధ్యాత్మములు వాని కగునధిభూతముల్, గంతవ్యమును విసర్గమును శుక్ర
మును గ్రమవృత్తిమై వినుఁడు కర్తవ్యవ,క్తవ్యంబులును నధిదైవతములు
బభ్రుమిత్రప్రజాపతిశక్రవహ్నులు, మఱి యహంకారంబు మనసు బుద్ధి

---

1 నాశ్మఁ దలఁచు.

తే. పూజితాధ్యాత్మకము లధిభూతవృత్తి
వెలయు నభిమాన [1]మంతవ్యములును నిశ్చ
యంబు నధిదైవతము [2]రుద్రుఁ డమృతకరుఁడు
బ్రహ్మ మిది వేదవాక్యనిర్ణయము తెఱఁగు. 150

ఆ. ఇట్లు దెలియ నెఱిఁగి యింద్రియంబుల నింద్రి, యార్థములనుభూతసార్థమును దె
మల్చి చిట్ల కుండ మనసున నొదిఁగించు, టనఘులార భవనిరాసకంబు. 151

వ. అని నిర్దేశించి నీరజాసనుం డాసంయమివరులతో సూక్ష్మభావత్వసంపాదినియు
శివయు నగునివృత్తి తెఱం గెఱింగించెద ననుమాట మున్నాడి యిట్లనియె.

సీ. కమఠంబు దనయంగకముల నెట్లట్లు కా,మముల విద్వాంసుండు మరలఁ దివుచుఁ
గామంబుల మరల్పఁ గానోపు ధీరుండు, విరజస్కుఁ డై ముక్తి తెరువు గాంచు
నింద్రియంబులు పదియింటిని గుదియించు, టెక్కుడువెర వది యింధనముగ
నాత్మాగ్ని వెలుఁగు భూతావలి నాత్మఁ గాం,చినసూక్ష్మతత్త్వదర్శనము గలుగు

తే. భూతపంచక జలధి రోగాతిశోక, సహితభోగలవాంశకాశ్రయము దీని
విభులు గాముండుఁ గ్రోధుండు వీరి గెల్వ, వచ్చినప్పుడ యది గడవంగవచ్చు.

ఆ. మనసు మనసునందు మడఁచి యాత్మని నాత్మ, యందు గాంచునట్టి యతఁడు సర్వ
విదుఁడు సకలభూతవితతియందును దనుఁ, గనుచు నుండు నిర్వికల్పకముగ. 154

తే. ఆత్మ తత్త్వ మేకంబ దీపాంతరములఁ
[3]గలుగఁ జేయు ప్రదీపంబుకరణి నాన
హించు రూపాంతరముల సంఖ్యాలమియును బు
ధుండు గనుఁగొని భ్రమయక యుండు నొకట. 155

తే. ఆపరంజ్యోతి పేళ్లు లర్యముఁడు వరుణుఁ
డనిలుఁ డగ్నిసోముఁడు విష్ణుఁ డజుఁడు శివుఁ డ
నంగఁ బరఁగుశబ్దములు సన్మతులు దానిఁ
బ్రయతు లయి భజియింతురు నియతులార. 156

వ. అని చెప్పి యచ్చతురాననుం డమ్మాననీయులతో మఱియు నిట్లను ధర్మంబునకు
నహింస లక్షణం బధర్మంబునకు హింసయు దేవతలకుఁ బ్రకాశత్వంబును
మనుష్యులకుఁ గర్మంబును నాకాశంబునకు శబ్దంబును వాయువునకు స్పర్శం
బును జ్యోతిస్సునకు రూపంబును జలంబునకు రసంబును బృథివికి గంధంబును
భారతికి శబ్దంబును మనంబునకుఁ జింతయు బుద్ధికి వ్యవసాయంబును దదీయ
మహత్తత్త్వస్వరూపంబునకు ధ్యానంబును నవ్యక్తంబునకు సాధుత్వంబును
యోగంబునకుఁ బ్రవృత్తియును జ్ఞానంబునకు సన్న్యాసంబును లక్షణంబులు
లక్షణజ్ఞానంబు పరతత్త్వపరిజ్ఞానంబునకు హేతుభూతంబు. 157

1 సంకల్పములును. 2 వేధ యమృతి. 3 గనఁగఁ జేయు.

ఆ. జ్ఞానపూర్వ మైనసన్న్యాసకలనంబు, పరమగతి నొనర్చు భవ్యులార
ద్వంద్వరహితుఁ డైనతని జరామృత్యుని,స్తరణకరణ మైన ధర్మ మొందు. 158

-: అవ్యక్తనామతత్త్వనిరూపణప్రకారము. :-

సీ. అవ్యక్తనామకం బగుతత్త్వమరయ స,లింగంబు పురుషుఁ డలింగుఁ డతఁడు
క్షేత్రంబు నెఱుఁగుట క్షేత్రజ్ఞుఁ డనఁ జను,క్షేత్రంబు నాఁగఁ బ్రకృతి యనంగ
నవ్యక్తమునకు నామాంతరంబులు గుణ,ప్రభవమాతత్త్వమాప్రభువుగుణము
లెఱుఁగవు చేతనాహీనముల్ గాన య,య్యంతరాత్ముఁడు దత్క్రియాప్రపంచ
ఆ. మెఱుఁగు నిట్టు లగుట యెఱిఁగి గుణమ్ముల, విడిచి నిలిచి తత్త్వవేది యంత
రాత్మ వేశమున నచలనిరామయా,వ్యయపదంబు నందు ననఘులార. 159

వ. అని వెండియు. 160

సీ. జ్యోతిస్సులందు నర్యుఁడు రవి భూతంబు, లం దగ్ని వసుఁడు విద్యలఁ బ్రధాన
సావిత్రి దేవతాసమితిఁ బ్రజాపతి, ఘనుఁడు వేదముల ముఖ్యంబు ప్రణవ
మనిలచయమ్మునఁ బ్రాణ [1]మగ్ర్యముఛంద,ములకు గాయత్రి యగ్గలముపశువు
లకు మేటి యజ మఖలచతుష్పదములకు, ధేనువు మిక్కిలి మానవులకు
తే. బ్రాహ్మణుండు వరిష్ఠుండు పక్షులందు, శ్యేన మధికంబు యజ్ఞవిధానముల హు
తంబుపెద్దయుగములఁ గృతంబుమేలు,ధాతువర్గములోన నుత్తమము పసిఁడి. 161

సీ. యవ లోషధులలోన నన్నంబు భక్ష్యభో,జ్యములందుజలము పేయములలోన
నమరాచలము పర్వతములలోఁ బ్రహ్మంబు, దరువులలోన నూర్ధ్వంబు దిశల
జాహ్నవి నదులందు సాగరంబు సరస్సు,లందు గృహస్థత్వ మాశ్రమముల
నెక్కు డారయ నెక్కు డేను బ్రజాపతు, లం దచింత్యాత్మకుం డైనయట్టి
తే. విష్ణుఁ డెక్కుడు నాకంటె వినుఁడు తెలియ, నీశ్వరుఁడు దేవతావలి కెల్ల నెక్కు
డతఁడు నా నే ననఁగ విష్ణుఁ డనఁగ వస్తు,వొకఁడె మూర్తిత్రయంబుననుల్లసిల్లు.

క. నెఱయఁ బ్రధానపదార్థము, లెఱుఁగుట పరిబోధమూల మెఱుకల కెల్లన్
మెఱుఁ గిడుట మమ్ము మువ్వుర,గుఱుకొని యొకఁడుగ నెఱింగికొనుట దలంపన్.

క. దివసము రాత్రియునుం బోరిఁ, బ్రవర్తనముఁ బొందుచుండు పగిదిని సుఖసం
భవదుఃఖ జననములు జం,తువులకుఁ గలుఁగు వల దుబ్బ [2]దురపిల్లంగన్. 164

తే. పొదలుఁ దఱుఁగుటకై పొడ [3]వొదవుఁ బడుట
కై కడను జేరుఁ బాయుట కై జనించుఁ
బొలియుటకు నై సుఖంబును బొందు దుఃఖ
మందుటకు నై పదార్థము లఖిలములును. 165

క. జ్ఞానము సవిశేషస్థితి, దానికి నాశంబు లేదు దానిఁ దెలియుటక్
మానాహంకృతిమమతలు, మానిననిర్మలుఁడు మోక్షమార్గముఁ గాంచున్. 166

1 మాద్యము. 2 దురుపిల్లంగన్. 3 వడుగుఁ...కై కడుం జేరుఁ.

వ. అని వివరించి విరించి యాసమంచితాచారులతోడ నాశ్రమప్రకారంబు లెఱిం
గించెద నని పలికి యి ట్లని యుపన్యసించె. 167

సీ. గురునకుఁ బ్రియహితకరుఁ డయి వేదాధ్య,యన మొనరించుచు [1]నశన మమల
భిక్ష [2]నొనర్చుచు బిల్వపలాశదం,డములలో నొకటి ధార్యముగఁ జేసి
స్నానశీలుఁడు బ్రహ్మచర్యపరుండును, నియమితేంద్రియుఁడును నిత్యశుచియు
యజ్ఞోపవీతియు నబహుభాషియు మేఖ,లాఢ్యుండు నై శయనాసనప్ర
తే. చారవిధములు సముచితా[3]చరితములు గ, సత్యధర్మనిరూఢుఁ డై శాంతి గలిగి
వేల్మియిరుప్రొద్దు నడపుచుఁ గల్మషంపుఁ, బనుల కెలయక వర్తించు బ్రహ్మచారి.

సీ. అర్హప్రకారసమావర్తనుం డయి, నిజదారనిరతుండు నిర్మలప్ర
చారుండుఁ బంచయజ్ఞపరుండు నతిథిశి,ష్టాశియు శుక్లవస్త్రాన్వితుండు
శక్త్యనుగుణదానశాలియు నచపలేం,ద్రియుఁడును శుచియు మైత్రీపరుండు
స్వాధ్యాయశీలుండు సద్వ్రతనిష్ఠుండు, నై యాజనంబు నధ్యాపనంబు
ఆ. శక్య మైనఁ జల్పి క్షమ గల్గి సత్ప్రతి,గ్రహ మొనర్చి మిత్త్రు లహితు లనక
మాటకార్యమునను మధ్యస్థుఁ డై గృహస్థుండు నడచు దురితదూరుఁ డగుచు.

సీ. గ్రామంబు దొఱఁగి యరణ్యస్థలంబునఁ
బర్ణశాలావాసపరత నొంది
స్నానతంత్రము రెండుసంధ్యల నడపుచు
బ్రహ్మచర్యవ్రతభాసి యగుచుఁ
బూరిపంటలు ఫలంబులు మూలములు శాక
సముదయంబును నశనముగఁ గొనుచు
నజినంబు వల్కల మంబరంబుగఁ గొని
శయనకృత్యంబు భూస్థలి నొనర్చి
తే. యతిథులకు నెడ మిచ్చి యాహారములను
భక్తి నాత్మీయములలోనఁ బంచి పెట్టి
యధ్యయనహోమశీలుఁ డై యన్నియింద్రి
యముల గెలిచి వానప్రస్థుఁ డతిశయిల్లు. 170

క. ఈమూఁ డాశ్రమములలో, నేమిట వర్తించువార లేనియు ముక్తిం
గామించినఁ జొరఁ దగు వి,ద్యామూలాచార మైన యత్యాశ్రమమున్. 171

సీ. సర్వభూతదయానుషంగంబు గలిగి య,తీతవస్తువులఁ జింతింప కెద న
నాగతంబులమీఁద నాస సేయక వ,ర్తమానలబ్ధము లుపేక్షానిరూఢిఁ
గూర్పు చంగంబులఁ గూర్మమె ట్లట్ల యిం,ద్రియముల లోనికిఁ దిగిచికొనుచు
సముచితకాలభిక్షాచర్య దొరకొన్న, యంతన నిజదేహయాత్ర నడపి

1 నన్న మమల. 2 జరించుచు. 3 చారములుఁ గ, నాచరించుచు స్త్రీజన త్యాగకుండ, క్రేల్మి.

తే. గ్రాస మాచ్ఛాదనంబు దక్కంగ నెవ్వఁ, డర్థి సెయ్యది యిచ్చిన నంద కేక
వారభోజి యగుచు నమస్కారసఖ్య, నుతినిరాకృతిసహితుఁ డై యతివెలుంగు.

క. అనసూయయు నక్రోధం,బును శమమును బ్రహ్మచర్యమును ఋజుభావం
బును సత్యంబు నపైశున,ము నహింసయుఁ జూరె యతికి ముఖ్యవ్రతముల్.

తే. వృక్షమూల నదీతీర విజననిలయ,విపినగిరిగుహానిత్యవివిక్తదేవ
సదనవాసి యై కౌటిల్య [1]సాధ్యవస్తు, సంచయానములఁ డిగి యతి సంచరించు. 174

క. తన మేలు ప్రకాశింపక, తనుఁ గనుఁగొనునట్టి జను లుదాసీనతమై
నునికిఁ దగియెడుచందం,బున వర్తించుయతి సర్వముక్తత నొందున్. 175

వ. అని యెఱింగించి మఱియును. 176

సీ. సన్న్యాస మనఁ దపశ్చరణంబు పేరు త,పోజ్ఞానముక్తిప్రబుద్ధు లైన
జనము లచింత్యం బజర మమృతంబు నా, వెలుఁగుతత్త్వము గండ్రు వీతకామ
సము నవధూతరాజసము నై శుద్ధస,త్త్వాశ్రయం బగు హృదయంబు గలుగు
వారు తపోవృత్తి వలన సూక్ష్మమా,ర్గంబున నడతు రేకత్వశోభి

తే. మహితనానాత్వ మనఁగ సమస్తభూత
సముదయస్థ మై యున్న తత్త్వము ప్రకాశ
మగుట నఖిలగతులఁ దోఁచు నవ్విధంబు
గలుగు బుధుఁడు నిర్ద్వంద్వుఁ డై గాంచు ముక్తి. 177

వ. అవ్యక్తప్రభవంబును బుద్ధిస్కంధంబును నహంకారవిటపంబును మహాభూతోపశాఖంబును నింద్రియకోటరంబును సంతతాశాపల్లవంబును శుభాశుభ ఫలంబును నై సంసార వృక్షం బొప్పుచుండు. 178

క. జ్ఞానాసి నది సఱికి యభి,మానాహంకార దూరమతి యగుపురుషుం
డానంత్యము ప్రస్ఫుటముగఁ, గానంగా నేర్చు విగతకల్మషులారా. 179

ఆ. నిమిష మైనఁ బరమనియతి నాత్మని నాత్మ
యంద కనినఁ దెలివు [2]నారఁ బడసి
బోధమహితమునుల పొందునవ్యయగతిఁ
బొందఁ గండ్రు ప్రకృతి పొందు దొఱఁగి. 180

ఆ. పరమనియతి యనఁగఁ బ్రాణ సంయమనంబ, యది క్రమాభివృద్ధి నలవరింపఁ
గాఁ బ్రసాదసిద్ధి గలిమి ధ్రువం బవ్వి,శేషకలన మిష్ట సిద్ధిఁ జేర్చు. 181

క. అవ్యక్తతత్త్వజాతము, భవ్యము సత్త్వంబు దురితపంకహరం బై
యవ్యయ మమృత మనింద్రియ, భావ్యం బగుతత్త్వమొందఁ బ్రాఁకగుఁ జుండీ.

వ. కావున. 183

తే. సత్త్వభావనకంటెఁ బ్రశస్త మైన,కృత్య మరయంగ లే దండ్రు నిత్యవస్తు

---

1 శాశ్యవస్తు. 2 నలరివారు.

సమ్యగధిగమసిద్ధికి సంయమప్రసిద్ధు లాగమతంత్రప్రసిద్ధులార. 184

క. వినుఁడీ సత్త్వస్థుఁ బురుషుఁ, గనుఁగొను టనుమానకలనఁ గాని మనము ద
క్కిన తెఱఁగేమిట నైనం, గనుఁగొనియెద మనుట వెరవు గాకుండుఁ జూఁడీ.

సీ. ఇట్లగు నట్లనియెద రేని సత్యంబు, సంతోషమును నహింసయును ధృతియు
క్షమయు నార్జవమును సన్న్యాసమును బరి, త్యాగంబు విజ్ఞానయోగదశయు
సాత్త్వికంబులుగాన తత్త్వవిజ్ఞులీ, యనుమానమునఁ బురుషాధిగమముఁ
బడయుటయొప్పుఁ బరమప్రసత్త్వంబుఁ, బురుషుండు నొకఁ డనుబుద్ధి గొంద

తే. ఱార్యు లూఁదురు రట్లగు నుదుంబ
రమున మశకమ్ము వారి మీనమ్ము వసించు
నట్లు సత్త్వంబునం దంతరాత్ముఁ డుండుఁ
గాక యనియెడువారు పెక్కండ్రు గలరు. 186

వ. అనిన విని యమ్మును లమ్మహాత్మునితో ధర్మంబు లనేకవిధంబులు వీనిలో
నెవ్వం డెయ్యది యవలంబించె నదియ వాఁడు మేలను నేమన్నింటిమీఁదనుం
బరఁగినబుద్ధులు గలిగి యనిశ్చయదర్శనుల మయి యుండుదు మిది ప్రధా
నానుష్ఠేయం బని యుపదేశింపవలయు సత్త్వపురుషసంబంధప్రకారంబును
బ్రస్ఫుటంబుగా నెఱింగింపు మనుటయు వారికి వారిజాసనుం డిట్లనియె. 187

సత్త్వం బనశ్యానుష్ఠేయంబుగా నిరూపించుట

సీ. సకలధర్మములలో సర్వభూతాహింస, మేటి యహింసాసమేతుఁ డైన
వానికి నుత్తమ జ్ఞానోదయం బగు, నది మోక్ష మొనరించు ననఘులార
కోరికమెయిఁ గర్మకారి యయ్యెడువాఁడు, పొందు గతాగతంబుల ఫలాభి
లాషంబు లేక నిర్దోషత మేలాచరించిన ముక్తి సిద్ధించు వినుఁడు

తే. విషయి పురుషుండు సత్త్వంబు విషయ మిట్లు
భోక్తృభోజ్యత్వసంబంధమునఁ బొసంగి
యుండియును బద్మపత్త్రపయోలవంబు
కరణి నతఁడు తత్సంగంబుఁ బొరయకుండు. 188

క. సత్త్వము ప్రదీప మాపర, తత్త్వముఁ గాంచుటకుఁ గాన తత్సాధనతా
[1]తత్త్వము వదలక చిత్తసు,ఖత్వాకలిత మగు నెలవు గండ్రు కృతాత్మల్. 189

చ. అది సదుపాయ [2]మెందును నుపాయసమగ్రత లేమి సేర్ప ద
భ్యుదయము దూరమార్గమునఁ బొందెడుభద్రము వాహనాఢ్యుఁ డు
నది నెఱి నుత్తరించి కనునంతము నౌసహితుండుఁ గాంచునొ
ప్పిదము విసాధనుం డయిన చే లెటు లొందఁగ నేర్చుఁ జెప్పుఁడా. 190

ఆ. ఇట్టు లగుట యెఱిఁగి యెఱిఁగియేనియును నె,ఱుంగ కేని బలిమి నొచ్చుఁగడిగి

1 పత్త్వము...చిత్త్వసుఖత్వా. 2 మెందు నుపాయసమగ్రత.

చేయుపని ఫలంబు సిద్ధింప కుండుట, కొలఁదిఁ బోక దుఃఖములును గలుగు.

క. స్థలపథమునఁ బోతమ్ము, జ్జలమార్గమునందు వాహనము వినియోజ్యం
బులు గా విమ్మోయి సాధన, కలనవిభాగజ్ఞుఁ డైనఁ గడచు దురితముల్. 192

వ. అని చెప్పి. 193

తే. తటినిఁ దగ నుత్తరించునంతకును బోత
[1]మాదరించి తక్కొల్లనియట్లు పురుషు
దర్శనము సంభవించునంతకును సత్త్వ
మూఁడి పిదపఁ దత్సంబంధ ముడుగుఁ డనియె. 194

వ. ఇట్లుపదేశించి మఱియు నిట్లను నవ్యక్తంబుగుణంబు మహత్తత్త్వంబు మహ
త్తత్త్వగుణం బహంకారం బహంకారగుణంబులు మహాభూతంబులు మహా
భూతగుణంబులు శబ్దాదులం దాకాశంబునకు శబ్దంబు గుణంబు వాయువునకు
శబ్దస్పర్శంబులు గుణంబులు దేజస్సునకు శబ్దస్పర్శరూపంబులు జలంబునకు శబ్ద
స్పర్శరూపరసంబులు గుణంబులు పృథివికి శబ్దస్పర్శరూపరసగంధంబులు గుణం
బులు శబ్దంబు మృదుఖరాదిబహువిధభేదంబులు గలిగియుండు స్పర్శంబు శీతోష్ణ
ముఖ్యవివిధప్రకారంబులం బరఁగు రూపంబు శుక్లకృష్ణప్రభృతినానావిధంబులం
జను రసంబు మధురతిక్తాదిప్రచురభంగుల నడచు గంధంబు సురభితీక్ష్ణప్రముఖా
నేకవిశేషంబుల వర్తించు నిట్లు పెక్కుచందంబులం జెల్లువిషయంబుల తెఱం
గెఱుంగుట వానిఁ దొలంగుటకుం దోడ్పడం జాలు నని చెప్పి వెండియు. 195

ఆ. భూమిముఖచతుష్కమునకంటె దివి యహంకారతత్త్వ మంత కంటె దాని
కంటె బుద్ధి బుద్ధికంటెఁ బ్రకృతి యెక్కు, డన్నిటికిని బురుషుఁ డధికుఁ డరయ.

క. భూతములతారతమ్యము, చేతోగత మైనయట్టి శిష్టజనము ప్ర
ద్యోతితుఁ డగుపురుషుఁ గని ని, రాతంకావ్యయపదంబు ప్రాపింపఁ గనున్. 197

సీ. పంచభూతంబులఁ బరఁగింపఁ గుదియింపఁ, జాలుదతుల వాని నేలుప్రభుతఁ
దనరు మనంబు రథ్యములు సారథి యొట్టు, ల ట్లింద్రియంబుల నాఁగ నడప
నదియు వలంతి భూతాత్మకంబును బుద్ధి, సన్నాహమును మనస్సారథికము
సింద్రియాశ్వము నైనయాంశ్యరథంబున, నభిమతగతి సంతరాత్ముఁ డెందు

తే. నెలమి వర్తించు నిట్లగు టెఱుఁగుబుధుఁడు, ఘోరసంసారమోహవాగురకు లోను
గాక నిర్గుణపథమునఁ గ్రాలి కను ని, రామయము నవ్యయంబును నగుపదంబు. 198

వ. అని పలికి మఱియు. 199

క. శరనిధితరఁగలభంగిం, బోరిఁ బోరి నవ్యక్తమునన పుట్టు నడంగున్
సురనరధరణీరుహముఖ, చరాచరానేకభూతజాలము లెల్లన్. 200

క. అవ్యక్తాదికసకలము, నవ్యయుఁ డగుపురుషుఁ డాశ్రయంబుగఁ బరఁగున్

---

1 ఆశ్రయించి.

సువ్యక్తంబుగ నిది గను, భవ్యులు వడయుదురు మోహబంధవిముక్తిన్. 201

క. వినుఁ డక్కనుటకు మూలం, బనఘం బగుతపమ యగుట నతినిష్ఠఁ దపో
ధనసమ్యగ్విధసముపా, ర్జనం బవశ్యంబు వలయు సన్మతులారా. 202

సీ. భూరితపంబునఁ జూరె ప్రజాపతుల్, బహువిధసృష్టినిర్వహణనిపుణు
లైరి వన్యంబు లాహారంబులుగఁ దప, మాదరంబునఁ జేసి కాదె మునులు
గాలత్రయంబు లోకత్రితయంబును, గాంతురు విద్యల గౌరవంబు
లొదవుఁ దపంబున నొండువిధంబులఁ, బడయంగ రానియెక్కుడుపదంబు

తే. లచ్చమైనతపంబున వచ్చుఁ బడయ, బ్రహ్మవధమద్యపానాదిపాతకంబు
లెల్లఁ బాయుఁ దపఃకృతినిర్ధతపము, పేర్మి సర్వభూతంబులుఁ బ్రీతిఁ బొందు.

క. మమతాహంకృతిసహితత, పమునఁ బ్రజాపతిసమీపభవ్యపదము సం
యమి వొందు నిందు సందే, హ మొకింతయు లేదు నిర్మలాత్మకులారా. 204

క. మమతాహంకారవిము, క్తము శుద్ధము నైనయచలితధ్యానముతో
[1]సమవేతం బగుతపమున, యమి గను సకలోత్తరావ్యయపదప్రాప్తిన్ 205

వ. అని చెప్పి వెండియు. 206

క. తమము రజస్సుఁ దొఱఁగి స, త్త్వమునన రమియించి యగుణతత్త్వము గని స
త్త్వమును దిగవిడుచు వైరా, గ్యసహితుఁ డగుమునివరుం డకల్మషులారా.

క. పరమం బనంగ వేదాం, తరహస్యాత్మత వెలుంగుతత్త్వము నిక్కం
బరయంగ క్షేత్రజ్ఞుఁడ యను, పరిణతి గలయతఁడు సర్వపదవిదుఁడు సుఁడీ.

క. వృత్తివిశేషమునఁ జనిన, చిత్తము వెనుకఁ జని యందుఁ జేర్చి మనసు దా
నెత్తెఱఁగునకుం దివియమి, యుత్తమపురహస్య మండ్రు యోగమున మునుల్.

క. వినుఁ డవ్యక్తాంతం బగు, పని యెల్ల నవిద్య నొలయు బంధము [2]మమతం
బనుపడిన మృత్యు వమృతం, బనఁ జను నది నిర్మమత్వ మారఁ గలిగినన్. 210

సీ. కర్మముల్ మే లండ్రు కర్మతత్పరులు బు, ద్ధాత్ములు విద్య నర్యత నుతింతు
రవిశేషవికార యగుమూర్తిఁ గల్పించు, నది నిత్యుఁ డగ్రాహ్యుఁడన వెలుంగు
పురుషునిఁ [3]దోఁపించు నరయంగఁ గర్మము, యత్వంబు లేమి విద్యామయత్వ
మతనికి నైజమై యతిశయిల్లుట శ్రుతి, సాటు నిత్తెఱఁగుసుజ్ఞాన మేమ

తే. హాత్మునకుఁ గల్గి యుండు నయ్యార్యనర్యుఁ
డఖిలసంకల్పములఁ బాచి యాత్మ నాత్మ
యంద కాంచి యనామయ మజర మమృత
మనుపమమ్ముఁ బ్రాపించుఁ గృతాత్ములార. 211

వ అని యిట్లు కమలగర్భుండు. 212

క. జ్ఞానపరినిష్ఠితాత్మకు, లైనవిముక్తిపదనిర్ణయజ్ఞులచే స

1 సముపేతం బగు. 2 మమతాం, చనఁబడిన మృత్యు. 3 దోఁతెంచు,

మ్మానిత యగుగతి యిది క,ర్మాను[1]గతివిరక్తజనసమంచిత సుండీ. 213

వ. అని నిర్దేశించి వెండియు. 214

క. కోరికలకుఁ జొరక యసం,గారూఢత గలిగి యెల్లయందును సమతం
గూరినచిత్తంబులు గల, సారాత్మకు [2]లీపథమునఁ జనుటకు శక్తుల్.

క. చెప్పితి సర్వంబును నీ, చొప్పున నడవుఁ డెడ నొందు సొర నీకుఁడు మీ
రొప్పెడుతెరు విది దీసం, దప్పదు పరమపదసిద్ధి ధార్మికులారా. 216

క. అని యిట్లు కమలగర్భుఁడు, మునులకుఁ దత్త్వోపదేశమును జేసిన వా
రనవద్యసమాధికులై, యనితరసులభ మగుసౌఖ్య మందిరి వత్సా. 217

వ. అని పలికి గురుం డాశిష్యునితోడ. 218

క. నీవును నివ్వాక్యంబులు, భావంబున నెలవుకొలిపి[3]పరమసమాధి
శ్రీ వాటింపుము నిత్యస,దావాప్తి ఫలించు నీ కనాయాసమునన్. 219

క. అని గురుఁడు ప్రబోధించిన, మనమునఁ దెలి వొంది తత్సమంచితమార్గం
బున నడచి పొందె శిష్యుం, డనామయం బజర మమృత మనియెడిపదమున్.

చ. అని వసుదేవసూనుఁడు సమాదరమేదురచిత్తవృత్తిఁ జె
ప్పిన విని వారియుల్లములపెంపిటు లుండునె వార లెవ్వరో
వినుటకు నాదుడెందమున వేడ్క జనించె నెఱుంగఁ జెప్పవే
యనుటయుఁ బార్థుమోముఁ గృప నమ్మహితాత్ముఁడు సూచి నవ్వుచున్. 221

క. అనఘ విను మే గురుఁడ నా, మనంబు శిష్యుండు విమలమానస నీపైఁ
బనుపడుప్రీతిం జెప్పితి, ననితరసులభాతిగుహ్య మగునిప్పదమున్. 222

క. విమలము నచలము నగుచి,త్తము నాదెస నేకభక్తితత్పరముగఁ జే
యుము నిత్యము నీయధ్యా,త్మము ననుసంధింపు పాసెదవు దురితములన్. 223

క. సమరమునప్పుడు నీ కీ, యమృతపదప్రాప్తిహేతు వగుసమ్యగ్బో
ధము వివరించితి నచలత, రమింపు మిం దెపుడు శమధురాధుర్యుఁడ వై. 224

వ. అని యిట్లు కృష్ణుండు జిష్ణున కధ్యాత్మవిద్య వివరించె నని చెప్పినఁ బరమగురుం
డును విశిష్టశిష్యుండును నగునప్పురుషవరులు మఱియు నెవ్విధంబునం బ్రవర్తిం
చి రాకర్ణించుకౌతుకంబు నామనంబున నెసకం బెసంగెడు మునీంద్రా యెఱిం
గింపవే యని యడుగుటయు. 225

చ. పరమదయావిధేయ పరిపాలితవేదకలాప పక్వని
ర్భరశమసూక్ష్మతాతనువిభాసిత పన్నగతల్పభూషణా
దరభరితా పవిత్రపదతామరసస్మరణా పరావర
త్వరహిత పద్మజాదిసురవందిత పశ్చిమనాశనందితా. 226

క. వినుత చతుర్వర్ణకసం,జనకముఖభుజోరుపాద సంవిదభేదా

1 మతివిరక్తి. 2 లిట్టితోవఁ జనులకు. 3 పరమసమాధిక్, శ్రీ.

మునిహృత్కమలమరాళా, జననమరణహరణచరణసరసిజలీలా. 227

మాలిని. పదనమదమరాలీ భక్తసంపోషశాలీ
విదళితసురవైరీ విశ్వలోకైకధారీ
మదరహితహితైషీ మాన్యయోగప్రతోషీ
సదవనపరచిత్తా సర్వనిర్మాణవేత్తా. 228

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కన సోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యశ్వమేధపర్వంబునందు ద్వితీయాశ్వాసము. 229

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము, తృతీయాశ్వాసము.

శ్రీనగసుతాత్వమహితవి
ధానుతశశ్వల్లసల్లతా వేష్టన హే
లానిత్యశాడ్వలతరు
త్వానుగుణఫలప్రదత్వ హరిహరనాథా. 1

తాను ద్వారక కరుగవలయు నని యర్జునుఁ గృష్ణుఁ డడుగుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు ఫల్గును నఫల్గువిద్యావి
శారదుం జేసి శౌరి యతనితోడ. 2

క. నాచిత్తము వసుదేవునిఁ, జూచుట గోరియుచు నీవు సుమనోవృత్తిం
జూచి యనుమతి యొనర్చుట, వేచినయది నన్నుఁ బుచ్చవే ద్వారకకున్. 3

చ. అనవుడు నక్కిరీటి దగనయ్యదువంశవరేణ్యుతోడ ని
ట్లను నటు లేనిఁ బో వలయు హాస్తిపురంబున కిత్తెఱంగు చె
ప్పిన నిను ధర్మనందనుఁడు ప్రీతిగ నందుల కన్చి పుచ్చు న
య్యనుమతి గల్గునట్లు దగ నాడెద నవ్విభుపాల నచ్యుతా. 4

వ. అనిన విని దామోదరుండు దారుకు రావించి రథంబు పూన్పు మని నియోగించెఁ
దదనంతరంబ ధనంజయుండు దమతోడం జనుదేరం దగుపరివారంబు సమకట్టం
బడవాళ్లం బనిచె నొక్కింతసేపునకు దారుకుండునుం దేరాయితంబుసేసి తేరం
బడవాళ్లనుం బరిజనంబుల సన్నద్ధులం గావించి సన్నిహితులం జేయ నాకృష్ణా
ర్జునులు [1]ప్రయాణోచితాలంకారాలంకృతులై రథం బెక్కి కరినగరంబు
పథంబు గైకొని చనుసమయంబున. 5

సీ. వినయ మారంగ గోవిందున కిట్లను, గాండీవి దేవ నీకరుణఁ జేసి
కౌరవసైన్యసాగర ముత్తరింపంగఁ, గంటిమి గురు భీష్మ కర్ణముఖ్య

1 ప్రయాణోచితాలంకృతులై.

దుర్జయవీరుల నిర్జించితిమి నీవు, శాత్రవయోధుల సమయఁ జేయ
వెనుక నేము జయంబు గొనుచు వచ్చితిమి తే,జంబును బేరుసౌఖ్యంబు నతుల
తే. మైనభవదీయసుప్రసాదాతిశయము,కతనఁ బడసితి మప్రతిహతమహాధి
రాజ్యసంపూజ్యుఁ డయ్యె ధర్మజుఁడు సంశ్రి,తాభిరక్షణవ్రతనిరతాంతరంగ.

క. నీమహిమ వొగడఁ గొలఁదియె, దామోదర విశ్వసంవిధాతవు భవదీ
యామలతేజము యగ్ని,ష్టోమము గాలాత్మకత్వశోభివి కృష్ణా. 7

క. భవదీయశ్వసనము వా,యువు నీక్రోధముఁ బ్రసాదయోగంబును మృ
త్యువు లక్ష్మియు నీవలనన, యవుఁ బ్రీతియు మరణమును మహానందంబున్. 8

క. స్థావరజంగమమయజగ,దావిర్భావస్థితిక్రియావిలయంబుల్
నీవలనన యగు చుండును, భావాతీతుఁడవు సర్వపతివి ముకుందా. 9

వ. అని వెండియు. 10

కృష్ణార్జును లింద్రప్రస్థమునుండి హస్తినపురంబునకు వచ్చుట.

క. నారదదేవలకౌశిక,పారాశర్యాదిమునులపలుకుల భీష్మో
దారవచనముల నిను నఘ,దూరా యే నెఱిఁగి యుండుదును సకలముగన్. 11

వ. కావున. 12

క. నావలనికరుణ పెంపున, నీవు ప్రసాదించినట్టినిరవద్యకవి
ద్యావిస్తారంబున దృఢ,తావిశదమతిఁ రమించెదం గ్రతుపురుషా. 13

వ. అని యిట్లు సభక్తికంబుగా సంభాషణంబు సేసిన వాసుదేవుండును వితతా
దరవాక్యంబుల నభినందించె నప్పురుషవరు లట్లు సల్లాపంబులు సేయుచుం
బోయి తమరాకకు సమలంకృతం బైననామజపురంబు ప్రవేశించి ధృతరాష్ట్రు
మందిరంబున కరిగి యక్కురువృద్ధుని గాంధారినిం బ్రణామవినయవిశేషంబులం
బ్రీతులం జేసి కుంతిసమారాధనం బాచరించి విదురధౌమ్యయుయుత్సుసంజ
యులదర్శనంబులు సముచితప్రకారంబుల నడపి కౌంతేయాగ్రజు నత్యంతభక్తి
పూర్వకంబుగా సముచితవిధంబునం గాంచి తదాలింగనాద్యాదరణంబులు
వడసి రప్పద్మనాభుండు నాఁడు సవ్యసాచిసదనంబున నతనిచేయుపూజావిధానం
బుల మానసం బలర వసియించి మఱునాఁడు మహనీయాస్థానమండపంబున
నున్నయన్నరేంద్రుకడకు నయ్యింద్రసుతుండు దోడనంచనం జని సుఖగోష్ఠి నుండె
నట్టియెడ నగ్గాండీవి యప్పాండవపూర్వజునాననంబున జూడ్కి నిలిపి నిభృతుండై.

తే. కమలనాభుండు పెద్దయుఁ గాల మిచట
నున్నవాఁడు దండ్రియును సహోదరాది
సకలబంధులు నితనిదర్శనము గోర
కుందురే వారిఁ జూడ నితండుఁ గోరె. 15

క. ద్వారకకు నిమ్మహాత్ముఁడు, మీ రనుమతి సేయఁ జని యమేయగుణుల నా
సీరిని వసుదేవునిఁ గని, గౌరవ మెసఁగంగఁ దల్లిఁ గాంచి ముదమునన్. 16
క. తక్కటిసోదరుల సుతుల, నక్కునఁ బ్రియ మారఁ జేర్చి యప్పురజనులన్
మిక్కిలిమన్నన మక్కువ, నెక్కొనఁ గా నాదరించి నిలువక మగుడున్. 17
సీ. దేవర యిప్పని దివ్యచిత్తంబునఁ, జూచి మీ కెట్టులు సూడఁ బోలె
నట్టుల యుత్తరం బానతి యిత్తురు, గాక నావుడు నధికప్రియమున
మాతులుఁ గాంచి యిమ్మాధవదేవుండు,మనమాఱు గాఁగ నమస్కృతులును
నాలింగనంబులు నాచరించి హలాయు,ధుని దేవకీదేవిఁ గనినయపుడు
తే. భక్తి మనకు నై పూజించి బంధుజనుల,నందఱను దత్తదౌచిత్య మభినుతముగ
నాదరించి వారలకుశలానుయోగ,విధము సత్కృతమ్ముగ విస్తరించి. 18
క. పరిజనయోగక్షేమము, లరసి పురజనమ్ములకుఁ బ్రియం బెసఁగఁగ వా
క్యరచనలుం గార్యసమా,చరణములు నొనర్చి నడపి సఖసత్కృతులున్. 19
తే. మఱియు వలయుకృత్యంబులుఁ దెఱఁగుపఱుప
వలసినన్నిదినంబులు నిలిచి యశ్వ
మేధమునకు బాంధవజనమిత్రభృత్య
వర్గసహితుఁ డై చనుదెంచువాఁడు గాక. 20
క. అని ధర్మజుండు వలికిన, విని కృష్ణుఁడు సంతసిల్లి వినతుం డై గొం
తిని ద్రౌపదిఁ దగుమెయి వీ,డ్కొని తాను సుభద్రఁ దోడుకొని పోవుటకున్. 21
వ. గొంతి యొంతయుం బ్రియంబున ననుజ్ఞ సేయుటయు నర్జునునమతియుం గొని.
తే. వివిధవాహనారూఢు లై విభవ మెసఁగఁ, బాండవేయులుఁ దక్కినబంధుజనులు
ననుప రాఁగ సాత్యకి దోడ నరుగుదేరఁ, బురమువెడలియొక్కెడనిల్చి కరము నెమ్మి.
క. సముచితభంగుల నందఱఁ, గ్రమమున వీడ్కొని పథంబు గైకొని తనచి
త్తము దృష్టియుఁ బాండవమ,ధ్యమునపై నొలయుంగ నల్ల నరుగుచు నుండెన్.
ఆ. అట్లు మరలి మరలి యర్జునుం జూచుచుఁ, జనఁగ నతఁడు సూడ్కి సనినయంత
దవ్వుఁ జూచుఁ చుండె సవ్విధంబున సితాం,బురుహలోచనుండు వోవునపుడు.
క. [1]సరసన సాత్యకి రుచిరపు,టరదంబునఁ జనియె వెనుక నలఁతిరథముపై
నరిగె సుభద్రయు నిమ్మెయి, నరుగఁగ హరిమీఁద నింద్రుఁ డలరులు గురిసెన్.
క. పవనుం డనుకూలతమెయిఁ, బ్రవర్తితుం డయ్యె నతిశుభప్రదభంగుల్
వివిధములు మఱియు ధరణీ,ధవ తోఁచె నిమిత్తములు నితాంత[2]స్ఫుటతన్. 27

శ్రీకృష్ణుఁ డుదంకాశ్రమంబునకుఁ బోవుట

వ. అట్లు వోయి పోయి మార్గంబుకెలనం జేరువ నున్నయుదంకాశ్రమంబు గని
యందుఁ జని వినయం బొప్ప నమ్మునిం గని యతనిచేయునతిథిసత్కారంబులం
బ్రియం బంది యతనిపాల నాసీనుం డయి యుండ నతం డప్పుండరీకాక్షున

1 వరుసన. 2 స్ఫురతన్.

కి ట్లనియె. 28

చ. భరతులపాలి కేఁగి తగఁ బాండవకౌరవబంధుభావసం
గరము దృఢంబు సేసియు సుఖస్థితి రాజుల వారివారివి
స్ఫురితమహాధిరాజ్యముల [1]చొప్పుల నిల్పితె పక్షపాతితా
దురితము లేనినీవు జనతోషవిధానవిశారదుండ వై. 29

వ. అని యిట్లెఱుంగనివాఁడయి యడిగెడునట్లపోలె నిందాగర్భంబుగాఁ బలికినం
బద్మనాభుండు దానును దాని నెఱుంగమి భావించి యాభార్గవునాననం బాలో
కించి. 30

చ. కర ముచితంబుగాఁ బలికి గర్వపుమాట నదల్చి భీతికిం
దెరు వగునట్లు చెప్పి కడుదీనత దోఁపఁగ నాఁడె సంధి క
క్కురుపతిఁ దమ్ముప్రోవు మొగకొల్పఁగఁ జాలన నాకు భీష్ముఁడు
న్గురుఁడును దోడుచెప్పిరి మునుల్ బహుభంగుల నొత్తి రత్తఱిన్. 31

వ. అతిలోభంబునం జేసి వంశధర్మంబు విడిచి యెవ్విధంబులను సంధికిం జొరక కురు
కుమారులు పాండవులతో భండనం బొనర్చి సబంధుపరిజనంబుగా మరణంబు
నొంది యుత్తమలోకంబుల కరిగి రిక్కుషేఁ బాండునంచసపంచకంబు దక్కం
దక్కటివా రెల్ల నట్ల పోయిరి కాలనియతి గడప నెవ్వరికిని శక్యం బగునే
యనిన విని రోషకషాయితంబు లగుతారకంబు లుద్వృత్తంబులు సేయుచు
నత్తపోధనసత్తముండు 32

క. కౌరవకులమును మిథ్యా, చారుఁడ వై త్రుంచి తకట శక్తుఁడ వయ్యున్
నేరమి మెయిఁ జేయవ పొం, దారఁగ నిక్కిల్బిషమున కంతటికిఁ దగన్. 33

వ. ఘోరప్రకారం బగుశాపంబు నీ కిచ్చెద ననిన నచ్యుతుం డామునితో నా
మాటలు దేటపడ విని తగినయట్లు సేయుదు గాక యని పలికి యిట్లనియె 34

చ కినియుట మాను మేలె మునికిం గుపితత్వము శాంతవృత్తి నా
యనునయ మాదరింపు విను మవ్రతపంబులచేతఁ గోలుపో
దునె మఱి యట్లుఁ గాక యతిదుష్కర మైనతపంబు సంచితం
బనఁ దగుబ్రహ్మచర్యమును నాఱడిఁ బోవె కటా శపించినన్. 35

వ. అనిన విని యుదంకుండు శ్రీవత్సాంకు నవలోకించి 36

క. అగుఁ గాక నీవు సెప్పెడు, తగ వెయ్యది సెపుమ వినియెదం [2]బోలిన నే
మగిడించెద శాపోన్ముఖ, మగుమన్మానసము ననుడు నల్లన నగుచున్. 37

చ. తమము రజస్సు సత్త్వము నుదంక మదీయవశప్రవర్తమా
నములు మరుద్వసుప్రభృతినాకిచయంబు మదుద్భవంబు స
ర్వమునను నేన నిల్తు సుఖవాసత నట్ల దగఁ జెంది నిల్చు స

1 క జొప్పున నిల్పితె. 2 బొనరిన.

ర్వము విను మేన చూవె యవరంబు పరం బనఁ గల్గుతత్త్వముల్. 38

తే. ప్రణవముఖవేదములుఁ జతుర్వర్ణములుఁ జ
తుర్విధాశ్రమములును దత్సర్వకర్మ
జాతములును సముంచితస్వర్గమోక్ష
ములును మన్మయముల కాఁగఁ దెలిసికొనుము. 39

క. క్రతుపరులు నన్న తగ సంస్తుతించి ఫల మందఁ గంద్రు దోషయుతులు స
మ్మతిఁ బ్రాయశ్చిత్తంబులఁ, గృతాత్ము లగుదురు మదీయకీర్తనపరులై. 40

క. మానసు మదగ్రపుత్త్రుం, గా నెఱుఁగుము ధర్ముని జగత్ప్రతుకు నై
యే నభిమతకాలములను, [1]మానితజన్మముల నొంది మనుతుఁ దపస్వీ. 41

క. భవవర్ధనవిలయంబుల, నవలీలన నరుస బ్రహ్మ యన విష్ణుఁ డనన్
శివుఁ డన నిర్వర్తింతును, భువనంబుల నేన చూవె భూరిమహిమలన్. 42

క ధర్మంబుకలఁకఁ గాంచి య, ధార్మికులం బొలియఁ జేసి ధార్మికులను చే
రర్మిలి రక్షింతు నుచిత, కర్మాచరణముల నే జగద్ధితమునకై. 43

వ. అట్టివాఁడ నయి యుండియు నధర్మపరులగుధార్తరాష్ట్రుల నత్యంతధార్మికు లగు
ధర్మనందనాదులతోఁ గలపుటకుం బలుదెఱంగులం బడితి నది దివ్యజ్ఞానదేదీప్య
మాను లగుపారాశర్యప్రభృతిమునివరులచిత్తంబుల కెక్క నక్కౌరవులు దమ
దౌరాత్మ్యంబున మాహాత్మ్యవంతు లగునాకొంతేయులం దొడరి ధర్మసమరం
బున సమసిరి నాచేసినపని యిట్టిది నన్ను నుదంక నీ వింక నే మనియెద వను
మని పలికిన నతండు వినతుం డగుచు నిట్లనియె. 44

ఉ. ఇప్పుడు నీమహామహిమ యేర్పడ సమ్యగనుగ్రహంబునం
జెప్పిన యీసముంచితవిశేషము లెల్ల నెఱుంగుదున్ మదిం
గప్పినయీదురాగ్రహపు గర్వము నీ వొసఁగంగ నాకు మున్
చొప్పడియెన్ సుధాసదృశసూక్తులఁ దేర్చితి వీవ యచ్యుతా. 45

వ. అని వెండియు. 46

ఆ. అతుల మైననీదయామహిమకు నేను, బాత్ర మగుదు నేనిఁ బద్మనాభ
యనుపమానతావకాకృతిఁ జూపవే,నాకుఁ జూడ్కి యును మనంబు నలర. 47

కృష్ణుఁ డుదంకునకుఁ దనవిశ్వరూపంబుఁ జూపుట.

చ. అనుడు దయాళుఁ డైనహరి యక్కనుచూచినదివ్యమూర్తిఁ జూ
పినఁ గని సంప్రమోదమును భీతియు విస్మయముం బెనంగొనన్
మునిపతి పాణిపద్మములు మోడ్చి 'నమః పురుషోత్తమాయ తే'
యనుచు వినీతి నమ్రు మగునంగము నివ్వెఱ నిశ్చలంబుగన్. 48

వ. ఒక్కింత నిలిచి నిభృతస్వరంబున. 49

---

1 స్థానితజననముల నొంది నడతుఁ దపస్వీ.

సీ. పుండరీకాక్ష యీపుడమి యంతయును భ,[1]వత్పాదపంక్తిసంవ్యాప్త మయ్యె
నంబరం బెల్లను నావృత మయ్యె నీ,మహితసముజ్జ్వలమస్తకముల
నంతరిక్షము దావకాద్భుతకుక్షి దే,శంబులచేత సంఛన్న మయ్యె
భవదీయమహనీయబాహార్గళానిచ,యాపిహితము లయ్యె నన్నిదిశలు
తే. బహుచరణములు బహుశిరోభాగములను
బహుజఠరముల బహుభుజాప్రకరములను
దేవ యిట్లు సర్వంబును నీవ యైత
నర్చి తిది నాదుకన్ను మనంబుఁ దనిపె. 50

వ. విశ్వరూపా యీరూపం బుపసంహరించి నీ దగునెప్పటియాకారంబు గైకొనవే
యనిన నప్పరమేశ్వరుండు వరంబు గోరు మని యానతిచ్చిన నమ్మహాత్ముండు
సంశ్రితార్తిహర నీమూర్తిఁ గంటి నింతకంటె మిక్కిలివరంబులును గలవే
యనుటయు. 51

క. ఆదేవుఁ డతనితో నటు, గాదు నను గనుట శుభము గావింపక పో
దేది ప్రియ మడుగు మిత్తుఁ బ్ర,మోదంబుగ నీకు ననిన ముని యిట్లనియెన్.

వ. అవశ్యంబును నా కట్లు గావలయు నని యవధరించితేని దేవా యిది మరుదేశం
బిచ్చట జలంబు దుర్లభంబు నాకు జలసన్నిధి యెప్పుడుం గలుగఁ బ్రసా
దింపుము. 53

క. అనుటయు నంబుజనాభుఁడు, దనయెప్పటిలలితమూర్తి ధరియించి మునీం
ద్రునితోడ నన్నుఁ దలఁపఁగ, ననఘా దొరకొను జలంబు లని పలికి తగన్. 54

వ. వీడ్కొని చనియెం బదంపడి యాభృగువంశవరుం డొక్కెడ మెలంగుచుండి
తృషితుం డయి హృషీకేశుం దలంచిన. 55

సీ. కుక్కలు సుట్టి రా నొక్కమాతంగుండు, బాణబాణాసనపాణియును ది
గంబరుండును మలినాంగుండు నగువాఁడు, దోఁచె నచ్ఛజలంబు దొరఁగుచుండు
మేనితో నమ్ముని వానిఁ దప్పక చూడ,వాఁ డోయుదంక యివ్వారి దప్పి
వోఁ ద్రావు మనుడు నాభూసురాగ్రణి యొల్ల,నని పల్కెఁ బల్కిన వినుము నీవు
ఆ. నీరువట్టు శ్రమముఁ గూరిన నీమీఁది,కరుణ వచ్చినాఁడఁ గాదు నాక
యర్థిఁ ద్రావు టొప్పు ననియె నాచండాలు, నలుకమెయి నదల్చె నత్తపస్వి. 56

వ. అదల్చిన నతండు సారమేయంబులుం దాను నంతర్ధానంబు సేసె నాసంయమి
వెఱఁగుపడి యొక్కింత విచారించి యుక్కపటప్రచారంబు గృష్ణసంపాదితంబు
గా వలయు నని యూహించుసమయంబున నయ్యేడకుం గృష్ణుం డరుగు
దెంచుటయుం గనుంగొని యమ్మహాత్మునితోడ నమ్మునివరుండు. 57

క. జలము నినుఁ దలఁపఁగా నిటు, గలుగునె చండాలునొద్దఁ గాఁ జెడునీ రే
నలఘుగుణ ద్రావుదునె యే, కొలఁది శ్రమం బైన వరము గుచ్చిత మయ్యెన్. 58

1 వత్పాదపంకజవ్యాప్త.

చ. అనవుడుఁ గృష్ణుఁ డిట్టు లను నాఱడిఁబోయెఁ బ్రయత్న మెల్ల నీ
వనఘ యెఱుంగ వైతి సమయం బొకఁ డిమ్మెయిఁ గల్గె నేర్పడ
న్వినుము నిలింపవల్లభుని నీ కయి వేఁడితి నే సుధారసం
[1]బనితరసాధ్య మైనశుభ మయ్యెడుభూతి దొలంగ నక్కటా. 59

వ. అది యెట్లంటేని. 60

క. ఏను సుధ యడుగుటయు హరి, మానవులకు నేల యగు నమర్త్యత్వము మే
లైన తెఱఁ గొండు గోరుము, దానిం దగ నిచ్చెదఁ ముదం బారంగన్. 61

వ. అనిన నయ్యనిమిషపతియానవం బాలోకించి. 62

క. నిను వేఁడుట మోఘము గాఁ, జనునే యెట్లైన నాదువచనవు సెఱప క
మ్మునిపతికి నమృతరస మి, మ్మని ప్రార్థించిన మహాత్మ యాతఁడు నాతోన్. 63

వ. సమయంబు సేసికొని వచ్చె నత్తెఱం గాకర్ణింపు మమ్మహితసౌజన్యధన్యుండు. 64

శా. మాతంగత్వము దాల్చి యే నరిగి సమ్మానించి యాభార్గవుం
బ్రీతుం జేసెద నట్టు లిచ్చిన సుధం బ్రోదూషితస్వాంతుఁ డై
యాతం డొల్లక యున్న నేమి విను నా కన్యాయ్యవృత్తంబు గా
దీతంత్రంబున కీవ సాక్షి యని తా నేతెంచె నిఁ గానఁగన్. 65

వ. నీవు ప్రత్యాఖ్యానంబ చేసిన నతం డంతర్ధానంబు సేసెం గా నిమ్ము దాని కేమి సేయవచ్చు నాయిచ్చినవరంబు బొంకు గా కుండ నీకు జలం బెప్పుడుం గలుగం జేసెద. 66

చ. అనఘ జలంబు నీవలసినప్పుడ మేఘము లీమరుస్థలం
బున నొసఁగుం భవద్యశము వొంపిరివోవ నుదంకమేఘనా
మనుతవిహారముల్ గలిగి మాన్యత నెప్పుడు నియ్యెడం జరిం
చును జలదంబు లింక నను సువ్రత దూఱకు పోయి వచ్చెదన్. 67

క. అనినం బ్రీతుం డయ్యెను, ముని యంతర్ధానకలనమునఁ గృష్ణుండుం
జనియె నని చెప్పి మఱియును, జనమేజయనృపతితోడ సంప్రీతిమెయిన్. 68

వ. వైశంపాయనుం డిట్లనియె. 69

ఆ. మనుజనాథ యెప్పుడును మరుదేశంబు,నందు నియతవృత్తి నద్భుతంబు
దలకొనంగ నయ్యుదంకమేఘంబు లొ,క్కొక్కపుణ్యతిథుల నొలసి కురియు. 70

వ. అనిన విని జనమేజయుండు మునీంద్రా యుపేంద్రుని శపించుటకు నుత్స హించినయుదంకుం డేమివిధంబుతపంబున నమ్మహానుభావంబు నొందె నెఱిం గింపవే యనుడు నావిభునకు వైశంపాయనుం డిట్లనియె. 71

జనమేజయునకు వైశంపాయనుఁ డుదంకునిచరిత్రంబు సెప్పుట.

సీ. అతనికి గురుభక్తికతనఁ జొప్పడియె న, త్తెఱఁగు[2]సెం పదివిను తెలియ నతఁడు

1 బనితరసామ్య మైన. 2 సెప్పెద విను.

దనగురుం డైన గౌతమునకు శుశ్రూష, నియతిమైఁ జేయ సన్నేహభక్తి
కంబుగఁ బెద్దయుఁ గాలంబు సనిన నా, సంయమిపతి శిష్యసమితి కెల్ల
వివిధవరము లిచ్చి వీడ్కొల్పి పుచ్చి యు,దంకునిదిక్కును దలఁప కుండె
ఆ. నత్తపఃపరాత్మునఁ డతినిష్ఠఁ బరిచర్య, నడపు చొక్కనాఁడు గడును వ్రేఁగు
గలుగునట్టివంట కట్టియమోపు పట్టు, గుడియ మోచి తెచ్చెఁ గురువరేణ్య. 72
క. అటు మోచి తెచ్చి యం దొక, జట పెద్దయుఁ దగిలి యుండ సరభసముగ వై
చుటయుఁ దెగి మోపుతో ముం,దట నది పడియెను జరాసితచ్ఛవి మెఱయన్.
సీ. దాన నన్నియతుండు దనవయఃపాకంబు, నెఱిఁగి శోకంబున నేడ్వ నమ్మ
హాముని యశ్రువు లంజలిఁ బట్టంగ, నిజపుత్త్రిఁ బనిచె నన్నీరజాక్షి
రయమునఁ బట్టి కరంబులు వేఁడిమి, నెరిసిన విడిచిన ధరయుఁ దలరె
నమ్ముని యాశిష్యు ర మ్మని చేరంగఁ, బిలిచి నీ వేటికి నలఁతఁ బొందె
ఆ. దనిన నతఁడు శిష్యు లందఱుఁ గల, కరుణ మీకుఁ బెద్దకాలమేని
మునివరేణ్య నావలన లేద దానికి, నుమ్మలింప కెట్టు లుండ వచ్చు. 74
వ. అనుటయుఁ గృప చిగురొత్తుచిత్తంబుతోడ. 75
క. ఎలప్రాయ మిచ్చితిని నీ, కలఘుమతీ యిచ్చెదను మదాత్మజ నుల్లం
బలరఁగఁ బెండిలి గ మ్మని, పలికి మఱియు నాతఁ డిట్లనియెన్. 76
క. నీతేజంబు సహింపఁగ, నీతామరసాక్షి దక్క నెవ్వరికిఁ దప
స్స్ఫీతా శక్యము గా దిది, చేతోగతిఁ జూచి తగవు సిద్ధించుటకై. 77
వ. ఇమ్ముద్దియకును. 78
క. తను వొందఁగఁ జేసెద నది, జననాంతర మెట్లు లట్ల సజ్జననుత నీ
వనుమానము దక్కుము యౌ,వనమును గైకొనుము కన్య వరియింపు తగన్.
వ. అధర్మంబు గా కుండునట్లుగా వరం బిచ్చితి నని యనుగ్రహించి యక్కన్యకా
రత్నంబునకును. 80
చ. తనులత యొండు సేసిన నుదంకుఁడు యౌవనలక్ష్మిఁ దాల్చి య
వ్వనిత వివాహ మయ్యె నృపవర్య పదంపడి యమ్మునీంద్రుతో
ననుఁ బని గొండు మీరలు మనంబున నెద్ది దలంచి వేడ్కసే
సిన నది దెత్తు మీకరుణఁ జేసియ కల్గెడు నాకు శక్తియున్. 81
క. అని విన్నపంబు సేసిన, విని దక్షిణఁ బ్రీతి యగుట వే ఱొరులకుఁ గా
కనఘ భవదీయచరితం,బునఁ జూపే నాకు ననియె ముని మనుజేంద్రా. 82
తే. అంత నిలువక మునిపత్ని కతఁడు భక్తి, నెఱిఁగి తల్లి మీరానతి యిండు మీకు
వలయునట్టిపదార్థ మవశ్యమును స, మాహరింతు నే ననుటయు నయ్యహల్య.
చ. వలవదు లాఁతివాఁడవె భవద్గుణతోషితగౌతమాంచితో
క్తులు మది నూఁదు మన్నను నకుంఠితభక్తిత నొత్తి పల్కె న

య్యాలఘుతపస్వి యాసతి ప్రియంబున మిత్రసహాఖ్యు దేవికిం
డలములు దెమ్ము నాకుఁ బ్రకటంబుగఁ బెంపు వహింపు తమ్ముఁడా. 84

వ. అని యిట్లు పనిచిన నాతండు ప్రీతుం డయి యప్పనికిం జనియెఁ బదంపడి గౌతముం డుదంకునిం బొడగాన కెచట నున్నవాఁ డని యహల్య నడిగిన నాభృగువంశవరుం డరిగిన తెఱం గెఱింగించిన నద్దయాళుం డద్దేవియాననం బాలోకించి. 85

క. ఆసౌదాసనరేంద్రుం, డాసురచరితుండు శాప మాతని నటు గాఁ
జేసినయది మానుషమాం,సాసక్తుం డగు టెఱుంగఁ డమ్ముని యతనిన్. 86

సీ. *అకటయెట్లగునొక్కొ యనుపల్కు కృపదోఁప, బలికిసనమ్ముగ్ధ భయముగొనుచు
నెఱుఁగ నిట్లగుట మునీశ్వర నామీఁది, దయ చిగు రొత్త నాతనికిఁ గీడు
రా కుండునట్లుగాఁ జేకొని కావవే, యనిన నాసంయమి యంత వెఱవ
నేల యే నతనికి నెసరు రా నీ నని, తగ నూఱడించె నుదంకుఁ డరిగి

ఆ. మనుజరక్తసిక్త తనువును గోరమీ,సములు వృత్తలోచనములు నైన
యుగ్రమూర్తితోడ నొక్కశూన్యాటవి, నెలమి నున్నయన్నరేంద్రుఁ గాంచె.

క. ముని యిట్లు నెమ్మిఁ గాంచినఁ, గని యతఁ డాఁకొనుటఁ జేసి గాసిలి యెచ్చోఁ
గనువాఁడనొ తగుభక్ష్యం, బనుచుండఁగ వచ్చితివి ప్రియంబుగ ననుడున్. 88

వ. ఉదంకుం డతని కిట్లనియె. 89

క. గురుకార్యంబునకై భూ,నర నిన్నుం గాన నేను వచ్చితి గుర్వ
ర్థరతులు హింస్యులు గా రి,ట్లరయక యాఁడుదె యధర్మ మగుమాట నృపా. 90

వ. అనుటయు. 91

క. దినమున మూఁడవయామం, బునయపరార్ధంబు యోగ్యముగ నాహారం
బునకుం గల్పించిరి నాఁ, కనిమిషు లటు గాన మాన నాఁకలి వృత్తున్. 92

సీ. అని పల్కు సౌదాసుఁ డమ్ముని యట్లని, నధిప మద్గురుకార్య మాచరించి
వచ్చెద మగుడ నవశ్యంబు నామాట, నన్నృతంబు సొరదు నీ పర్థికోటి
కిష్టపదార్థంబు లిత్తు పాత్రమ యేను, గురులకుఁ గాఁగ నాకోరుకోర్కి
నీవ తీర్తని కృతనిశ్చయత్వంబున, నరుగుదెంచినవాఁడ ననుడు నృపతి

ఆ. యట్ల కాక యేమి యర్థించి వచ్చితి, చెప్పు మనిన నతఁడు చిత్త మలర
ననఘ నీదుపత్ని యర్థిమై ధరియించు, కుండలంబు లని యతండు సెప్పె. 93

---

* దీనికిఁ బాఠాంతరము.—

"వ. అక్కట యెట్లయ్యెడునో యనుచుం బలికిన నమ్ముద్దియ భయంబు గొనుచు.

సీ. ఎఱుఁగ నిట్లగుట... మనుజాశిరక్తంపుఁ దనువును గోరమీ, సములును వృత్తలోచనములైన

ఆ. యుగ్రమూర్తితోడ నొక్క శూన్యాటవి, నిలమి నున్నయన్నరేంద్రుఁ గాంచె
ఘోరవికృతిభయదఘూకవిరావమై, ప్రచుర మైనకోపరాశి యనఁగ."

వ. చెప్పిన విని యమ్మనుజవరుం డారులధనం బిచ్చువారలుం గలరె కుండలంబు
లడుగఁ గొం డెద్దేనియు నడుగు మనుటయు నాసంయమి నీవు నేపం బిడి
త్రోవం గలవాఁడవు గా వే నన్యవస్తువు లొల్ల నని పలికిన నాభూవల్లభుం
డమ్మాట కియ్యకొని యన్నాతి యున్నచోటికిం జను మేఁ బుత్తెంచితి నని
చెప్పి నీవాంఛితం బెఱింగింపు మని నియోగించిన నమ్ముని యద్దేవి యెచ్చోట
నున్నయది యని యడిగిన నప్పుడమితేఁ డల్లదె తన్నివాసప్రదేశం బని చూపినం
బోయి. 91

సీ. అద్దేవిఁ గని యతం డట్లు చెప్పిన ముని,వల్లభ నా కానవాలు దెమ్ము
నృపుపాల ననియె న స్నెలఁత యుదంకుండు, ననుదెంచి విభు నభిజ్ఞాన మడిగె
నాతఁ డీగతి సేమ మగు నని నిష్ఠింప, రా దిది వెలి గాఁగ లేదు వేఱ
గతియును ననుపలు కలివకు నాయిచ్చు, [1]వర్ణి తాభిజ్ఞాన నిర్ణయము గఁ
ఆ. జెప్పు మనిన నంత సిల్లి యమ్మదయంతి, కడకు నరిగి తత్ప్రకారమునన
పలుకుటయును భర్త పనుపున నిచ్చెదఁ, గుండలములు నీకు గురుహితార్థి. 95

వ. అని యక్కొమ్మ యమ్మహితాత్మునితో మఱియును. 96

సీ. సురలు గంధర్వులు నురగులు నిక్కుండ,లములకుఁ బెక్కుపాయముల వేచి
తిరుగుదు రెంగిలి వోరసిన నేమఱి, నీవు నిం ద్రించిన నేల నిడిన
నపహరింతురు భక్తి నర్చించి యివి దాల్ప, నాఁకలి నీరువ ట్టగ్నిభయము
విషవికారము భూతవేతాళబాధలు, వోరయవు వినుము బాలురకు నైనఁ
ఆ. బెద్దవారి కైనఁ బెట్టిన నయ్యయి, కొలఁది నమరి యుండుఁ గురియుఁ బసిడి
వీని నప్రమత్తవృత్తిమైఁ గొని చను,మయ్య గురులు నిన్ను నభినుతింప. 97

—ఉదంకుండు మదయంతివలనఁ గుండలంబులు పుచ్చికొనుట.—

వ. అని చెప్పి యప్పరమపతివ్రత భక్తిప్రీతివినయంబులు మనంబున నంకురింప
నుదంకునకు నక్కుండలంబు లొసంగినం బ్రమోదం బెసంగ నాశీర్వాదంబు
సేసి యాసంయమివరుం డబ్భామచేత నామంత్రితుం డై భూమీశ్వరుపాలికి
వికాసలసితవదనారవిందుం డగుచు నేతెంచి యక్కుండలలాభంబు ప్రకటించి
దీవించి దేవా నీవలనం గృతార్థుండ నైతి నని పలికి నా కానవాలుగా నీవు
సెప్పినవాక్యం బత్యంతగూఢంబు దదభిప్రాయంబు నెఱుంగ వలతుం జెప్పం
దగి యుండు నేనిం జెప్పు మని యడిగిన నతం డతనితోడ. 98

సీ. బ్రాహ్మణజనముల రాజులు పూజింతు, రటు గాన యేను విప్రార్చనంబు
సేయుదు విప్రునిచేఁతన యిక్లైతి, వెడదప్పునన యొండు వెరవు నాకు
దురితంబు వాపంగ దొరకొన దది కార,ణముగ భూసురపూజనంబు దుష్క
రము దీన మేలు గందు మనంగ రా దిది, గా దన్న వేఱొండు గలదె మార్గ

1 వర్ణి తాభిజ్ఞన నిర్ణ.

తే. మని యభిజ్ఞానము గ మదయంతి కపుడు, సెప్పి పుచ్చితి నిట్లు విశిష్టరత్న
మయమహాకుండలము లిచ్చి మాన్తుఁ గీడు, నీకతన ననుతలఁపున లోకవంద్య.

వ. అనియె నాభృగువంశవరేణ్యునిపుణ్యసన్నిధిం జేసి యాసౌదాసనరేంద్రునకు
[1]సంప్రాప్తసమాధాననూతనసత్త్వంబు గలుగుటకతంబునం గార్యదర్శనంబును
కుండలదానశ్రద్ధయు శాంతవచనంబునుం గలిగెఁ దదీయవచనశ్రవణానంత
రంబ యుదంకుం డతనితో మిత్రత్వంబు సంభాషణమాత్రసిద్ధం బగుట బోధ
వృద్ధులు సెప్పుదు రేను నీవలనం గృతార్థుండ నైతిఁ బోవుచున్నవాఁడ మగిడి
వచ్చెద నని పలికితి బొంకు వడ కుండ వత్తు ననినఁ జిత్తంబు గృపాయత్తం బగు
చుండ నాభూపతి యత్తాపసోత్తమునాననం బాలోకించి. 100

ఉ. చంపెదునట్టినాకడకు సంయమివల్లభ వత్తురయ్య నీ
పెంపును నిక్కముం దెలిసెఁ బ్రీతుఁడ నైతి మదార్తి నీతప
స్సంపదఁ జేసి పాపు మని [2]సంస్తుతిఁ బల్కిన వీనులందుఁ జే
రిం పొలయం బ్రసన్నత వహింపఁగఁ జిత్త ముదంకుఁ డిట్లనున్. 101

ఉ. ఏమిట నైన నొప్పమి నరేంద్ర సుచిత్తులఁ బొందదే నియుక్
వే మరలుక్ భవద్గుణము పీతకళంకునిఁ జేసె నిన్ను సాం
ద్రామలకీర్తి గౌతమమహాముని సల్లనిచిత్తవృత్తి నీ
పై మలఁగించెఁ గావలయుఁ బార్థివసత్తమ పొందు మున్నతిన్. 102

క. అని పలికి మఱియు బలుదీవన లిచ్చి యతండు గారవమున నితని మేక్
దనకరముల నివిరి ప్రియం, బొనర్చె నిస్తరితుఁ డైన యుర్వీపతియున్. 103

వ. భక్తివినయసంభరితుం డయి యప్పరమమునిం బ్రస్తుతించి నమస్కరించి
యామంత్రణంబు సేసిన సమ్మహాత్ముండు కుండలంబులు కృష్ణాజినంబునం బది
లంబుగా ముడిచికొని గౌతమాశ్రమంబునకు రయంబునం బోయి పోయి పక్వ
ఫలంబులం బెఱిగిన బిల్వంబుం గని యాఁకటి పెల్లునం దదీయవిటపంబున
సకుండలం బగునయ్యజినంబు దగిల్చి యమ్మహీరుహం బెక్కి ఫలంబులు గోసి
కొను చుండె. 104

సీ. గాలి నవ్విటప మాలోల మగుడుఁ దగు, లెడలి యయ్యజినంబు పుడమిఁ బడిన
గని యొక్కనాగంబు గ్రక్కునఁ జనుదెంచి, వెసఁ బుచ్చికొని కడు వేగ పఱవఁ
గాంచి యుదంకుండు గ్రమ్మన దిగదాఁటి, వెనుకొనునంతకుఁ గనపుట్టఁ
జొచ్చె నయ్యురగ మాసువ్రతపరుఁడు దీ, వ్రముఖకాష్ఠముగొని త్రవ్వఁ దొడఁగెఁ
తే. దాని సైరింపఁ జాలక ధరణి దలరె, విప్రుఁ డై వచ్చి గీర్వాణవిభుఁడు గొయ్య
కోలఁ ద్రవ్వినమాత్రఁ బాతాళయాన, మేల సిద్ధింప నేర్చు మునీంద్ర వినుము.

వ. పాతాళభువనం బిచ్చటికి సహస్రయోజనంబుల నున్నది కుండలంబులు గొని

1 సంప్రాప్తసమాధానమానసత్వంబు. 2 సమ్మతిఁ.

పోయినభుజంగం బైరావతాపత్యం బనిన విని యమ్మునిశిష్యుండు. 106

క. పాతాళంబున నున్నను, వే తెత్తుం గుండలములు వినుమప్పని నా
చేతం గాకున్న నను, వ్రాతము విడువంబడు నిది ధ్రువం బని పలికెన్. 107

చ. పలికిన నత్తపస్విదృఢభావ మెఱింగి సురేంద్రుఁ డొండువ
ల్కులపని నిల్పి కాష్ఠమునకుం గులిశంబునఁ గల్గువాఁడియుఁ
బలువును నిచ్చి వజ్రి సనె బాంధవ మేర్పడఁ జెప్పి భీతిమై
నిల దెరు విచ్చె నమ్మునియు నేర్తెఱఁ జొచ్చె భుజంగలోకమున్. 108

వ. చొచ్చి యనేకప్రకారప్రాకారపరిరక్షితంబును బహురత్నదీప్తిజాలదేదీప్యమానంబును నైనయమ్మహనీయలోకం బాలోకించి దశయోజనాయామంబునుం బంచయోజనవిస్తారంబును నగుతద్ద్వారంబు గని యతండు కుండలాహరణంబు దుర్లభం బనుతలంపున డిల్లపడియె నయ్యెడ నరుణవదనంబును నసితాంగంబును సితవాలంబును నై వెలుంగుతురంగం బతని కిట్లనియె. 109

ఉ. ఆతత మైననాదగునపానము నూఁదు మొకింతయుఁ జగు
ప్సాతురవృత్తి నీదుహృదయంబునఁ జొన్పకు లోకవంద్యుఁ డ
గ్గౌతమునాశ్రమంబున నఖండితభక్తి నుపాస్తి సేసినఁ
బ్రీతునిఁ జేసినాఁడవు వరిష్ఠతపోధన యట్లు గావునన్. 110

వ. నీకుం బొడసూపి యైరావతసుతుం డపహరించినసమంచితకుండలంబులు మగుడం జేరెడునుపాయం బుపదేశించితి ననిన నుదంకుం డేను నిన్ను నెఱుంగ నుపాసించుట యెట్లు గలిగెఁ దెలుపు మనుడు నయ్యశ్వం బతనితోడ భవద్గురునకు గురుండం బావకుండ నీవు శుచి వయి సభక్తికంబుగా నిత్యంబును నన్ను నియతిం బూజించి తత్తెఱం గెఱుంగవే యని పలికినం బ్రీతి నొంది యతండు తదీయోపదిష్టప్రకారం బాచరించిన. 111

సీ. ఘోటకోత్తమరోమకూపంబులం దెల్ల, నొక్కట ఘనధూమ ముద్గమించి
కవిసి పాతాళలోకం బంతయును గప్పె, వాసుకిప్రభృతిని వాసభూము
లుపరుద్ధభావంబు నొందె నైరావతా, వాసంబు హాహారవంబుతోడ
నాకులం బయ్యె న ట్లతిదారుణం బైన, పెనుఁబొగ నెంతయు భీతి నొంది
ఆ. యమ్మునీంద్రుకడకు నహివరుల్ రయమున, వచ్చి భక్తి నర్ఘ్య లిచ్చి వినతు
లై తదీయకార్య మడిగి యెఱింగి వే, తెచ్చి కుండలంబు లిచ్చి రధిప. 112

ఉదంకుండు గుండలంబు లిచ్చి యహల్యను సంతోషపఱచుట.

చ. అతఁడును వారిఁ బోఁ బనిచి యగ్నికి భక్తిఁ బ్రదక్షిణంబు సే
సి తగ నమస్కరించి విలసిల్లఁగఁ దేజము ప్రీతచిత్తుఁ డై
యతలము నిర్గమించి రయ మారఁగ వచ్చి యహల్యఁ గాంచి తె
చ్చితి నివె కుండలంబు లని చే నిడి భూస్థలిఁ జాఁగి మ్రొక్కినన్, 113

తే. ఆయమయు గౌతముండు నత్యాదరమునఁ, గౌఁగిలించుచు దీవించి గారవింప
నతఁడు నమ్మునిపతికిని నయ్యమకును, బెక్కుమాఱులు భక్తిమై మ్రొక్కి నిలిచి.
క. మీకరుణఁ గాక తగుమెయి, నీకుండలములు పరిగ్రహించుట నడుమన్
వైకృత మొలసినఁ దలఁగుట, నాకొలఁదియె యనియె వినయనమ్రుం డగుచున్.
వ. అనిన విని వార లత్యంతసంతుష్టాంతరంగులై రగ్గౌతముం డతని కిట్లనియె.
ఉ. నీచరితంబు చిత్రమహనీయము మిత్రసహక్షితీశ్వరున్
నీచతఁ బాప నాగ మపనీతము సేసినకుండలద్వయం
బాచతురత్వ మాబలిమి యాదృఢనిశ్చయ [1]మట్టు లొప్ప ధ
ర్మోచితలీలఁ దేర నొరుఁ డోపునె యేను నిజంబ పల్కితిన్. 117
వ. అనియె నయ్యుదంకుం డట్లు దనమహాతపంబుబలిమిం బరాక్రమించి యనన్య
సులభంబు లగుకుండలంబు లాహరించి గురుజనమనోరథసిద్ధి గావించె నా
భృగువంశమహోత్తమమహానుభావం బిట్టి దనిన విని జనమేజయుం డమ్మహాత్మునకు
వరం బొసంగి చనిన వాసుదేవునసంతరవృత్తాంతంబు మునిసత్తమా యెఱిం
గింపవే యని యడిగిన నవ్విభునకు వైశంపాయనుం డిట్లనియె. 118
సీ. ఆభార్గవోత్తము నట్లు వీడ్కొని కృష్ణుఁ, డరిగి యలంకృత మైననిజపు
రము సొచ్చునప్పుడు రైవతకాచల, యాత్రామహోత్సవ మఖిలజనులుఁ
గొనియాడు చుండి యగ్గోవిందుసందర్శ, నంబున నుత్సవోన్మత్తభావ
మిమ్మడి యై ప్రమోదమ్మునం దేలి ర, ద్దేవదేవుఁడు వసుదేవుఁ గాంచి
తే. దేవకీదేవి బలభద్రదేవుఁ దక్కఁ, గలుగువృద్ధబాంధవులను గని వినీతిఁ
దత్తదుచితమనోజ్ఞవిధానమంచి, తాచరణములు నడపెఁ బ్రియం బెలర్ప. 119
వ. వార లందఱకు ధర్మనందనుచెప్పినచొప్పునఁ బ్రణామాదియోగ్యోపచారంబు
లాచరించె ననుజతనుజామాత్యభృత్యులు దన్నుం గనినం బ్రీతివాత్సల్య
సంభావనాబహుమానంబులు మెఱయ నాదరించె సాత్యకిసుభద్రలం దగు
తెఱంగులం దగినవారలం గానిపించె నట్లు సకలజనప్రమోదాపాది యైనదా
మోదరు నత్యంతసమీపాసీనుం జేసికొని వసుదేవుండు భారతరణప్రకారంబు
యాతాయాతజనంబులచేత వింటిం బ్రస్ఫుటంబుగా వినవలతుం జెప్పవే యని
యడిగిన నచ్యుతుం డతని కిట్లనియె. 120
క. అది యతివిస్తారము పెక్కుదినంబులు సెప్పఁ బట్టుఁ గొంత దగం జె
ప్పెద నేఁ బ్రధానపురుషస, ముదయసమరవిధము లఘుతరోక్తులఁ దెలియన్. 121
సీ. కౌరవసైన్య మేకాదశాక్షౌహిణీ, కలితంబు దానికిఁ గట్టె వీర
పట్టంబు భీష్ముఁ డాప్రభువున కెదు రొడ్డి, రెలమిమైఁ బాండుపుత్త్రులు శిఖండి
నెక్కడ సప్తసంఖ్యాక్షౌహిణీక మ, నీక మిమ్మాడ్కిఁ బన్నినబలద్వ
యంబును ఖేచరు లచ్చెరువడఁ బోరెఁ, గాండీవి దోడ్పడఁ గా శిఖండి

1 మట్ల నూపి ధర్మోచితలీల.

తే. యన్నదీనందనునిఁ బదియవుదినంబు, నందుఁ గూలిచె నుత్తరాయణమువచ్చు
నంతకును మృతిఁబొందక యాతఁడుండె, నధిప శరతల్పమునఁ గడునద్భుతముగ.

క. గురుఁడైదుదివసములు ని,ర్భరసమర మొనర్చి యతనిఁ బరిమార్పఁగ నా
వెరవున నర్జునుప్రాపున, దొరకొనియె హుతాగ్నిభవుఁడు ద్రుపదసుతునకున్.

క. గండున రాధాతనయుఁడు, రెండుదినంబులు పెనంగి గ్రీష్మసమయసూ
ర్యుండుంబోలె వెలింగెడు, గాండీవధరుశరకరోష్మఁ గ్రాఁగె నరేంద్రా. 124

చ. విను మఱునాఁడు శల్యుఁ డతివిక్రమతన్ సమరం బొనర్చియ
ద్దినము సగంబు సెల్లఁగ యుధిష్ఠిరుచేఁ దెగుడున్ బలంబు గై
కొని యని సేయఁగా శకునిఁ గూల్చె నడిన్ సహదేవుఁ డంతతో
మనమునఁ జేవ దక్కి తనమానము డిగ్గఁగఁ ద్రావి హీనుఁడై. 125

వ. దుర్యోధనుండు దనతమ్ముల భీమసేనుండు సంగ్రామంబునం దెగటార్చి యుండ
భంగంబున కోర్చి పలపలనిమూఁక విడిచి గద చేతం గొని పాదచారి యయి
యొక్కండునుం బాఱి యొక్కమడువు సొచ్చి నీళ్లు (పాషాణమయముగా)
మంత్రించికొని డాఁగి యుండెఁ బాండవు లెఱింగి పోయి పొదివికొని మర్మ
భేదంబు లగుదూషణభాషణంబుల నొప్పించిన. 126

ఆ. అతఁడు మడువు వెడలి యనిలనందనుతోడఁ, దగఁ బెనంగి తద్గదావినిహతిఁ
దొడలువిఱిగికూలివిడిచెఁ బ్రాణంబు లి,ట్లంగిజయము గొనిరి పాండుసుతులు.

క. గురుసుతుఁడు పాండుతనయశి,బిర మారే యడరి పొదివి భీషణవృత్తిం
బొరిగొనియెం గరిఘోటక, నరనిచయము నెల్ల నే మనం గల దధిపా. 128

వ. ఆరాత్రి యేనును బాండుసుతులు నచ్చట లేమి నంత పుట్టె నిట్లు పదునెనిమిదిదివ
సంబులుసెల్లినసంగ్రామంబున నే మాత్స్వరము సాత్యకియునుం దక్కమాదిక్కున
సమస్తజనంబులు నస్తమించిరి కౌరవులదెస నశ్వత్థామకృపకృతవర్మలు మువ్వురు
బ్రదికిరి యుయుత్సుండు మున్నపాండవుల నాశ్రయించుటం జేసి చావునకుం
దప్పె నిది భారతరణప్రకారంబు. 129

క. అని చెప్పెఁ గాని యభిమ,న్యునిచావేర్పడఁగఁ జెప్ప నొల్లఁడ వసుదే
వునకు వగ మిగులుటకునె, మ్మనమునఁ దా నోర్వ కునికి మాధవుఁ డధిపా. 130

వ. దాని నెఱింగి సుభద్ర గద్గదస్వరంబున గోవిందునితోడ నీయల్లుం డభిమన్యుండు
దెగుట మీతండ్రికిం జెవులారం జెప్పు మన్నాయని వసుదేవుండు వినం బలుకు
చుం బుడమిం బడిన వసుదేవాదియాదవజనంబులు మనంబులం గదిరిన క్రొత్తనె
వ్వగలం బలవించినం బద్మనాభుండు వారల నెల్ల నూరార్చి వారణపురంబున సు
భద్రయు నుత్తరయు నభిమన్యునిదెస నెత్తినశోకంబున నాకులత్వంబు నొందిన
చందంబును గొంతి దగుమాటల వారిఁ దేర్చినతెఱంగును నెఱింగించి పాండవు
లేవురును వేర్వేఱ యభిమన్యునకై మణికాంచనగవాదివస్తువులు విప్రప్రకరంబుల

కొసంగుటయు మఱియుం దటాకకరణాదిధర్మంబు లాచరించుటయునుం జెప్పి మఱియు దురంబునం దెరలక మరలక యాసౌభద్రుండు రౌద్రమూర్తియై దుర్యోధనద్రోణకృపద్రౌణికృతవర్మకర్ణాదివీరవ్రాతంబుఁ గలంచి యనేకనృపలోకంబున జములోకంబునకనిచి యనిమిషులువొగడ నుత్తమలోకంబున కరిగి సుఖియై యున్నవాఁడు వానికి వగవనేల యనియుం బలికి యిట్లుపశాంతి గావించి.

ఆ. బంధులోకమునకుఁ బరమప్రియం బైన, యుచితవర్తనమున నుండెఁ గృష్ణుఁ
డని సవిస్తరంబు లగువాక్యములఁ బ్రీతి, చిగురులొత్త నిట్లు సెప్పి మఱియు.

వ. కరిపురంబునం బుట్టినవిశేషంబులు విను మని పలికి వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె. 133

వ్యాసుఁడు పాండవుల నశ్వమేధయాగోన్ముఖులఁ జేయుట.

సీ. చుఱుసుఱుఁ దనచెవుల్ సూఁడినయట్లుగ, నభిమన్యుసంస్తుతి యైనవాక్య
యము ప్రసంగాధీనమై బంధుజనులందుఁ, బొడముటయును ధృతియెడలి తలరి
యుత్తర విలపింప నర్తన్వియలముట, గనుఁగొని పాండునందనులు వనటఁ
గూరిన నచటికిఁ గారుణ్యమూర్తి వేదవ్యాసుఁ డేతెంచి తగినమాట

తే. లాడి వారలవగ మాన్చియశ్వమేధ,విషయవిధులు ప్రసంగించి వేగ తొడఁగుఁ
డని నియోగించి వారెల్ల నట్లకాక, యనిన నాతఁ డంతర్హితుం డయ్యె నధిప.

క. అన విని జనమేజయుఁడమ్ముని యిట్లు హితోపదేశముం జేసినఁ బాం
డునృపాగ్రతనయుఁడెమ్మెయి, ననఘ తొడఁగె నశ్వమేధయాగంబునకున్. 135

క. అని యడిగిన వైశంపా,యనుఁ డాతని కిట్టు లనియె నప్పుడు కుంతీ
తనయాగ్రజుండు దమ్ములఁ, గనుఁగొని యుత్సాహలక్ష్మి గనుఁగవ నొప్పన్. 136

సీ. వ్యాసమహాముని వత్సలత్వంబున, నానతి యిచ్చినమాననీయ
వాక్యంబు వింటిరె వసుధ యిత్తఱి వసుహీనయైయున్నది దానఁజేసి
భూదేవనిహితధనాదాన మావశ్యకం బయ్యె దానిశక్యత్వమును హి
మాచలయాత్రాసమాచరణప్రకారమును విచారణీయములు గావె

ఆ. యనుడుఁ బవనతనయుఁ డతనితో నీశ్వరుఁ,బరమనియతిఁ గొలిచి కరుణవడసి
ప్రమథగణము నెల్లభక్తిఁ బూజించి య,త్తలమునందు భూతబలు లొనర్చి. 137

క. తెత్తము గాక నరేంద్ర మ,రుత్తకలిత మైనదానరూపము సుమహో
దాత్తస్థితి నున్నకనక, మిత్తఱి విలదెసఁ దఱంప నేటికి మనకున్. 138

వ. అప్పనికి సముచితసైన్యసమేతంబుగా దేవర విజయంచేయ వలయు ననిన నర్జునుండును గవలును నట్ల పలికిరి దానికి ధర్మనందనుండు ప్రియం బంది కృతనిశ్చయుండయి ధృతరాష్ట్రుకడకుం జని యశ్వమేధయాగోపక్రమోత్సవశ్రవణంబునం బుత్త్రులం దలంచి శోకసంతాపసమాక్రాంతుం డయి యున్నయన్నరపతిచరణంబుల

కెఱింగి వేదవ్యాసువచనంబులు గాంధారియు వినుచుండ నతనికిం జెప్పి యతని చేత నయ్యాజ్ఞాచరణంబునకు ననుజ్ఞ వడసి యయ్యిరువురను దండప్రణామపూర్వకంబుగా వీడ్కొని గొంతిపాలికిం బోయి సంతోషవికచవదన యయి యున్న యద్దేవి యధ్వరవిధానంబునకు ననుమతి సేయం దదీయపాదంబులకుం బ్రణమిల్లి తదామంత్రితుం డై యాస్థానమండపంబునకు నరుగుదెంచి యుయుత్సు రావించి కార్యంబు తెఱం గెఱింగించి నీవు నగరరక్షకై నిలువు మని నెయ్యం బలరవిదురసమేతంబుగా నిలిపి బలంబుల సంఘటింపం బడవాళ్లం బనిచి నియతుం డయి సురపితృపూజనంబులు దీర్చి మహేంద్రార్చనం బొనర్చి మహితావధానుం డై. 139

క. నానావిధబహుళాంచిత, దానము లొనరించి యర్చితం బగునగ్నిం
దానియధికారి ధౌమ్యుం, దాను బ్రదక్షిణవిధాయితం గొలిచి తగన్. 140

క. సితలేపనసితభూషణ, సితమాల్యసితాంబరములఁ జెన్నగ సమలం
కృతుఁడై సితాతపత్ర, ప్రతతి మెఱయఁ బూర్ణచంద్రు పగిది వెలుఁగుచున్. 141

వ. షోడశశ్వే[1]తాశ్వవ్యూఢరథారూఢుం డై. 142

క. భూదైవతవత్త్రాశీ, ర్వాదంబులుఁ బుణ్యగాన రవములు రోదో
మేదురమంగళతూర్యని, నాదంబులుఁ జెలఁగ బుధజనస్తుతు లెసఁగన్. 143

చ. వెడలుడు నమ్మహీవిభుని వెక్కు గొలిఁగి వృకోదరుండుఁ గ
వ్వడియును బిన్నతమ్ములును వైభవ మొప్ప నలంకరించి యొ
క్కుడు మెఱయం బ్రధానభట ఘోటకదంతిరథప్రతానముల్
దడిగలుఁ గుంచెలుం గొడుగుతండములుం విలసిల్ల వచ్చినన్. 144

క. కని యానృపుఁ డలఁతినగవు, నిను పాఱెడిచూడ్కి వారినెమ్మొగములపైఁ
దను పొరుచుఁ బోలయం బనఁ, జన రాజులు గూడుకొనిరి సైన్యంబులతోన్.

వ. ఇవ్విధంబున నరిగి యక్కురువంశవరుండు సముచితప్రయాణంబుల గిరిసరిదరణ్యంబులు గడచి హిమశైలంబు సేరి ధౌమ్యాదిపురోహితులఁ బురస్కరించికొని తదీయతలం బధిష్ఠించి యొక్కయుచితప్రదేశంబున విడిసె నట్టియెడ. 146

వ్యాసుఁడు హిమవత్పర్వతంబున నున్న పాండవులకడకు వచ్చుట.

శా. బాలార్కద్యుతిపుంజపింజరజటాభారంబుఁ బ్రావృష్ఘన
శ్రీలీలం బ్రహసించునంగమును గోచిస్ఫారదండంబు ను
న్మీలన్నీలమృగాజినాంబరము నై నిర్వాణదానక్రియా
శీలుం డైనపరాశరాత్మజుఁడు విచ్చేసెం గృపాలోలుఁడై. 147

వ. ఇట్లు సన్నిహితుం డయిన వేదవ్యాసమునీశ్వరుని బాండవులు పరమభక్తిం బ్రణామపూర్వకంబుగాఁ బూజించి కర్తవ్యం బెయ్యది యానతిం డనిన నమ్మౌన

1 తాశ్వంబులం బూన్చినరథంబున నారూఢుం డై.

నీయుం జెల్లి మీ రెల్లవారును త్ర్యంబకపూజలు సెల్లింపవలయు నేటిరాత్రి నియతులై దర్భసంస్తరణంబుల శయనించునది యని నియోగించిన. 148

ఆ. రమ్యమైన చప్పరంబుల దర్భసంస్తరణములను యోగసదనమునఁ బ్ర
భాసమానము లగుపంచాగ్నులనుబోలె, నమ్మహాత్ము లుండి రధిపముఖ్య. 149

వ. అట్లుండి యవనీసురాశీర్వాదంబుల నాదరించుచు నారేయి గడపి కల్యంబగుటయుం గాలోచితకరణీయంబులునిర్వర్తించి సర్వక్రియాకలాపనిర్వహణధుర్యుండగుపారాశర్యుండు వనుప ధౌమ్యప్రముఖపురోహితసహాయమహనీయసమాచారు లగుపాండవేయులు పరమస్థండిలంబునం బార్వతీపతి నావహించి యుత్కృష్టంబులును బహుళంబులు నగుగంధపుష్పధూపదీపంబులం బూజించి సమంచితమనోహారిభూరిపాయసాది[1]భక్ష్యద్రవ్యభారమహోదారంబగునైవేద్యంబు సమర్పించి వేఱువేఱ ప్రధానప్రమథులకుఁ దద్గణంబులకు నర్ఘ్య లిచ్చి కుబేరమాణిభద్రప్రభృతిభూతయక్షజనంబులను సభక్తికావాహనకలితులం గావించి పూజనంబు లాచరించి. 150

క. రక్షాకరమంత్రకలన, దక్షాత్మకులైనయట్టిధౌమ్యముఖోదా
త్తక్షోణీసురులు బెరయ, నక్షయపుణ్యుఁ డగుకౌరవాధిపుఁ డలమిన్. 151

క. అనుజులుఁ దానుఁ బరాశర, తనయపురస్సరముగా నిధానస్థలికిం
జని యరుణగంధకుసుమము, లను మాంసాపూపములను లాజములఁ దగన్.

ఆ. భూతతృప్తిఁ జేసి భూరిబలాఢ్యులఁ, బరిజనములఁ ద్రవ్వఁ బనుచుటయును
నతికుతూహలమున నార్చివారలు ద్రవ్వి, రన్నిధానదేశ మధిపముఖ్య. 153

క. త్రవ్వినఁ బ్రభ లెల్లదెసల, నివ్వటిలఁగ వెలుఁగుచుండె నిధి యనిలజుఁడుం
గవ్వడియుఁగవలు నలరఁగ,నవ్వసుధాధిపుఁడు దాని కర్చన లిచ్చెన్. 154

వ. అట్లు వివిధవిద్యానిధి యగు వేదవ్యాసుండు సన్నిధిసేసి సాధించిననాధర్మనందనుం డాపరాశరనందనుపాదంబులకు దండప్రణామంబు సేసి నిలిచి కేలు మొగిడ్చి ఫాలతలంబునం గదియించి వినయావనతుండై యున్న నన్నరేంద్రు నమ్మునీంద్రుం డాలింగనాశీర్వాదంబుల నాదరించి యామంత్రణంబుసేసి యంతర్హితుం డయ్యె నమ్మానవనాథుండు. 155

సీ. శకటఖరోష్ట్రఘోటకకుంజరంబు ల,నేకసహస్రంబు లెలమి సంఘ
టించి భారంబులెత్తించి భారవహత్వ,దక్షజనుల్ పెక్కు లక్ష లర్థిఁ
గదిసి యే నేనని కడఁగి మోవఁగ యాగ, నిలయంబుఁ గలపయుఁ గలశములును
నలఁకులు గాఁగులు నాదిగాఁ గలభాండ,ములును బీఠములు శయ్యలునుబోళ్లు

తే. రోకళులుఁ జట్టువంబులు స్రుక్స్రువాజ్య,పాత్రదండకమండలు[2]దాత్రములును
లోనుగాఁ గల్గువస్తువుల్ శుద్ధహేమ,మయము లొక్కటనడపించె మనుజనాథ.

---

1 భక్ష్యద్రవ్యభారమహోదాత్తంబగు. 2 వేత్రములును, నివియులోనుగాఁ గలిగినశుద్ధహేమ.

చ. మఱియును సన్నిధిం గలసమంచితకాంచనరాశి బండులం
బెఱికల మోపులం గొలఁది వెట్టఁగఁ బెక్కగుబారువుల్ జనుల్
వెఱఁగుపడంగ ఖేచరులు వెక్కస మందఁగ శత్రుకోటికిన్
వెఱ పొనరించువార్త పృథివిం బరఁగన్ నడపించె భూవరా. 157

ఆ. ఏరు నేలకొలఁది నెడనెడ విడియుచుఁ, బోవ వలసి యుండె భూరిభార
వహులడప్పి యెఱుఁగు వాఁ డగునాధర్మ, నందనునకు ధరణినాథవర్య. 158

వ. అంత నక్కడఁ గృష్ణుండు. 159

తే. ద్వారకానగరమునకుఁ దన్నుఁ బుచ్చి, నపుడు ధర్మజుఁ డశ్వమేధాధ్వరంబు
సమయమగుట ప్రతీక్షించి సకలబంధుయుక్తముగ రమ్మనిన మధురోక్తియూఁది.

కృష్ణుండు సకలబంధుసహితుం డై కరినగరంబునకు వచ్చుట.

వ. అరసికొనియుండి యప్పాండవాగ్రజుండు యాగంబున కుద్యోగంబు సేయుట
చారులు సెప్ప నాకర్ణించి కుతూహలోన్నిద్రుండై బలభద్రసాత్యకికృతవర్మ
ప్రద్యుమ్నచారుదేష్ణసాంబాదియాదవసమేతంబుగా వసుదేవదేవకీసమనుజ్ఞాతుం
డై సుభద్రం దోడ్కొని కరినగరంబున కరుగుదెంచిన ధృతరాష్ట్రుండును గాం
ధారియు గొంతియుం బనుప నుత్సుకుండై యుయుత్సుండు విదురుం బురస్కరిం
చికొని యప్పాంచజన్యధరు నెదుర్కొని పరమభక్తిం దోడ్కొని వచ్చిన. 161

తే. మున్ను ధృతరాష్ట్రుకడకు నా వెన్నుఁ డేఁగి
యతని గాంధారిఁ బ్రణతిపూర్వాతిమధుర
వాక్యములఁ బ్రీతి నొందించి వచ్చి గొంతిఁ
గాంచి ప్రణమిల్ల నద్దేవి కౌఁగిలించి. 162

వ. పెక్కుభంగుల దీవించె బలదేవాదులుం దగిన తెఱంగున నప్పాండురాజమహిషిం
గని రక్కులపాలికాతిలకంబు పులకంబులం బెఱిగిన మేనితో మాననీయచరిత్రుం
డగు నద్దేవకీపుత్త్రు సంభావించి. 163

క. ప్రమద మెసఁగ విదురుఁ బనిచి, సముచిత మగు నర్చనంబు సంకర్షణపూ
ర్వము గాఁగ నడపి యదునిక, రమునర్చలు సంభృతాదరంబున నడపెన్. 164

వ. సుభద్ర దన్నుం గనినం బరమప్రియంబున గారవించి యభ్యంతరమందిరం
బునకుం బుచ్చెఁ బద్మనాభప్రభృతు లగు నాబంధుజనంబు నెల్లను నగరిచేరువ
శోభిల్లు మందిరంబుల విడియింప యుయుత్సు నియోగించె నట్లయ్యెందఱు నభి
నందితులై యున్నసమయంబున. 165

ఉ. ఉత్తరపుణ్యగర్భమున నుండి భవజ్జనకుండు పూరువం
శోత్తరుఁ డాదరాజగుణయోగి పరిక్షితుఁ డుద్భవించినం
జిత్త మెలర్పఁ బుత్త్రుఁ డని చెప్పిరి వెల్పలివారి కింటిలో
నత్తఱి నున్న వృద్ధసతు లార్చె జనం బఖిలంబు నుబ్బునన్. 166

క. బాలుఁడు మృతజాతుం డని, యాలోనన యేడ్పు బెరయ నలమట నచ్చో
నాలలన లుగ్గడించినఁ, దెలిరి శోకమున జనులు ధీరవిచారా. 167

వ. అత్తఱి రోదనధ్వనులు గలయం జెలంగిన విషాదవేదనాయత్తంబు లయిన చిత్తాంగంబులతో శౌరి సాత్యకి యనుగమనంబు సేయ సత్వరంబుగా గొంతియు న్నడకుం జనుదెంచె నప్పు డాకుంతిభోజనందనయు ద్రౌపదియు సుభద్రయు నార్తనాదంబు లెసంగం దనకడకు రయంబున రా నెదుర నయ్యాదువీరుండు గాంచి శోకసమాకులమానసుం డయ్యె నప్పాండురాజపత్ని పురుషోత్తముతో డగ్గుత్తిక నెలుంగు దగుల ని ట్లనియె. 168

పరిక్షిత్ప్రాణదానంబునకై కుంతీసుభద్రలు కృష్ణుఁ బ్రార్థించుట.

క. గతి నీవె నాకు మత్సం, తతికిని నీయల్లుఁ గుఱ్ఱ తనయుఁడు పుట్టెన్
మృతుఁ డై క్రూరుం డగుగురు, సుతుఁ డియిషీకాస్త్రవహ్నిఁ జూఁడినకతనన్. 169

సీ. దేవకీపుత్ర సంజీవితుఁ జేయవే, యబ్బాలు నద్దారుణాస్త్రసంప్ర
యోగంబునపుడు కృపాగరిష్ఠుండ వై, చేసితి ప్రతిన గాచెద నవశ్య
మును నుత్తరాగర్భజనితు నే నని బాలు, బ్రతుకుతోడిద నాదుబ్రతుకు ద్రుపద
తనయాసుభద్రలు ధర్మజుం డనుజు లా, శిశువు సంజీవితుఁ జేయ కున్న

ఆ. బ్రదుక రన్వయమున కుదకపిండప్రదా,నంబు లెడలు మత్స్య నందనయును
నూఱడింపఁ బడియె నొకనాఁడు నీచేత, దానియార్తికరుణఁ దలఁగవయ్య. 170

వ. దేవా నీ విక్కులంబు గలిగించినవాఁడ వింకను నీవ వీని బ్రదికింపవే యని పల్కుచుం బుడమిం బడిన గొంతి నగ్గోవిందుం డనునయవచనంబుల నూరార్చి యెత్తె నట్టియెడ సుభద్ర యమ్మహాత్మునితో ని ట్లనియె. 171

క. గురుసుతుఁడు భీమునకునై, పరమాస్త్రం బెత్తె దాని ఫల మందంగా
నరుఁడును దత్పత్నియుఁ గాం,చిరి తుది నే నీకు నేమి చెప్పుదుఁ బ్రభువా. 172

క. నీమఱఁది యాకొడుకుపైఁ, [1]ప్రేమం బెప్పుడును బెంపఁ బ్రేలెడి మనుమం
డీమెయి వమ్మయి పోయిన, నేమి యగునొ యెఱుఁగ నీవ యెఱుఁగుదు దీనిన్.

సీ. ధర్మజుం డిమ్మెయి [2]ధరియించు నెవ్వగ, పవననందనుఁడును గవలు నేమి
తెరవున నుపశమింతురు దీని విను దేవ, యస్త్రప్రయోగంబునపుడు నీవు
గురుసుతు నదలించి కుచ్చిత నిన్ను మో,ఘాస్త్రునిఁ జేసెద నంటి దాన
నూఱడి యుండుదు ముజ్జ్వలతేజ నీ, మహితానుభావత మాకు నెల్లఁ

ఆ. దెలిసి యుండుఁ గాన [3]యుఁటకము సత్యద,యాశ్రితాభిరక్ష లనఘ నీకు
నైజములు శిరఃప్రణతి నేను వేఁడెదఁ, గరుణ నిక్కులంబు గాచికొనుము. 174

తే. ఏవిధంబునఁ గోలుపో నీవు నీవు, పాండవుల నీదుసన్నిధిఁ బాపకర్త
శీలుఁ డైనయశ్వత్థామ గోలుపుచ్చె, వాని నేమనఁ గలదు దుర్వారతేజ. 175

1 చెప్పఁగవుఁ బెంపఁ. 2 దరియించు. 3 యలుకము.

వ. అని వెండియు. 176

చ. భువనము లొక్కపెట్ట మృతిఁ బొందిన జీవము లావహింప నే
ర్తు వలచినట్టు లైన గుణహాఘుఁడు మేన మఱందిపౌత్త్రుఁ జా
వ విడుతె వంత పెంపున నవారణ నీయెదురం బ్రలాపముల్
వివిధము లే మొనర్చితిమి వెఱ్ఱుల మై యిటు భక్తవత్సలా. 177

తే. అనినఁ గృపయును శోకంబు నగ్గలింప, వనజనాభుండు జను లర్థి వినఁగఁ బిన్న
వాని బ్రదికింతు వగవంగ వలవదనియె, నెలుఁగు జలదస్వనమ్మున నెల్లసకమెసఁగ.

వ. ఎల్లవారును బ్రమోదంబు నొందిన నట్లు వలికి సూతికాగృహంబునకుం గుంతీ
ప్రభృతులు దోడ రా నతండు వోవునప్పు డది ధవళకుసుమసితసర్షపలాజపూర్ణ
కుంభ ప్రముఖమంగళవస్తువులను బ్రజ్వలితపావక ప్రదీ ప్తశస్త్రపిచుమందపల్లవాది
భూతపరిహారకపదార్థంబులను జతురవృద్ధాంగనా చికిత్సకదక్ష పరిచారికాముఖ్య
హితకారిపరివారజన ప్రవర్తనంబులను బరిశోభితం బయి యుండె నమ్మందిరం
బాగోవిందుండు ప్రవేశించె నట్టియెడ నంతకు మున్న. 179

సీ. కడచి ద్రౌపది సని యడలునఁ బడియున్న, మాత్స్యనందనతోడ మాధవుండు
సనుదెంచె వీఁడె సవినయంబుగాఁ గను, మనవుడు నుత్థిత యై వికీర్ణ
వేణిభరంబుతో వినతి యొనర్చి భ, క్తార్తి వాపుట నీకు నతిధృఢవ్ర
తంబు కదే దేవ దయ వెలయంగ నీ, శిశువు సంజీవితుఁ జేయ వయ్య

తే. [1]నీవు గూర్తని మేనల్లునికిఁ దదీయ, పుత్త్రు ద్రోణునిపుత్త్రుండుఁ బొలియఁ జేయు
వాఁడె పతిహీన యగుపాపవతికిఁ బుత్త్ర, హీనతయును బాటిల్లిన నెట్లు బ్రదుకు.

ఉ. నందనుచావు నిక్కమయినం జను టప్పుడ కల్గు దేవకీ
నందన యెల్లభంగి నరనందనుపాలికి నాజి కేచి పో
వం [2]దనతోడి తెంపునకు వారక యిచ్చినబాస దప్పె నిం
కం దనుఁ గన్న దెప్పు నొడికాఁ డని కొంకెనఁ గాని యచ్యుతా. 181

తే. పద్మనాభుండు నచ్చిన బాలుఁ జంకఁ, బెట్టికొనిపోయి మ్రొక్కింతుఁ బ్రీతి యెసఁగ
నని తలంచుచు నుండితి నమ్మనోరథంబు విఫలంబుగాఁ జేసె ద్రోణి పేర్చి. 182

వ. అని యంత నిలువనివలవంత పెంపున బాలశవంబు నెత్తికొని యంకతలంబున
నిడికొని తదాననం బాలోకించి. 183

ఆ. తాత లోకగురుఁడు దామోదరుఁడు వచ్చి, యుండ లేచి మ్రొక్క వుజ్జ్వలాంగ
ధర్మవేది యైన తండ్రికిఁ బుట్టి య, ధర్మపరుఁడ వగుట తగునె నీకు. 184

క. కను విచ్చి గొంతిఁ జూడుము, ననుఁ జూడుము ద్రుపదనృపతనయఁ జూడుము నీ
జనకుని తల్లి సుభద్రం, దనయా చూడు తల యెత్తి దరహాసముతోన్. 185

చ. అని పలవించి యాసరసిజానన మూర్ఛ మునింగి నేలవ్రా

---

1 నీవు గూర్తు నీమేనల్లు. 2 దనతోడి పెంపునకు.

లినఁ గరుణంబు పెంపున విలీనతఁ బొందుమనంబులున్ సబా
ష్పనయనయుగ్మకంబులును బాడఱుమోములు నైనకౌరవాం
గనలయలంతఁ గాంచిన వగల్ మిగులుం బగవారి కేనియున్. 186

వ. ఒక్కింతసేపునకుం దెలి వొంది విరాటనందన ధరాతలంబునం బడి యున్న
భంగిన ఫాలతలంబునం గేలు మొగిచి గోపాలదేవునకు మ్రొక్కుచు వెక్కుచు
శరణు శరణని పలికిన నప్పరమకృపాపరుం డోడ కోడకు మనుచుఁ బాదప్ర
క్షాళనోపస్పర్శనంబు లాచరించి యశ్వత్థామప్రయుక్తంబును బ్రహ్మశిరోనామ
కంబును నగు నమ్మహాస్త్రం బుపసంహరించి యబ్బాలశవంబు శయ్యాతలంబు
నం బెట్టం బనిచి దరోల్లసితు లైన యెల్లవారలం గలయం గనుంగొని. 187

కృష్ణుఁడు మృతజాతుం డైనపరిక్షితు లబ్ధజీవితుం జేయుట.

తే. మీఁదబొంకకగుమాటయే మీరు వినఁగ, నాడ నిబ్బాలు బ్రదికింతుఁ జూడుఁ డఖిల
జనులు నిప్పుడ తేలుండు సంతసమున, దీని విని పాండవులు ప్రీతి నూనువారు.

వ. అని ప్రతిజ్ఞ సేసి యి ట్లనియె. 189

తే. పగఱయెడ నైన నేబొంకు వలుకనేని, సమరముఖమున నెన్నఁడుఁ జలితవృత్తిఁ
బిఱిఁది కడు గిడ నేని యిప్పిన్న వాని,యంగమున జీవ మీప్రొద్ద యావహిల్లు.

క. ధరణీసురకులము నెడం, గరమెక్కుడు ప్రియము నాకుఁ గలదేని సధ
ర్మరతుఁడన యేని నియ్యు, త్తరాసుతుఁడు లబ్ధజీవితత్వము నొందున్. 191

క. నరునియెడ నామనంబున, విరోధ మెన్నఁడును నేమివిధమున నైనం
బొరయమి నిజమేనియు సు, స్థిరముగ నిబ్బాలుమేన జీవము సెందున్. 192

క. నిక్కపుధర్మపునన యే, నక్కంసాదుల వధించు టారసి చూడన్
నిక్కువమై యార్యజనుల, కెక్కనయేని నసువర్గ మీశిశువు గనున్. 193

తే. మహితసత్యంబుఁ బరమధర్మంబు గాఢ, నిర్మలబ్రహ్మచర్యంబు నిత్యసుప్ర
తిష్ఠితంబు లై నాయందుఁ దేజరిల్లు, నేని నిబ్బాలునకు జీవ మిపుడ వచ్చు. 194

వ. అని యి ట్లప్పురుషోత్తముండు వలికిన. 195

సీ. బాలునిమేనికిఁ బ్రాణముల్ వచ్చిన, నల్లన కదలెఁ దదంగకములు
మఱి కను విచ్చె నత్తెఱఁగు దెల్లంబుగాఁ, గని గొంతి మొద లైన కౌరవాంగ
నలు మనంబులు నిండి [1]యలువులఁ బాఱెడు, నానందపూరంబు లనఁగఁ బొల్చు
హర్షబాష్పములు రోమాంచకంచుకితదే,హంబులు నై యల రార నఖిల

తే. జనసమూహమ్ములును సంతసమునఁ దేల, గగనమున దివ్యవాణి యక్కమలనాభుఁ
బొగడె మీతండ్రి యున్న యప్పుణ్యగృహము, గరము శోభిల్లె నప్పుడు కౌరవేంద్ర.

ఉ. ఉత్తర బిడ్డ నెత్తికొని యొయ్యన మో మలరంగ వచ్చి [2]య
త్యుత్తమ తేజుఁ డైనపురుషోత్తమునంఘ్రులపొంత భూస్థలిం

---

1 యలవుల దిగఁబాఱు, నానంద, 2 య,త్యుత్తమతేజుఁ డైనపురుషోత్తము.

చిత్త మెలర్పఁగాఁ దనదుచెన్నగుఫాలము [1]సేర్చినన్ ముదా
యత్తమనస్కుఁడై యతఁడు సాదరభావల గారవించుచున్. 197

క. వినుతబహురత్నవిస్ఫుర, దనేకభూషణనికాయ మబ్బాలున కి
చ్చినఁ దక్కటియదువీరులు, జననాయక యొసఁగి రక్కజం [2]బగుతొడవుల్.

వ. అప్పుడు. 199

తే. ఆత్మకులము పరిక్షీణమైన జనన, మొందెఁ గాన యయ్యభిమన్యు నందనునకు
నర్హ మగుఁ బరిక్షిన్నామ మనియెఁ గృష్ణుఁ, డఖిలజనములువినఁ గౌరవాధినాథ.

వ. అట్లు పుండరీకాక్షుండు పాండవసంతానంబు గలిగించె నట్లప్పరమపురుషుచేతం బ్రత్యుజ్జీవితుం డైన భవజ్జనకుం డేకమానవయస్కుం డగుకొలంది నొక్కపుణ్యదివసంబున. 201

సీ. ధర్మసుతుండును దమ్ములు నమ్మహా, కనక మర్లెత్తించి కొని యుదాత్త
వైభవ మెసఁగంగ వచ్చినఁ గృష్ణుని, యుక్తులై విదురయుయుత్సు లర్థిఁ
గస్తూరినీళ్లుల కలయంపులను గప్పు,రంపుముగ్గుల బహురత్నతోర
ణములఁ దోరపుముత్తియముల నొనర్చిన, ప్రాలంబమాలికాపంక్తులను బ

తే. సిండిపూర్ణకుంభముల విశిష్టమరక,తప్రకరమయకదళికాస్తంభములను
గరము దోరంబుఁ జిత్రరేఖంబుఁ గా న,లంకరించిరి పురముఁ గులప్రదీప. 202

వ. సకలజనంబులుం గయిసేసి కలయం బొలయ నప్పు డప్పురంబు చంద్రోదయఘూర్ణమానం బయినయర్ణవంబు ననుకరించె నయ్యచ్యుతుండును బలదేవసాత్యకి ప్రద్యుమ్న ప్రముఖులు ప్రమోదంబునం బొంపిరి వోవుచుం జెంపారు నలంకారంబుల నభినవోదారచారుత్వంబు వహించి యెదురు చని పాండవులం గని రయ్యిరుదెఱంగులవారలు సౌహార్దంబును సౌముఖ్యంబును సౌజన్యంబును నత్యంతంబును మెఱయ నర్హంబు లగునాచారంబులు నడపి రట్లు కృష్ణసమేతు లై మీతాతలు హర్షోల్లాసభాసమాను లగుచు నాసమగ్రకాంచనసంచయంబుఁ బురస్కరించుకొని పురప్రవేశం బాచరించి. 203

క. తొలుత ధృతరాష్ట్రగాంధా,రులఁ గని మఱి గొంతి గాంచి ప్రోన్మీలచ్చక్షులుఁ బ్రమదసంభరితచి,త్తులు నయినయుయుత్సునిన్ విదురునిం బ్రీతిన్.

వ. కానిపించికొని సంభావించి సంభృతాహ్లాదు లగుచుం గృష్ణాదియాదవలోకంబునుం దారు నొకరహస్యమండపంబున నుండి రట్టియెడ. 205

వ్యాసుఁడు కృష్ణసహితులై యున్న పాండవుల యొద్దకు వచ్చుట

సీ తగువారిఁ గాంచి యత్యద్భుతం బగుభవ,జ్జనకు తెఱంగు విస్తార మొప్పఁ
జెప్పిన వార లచ్చెరువాటు సంతసం,బును నెమ్మనంబులఁ బెనఁగొనంగఁ
బద్మనాభు ననేకభంగుల వినుతించి, యిట్టివి వింతలే యెల్లనాఁడు
నిట్టుల కాక మాయెడ నీదుకరుణ పెం, పని యభినందించి రట్లు గలసి

1 సేర్పసమ్ముదా, యత్త. 2 బుగఁ దొడవుల్,

తే. నెమ్మిఁ దారును గృష్ణుండు సమ్మదమున, నుచితవర్తనకలితులై యుండఁ గొన్ని
దివసములకు సంప్రీతి నేతెంచె బోధ, భాసితుండైన సత్యవతీసుతుండు. 206
క. ఏతెంచిన గోవిందస, మేతంబుగ నెదురుకొని మహితపూజాసం
ప్రీతునిఁ గావించి యతని, మీతాతలు గొలిచి యుండి మృదువచనములన్.
వ. సముచితగోష్ఠి నడపి రప్పాండవాగ్రజుండు మునిజనాగ్రణితో భవత్ప్రసాదం
బునం బడసినయమ్మహాధనంబు మహనీయంబుగా నశ్వమేధయాగంబునం దుప
[1]యోగంబు నొందింపఁ గోరెద నమజ్ఞ యీవే యనిన సంతసిల్లి యాసంయమి
వరుం డి ట్లనియె. 208
ఆ. తురగమేధ మఖిలదుష్కృతహారము నీ, వది సమగ్రదక్షిణాన్వితముగఁ
జేసి నిర్మలత్వ భాసమానుండ వై, వెలయు సుకృతకిరణ కులవరేణ్య 209
చ. అనవుడుఁ బ్రీతి నొంది యతఁ డచ్యుతుఁ గన్గొని భవ్య మైనయి
ప్పని దగ నిట్లు సేయు మని పన్పుము తల్లియుఁ దండ్రియుం గురుం
డును సచివుండు నిష్టసఖుఁడుం గరుణాకర నీవ మాకు నీ
[2]యనుపమముఖ్యవృత్తి జగ మంతటికిం గతి వేయు నేటికిన్. 210
వ. అనిన విని యంబుజనాభుం డతని కి ట్లనియె. 211
ఉ. వ్యాసులు పంచినట్ల నియమాఢ్యతఁ జేయుద మశ్వమేధముం
జేసి కృతార్థతం బొరసి చిత్తము నెవ్వగ యెల్లఁ బాచి కో
మ్మా సుకృతంబు ధర్మనిచయ [3]ప్రవరం బని యేన చెప్పి కా
దే సుగుణాభిరామ నిను దీనికిఁ జొన్పితి మున్ దృఢంబుగన్. 212
చ. అనుమతి యింక వేఱ పడయం దలఁ పేటికిఁ గౌరవేంద్ర న
న్ననుపుము వాజిమేధకరణంబున కేపని సేయువాఁడ నీ
యనుజులు నల్వు రే నొకఁడ నధ్వరకార్యము లెల్ల నీదు నె
మ్మనమున కెక్కఁ జేయుదుము మాన్యచరిత్ర తొడంగు మర్థితోన్. 213
సీ. అన విని సమ్మోద మారిన చిత్తంబు,తో నభినందించి యానరేంద్ర
వరుఁడు పారాశర్యపలను గనుంగొని, దీక్షకు నయ్యెడుదినము మీరు
సూచి యాసంస్కార మాచరింపుఁడు దయ, ననవుడు నమ్ముని యాజ్ఞవల్క్యుఁ
బేర్కొని పైలునిఁ బ్రీతి నెఱింగించి, వారును నేనును వసుమతీశ
ఆ. నడపవలయుపనులు నడపువారము చైత్ర, మాసకలితపౌర్ణ మాసి నిప్పు
డరయఁ బనుపు మేధ్య మగుతురంగముఁ దజ్జ్ఞు, లైన యట్టిజనుల నంచితాత్మ.
క. వేదోక్తవిధిసహితత్వ, వ్యాదరమున విడువఁ బడిన యయ్యశ్వం బీ
మేదినిఁ గలయం దిరుగును, నీదగు నిర్మలయశంబు నెఱయ మెఱయఁగన్.
వ. సర్వసంభారంబులును సమకట్టింపుము స్రుక్స్రువాది క్రతుసాధనంబులు క్రొత్త

1 యాగం బొనరింపం గోరెద. 2 యనితరసౌఖ్యవృత్తి 3 ప్రభవం బని యేను జెప్పి.

లుగాఁ గనకంబునం గావింపం బనుపు మని చెప్పిన నప్పుడమితేఁడు. 216

క. తురగపరీక్షావిదు లగు, పురుషులఁ బిలిపించి యశ్వపుంగవుఁ గని తెం
డరయుఁడు మనకొదమలలోన్, నిరుపమలక్షణముఁ గీర్తనీయంబును గాన్. 217

వ. అని పలికి కర్మాధికారులం గలయం గనుంగొని యజ్ఞంబునకు వలయునట్టిభాండ ప్రముఖంబు లయినసాధనంబులును స్రుక్స్రువాద్యుపకరణంబులును సువర్ణ మయంబులు గా వేగంబ చేయింప వలయు నని నియోగించిన నట్ల కాకయని చని వారును బదంపడి. 218

క. తురగంబును సంభారో,త్కరమును గొని వచ్చి చూప ధర్మజుఁడు పరా
శరసుతునకు వాని వినయ,పరత సమర్పించెఁ గురునృపాలవరేణ్యా. 219

క. ముని యశ్వముఁ జూచి కరం, బనురాగముఁ బొంది మేధ్య మగు నిది దీనిన్
వినుతవిధానమున విడుత, మనవుడు నతఁ డతనితోడ నాదర మలరన్. 220

తే. దీని రక్షింప నర్హుండు మాననీయ, బోధ యెవ్వండు [1]నీదుసద్బుద్ధి నరసి
యిట్టివాఁ డని యానతి యిమ్ము నాకు, ననిన నమ్మునినాథుఁ డయ్యధిపుతోడ.

క. దివ్యాస్త్రవిదుఁడు ధిషణా,భవ్యుఁడు శౌర్యోత్తరుండు పార్థుఁడు దగు న
శ్వావ్యాపనక్రియకు నితఁ, డవ్యాహతి నాచరించు నక్కార్యంబున్. 222

వ. భీమసేనుండును నకులుండును మనరాష్ట్రంబు రక్షించువారు భవదీయకుటుంబ కార్యంబులు సహదేవుండు నడపువాఁ డని నిర్దేశించిన. 223

—— ధర్మజుం డర్జును యజ్ఞాశ్వరక్షణంబునకు నియోగించుట. ——

సీ. అమ్మహీవల్లభుఁ డర్జునుఁ బిలిచి య,ధ్వరయుక్త మైనయత్తురగరత్న
మనఘ సంరక్షణీయంబు నీ కొరులకు, నిప్పని శక్యంబె యెల్లభంగి
నిక్కార్యమునకు నీవేగంగవలయు నీ, యంచితాశ్వము చరియించుచుండ
నెడనెడ రాజుల కే నశ్వమేధదీ,క్షితుఁడ నై యుండుట సెప్పు ముచిత

తే. కరణనియతి నిరోధంబు గాకయుండ, నడపు మని చెప్పి భీమునినకులు రాష్ట్ర
గోపనమునకు సహదేవుఁగులకుటుంబ, సమితిరక్షకుఁ బనిచి యుత్సాహమెసఁగ.

వ. మఱియునుం గలయలంతిపనుల కర్హజనంబుల నియోగించి గాంధారీధృత రాష్ట్రులయనుమతి వడసి కుంతీసమనుజ్ఞాతుం డయి యశ్వమేధముఖంబున కున్ముఖుం డయ్యె నని యిట్లు ధర్మపుత్త్రు పుణ్యచరిత్రంబు సెప్పిన నప్పరమ ధార్మికుండు సకలలోక మనోజ్ఞం బగుయజ్ఞం బెవ్విధంబున నిర్వహించె విను వేడ్క నాచిత్తంబునం జిగురొత్తెడుఁ జెప్పవే యనుటయు. 225

ఉ. మానమదాదిదోషపరిమార్జననిర్మలచిత్తభక్తస
న్మానసలోల పీతపరిమాణవిభూతివిశాల శాంతతా
హీనవిదూర విశ్వహితహేలవిచార నిరామయాన్వయ

---

1 నిడియసద్బుద్ధి.

స్థానకసిద్ధిమంగళవిధాయక వేదసభైకనాయకా. 226

క. అనపేక్షితఫలతాశో,భనమహనీయక్రియావిపాకాత్మకరూ
ప నితాంతధూతసంశ్రిత,జనపాపా పరమమిత్రసత్యాలాపా. 227

మాలిని. తరుణజరఠభావ ద్రావణోదారమూర్తీ
హరణకరణనిర్మూలానతాభ్యంతరార్తీ
మరణజననదుఃఖోన్మాదహృత్పుణ్యకీర్తీ
చరణకమలపూజాశాలిచిత్తానువర్తీ. 228

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యశ్వమేధపర్వంబునందుఁ దృతీయాశ్వాసము. 229

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

అశ్వమేధపర్వము - చతుర్థాశ్వాసము.

శ్రీవిద్యాశాంతికృతి
ప్రావీణ్య[1]నిరూఢిగణ్యపాదసతతసం
సేవనతత్పరహృత్కా
లావాసకృతప్రమోద హరిహరనాథా. 1

ధర్మజుం డశ్వమేధదీక్షం బూని హయంబుం బుడమిం దిరుగ విడుచుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లశ్వమేధయాగోద్యోగప్రద్యోతితుం డయినపాండవాగ్రజుదీక్షకు నర్హం బయినదినంబు సంప్రాప్తం బగుటయు మౌహూర్తికదత్తశుభముహూర్తంబునం గృష్ణద్వైపాయనాదు లైన ఋత్విజులు వేదవిహితవిధానమహితంబుగ నక్కురుక్షితిపతి దీక్షితుం జేసి రవ్వసుంధరావల్లభుండు సంవీతక్షౌమకృష్ణాజినుండును దండపాణియు నయి ఋత్విగ్జనంబులు బలయం బరమసంయమిపరివృత ప్రజాపతి[2]ప్రఖ్యుండును గనత్కాంచనాభరణభూషితుండు నయి బహుళప్రభలు నిగుడ సందీప్తపావకసన్నిభుండును నగుచు వెలింగెఁ దత్తుల్యాకల్పకల్పనంబున ఋత్విగ్జనసమాజంబునుం దేజరిల్లె నావేదవ్యాసమహామునిచేత శాస్త్రోక్తప్రకారంబున ముక్తం బయి హయోత్తమంబు వెడలె నప్పుడు. 2

సీ. వివ్వచ్చుఁ డాగమవిధివంతముగ ధర్మ,నందను నామంత్రణంబు వడసి
గాండీవపాణి యై కవదొనల్ ధరియించి, తేజోవిశేషంబు రాజితముగ
నయ్యశ్వరత్నంబు ననుసరింపఁగఁ బ్రజ, బాలురు వృద్ధులు భామినులును
లోనుగాఁ బఱతెంచి లోలత [3]నతని నా, హయమును గనుఁగొను నప్పు డగ్గ
తే. లంపుసందడి నూష్మ జనింప నాజ,నంబు లవ్వీరునకు దీవనలఁ బొగడ్త
లను బ్రమోద మొనర్చిరి వనధిరవము, ననుకరించె నయ్యాలివు నృపాగ్రగణ్య. 3

1 నిరూఢగణ్యపాతసతతి. 2 ప్రతిముండును. 3. నతని నా,హయము గనుంగొను.

వ. ఇవ్విధంబునం జనునాకవ్వడితోడ యజ్ఞకర్మకుశలుం డైనయాజ్ఞవల్క్యశిష్యుం డర్హావిధానంబులకయి మాననీయవిప్రజనసహితంబుగాఁ జనియె నప్పరము తురంగంబు ధరణిం బ్రదక్షిణరూపంబునం దిరిగి యుత్తరాభిముఖం బై యల్ల నల్లన యరుగుచుండ నర్జునుం డనుసరించి పాలనపరుం డగుచుం బ్రవర్తింపం ద్రిగర్తదేశంబునందు. 4

--- అర్జునుతోఁ ద్రిగర్తదేశాధిపతులు యుద్ధము సేయుట ---

సీ. ఉద్ధతు లై త్రిగర్తోర్వరాపతిపుత్ర, పౌత్త్రు లయ్యశ్వంబుఁ బట్టువారు
గాఁ బూని తేరులు గదురియంబునఁదోలి, కొని యడ్డముగ వచ్చుకోలుతలకు
నలుగక నరుఁ డన్న యానతి దలఁచి యా, రాజకుమారవర్గంబుతోడ
ధర్మజునశ్వమేధంబున కపకార, మాచరించుట పాప మదియుఁ గాక
తే. యేము మీరును బాంధవ మెసకమెసఁగ, నడచుటొప్పదె పగయే లసంగవారు
సూర్యవర్మనామకుఁ డగుశూరతమకు, మారుఁ డగ్రణి గాఁగ నుదారలీల. 5

చ. కవిసిన వారితో మఱియుఁ గవ్వడి యిట్టు లనుఁ దయాధురా
ప్రవణుఁ డజాతశత్రుఁడు దురంగమరక్షకు నంపునప్డు భూ
పవితతి యెల్లనుం దెగియె భారతయుద్ధమునందు బాలురం
దివిరి వధింపఁ గాదు కృపఁ దిన్నఁదనం బెసఁగం జరింపుమీ. 6

చ. అవినయవృత్తి నశ్వమున కడ్డము వచ్చిరయేని నీవు బాం
ధవము దలిర్పఁ బల్కి యనిఁ దప్పఁగఁ ద్రోవుము కిన్క మాను మ
న్నవచనవృత్తి నా దగుమనంబున నెక్కొని యున్కిఁ జేసి యా
హావమున నొల్ల నయ్యెదఁ బ్రియంబులు గా వొకొ మీకుఁ బ్రాణముల్. 7

చ. వలవదు పొం డనంగ నిలువంబడ కేపున సూర్యవర్మ య
బ్బలియునిమీఁదఁ గ్రూరశర పంక్తి నిగిడ్చినఁ ద్రుంచెఁ జిప్పయ
మ్ముల [1]నది యెఱ్ఱనవ్వు తన మో మనుతమ్మికి లేఁతయెండ యై
చెలువముచెన్ను వింతలుగఁ జేయఁగ నావిజయుండు భూవరా. 8

వ. అట్టియెడ. 9

తే. సూర్యవర్మని తమ్ముండు శూరవరుఁడు, గేతువర్మ గాండీవిపై శాతబాణ
వృష్టిఁ గురియుచు నుద్ధురవేగ మొప్ప, నన్నఁ గడచి బెట్టడగిన నన్నరుండు.

చ. అతని నొదుంగ నేయుటయు నాతనితమ్ముఁడు చండవిక్రమో
ద్ధతి ధృతవర్మనాముఁ డతిదారుణసాయకపంక్తి నత్వరా
తతగతిఁ బర్వఁ జేయుచుఁ బృథాసుతుఁ దాఁకిన మెచ్చు వచ్చి యా
య్యతిరథవర్యుఁ డప్పుడు తనంగము లేయఁగ నొల్ల కుండుటన్. 11

చ. శరములు ద్రుంప నాతఁడు వెసన్ బలునారసముల్ నిగిడ్చె న

---

1 నవి యొఱ్ఱనౌ తనదు మో మనుతమ్మికి.

న్నరుపయి నాబలిష్ఠుఁడు మనంబునఁ గొండొక యల్కఁ బుట్టి య
న్నరవరసూతి పేరురమునం బదితూపులు గ్రుచ్చె దానికిం
దెరలక యక్కుమారుఁడును దీవ్రశరంబులఁ జేయి నొంచినన్. 12

ఆ. ముష్టి సడలి చోద్యముగను గాండివ మిలఁ, బడిన నాత్రిగర్తబలము దెసలు
సెలఁగ నార్చె [1]నందుఁ జేయంగఁ గలయోధు, లక్కుమారవర్యు నవులఁ ద్రోచి.

తే. ఇంద్రధనువుచందంబున నెసక మెసఁగు
గాండివముపాటు గంటిరే చండవిక్ర
మాభిరాముండు గాండీవి యన్న పలుకు
లకు మహోగ్రత సూప నొల్లండు గాక. 14

ఉ. నిక్కపుఁగిన్క వచ్చిన నరుఁ నొసలం గను సూపు [2]వింటిపా
టక్కట రిత్త వోవునె నృపాత్మజులం దెగటార్చు నీశఁ డిం
దొక్కఁడుఁ ద్రిక్కుఁ గుంద మన మొప్పమి సూడఁగ నేర మున్న పే
రుక్కునఁ దాఁకు టొప్పు నని యొక్కట నర్జును నాక్రమించినన్. 15

క. అట మున్న గాండివం బు, త్కటరయమున నెత్తి కోపదహనుం డత్యు
ద్భటమూర్తిఁ దాల్చె నన మి, క్కుటమై కడగంటికెంపు గొమరారంగన్. 16

వ. ఆబీభత్సుండు. 17

క. పిడుగులు వడిఁ బెక్కొక్కటఁ, బడియెడు ననఁ దొరఁగఁ జేసెఁ బటువిశిఖము ల
ప్పుడు మేదిని దోఁపఁ జె, ప్పెడుకొలఁదియె రథికవరులపీఁచుఁగు పెంటల్. 18

శా. ఆయుగ్రోద్ధతి సూచి పెల్కుఱి త్రిగర్తానీకముల్ నల్గడం
బాయం బాఱెఁ దదాప్తు లేము వగ నీపం బోపి సద్భక్తిమైఁ
జేయంగాఁ బనిగొమ్ము పేర్మిగ మముం జేకొమ్ము సమ్యగ్జయా
శ్రీయుక్తా యనినన్ ధనంజయుఁడు గాచెన్ వారి నెల్లం గృపన్. 19

వ. అట్లు వెనుకొనక నిలిచి యెలుం గెత్తి వారలతో మీ రిట్లు ప్రాణంబులు గాచి
కొనుండు నాపంచినపని సేయం బూని బుద్ధి గలిగి సుఖుల రై యుండుం డని
పలికి యయ్యశ్వంబు ననుసరించె నది క్రమగతిం బ్రాగ్జ్యోతిషపురపరిసరంబు
నకుం బోయిన దాని తెఱం గాకర్ణించి. 20

సీ. భగదత్తతనయుండు బాహుగర్వంబున, బాల్యసిద్ధం బగులౌల్యమునను
బురి నిర్గమించి యత్తురగంబు వెలిపించి, కొనిపోవఁ గాంచి యర్జునుఁడు గాండి
వము సజ్యముగఁ జేసి వాలమ్ము లొక్కట, నక్కుమారునిమీఁదఁ బెక్కుగురియ
నవ్వజ్రదత్తుండు [3]నొవ్వ దక్కిన దాని, నచ్చట దిగఁ ద్రావి చొచ్చెఁ బురము

తే. సత్వరంబుగ నటు పొచ్చి సామజంబుఁ, బన్నఁగాఁ బంచి వెస నెక్కి బలముఁ జలము
వీఁకయును నొప్ప నన్నరుఁ దాఁకి శాత, ఘనశరంబులు వరఁగించెఁ గౌరవేంద్ర.

1 నందు సేయుంగఁ. 2 వింటివాఁ, డక్క ట. 3 నొవ్వడరిన దాని.

క. నడుమన వానిం బార్థుఁడు, వాఁడిగా నేయంగఁ గనలి భూపకుమారుం
డడరించెఁ దోమరంబులు, గడుఁ జెక్కలి మిడుతకదుపు గతిఁ గవియంగన్.

ఆ. అనలశిఖలువోని యమ్ములగమి వాసి,చూపుమాపి యన్నరుండు వాఁడి
లేనిదొడ్డతూపు లేనింటిఁ దొడి రాచ,కొడుకు నేసెఁ దూలి పుడమిఁ గూల.

క. కూలియు నీడం బోవక, బాలుఁడు రయ మార దంతిపైకిం జని దో
ర్లీల మెఱయ నరుఁ బటుశర,జాలంబులఁ బొదివె గగనచరు లగ్గింపన్. 21

చ. అతఁడును దీవ్రబాణముల నాభగదత్తతనూజుదంతి నా
వృతముగఁ జేసె నట్లు పృథివీవరనందన యేమి సెప్పఁదుర్
శతమఖపుత్త్రితోడ [1]దివసత్రయ ముగ్రరణం బొనర్చె న
ద్భుత మెసఁగం జతుర్థదినముం డెగునంతకుఁ బోరె ధీరతన్. 25

వ. తెగియెడుసమయంబున. 26

ఆ. అక్కుమారుఁ డేచి యర్జున యర్జున, యేను గలుగ నీకు నెందుఁ బోవ
వచ్చు వృద్ధుఁ డైనవాఁడుగావునఁ దండ్రి,సమసె [2]నట్లు నన్ను సమతె బేల. 27

వ. అని యదల్చి. 28

క. పెనుసెలయేఱులు వాఱఁగఁ, దనరుగిరియుఁబోలె బహుమదంబులు దొరఁగం
గను పట్టుకుంజరము సిం,హానిభుం దగుపార్థుమీఁద నడరం జేసెన్. 29

క. అది ఫూత్కారము సేసిన, నొదవినకరశీకరముల నుర్వీవర యం
బుదముక్తసలిలధారలు, వొదివినగిరివోలె నింద్రపుత్త్రుం డొప్పెన్. 30

చ. కరి యిటు లేపునం గవియఁగా భగదత్తసుతుండు దీప్తని
ష్ఠురశరపంక్తి నాహవపటుత్వము సూపిన నల్పకోపసుం
దరుఁ డగుచున్ నరుండు శతధారనిభం బగునారసంబు భీ
కరగతి నేయఁ గూలె నది కౌరవనాయక పర్వతాకృతిన్. 31

క. కూలిన నేలకు వచ్చిన, బాలుం గని నాకలోకపతిసుతుఁడు దయా
లోలుం డై మార్దవహృ,ద్యాలాపము లొప్ప నిట్టు లను నాతనితోన్. 32

వ. ధర్మతనయుం డశ్వమేధదీక్షితుం డయి యిత్తురంగంబుపజ్జ నన్నుం బుత్తెంచు
నప్పుడు. 33

క. చంపకమీ రాజుల నను,కంపాతిశయంబు మెఱయఁ గా నడపుము నీ
పెం పనుకుసుమమునకు నా,పం పొనరించుటయ సౌరభము గ నెఱుఁగుమీ. 34

క. అనియెం గావున నీపైఁ, గినుక వొడమ దలుక విడువు గీతయశుం డా
జనపతియాగంబునకుం, జను దేరఁగ వలయు బంధుజనములు నీవున్. 35

ఆ. అధిపతనయ నిన్ను నామంత్రితునిఁ జేసి, పోవుచున్న వాఁడ నీవు హస్తి
పురికి భావిచైత్రమునఁ బున్నమకు ముద,మొదవ నరుగుదెంచు టొప్పుఁ జేయు.

---

1 దివసద్వయ...ద్భుతి యుదినముం. 2 నన్ను మిగులఁ జనుదె బేల,

క. అనిన నతఁ డట్లు కా కని, వినతుం డగుటయును బ్రీతి విజయుం డభినం
దన మాచరించి యశ్వము, వెనుకఁ జనియెఁ బూరుకులపవిత్రచరిత్రా 37

-- అర్జునుఁడు సింధుదేశాధీశులతోడ యుద్ధంబు సేయుట. --

వ. అది సింధుదేశవర్తి యగుటయు భారతరణహతు లయినసైంధవయోధులపుత్త్ర పౌత్త్రులు పూర్వవైరంబు వాటించి యాటోపంబున ననేకసహస్రసంఖ్యల రథికులు రాజనందనులుం గూడుకొని క్రీడిపై నడచి రట్టియెడ. 38

సీ. అరుణాంబుదంబులు వరఁగి పెన్నెత్తురుఁ, గండలుఁ గురిసె మార్తాండబింబ
మసితారుణచ్ఛాయ నయ్యె నుల్కాతతు, లెల్లదిక్కులఁ బెల్లు డుల్లె నశ్వ
సహితంబుగా సవ్యసాచిఁ జుట్టును ముట్టి, యతనిపై నయ్యోధ వితతి యొక్క
పెట్ట శస్త్రాస్త్రముల్ బెట్టుగాఁ గురిసిన, నప్పాండవుఁడు పెను డప్పి సోలె

తే. నేమి సెప్పుదు నీకు నుద్దామవిక్ర
మాభిరాముండు నాఁ జనునక్కిరీటి
[1]కరము గరము బెం డగుటయు గాండివంబు
వడియెఁ బుడమిపైఁ గురునరపతివరేణ్య. 39

చ. అనిమిషులున్ మునీశ్వరులు నప్పుడు శోకమునన్ మునింగి య
ర్జునజయకాంక్షు లై నియతి శుద్ధి వహించి సవీర్యమంత్రసా
ధనపరు లైరి తెప్పిఱి యతండు ధనుర్ధరుఁడున్ సముల్లస
త్తనువిభవోజ్జ్వలుండు సముదగ్రమనస్కుఁడు నయ్యె భూవరా. 40

వ. ఇట్లు తెలి వొంది విజృంభించి. 41

శా. నారాచప్రముఖాస్త్రజాలపటువిన్యాసంబు దీవ్రత్వరా
ఘోరం బై విలసిల్లఁ జేయ సమరక్షోణీతలం బంతయున్
వైరివ్రాతశవావృతం బగుడు గీర్వాణుల్ మునుల్ సిద్ధు ల
వ్వీరుం బ్రస్తుతి సేయుచుం బొదలి రుద్వేలప్రమోదంబునన్. 42

వ. హతశేషం బైనయాసింధురాజకుమారసైన్యంబు దైన్యంబు నొందినలుదిక్కుల వచ్చియు నొచ్చియు విస్వచ్ఛంపు రణధరణిం బొలిచి నిలుచుటఁ జూచి మాత్సర్యధుర్యం బై మగుడం బోరికిం బూని యదరిన నప్పురందరనందనుం డందలి రథికముఖ్యులతోడం దమయన్న చెప్పినవాక్యంబు లుపన్యసించి మీ రేల జాలిం బడియెదరు ప్రాణంబులు మీ కింత సేఁ దయ్యెనే యని పలికినను నిలువక పైపయి వా రురవణించిన. 43

క. నవ్వుచు నానాశరముల, నవ్వీరులఁ బొలియఁ జేయ నంతయు విని తా
నెవ్వగతో దుశ్శల యా,కవ్వడిఁ బౌత్త్రాన్వితముగఁ గానఁగ వచ్చెన్. 44

సీ. వచ్చి కన్నీళ్లులు వదనంబుపై వెల్లి, గొన రోదనంబు సేసిన నతండు

1 కరయుగము బెండు పడుటయు.

దయ నిల నిడియెఁ గోదండ మప్పు డతఁడు, పౌత్త్రునిఁ జూపి యుబ్బాలుఁ గావు
మితఁడు మీయల్లునిసుతుఁ డన్న నప్పార్థుఁ, డిప్పుడు నాయల్లుఁ డెచట నున్న
వాఁ డని యడిగిన వనిత వెక్కుచు నతం, డాత్మీయజనకుఁ డుగ్రాహవమున

తే. ననఘు నీచేతఁ దెగుట దా విని నితాంత, శోకమగ్నుఁ డై యుండి నీరాక విట్టు
వినుట వెగ్గలి ప్రాణముల్ విడిచె ననుచు, నెలుఁగు గదలుకొనంగఁ [1]బెల్లేడ్చె నధిప.

వ. అప్పుడు శోకాక్రాంతుం డయి గాండీవి వదనంబు వాంచి యుండ నయ్యుగ్మలి
యతని నుద్దేశించి. 46

సీ. ధార్తరాష్ట్రులకీడు దలఁపక సైంధవు, కొఱగాము తెల్లను మఱచి తండ్రి
లేని యీ బాలశిశువుపై మానితం బైన నీ, యక్కటికంపుఁజూపుఁ జేయు
మాశ్రితవత్సల యనుచు నబ్బాలునిఁ, జరణానతునిఁ జేసి శరణు శరణు
కృప నన్ను రక్షింపు కీర్తియు ధర్మంబుఁ, జేకొను మనవుఁడుఁ జిత్త [2]మడల

తే. రాచకొల మిది గాల్పనే క్రౌర్యమూల, మని తలంచుచు నాతఁ డయ్యాతివతోడ
నధమవృత్తి సుయోధను డంతకంటె, నేముఁ గొఱగాము మాచేత నింతపుట్టె.

క. అని పలుకు పలికి బహుసాంత్వనముల నూఱార్చి యాసుదతిమస్తకముం
దనయక్కునఁ జేర్చి యబలఁ, చనుము నగపు దక్కి యని ప్రసాదభరితుఁ డై.

వ. వీడ్కొలిపిన దుశ్శల దనమనుమనిం దమబలంబులం గొని ప్రియంబునం జనియె
నయ్యనిమిషపతిసుతుండును గ్రతువిషయంబు లయి సలయుననుష్ఠానంబులు
విధివంతంబులుగాఁ జలుపుచుఁ దురంగంబు వెనుకం దా రా మృగానుసారి
యయినపినాకపాణియుం బోలెఁ బోవు చుండ నదియును నిజేచ్ఛ నఖిలదేశంబుల
సుఖసంచారంబునం బ్రవర్తిల్లుచుఁ గ్రమంబున మణిపూరపురంబునుపాంతం
బున కరిగిన నన్నగరంబుపతి యైన బభ్రువాహనుండు నిజజనకుం డయిన యర్జు
నురాక యాకర్ణించి. 49

ఆ. వినయ మెసఁగ నార్యజనసమేతంబుగా, నరుగుదెంచి యతనిచరణములకుఁ
బ్రీతి నెఱఁగ నక్కిరీటి యన్నరపతి, నాదరింప కుండె మేదినీశ. 50

వ. అట్లుండి తనయునాదరంబునకుం గారణం బెఱుంగక సవిచారుం డై యూర
కున్న యక్కుమారునితోఁ ధనంజయుం డిట్లనియె. 51

ఉ. యాగవిముక్తమై చనుహయంబున క్ష్మేమము వచ్చి పట్టి నా
కీగతి మెత్తఁబాటు దగునే నృపధర్మవిహీనత౯ రణో
ద్యోగము లేక తక్కి భయ ముల్లముఁ జేరఁగ నిచ్చు రాజు రా
జే గుణహీన పొమ్మనిన నేమియుఁ బల్కక తండు గ్రమ్మఱన్. 52

సీ. అరిగి పట్టణవీథి నల్లన చనుచుండ, నర్జునుం డతనితో నాడినట్టి

1 బెట్టేడ్చె. 2 మురిలి; మురియ.

తెలియఁ గల్గఁ దన దగుదివ్యబోధంబునఁ, గని భుజంగోత్తమతనయ సదయ
వృత్తిఁ బాతాళంబు వెలువడి యన్నరా,ధిపునిపాలికిఁ జనుదెంచి యేను
మీతల్లి నాగేంద్రసూతి నులూపి నా,పేరు హితంబు సెప్పెదుమనీష
తే. నరుగుదెంచితి వినుము మీయయ్యపనుపు
దలకొనుము రాజులకు నర్థధర్మ్య మైన
యని యొనర్పుము దనతోడఁ బెనఁగు టధిక
సమ్మదము సేయు నక్కురుసత్తమునకు. 53
క. అనిన సభక్తికముగ న,వ్వనితకుఁ బ్రణమిల్లి యాహవము జనకునితోఁ
జనునె యొనర్పఁగ నని య,ప్పనికిఁ జొరక వచ్చితిని శుభప్రదమూర్తీ. 54
క. నీ వింత దెలిపి పలికెద, నావిభుఁడును మున్న నన్ను ననుమతుఁ జేసెం
గావునఁ దల్లీ మీకుం, గావించెద నిద్దఱకు సఖండప్రియమున్. 55

బభ్రువాహనుం డర్జునునితో యుద్ధంబు సేయుట.

చ. అని నిజమందిరంబునకు నయ్యెలనాగఁ దగంగఁ బుచ్చి య
మ్మనుజవరుండు సాధనస[1]మంచిత మైనరథం బుదాత్తరే
ఖ నెఱయ నెక్కి యర్హపరికల్పితభూషణలేపనాంబరం
బును సమరోత్సవోద్ధతవిభూతియు నై తనమే నెలర్పఁగన్. 56
ఆ. ఎక్కి హంసకేతు వేత్తెఱఁ గ్రాలంగ, నరిగి యశ్వమునకు నడ్డపడఁగఁ
జూచి మెచ్చి సవ్యసాచి మాఱ్కొనుటయుఁ, గురిసె నతఁడు నిశితశరచయంబు.
శా. వానిం దా నవలీలమైఁ దునిమి దుర్వారోద్యముం డద్రిభి
త్తూనుం డొక్కట నాత్మసూనునొడలం దూపుల్ నిగిడ్చెం బదా
ఱానిశ్శంకుఁడు బాహుసారమద మేపారంగ నవ్వీరుమేఁ
వే నారాచములై దునాలుఁగులు పృథ్వీనాథ నాటించినన్. 58
చ. మఱిఁ గొనియాడి యారిపువిమర్దనుఁ డంచసిడంబు ద్రుంచి యే
పొదవఁగ మేను నొంప [2]నచలోద్ధతి నాతనిజత్రు వేసె బ
ట్టిద మగునారసంబునఁ గడిందిమగం డగుబభ్రువాహనుం
డది వసివెర్రి శోణితజలార్ద్రిత నొందక యుచ్చి పోయినన్. 59
క. అమ్మేటిమగఁడు దనచా,పమ్మూఁతగ నిల్చి సోలి పదపడి తెలి వు
ల్లమ్మున నొలసిన నౌరా, యిమ్మడి యని పొగడెఁ గొడుకు నెంతయుఁ బ్రీతిన్.
తే. పొగడి యేఁ దీవ్రశరములు నిగుడఁ జేయు
నుద్ధతికి మంచిబంట వై యోర్వ వలయుఁ
జుమ్ము రా యని పలికి వాలమ్ము లధిక
రయము మెఱయంగఁ బరఁగించె రాజముఖ్య. 61
ఆ. మొనసి వాని నతఁడు ముత్తునియలు గాఁగఁ, జేయ మత్సరంబు చిత్తవృత్తిఁ

1 మన్వీత మైనరథంబు. 2 రభసోద్ధతి.

దనికి సత్వరముగఁ దద్గాత్రమున నించె,నరుఁడు పెక్కు మెఱుఁగునారసములు.

ఉ. దానికి నీసుఁబోవక యుదగ్రపరాక్రమ మొప్ప వజ్రకీ
లానిభతీక్ష్ణ మెఱుంగులవిలాసము నింగి వెలుంగ నుద్భటుం
డై నిగిడించెఁ బార్థహృదయస్థలి నారస మస్త్రశస్త్రవి
ద్యానిపుణత్వశాలి యగునన్నరపాలసుతుండు భూవరా. 63

అర్జునుఁడు బభ్రువాహనునిశరంబుచేతఁ బుడమిం ద్రెళ్లుట.

క. వడి నది వీపున వెడలినఁ, బడియెఁ బుడమి నర్జునుండు పదపడి త్రెళ్లం
గొడుకును మున్నతఁ డేసిన, బెడిదపుఁదూపులయలంతఁ బృథ్వీనాథా. 64

వ. అట్లు ధనపతియును సుతుండును భండనంబునం బడుట విని శోకాక్రాంత
యగుచుఁ జిత్రాంగద యులూపియుం దోడన చనుదేర నచ్చటికి వచ్చె నట్లు
వచ్చి యచ్చెలువ యయ్యిరువురం గనుంగొని యుల్లంబు జల్లనఁ దల్లడిల్ల మూర్ఛ
మునింగి మేదినిం బడి కొంతవడికిం దెలిసి యులూపి నాలోకించి. 65

సీ. నీకతంబునఁ బతి నాకుమారునిచేత, ననిఁ బడి యున్నవాఁ డతివ కంటె
నీవు పతివ్రత గావె ధర్మజ్ఞవు, గానిదాన వె యేమి కారణమున
నిది కార్యముగఁ జెప్పి తెపిన్నవానికిఁ, గొడుకుదిక్కున నాకు నడలు లేదు
వరుఁ జూచి పొక్కెద వామాక్షి నీదెసఁ, దప్పు సేసినను నీతనిఁ గృపార్ద్ర

తే. చిత్తవై యెల్లభంగి సంజీవితుఁడు గఁ, జేయనమ్మ యక్కట నాథు నేయఁ బనిచి
చావు సూచియు నగవవు సాహసమున, కొలఁది లేదు నిన్నేమందుఁ గులవరేణ్య.

వ. అని పలికి పార్థుం జేరం బోయి. 67

ఆ. మహితకీర్తిలోల మత్ప్రాణవల్లభ, యన్యజనులప్రాణ మరసి కావఁ
జాలునట్టినీకు నేల ప్రాణంబుల, నిట్లు వదలి పోవ నిచ్చి యుండ. 68

సీ. నాథ నీ వెప్పుడు నన్ను మన్నింతువు, కనువిచ్చి చూడక యునికి దగునె
హాయమున కెవ్వరు నడ్డంబు రా కుండ, [1]నాఁగితి వగ్రజునధ్వరంబు
వమ్మయి పోకుండ లె మ్మిత్తురంగంబు, వెనుకొన వలవదే యనఘ నీకు
నని రయార్తిఁ బలవించి యహిపుత్త్రి దెసఁ జూచి,సుతుఁ డెట్టు లుండినఁ బతికి నిమ్ము

తే. జీవ మాంధ్రురఁ బెక్కండ్రఁ జేసికొనుట
పురుషులకుఁ దప్పె భార్య లిత్తెరువునందు
[2] నడవరే యోర్చి నీదుమనమున నింత
యెఱిఁగి కలిగింపు వరు వేయు నేల తల్లి. 69

వ. అని యంత నిలువక. 70

ఆ. కొడుకుచేతఁ జచ్చి పడి యున్నయిక్కురు, కులవరేణ్యుఁ గరుణ కూరి నీవు
బ్రదుకఁ జేయ కున్నఁ బ్రాయోపవేశన, మాచరింతు నహికులాగ్రగణ్య. 71

---

1 నాఁగి నీయగ్రజునధ్వరంబు. 2 నడతురె.

వ. అని పలికి పతిచరణంబులు శిరంబు సోఁకం బ్రణమిల్లి యాసీన యై యూర
కుండె నట్టియెడ బభ్రువాహనుండు దెప్పిఱి లేచి యప్పొలంతిం జూచి. 72

చ. ఇంచుకయేనియుర్ వనట నెన్నఁడుఁ బొందనితల్లి నేఁడు నా
మంచితనంబునం బిలుకుమాలిన నాథుని నుగ్రశత్రులన్
మంచు నినుండువోలెఁ బరిమార్చుమహాబలుఁ జూచి యిట్లు దుః
ఖించుచు నుండఁ జూచితి సకిల్బిషచిత్తున కింత పెద్దయే. 73

క. గాదిలితనయుఁడ నగునేఁ, గా దన కిక్కురుకులాగ్రగణ్యుని నిమ్మే
మేదినిఁ గూల్చితి మణికిర,ణోదాత్తం బైనమకుట మురివ్వం బొందన్. 74

వ. అని విలాపంబు సేసి వివ్వచ్చుతోడం గూడ యజ్ఞతురంగానుసారు లై వచ్చిన
యాజ్ఞవల్క్యశిష్యప్రభృతిబ్రాహ్మణజనంబులు నయనపథప్రాప్తు లగుటయు. 75

సీ. అధ్వరహయవిషయంబుగా వీ రేమి, పని సేయువా రొక్కొ పార్థుఁడిట్లు
వడి యున్నవాఁ డని పలవించి జనకుని, నిట్లు సేసినపాపుఁ డవ్విధమున
నాచరించునొకొ ప్రాయశ్చిత్త మని పల్కు,పండ్రెండువర్షముల్ భైక్షవృత్తి
నిమ్మహాత్మునికపాలమ్మున నడపంగ, వలయుఁ గా కొం డెద్ది గలుగ నేర్చు
ఆ. నని యులూచిదిక్కు గనుఁగొని నీవు వ,న్నంగఁ దండ్రి నిట్లు భండనమున
విగతజీవితుఁడుగఁ దెగఁ జేసితిని నింక, నెలమిఁ బొందు భరతకులపవిత్ర. 76

వ. అని వెండియు. 77

క. జనకునిఁ దెగటార్చినపా,పునకుం బ్రాణంబుతోడి [1]పొత్తు మనంగా
మనమునఁ దాలిమి గలుగునె, చనుఁ గాక యతండు సనినసద్గతిక తగన్. 78

వ. అని యుగ్గడించి స్థావరంబులు జంగమంబులు నగుభూతంబులు విన భుజంగ
పుత్త్రియు నాకర్ణింపఁ జెప్పి [2]వ్రతంబు నిష్ఠం బూనెద మాతండ్రి లే కునికి
నిజం బగునేనిఁ బ్రాయోపవేశంబ యుత్తమకృత్యంబు వీరవధంబు పాపం బంత
కంటెను రాజవధం బెక్కు డంతకంటెఁ గడునగ్గలంబు ధార్మికవధంబు జనక
వధపాతకం బింత యని కొలంది యిడ రా దిట్లుండ వీరుండును రాజును
ధార్మికుండును జనకుండును నైనయిమ్మహాత్ముని వధియించినమహాపాతకుని
కేతద్వ్రతానుష్ఠానంబు దక్క నొండుమెయి నిష్కృతి గల్గునే దీని నడపెద నని
పలికి యప్పరమనియతుం డుపస్పర్శనం బాచరించి పలుకు లుడిగి కూర్చుండె
నప్పుడు. 79

ఉలూపి సంజీవనమణిచేత నర్జును బ్రదికించుట.

ఆ. అట్లు దెంపు సేసి యాసీను లైనయా, తల్లిఁ గొడుకు నవనిఁ ద్రెళ్ళి యున్న
విజయుఁ జూచి పాఁపవెలఁది సంజీవన,మణి దలంచెఁ గురుసమాజముఖ్య. 80

వ. తలంచిన భుజంగమంబులకుం బరాయణం బైనయమ్మణి యమ్మహాభాగహస్త

1 పొత్తున మనఁగా 2 వ్రతం బనుష్ఠింపం.

తలంబునకు వచ్చిన నాభామిని బభ్రువాహనునాననం బాలోకించి. 81

సీ. విజయుండు నచ్చునే వేఁడుకులార యింద్రునిచేత నైన నీతనికి నొక్క
ప్రియము సేయంగఁ గోరియును నీకొలఁదియూరయుబుద్ధి నీతండు రణమొనర్పఁ
దలఁచిన నిర్వీరుతలఁపు సిద్ధింపంగఁ, జేయుటకును నింత సేయ వలసె
నాకుఁ గావున మోహనం బగుమాయాస్త్ర, యోగంబు నడపితి నుజ్జ్వలాత్మ
తే. నరుఁడు నారాయణుఁడు మహాత్తరము నువ్వొ,యితని తేజ మెవ్వరికిని నెట్లుదాని
నార్పవచ్చు మీవగ పెల్లఁదీర్ప నిపుడ, యుత్థితుం డగు నీకౌరవోత్తముండు. 82

వ. మాయాప్రయోగంబ వేఱొండు గాదు నీకు నిజతండ్రితోడ భండనంబు సేయ
బుద్ధి పుట్టించితి నింతమాత్ర యని తత్ప్రదేశంబున నున్నయెల్లజనంబులు
నుల్లంబుల నానందంబు నొందఁ బలికి యమ్మణిపూరపురపతికరతలంబున నమ్మణి
యిడి దీని నిమ్మహాత్మునిహృదయ దేశంబు మోపు మనవుడు నతం డట్ల చేయుట
యుం బార్థుండు ప్రత్యుజ్జీవితుం డై. 83

తే. లేచి కూర్చుండి కలయంగఁ జూచి యెట్టి
సెరలకాంతియు దంతరుచియును బెరయ
నతిమనోహరముగఁ దనసుతునితోడ
మనుజనాయక కుశలమే యనుచు నతఁడు. 84

సీ. వినయ మూరంగ నాతనిచరణంబుల, కెఱఁగి భవత్పుణ్యవీక్షణమున
నఖిలంబుఁ గుశలంబ యనిన నిజ్జనముల, మొగములయం దెల్ల నగవు దోఁచి
యచ్చెరువాటును హర్షంబుఁ గదిరెడు, నిది యేమి సెప్పవే యెఱుఁగు దేని
నాచెప్పినట్ల రణంబున కేతెంచి, తీవు చిత్రాంగద యేల వచ్చె
ఆ. నిచ్చటికి నులూపి [1]యేమిటి కిపుడు న
న్నెంచె ననుడు భక్తినిర్భరముగ
నతఁడు సాఁగి మ్రొక్కి హస్తముల్ మొగిచి య
య్యహితనూజఁ జూపి యతనితోడ. 85

వ. అంతయు నిమ్మహానుభావ నడుగుం డనిన గాండివి యాయింతివదనం బాలో
కించి కురువంశనిస్తారకా నీరాకకుం గారణం బేమి యిమ్మణిపూరపురనాథుని
దెస నావలన భవదీయచిత్తంబు ప్రసన్నం బయి యున్నయదియె యిన్నరపతి
యును నేనును జిత్రాంగదయును నీ కేమియు నపరాధంబు సేయము గదా
యనుటయు. 86

ఉలూపి యర్జునునితో వసువులకోపప్రసాదంబుల నెఱింగించుట.

సీ. అల్లన నవ్వుచు నయ్యింతి నతనితో, నాథ నీయం దొకనాఁడు నెగ్గు
గలదె నాపుత్త్రునివలనఁ గీ డెక్కడి,యది వినీతాత్మ చిత్రాంగదయును

1 యేటికిఁ జనుదెంచె, ననుడు నచలభక్తి వినయగతుల.

గినియుక విను మేను వినతో త్తమాంగ నై, చెప్పిన నీసుతుచేత నీకు
నావహిల్లె నశుభ మాహవంబున నీవు,గంగాతనూజు శిఖండి నెపను
తే. గాఁగఁ దెగటార్చి తదిపాతకంబు దాని, కనఘ నిష్కృతి సేయక తనువు విడిచి
తేని నరకవాసమునకుఁ బోన వలయుఁ, గాన నిష్కృతి సేసితిఁ గడఁగి వచ్చి. 87

వ. అది యెట్లంటేని నాకర్ణింపు మే నొక్కనాఁడు సఖీసమేతంబుగా సురనదీస్నానంబునకు వచ్చి యుండ వసువు లక్కడ కేతెంచి యింత నంత నొక్కచోవునం దోఁచి కృతస్నాను లై నిజరూపంబున సన్నిహిత లైన గంగాదేవితోడ గాండీవధరుండు శిఖండిం బురస్కరించికొని గాంగేయుం డేయ కుంఠం బరమసాయకంబుల నతనిం గూల్చె నట్లు కుత్సితజయార్జనం బొనర్చినయయ్యర్జును నేము శాపసంతాపితుం జేయుదు మని చెప్పిన నప్పరమానుభావయు దానికొడంబడినపలుకు వలికె నంతయు విని తత్క్షణంబ. 88

సీ. అరిగి యేఁ దండ్రికి న త్తెఱం గంతయు, నెఱిఁగించుటయు నతం డెసక మెసఁగ
భయమున రయమునఁ బఱతెంచి వసువులఁ, బెక్కువిధంబులఁ బ్రియము పుట్టఁ
దెలిచి ప్రార్థించిన నలుక వో విడిచి వా, రతనితో విను సమయంబొకండు
సేసెద మనిలోన వాసవిఁ దత్పూనుఁ, డగుబభ్రువాహనుం డస్త్రవితతిఁ
ఆ. బఱపి కూల్చె నేనిఁ బాయు నక్కిల్బిష, మనిన మగిడి వచ్చి యాభుజంగ
నాథుఁ డెల్లఁ జెప్పె నాకు నిప్పని దగ, నిట్లు దీర్చితిని సమిద్ధ తేజ. 89

వ. తీర్చిన తెఱంగు నెఱింగించెద నని పలికి బభ్రువాహను నుపలక్షించి యిక్కుమారుండు నీతో సమరంబు సేయ నొల్లక నీకు నమస్కరించి మరలి మందిరంబునకుం బోవు చున్కి బుద్ధిం గని సమయకార్యంబునకు నిది యవసరం బని యూహించి రయంబున నితనికడకు వచ్చి రణంబు మీతండ్రికిఁ బ్రియంబును ధర్మంబు నని చెప్పి యితనిం బోరికిం బురికొల్పి యిప్పురునియందు వసువులు సెప్పినవిధంబు గలుగునట్లుగా విక్రమవిశేషం బావహించితి. 90

క. అనినఁ బ్రియ మంది దేవీ, యనఘం బగునీచరిత్ర యుష్మత్కులవ
ర్ధనకారి యగుట యెప్పుడుఁ, [1]గనినది గాదె యని పలికె గాండీవి నృపా. 91
ఆ. పలికి సాదరముగ బభ్రువాహనుఁ జూచి, మానితాగమిష్యమాణచైత్ర
మాసపౌర్ణమాసి మహితాశ్వమేధకా,లంబు దానిదెసఁ దలంపు గలిగి. 92
క. నీవును దల్లులు బంధుజ,నావళియుం బరిజనములు హస్తినగరికిన్
రా వలయు ధర్మజునిసం,భావనముం బడయు [2]టొసఁగుఁ బరమశుభంబున్. 93
చ. అనవుడు నట్లు చేసెద నుదాత్తచరిత్ర పురంబు సొచ్చి యి
వ్వనితలు నీవు నావలనివత్సలతం [3]గొనియాడు చియ్యెడన్
మన మలరంగ నిల్చి జనమాన్యునిఁ గా ననుఁ జేసి ప్రీతి నే
ననుపఁగ వచ్చి చేయు మను యానము యజ్ఞతురంగరక్షకై. 94

1 గనిన యదియు ననుచుఁ బలికె. 2 డెసఁగు ..సుఖంబుల్. 3 గొనియాడుఁ డయ్యెడన్.

వ. అనుచుం బ్రణతుం డై బభ్రువాహనుండు ప్రార్థించినం బార్థుం డప్పార్థివుతో నేను దీక్షితుండ నగుట యెఱుంగవే నాకుం బురప్రవేశంబు సేయం జనదు పోయి వచ్చెద మీరును సుఖుల రై యుండుం డనిన నట్లకాక యని యతం డుచితప్రకారంబునం బూజించి యామంత్రణంబు సేయ నబ్జాముల చేత నను జ్ఞాతుం డై యమ్మహాత్ముండు యజ్ఞాశ్వంబు ననుసరించి నదియు నిచ్ఛ నఖిల దేశంబులం బ్రవర్తిల్లె నట్టియెడ. 95

క. రాజగృహపురముకడ న,వ్వాజి యరుగు టెఱిఁగి యాహవమునకుఁ బిలిచెన్
రాజత్కీర్తిధనుం డగు,నాజిష్ణుని మేఘసంధి యనురా జధిపా. 96

వ. అట్టు లప్పురంబుపతి యగుజరాసంధపౌత్త్రుండు బాల్యంబునం దన్ను నెదిరి నెఱుం గమిం గర్వోడిం గయ్యంబునకుం బిలిచి పుచ్చి తోడన కల్పితరథారూఢుం డై వెడలి యవ్వాసవికి నడ్డపడి. 97

సీ. వనితలలోపలఁ జనియెడుచాడ్పున, నివ్వాజిఁ గొని యించుకేని శంక
లేక పోయెదవు పో నీక యేఁ బట్టెద, దీనిఁ గయ్యము సేసి దేనిఁ జేయు
మనుడు నవ్వుచు నతం డన్మగధేశుతో, విఘ్నకర్తల నేను వెరవుతోడ
మాన్పింతువినుము నా మనమునఁ గిన్క లే,వది యెట్టు లనిన మదగ్రజుండు
తే. సామమునన కర్జము నీవు సక్కఁ బెట్టి, కొందుగాని యెవ్వరియెడఁ గ్రూరవృత్తి
వలవ దని నాకుఁ జెప్పిన వాఁడు గాన, యట్లు సేయుదు నీయిష్ట మాచరింపు.

అర్జునుఁడు జరాసంధపౌత్త్రునితో యుద్ధంబు సేసి యోడించుట.

చ. అనవుడు నేమియుం బలుక కానృపపుత్త్రుఁడు నిర్జరేంద్రపు
త్త్రునిపయి నుజ్జ్వలంబు లగుతూపుగముల్ వరఁగింప వాని నె
ల్ల నతఁడు శాతభల్లతనులం దునుమాడియు నొల్లఁ డయ్యెఁ ద
త్తను వొకబాణ మేనియును దాఁకఁగ నేయ నరేశ్వరోత్తమా. 99

వ. అగ్గాండీవికృప యే మని చెప్పుదు. 100

క. తనమీఁద మగధుఁ డేయఁగ, జననాయక రథ్యములను సారథి నైనన్
గొనకొని నొప్పింపక యుల్లన శరనికరంబు పైఁ గలయ నిగిడించెన్. 101

క. అది బలహీనతగాఁ గొని, మద మేపారంగ నక్కుమారుఁడు లీలం
గడిసి బలునారసంబులు, తదంగమునఁ గ్రుచ్చె నతఁడు దాన నలిగియున్. 102

వ. ఆసహదేవపుత్త్రుగాత్త్రంబు దాఁక కుండునట్లు గా శరంబులు నిగిడించి. 103

ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి రథంబుఁ బగిల్చి కేతువుం
జీరి శరాసనంబుఁ బొడి చేసిన నమ్మగధుండు ధీరతో
దారగతిన్ సముజ్జ్వలగదాభ్రమణంబున బాహువొప్ప న
వ్వీరవరేణ్యుపైఁ గవిసె విక్రమ మాకృతి దాల్చి పోల్చె నాన్. 104

వ. అట్లు గవియుటయు. 105

తే. అప్పుడును మత్సరంబున కతఁడు భాజ
నంబు గా కుండెఁ గాన యన్నరుఁడు వెడఁద
వాలియమ్ముల గడ పలువ్రయ్యలై మ
హీతలంబునఁ దొరఁగంగ నేసె నధిప. 106

వ. అట్లేసిన. 107

సీ. నిర్వేలపడిన యానృపనందనునిఁ జూడ, నయ్యతిబలుఁడు మాయన్న యొకని
ప్రాణంబునకును దప్పకు మయ్య యని [1]యాన,తిచ్చినకతన నే నేయ కున్న
నీ వింతపడి పోర నిలువఁ జాలితి విను, మది యట్లు లుండె రాజార్హ మైన
ధర్మంబు వాటించి తాఁకితి నన్ను నిం,తియ చాలు నింక శాంతియ నరేంద్ర
తే. తగినయది యనిపల్కె నతండు నిజము, నట్ల కాకని యూహించియమ్మహాత్ము
పాదపరిసరమున భక్తిఁ బ్రణతుఁడైన, గ్రుచ్చికౌఁగిటఁ జేర్చి యక్కురువిభుండు.

వ. వచ్చుచైత్రమాసంబునం బున్నమనాఁడు పాండవాగ్రజు నశ్వమేధం బను
సంధించుటకై బంధులు నీవును రావలయు ననిన నవ్వసుమతీపతి యట్ల చేసెద
నని యత్యంతవినయంబున నవ్విజయుం బ్రియపూర్వకంబుగాఁ బూజించి
యామంత్రితుం జేసిన నాతండు ప్రీతుం డయి యభినందించి యమ్మగధపతిం
బురంబునకుం బోవం బనిచి యశ్వరత్నంబు ననుసరించె నదియును వంగ
పుండ్రమ్లేచ్ఛదేశంబులం జరియింప నయ్యైరాజులు పెనకినం దేజోధనుం డగు
నాధనంజయుండు జయించుచుఁ దన నత్తురంగంబు. 109

సీ. చేదిదేశంబు సొచ్చిన శిశుపాలుపుత్త్రుఁడయుండు శరభుండు దనదుశుక్తి
పురము వెల్వడి యుద్ధపూర్వకంబుగఁ జేరి, యమ్మహావీరున కర్చ లిచ్చె
నతని వీడ్కొల్పియయ్యతుల తేజుఁడుఘోట,కము వెన్కఁ జనుచుఁ జేంకణకిరాత
ముఖదేశనృపతులు ముట్టినఁ దగ గెల్చు,గొనుచుఁ గ్రమంబునఁ గోసలులను
ఆ. గాశులను జయించెఁ గ్రమ్మఱి యత్తురం,గము దశార్ణదేశగామి యయ్యె
జిష్ణుఁ డనుసరింపఁ జిత్రాంగదుం డని, సేసి యోడి పూజ సేసె నధిప. 110

వ. ఇట్లు దశార్ణపతి పార్థునిం బూజించి యాతనియాదరణంబు వడసి పోయెఁ బదం
పడి తురంగంబు నిషాదాధీశదేశంబునకుం జనిన నేకలవ్యనందనుండు పాక
శాసననందనుమీఁద నైషాదసేనాసమేతుం డై తోఁతెంచిన. 111

చ. అతనిబలంబుఁ గ్రూరవిశిఖార్చుల నేర్చిన బాహు[2]సారగ
ర్వితుఁ డగునన్నిషాదపతి వీఁక నెదుర్కొనినం గిరీటి యా
తతపటుబాణదీధితులఁ దన్మదసంతమసం బడంచె వాఁ
డతివినయంబునన్ వినతుఁ డై తగ నర్చితుఁ జేసె నాతనిన్. 112

---

1 యాప్ప, గించినకతన నేఁ గినియకున్న. 2 గర్వద, ర్పితుఁ డగు.

వ. అ ఏకలవ్యనందనుం దనవశంబు సేసికొని ధనంజయుండు హయంబు నను
గమించె నది మరలి మఱియును దక్షిణాభిముఖం బయి చని తిరుగఁ బౌండ్రాంధ్ర
ద్రవిళ కేరళ కర్ణాట దేశాధీశుల ననాయాసంబున వశగతులం గావించికొని యెఁ
గ్రమంబున సౌరాష్ట్రంబు సొచ్చి గోకర్ణసమీపంబునం బ్రవర్తించి పదంపడి.

సీ. ద్వారకానగరంబుచేరువ ఘోటక, మరుగంగఁ బ్రీతులై యదుకుమారు
లాలవుటాలంబు ననువున నయ్యింద్ర,నందనుఁ గని పూజనం బొనర్ప
నభినందనము సేసె నవ్వీరుఁ డపరాబ్ధి,తీరదేశంబులఁ దిరిగి పంచ
నదముపైఁ జని [1]మావు నరనాథ గాంధార,దేశంబు సొచ్చి వర్తింప శకుని
తే. నందనుఁడు బాల్యకలితదుర్నయముపేర్మిఁ
దనదుసేనలఁ గూర్చి యుద్దామగతిఁ గి
రీటిఁ దాఁకిన నతఁడు వారించి పాండ
వాగ్రజునియాజ్ఞ దెలుపంగ నంతఁ బోక. 114

క. పొదివినఁ గనుఁగవ వెడకెం, పొదవఁగఁ జతురంగముల శరోత్కరములఁ దాఁ
బొదివె విజయుఁ డవి వడియుం, జెదరియు సన్నంబు లైనఁ జిత్తములోనన్.

ఉ. మత్సర మెక్కుఁగా సుబలుమన్మఁడు దుర్దమలీలఁ గిట్టి బీ
భత్సునిపై నిశాతశరపంక్తి నిగుడ్పఁ దదీయబాహుసం
పత్సముదీర్ణతం దనదుభావమునం గొనియాడి యెంతయున్
వత్సలుఁ డై నయన్నరుఁడు వానికి నిట్లనుఁ గౌరవోత్తమా. 116

క. రాజులఁ జంపకు మని మా, రాజానతి యిచ్చె నుద్ధురత నే నని న
వ్యాజ విడిచిన బ్లైనఁ బ,రాజితుఁ గా నన్ను నద్ధరాపతి దలఁచున్. 117

అర్జునుఁడు గాంధారదేశాధీశుతో [illegible]ంబు సేసి జయించుట.

ఉ. కావున నేఁ గడంగ విను కయ్యము నీ కిది యేల తమ్ముఁడా
నా వినియున్ వడిన్ శకునినందనుఁ డయ్యమరేంద్రనందనుం
దా విశిఖంబులం బొదివె దానికి [2]నవ్వుచు వానిశీర్షకం
బా విజయుండు బల్విడఁ దయమ్మున నేలఁ బడంగ నేసినన్. 118

వ. అచ్చిత్రము సూచి యచ్చోటం గలయట్టి. 119

క. ఎల్లజనులు నివ్వెరం, దొల్లఁడు గా కుత్తమాంగ మూర్వి నిటుల వే
డ్రొల్లఁగ నేయఁడె వలసినఁ, జెల్లం బో యితనికరుణచెలు వి ట్లున్నే. 120

వ. అనుచు నక్కుమారుం జేరి యతనితేరు మరల్చికొని పోవం బోవ. 121

తే. దురభిమానముపేర్మి నన్నరవరుండు
మరలి నరుమీఁద నడవ మున్ దెరలి చనిన

1 మాన్య నరనాథ. 2 నప్పుడు తచ్ఛిరస్త్రికం.

బలము గ్రమ్మఱి యయ్యైంద్రుపట్టిఁ జుట్టు
బలసి శస్త్రాస్త్ర చయములు వఱఁగఁ జేయ. 122

చ. అవి నిశితాస్త్రపంక్తిఁ దునుమాడి రయం బెసఁగంగఁ గప్పె నా
హవతల మంతయుం గలర నప్పటువిక్రమ శాలి యున్మహో
గ్రవిహరణంబునం గలఁగి కన్కనిఁ బాఱె బలంబు లక్కుమా
రవరునిఁ గాచికొంటకు ధరావర మంత్రులు వానితల్లియున్. 123

వ. అర్ఘ్యంబు గొని రయంబ్బున శరణు శర ణనుచు వచ్చిన నవ్విశ్వచ్ఛుండును నవ్వేలంది నభినందించి మంత్రులకు మాననీయవచనంబులం బ్రియం బొనర్చి యబ్బాలునితో సాంత్వనస్వరంబున ని ట్లనియె. 124

ఉ. నీ విట వన్ని నాపయి ననింద్యపరాక్రమ రాక సూచి మ
ద్భావము ఖేద మొందుటయు ధర్మజుపం పిది రాజకోటి నే
నేవిధి నైనఁ జంప నని యెల్లజనంబు వినంగఁ జెప్పనే
కావున నీబలంబులన కాని నినుం దెగటార్ప కుండితిన్. 125

వ. విశేషించి గాంధారీధృతరాష్ట్రులం దలంచి నాకు నీదెస నిట్లు గా వలసియుండె.

ఆ. అట్లు లగుటఁ జేసి యవనీశనందన, యింతప్రొద్దుఁ బోరి తింక శాంతిఁ
బొందు టొప్పు ధర్మపుత్త్రునితోడి పొం, దొప్ప దయ్య నీకు నుదితశౌర్య. 127

వ. అని చెప్పి యాగామి యయిన చైత్రంబుపున్నమనాఁ డన్నరేంద్రచంద్రు నశ్వమేధయాగంబున కనురాగ బెసంగ రమ్మా యనియునుం బలికి యప్పాండవ మధ్యముండు మేధ్యాశ్వం ౦నుసరింప నది కరిపురంబు దిక్కు మొగం బయి యరుగం జొచ్చె నట్టియెడ నతండు వివిధదేశంబులం దిరిగిన తెఱం గెల్లనుం జారులచేత విని యజాతశత్రుం డప్పురుహూతపుత్త్రుం డశ్వరక్షణం బట్లు ధర్మ ప్రకారంబున నిర్వహించుటకుం బ్రీతి వహించె నద్దివసంబు. 128

ఆ. మాఘమాసపౌర్ణమాసి నైయుండె నా, ధర్మనందనుండు పేర్మి వెలయ
నెలమి మిగులఁ బెద్ద కొలువున నుండి త,మ్ముల సగౌరవముగఁ బిలువఁ బనిచి.

వ. అనిలనందను నాననం బాలోకించి. 130

క. నీతమ్ముఁడు తురగముఁ గొని, యేతెంచుట వింటిఁ జైత్ర మింకఁ దడవు లే
దీతఱి మునులను నృపసం,ఘాతంబును బిలువఁ బంపఁ గా వలయుఁ దగన్. 131

వ. యాగశాలయు శిల్పిజనులం గొని కల్పింపుము తగువారలకు విడియం దగియెడు వివిధగృహంబుల నొనరింపు మని పనిచిన నతండు. 132

ఆ. యజ్ఞవాటమును జనాధిపులకు ముని, వ్రాతములకు విడియ వలయునట్టి
మందిరములుఁ గనక మణిమయంబులుగా నొ,నర్చెఁ దక్షమగుజనంబు వొగడ.

క. ధరణీసురులను బనిచెను, ధర నెందును దిరిగి మునుల ధాత్రీశుల న
ధ్వరమునకుఁ బిలువుఁ డని య,స్మరుత్సుతుఁడు వారుఁ జని సమంచితభక్తిన్.

చ. పిలిచిన రాజులున్ మునులుఁ బ్రీతి చెలర్ప బలోత్కరంబు శి
ష్యులుఁ దమతోడ రా మనము లువ్విళు లూరఁగ యజ్ఞవర్తనం
బులు గనుఁగొంటకై సకల భూవలయంబునఁ గల్గునట్టివా
రలు సనుదెంచినం గురుధరాపతి చిత్తము వేడ్క నూనఁగన్. 135

క. ఎదురుకొని విడుఁబట్లకు, ముద మారఁగఁ దాన యనిచి మొక్కలముల నిం
పొదవించునట్టివియుఁగాఁ, బదార్థములు [1]ప్రజదలమునఁ బొటించి తగన్. 136

క. భోజనశయనాసనములు, రాజిల్లెడునట్లు గాఁగ రాజుల కెల్లం
దేజోధనుఁ డా ధర్మ,త,నూజుం డిడఁ బనుచు జనవినుతసుచరిత్రా. 137

చ. మునులకు నెల్లఁ గందములు మూలములున్ ఫలకోట్లునుం బ్రియం
బొనరఁగఁ దాన పోయి మధురోక్తులతోడ సమర్పణంబు సే
యు నిటుల సంవిధానము లనూనములై విలసిల్లఁ జేయు న
య్యనిమిషనాథవైభవుఁ డహంకృతివర్జనసంస్తుతంబుగన్. 138

తే. యజ్ఞవాటంబుఁ దక్కటియాలయములు
లలితభంగి రమ్యములు సలక్షణములుఁ
గా నొనర్చిన శిల్పినికాయమునకుఁ
బసదనం బిచ్చె సంతసం బెసక మెసఁగ. 139

సీ. పాండవాగ్రజుఁ డట్లు పవననందనుఁ బంచి, యజ్ఞశాలాకరణాదు లైన
కృత్యముల్ నడపుటఁ గృష్ణుండు గనుఁగొని,కడ నీతిఁ బొందె నాగతనృపాలు
రచ్చెరు వొంది రయ్యమృతాంశువంశని,స్తారకు స్వామిఁ దేరఁ బనుప
ననవద్యపశువుల నఖిలజాతులవానిఁ, గొని వచ్చి రత్యంతకుశలపరిజ

ఆ. నంబు లన్నపర్వతంబులు నాజ్యవా,హినులుఁ గల్గి విప్రజనపరంప
రలు భుజించువేర్మి యొలసి యాగారంభ,సమయము మద్భుతప్రజనక మయ్యె. 140

క. విను లక్షభూసురులు గుడి,చిన నొకపరి మ్రోయుభేరి సెలఁగుచు నుండున్
జననాయక యెప్పుడు నే, మని చెప్పుదు నశ్వమేధయజ్ఞవిభూతిన్. 141

చ. శరధిపరీతభూమిఁ గల సర్వజనంబును దోఁచె నమ్మహా
ధ్వరమున భూపతుల్ మకుటపంక్తులు భూషణరాజిఁ జక్కఁగాఁ
బోరిఁ బోరిఁ ద్రోచికొంచు మదిఁ బొంపిరి వోయెడు వేడుకం బనుల్
పెరవులు లావులున్ మెఱయ వేయువిధంబులఁ జేయు టొప్పఁగన్. 142

సీ. కలయంగ రాజులఁ గనుఁగొని ధర్మనం,దనుఁడు భీమునిఁ బిల్చి మనుజపతుల
కెల్లను వేపూజ లిమ్మన్న నమ్మరు,త్తనయుండు దగఁ దనతమ్ముఁ డోయి

---

1 పసదనములఁ.

నెలమిఁ గూర్చికొని మహీశుల సబహుమా,నంబునఁ బూజించె నలిననాభుఁ
డప్పుడ సీరిసాత్యకిముఖయాదవ, సహితంబు గాఁగఁ బ్రసన్నవదన
తే. కమల మొప్పంగఁ బాండవాగ్రజునికడకు
వచ్చుడును బ్రియ మలర నవ్వసుమతీశుఁ
డాబలుండును నతఁడును నాదిగా స
మస్తయాదవులకు నధికార్చ లిచ్చె. 143

వ. నారాయణుండు నరునిం బ్రసంగించి పాండవాగ్రజుమొగంబు గనుంగొని ద్వారవతి నుండి యాప్తుండును విచక్షణుండును నగువాఁ డొక్కరుండు వచ్చె విజయుం డప్పురంబుపరిసరంబునఁ బోవం జూచితి ననియె వివిధసంగరంబులం దదంగంబు కృశం బై యున్నయది యనియుం జెప్పె నప్పార్థుండు సేరువకు నరుగుదెంచెం గాలోచితక్రియాకలాపంబునకుం దొడంగు మనవుడు నప్పుడమిఱేఁ డప్పురుషోత్తమునితోడ. 144

క. నీపంపునఁ బోవుట ను, ద్దీపితబలశౌర్యధైర్యతేజోయుతుఁ డై
యాపార్థుఁడు యోగక్షే, మోపేతుం డయ్యె నడవు ముచితంపుఁబనుల్. 145

కృష్ణుఁడు ధర్మజునితో నర్జునుసందేశంబు చెప్పుట.

వ. అనిన నవ్వారిజనాభుండు ద్వారకనుండి వచ్చినవాఁ డగ్గాండీవి దనతోడం జెప్పె నని చెప్పిన లతెఱం గాకర్ణింపుము. 146

ఆ. నాదు విన్నపము ? నాధునకు విన్న,వింపు రాజులెల్ల వేడ్కతోడ
జన్నమునకు వచ్చుచున్నారు మున్నట్టి,వార లైనఁ బూజవలయు ననుము. 147

వ. విశేషించి మదీయపుత్త్రుండు. 148

క. మణిపూరపురాధీశుఁడు,గుణగణవిభ్రాజితుండు గురుహితుఁడు విచ
క్షణపరుఁడు బభ్రువాహనుఁ, డణుమాత్రముఁ గీడు లేనియట్టిం డెందున్. 149

క. మీచరణసరసిజంబులు, సూచుటకై రాక దనకు సువ్రతముగ మున్
వేచి యునికి వచ్చుఁ గృపా,[1]గోచర మగుచేతకుం దగును మీ కనుమీ. 150

వ. అని చెప్పె ననిన విని యవ్వాక్యంబు లభినందించి ధర్మనందనుండు గోవిందుని తోడ. 151

సీ. ఏ వింటి విజయుఁ డనేకయుద్ధంబుల, నలజడి వడుట య ట్లతఁడు నాఁడు
నక్కట ద్రోణభీష్మాదులతోడి యొ,క్కుడుఁబోరి నిడుమలఁ బడియె నేఁడు
నిత్తెఱంగునఁ బడియెడు నాకుఁగా నిన్ని,పాటులు వడునె యప్పరమసౌఖ్య
యోగ్యదేహుండు ని[2]న్నొక్కటి నడిగెద, నతనిమేను సులక్షణాన్వితంబు
తే. నామదికి నెక్క నీవు గనవఱపి కన్న, యట్టికీడు తదీయంబు లై నయవయ
వముల నెందేనిఁ గలిగెనే యమితదుఃఖ,భాగి యగుటకు మూల మై పద్మనాభ.
క. తెలుపఁ దగు నేనిఁ గరుణం, దెలుపుము నా కనుడు వాసుదేవుఁడు నీకుం

1 గోచరుఁడుగఁ జేఁతను. 2 న్నొకటి నేవేఁడెద.

దెలుపుటయుఁ గృత్యమే విను, తెలిపెదఁ గలమాత్ర వసుమతీవరముఖ్యా. 153

తే. సర్వగాత్రంబులందును సవ్యసాచి
కధికశుభలక్షణంబుల యతిశయిల్లుఁ
దనువుమాత్రకు నించుక ధరణినాథ
యెక్కుడై యుండుఁ జెఱుదొడ లిదియ కొఱఁత. 154

క. అలజఙ్ఘ దీనివలనం, గలిగెడునో కాని తక్కు గలుగ దరిష్టం
బలఘుశుభలక్షణాన్విత, విలసితతనుఁ డైనగాండివికి నెయ్యెడలన్. 155

వ. అట్లు నన్నుగూపు సెప్పిన వెన్నునివచనంబులు విని యవ్వసుంధరావల్లభుం డతని యాననం బాలోకించి యది యట్ల కాక యని పలికె నప్పుడు పాంచాలి పద్మనాభుం బ్రీతిస్మితం బగుచూడ్కి నాలోకించిన నాలోకనాథుం డది యర్జున విషయం [1]బైన ప్రీణనంబు తెఱం గగుట యెఱింగికొనియె నట్టియెడ భీమాదులును యాదవకుమారులును నక్కిరీటిగుణంబు లగ్గించుచు నాప్రొద్దున కదియ గోష్ఠిగ సల్లాపంబు సేయుచుండ నగ్గాండీవిపాలనుండి కాలరి సనుదెంచి. 156

సీ. పాండవాగ్రజునకుఁ బ్రణతి యొనర్చి వి,స్ఫూర్జితుండై పేర వచ్చె నల్లి
వచ్చె మీ శ్రీపాద వనజంబులకు మ్రొక్కె,ననవుడు హర్షాశ్రు లడరఁ బులక
తాంగుఁ డై వానికి నన్నరేంద్రుఁడు పస,దన మాభర ణకనకములు స
మగ్రంబుగా నిచ్చె నందఱు నానంద,రసమునఁ దేలి యు త్రి పార్థుఁ
ఆ. జూచువేడ్క నూనుచును వేగు టెప్పుడో
యనుచు నుండ [2]నుదయ మయ్యె నినుఁడు
క్రీడి సమయవిహిత కృత్యముల్ సలిపి హ
యంబు మున్నుగాఁగ నరుగుదెంచె. 157

వ. అప్పుడు. 158

అర్జునుఁడు యజ్ఞాశ్వంబుతోడ హస్తిపురంబునకు వచ్చుట.

క. విను మింద్రతురగసమక్షే,లనమున నవ్వాజి జనములకు నెల్లను లో
చనపర్వ మయ్యె వారివ,దనముల సంతోషమధురతరభాషణముల్. 159

సీ. కలయంగ నిట్లని చెలఁగె నిగ్గాండీవి, దక్క నిమ్మాడ్కి నొండొక్కరునకు
నశ్వంబు దనయిచ్ఛ నఖిలదేశములకు, నరుగంగ ధరణీశు లచట నచట
బలములతో వచ్చి బలసి తదీయరో,ధం బాచరింపఁ దృణంబు గాఁగఁ
గొని లీలమై గెల్చి కొనుచోట్ల నుగ్రత, వాటింప కగ్రజుపలుక యెట్టి
తే. దశల నైనను బాటించి తా నొకండ, ననుతలం పెప్పు నుల్లంబు నందు లేక
తనువు గప్పుసినఁ బెట్టి పుచ్చినవిధమున, [3]నరుగుదే వచ్చునే యిది యక్కజంబు.

1 బైన ప్రణయంబు తెఱం; బైన ప్రియంబు తెఱం. 2 నుదితుఁ డయ్యె నినుఁడు. 3 నరుగుదెంచు నిది యెదిగడు నక్కజంబు.

క. సగరాదులఁ జెప్ప వినమె, నగఁటిమియును బలము నిట్లమానుషభంగిన్
నెగడునె యింకను బుట్టరు, జగతిని గాండీవితోడ సరి వచ్చుమగల్. 161

క. మానుషము దైవమును సరి, నే నే నని కార్యసిద్ధి నెలయింపఁగ ని
త్యానందుఁ డయ్యెఁ ధర్మజుఁ, డీనిర్మలభాగ్యమహిమ యేరికిఁ గలదే. 162

క. విను మట్లు సెలంగఁగ ఘూ, ర్ణనమొందినయర్ణవం బనఁగఁ బొం గారెన్
జననికురుంబం బాపెం,పనఘా చూడ వినఁ బడయ మఖిలజగములన్. 163

వ. మఱియును. 164

సీ. నృపు లోహటింప జంత్రపుమీను నేసి చే,కొనియెఁ బాంచాలునికూఁతు నితఁడె
సురసేనతోఁ బురందరు గెల్చి భుజగర్వ, మే పార ఖాండవం బేర్చె నితఁడె
యెక్కటిబవరాన నీశాను మెప్పించి,పాశుపతాస్త్రంబుఁ బడసె నితఁడె
యొంటిమై భీష్మాదియోధుల కురుపతి,ధృతిఁ బాపి గోవులఁ దెచ్చె నితఁడె
తే. ప్రతినసేసి విషమసమరమునఁ బ్రొద్దు
గ్రుంక నీ కాఁగి సైంధవుఁ గూల్చె నితఁడె
యనుచు సందడి గాఁ గ్రమ్మియట్టు లెత్తి
చూచె జనలోక మాసవ్యసాచిఁ బ్రీతి. 165

క. ఆవాక్యము లెల్ల వినుచు, భావ మలర నర్జునుండు భాసుర మగున
మ్మా వగ్రేసరముగ య,జ్ఞావాసంబునకు వచ్చె నంచితలీలన్. 166

వ. అట్టియెడ ధర్మనందనుండును భీమాదులును గృష్ణుండును బలదేవప్రభృతులును ధృతరాష్ట్రుం బురస్కరించికొనుచు నప్పార్థు నెదుర్కొని రతండు వారల నెల్ల సముచితాచారసంప్రీతులం గావించి గాంధారిని గుంతినిం గాంచి యాఁతకాఁడు తీరంబు గనినచందంబు నొంది యందఱు నభినందించుచుం బొదివికొని యుండ నొక్కరమ్యప్రదేశంబున నుండె నాసమయంబున. 167

సీ. బభ్రువాహనుఁడు వైభవమొప్పఁ జిత్రాంగ
దయు నులూపియుఁ బ్రమదంబుతోడఁ
దోడ రా ధర్మపుత్రునిమందిరమునకు
నరుగుదెంచుటయు నక్కురువరేణ్యుఁ
డును దమ్ములును గృష్ణుఁడును బలభద్రాది
యాదవులును బ్రీతు లై తదీయ
సందర్శనము నర్హసత్కారచరితార్థ
ముగఁ జేసి రతఁడును దగినవిధుల
తే. నందఱకుఁ బ్రియ మొనరించి యాంబికేయు
నతనిభార్యను గని నమస్కృతు లొనర్చి

గొంతిఁ గాంచి యాయమయదుగులకు నెఱఁగి
[1]పలుదెఱఁగుదీవనలును గౌఁగిలియుఁ బడసి. 168

వ. ధర్మపుత్త్రుం గొలిచి కూర్చుండ నతని కతండును ననుజులును వేర్వేఱ సర్వ
రత్నరాజివిరాజితంబు లగుభూషణంబులును బరమాంబరంబులును నొసంగిరి
సీరపాణిశౌరిప్రభృతులు ప్రభూతాభరణంబులను భాసురవాసోవిశేషంబులను
నతని నర్చించి రయ్యవసరంబున. 169

సీ. చిత్రాంగదయు నాగపుత్త్రియుఁ దొలితొలి, గాంధారిఁ గని గొంతిఁ గాంచి రెలమి
దీవించి గాఢసంభావనఁ గౌఁగిటఁ, జేర్చి యద్దేవి రత్నార్చ్యు లెసఁగు
తొడవుల నర్చించె ద్రౌపదియును సుభ,ద్రయు వారుఁ ద మ్ముచితప్రకార
మునఁ గన్న నమ్మెయి వినుతపూజనముల, నతులసమ్మోదము నావహించి
ఆ. యోగ్యపీఠములను నునిచి తత్సల్లాప,సౌఖ్య మొంది రట్లు సకలవర్త
నముల నశ్వమేధసముపక్రమం బుదా,త్తాభిరామ మయ్యె నధిపముఖ్య. 170

వ. పదంపడి యర్హ్యదివసంబు సంప్రాప్తం బగుటయు సాత్యవతేయమునిపతి కురు
పతిపాలికిం జనుదెంచి నేడు యజనంబునకుం దొడంగుము యాజ్ఞికులు శుభ
ముహూర్తం బాసన్నం బయ్యె నను చున్నవారు నీముఖంబు మహనీయంబు నీవు
మహాధనవంతుండ వైతి దక్షిణలు ముమ్మడుంగులుగా నిడి మూఁడుమఖంబుల
ఫలంబు నొందు మశ్వమేధావభృథంబు పరమపావనంబు సమస్తదురితపరి
హారణనిపుణంబు నీకు భారతరణకృతజ్ఞాతివధంబు పాతకం బనుమెరమెరమనం
బునం గలిగియుండు నట్టివియెల్లను దీన [2]నిస్తుషంబు లగు సమస్తశుభంబులు
నావహిల్లునని యనుజ్ఞాపనంబు సేయుటయుఁ బ్రాజ్ఞప్రవరుం డైనయాభూవరుండు.

ధర్మరాజశ్వమేధయాగంబు సుప్రయోగంబుగాఁ జేయుట.

క. ప్రయతుం డై హయమేధ,క్రియాకలాపంబునకుఁ బ్రకీర్త్యముగాఁ జొ
చ్చి యుదాత్తభంగి జనమే,జయభూవర నడపె గాఢ సంప్రీతిమెయిన్. 172

క. క్రమయుక్తము యుక్తముఁగా, నమరగురుప్రతిము లైనయాజ్ఞికులు క్రియా
సముదయము నడఁపఁగా స్థపి,తము లేకపహుతము సొరక తత్క్రతు వొప్పెన్.

చ. అవహితు లై ప్రవర్గ్యము బుధాభినుతంబుగఁ జేసి ఋత్విజుల్
సవనము లుక్తమార్గము ప్రశంసకు నెక్క నయించి వేదవా
క్యవిహితవృత్తిమై నభినవాభ్యుదయం బొనరించి రర్థిమా
ధవుఁ గొనియాటలం దమకృతంబులకుఁ మెఱుఁ గెక్కయట్లుగన్. 174

వ. అట్టియెడ. 175

సీ. [3]వివిధభోజ్యపదార్థవిభవంబువలనను, సంతృప్తిఁ బొందక చనునరుండు
-ధనధాన్యవస్త్రసంతతిలబ్ధి దారిద్ర్య, మపనయింపక యేఁగునట్టివాఁడు
గోరి యెయ్యది యైన గారవ మెసఁగంగఁ, బడయక రిత్తవోయెడుమనుష్యుఁ

1 పలుదెఱఁగు దీవనయు. 2 నిశ్శేషం బగుసమస్త. ౩ సారాన్నముల మనోహారిపానములను.

డెద్దియేనియు దుఃఖ మొలసినఁ జనుదెంచి, యది నిస్తరింపక యరుగునతఁడు
తే. మందునకు వెదకినను లేఁ డంద మొంద,నరసి కుడువుఁడు కట్టుఁ డిచ్ఛానురూప
వస్తువులు గైకొనుఁడు దురవస్థ దెలిపి, పాపికొనుఁ డని భీముండు వలుకు చునికి.

ఉ. ఆయతులాధ్వరంబున వ్రతాభిరతత్వము లేనివాఁ డుపా
ధ్యాయుఁడు గానివాఁడు నిగమాంగకషట్కము లేనివాఁడు లేఁ
డేయెడఁ జూచినన్ సభ నరేశ్వర యట్టిసదస్యు లమ్మరు
న్నాయకుకొల్వుదివ్యమునినాథులు దక్కఁగఁ గల్గ రెచ్చటన్. 177

వ. అట్లుం గాక. 178

సీ. కనుఁగొనుకౌతుకంబునఁ గూడి చనుదెంచి, దివ్యమునీంద్రు లతిప్రియమున
నభినందనము సేయ నఖిలగంధర్వులు, నానందనము లగుగానములను
నప్సరఃస్త్రీలుఁ హృద్యము లైననృత్యవి,శేషంబులను నుల్లసిల్లు చుండ
సిద్ధవిప్రజనంబు సేసలు సల్లుచు, బహువిధాశీర్వాదపరతఁ బరఁగ

తే. [1]నాద్యు లై పేరు గలుగుపదార్వ రవని
వరులయాగంబులకు సరి వచ్చు మిగులఁ
గాని యిది వత్రపడ దనఁ గా వెలుంగు
ధర్మతనయునియశ్వమేధము నరేంద్ర. 179

వ. పసిఁడియిట్టికలం జతుశ్చిత్యంబు నష్టాదశకరాత్మకంబును గరుడాకృతియును గా
యజనం బొనర్చి మహనీయం బై యొప్పు చుండుయూపక్రియాసమయంబున
ఖాదిరంబు లాఱును బైల్వంబు లాఱును బాలాశంబు లాఱును దేవదారు
మయంబులు రెండును శ్లేష్మాతకతరుకల్పితం బొకండును గా నిరువదియొక్క
యూపంబులు దక్కను శోభనార్థంబుగా ననేకకాంచనయూపసంచయంబును
శాస్త్రోక్తప్రకారంబున యాజకులు నిలిపి వానియందు. 180

క. నలుగాలివానిఁ బక్షుల, జలచరముల విధియుతముగ సంయోజింపం
బొలిచెం బశువులు మున్నూ, ఱలఘుయశోమహిత యమ్మహాయజనమునన్. 181

క. వరయూపసుయోజిత మగు, తురంగముచుట్టుఁ బశుతతుల నిల్పిన సుం
దరభావము దక్షమఖ, స్ఫురణం బిట్టి దని చూపు పోలిక మెఱసెన్. 182

తే. ఆగమోక్తంబు దర్శనీయంబు నైన, యాసుతంత్రంబు నొనరించుయాజకోత్త
మావలికిఁ దా నలంకార మై పరాశ,రాత్మజునిశిష్యకోటి యొప్పారె నధిప. 183

— ధర్మరాజు వ్యాసునకు యజ్ఞదక్షిణగాఁ దనరాజ్యం బంతయు నిచ్చుట. —

వ. సర్వపశు [2]శ్రపణంబు లాచరించి ఋత్విగ్జనంబు లశ్వాలంభసమయంబున
యాజ్ఞసేని సన్నిహితం జేసి యశ్వంబునవయవంబులమాంసంబు లయ్యై దేవత
లకు నాహుతు లిడునప్పు డమ్మహాదేవి నిజహస్తంబునం జేయం దగియెడు

1. నాధ్యు లై. 2 విశసనంబు లాచరించి.

హుతంబులు సేయించిరి తదనంతరంబ యశ్వవపాహోమంబునం బరఁగు
గంధం బాఘ్రాణించి ధర్మనందనుండు దమ్ములుం దానును బరమానందంబునం
బొందె శేషించినయశ్వావయవంబు లర్హప్రకారంబున యాజకులు వేల్చి రిట్లు
సాత్యవతేయుండు యుధిష్ఠిరునశ్వమేధం బఖిలలోకహితంబుగా నిర్వహించి
యాతనిగుఱించి యుదాత్తనాదం బెసంగ నాశీర్వాదంబు సేసె సమస్తదేవ
మునులును దీవన లిచ్చి రప్పుడు కౌరవవంశపావనుం డగుభూవరుండు. 184

తే. అలఘుభక్తిసదస్యుల కెలమి యొసఁగి, మెసఁగఁ గోటివేల్ నిష్కము లిచ్చి తనదు
వసుధ యంతయు నొసఁగె దివ్యప్రబోధ, ఘనత నొప్పు వేదవ్యాసమునివరునకు.

క. విను ఋత్విగాధ్యుఁ డగున, మ్మునిపతి యట్లు కురువంశముఖ్యుఁ డొసఁగ మే
దిని సంప్రమోదమునఁ గై,కొని యి ట్లను నానరేంద్రకుంజరుతోడన్. 186

ఆ. జగతి ఋత్విగర్థముగ నిచ్చితేము ని, ప్రస్వభావకలనఁ బసిఁడిఁ గొనఁగఁ
గోరెదము కరంబు గారవంబున బ్రాహ్మ,ణాభిలషితదాయి వగుట మేలు. 187

వ. అని వెండియు. 188

క. ఇలకు వెలగా హిరణ్యం, బలఘుమతీ మాకు నొసఁగు మనుటయు ధరణీ
శులు వినఁగా నప్పౌరవ, కులపతి యావేదరక్షకున కి ట్లనియెన్. 189

ఆ. అశ్వమేధమునకు నార్యులు దక్షిణ, ధరణి యండ్రు గాన నరునిచేత
విజిత మైనధరణి ప్రజనితప్రీతిమై, ఋత్విగర్చనముగ నిచ్చినాఁడ. 190

వ. అని మఱియును. 191

చ. వనమున కేఁగి యందు సుఖవాసత నుంటఁ గలాఁటఁ గాక యే
ననఘవిచార బ్రహ్మధన మక్కట కొందునె యన్నఁ బ్రీతిమై
ననుజులు యాజ్ఞసేనియును నట్టిద యాపని యొందు సెప్ప కుం
డనుటఁగు హర్షబాష్పపులకాంకురముల్ ధరియించి రందఱున్. 192

వ. అప్పుడు. 193

తే. దివ్యవాణి గీర్తించెఁ గౌరవ్యనరుని
నఖిలజనములుఁ బ్రస్తుతిముఖరు లైరి
తానుఁ బొగడి వేదవ్యాసుఁ డానరేంద్ర
చంద్రునకు నిట్టు లను విప్రచయము వినఁగ. 194

క. ఏ మమ్మెద మనినఁ బృథివి, యోమనుజాధీశ కొనుట యొప్పదు తెరు విం
దేమియును నెగ్గు లేదీ, భూమిసురులకోర్కి దీర్చి పుచ్చుము ప్రీతిన్. 195

క. అని పలికినఁ గృష్ణుం డి,మ్మునినాయకుపనుపు సేయుము నరేశ్వర నీ
వని చెప్పిన నొడఁబడి తన, యనుజులతో నట్ల కాక యని యతఁ డర్థిన్. 196

తే. కోటికోటులు మాడలు గుప్పవోసి, ధరణివెల యని చెప్పి యప్పరమసంయ
మాధిపతికి సమర్పించె నతఁడు ఋత్వి, గావలికిఁ బంచిపెట్టె నయ్యతులధనము.

వ. మఱియును. 198

తే. అతులకనకమయము లైనయజ్ఞవాట, వేదికాయూపతోరణవివిధభాండ
దండశయ్యాసనాధుల ధరణినాథుఁ, డొసఁగె విప్రచయంబుల కుల్లమలర. 199

తే. అట్లు విప్రుల కిచ్చి యనంతరంబ
రాజులకు వైశ్యులకు శూద్రరాజి కన్య
జాతులకు మ్లేచ్ఛులకును బ్రభూతధనము
ద్రవిణ తండంబు లిచ్చె నాధరణివిభుఁడు. 200

క. ఇమ్మెయి సకలజనులు హేమమ్మునఁ బరితృప్తులై యమంద మ్మగుమో
దమ్మునఁ దేలుచు నిజవాసమ్ములకుం జని రజాతశత్రుఁ బొగడుచున్. 201

క. రెండవమరుత్తుఁడై య, ప్పాండవముఖ్యుండు సేయుపరమవితరణం
బొండొకయెడఁ గల్గునె యెన్నండును జూడ విన సజ్జనస్తుతచరితా. 202

క. తనయంశ మైనకనకము, విను కుంతీదేవి కిచ్చె వేదవ్యాసుం
డనఘా యది యంతయు న, వ్వినుతచరిత ధర్మకృతుల వినియోగించెన్. 203

తే. సకలబాంధవభూపతిసంయుతముగ, నానరేశ్వరుఁ డవభృథస్నానపూత
గాత్రుఁడై చిత్తగతసర్వకల్మషములఁ, బాచి నిర్జితస్వర్గత్వభాసి యయ్యె. 204

వ. అట్లొప్పి యప్పుడమిఱేఁడు పరాశరనందనుచరణారవిందంబులు దనవెడందనొసలు సోఁకఁ జాఁగి మ్రొక్కి యక్కులపతిం బెక్కుభంగులం బ్రస్తుతించి యామంత్రితుం జేసిన నామునిశ్రేష్ఠుండు శిష్యసంఘసహితంబుగా నంతర్ధానంబు సేసె నట్టియెడ. 205

ధర్మజుఁడు యజ్ఞంబునకు వచ్చిన రాజుల నెల్ల సత్కరించి పంపుట.

క. అనుజులు నకులనృపాలురుఁ, దనుఁ బరివేష్టింప నొప్పెఁ దారలలోనం
బెనుపొందు చంద్రుగతి న, మ్మనుజాధీశ్వరుఁడు గురుకుమారప్రవరా. 206

తే. క్రతువుఁ జూడ నేతెంచినరాజవరుల, కందఱకు మణిభూషణహస్తివాజి
వారకాంతాచయముల నవ్వసుమతీశుఁ, డొసఁగె ధనదునికైవడి నెసక మెసఁగ.

ఆ. బభ్రువాహనునకుఁ బరమవిశేషంబు, మెఱయ గారవించి మేలివస్తు
కోటు లొసఁగి ప్రీతిఁ గూరినమనముతో, నతని దత్పురమున కరుగఁ బనిచె. 208

క. చిత్రాంగదయు నులూపియు, వృత్రారితనూజపాల విభవమహిత లై
గోత్రావర నిలువఁగ న, ద్ధాత్రీశుఁడు సనియె సమ్మదం బెలరారన్. 209

తే. మున్న చనుదెంచి ప్రీతిమై నున్నయట్టి
దుశ్శలకుఁ బెంపు గలుగఁ దత్పుత్త్రపుత్త్రు
సింధుదేశంబునకు నభిషిక్తుఁ జేసె
దోహలమున నజాతశత్రుఁడు నరేంద్ర. 210

క. తమతమదేశంబుల భూ, రమణుల నెల్లను విభక్తరాజ్యులు గా నె
[1]య్యము నెఱయ నిలిపెఁ బాండు,క్ష్మారమణుపెద్దకొడుకు గౌరవముఖ్యా.

వ. ఇత్తెఱంగున నెల్లరాజులయుల్లంబులు ప్రమదంబునం బొందం జేసి వీడుకొలిపి కృష్ణునకు నత్యుత్తమవస్తువిస్తారమహోదారం బగునుపహారం బిచ్చి దేవోపచారంబుల నారాధించి కృతార్థత్వంబు నొంది యప్పార్థివోత్తముండు బలభద్రునకు భక్తియుక్తంబును వివిధరత్నవిరాజితంబును నగుపూజావిశేషంబునం బరమసంతోషం బావహించి సాత్యకిప్రభృతియాదవలోకంబున కతిలోకంబులగు నానావిధపదార్థంబు లొసంగి యయ్యందఱుం దనచేత నుచితప్రకారంబుల నామంత్రితులై ద్వారకానగరంబున కరుగం దాను మఱియు ననేకదేశాగతులైనజనంబుల నన్నపానంబులంగనకవస్త్రాదిదానంబుల ననురక్తులం గావించి మహారావంబుల దిశలు పిక్కటిల్లం జెలంగుమంగళతూర్యంబులు మొరయం బుణ్యపాఠకరవంబులు నానందనగానంబులు వినుచు మందిరంబునకుం జనుదెంచె నని చెప్పిన వైశంపాయనునకు జనమేజయుం డిట్లనియె. 212

ఆ. అనఘ మత్పితామహునియశ్వమేధయా,గంబుసమయమునఁ గరంబు విస్మ
యంబుఁ జేయఁ జాలునట్టిది యే మేని, గలిగె నేని వినఁగ వలతుఁ జెపుమ. 213

వ. అని యడిగిన యమ్మహీనాయకునకు వైశంపాయనుం డిట్లనియె. 214

క. అమ్మెయిఁ బ్రభూతధనలా,భమ్మున భూమిఁ గలయట్టిబ్రాహ్మణు లెల్లన్
సమ్మద మొందఁగ హయమే,ధ మ్ముజ్జ్వలభంగి నొప్పెఁ దత్సమయమునన్. 215

తే. అఖిలజనములు నచ్చెరువంద ధర్మ,నందనునిమానసమున నానంద మొలయ
నతనిపై మకరందధారాభిశోభి, కుసుమవర్షంబు పెల్లుగఁ గురిసె నధిప. 216

వ. అట్టియెడ. 217

సక్తుప్రస్థచరిత్రంబు నకులంబు బ్రాహ్మణులకుం జెప్పుట.

సీ. ఒక్కబిలంబుననుండి వెల్వడి యొక్క,నకులంబు విప్రజనంబునడుమ
నిలిచి సక్తుప్రస్థునలఘుధర్మంబు నే,మియుఁ బోల దీయశ్వమేధ మనిన
నవ్విప్రు లతివిస్మయం బంది యమ్ముంగిఁ,గనుఁగొని మంత్రవర్తనముఁ దంత్ర
గమనికయును వివిధములైనదానవి,ధులు బహుళత్యాగములును లోక

తే. సంస్తుతము లయ్యె భక్తియు శ్రద్ధయును బ్రి
యంబు వినయంబు సురమునిహర్షమావ
హిల్లఁ జేసె నీ వేమిట నిమ్మహాధ్వ
రంబుఁ గీఁటంటి చెప్పుమ ప్రస్ఫుటముగ. 218

వ. అనుటయు నన్నకులంబు వారల కిట్లనియె. 219

---

1 య్యమున నిలిపెఁ బాండుక్ష్మా, రమణునిపెద్దకొడుకు కురురాజప్రవరా.

సీ. వినుఁడు ధర్మక్షేత్ర మన రూఢ మైనకు
రుక్షేత్రమునయందు రోషకాము
విరహితుం డొకమహాద్విజుఁ డుంఛవృత్తిమై
నుండు భార్యయుఁ దనయుండు నతని
పత్నియు సహచరభావంబు నొంది వ
ర్తింతు రట్టులు తపశ్శ్రీ నెలుంగ
నున్నెడఁ[1]బులుపంట లన్నియు నత్యంత
వికలంబుగా ననావృష్టిదోష
తే. మావహిల్లిన నతని కాహార మొనరఁ
జేసికొనుట దుర్ఘట మయి చెల్లుచుండఁ
దారు నలువురుఁ జని తృణధాన్య మల్ప
మేఱికొని వత్తు రాఁకలి దీఱ కుండ. 220

వ. అట్టియెడ నొక్కనాఁ డయ్యందఱును రేపు దొడంగి పడమటిజామునకు వెదకి
తెచ్చినపూరికొలుచు ప్రస్థమాత్రంబు సక్తు వయ్యెం గర్తవ్యానుష్ఠానంబులు
నడపి యనంతరంబ యాకుంచెఁడుపేలపిండియుఁ జెఱు మానెండు (నలువురును
సమంబుగాఁ) బంచికొని యుపయోగించువారై యున్నసమయంబున. 221

యముఁడు సక్తుప్రస్థునికడ కతిథి యై వచ్చుట.

తే. అతిథి యొక్కఁ ధరామరుం డరుగుదెంచెఁ
గని ప్రియంబున వా రెదుర్కొని సభక్తి
కముగఁ బర్ణశాలాభ్యంతరమున కతనిఁ
దోడికొనిపోయి యాసనస్థుఁడు గఁ జేసి. 222

చ. అడుగులు గడ్గి ప్రీతి యెసలారఁగఁ దద్దయు నెమ్మిఁ బల్క ర
ప్పుడు మది పల్లవింప మునిపుంగవుఁడాతని కాత్మభాగ మె
క్కుడగువినీతిఁ జూపి బుధకుంజర నిర్గరితార్జనంబునం
బడసినయట్టిసక్తువు గృపారతి నాఁకలి దీనఁ దీర్పవే. 223

వ. అని సమర్పణంబు సేసిన నమ్మహీసురోత్తముం డాసక్తు వుపయోగించె దాన
నతండు తృప్తిం బొంద కునికి యమ్ముని గనుంగొన యేమిట నితండు తృప్తుం
డగు నెట్లు సేయుదు నొకో యనువిచారంబు వొడమి డోలాయమానమానసుం
డయ్యెం దదీయభార్య దదింగితం బూహించి యతనితోడ. 224

క. నాపాలిసక్తు విచ్చెద, నీపురుషునిఁ దృప్తుఁ జేయు మీ వనిన నతం
డాపొలఁతిపప్పియును సం,దీపితజఠరాగ్ని యైన తెఱఁగును గనుచున్. 225

వ. ఇ ట్లనియె. 226

1 బలుపంట.

క. మృగములుఁ బక్షులు లోనుగఁ, దగు నాహారములు దెచ్చి తమప్రియులకు నిం
పుగ నిచ్చు నాకుఁ గొనఁగాఁ, దగునె భవద్భోజ్యమైన ద్రవ్యము సాధ్వీ. 227

క. స్త్రీ సంతోషించు తెఱఁగుం, గాసపడని మనసు గలుగు నట్టియధముఁ డి
చ్చో సడిఁ గనుఁ జని యచ్చోఁ, గాసింబడు యమునిభటులు గాఱియవెట్టన్. 228

వ. అనిన విని యవ్వనిత యతనివదనంబునం జూడ్కి నిలిపి. 229

తే. పతియ చుట్టంబుఁ బక్కంబు పతియ చెలియుఁ
బతియ తల్లియుఁ దండ్రియుఁ బతియ గురువుఁ
బతియ దైవంబుఁ గావున సతిని పని యె
నర్చుటయ చూవె ధర్మంబు నాతి కరయ. 230

వ. అట్లుంగాక. 231

క. మానితగుణ నీవాఁకలి, తో నుండఁగ నేటిపాలు దోషం బది యి
ట్లే నాహారము గొందునె, యీనిర్మలమతికి దీని నిమ్ముచితవిధిన్. 232

చ. అని తనసక్తు విచ్చినఁ బ్రియమ్మున నమ్మునియమ్మహాద్విజుం
గనుఁగొని డప్పివోదిదియుఁ గైకొనుమన్న నతండు ప్రీతి నె
క్కొన భుజియించి వెండియును గూరఁడ తృప్తిఁ దదంతరంగముం
[1]గనుఁగొని యత్తపస్విపతి గ్రమ్మఱ నెమ్మదిఁ జింత నొందినన్. 233

వ. తదీయతనయుండు దద్దశావిశేషం బెఱింగి. 234

సీ. తనపాలిసక్తువుఁ దండ్రికిఁ జూపి తాఁ, యతిథిఁ దృప్తునిఁ జేయు మనఘ దీనఁ
దనయుండు దండ్రిచిత్తమున నెక్కొనినకృత్యం బాచరించుట యర్హధర్మ
మన విని యమ్మహాముని యెంతప్రాయంబు, ననినను విను జనకునకు సుతుఁడు
బాలుండ యాఁకలి బాలుర కగ్గల, మట్లు గావున నిది యనుచితంబు

తే. నావుడును దాన పుత్త్రు[2]ఁ డనంగ విందు
నన్నుఁ గాచుట యరయంగ నిన్నుఁ గాచి
కొనుట యిప్పిండి యిమ్మహాత్మునకు నిచ్చి
కావవే నన్నుఁ గారుణ్యభావితాత్మ. 235

వ. అనినం గొడుకుమాటలకు నమ్మహితాత్ముండు ప్రీతాత్ముండై యాసక్తు వాయతిథి
కిచ్చినం బుచ్చికొని యతం డుపయోగించె దానను నాఁకలి వోనితెఱంగు దోఁ
చిన నయ్యుంచితవ్రతునిడెందంబు గుందు నొందినఁ గోడలు తదాకారప్రకా
రంబు గని తనయంశం బైనపిండి మామముందటికిం దెచ్చి. 236

సీ. ఇదియును నతిథికి నిండన్న నక్కట, యాఁకట దలరి నీయంగకములు
శిథిలంబులైనవి నేడ్పడి యున్నది, చిత్తంబు దీసిఁ బుచ్చికొని నిన్ను
దప్పితో నుండంగ నెప్పాటఁ జూడఁ గ,లాఁడ నే ననుడు నాలలన మీఁరు
మద్గురుగురులరు మహితశుశ్రూషకుఁ, గాదె ప్రాణములు నంగములుఁ గలిమి

1 గనిశొని. 2 మీఁచేర.

తే. విహిత [2]మిటు సేత నా కనువృత్తిశీలఁ
గాఁగఁ జేయుండు నున్న మీకరుణ యలర
ననిన సంయమివరుఁ డియ్యకొని యతనికి
నచ్చెలువపాలిసక్తువు నర్థి నిచ్చె. 237

ఉ. ఇచ్చినఁ బ్రీతిఁ బుచ్చికొని యిం పెసలార భుజించి తృప్తిమై
నచ్చుపడంగ మెచ్చున ముఖాంబురుహం బలరంగ నిట్లనుం
బొచ్చెము లేక యయ్యతిథి భూరిగుణోత్తర నిన్నుఁ జూడఁగా
వచ్చితి నేను ధర్ముఁడ భవద్వ్రతశీలతఁ జూచి మెచ్చితిన్. 238

క. భక్తియు వినయము శ్రద్ధా,యుక్తియునుం దాల్మితోడియొప్పును గరుణా
సక్తియు నతిథులయెడ నను, రక్తియు నీయంద సుస్థిరత్వముఁ బొందెన్. 239

క. నీదానంబున విస్మితు, లై దైవతయక్షసిద్ధు లభివర్ణన మ
త్యాదరమునఁ జేసెద రిదె, రోదసి సమ్మర్గముగ నరుగుదెంచి తగన్. 240

క. అని చూపి పల్కునవసర,మునఁ బర్జన్యుండు గురిసెఁ బుష్పాసారం
బనవద్యహృద్యనాదం,బున మ్రోసెను దేవదుందుభులు గగనమునన్. 241

వ. అప్పు డయ్యతిథి వెండియు. 242

యముఁడు సక్తుప్రస్థుని బ్రహ్మలోకంబునకుఁ బో నియోగించుట.

క. నినుఁ జూచువేడ్క నేడ్వురు, మునులమనంబుల సమగ్రముగఁ గదిరెడు స
జ్జనకీర్తనీయ దివికిం, జనుదెమ్ము ప్రియాసుతస్నుషాసహితముగన్. 243

తే. క్షుధ హరించుఁ బ్రజ్ఞాపరిశోభనతలఁ, దృష్ణ గుందించుఁ గృప నీవు దెలిసి వాని
ననఘ నిర్జించి తాలు బిడ్డనక యతిథి, పూజనం బిట్లు నడపినపుణ్యమునకు.

క. తగుప్రియమున సకుటుంబం,బుగఁ దనసభ [1]కీవు రాక బుద్ధిం గని బ్ర
హ్మ గదుర వేడ్క విమానం,బు గుసువ్రతశీల శీఘ్రమునఁ బుత్తెంచున్. 245

చ. వినుము ప్రభూతదానములు విశ్రుతయజ్ఞములున్ సధర్మతా
వినుతికి నెక్కఁ జాలవు వివేకనిధీ పరిశుద్ధిశోభితా
ర్జనమునఁ దెచ్చికొన్నది వరం బగుఁ బాత్రము నర్హకాలముం
గని లఘువస్తు వేని నొసఁగం గను టుజ్జ్వలధర్మ మారయన్. 246

క. అని పలుకుచు దివ్యం బగు,తనయాకారంబు సూపె ధర్ముండు గన
త్కనకమణిమయవిమానము, వినువీధిం దోఁచె మునులు విస్మయ మందన్.

వ. అప్పుడు సక్తుప్రస్థుండు పరమప్రీతిం దానును దనవారును ధర్మదేవతకు దండ
ప్రణామంబు సేసి నిలిచిన. 248

తే. ధర్మదేవత యతనితో ధర్మనిరత
కంటె బ్రహ్మ పుత్తెంచినఘనవిమాన

1 కిప్పుడు రాక.

మనఁగ నది భూమి కవతరించినఁ బ్రమోద
మెసఁగ నాధర్ముఁ డాతని కిట్టు లనియె. 249

క. వేడుక నాలుం గొడుకును, గోడలు నీవును బ్రభూతగుణ యొక్కుము సం
క్రీడమయి నివ్విమానము, నీడితగతి బ్రహ్మసభకు నేఁగఁగ వలయున్. 250

క. అనవుడు సక్తుప్రస్థుఁడు, దనవారును దాను నెక్కి ధర్మం డనుపం
జనియె నది యంతయును నేఁ, గనుఁగొనుచు బిలంబు వెడలఁగా నామేనన్.

సక్తుప్రస్థుఁడు సకుటుంబముగా బ్రహ్మలోకంబునకుఁ బోవుట.

వ. ఆసక్తువు గంధంబును నతిథిపాద్యజలక్లేదంబునుం బొరసి సక్తుప్రస్థకృతం బైన పరమధర్మంబుమహిమం జేసి మదీయమస్తకంబును నొక్కపార్శ్వంబునుం గనక మయంబు లయ్యె నాఁడు దొడంగి యేను దానవిధిస్థలంబులకును బుణ్యా శ్రమభూములకును వివిధాధ్వరప్రదేశంబులకుం జను చుండుదుఁ దక్కటి ప్రక్కపసిండి యగు ననుతలంపున నెన్నిచోట్లకుఁ బోయిననుం గా కుండు లో కోత్తరచరితుం డజాతశత్రుం డశ్వమేధంబు సేయుచున్నవాఁ డయ్యెడ నాకోర్కి సిద్ధించు నని పెద్దయునాసతో నరుగు దెంచితి నించుకవిశేషంబునుం గాన వినుం డది కారణంబుగా నయ్యుంఛవృత్తివిప్రునిధర్మంబు నీయజ్ఞంబు వోల దంటి నని పలికి యన్నకులంబు దా నెక్కడఁ బోవుటయు నెఱుంగ కుండం బోయెఁ బాండుకులపవిత్ర యమ్ముఖంబునం గలిగినయాశ్చర్యంబు తెఱం గెఱిం గించితి ననిన విని జనమేజయుండు. 252

సీ. జన్నంబునందు రాజన్యులుఁ దపమున, మునిజనంబులు శాంతి ననఘ విప్రు
లాసక్తు లగుదు రట్లగుటఁ గాదే పల్వు, రవనీశ్వరులు దొల్లి యాగకృతుల
నతులకీర్తులను సద్గతులను బడసిరి, ధర్మనందనుఁ డత్యుదాత్తభంగిఁ
దొంటిభూనాథులకంటె సత్యమునను, శౌచమునను భక్తి శ్రద్ధ [1]నీగి

తే. నతిశయిల్లె వేదవ్యాసుఁ డాది గాఁగఁ,గలుగునార్యజనులచిత్తములకు నెక్క
రమరవల్లభుచంద మందముగఁ జేసె, నశ్వమేధంబు మెచ్చుల కాకరముగ. 253

వ. అట్టిపరమధర్మం బానకులంబుచేత గర్హితం బగుటకుం గారణం బేమి యని యడిగిన వైశంపాయనుండు ధర్మపుత్త్రునధ్వరంబు నీచెప్పిన యట్టిద యైనను నొక్కటి సెప్పెద నవహితుండ వగు మన్నకులంబు హింసాత్మకం బైనపశు యజ్ఞంబుకంటె [2]నహింసామహితం బైనతపోమయయజ్ఞం బధికం బని చెప్పిన యది యయ్యె రిత్త చెప్పుట గాక తనశిరంబును శరీరార్ధంబును సువర్ణమయంబు లైనకతంబునుం బలికెం గాన దానివచనంబులు ద్రోహపువడ వేతద్విషయం బైనది యొక్కయితిహాసంబు గల దది యాకర్ణింపు మని యమ్మనుజనాథున కి ట్లనియె. 254

---

1 గలిగి, యతిశ, 2 నహింసనభినుతం బైన.

సీ. అమరాధిపతి దొల్లి యాగంబు సేయంగఁ, దొడఁగ మహామునిస్తోమములును
సురసంఘములుఁ గూడి కురుముఖ్య ఋత్విగ్గ,ణముల నేర్పఱిచి సొం పమర వేదిఁ
గల్పించి తగ నగ్నికార్యంబు నడపంగ, నర్థులు పశునిచయంబుఁ దేర
నమ్మునుల్ గనుఁగొని యధికదయార్ద్రంబు, లగుచిత్తములతోడ నమ్మహేంద్రు

ఆ. నాననంబు సూచి యక్కట హింస ధ,ర్మంబు గాదు కృతయుగంబు సొచ్చె
ననఘ వత్సరత్రయము [1]ప్రాఁతగిలినబీ,జంబు లిపుడు యజనసాధనములు. 255

క. వేదోదితప్రకారం, బాదర మెసఁగంగ నడపు మది యుత్తమధ
ర్మోదయము సేయు నీకు ద, యాదృష్టిం జూడు పశుగణార్తి మహాత్మా. 256

ఆ. అనిన వారిమాట లాదరింపక యుండె, వాసవుండు దాన వాదు పుట్టె
నమ్మునీశ్వరులకు నతనికి సురసంఘ, మతనిఁ గూడ వాద మతిశయిల్లె. 257

వ. అట్టియెడం గర్మకాండవిదుం డగునుపరిచరవసువు సన్నిహితుం డగుటయు నయ్యిరుదెఱంగులవారును నారాజన్యుని సాక్షిఁగాఁ గోరిన నతండు దేవతాపక్షపాతంబునఁ బశువిశసనంబు కర్తవ్యం బని పలికి యధఃపాతంబు ప్రాపించెం గావున హింసారహితం బయినయజనంబు పూజనీయం బగుటకు సంశయింప వలవ దట్లుం గాక. 258

ఉంఛవృత్తి యైనయుర్వీసురోత్తముం, డట్లు ప్రాణరక్షకై ఘటించి
స్వజనములును దాను భుజియింపనుండి యా,సక్తు నతిథి కిచ్చెఁ జనదె పొగడ.

వ. అనిన విని జనమేజయుం డది యట్టిద మునీంద్రా నీవచనంబుల కొడంబడితి ధర్మమార్గగతిం బైనద్రవ్యం బింత భవ్యంబు గదే యవ్వస్తువు దానంబునకుం బ్రధానం బగుట యుంకనుం బ్రస్ఫుటంబుగాఁ బ్రకీర్తింపు మనవుడు నాసంయమి యవ్వాసనపాత్రపాత్తు నాలోకించి యి ట్లనియె. 260

అగస్త్యమహాముని ద్వాదశవార్షికయజ్ఞప్రభావము.

సీ. ఇవ్విషయంబున నెందుఁ బ్రసిద్ధతం, బరఁగెడునట్టిది ధరణినాథ
వినుతేతిహాసంబు వినుము చెప్పెద నగ,స్త్యుం డొండు పండ్రెండేండ్లు సువ్రతాభి
రతిఁ జేయుమహితాధ్వరమునకు దివ్యాను,భావంబు గలయట్టిపరమమునులు
వేడ్క ఋత్విజు లయి వెలయ నిజప్రౌఢి, నఖిలతంత్రంబులు నాచరింప

తే. నాసమయమున వర్షింపఁ డయ్యె నింద్రుఁ
డోషధులు వికలత్వంబు నొందెఁ దానిఁ
జూచి యత్తపోధను లగస్త్యునకు నన్న
దానవిధు లెట్లు సెల్లునో తగువిధమున. 261

1 ప్రాఁతలయిన బీ,జఁబు.

వ. ఇతండు ద్వాదశవార్షికం బైనదీక్షావిశేషంబు నొందినవాఁడు ధర్మమార్గాగతం
బయినద్రవ్యంబు దక్క నొండు వినియోగింపండు వానయుం గురియ దని
మెచ్చిరి తమలోఁ [1]బలుకుపలుకులు ప్రతాపదీపితుం డగుకుంభసంభవుం
డాలించి వారలతో ని ట్లనియె. 262

ఉ. న్యాయము గల్గి యధ్వరమునందు విఘాతము పుట్టకుండఁ దాఁ
దోయదకోటిఁ బన్చి హరి దుష్టిగ వృష్టి యొనర్పకున్న నే
[2]నాయమరేంద్రతం గొని మహాద్భుతవృత్తి జగంబుఁ బ్రోచెదన్
మీ యెడఁ జింత దక్కుఁడు సమిద్ధతపఃపరులార నా డెసన్. 263

క. కాదేనిఁ ద్రిజగముల బహుళోదారద్రవ్యకోటు లున్నయునికి మీ
పాదములపరిసరమునకుఁ, దే దొరకొను నశ్రమమునఁ దెచ్చెద వానిన్. 264

తే. అంత సేయంగ వలయునే యన్న ననఘు
లార యుత్తరకురుభూము లారఁ బండి
యున్నయవి యాగకాలోచితాన్నమునకు
వలయుధాన్యముల్ దలఁపున వచ్చు నిందు. 265

వ. అని పలికి వెండియు. 266

క. ఆజాలి యేల నిర్మల,బీజహవిస్తంత్ర మేను బ్రీతి నొనర్పం
గా జగతి వఱపునం జెడు, నే జన్మము విఘ్నపడునె యేటికి వగవన్. 267

సీ. అన విని నీవు ధర్మాగతిసంసిద్ధ,వస్తుదాయివి నిరవద్యతపము
వ్యయముగా నీ కేల వాసవుపైకిన్క, నఖిలజగద్ధన మాహరించి
కొన నేల యుత్తరకురుభూములందలిధాన్యంబు లేల సన్మాన్యబీజ
హుతములందు ఫలేచ్ఛ యోజింప నేల మాకై యిన్నిదెఱఁగులయందుఁ బాతె

తే. నీదుచిత్తంబు దీని వినిశ్చయముగఁ
జేసి సుఖి వగు మేము మాచేసినట్టి
సుకృతములఁ దెచ్చికొందుము సులభములుగ
వలయునాహారములు లోకవందనీయ. 268

మ. అని సల్లాపము సేయుచుండఁగ ననేకాంభోదజాలంబులం
బనిచెం బెల్లుగ వర్షముల్ గురియఁగాఁ బర్జన్యుఁ డాప్రొద్ద తా
నును నాచార్యుఁ బురస్కరించికొని నన్నుం గావవే యంచు న
మ్మునిశార్దూలునిఁ గాన వచ్చె వినయంబున్ భక్తియుం దోఁపఁగన్. 269

ఉ. వచ్చిన గారవించి యనవద్యపుటర్చన లిచ్చి సంయము
- ల్మెచ్చఁగ శాంతసద్వచనలీలఁ బ్రమోద మొనర్చి యాతనిం
బుచ్చె సురేజ్యయుక్తముగఁ బోఁడిగఁ గ్రమ్మఱ వేల్పువీటి కా

---

1 బలుకుపలుకులకుఁ బ్రతా...సంభవుండు తోషించి. 2 నాయమరేంద్రరీతిని,

సచ్చరితుండు లోకమును సంతస మందె వెలింగె జన్మమున్. 270

తే. క్రతుసమాప్తిసమయమున నతఁడు వినయ
భరితుఁ డై యోగ్యభంగి నప్పరమమునుల
కర్చ లిచ్చి యామంత్రణ మాచరింప
వారుఁ బ్రీతి నేఁగిరి నిజావాసములకు. 271

జమదగ్నిమహాముని పితృదేవతలశాపంబున నకులం బై పుట్టినకథ.

వ. ఇవ్విధంబున హింసారహితంబుగా మహితయాగంబు సుప్రయోగంబు సేసి యగస్త్యుండు పరమప్రశస్తి నుజ్జ్వలుఁ డయి వెలింగెం గావున ధర్మమార్గాగత ద్రవ్యకృతం బై తపోమయం బగుయజ్ఞంబు ప్రాజ్ఞజనమనోజ్ఞం బై వెలయు నని చెప్పిన విని జనమేజయుం డిట్లనియె. 272

తే. అనఘ నకులరూపంబున నట్లు దోఁచి
బ్రాహ్మణులతోడ మానవభాషణముల
నెవ్వఁ డేనియు నొక్కయహీనబోధ
ఘనుఁడు సల్లాప మొనరించె నని తలంచి. 273

తే. అతఁ డెవ్వఁడో యని నిన్ను నడుగఁ జూచి
వెండియును బ్రస్తుతోక్తుల విందు నను
నంబుతో నూర కుండితి నాకు నతనిఁ
జెప్పఁ దగు నేని బోధనశీల చెపుము. 274

క. అనుటయు వైశంపాయనుఁ, డనూనపుణ్యప్రదీప్తుఁ డగునీ కెందుఁ
విన దగనియదియుఁ గల దే, వినిపించెద ముంగివిధము విను తెలియంగన్.

సీ. జమదగ్ని పితృకార్యసంకల్పు మత్యంత, నియతాత్ముఁ డై చేసె నిష్ఠ యొప్పఁ
జారునూతనకలశంబున హోమధే, నువుఁ దాన పిదికి గారవముతోడ
ని మ్మైనయెడఁ బదిలమ్ముగా డించిన, నత్తనిచిత్తము తెఱం గరయుబుద్ధి
సాకారవృత్తిఁ గ్రోధాధిదైవము వచ్చి, ప్రామాదికం బనుభంగి దోఁపఁ

ఆ. గుండతోడిపాలు గూల్చినఁ గినియక, యూర కుండె నాసముజ్జ్వలాత్ముఁ
డప్పు డాత్మ మెచ్చి యద్దైవ మతనికి, నిట్టు లనియెఁ గురుమహీశవర్య. 276

క. భృగువులు క్రోధను లనఁగా, జగతిఁ బరఁగు వాద మది [1]మృషాపరికలితం
బగుట దెలిసె నోడితి నీ, కగణిత మగునీతపమున కలికెద ననఘా. 277

వ. అని వెండియు. 278

క. నా దెసఁ బ్రసన్నుఁడవు గ, మ్మాదరమునఁ జూడు సైఁపు మపరాధము వి
ద్యాదయిత యనిన నమ్ముని, యాదైవముఁ జూచి శాంతి యలవడ నెమ్మిన్. 279

వ. నాయెడ నిప్పుడు. 280

---

1 మృషాపరికల్పంబగుట.

క. నీ వేమితప్పు సేసితి, క్రోధము శంకాభయంబు దొలఁగఁగ సంక
ల్పావిలతకు నలుగుట పితృ,దేవతలకుఁ గలుగుఁ బొమ్ము దిగ్గన ననుడున్. 281

వ. భీతి నాభూతం బంతర్ధానంబు సేసెం దదనంతరంబ యాజమదగ్నిం బితృదేవతలు గోపించి పొడసూపి యతనితో నీవు శ్రాద్ధంబునకు సంకల్పించి యుండి తద్ద్వ కల్యంబు వుట్టిన నూర కుండి తని పలికి ముంగి పయి వుట్టు మని శపించిన నతండు వారలకు దండప్రణామంబు సేసి తపస్వికి నలుగం దగ దని యపరాధంబు గనియునుం గ్రోధాధిదైవంబునకు నలుగ నైతి. 282

ఆ. తప్పు సైఁచి నన్ను దయఁ జూచి శాపమో,క్షము ననుగ్రహింపుఁ డమితతేజు
లార యని వినీతిలంపటుం డగుచుఁ బ్రా,ర్థించుటయును వారు దెలివి నొంది.

వ. విదగ్ధవిప్రసమూహం బొడంబడునట్టియుచితవాక్యంబుల నీ వెన్నఁడేని మహాధర్మంబు గీ డని యాడితి నాఁడు నీకు శాపమోక్షం బగు నని నిర్దేశించి రన్నకులంబును సక్తుప్రస్థునికతంబునం దగినమాటల నా తెఱంగున సదస్యులతో ధర్మనందనునశ్వమేధంబు నధిక్షేపించి విగతశాపత్వానందంబు నొంది యంతర్హితం బయ్యె నని యిట్లు జనమేజయునకు వైశంపాయనుండు పాండవాగ్రజునశ్వమేధంబువిధంబు విస్తారప్రస్తవనీయంబుగా వివరించుటయు. 284

శా. భక్తిస్మేరమునీంద్రచిత్తకమలప్రస్ఫీతసౌరభ్యసం
యుక్తా రూఢతరప్రకాశతనురూపోల్లాస రాగాదిని
ర్ముక్తైకాంతిజనైకతారసిక చిన్ముద్రాసదోన్నిద్ర ధీ
శక్తిస్వైరవిహారదూర లలితా సద్భావనోన్మీలితా. 285

క. అజరామరపదకరపద, భజనా సంసారజలధిపారీణస్తో
తృజనా స్వమూర్తివైదిక, యజనా పాశ్చాత్యనాడికార్ద్రివ్యజనా. 286

మాలిని. త్రియుగకమలవీథీదీప్తసంచారలీలా
నియమితపవనాత్మాగ్నిప్రభాస్నిగ్ధసంగా
స్మయవికచమహాబ్జస్వైరమాధ్వీకధారో
దయమయ మధురాత్మా దర్శితానందవర్త్మా. 287

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబునయశ్వమేధపర్వంబునందు సర్వంబును చతుర్థాశ్వాసము. 288

అశ్వమేధపర్వము సమాప్తము.

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆశ్రమవాసపర్వము, ప్రథమాశ్వాసము.

శ్రీ

సాదనపదపద్మో
పాసనవిద్యాశమైకపరతానిత్యా
భ్యాసజనహృద్య వేద
వ్యాసవచోవిభవవేద్య హరిహరనాథా. 1

యుధిష్ఠిరాదులును గాంధారీధృతరాష్ట్రులను నొండొరులయెడలనడచికొనినప్రవర్తనము.

వ. దేవా జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె నట్లు పితృపితామహాక్రమప్రాప్తం బయినసామ్రాజ్యంబు జగత్పూజ్యప్రకారంబునం గైకొని మహాధ్వర ప్రముఖధర్మకార్యధుర్యులును సముపాసితార్యులును దయావిధేయులు నగు పాండవేయులు ధృతరాష్ట్రువలన నెవ్విధంబువారై నడచిరి హతపుత్రమిత్రామాత్యుండును గతైశ్వర్యుండు నగునారాజును యశోమహిత యగుగాంధారియు నెట్టిభంగి వర్తించి రత్తెఱంగు నా కెఱింగింపుము. 2

సీ. అనవుడు నమ్ముని యమ్మహీపతికి ని, ట్లనుఁ బాండునందను లాంబికేయు
నెడ భక్తివినయంబు లెసఁగఁగ వర్తింతు, రతనియోగక్షేమ మరసి యెపుడుఁ
దత్సమీపంబునఁ దగ నిల్చి తమకు నె, య్యది యైన నెఱిఁగించు నట్లు గాఁగఁ
నుందురు విదురయుయుత్సుసంజయులు దా, రును నిత్యమును వచ్చి వినతిఁ జేసి

తే. కొలిచి కూర్చుండి యానృపు నలఘుకార్య
విధము లేర్పడ నడిగి యవ్విభునిచెప్పి
నట్ల చేయుదు రతఁడును నాదరంబు
గాఢవత్సలత్వంబును గలిగి యుండు. 3

ఉ. కౌరవనాథ కుంతియును గౌరవ మొప్పఁగ వచ్చి కొల్చు గాం
ధారి నతిప్రయత్నమున ద్రౌపది తాను సుభద్రయుక్త ముదం

బొరఁగ నిత్యముం [1]గొలుచు నక్కురువంశమహోత్తరఁగ మహో
దారము లైనవస్తువు లుదాత్తత నిత్తురు వార లందఱున్. 4

క. చిత్రాంగదయు నులూపియు, ధాత్రీశ్వర వత్తు రెపుడు ద్రౌపదితోడన్
గాత్రములు భూరివినయా,మత్రములుగ సుబలసుతఁ బ్రమదమునఁ గొలువన్.

ఆ. ఆతల్లికిఁ దండ్రికి సం,ప్రీతి యలరఁ గుడువఁ గట్టఁ బెట్ట నుదాత్త
స్ఫీతంబు లైనవస్తు,వ్రాతంబుల నిచ్చు ధర్మరా జనుదినమున్. 6

తే. గుళ్లుఁ జెఱువులుఁ గట్టించుఁ గోరి యాళ్లు
లగ్రహారముల్ గావించు నాంబికేయుఁ
డధిప ధర్మతనూజుఁ డత్యంతహర్ష
చిత్తవృత్తియై యనుమతి సేయు చుండ. 7

క. జనవర ధర్మజుఁ గొలువం, జనుదెంచినయట్టివివిధజనపతు లెల్లన్
మును ధృతరాష్ట్రునిఁ గొలుతురు, విను మాకొడుకుమది పల్లవించును దానన్. 8

క. సూనులు లేమిం గలిగెడు, దీనత్వము దోఁప కుండఁ దేజస్సౌఖ్యా
నూనులుగఁ జేయు ధర్మజుఁ, డానరపతి నతనిదేవి నతులితభక్తిన్. 9

సీ. వంశవృద్ధులు పుత్త్రవర్గవియుక్తులై, యున్నవా రేమిట నుమ్మలింతు
రో యనుపుయిలోట నాయుధిష్ఠిరుఁడు త,మ్ములకును దగునమాత్యులకు నిష్ట
భృత్యులకును మీరు ప్రీతియు భక్తియు, నాంబికేయునిదెస నతిశయిల్ల
నారాజుపంచినయట్ల చేసి చరింపుఁ, డతని నారాధించు టస్మదీయ
ఆ. చిత్తమునకుఁ బ్రియము సేయుట యతనికి, మనసు గానియట్టిపని యొనర్చు
టగ్గలంపుదుఃఖ మావహించుట యని, యనుదినంబుఁ జెప్పు మనుజనాథ.

క. విను మెల్లవారు నతనివ,చనములు మది నూఁది యట్ల చరియింప మరు
త్తనయుండును నమ్మెయివ,ర్తనము నడపు చుండు మనసు దద్దయు నెరియన్.

క. ద్యూతంబున దుర్యోధను,చేతం దమపడినపాటు చిత్తంబున క
త్యాతురతఁ జేయు చుండుట, నాతఁడు ధృతరాష్ట్రుఁ జూచి యలుగుమనమునన్.

తే. శ్రాద్ధదివసంబులందుఁ బుత్త్రవ్రజమున
కాంబికేయుండు గోకనకాదిదాన
కీర్త్యముగఁ బారలౌకికక్రియలు సేయు
నట్లుగా సంఘటించు ధర్మాత్మజుండు. 13

సీ. అతులభోగంబును నంచితత్యాగంబుఁ, దొల్లింటియట్టుల చెల్లఁ జేయు
ధృతరాష్ట్రునకు ధర్మసుతుఁడు గాంధారికిఁ, బూర్వప్రకారసంపూజ్యదాన
నిరతిఁ జెల్లించు నక్కురువృద్ధుఁ డిమ్మెయిఁ, బాండుపుత్త్రులు దన్నుఁ బరమభక్తి
శిష్యవర్తనమున సేవింపఁ దానును, గురునట్ల వాత్సల్యపరత నెపుడు

---

1 గొలుతు రక్కురువంశమహోత్తరఁగ.

తే. వారలకు శ్రీయు నాయువు వైరిజయము
మానసమున నాశాసించు మానవేంద్ర
యతనిలోఁటివర్తనముఁ దత్సుతునికీడు
నాత్మఁ దలఁపఁ డెన్నండు ధర్మాత్మజుండు. 14

క. విను మతని తెఱఁగెఱిఁగి పరిజనములతో నాంబికేయుచరితము దుర్యో
ధనుకొఱగామియు నెవ్వరును వాక్రువ్వంగ వెఱతురు కురుప్రవరా. 15

సీ. రాజ్యాధిపత్యసంపూజ్యత్వమున ధృతరాష్ట్రపాండుసుతాంతరంబు గాన
రాకళులు జానపదోత్కరమునఁ బౌరవర్గంబునందును వసుమతీశ
యమ్మెయి నగపెడునప్పాండవాగ్రజువలన నిజాత్మజువలనికంటె
నక్కురురాజు ప్రియం బందు నట్లున్న, యక్కాలమునఁ బవనాత్మజుండు

తే. సన్నిహితుఁ డైనయప్పు డజ్జనవిభుండు
దనతనూజులఁ దలఁచి సంతాప మందు
నతనిఁ గనుఁగొని [1]యబ్భీముఁ డతనిసుతులు
దమ్ముఁ బఱచినపాటులు దలఁచి యలుఁగు. 16

తే. హృదయముల నొండొరులడెస నిట్టివార
లయ్యు నతఁడు నతండు నన్యోన్యభాష
ణములయప్పుడు మృదులవిన్యాస మొప్ప
నాడుదురు చుట్టములు మెచ్చునట్లు గాఁగ. 17

వ. ధృతరాష్ట్రుం డేకతంబ యున్నయెడ వృకోదరుం డతనికి నింత నంత నుండి
గాంధారియు విను చుండ. 18

సీ. అంధునికొడుకులయం దొక్కరునిఁ దప్పి, పో నీక త్రుంచితి భూరిశక్తి
దర్పితం బైనమద్బాహుపంజరము సొచ్చినరిపురాజన్యసింహములకు
వెడలంగ వచ్చునే వెంగలు లై వారు, గయ్యంబు సేసిరి గాక నన్ను
నెఱిఁగిన దొడరుదు రెట్టులు దుర్యోధ, నాదుల ననిఁ దెగటార్చినట్టి

తే. నాదుదోర్దండములఁ జందనం బలంది
కుసుమదామముల్ సుట్టి మ్రొక్కుదు సహాప
కారు లరయంగ దైవముల్ గావె యనుఁ ద
[1]దీయమర్మంబు లెల్ల భేదిల్ల నధిప 19

వ. దీని ధర్మనందనుండును ధనంజయుండునుం గుంతియు ద్రౌపదియు నెఱుంగరు
గవలొక్కొక్కమాఱిమ్మాటలు విని సంతసిల్లుదురు ధర్మనందను తెఱం గెఱుంగు
టం జేసి పుయిలోడి తా రేమియు నాడరు ధృతరాష్ట్రగాంధారులుం గాల
పర్యాయంబు గనికొని డెందంబులు గంద నూర కుండుదు రట్టి భంగిఁ బంచదశ

1 భీముండు నతనిసుతులు.

వత్సరంబులు సనియె నంత నొక్కనాఁ డయ్యంధనృపతి బంధుజనంబులం
గూర్చి ధర్మనందను రావించి యతండు విను చుండ గద్గదకంఠుం డగుచు
వారలతోడ. 20

ధృతరాష్ట్రుఁడు ధర్మజునితోఁ దనమనోరథంబు దెలుపుట.

సీ. నాకతంబునఁ జేసి యాకౌరవులకు నాశంబు వాటిలుట దెల్లంబు మీకు
జడుఁ గ్రూరు నతిలోభి జ్ఞాతిజనద్రోహకరు రాజుఁ జేసితి గురుధరిత్రి
కచ్యుతుచెప్పినయమలవాక్యంబులు, విన నేర నైతి నాతనయువలని
ఘనతరస్నేహంబునను మొగమోటను, దగియెడుమాటలఁ దఱిమి యొత్తి
తే. యాడ కుండితి భీష్ముండు నస్త్రగురుఁడు
విదురుఁడును సంజయుండును వేవిధముల
నాకుఁ జెప్పిరి గాంధారి నన్ను దూఱి
చెప్పె నమ్మాట లేఁ బెడచెవుల నిడితి. 21
వ. ఇత్తెఱం గంతరంగంబున శల్యం బై యున్నయది యని చెప్పి వెండియు. 22
క. సుతులు సమరమునఁ దిరుగక, మృతు లై సద్గతికిఁ జనినమేలిమి యస్మ
న్మతిఁ దలఁచి వరక్షత్త్రచరిత మని యప్పనికి నగవఁ బ్రీతియ కలుగున్. 23
వ. అని పలికి పాండవాగ్రజుఁ జేరం బిలిచి యతనితోడ. 24
సీ. నీవరయంగ సుఖావాప్తిఁ గొఱంత లే, కుండితిఁ జనవును నుజ్జ్వలంపుఁ
దేజంబుఁ గలిగి వర్తించితి దానంబు, లంచితములుగఁ బెక్కాచరింపఁ
గంటి శ్రాద్ధంబులు గాంధారిసుతులకుఁ, బలుమాఱుఁ జేసితిఁ బరమధర్మ
శీల పాంచాలికిఁ జెట్ట సేసి రగణ్యపుణ్యుండ వగునీదుభూరిలక్ష్మి
తే. నపహరించి రద్దుర్యోధనాదు లట్టి
కష్టచరితులఁ బాడిమైఁ గయ్యమునన
నిహతులుగఁ జేసి తక్కురునికర మూర్ధ్వ
భువనగతిఁ గాంచి సుఖ మందె భూపవర్య. 25
క. కావున నేమియుఁ జేయం, గా నలవదు వారికయి యకారణకరుణా
శ్రీవిలసితుఁ డగునీతోఁ, నావిధముం జెప్ప వలసె నరవరముఖ్యా. 26
సీ. ఏకార్య మైనను నెవ్వఁ డేనియుఁ జేయఁ, దొడఁగునప్పుడు విను పుడమితేని
చే ననుజ్ఞాతుఁ డై కాని తొడంగఁ గా, దట్లు గావున వార్ధకాభిలీఢ
మైనమదీయకాయమునకు సంస్కార, మాచరింపఁగఁ దప మాచరించు
పనికి భూపాల నీయనుమతి వడయంగ, వలసి చెప్పెద రాజవంశజునకు
ఆ. సమరమరణ మొండె విమలతపమునకుఁ, జొచ్చి యందు నిలిచి చచ్చు టొండె
వలయు నస్మదీయకులముఖ్యు లిట్టుల, నడపి రనుపు నన్ను నడవి కనఘ. 27
క. రాజు గురుఁ డెల్లవారికి, రాజోత్తమ గురునియాజ్ఞ రంజిల్లఁగఁ జే

రోజం జేసినకృత్యము, నూ జగములు రెంటియందు శోభన మిచ్చున్. 29
తే. ఏను గాంధారియును దపోమానసీయ, మునులచేరువ వల్కలములు ధరించి
కందమూలఫలముల నాఁకలి హరించి, నిన్ను దీవించు చుండెద మన్న నతఁడు.
క. ధరణీరాజ్యము నాకును, నరవర సౌఖ్యంబుఁ జేయునా నీ విమ్మై
దురపిల్లి దుష్కరం బగు, నరణ్యవాసమున కేఁగినట్టిద యైనన్. 30
తే. గూఢబుద్ధి వై నమ్మించి కురువరేణ్య, యే నెఱుంగక యుండంగ నిట్లు శోక
వనధిఁ దేలుచునుండి తివ్వనట గంటి,నింక రాజ్యంబు నాకెట్టులించుఁ జెపుమ. 31
ఉ. తల్లియుఁ దండ్రియున్ గురుఁడు దైవము నా కరయంగ నీవ భూ
వల్లభ నీవు కాననివాసము గోరి చనంగ నెట్టు లే
నుల్లము వట్టి హాస్తిపురి నుండఁగ నేర్తు యుయుత్సుఁ బెంపు శో
భిల్లఁగ రాజుఁ జేయు నినుఁ బ్రీతి యెలర్పఁగఁ గొల్చి వచ్చెదన్. 32
క. అతఁ డౌరసుండు నీ కీ, క్షితి కొడయుఁడు దుర్యశంబుచేఁ గుందుట భూ
పతివర కని కని మీ రి, ట్లతిమాత్రము సేయఁదగునె యక్కట నాకున్. 33
సీ. నీవు రాజవు గాక నీ కేను రాజనే, గురుని మహారాజుఁ గురువరేణ్యు
నిటు సేయు మని పంప నే నోడయుండనే, దుర్యోధనాదులదుష్కృతములు
నామదిలో నిల్ప నేమును వారును, [1]విధిమోహమున నైనవిరసభావ
మావహిల్లినఁ బుట్టె నంతలుపనులు గాంధారియు గొంతియు గారవమున
ఆ. నాకు నొక్కరూప మీకుఁ గాననవాస, మెల్లభంగిఁ గలుగునేని యేనుఁ
దగిలి తోన వత్తుఁ దగుమాటగా నాట, గాదు నాదుహృదయగతియు నిట్ల. 34
క. పలికెద నే సత్యము నా, కిల ప్రీతిం జేయ దధిప యీ వి ట్లయినం
గులముకలఁక దైవకృతం, బలఘుమతి విడువు శోక మరయుము నన్నున్. 35
తే. నీకు శుశ్రూష యొనరించి నృపవరేణ్య, చిత్తతాపంబు మానంగఁ జేసికొందు
ననితలంచునన్ విడువంగనగు నెయవన, తుండనై నిన్ను వేఁడెదఁ దొఱఁగువగలు. 36
క. అనుచు నతనిచరణంబులు, దనఫాలతలంబు సేర్చె ధర్మతనయుఁ డా
తని గ్రుచ్చి యెత్తి కౌఁగిట, నెనయంగాఁ జేర్చి యాతఁ డిట్లను నధిపా. 37
తే. నీవు శుశ్రూష చిరకాలనియతిఁ జేసి, తేను వృద్ధుండ నైతి నా కింక నైన దపమ్ము
వలవ దయ్యె రాజును బాలివాఁడ యెవ్వ, రేమిసేసిన ఫలములయెడ నృపాల.
వ. అని పలికి విదురకృపసంజయులనుద్దేశించి తనకు ముఖశోషయుం దనుగ్లానియుం
గలిమి నుగ్గడించి నాలుక దొట్రుపడ వారలతో మీర లనునయవచనంబుల
నజాతశత్రుం దెలి వొందం జేయుం డని చెప్పి డప్పి యెక్కుడు గదిరినగాంధారి
తనువున మేను సేర్చి మూర్ఛిల్లుటయు నార్తి నొంది యక్కుంతీనందనాగ్రజుం
డి ట్లని పలవించె. 39

[1] విధిమోహితులమయి విరసభావ,

క. కరిదశసహస్రబలవి,స్ఫురితుఁ డగువిచిత్రవీర్యపుత్త్రుఁ డొకతలో
దరి నూఁతగొనియె విధి యె,వ్వరి హీనులఁ జేయఁ డకట వక్రుం డైనన్. 40

చ. అనిలజుమేనిచండ మగునాయసరూపము చూర్ణితంబు సే
సినబలమానసీయుఁ డొకచేడియ నక్కట యాశ్రయించె నే
మనఁ గల దవ్విధాతృ నని ¹యాతనికీడును మానసంబునం
జొనుపమి లావ పేరుకొని శోకము ధర్మజుఁ డొందె భూవరా. 41

సీ. అప్పుడు గాంధారి యల్లన ధర్మజు,తోడ మీతండ్రి యతులతపంబు
తోడిసంతతచింతఁ గూడు దొఱంగి తా, నుండుటఁ గూర్చుండ నోప కునికి
నిట్లయ్యె ననవుడు నెవ్వనికతమున, నిమ్మహాత్మున కిట్టియొడరు పుట్టె
²నట్టినామనువు నే మనఁగల దంచు నా,తఁడు శీతజలము హస్తమునఁ బుచ్చి

తే. కొని యతనిమోమునందు నక్కన విదిర్చు
సమయమున విదురుండును సంజయుండు
నఖిలభరతభార్యలు నేడ్చి రవ్విభుండు
నివిరెఁ జలికేల నానృపునవయవములు. 42

క. నివురంగఁ దెలిసి యతనిం, గవుఁగిటిలోఁ జేర్చి మస్తకము మూర్కొనుకౌ
రవవృద్ధు నతఁడు నాశ్లే,షవిశేషంబున నొనర్చె సంప్రీతునిఁగన్. 43

వ. అట్లు దెలి వొంది ధృతరాష్ట్రుండు ధర్మరాజుతో నా కెట్లునుం దపంబునకయి కాననంబునకుం బోవవలయు ననిన నజ్జనపతి నీ వారగింపు మప్పుని మఱి చెప్పెద నని త్రోపుమాటగాఁ బలికిన నయ్యాంబికేయుండు పెక్కుమాట లాడ శక్తి లేదు నన్నింక నలజడిఁ బెట్టకుము తపశ్చరణంబునకు నీయాజ్ఞ వడసి కాని కుడువ ననియె నయ్యవసరంబున సాత్యవతేయుండు గృపావిధేయుం డై యచటికి వచ్చి సకలజనంబులవినతులు గైకొని దీవన లిచ్చి యాధర్మ తనయునాననం బాలోకించి. 44

వ్యాసుఁడు ధృతరాష్ట్రునివనవాసంబున కనుజ్ఞ యిచ్చుట.

సీ. ఆంబికేయుఁడు చెప్పినట్టుల చేయుము, వృద్ధుఁడు నాత్మజవిరహితుండు
నైనయీతఁడు తప మాచరింపఁగఁ గోర, కున్నె గాంధారిశోకోపశమము
దాలిమి నొదవి యుండదాఁకఁ బ్రవర్తించె, నింక నియ్యమకును నిదియ తలఁపు
గావున నీకు నీకార్యంబు చెప్పంగ, వచ్చితి వీరిఁ బో నిచ్చు టొప్పు

తే. ననఘ పూర్వరాజన్యులు సనినయట్ల,సౌఖ్యపథమున నీరాజు సనుట మేలు
గాన యీతనికాననగమనమునకు, ని మ్మనుజ్ఞ విచారంబు లెల్లఁ దక్కి. 45

క. నీవినయము భక్తియు సం,భావనమును వీరివగలఁ బాపఁగ శుశ్రూ
షావశవర్తిత నడచితి, భూవర చిరకాల మింకఁ బో నిమ్ము తగన్. 46

1 యాతనికిం దనమానసం. 2 నట్టినామనము నే మన,

చ. అన విని యాకురుప్రవరుఁ డమ్మునివల్లభుమోముఁ జూచి యి
ట్లను మహితాత్మ మాకు గురుఁ డన్నను ధర్మవిధోపదేష్ట య
న్నను బరదైవ మన్నను మనఃప్రియకార్యకలాపకర్త య
న్నను విను నీవ నీదువచనంబున కడ్డము పల్కువాఁడనే. 47

ఆ. అనిన నమ్మహాత్ముఁ డను రాజులకు రణ,మరణ మొండె దృఢసమాధిఁ దనువు
విడుచుటొండెఁ గాక వృద్ధులై రోగత,ల్పమునఁ జావు మేలె భరతముఖ్య. 48

వ. అనిన విని ధర్మతనయుం డొంటు పలుక వెఱచి యిట్లనియె. 49

క. అనఘా యిక్కురుముఖ్యున, కనుజ్ఞ యే నిచ్చితిని మహాత్తర మగుమీ
యనుమతియుఁ బడసెఁ జనుఁ గా,క నిజేచ్ఛను నాకు విఘ్నకరణము దగునే 50

సీ. అనుటయుఁ బ్రియమంది యమ్మహామునియమ్మ,హీశ్వరుతోఁ బాండుఁడీనృపాలు
గద్దియ నిడికొని క్రతువులు సేయించి, యవిరళభోగానుభవము నడపి
యీతనివారలఁ బ్రీతి నీక్షించి తా,శిష్యుండపోలె సంసేవనంబు
భక్తిమై నొనరించెఁ బదపడి నీవును, దిగ్విజయాదులఁ దేజ మితని
తే. నొందునట్లుగఁ జేసితి వొకటఁ బిదపఁ,దాన పదుమూఁడువర్షముల్ ధరణి యేలె
నీవు శుశ్రూష యుత్తటి నియతి నడపి,తితనియది లేదు కలఁక యొక్కింతయేని.

క. కేవలతపఃక్రియాసం,సేవనతాత్పర్య మిపుడు చిత్తంబునయం
దావేశించినయది గా,న, భూవరునకు నితని ననిచి పుచ్చు మడవికిన్. 52

ఆ. అనిన ధర్మతనయుఁ డట్టుల కాకని, పలికెఁ దత్క్షణంబ పరమయోగి
వంద్యుఁ డయినసత్యవతికొడుకు కాత్మ,తపోవనమున కరిగె భూపవర్య. 53

సీ. తదనంతరమ ధర్మతనయుండు ధృతరాష్ట్రు, తోడనీ కెట్టులు సూడఁ బోలె
విదురుండుఁ గృపుఁడు నెయ్యదికృత్యమని విని,శ్చయమొనరించిరి సంజయుని యు
యుత్సునిమనముల నొలసినకర్తవ్య, మెద్ది దానిన చేయు టెంతయేని
నాకుఁ బ్రియంబు భూనాథ యానతుఁడ నై,వేఁడెద నొకటి నీవిశదబుద్ధి
ఆ. నేమి సేయఁ దలఁచితేని నీవక్కట, యారగించి చేయు మయ్య యనుడు
నరిగె నానృపాలుఁ డభ్యంతరావాస,మునకుఁ దోన సులబతనయ సనఁగ. 54

వ. ఇట్లు కురువృద్ధుండు వృద్ధసామజంబుచందంబునం జనునప్పుడు విదురుండును యుయుత్సుండును గృపాచార్యుండును సంజయుండును వెనుకన చని రజ్జనపతి దివసకృత్యంబు లాచరించి భూమిసురులం బూజించి యాహారతంత్రంబు నిర్వర్తించె గాంధారియుం గుంతీప్రముఖభరతభార్యలనునయింప భోజనవిధి యొనర్చెం దదనంతరంబ విదురాదులం బాండవేయులును వనితాజనంబులుం గృతాహారులయి యావైచిత్రవీర్యుం బరివేష్టించి యుండఁ బాండవాగ్రజు నప్పాండునృపాగ్రజుం డేకాంతస్థానంబునకుం దోడ్కొని పోయి యతనితోడ

సప్తాంగం బయినరాజ్యంబు పూజ్యం బగుధర్మంబుతో నెనయ నడపుట
దుష్కరంబు గావున నాయెఱింగినంత బోధించెద నాకర్ణింపు మని పలికి
యిట్లనియె. 55

—॥ ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు రాజనీతివిశేషంబులు సెప్పుట. ॥—

సీ. నీవు నిచ్చలును విద్యావృద్ధజనములఁ, దగ నుపాసింపు మర్థముల వారిఁ
బ్రీతులఁ జేయుము నీతులు వారుప, దేశింప వాని నూఁదినమనంబు
గలిగి [1]వర్తింపుము కార్యంబు నింద్రియం,బుల రాజ్యతంత్రంబుఁ బోలె నరసి
రక్షింపు మప్పుడు రక్షితం బైన శు,భంబులం గావించు భావశుద్ధి
ఆ. ధామములును బితృపితామహక్రమసమా,గతులు విశదమతులుఁ గాఁగనలయు
సచివు లతివిదగ్ధచారులఁ బనుపుము, పరుల యాప్తజనులభంగు లరయ. 56

క. పురరక్షణము దృఢంబుగ, నరవర చేయంగ వలయు నమ్మఁ గలుగున
త్పురుషులనిడఁదగుఁ గుడుపు ని,దుర మొదలగులోనిపనులతోడరువు లరయన్.

సీ. ఆప్తవృద్ధులఁ బెట్టు మంగనాజనులసం,రక్షకు నెల్లకార్యముల మంత్రి
జనములతోడ విచారించి చేయంగ,వలయును గుప్తనివాస మొండె
మాడువుమీఁ దొండె మాటు లేనియరణ్య,తల మొండె మంత్రవిధానమునకు
నర్హంబుల్ గేవల మైనట్టిమంత్రంబు, గోపనం బొందినఁ గురువరేణ్య
ఆ. యఖిలకర్మములు ఫలావాప్తి నొప్పుఁ బం, గ్వంధజడులు చీకు లైన నీర
హాస్యభాషణముల యప్పుడు సేరువ, నునికి యొప్ప దార్యవినుతచరిత. 58

క. విను మంత్రభేదమున వ,చ్చినకీడున కనఘ శాంతి సేయు టరిది గా
వున మంత్రులతో మంత్రా,వననియమం బూఁది చెప్ప వలయుం జుమ్మీ. 59

సీ. వ్యవహారములు శుచు లైనవిద్వాంసులఁ,దోడుగఁ గొని తీర్పు దుష్టజనుల
దండించునెడ వారి తప్పులకొలఁదులు, మదిఁ [2]దూఁచి చూచి తన్మాత్రదండ
మాచరింపుము విను మాయవ్యయములు సం,క్షేపరూపంబున రేపకడలు
దానికి మును దేవతాపూజనము భూసు,రార్చనమును జేయు మమలబుద్ధి
తే. ప్రొద్దు సాలంగ నెక్కినప్పుడు సమర్హ,భోజనక్రియ నిర్వహింపుము సుశీల
మాన్యతదనంతరమ గంధమాల్యభూష,ణాంబరములు నిజేచ్ఛమై ననుభవింపు.

క. కోలు విమ్ము మాపుకడ యో,ధుల కెల్లను సంధ్య వద్ద దూతలనుం జా
రుల సంభావింపుము రా,త్రులఁ గాంతాభోగతత్పరుఁడ వగుము నృపా. 61

తే. ఏమి గ్రొత్తగఁ బుట్టిన నించుకేని, నలసుఁడవు గాక దాని నీ వరసి తీర్పు
[3]మిది దెఱంగుగ నేప్రొద్దు నింతవట్టు,నర్హములు గౌరవక్షితి పాగ్రగణ్య. 62

క. న్యాయంబుతోడ వివిధో,పాయంబుల నర్థముల నుపార్జింపుము భూ
నాయక రాజ్యవిఘాతము, సేయుజనుల నెఱిఁగి చంపఁ జెఱపన వలయున్. 63

---

1 నిర్వర్తింపుకార్యంబు. 2 నూఁది. 3 ఏమిట్టి తెఱఁగునకే ప్రొద్దు లింతనట్టు.

క. పనులయెడ మేలు గాంచిన, మనుగడ యగ్గలము సేసి మన్నింపుము రా
జనయజ్ఞ! భృత్యకోటిం, గొనియాడుము సేత పేరు గ్రుచ్చి కొలువునన్. 64

క. నీవలనను భక్తిస్నేహావేశము గలిగి శూరు లై యలజడికిం
దా విసువనిసత్కులజుం, గావింపుము సైన్యవిభునిఁ గాఁ గురుముఖ్యా. 65

సీ. ఆత్మరంధ్రము లించు కైనను నొరులకు, నెఱుఁగ రాకుండఁగ మఱువు సేయు
మన్యరంధ్రంబుల నారసి కనుము శత్రులకడ బుద్ధియు బలువుఁ గలుగు
వారల నెఱిఁగి భూవర యొక్కమై నీగి, మన్నన నెఱపి తన్మానసములు
నీయెడ నార్ద్రంబు లై యుండఁ జేయుము, చేరువనృపులకు వైరబంధ

ఆ. మెట్లు గలుగు దాని నేమఱ కుండుము, వారియవుల నున్న వారు మిత్రు
లగుదు రెల్లభంగి నధిప యుదాసీను, లట సమీపవర్తు లైన విభులు. 66

క. వీరల సప్తాంగంబులు, నారసికొని యునికి కార్య మవనీశ సదృ
క్సారబలుఁ డైననృపుతోఁ, గారవమున సంధి సేయఁ గా వలయుఁ దగన్. 67

తే. దైవమానుషబలములు దఱిఁగి యుండు
నెవ్వరికి నెప్పు డెప్పుడ యెసక మెసఁగ
వైర మతనితోఁ బాటింప వలయుఁ జెఱచు
టప్పనము గొను టర్హాత్వ మరసి నడపు. 68

క. నడపునఁ గొల్పుచ్చుఁగ నగు, నెడయు విడిసి యుండి చెఱచు నిక్కయు నీ వే
ర్పడఁ గనుఁగొని యం దర్హాము, నడపుము నిజసైన్యరక్షణము వలయుఁ జుమీ.

క. ప్రెగడలమనసులు విరసము, లగుగతి నడపురిపురాజ్య మరసి విభిన్నం
బుగఁ జేసి కలఁచి పైకొని, జగతీవర కొనఁగ వలయు సౌకర్యమునన్. 70

ఆ. బలము లెసఁగ దైవబలమును గలిగి లో, గుట్టుచేటు లేని యట్టినృపతి
వలన మత్సరంబు వల దాశ్రయంబు చం, పంబు పొందువడయఁ దగు నృపాల. 71

ధృతరాష్ట్రుఁడు ధర్మజునకు శత్రురాజుల జయించుతెఱంగు సెప్పుట.

ఆ. కుడువ నిచ్చుతఱియుఁ గురువర[1] క్రక్కించు, నవసరంబు నెఱిఁగి యరినృపాలు
నీవు ధీరవృత్తి నిడుఁద్రాటఁ బోనిమ్ము, క్రమ్మఁ కపిల యనఁగఁ గ్రమ్మి [2]చెఱపు. 72

సీ. ఉత్సాహశక్తియు నుర్వీశ మంత్రశక్తియుఁ బ్రభుశక్తియుఁ గెలనివాని
కని నీకు నిట్టివి యని తారతమ్యముల్, వెరవునఁ బరికించి వేర మెత్త
వలయుట నెఱి గల్గి పలుకక యుండంగఁ, దగుట యూహించు టుత్తమవిధంబు
మూలబలంబును మొత్తాలవారును, మిత్రబలంబును శత్రుబలముఁ

ఆ. గానసంబు బలముఁ గైజీతగాండ్రును, నైనయట్టిబలము లాఱు నరసి
యుచితకాలదేశ యుక్తంబులుగఁ బన్ని, కొనఁగ వలయు వాని కొలఁదు లెఱిఁగి.

---

1 శంకించు 2 చెఱుచు.

తే. సంపదల నాపదల నొక్కచంద మగుట
వికృతి నొందుట యాబలవితతులందుఁ
గాంచి యెల్లప్పుడును హితకారి యైన
బలము నెక్కుడుగాఁ బ్రోవు భరతముఖ్య. 74

క. [1]పరుల గెలిచి నిర్భయముగ, ధరఁ బ్రజం గాచువెరవు ధర్మపథమునం
బరిపాలించిన వెలయుం, గురువర కృప పెంపు వదలకుము ప్రజలయెడన్. 75

క. వినికి గలిగి రక్షించుచు, ననువున దయతోడిపాడి నాయతు లెల్లం
గొనుచుఁ దగ నేలి పొగడొం,దినరాజున కుర్వి గామధేనువ కాదే. 76

సీ. ధర్మమార్గంబున ధరణిఁ బాలించిన, నైహికసుఖములు నగ్గలంపుఁ
బొగడును బరలోకభూరిసౌఖ్యములును, సిద్ధించు విపులదక్షిణలు వెట్టి
యశ్వమేధప్రముఖాధ్వరంబులు పెక్కు, లాచరించుటకంటె నధిక మండ్రు
మేదినీప్రజల నత్యాదరంబును గరు,ణాతిశయంబు మధ్యస్థతయును
తే. గలిగి బిడ్డల నరసినకరణి గాఢ,రక్షణం బొనరించుట రాజవర్య
వినుము తమ్ముల నీగిమన్ననల ననుది,నంబుఁగొనియాడు మానందనంబుగాఁగ.

చ. నరవర రాజనీతులు జనస్తుతుఁ డైనదితనూజుఁడుక్
హరియుఁ బరాశరాత్మజుఁడు నాదిగఁ గల్గినపెద్ద లెల్ల నీ
కరయఁగఁ బెక్కు సెప్పిరి మదాత్మయు నీదెసఁ బ్రీతి [2]పెద్దయుం
బొరయుట నేనుఁ గొన్ని యిటు వోలినభంగి నెఱుంగఁ జెప్పితిన్. 78

క. నిత్యవిధి సద్వివేకము, సత్యవ్రతశీలధర్మసారజ్ఞ భవ
న్మత్యాకలితమ యైనను, నిత్యంబును వృద్ధసేవ నిష్ఠఁ జలుపుమీ. 79

సీ. అన విని ధర్మజుం డంబికాపుత్త్రుతో, నాపగాసుతుఁడు లేఁ డబ్జనాభుఁ
డాత్మపురంబున కరిగె [3]వాత్సల్యత, నీవు దక్కఁగ నాకు హితము సెప్ప
నొడయుఁ డెవ్వఁడు భవదుపదిష్టపథమున, నిష్ఠమై నడచెద నెమ్మనమున
నీవు ప్రీతిని బొందు నృపముఖ్య నావుడు, నాతఁడు సంతస మంది యతని
ఆ. నధిప విశ్రమింపు మధికశ్రమంబు నా,తనువునందుఁ జెందె నని తగంగఁ
బోవఁ జెప్పి బాంధవావళి కభిముఖుఁ, డయి నిజాలయముల కరుగఁ బనిచి. 80

వ. తాను నభ్యంతరగృహంబున కరిగి సుఖాసీనుం డై యున్ననమ్మానవనాథుతో
గాంధారి దేవా వనంబున కెపుడు విచ్చేయువాఁడ వని యడిగిన నాభూవల్లభుం
డద్దేవి కిట్లనియె. 81

క. మాతండ్రి పరాశరసుతు,చేతం బడసితి ననుజ్ఞ శీలపరో
పేతుఁ డగుధర్మతనయుఁడుఁ, బ్రీతి నొడంబడియె బంధుబృందయుతముగన్. 82

ఆ. ఇంకఁ దడయ నేల యింతి వే వెడలుద, మట్లు గల్లజూద మాసి పాప

1 అరుల. 2 బద్ధముం, బంధముం. 3 వత్సలనీవు, దక్కంగ నాకు హితంబుసెప్ప

భాగు లై ననీదు[1]పట్టుల సుగతికి, ననుచువాఁడఁ దపమునతిశయమున. 83

ధృతరాష్ట్రుండు వనవాసంబునకుం బురజనులచే ననుజ్ఞ గొనుట.

వ. అని పలికి యమ్మగువదిక్కు మొగం బయి వారికి సుగతి గల్గునట్లుగా నిప్పుడును గొన్ని పుణ్యక్రియ లజాతశత్రుననుమతితో నాచరించి పోదము గాక యని నిశ్చయించి తనకుం దపోవనగమనంబున కై పౌరులయనుజ్ఞ గొనవలయు నని పాండవాగ్రజునకుం జెప్పం బనిచిన నతండు దగుపురజనుల నెల్లను [2]బడి సేసి వెలార్చికొనుచు నఖిలబంధుమిత్త్రులునుం దానును వచ్చి ధృతరాష్ట్రమందిరద్వారపురోభాగంబున నిలిచె నయ్యాంబికేయుండు గాంధారియుం దోడ రా వెడలి వారిసన్నిధికిం జని బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రసంకులం బైనయన్నగరజనప్రకరంబు నుద్దేశించి. 84

సీ. కౌరవకోటియు మీరుఁ బెద్దయుఁ గాల, మనఁగి పెనంగి యన్యోన్యసంభృ
తాధికస్నేహులు రై ప్రవర్తించితి, రనఘవర్తనులార వినుఁడు నాదు
పలుకు వృద్ధునకుఁ దపశ్చరణంబున, కై వనంబున కేఁగు టర్హకర్మ
ముచితకృత్యంబుల యోజ మీ రెఱిఁగిన, యదియకా మది ముదమార మీరం

ఆ. లెల్ల నాకనుజ్ఞ యిచ్చి కానకుఁ బుచ్చు,డనుడు సర్వజనులు నశ్రుపిహిత
దృష్టు లగుచు గద్గదిక నెలుం గెడలఁగ, నార్తి దోఁప నేడ్చి రధిపముఖ్య. 85

వ. విని ధృతరాష్ట్రుండు వారి కి ట్లనియె. 86

సీ. ప్రజ ముద మొందంగఁ బాలించెఁ బుడమి శం
తనుఁ డనంతరమ శాంతనవుచేత
రక్షితుఁ డగుచు మీరలు ప్రీతిఁ బొదల వి
చిత్రవీర్యుండు నిర్ధాత్రి యేలెఁ
బదపడి పాండునృపాలుండు మీరు హ
ర్షింపంగ భూమి రక్షించెఁ బిదప
ధర్మనందనునిచందము మీ రెఱింగిన
యది సత్య ధర్మాత్ముఁ డై నయితని

తే. ననుసరింపక యన్యాయ మాచరించి,దుర్ణయంబున నిల యేలి త్రుంచెఁ గులము
నుర్విఁగలభూపతులను దుర్యోధనుండు,నానిదుశ్చేష్టలకు మూల మేన కాదె.87

వ. అది మీమనంబులం బెట్టక. 88

క. మహి లెస్సగ రక్షించిన, మహితగుణులయన్న, కొడుకు మనుమం, డని నా
కు హితంబు గోరి కరుణా,సహితుల రై యిం డనుజ్ఞ సద్వ్రతమునకున్. 89

వ. అని యప్పు డజ్జనంబులమనంబుల లేకున్నను దనకీ ల్లుగ్గడించి యరణ్యగమనానుజ్ఞాకరణంబునకుం బ్రార్థించి యవ్విభుండు వెండియు. 90

---

1 పట్ల సద్గతికిని. 2 బిండుసేసికొని వెలార్చి.

ఆ. వృద్ధ కృపణ పుత్త్రవిరహిత గాంధారి, యీనెలంతఁ జూచితైన మీర
లకట కాననమున కరుగుట మేలని, మా కనుజ్ఞ యిందు మాన్యులార. 91

వ. అని పలికి పాండవాగ్రజుం జూపి. 92

సీ. తమ్ములనడుమ నీతండు దిక్పాలక, మధ్యభాసితుఁ డైన మఘవుఁ బోలి
మహనీయవిభవసమగ్రత వెలిఁగెడు, నేమిట నేమఱ కెపుడు మీర
లీతనిఁ బొదివి సంప్రీతిగ వర్తింపుఁ, డయ్య యిల్లడ యిమ్మహానుభావు
నిడితి మీకడ మిమ్ము నెల్లభంగులఁ దన, పరిపాలనంబునఁ బరమసుఖులఁ
ఆ. గా నొనర్చువాఁడు గా నప్పగించిన, వాఁడ నేను మీకు వేఁడి దాఁకు
నట్లుగాఁ జరింప నస్మత్కులీనుల, కధికదుఃఖకారి నైతిఁ గాని. 93

క. ఆరయ నెన్నండైనను, మీరలు నా కెగ్గు గాఁగ మెలఁగుట లే దో
పౌరవరులార నన్నున్, గారవమున ననుప రయ్య కాననమునకున్. 94

వ. అనినం బౌరజనంబు లేడ్పులు మ్రింగికొని యొండొరులం జూచుచు నూరకున్న
నమ్మహీశ్వరుండు మఱియును. 95

సీ. సాధుచరిత్రయు శాంతయు నైనయి,గ్గాంధారియును నేను గాఢవినయ
మూర మీ తెలి విట్లు గోరుచు నున్నార, మఖిలధర్మాభిజ్ఞుఁ డగుపరాశ
రాత్మజుండును ధార్మికాగ్రణి పాండవా,గ్రజుఁడును నాకు నరణ్యగమన
మునకు నిచ్చి రనుజ్ఞమోడ్పుఁగేలాదలఁ, గదియించి మిమ్ము వేఁడెదఁ గృపాధ్యు
తే. లార యనుమతి సేయుఁడు మీరు నను, వారలుత్తరీయంబులు వదనవినిహి
తములుగాఁ జేసికొని రోదనము రవంబు, లెసఁగఁ జేసిరి విను ధరణీశవర్య. 96

వ. అ ట్లేడ్చి యుడిగి తమయంతవట్టునుం గూడికొని కార్యవచనంబు లార్యచరితుం
డును జతురాలాపకల్యుండును నగు[1]శంబు వనువిప్రోత్తమునకుం జెప్పి యుత్తె
ఱంగున ధృతరాష్ట్రునితో నాడు మని నియోగించిన నాతం డారాజనగ్రభాగం
బునఁ జేరి సవినయంబుగా ని ట్లనియె. 97

ధృతరాష్ట్రునితో శంబు వనువిప్రుఁడు పౌరజనసమ్మతి సెప్పుట.

సీ. భరతవంశోత్తమ పౌరజనంబులు, దమమాటలుగ భవత్సన్నిధాన
మున న న్నుపన్యాస మొనరింపఁ బంచిన,యట్టిభాషణము లేకాగ్రబుద్ధి
నవధరింపుము మీమహాన్వయంబున మహీ,విభులయం దొప్పుబు వెదకియైనఁ
గానము మము మీరు గన్నట్టిప్రజల నె, ట్లట్ల రక్షించితి రాదరమున
తే. వినుము దుర్యోధనుండు సేపినయనర్హ
మొక్కటియు లేదు నినుఁ ద్రిలోకోత్తరుండు
సత్యవతికొడు కే మసి సమ్మతించి
పంచె దానిన చేయుము పరమనియతి. 98

1 శాకల్యుం డను,

క. అడలడిఁ బడఁగా మమ్మును, విడిచితి గురు వైనశోకవేదన యే మిం
కుడివికొనునప్పటికిఁ దో,డ్పడు నీ దగుసద్గుణములు బంధులుపోలెన్. 99

ఆ. ధాత్రి శంతనుఁడు విచిత్రవీర్యుఁడుఁ బాండు,రాజు నెట్టు లట్ల రాజరాజు
ప్రజకు సంతసముగఁ బాలించె నీయందు, నతనియందుఁ గలదె యధిప యొగ్గు.

వ. భీష్మద్రోణకృపద్రౌణికర్ణకృతవర్మశల్యు లొక్కదిక్కును భీమార్జుననకులసహదేవద్రుపదవిరాటసాత్యకు లొక్కదెసయు నై విధిప్రేరణంబునం బోరిరి వారివలన నఖిలక్షత్త్రియసంక్షయం బావహిల్లె నది యొక్కదుర్యోధనుచేతన యయ్యె నె యట్లుం గాక రణంబు రాజుల కుత్తమధర్మంబ కాదె యందులమరణంబును సుగతికరణకల్యంబు నీసుతుండు సహాయులుం దానునుం బుణ్యలోకసౌఖ్యంబునం బొంది యున్నవాఁడు ధర్మాచరణశాలి వగునీకును సుగతిప్రాప్తి సులభంబ యగు నిట మీఁదటికి మాభాగ్యంబునం జేసి పరమకృపాభరితు లైనపాండవులు మాకు రక్షకులు గాఁ బడసితి మాకర్ణింపుము. 101

తే. స్వర్గ మైనను బాలింపఁ జాలు వారు, వీరలకు భూమిపాలనవిధి యనంగ
నెంతపని వీరిచేతికి నిచ్చి తిపుడు, మమ్ము నెల్లవిధంబుల మనిచి తధిప. 102

సీ. ధర్మపుత్త్రుఁడు దీర్ఘదర్శి మహోదాత్త,సచివుండు బంధురక్షణపరుండు
రిపు నెడ నైనను గృప పెద్ద భావసం,శుద్ధియుఁ బ్రతిభయు సువ్రతంబు
నితనికి వెన్నతో నిడినవి యొరులను, దనయట్ల కాఁ జూచుఁ దమ్ము లెల్ల
సన్నుతి కెక్కినసకలగుణముల ని,మ్మహాత్ముచందాన మమ్ముఁ బ్రోచు

తే. మాత్ర యే దేవవిషయసమంచితాగ్ర,హారసజ్జనమాన్యంబు లైనగ్రామ
ములు దగంగ రక్షింతురు వెలయఁ దారు,నిత్తు రూళ్లులు దేవమహీసురులకు. 103

క. మృదువులకుఁ జాలమృదువులు, విదితయశా వినుము పాండవేయులు గడుబె
ట్టిదులు బెడిదంపువారికి, మదలోభిత్వములు లేవు మందున కైనన్. 104

క. శూరులు శాంతస్వాంతులు, పౌరజనప్రకరజానపదచయనిత్యా
పారప్రమదాపాదన, పారగు లతులగురుభక్తిపరతంత్రాత్ముల్. 105

తే. గొంతిదేవికిఁ గోడండ్రకును మనములఁ,గరుణ యగ్గల మై యుండు ధరణినాథ
పౌరులందును జనపదప్రజలయెడను,నాడుదురు మేలు దమ కగ్గమైనయపుడు. 106

తే. వీర లెప్పుడు మము నీవు గారవించు
టెఱిఁగి మన్నింతు రమలినహృదయ కలఁక
దక్కి ధర్మజుపై రాజ్యతంత్రభార
మిడి మనంబున నూఱడి యిచ్చ సలుపు. 107

వ. అని చెప్పి నిట్లవిప్రముఖంబునం బౌరులభాషణంబులు విని ధృతరాష్ట్రుండు ప్రీతుం డయి సముచితప్రకారంబుల సజ్జనంబులం గ్రమంబున వీడుకొలిపి కొంతేయాదిబంధువులను మిత్త్రులను నిజనివాసంబులకుం బోవం బనిచి గాంధారీసమే

తుం డై యభ్యంతరమందిరంబున కరిగి యద్దినశేషంబును రాత్రియుం దగువర్త
నంబులఁ గడపి మఱునాఁడు విదురుని రావించి మృతు లయినబాంధవుల కెల్లను
సవిశేషశ్రాద్ధంబులు సేయుతలంపు పుట్టి కొన్నిదివసంబులు పయనంబు మానితి
మానితమాననీయచరిత్రుం డగుధర్మపుత్త్రుపాలికిం బోయి నీ విక్కార్యంబు సం
ఘటింపు మని పనిచిన నతం డట్ల చేసెద నని యనుజసహితుం డై యున్నయన్న
రేంద్రునిం గాంచి. 108

సీ. మీతండ్రి సురనదీసూతిబాహ్లికులకు, సోమదత్తునకుఁ దత్సూనునకును
దుర్యోధనాదిసుతులకును దక్కను, గలుగుబంధులకు నుత్కర్ష మెసఁగ
శ్రాద్ధముల్ సేయువిచారంబు దోఁచిన, మనలెఁ గార్తికపౌర్ణమాసిదాఁక
వనమున కరుగఁ దప్పని నీకుఁ బోలిన, యట్టులు గావింపు మనిన నాతఁ

తే. డెంతయును వేడ్క నమ్మాట కియ్యకొనియె
నర్జునుండును బ్రీతుఁ డై యర్హ మనియె
భీముఁ [1]డపుడు గమర్చినమోముతోడ
విదురువదనంబు సూచుచుఁ బెదవు లదర. 109

వ. ఏ మేనిం బలుకం జూచిన బీభత్సుండు మెలుపున నతని వారించి యల్లన యి
ట్లనియె. 110

సీ. రాజు వృద్ధుఁడు ధృతరాష్ట్రుండు భీష్మము,ఖ్యజ్ఞాతులకు శ్రాద్ధకర్మ మాచ
రింపఁ దలంచి యర్థించె [2]భవజ్జిత, ధనధాన్యములు నీవు దాని కియ్య
కొనమి యశంబునకును ధర్మమునకు వి,ధ్వంసంబు సేయదే ధర్మతనయ
తలఁచినపని విఘ్నితము సేయఁ దగునయ్య, మనకు నయ్యంబికాతనయుఁ దొల్లి

ఆ. వేఁడికొందు మతఁడు వేఁడెడుఁ గానకు, నేఁగు చుండి మనల నిప్పు డింత
నూడ వలదె యొండు లాడక యప్పని, సలుపు టొప్పు బాహుశాలి నీకు. 111

క. అని చెప్పఁగఁ జెవి [3]దాటిచి, విని ధర్మతనూజుఁ డంత విజయునిఁ బొగడెన్
మనమున నమ్మాటల క, య్యనిలతనయుఁ డిట్టు లనియె నన్నుతోడన్. 112

భీముఁ డర్జునునితో ధృతరాష్ట్రునుద్యోగంబునకుఁ బ్రతికూలించి చెప్పుట.

క. మును చేసినయవి సాలవె, విను గాంగేయాదిబంధువితతికిఁ దగ నిం
కను శ్రాద్ధంబులు వలసిన, మనము దగమె చేయ దుష్టమతి యతఁ డేలా. 113

క. మఱచితె యాతఁడు మనలం, బఱచినబన్నములు భీష్మబాహ్లికముఖు ల
త్తఱి నెట వోయిరి వారల, నెఱుఁగమె మన మట్టిబంధు లేటికి మనకున్. 114

వ. వారివిషయం బైన మేలునకు మాటాడుట యొగ్గు గా దాకర్ణింపుము. 115

తే. కర్ణునకుఁ జేయవలసినగారవమున,గొంతి యింకను శ్రాద్ధ మత్యంతవిభవ
ముల్లసిల్లంగఁ జేయుఁ గాకుచితనిరతి,యావిధమునకు మాటాడనూవె యొగ్గు. 116

1 డప్పుడు గనలిన. 2 భవజ్జాత, ధన. 3 వాలిచి.

వ. అని పలికి వెండియు. 117

సీ. పాంచాలి నవమానపఱచిన తెఱఁగును, నయ్యింతి వెనుకరా నడవిఁ గలయ
ధర్మజుచన్నచందంబును మది గీఱి, [1]యుండక మఱి పెట్టు లోలసె నీకు
నాంబికేయుఁడు దండ్రి యగుట నాఁడెట వోయె, భీష్ముండు మొదలగు పెద్దవారి
బాంధవం బే మయ్యెఁ బార్థ యీవిదురుఁ డెఱుంగఁడే వారలభంగి యనిన

ఆ. ధర్మజుండు భీముఁ దగువచనముల నదల్చె నరుఁడు మఱియుఁ దగఁడె పూజ
కాంబికేయుఁ డిట్టు లనకుము మనకు న గ్రజునిపనుపు సేఁత వ్రతము గాదె. 118

క. అని భీము నదిమి విదురునిఁ, గనుఁగొని మాతండ్రి పుణ్యకర్మము లెమ్మెఁ
దనబంధులకై చేయఁగ, మనంబునం దలఁచె నాసమంచితభంగిన్. 119

క. నాయింటిధనము గైకొని, చేయఁ గలాఁ డమ్మహీశుచిత్తము సంతో
షాయత్తంబుగ వేగమ, పోయి యనఘ చెప్పు మవ్విభుఁడు ప్రియ మందన్. 120

చ. అన విని మెచ్చి ధర్మసుతుఁ డర్జునునిం గొని గూడి యాదరం
బున విదురుం గనుంగొని ప్రభూతవిధానములన్ నిజేచ్ఛ నా
ధనమును నర్జునార్థమును దాఁ గొని శ్రాద్ధము లాచరించువాఁ
డనఘ కురూద్వహుం డిది మదాత్మకు నిం పని విన్నవింపుమీ. 121

వ. అని చెప్పి మఱియు నిట్లనియె. 122

క. వనవాసాయాసంబుల, ననయంబును నలఁగి దాని నాత్మ నిడి మను
త్తనయుండు పెక్కు లాడెఁ ద, గనిమాటల నీవ రాజుఁ గనలకు మనుమీ. 123

క. ఇతఁ డేమి యన్న నే మగు, ధృతరాష్ట్రుఁడు మాకుఁ బరమదేవత విను స
మ్మతిఁ దత్ప్రసాదముం బడసితి మేమును దత్కృతాభిషిక్తుల మనఘా. 124

వ. అని పలికి యప్పుడమితేఁడు వికచవదనుం డగుచు. 125

క. మాతండ్రి నిష్టవిధములఁ, బైతృకవిధు లాచరింపఁ బంపుము [2]రథ్య
వ్రాతకనకగోరథములఁ, జేతి కొదవ నర్జునుండు సేర్చుచు వచ్చున్. 126

క. గ్రామములు దేవతలకును, భూమిసురులకును గురుప్రభువు నిమ్మనుమీ
పో మసలితి చెపు మాతని, కీమాటలు వలయుపనుల కీవు మెలఁగుమీ. 127

క. అనినఁ బ్రియ మంది విదురుఁడు, సని యానృపుతో నజాతశత్రుకడకు నీ
పనిచినపనికిం బోయితి, వినిపించితిఁ దెఱఁ గతండు విని మోదమునన్. 128

క. నరువలను సూచె నతఁడుం, బరమప్రియభరితుఁ డయ్యెఁ బార్థవనర య
య్యిరువురుఁ బ్రాణంబులు డా, పరు నీకును ధనము దాఁచుపని గలిగెడినే. 129

క. చేయుము విచ్చలవిడి గాం, గేయప్రముఖులు నిరస్తకిల్బిషులై మో
దాయత్తచిత్తులుగ భూ, నాయక శ్రాద్ధములు జగమువం బొగ డెసఁగన్. 130

చ. కనకము మేలిరత్నములు గ్రామములున్ హయగోవ్రజంబులుం

---

1 యుండఁగ. 2 రత్న, వ్రాతకనకగోహయములఁ, జేతోరతి నర్జునుండు.

దనియెఁగ నిమ్ము సర్వవసుధాసురకోటులకుం దనిచ్చు నీ
తనయులు పుణ్యలోకసుఖధాములు లై విలసిల్లునట్లుగా
ననుటయు నాంబికేయుహృదయంబున మోద మెలర్చె భూవరా. 131

చ. పదపడి భీముమాట లొకభంగి నెఱుంగఁగఁ జెప్పి వాఁడు దు
ర్మదుఁ డవి పాటి గావు కురురాజమహత్తర పెట్టకుండు నీ
హృదయమునందు వాని నని యేర్పడ ధర్మజుపార్థువాక్యముల్
విదురుఁడు సెప్పె సంతసము వెల్లిగొనంగ ననేకభంగులన్. 132

ఆ. అట్లు సంతసిల్లి యధిప కార్తికపౌర్ణమాసి నవ్విభుండు మహితభూమి
దేవకోటి నెల్ల రావించి యంచితశ్రద్ధఁ జేయఁ దొడఁగె శ్రాద్ధవిధులు. 133

సీ. కనకాదివస్తువుల్ గడు వేడ్క ధర్మనందనుఁడు వుత్తేర నుదాత్తభంగి
బాహ్లికునకు గంగపట్టికి సోమదత్తునకుఁ దదీయపుత్త్రునకుఁ దొలుత
[1]నంచితశ్రాద్ధంబు లాచరించె సుయోధనాదికుమారుల కందఱకును
జేర్వేర క్రియ[2]లు నీప్సితవిధంబులఁ దగ నొనరించె సింధురాజునకుఁ దక్క

ఆ. గలుగుబంధులకును వలయురాజులకును ద్రోణునకును బుద్ధిఁ దోఁచినట్టి
యిష్టజనములకు నహీనభవ్యప్రకారములఁ బారలౌకికము లొనర్చె. 134

చ. అతులితరత్నకాంచనగవాశ్వవిభూషణవస్త్రకన్యకా
క్షితిముఖవస్తుదానములు కీర్తన కెక్కఁగ నవ్విభుండు సు
వ్రతుఁ డయి చేసెఁ బంచదశవాసరముల్ నిజదానలౌల్య మ
ప్రతిహతవృత్తిఁ జెల్ల విని పాండుసుతాగ్రణి ప్రీతిఁ బొందఁగన్. 135

ఆ. భూమిదానవిధులు భూవర యొకమాత్ర నంబికాతనూజుఁ డాచరింప
నంతఁ బోక యూళు లగ్రజన్ములకు నీ నతనిఁ బనిచెఁ బాండవాగ్రజుండు. 136

ధృతరాష్ట్రుఁడు గాంధారీసహితుం డై వనంబునకుఁ బోవుట.

వ. పనిచినం బ్రియంబు పెంపున హృదయంబు పల్లవింప నాభూవల్లభుం డనేక గ్రామంబు లగ్రహారంబులు గావించె గాంధారరాజు మొద లయిననిజబంధువులకు బహులదక్షిణలు గాఁ బారలౌకికక్రియలు సేసె నిట్లు ధృతరాష్ట్రుండు భారతరణంబున మరణంబు నొందినబంధులోకంబునకుం బుణ్యలోకసాఖ్యాతిశయపదంబు లగుపరమశ్రాద్ధంబులు నిర్వర్తించి కృతకృత్యుం డై సర్వకృత్యంబులుం జలిపి పాడ్యమినాఁడు రేపకడ ఋత్విక్సమేతుం డై యిష్టి నడపి పాండవులను దక్కటిబంధువులను మిత్త్రులను రావించి వనవాసంబునకు సంకల్పంబు సేసి సకలభృత్యజనంబులకు సర్వాధనంబు లిచ్చి గాంధారీసమన్వితుం డై వల్కలాజినంబులు ధరియించి యక్షతగంధపుష్పంబులఁ గృహంబుఁ బూజించి సర్వపదార్థంబులుం బరిత్యజించి [3]యద్దేవియుఁ గదిసి నడవ యాజకు

1 నర్థిమై శ్రాద్ధంబు. 2 లతిసీప్సితవిధంబుల, నొనరించె. 3 తనదేవియుఁ.

లగ్నులు నుపకరణంబులును ధరియించి ముందటం జేరువ నరుగ నగరు వెడలె నట్టియెడ నేతెంచి. 137

క. గొంతి మొదలైనకౌరవ,కాంతాజను లెల్ల నెవ్వగలఁ బొగులుచుఁ బ
[1]త్క్షాంతంబుల బాష్పసలిల,సంతానము లురులఁ దోన చనుదేరంగన్. 138

వ. అజ్జనపతి సను చుండె. 139

తే. పాండవాగ్రజుఁ డక్కురుభర్తవలను, [2]శోకదీనుఁడై తప్పకచూచి యేడ్చి
హామహారాజముఖ్య యెందరిగె దనుచు, నొడలు కంపింపఁజదికిలఁబడియె నధిప.

క. నరుఁ డనునయించె వెస న,న్నరపతి నెత్తుచును దా ననయముఁ వసటం
బురపురఁ బొక్కెం గురుభూ,వర యద్దెస తెఱఁగు రాదు వాక్రువ్వంగన్. 141

వ. భీమసేననకులసహదేవులును గృపయుయుత్సుసంజయులును ధౌమ్యాదిధరణీసురులును శోకవ్యాకులత్వంబు నొందిరి గొంతి యడలుచు గాంధారికరంబు నిజస్కంధంబున నిడికొని నడవ నయ్యంధనృపతి గాంధారీస్కంధభాగకలితబాహుండై పోవు చుండె నప్పుడు పాంచాలియు సుభద్రయుఁ జిత్రాంగదయు నులూపియు సపుత్త్ర యగునుత్తరయు మఱియుం గలయట్టిమగువలుం గురరీనిచయనాదంబుల చందంబు దోఁప నాక్రందనంబు సేసి రయ్యవస్థ జూదంబునాఁడు పాండవులు పురంబు వెలువడినప్పటిదశం బోలి యుండె నట్లు ధృతరాష్ట్రుకాననగమనంబు నిశ్చితం బగుటయు నాబాలవృద్ధంబుగాఁ బురజనంబు గనుంగొనం జనుదెంచిన.

ఆ. వచ్చి రెండకన్ను వానకన్నును నెఱుం,గనిపురంధ్రు లెల్లఁ గరము వంతఁ
దలరునంతరంగములతోడ నక్కురు,వృద్ధుఁ జూడ నార్తివికలగతుల. 143

క. నేలను హర్మ్యంబులపై, నోలి నిలిచి చూచుమానవోత్కరములశో
కాలాప [3]విలాపంబులు, నేలకు మింటికిని నడుము నిండి చెలంగెన్. 144

వ. ధృతరాష్ట్రుండును బురద్వారంబు నిర్గమించు చుండి సకలపౌరజనంబుల నిలువం బనిచె విదురుం డక్కురువృద్ధునితోడ వనంబున కరుగుటకు దృఢనిశ్చయుండై పలికె సంజయుండు నవ్విధంబువాఁ డయ్యెఁ గృపాచార్యుండును యుయుత్సుఁడు నత్తెఱంగుమాట లాడిన నాంబికేయుండు వారిని వారించి ధర్మనందనున కప్పగించి నిలిపి కొడండ్ర నెల్లను సముచితవచనంబుల మరల నియమించినవార లావైచిత్రవీర్యునకు గాంధారికిం బ్రణమిల్లి బాష్పంబులు వదనంబున వెల్లిగొనుచుండ వీడ్కొనియును బాండురాజమహిషిం జూచికొని వెనుకం జనుచుండి రాసమయంబున నజాతశత్త్రుం డాగొంతి కి ట్లనియె. 145

క. మాయయ్య కాననమునకుఁ, బోయెడు నే నితనితోడఁ బోయెద శుశ్రూ
షాయత్తుఁడనై యుండెద, నీయువిదలఁ గొనుచు మగిడి యేఁగుము తల్లీ. 146

చ. అనుటయు గొంతి యక్కురుకులాగ్రణి కిట్లను నీవు దోడఁ గా

---

1 క్షాంతిముల. బాష్పజలకణ, సంతానము. 2 శోకవీనుఁ డై. 3 విరావంబులు.

వనమున కేఁగుదెంచుట జనస్తవనీయచరిత్రుఁ డివ్విభుం
డనుమతి సేయునే యుడుగు మాపని యియ్యమ యత్త నాకు నీ
మనుజవిభుండు మామ గరిమంబుగ వీరలఁ గొల్చి పోయెదన్. 147

తే. ఇతని కియ్యమకును విను మేన చువ్వె, వలఁతి శుశ్రూషసేయంగ వత్స మీర
లాపనికి నేర్తురే వీర లడవి కరుగ, నింట నుండఁగ నామన మియ్యకొనునె. 148

వ. అనిన నాధర్మపుత్త్రుండును దమ్ములు నుచితవచనంబుల వేఁడికొనిన నద్దేవి య
గ్రతనయుం గనుంగొని. 149

క. వీరలయెడఁ గొడుకా [1]యుప, చారంబులు వలుకుదునె విచారము విడు మే
నేరూపంబున నిలువన, గారవమున నిది వ్రతంబు గాఁ గైకొంటిన్. 150

వ. అని పలికి నిజస్కంధంబున నున్నగాంధారికరంబుఁ గరంబు నయంబునం బాపి
యతనిదిక్కు మొగం బై. 151

క. నీ వేమియు ననకుము సహ, దేవుని నేమఱక యరయు దినకరసుతునిన్
భావమునఁ దలఁపు మేనా, దేవసమునిఫుట్టు వడఁచితిం గపటమునన్. 152

క. అది పాపము దానికి నా, మది నెప్పుడు వగతు విమలమానస యక్కొ
డు దొలంగునట్లుగా స, త్పదార్థదానములు సేయు తాత్పర్యమునన్. 153

ఆ. అవ్విధమునఁ గర్ణుఁ డాఱడిఁ బోయిన, నాదుమానసంబు వోదు నూఱు
పఱియ లైతలంప బలుతాఁతఁ జేసిన, వారుఁ గాఁగ వలయు వంశపర్య. 154

క. నీవును దమ్ములు భక్తిభ, రావేశముతోడఁ దలఁపుఁ డమ్మహితాత్మున్
ద్రోవది నెప్పుడు దృఢసం, భావన మన్నింపు మయ్య పౌరవముఖ్యా. 155

క. భీమార్జుననకులమనఁగ, కామంబులు సఫలతాప్రకాశంబులు గా
భూమీశ యరసి యొనరుపు, మేమిట నేమఱకు ధర్మ మిల యరయునెడన్. 156

వ. అని పలికి నానిశ్చయంబు శిథిలంబు గాదు మీరు మరలుం డని పలికిన బాండ
వాగ్రజుండు విషాదం బంది యూరకుండె భీమాదులు డెందంబులు గొందలం
బంద నశ్రు లొలుకం దలలు వాంచి రిట్లమ్మొత్తంబుగ మనంబు[2]గుదివడుచు మం
దం బై చెల్ల ధృతరాష్ట్రుండు [3]గొండొకయెడ గలుగం జనియె నాధర్మతనయుం
డు దల్లియాననం బాలోకించి. 157

ధర్మరాజు కుంతిని వనంబునకుఁ బోవల దని ప్రార్థించుట.

సీ. ఇది యేమి సేయంగ నెత్తికొంటిమ్మాట, యాడకు మేను ని న్నడవి కేఁగఁ
బనుతునే మముఁ దొల్లి పనిచి పనుల్ గొను, భంగిన సామ్రాజ్యభారనిర్వ
హణము తెలుంగును నప్పటి కప్పటి, కిట్లని యానతి యిచ్చి నడపఁ
బంపక యున్న నొప్పమి రాదె మాకు ము, న్నీవును గృష్ణుండు నేవిధమున
తే. నడపితిరి కార్య మెఱుఁగవే యడలు నెల్లి

1 యుప, చారంబులు. 2 సుడివడుచు. 3 గొందుకయెడ.

మమ్ముఁ బాంచాలి నిటు ముంచి యమ్మ యడవి
నెట్టు లుండెద వనఁగ నయ్యింతి బాష్ప
పూర్ణనయన యై యూరకపోవు చుండె. 158

ఉ. అయ్యమలాత్మతోడఁ బవనాత్మజుఁ డిట్లను ధర్మపుత్త్రు నీ
వెయ్యది యుక్తహేతువుగ నిమ్మెయిఁ బాసెదు నీదుపన్నునం
గయ్యము సేసి భూపతినికాయములం బరిమార్చిఁ దల్లి నీ
కియ్యనలక్ష్మి నూఁది [1]చరియింపక యిప్పుడు వాయఁ బాడియే. 159

క. మనమునఁ దోఁచినదానము, లనుదినమును జేయుచును సమాశ్రితజనులం
బెనుచుచు బంధుబఁ బ్రోచుచు, జననుతచరితమునఁ బరఁగు సౌజన్యనిధీ. 160

క. వనమున మాద్రీపుత్త్రులు, వెనుఁబడుటకుఁ దలరి తల్లి విక్రమమునకుం
గానకొల్పి తిట్లు వీరల, ననూనదుఃఖముల ముంచి యరుగం దగునే. 161

వ. అనియె నట్టియెడ. 162

క. ద్రోవదియు సుభద్రయు శో,కావేశం బడర మోము లశ్రులఁ దోఁగం
గా వెక్కి వెక్కి యేడ్చిరి, భూవర పాండుక్షితీశపుత్త్రులు నేడ్వన్. 163

క. పరిజనములు గన్నీళ్లులు, దొరఁగఁగ [2]నడ లొంది వారితోడం జని రి
ప్పురుసునఁ దనదుతనూజులు, మరలమికిం బాండురాజమహిషి మఱుఁగుచున్.

వ. తెగ నాడ కున్నఁ బోవ రసి కన్నీరు దుడిచికొని వారలం గలయం గనుంగొని
వారలు విను చుండం దత్పరిజనంబులతోడ. 165

సీ. దుస్స్యూతమునఁ దారు దూలపోవుటయును, నాసభ నపకీర్తి యగుతెఱంగు
వాటిల్లుటయుఁ బెక్కుభంగుల నడవుల, నిడుమలఁ బడుటయు నే సహింపఁ
జాలక కార్యంబు చర్చించి సంధిమై, నొవ్వని వా రెల్ల నవ్వఁ దలలు
వంచి కౌరవులలో వర్తింప నే లని, హరితోడ నాడితి నవ్విధమున

ఆ. మాననీయు ధర్మసూను నాగాయుత, బలుని భీము శత్త్రుభంజనైక
శీలుఁ బార్థు శౌర్యలోలురఁ గవల దైన్యంబు నొందఁ జూచు టర్హ మగునె.

వ. అని ధర్మతనయువదనంబు వీక్షించి పాంచాలిం జూపి. 167

సీ. గౌరవంబున సుకుమారత్వమున నొప్పు, నిప్పొల్తిఁ దల వట్టి యీడ్చి తెచ్చి
సభలోన నట్లు దుశ్శాసనుం డవమాన, పెట్టంగ నచ్చటి పెద్ద లెల్లఁ
బలుకక యుండ నబ్బన్నంబునకు నోర్వ, వలసె మీ కప్పటి కలఁకు తేజ
నీతేజ మట్టులు నీ ఱయి పోయినఁ, బాండునికులము సెప్పంగఁ జూప

తే. లేక[3] పోదె యిబ్భంగిఁ బల్కితి ముకుందు,తోడ నేను మీరెమ్మెయియూఢికెక్కి
వెలుగఁ గోరుటకతమునఁ దలఁచి దాని, ననిలసుతుఁడెత్తిపెట్టనే మఱఁగఁగలదు.

---

1 చరియింపఁగ నిప్పుడు. 2 నడలొంద వారి. 3 పోక కబ్భంగిఁ.

వ. అనిన విని ధర్మసుతుండును భీముండును సిగ్గువడి రిట్లు వలికి గొంతి యి
మ్మాటకు భీముచిత్తం బెట్లగునో యనుతలంపున ధర్మసుతున కతనిం జూపి.

ఉ. నామది నొండు లేదు విను నవ్విభి నీతనితోడ నీదుల
క్ష్మీమహిమన్ మనం బలరఁ జేసితి నుత్తమదానముల్ జన
స్తోమనుతంబు గా నడపఁ జూచితి జన్నము గన్నులార నిం
కేమిగొఱంత నా కుడుగ నెట్లును బోదు నరణ్యవృత్తికిన్. 170

తే. రాజ్యఫలము గామింపఁ బుత్రా సమగ్ర,తపమునకు ఫల మైనయుత్తమగతిప్ర
సిద్ధి గోరుదు నది గల్గఁ జేత కిట్టి, తోడు మతి నాకుఁ గలుగునే దురితదూర.

క. కురురాజునకును దేవికిఁ, బరిచర్య లొనర్చుచుం దపంబునఁ గృశతం
బౌరయుతనువుతోఁ గడపెదఁ, గరమునియతి నింకఁ గలుగుకాలము వత్సా.

వ. మీరు మరలుం డనియె నట్టియెడ నప్పాండురాజమహిషి దమతోడ వన
వాసంబున కై వచ్చుటకుం గడంగుటయు దాని కొడంబడక పాండవులు దగు
పలుకులం బ్రార్థించుటయు నెఱుంగుం గావున ధృతరాష్ట్రుండు ధర్మతనయుం
డెట్లు సెప్పె నట్లు సేయు మని విదురసంజయులచేత నద్దేవికిఁ జెప్పి పుత్తెంచిన
వార లేతెంచి యబ్బంగి సెప్పినను వదలక వారిపలుకు లాయును వారించి దృఢ
నిశ్చయంబునఁ గొడుకులఁ గోడండ్రను దక్కటిబంధుజనులను సర్వభరత
భార్యలను బరిజనంబులను గలయం గనుంగొని యిక్లేల వచ్చెదరు నిలువుండు
సుఖుల రై యుండుం డనుటయు. 173

క. హృదయములు దలర నందఱుఁ, బ్రదక్షిణము గాఁగ నేడ్పుఁ గ్రందిపలుకు లె
ల్లదెసలఁ జెలఁగఁ దిరిగి త,త్పదంబులకు నెఱఁగి వంతఁ దనువులు దూలన్. 174

వ. నిలిచి రందుఁ బాండవు లేవురుం బాండురాజమహిషి ననుప మఱియుం జని
యాయమను ధృతరాష్ట్రగాంధారులను గలపి వారల నిరువుర నుద్దేశించి మీరు
వనంబునకుం బోయి తానును లే కున్న మా కెట్లు కాలంబు గడప వచ్చు
ననుతలంపునం దన్ను నెంత ప్రార్థించినను గొంతి నిలుచుట కొడం బడ దయ్యె
నీసాధ్వికి బుద్ధి సెప్పికొనుచుం బరిచర్య సేయించుకొం డని యప్పగించి యా
రాజునకు నద్దేవికిం గుంతికిం బ్రదక్షిణంబు సేసి దండప్రణామంబు లాచరించిన
దీవించి వా రామంత్రణంబు సేయ నాధర్మపుత్రాదు లశ్రుప్లావితంబు లగువద
నంబులతోడ మరలి వనితాజనంబులం దోడ్కొని. 175

తే. పొగులుచును నల్లనల్లన పురికి నరిగి
[1]రదియు నుమ్మలికంబు ప్రో వైనయట్లు
-సూడఁ గూడక యుండంగఁ జొచ్చి రాత్మ
మందిరము లందఱును బుధమాన్యచరిత. 176

---

1 వ్యథయు నుమ్మలికంబు,

వ. అట్లు పురప్రవేశంబు సేసి ధర్మనందనుండును దమ్ములుం దగినవర్తనంబుల నుండి రట యక్కురువృద్ధుండు నిశ్చింతుం డై గాంధారియుం గుంతియు విదుర సంజయులు నగ్నిహోత్రంబునకు వలయుఋత్విగ్జనంబులతోడ నరుగుదేర నలయక భాగీరథీతీరంబునకుం బోయి యొక్కయోగ్యప్రదేశంబున విడిసెఁ దదనంతరంబ యతండు. 177

క. స్నానాదికవిహితానుష్ఠానంబులు నడపి శ్రుతివిశారదభూదే
వానీకప్రణయనమున, మానితరుచి వెలుఁగుచున్న మహితాగ్నులకున్. 178

తే. అర్చ లిచ్చి హోమంబు సమంచితముగఁ, జలిపి యెల్లవారలకుభోజనముసంఘ
టించి యాహారవిధి యాచరించి విదుర, సంజయులయొనర్చినదర్భశయ్య నుండె.

ధృతరాష్ట్రుఁడు శతయూపరాజర్షి యాశ్రమంబున వసియించుట.

వ. ఆశయ్యకు ననతిదూరంబునం గల్పితం బైనతల్పంబున గాంధారియుం గద నంతరసన్నిహితశయనంబున గొంతియు నింత నంత విదురసంజయులును జుట్టం దమకుఁ జూడం బోలినచోటుల యాజకజనంబును విశ్రమించి రట్లద్దినశేషంబు సనిన సాయంతనకృత్యంబులు సలిపి రయ్యామిని యచ్చటఁ గడపి సూర్యోదయసమయంబునం గాలోచితకరణీయంబులు నిర్వర్తించి యాంబికేయుండు దనవారును దానును గంగానది యుత్తరించి చని కురుక్షేత్రంబుఁ బ్రవేశించి యొక్కపుణ్యాశ్రమంబునుపాంతంబునం దరుచ్ఛాయాశీతలం బైన సికతాతలంబున నాసీనుం డయ్యె నట్లక్కురురాజు నిజాశ్రమప్రదేశంబునకు వచ్చుట శతయూపనామధేయుండును గేకయవంశవర్యుండును దపోధుర్యుండును నైనరాజర్షిసత్తముండు విని యయ్యెడకు వచ్చి. 180

క. కని గారవంబునం దోడ్కొని చని యర్ఘ్యాదివిధు లకుంఠితవినయం
బున నడపిన నయ్యాశ్రమమున నతఁడు వసింపఁ గోరె భూపవరేణ్యా. 181

క. కోరిన విదురాదులు నా, కౌరవపతితలఁపు మేలుగాఁ గొని తగ న
చ్చేరువను బర్ణశాలలు, వే రచియించి రుచితంపువిధమున నధిపా. 182

వ. అం దక్కురువిభుండు దానును గాంధారియుఁ జీరాజినవసనులును సువ్రతపరులు నగుచుఁ గుంతీవిదురసంజయులతో వసియించి తపం బాచరింప యాజకులు నిజకృత్యంబులు నడపుచుండి రిట్లు నియమనిష్ఠ లతిశయిల్ల నాభూవల్లభుం డచ్చటిమును ల(చ్చెరు వందన)చ్చేరు వ నతితీవ్రతపశ్చరణంబున నిజాంగంబు నిర్మాంసత్వంబునం జర్మాస్థులు గదియునట్టి కార్శ్యంబు దనకు నొప్పుగా వర్తిల్లె నని యిట్లు ధృతరాష్ట్రువృత్తాంతంబు సెప్పిన విని యవ్విచిత్రవీర్యనందనుండు పదంపడి యెట్టివాఁ డయ్యె మునీంద్రా యెఱిఁగింపు మనుటయు.

శా. ఆశాపాశవిమోచనోపకరణవ్యాకోచహృద్ధామ సం
క్లేశోత్సారకదివ్యనామ వరదృగ్లీలాప్తనిస్సీమల

త్ర్యక్షుంభత్సురలోకచక్రపరశు చ్ఛిన్నాసురానీక వి
ద్యాశోభాస్ఫురణాకృతీ శమదమానంతర్యభాస్వీకృతీ. 184

క. మునిహృదయనిలయపాదా, వినతజనావనవినోద విద్యావిద్యా
ఘనచింతాంతికదూరల, సన వీతస్ఫీతసామజత్వగ్వసనా. 185

మాలిని. అపరిమితవిభూతీ యప్రమత్తానుయాతీ
లపననిభృతవేదా లక్షణాస్వైరనాదా
జపపరవరదాయీ సర్వవిద్యావిధాయీ
విపులకృపకటాక్షా విశ్వసంహ్లాదదక్షా. 186

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యాశ్రమవాసపర్వంబు నందుఁ బ్రథమాశ్వాసము. 187

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆశ్రమవాసపర్వము, ద్వితీయాశ్వాసము.

శ్రీ సంబంధాయుష్యగు
తాసిద్ధిదచరణపద్మ దాంత్యుష్మీల
ధ్రీసద్మ శాంతిసేవ్యా
వ్యాసాదిమునీంద్రభావ్య హరిహరనాథా. 1

ధృతరాష్ట్రుపాలికి నారదుండు మునులతో వచ్చి యత్తపోవనమహిమ సెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు వైచిత్రవీర్యుండు పరమ తపోధుర్యుండయి యుండె నంత నొక్కనాఁడు నారద పర్వత దేవల మాంజా యను లక్ష్మీనాయకుం జూచువేడ్క నయ్యాశ్రమంబునకుం జనుదెంచిన. 2

క. శతయూపుఁడు నయ్యెడకుం, గుతుకంబున వచ్చె వారిఁ గుంతి వినయసం
భృతహృదయాంజలిను సమర్చితులుగఁ జేసెఁ బ్రహృష్టచేతసు లగుచున్. 3

వ. ధృతరాష్ట్రుకడకుం బోయిన నతండు వినయసంభ్రమంబులతో వినతుండైన దీవన లిచ్చి యతనిపెట్టించినదర్భాసనంబుల నాసీనులై యుచితసల్లాపంబులు సేయుసమయంబున నారదుం డన్నరనాథుతోడ [1]శతయూపనామధేయుం డయిన ధరాధిపుపితామహుం డగుసహస్రచిత్యుఁ డనుమహారాజు దనపెద్దకొడుకైన శతచిత్యునందు రాజ్యభారం బిడి యియ్యాశ్రమంబునకు వచ్చి తపశ్చరణంబున దుశ్చ్యవనసఖత్వంబు వడసె మఱియును వృషధ్రుండును శైలాలయుండును బురుకుత్సుండు నిందుఁ దపంబు సేసి యింద్రలోకంబు వడసి రారాజర్షిసత్తముల నెల్లను నే నీలోకంబున మెలంగుచుండి యియ్యెడం గంటి నయ్యెడం జూచితి నిది యితరదుష్ప్రాప్యం బయినపుణ్యప్రదేశంబు నీకుం గృష్ణద్వైపాయను ప్రసాదంబున నిచ్చట వసియింప సంభవించె నని పలికి వెండియు. 4

సీ. ధరణీశ యిచ్చటితపమున నీవు నానృపులయట్టుల విశిష్టపుఁబదంబుఁ

---

1 శతజిహ్వాను...ధరాధిపునప్త యగుసహస్ర.

గండు నీతోడ గాంధారియును వచ్చు,మీకు శుశ్రూష యమేయభక్తిఁ
జేసి కుంతియుఁ బతిఁ జేరంగ నరుగు న,ప్పాండుభూపతి సురపతిసమీప
మున నుండియెప్పుడు నినుఁ దలంచు నతండు, వోఁడిమి సేయఁగలాఁడు నీకు
ఆ. ధర్మమూర్తి యైనధర్మసూనుఁడు దన,యాత్మ గాన విదురుఁ డన్నరేంద్రు
వినుతతనువుఁ దగఁ బ్రవేశించు సంజయుఁ, డతులనాకలోకగతి వెలుంగు. 5
వ. అనిన విని యాంబికేయుండు గాంధారీకుంతీసమేతంబుగా సంతోషంబు నొందె
నచ్చటియుండఱును బ్రీతాత్ములై రప్పుడు. 6
క. శతయూపుఁడు నారదుతో, నతులజ్ఞానాభిరామ యడిగెద నిన్నుం
గుతుకంబున నొక్కటి నీ,వితతకృపం దెలియఁ జెప్పవే నాకనఘన్. 7
వ. ఆదేవముని నీయడుగఁదలంచినది యెయ్యది యడుగు మనిన నతం డిక్కురుపతి
సుగతి గను నని నిర్దేశించితి తద్విశేషంబు విన వలతు వివరింపు మనుటయు. 8

→ నారదుఁడు శతయూపునితో ధృతరాష్ట్రాదులు సుగతిఁ బొందెదరంగు చెప్పుట ←

సీ. అసంయమీశ్వరుం డాతని కట్లను, నిచ్చలు నేను మహేంద్రుకడకు
నరిగి సంభాషణ మాచరించుచు నుండ, నాసభ నిక్కురవాధినాథు
వలనివార్తలు పుట్టి యలఘుతపోవృత్తి, నిష్ఠాతిశయము వర్ణించి రప్పు
డవ్యాసపుఁడు చెప్పె ననఘ నాతో ముని,జాతుఁడు ధృతరాష్ట్ర జనవిభుండు
తే. తపముమూఁడేఁడులొనరించి తాను సతియు, దేహములువిడ్చి ధనదనాథుని చెలిమి
నతిశయిల్లు దివ్యాభరణాభిరాముఁడై విమానవిహారవ్యాప్తాత్ముఁ డగుచు. 9
క. అని పాండునిమది ప్రమదం,బునఁ దేలఁగఁ జెప్పె నను మోదము ధృతరా
ష్ట్రుని నెమ్మనమున నిండా,రె నఖిలజనచిత్తములను బ్రియము దలిర్చెన్. 10
వ. ఇట్లు సద్గోష్ఠి నడపి యత్తాపసోత్తము లక్కురుపతిసత్తము నభినందించి యా
మంత్రణంబు సేసి నిజనివాసంబులకుం జని రక్కాలంబున. 11
సీ. పాండుపుత్త్రులు దల్లిఁ బలుమఱుఁ దలఁచుచు,వగతురు ధృతరాష్ట్రునలన సుబల
నందన దెసను మనం బిడి చింతింతు,రట్ల పౌరులు వంత నారఁ గూరి
వృద్ధుండు ధృతరాష్ట్రవిభుఁడు సుఖార్హుఁడు, విగతజనం బైనవిపినభూమి
నెత్తెఱంగున వసియించు గాంధారియుఁ, గుంతియు నత్యంత కోమలాంగు
తే. లడవి [1]నుండంగ నెట్లొర్తు రకట యిట్టి
కొడుకులను రాజ్యసౌఖ్యంబు విడిచి యట్లు
సనునె యక్కుంతిభోజునితనయ జనని
దొఱఁగి పోవుట కెంత గుందుదురొ వీరు. 12
క. ఆయాసంబున విదురుని, కాయము సంజయునిమేనుఁ గంగక యున్నే
పోయిరి ధృతరాష్ట్రమహీ,నాయకుపై భక్తిఁ గాననమున వసింపన్. 13
క. అని యొండొరువులతోడ,న్ననట యొసఁగఁ బలుకుదురు మనంబులఁ గుంతీ

1 పాలైన నెట్లోర్తు...ఘనరాజ్యంబు విడిచి.

తనయులు మాతృవియుక్తత, కనయము నడలుదురు కౌరవాన్వయముఖ్యా. 14

సీ. ధర్మపుత్త్రాదులందఱు నొక్కచో నుండి, ధృతరాష్ట్రు నాతని దేవిఁ బేరు
కొని వారికొడుకులెల్లను ద్రుంగి రని వార, లతివృద్ధు లిమ్మెయి నడవిఁ గలసి
యున్నా రనియు నింక నెన్నాళ్లు లుండెడి, గొంతి వనంబునఁ గూర దినుచు
ననియును బంధుల నదయతఁ దునిమితి, మలుక ధైర్యంబున నడఁప మైతి

తే. మనియు నభిమన్యు వీరుని నతనితమ్ముఁ
గుఱ్ఱలను గర్ణు నాఱడి గోలుపోయి
యొంటి వడితి [1]మనియుఁ గడు నుమ్మలంపు
మాట లాడుదు ర్పరిజనుల్ మఱుఁగుచుండ. 15

వ. ఇట్లనుదినంబును ఘనచింతాక్రాంతులై యలంత నొందుదురు. 16

చ. విదురుని సంజయుం దలఁచి వేదనఁ బొందుదు రట్లు నెవ్వగల్
హృదయముఁ గుందఁ జేయఁ జెలు వేద మనోజ్ఞములైన భోగము
ల్వదలి వినోదముల్ సలుపులాలసితం బెడఁబాసి రాజ్యసం
పద నరయం దలం పెడలి పాటటి యుండుదు రేమి సెప్పుదున్. 17

క. ద్రౌపదియు సుభద్రయు సంతాపం బందుదురు పాండుతనయులు దలరన్
భూపాల భవజ్జనకుని,నూపంకజమానసముల శోకము నదుమున్. 18

ఆ. పరమధీరులైన పాండుతనూభవు, లిట్లు ధైర్యసార మెడలి వికల
బుద్ధు లగుచు నుండి పోవం గడంగి ర,య్యంధనృపతిఁ జూడ నధిపముఖ్య. 19

వ. అట్టియెడ సహదేవుండు పాండవాగ్రజునకుం బ్రణమిల్లి భరితవినయుండై. 20

క. ఏను మును చెప్ప నెఱిచితిఁ, గాని యధిప గొంతిఁ జూడఁ గాఁ జను టర్హం
బైనపని యింత కేదెస, బా నొందునొ విపినవాసదాస్థిన్నత్వమునన్. 21

తే. గొంతిప్రాణంబుతో నుండఁ గురువరేణ్య
యచ్చటికిఁ జని యొకమరి యస్మహాను
భావ దర్శింప వలపదె బావ నప్ప
ననుసరించుచు నెట్లున్న యదియొ నాథ్వ. 22

క. ధృతరాష్ట్రుఁడు గాంధారియు, నతిమృదులాంగకులు వల్కలాజినధరులై
వ్రతచర్యల వన్యాహారత నలఁగుచు నున్నవారు రాజవరేణ్యా. 23

ఉ. వారలఁ జూడఁ బోఁ దగు నవశ్యము దుర్దశ పుట్టకుండ మున్
మీరని చెప్ప నప్పుడు సమీపమునం జెవి దార్చి నెవ్వగం
గూరుచు నున్న ద్రౌపది యగుం గరణీయము బంధుదుఃఖసం
తారక మీకు నీతఁ డుచితంబుగఁ జెప్పినకార్య మెమ్మెయిన్. 24

తే. గొంతికోడండ్రు రెల్లను గురువరేణ్య, యెత్తినడుగుల నున్నవా రత్తపస్వి

---

1 మ యనియును నుమ్మలంపు.

నీవరిష్ఠ దర్శింపంగఁ బోవఁ గోరి, యనియె నట్టు లయ్యెరువురు నాడుటయును.

—పాండవులు బంధుసహితంబుగా ధృతరాష్ట్రుఁ జూడఁ బోవుట.—

వ. అమ్మానవనాథుండు గాననగమనంబు నిశ్చయించి పడవాళ్లం బిలిపించి ధృత
రాష్ట్రుఁ దర్శింపం బోవ మనతిమహాళంబును బ్రధానచతురంగసముదీర్ణభంగి
కంబునుం గా బలంబుల సమకట్టుం డందలంబులునుం బొటబండ్లునుం గాఁ
బెక్కాయితంబు సేయుం డనేకశకటంబులుం బటకుటీరప్రకరంబును నానా
విధభక్ష్యభోజ్యంబులునుం గొనివచ్చునట్లుగా నిపుణపరిచారకుల నియమింపుఁడు
పౌరజనంబు లారాజుం జూచువేడ్క నెవ్వరు వచ్చినను వారలయోగక్షేమంబు
లరసి సురక్షితంబుగా నడపింపం దగువారి నియోగింపుం డెల్లి పయనం బని
చాటింపుం డని పనిచిన వార లట్లు సేయ మఱునాఁడు యుయుత్సునిం గృపా
చార్యుని ధౌమ్యుని రావించి మీరు పురరక్షణంబునకు నిలువుం డని య
త్యాదరంబునం జెప్పి. 26

సీ. [1]ఏనికగములతో నేతెమ్ము నీ వని, బాహుదర్పోజ్జ్వలుఁ బవనతనయుఁ
దేరులగమి సెలు వారు నీచే నని, దేవసమాను గాండీవధరుని
గుఱ్ఱపుదళముల కొమరు నీకలవడు, నని చారుతనుమనోహరు నకులుఁ
గాల్బల మొఱుగు నీకలసివచ్చుట నని, సన్నుతచేష్టితుఁ బిన్నతమ్ముఁ

తే. బనిచె వార లమ్మెయిఁ దూర్యనినద మెసఁగ, నాతపత్త్రాళిధ్వజవ్రాతకలిత
రత్నరోచులు రోదోంతరంబు నిండ, నరుగు దెంచిరి నైభవ మతిశయిల్ల. 27

వ: ద్రౌపదీప్రముఖవధూజనంబులనుం దక్కనుం గలభరతభార్యల నందలంబులను
[2]గునకంబుబండ్లను నిడి కొని రం డని యంతఃపురాధికారుల నబ్భూరమణుండు
నియమించిన వార లట్ల చేసిరి తానును మణిభాసమానంబును నీలవాలశోభిత
షోడశశ్వేతాశ్వవ్యూఢంబును నైనరథం బెక్కి మౌక్తికప్రాలంబమాలికా
ద్యోతితంబు లగునాతపత్త్రంబు లుల్లసిల్ల. 28

తే. వేణువీణారవంబులు వివిధగాననాదములుఁ [3]బారకారావ మేదురంబు
లగుచు వందిబృందములవాక్యాలి బెరసి, దిశలు దీటుకొనంగఁ బ్రదీప్తలీల. 29

వ. వెడల వివిధవాహనారూఢు లయి పౌరు లపూర్వరుచంశవరు ననుగమించి రత్తె
ఱంగున మొఱయుమహిమ నుజ్జ్వలుం డగుచుం జని భాగీరథి యుత్తరించి పాం
డవోత్తముండు కురుక్షేత్రంబు ప్రవేశించి చను చుండ. 30

సీ. సంయమినరుఁ డైనశతయూపమునిపతి, యాశ్రమంబునఁ దదుపాంతభాగ
మునఁ గదలీశోభియును మృగాకీర్ణంబు, నగుధృతరాష్ట్రునియాశ్రమంబు
వెలిఁగినవా రదె యిదె యంచుఁ బేర్కొని, చూపి చెప్పిన ధర్మసుతుఁడు దేరు
డిగిన భీమాదులు డిగ్గిరి వాహనంబులు సర్వజనులు నప్పురుషవరుల

---

1 ఏనికఘటలతో. 2 బాటబండ్లను. 3 జానకారావళి మేదుర.

ఆ. ననుసరించి రజ్జనాథిపుఁ డయ్యాంబి, కేయునాశ్రమంబు డాయఁ జనుచు
నచటిజనుల[1] నడిగె నయ్య వేఁడీ యని, గద్గదిక నెలుంగు గడలుకొనఁగ. 31

వ. అడిగిన వార లప్పుడమిఱేనితోడ. 32

క. యమునాస్నానంబునకును, సుమతోయాహరణమునకు సువ్రతుఁ డాసం
యమి సనియె ననుచుఁ దన్మార్గము సెప్పిరి నెమ్మిఁ దెలియఁ గౌరవముఖ్యా. 33

పాండవులు కురుక్షేత్రంబున నున్న ధృతరాష్ట్రగాంధారీకుంతుల దర్శించుట.

సీ. చెప్పినఁ బాండవు లప్పథంబున భక్తి, నరుగుచు నెదురుగ నరుగుదెంచు
నంబికానందనుఁ డాదిగాఁ గలవారిఁ, గని రప్పు డన్నలఁ గడచి శీఘ్ర
గామియై చని తల్లికాళ్లపైఁ బడి యేడ్చె, సహదేవుఁ డధికబాష్పప్లుతాస్య
యగుచు నబ్భామిని వగచుచు నాతని, నెత్తి తాఁ గౌఁగిట నిఱియఁ జేర్చి

తే. పేరుకొని చెప్పె నతని గాంధారి కంతఁ
గూడి యతఁడును దాను నక్కురుకుమారు
లక్కుమారవ్రజము నన్నియతాత్మ దేవిఁ
గాంచి [2]రనుజీవు లెఱిఁగింపఁ గౌరవేంద్ర. 34

చ. కని మఱి తల్లిపాదములఁ గ్రందుగఁ జేర్చిరి మస్తకంబు ల
వ్వనితయు నంతఱం బొదివి వత్సలతన్ మన మార్ద్రభావ మొం
ద నురులునశ్రుబిందువులదంతడిఁ జిక్కఁగఁ గౌఁగిలించివా
రినయనవారి చేఁ దుడిచి ప్రీతిగ దీవన లిచ్చె భూవరా. 53

తే. అట్టియెడఁ బాండవాగ్రజుఁ డధికవినయ, భరితుఁడై కాంచి భీమునిఁ బార్థుఁ గవలఁ
గనియె సంజయుఁ డెంతయుఁ గౌరవమున, నాదరించి రయ్యేవురు నతనిఁ బ్రీతి. 36

సీ. ద్రోవదిఁ దొట్టివధూజనంబులుఁ దక్కఁ, గలయట్టి భరతభార్యలుఁ గ్రమమునఁ
గాంచిరి కురువృద్ధుగాంధారి గొంతిని, వారలు గొని వచ్చువారి కలశ
ములు పాండురాజపుత్త్రులు పుచ్చుకొని భరి, యించిరి పురజను లెల్ల నధిక
వినయత నమ్మువ్వురను గని రవ్వేళ, నందఱు మున మంది రట్లు దగిన

ఆ. వారు బలసి యునికి వారణపురమున, నున్నయట్ల కాఁగఁ దన్నుఁ దలఁచె
మదిఁ గురూద్వహుండు నదనంతరంబ ని, జాశ్రమమున కేలమి నరుగుదెంచి. 37

ఉ. తారకశోభితాంబరవిధంబునఁ బొల్పెసఁగంగ నాశ్రమో
దారతలంబు బంధుజనతాకలనంబునఁ దాను జంద్రునో
ప్పార వహించి విస్ఫురితుఁడై తనరెం గురుభర్త వచ్చి ర
చ్చేరువఁ గల్గు తాపసులు సెచ్చెరఁ బార్థులఁ జూచు వేడుకన్. 38

వ. వచ్చినం గని వారల నెల్లను సవినయప్రణామంబులం బ్రీతులం జేసి పాండవు
లలరుమొగంబులతో ధృతరాష్ట్రుం బరివేష్టించి యుండిరి వనితాజనంబులు

1 నడిగె నయ్య యేఁడీ యని; నయ్య యెచట నున్నాఁ డని. 2 రనుచరు లెఱిఁగింపఁగా నరేంద్ర.

నొక్కవలన నిలిచి రుచితాసనంబుల నున్నయమ్మునులు సంజయు నాలోకించి
ధృతరాష్ట్రబంధుజనంబుల నందఱం బేరువేర నేర్పడ మా కెఱింగింపవే
యని యడిగిన నతండు వారల కిట్లనియె. 39

సీ. జాంబూనదచ్ఛాయ చందంబువర్ణంబు, గలిగినపలుచని గనపమేను
నుచితదీర్ఘత్వసమున్నతఘ్రాణంబు, నిడుద లైనవిశాలనేత్రములును
గంభీరవంబు రేఖయు నొప్పఁ జూడ్కికి, నెంతయు వ్రేఁ గైన యితఁడు ధర్మ
తనయుఁ డెఱ్ఱఁదనంబుఁ దనరినమూఁపులు, నాయతస్ఫీతంబు లైనబాహు
తే. వులును వెడఁదయురంబు నై పొలుచునితఁడు
భీముఁ డుజ్జ్వలసుందర శ్యామతనువు
[1]వారణేంద్రుకై వడియును వారిజముల
యట్టికనుదోయుఁ గలయితం డర్జునుండు. 40

తే. సుందరాకారమునఁ దమ కెందు సదృశు
లొరులు లేమి దెల్లం బగు చుండ గొంతి
యుభయపార్శ్వంబులందుఁ గూర్చున్నవిష్ణు
శతమఖోపముల్ వినయభూషితులు గవలు. 41

సీ. నీలోత్పలచ్ఛాయఁ బోలుమైచాయయు, నవపద్మదళములఁ దెగడుమెఱుఁగుఁ
గనుదోయి మధ్యాత్వమునకుఁ బ్రవేశించు, ప్రాయంబు నత్యభిరామమూర్తి
యులవడఁ గైకొన్న యతులితసంపద,చందంబు దోఁపించు చారుగౌర
వంబును గలుగునివ్వనిత పాంచాలి యి, య్యింతిపార్శ్వమునఁ గట్టెఱ్ఱమేను
తే. వనజసన్నిభముఖము నై యినునిమహిమ, యుజ్జ్వలాకృతి దాల్చిన ట్లున్నగాల
తాంగి నారాయణునిచెలియలు సుభద్ర, నరునివల్లభ సంయమి నాథులార. 42

ఆ. వీరికెలనఁ గనకగౌరమధూకాభ
తనువు [2]లొప్పుచున్న వనిత లురగ
పాండ్యసుతలు నరుని భార్య లులూపి చి
త్రాంగద యనఁ బరఁగు నాహ్వయములు. 43

సీ. ఇందీవరచ్ఛాయ కెన యైనచాయ నొ,ప్పినమేను గలుగునీభీతహరిణ
నయన భీమునిభార్య నవ్యచంపకదామ, గౌరాంగి యైనయి క్కమలవదన
సహదేవుగృహిణి మేచకనవకువలయ,వర్ణంబునకు సరి వచ్చుకాంతిఁ
జెలు వైనతనువునఁ బొలుచునిన్నలినాయ,తాక్షి మాద్రీదేవి యగ్రతనయ
తే. పత్ని వీరల కెలనఁ బాపటలు లేక, ధౌతసిత వస్త్రపరిధాన లై తనువుల
నిభృతి దోఁపఁగ నున్నయి న్నెలఁత లాంబి, కేయుకోడం ప్రుకరుణావిధేయులార.
తే. వీరిచందంబ యైకడుగారవమునఁ, దను సుభద్ర వొదువ నున్న తరుణి ద్రోణ

[1] వారణేంద్రునికైవడి వారిజాభి. [2] లొప్పు నున్న.

కర్ణముఖయోధవీరులఁ గలఁచి తెగిన, యట్టియభిమన్యుప్రియ యుత్తరాభిధాన.

వ. అని చూపి చెప్పె నప్పు డాంబికేయుండు గాంగేయాగ్రజున కిట్లనియె. 46

సీ. కుశలివై యుండు దే కురువంశసత్తమ, పౌరజనులు జానపదులుఁ దెఱఁగు
తో నిన్ను ననుసరింతురె తమ్ము లందఱు, సుఖ ముండురే నీదుసఖులు సుఖులె
బంధులు సంతోషభరితులే యిష్టభృత్యులు దమకైనకోర్కులు ఫలింపఁ
గ్రాలుదురే హర్షలీలలఁ బూర్వరాజన్యులనడనడి నలుపఁబడునె

ఆ. నయముతోడియప్పనముల భండారంబుఁ, బెనుతే యగ్రహారజనులమీఁద
గాలి వైన సుడియఁగా నీక యరయుదే, యనఘ పుణ్యకీర్తు లతిశయిల్ల. 47

క. మిత్రనరపతుల శాత్రవ, ధాత్రీశుల నెమ్మిఁ బరుసఁదనమున వశతా
పాత్రములుగఁ జేయుదె సుచరిత్ర యుదాసీననృపపరీక్ష నడచునే. 48

క. దేవతల నతిథులకుఁ బిత్రు, దేవతలకుఁ బూజనములఁ దృప్తి యొనర్తే
యీవసుధఁ జతుర్వర్ణజ, నావలులు నిజోచితక్రియలఁ దగ మనునే. 49

తే. బాలురకును దుర్బలులకు భామినులకు, వృద్ధులకును మనంబులవెఱపు లేని
యట్టిమెలఁకువ గలిగెడు నట్లుగాఁగ, నడచునే యాజ్ఞ పురమునఁ బుడమియందు. 50

క. అనిన విని యానృపతి య, జ్జనపతితో నిట్టు లనియె జగతీశ్వర నీ
వినుతోపదేశమున భవ, దనుయుక్తము లెల్ల నడచు నవికలభంగిన్. 51

వ. అని పలికి యిట్లనియె. 52

క. ఆయాసము [1]సాత్త్వంపని, మీయొడలు తపఃక్రియలకు మెయికొనియెనె భూ
నాయక శుశ్రూష దగం, జేయునొకో గొంతి దప్పఁ జెందక మీకున్. 53

క. మా పెద్దతల్లి యలజడి, కోపి తపోవృత్తి గడపుచున్నదియొ సుత
వ్యాపాదనకారుల మముఁ, బాపాత్ములఁ దలఁచి యెట్లు వలుకునొ మీతోన్. 54

ఆ. సంజయుండు దపముచాలికిఁ జాలి నత్తిల్లుచున్నవాఁడె ధీరచిత్తుఁ
డిచట లేఁడు విదురుఁ డెచటి కేఁగినవాఁడొ, యతనిఁ జూడవలయు నధిప నాకు.

వ. అనుటయు ధృతరాష్ట్రుఁడు ధర్మతనయుతోడ. 56

సీ. ఏఁ దపంబున కోర్తు నెంతయు శుశ్రూష, యలయక గొంతి మా కాచరించు
వినుము గాంధారియు ననఘచరిత్ర దపోనిష్ఠ కోర్చు నిమ్ముగా నీవు
మిముఁ దలంచినయప్డు మెచ్చి దీవించు సంజయుఁడు ప్రాజ్ఞుఁడు దపశ్చరణమునకు
వినుపఁడు మముఁ బాసి విదురుఁ డెచ్చటనేనిఁ, జరియించు మునిజనాశ్చర్యకారి

ఆ. యగుచు జలము లనిల మాహారముగఁ గొను
నవియు నదియుఁ గొనక యయిన నుండు
శూన్యవిపినమున విదేహస్వతంత్రసం
చారి యై వసించుఁ గౌరవేంద్ర. 57

క. ఒక్కొకమరి [2]డబ్బాటీ, చక్కటిఁ గాన నగు ననియె జనవర తోఁటన్

1 సైరింపని. 2 డబ్బాటం, జక్కటిఁ.

గ్రక్కున నప్పుడ విదురుం,డక్కౌంతేయాగ్రజున కనతిదూరమునన్. 58

వ: కాంతారధూళిమలినాంగుండును జటీభూతకేశపాశుండును దిగంబరుండును నగు విదురుం డట్లు దోఁచి యయ్యాశ్రమంబున నున్నజనంబులం గని మగిడి పోవం జూచి ధర్మతనయుండు దనయనుచరుల నిలువుం డనుచుఁ దా నొక్కరుండును సత్వరంబుగా నవ్వినతప్రభావునివెనుకం జనియె నతండు గుల్మాంతరితుం డగుచుం దోఁచుచుఁ బోవం బోవ నప్పాండవాగ్రజుం డెలుంగెత్తి యోవిదుర యో విదుర నిలు నిలు మేను యుధిష్ఠిరుండ నిన్నుఁ గాన వచ్చితినని పలుకుచుం బాటిన నమ్మహాత్ముండు మరలి కనుంగొని వివిక్తప్రదేశంబున నొక్కపాదపంబు సేరి నిలిచిన. 59

విదురుఁడు యోగమార్గంబున ధర్మరాజునందుఁ గలయుట.

సీ. ధర్మతనూజుండు దత్సమీపంబున, కేఁగి యయ్యోగికి కట్టెదుర నిలిచి
యాతండు నయనంబు లర్ధమీలితము లై, యుండంగ నూరకయున్నఁ గాంచి
నిర్మలాత్మక యేను ధర్మసూనుఁడ నన్నుఁ,గను విచ్చి చూడవే యనుడు నతఁడు
తెప్పల నెగయించి యప్పాండవోత్తముఁ, దప్పక చూచి యుదాత్తయోగ

తే. బలము గైకొని యింద్రియములను బ్రాణ
ములను నింద్రియములుఁ బ్రాణములును గలపి
నిజశరీరంబు విడిచి యానృపతితనువు
సొచ్చెఁ దేజోమయత్వవిస్ఫూర్తి మెఱయ. 60

ఆ. వినుము ధర్మపుత్త్రు తనువునఁ గొంతియు, లావు నప్పు డగ్గలంబు లయ్యె
నొలసె బుద్ధి యధికబల మట్టు లగు టతఁ,డెఱిఁగి చోద్యమందియెలమినొందె. 61

క. తదనంతరంబ యప్పుడి, విదురశవము స్రాను సెంది వికృతరహితమై
నిదురమెయి నొఱగి యున్నప,గిది నుండం జూచి యగ్నికృత్యము నడపన్. 62

చ: తలఁచిన మింట నొక్కలుఁగు ధర్మతనూజ యతిత్వగౌరవో
జ్జ్వలునికళేబరంబునకు వహ్నివిధాన మొనర్పు టర్హమే
వల దని మ్రోసె సమ్మనుజవల్లభుఁ డప్పని దక్కి పోయి భ్రా
తలకును దండ్రికిన్ సువిదితంబుగ నంతయునుం గ్రమంబునన్. 63

వ. ఎల్లవారును విను చుండం జెప్పిన నందఱు నద్భుతరసంబున మునింగిరి పదంపడి ధృతరాష్ట్రుం డామంత్రణంబు సేయ మునిజనులు నిజనివాసంబులకుం జనిరి తదనంతరంబ యాంబికేయుండు ధర్మనందనునితోడ. 64

సీ. భరతకులోత్తమ ఫలమూలముల నుప,యోగింపు మొసఁగెద మొదవి తమకు
నెయ్యది యాహార మయ్యె నాతిథ్యంబు, దానన నడపుట ధర్మసరణి
యనవుడు నట్ల కా కని ఫలంబులు మూల,ములు నుపయోగించి మోదభరితుఁ
డగుచు నప్పాండుసుతాగ్రణి యబ్బంగి, నఖిలజనములు నాహారకలన

తే. మాచరించి రయ్యెందఱు నవనిశయన
మొంది యారాత్రి నిద్రించి రుదితసూర్య
కాల మగుటయు సముచితకర్మకరణ
మనుజులును దాను నడపె నమ్మనుజవిభుఁడు. 65

వ. అట్లు కాలోచితకృత్యంబులు నడపి సహోదరసహితుండును దారోపేతుండును సర్వపరివారానుగతుండును నై యాశ్రమపథంబు గలయ మెలంగి పావన స్నానపావకార్చనజపధ్యానాదితాపసధర్మచర్యావిధంబులు నానామృగనిర్భయ సంచారప్రకారంబులు వివిధపక్షికులనిశ్శంక[1]కేళీవిభవంబులు నాలోకించి కృత ప్రాతస్సవనకరణీయుండై యున్నకురువృద్ధుకడకు వచ్చి వందనాభినందనవచనంబుల నతనియుల్లంబు పల్లవింపం జేసి యతండు వనుపఁ బవిత్రాసనోపవిష్టుండై.

చ. అనుజులుఁ దాను భక్తిమెయి నమ్మహనీయునిఁ గొల్చి యుండ న
య్యునికిఁ గనుంగొనంగఁ గర మున్సుకతన్ శతయూపుఁ డాదిగా
మునివరు లేఁగుదెంచినఁ బ్రమోదమునం గుశపీఠరాజిపై
నునుపఁగఁ బంచె గాఢవినయోక్తుల నాధృతరాష్ట్రుఁ డంతటన్. 67

వ. అట్లున్నయమ్మునిజనంబులును బాండుపుత్త్రులునుం బరమధర్మమయసంభాషణంబులు సేయుచుండ నినుండు నభోమధ్యగతుం డయ్యె నప్పు డాంబికేయుండు సవినయంబుగా నత్తాపసోత్తములతో మీకు మధ్యందినకృత్యంబు లాచరింపవలయు విజయంచేయుం డనిన వారలు నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ కౌంతేయులు మాధ్యాహ్నికకరణీయంబులు నిర్వర్తించుట కరుగుం డని పనిచె నని చెప్పిన విని జనమేజయుం డప్పాండవేయు లవ్విధంబున వనంబున నెన్నిదినంబులు నసియించి రని యడిగిన వైశంపాయనుం డతనికి ట్లనియె. 68

సీ. ధరణీశ పాండునందను లట్లు నాంతఃపు,రంబును సపరివారంబుఁ గాఁగ
నడవికి నేఁగి యయ్యంబికానందనుఁ, గాంచినదినమునఁ గరమునియతి
ఫలమూలసమితి నాఁకలి వుచ్చి భూమిశ,యనమున నిద్రించి రాగరిష్ఠుఁ
డమ్మహాత్ముల కర్థిఁ మఱునాఁ డనుజ్ఞ యిచ్చిన సుమనోజ్ఞములును

ఆ. సన్నుతములు నైనయన్నపానాదుల, ననుభవించి మృదులహరితల్ప
ముల శయించి రట్లు నెలనాళు లయ్యెడ, నతనిఁ గొల్చి యుండి రధిపముఖ్య. 69

వ. పదంపడి యొక్కనాఁ డెప్పటియట్ల పాండుపుత్త్రులు గాంధారీకుంతీసముపాసితుం డయి యున్నవిచిత్రవీర్యపుత్త్రుఁ బరివేష్టించి యుండ నవ్విశిష్టగోష్ఠికై శతయూపప్రభృతిమునివరులు సనుదెంచిన నక్కురువృద్ధుం డర్ఘ్యంబు లగు

1 కేళీభంగులు నాలో.

నాసనంబులు వెట్టించి సంభావించిన. 70

—వేదవ్యాసుఁడు పాండవసహితుండై నధృతరాష్ట్రునాశ్రమంబునకు వచ్చుట.—

సీ. సముచితంబులు సధర్మములును నైనసల్లాపముల్ సెల్లె నుల్లంబు లలర
వార లున్నెడ సత్యవతికొడుకు కందువ, కేతేర నందఱు నెదురువోయి
వినతులై భక్తిఁ దోడ్కొని వచ్చి యతులకృష్ణాజినదర్భోత్తరాసనమున
నునిచి యమ్మునివరుననుమతిఁ దమతమ, యాసనంబుల నుండి రమ్మహాత్ము
ఆ. నర్చితునిఁగఁ జేసె నాంబికేయుఁడు దద, నంతరంబ సమధికాదరమున
నతఁడు మధురమృదువిధాతుకంబుగ నమ్మహీశముఖ్యతోడ నిట్టు లనియె. 71
సీ. వనవాసమున [1]నీకు మన మలవడియెనే, నియతిమైఁ దాపసక్రియల కోర్చి
నడపెదవే పుత్త్రనాశజమైనశోకము భవదంతరంగంబునందు
లేదు గదా ధర్మవేదిని గాంధారి, యున్మలికంబు లేకున్నయదియె
నీకుఁ బరిజ్ఞాననిష్ఠ గల్గెనె గొంతి, శుశ్రూష మీకొనర్చునె తగంగ
తే. రాజ్య మొల్లక వచ్చె నరణ్యవాసమునకు నీయమ మీఁదు రాఁ దనకు నింట
నిలువఁ దగ దని యిమ్మేలు నీదుబుద్ధి, నొలసి యుండునె కౌరవకులపవిత్ర. 72
చ. అనఘ యజాతశత్రునెడ నాదరణాతిశయాన్వితంబె నీ
మనము వృకోదరుఁ నరుని మాద్రితనూజుల సత్ప్రియాభినం
దనముల గారవింతె వినుతస్థితిఁ దద్దయు నిర్మలత్వ మొం
దెనె భవదీయచిత్తమున ధీమహితా దృఢశాంతిమూలమై. 73
వ. అని యంత నిలువక. 74
ఆ. వినుము దీర్ఘవైరవృత్తియుఁ గ్రోధచింతనము లేక వాక్కు మనము నొక్క-
చంద మగుట సకలజనముల కనుబద్ధసంపదాప్తిఁ బరమసాధనంబు. 75
వ. అని చెప్పి వెండియు. 76
సీ. విదురుండు దేహంబు విడిచిన తెఱఁ గెల్ల, నెఱిఁగితె మాండవ్యుఁ డిచ్చినట్టి
పటుశాపమున శూద్రభావంబు నొందిన, ధర్మదేవత బోధనిర్మలాత్ముఁ
డైనయమ్మహనీయుఁ డట్లగు టంబుజా, సనునియాజ్ఞాపనమున విచిత్ర
వీర్యనృపాధీపవిశ్రుతక్షేత్రంబు, నందేఁ బ్రవర్తింప నధిప కలిగె
తే. ధర్మదేవతమాఱటతనువు సూవె
యీయుధిష్ఠిరునుజ్జ్వలకాయ మింత
యెఱిఁగి కాదె యమ్మహితయోగీశ్వరుఁడు స
మాస్యయోగబలంబున నితనిఁ గలసె. 77
ఆ. అట్లు దేవతామయాత్మకుఁ డైనయి, వ్విభుఁడు నిన్నుఁ బ్రేష్యవృత్తి నిట్లు
గొలిచి యునికి బుద్ధిఁ దలపోసి సంతస, మంది యుండుదే కులాగ్రగణ్య 78

1 కియ్యకొని యుండెనె మది.

వ. అనిన విని వైచిత్రవీర్యుం డప్పారాశర్యునకుఁ బరమవినయంబున ని ట్లనియె.

సీ. వనవాస మించుకయును నాకు దుఃఖంబు, సేయదు దేహంబుఁ జిత్తమును ద
పఃక్రియలకుఁ [1]బసుపడియున్నయవి నన్ను, గాంధారిఁ బుత్త్రశోకం బొకింత
యేనియుఁ బొందంగనీఁడు సభక్తిక, మైనవృత్తమున ధర్మాత్మజుండు
మునివర యితనిపై ననుజులమీఁద వత్సలము నాహృదయ మిద్ధరణివిభుఁడు

ఆ. దేవతాత్ముఁ డగుట దెల్లమై యునికి మ
ద్వచనవర్తనములవలన నితఁడ
యెఱిఁగి యుండు గొంతి తెఱఁగు శుశ్రూషయు
నద్భుతంబు ముదము నావహించు. 80

వ. నాకుం బరిజ్ఞానంబును మానసనిర్మలత్వంబును భవత్ప్రసాదంబునం గలిగెడుఁ
గాక యనియె నాసమయంబున ద్రౌపదీసుభద్రలును దక్కునుం గల్గునంగనా
జనంబులును బారాశర్యసందర్శనప్రవణత్వంబునం జనుదెంచి సభక్తికప్రణామం
బు లాచరించి యంతంత నిలిచి రయ్యెల సర్వజ్ఞానసమాననీయుండు ధృతరాష్ట్రుతోడ.

ఉ. మీయెడచింత వాయఁగ సనిహితబుద్ధి యొనర్పఁ గోరి యే
నీయెడ కిప్పు వచ్చితి నభీష్టము వేఁడుము శంక నక్కి భూ
నాయక యెల్లభంగిని మనఃప్రియముం దగ నిత్తు నన్నఁ గొం
తేయు లెలర్చి రవ్వసుమతీపతి మోదము నొందె నెంతయున్. 82

వ. వ్యాసుండు వెండియు. 83

చ. అనఘ యమానుషం బయినయట్టి వ నైనను నాతపంబు పెం
పునకు మునీంద్రు లద్భుతముఁ బొందఁగ మీ కవలీల నిత్తు నే
ననుటయు నాకునుక్కిపుఁ డాపటఁ గోరఁగ మీర లిందు వ
చ్చినకరుణామయాదరవిశేషముకంటెను మేలుఁ గల్గునే. 84

క. మానుష మైన నమానుష, మైనను బ్రార్థనకు విషయ మైనది భవదీ
యానూనకృపకు నెక్కుడు, గా నొక్కఁడుఁ గాంచ నేను గారుణ్యనిధీ. 85

ఆ. సంయమీంద్ర నాదుజన్మంబు సఫలతఁ, బొందె మీకు విమలబుద్ధి నింత
యాదరించినపుడ లే దింకఁ బరలోకభీతి ధన్యతముఁడ నైతి నేను. 86

వ. అట్లయినను మీ కొక్కటి గోరు మనిన నామనంబున నెప్పుడుం గలయది యె
ఱింగింప వలసె విన్నవించెద. 87

సీ. దుష్టచిత్తుం డగుదుర్యోధనుండు ని, ష్పాపస్వభావులఁ బాండుసుతులఁ
బరిభవించి సమస్తనరనాథు లనిఁ గరి,తురగయుతంబుగాఁ ద్రుంగఁ జేసి
ధరణిరాజ్యము గోరి గురుభీష్మకర్ణాది,సత్పురుషుల నెల్లఁ జంపికొనియె
నన్నీచునకుఁ గా మహారాజు లాంధ్రను, బిడ్డల విడిచి యభేద్యధైర్య

---

1 పాలఁ బసుపడియున్నవి, గాంధారిఁ.

తే. వృత్తి రణమృతిఁ బొంది రవ్విభుల కేది
గతియొ యిమ్మెయి మూఢులై కలనఁ బడిన
[1]కురుకుమారకు లెల్లరో పరమబోధ
మహిత యెఱుఁగనివగ పెద్ద మాన్పు మనియె. 88

వ. అనుటయు నప్పైదముడిపలుకులు విని గాంధారికిం గుంతికిం బాంచాలికి సుభద్ర
కు మఱియునుం గలయంగనలకుం జిత్తంబుల నెవ్వగలు గ్రొత్త లయ్యె నప్పు
డాసుబలనందన పట్టావృతలోచనత్వంబునన చూచి దయాధామం బై యున్న
యామామ నుద్దేశించి మోడ్చినచేతు లద్దెసకు నిగిడ్చి యి ట్లనియె. 89

సీ. మునినాథ యీరాజుతనయు లందఱును గయ్యంబునఁ దెగినది యాదిగాఁ బ
దాఱేండ్లు వగలపా లగుచుఁ దత్సన్నిధి, గల్గుట గోరులోకంబులెన్ని
యన్నియుఁ జూపంగ నైనను జాలుదు, నిర్మలతపమున పేర్మి నీవు
పుత్త్రసాన్నిధ్య మీభూపతి కొనరించు, టెంతటిపని నీకు గొంతి ద్రుపద
తే. రాజపుత్త్రి సుభద్ర కౌరవకుమార, శతముభార్యలు నూర్వురు సౌమదత్తి
పత్ని యత్తన్వియత్తయప్పడఁతియత్త, గోరుదురు యుద్ధమృతబంధుకోటిఁజూడ.

వ. అంతయును భవదీయదివ్యబోధంబు గనుచుండు. 91

క. పరమమునీంద్ర సమరమృత,కురువీరుల మామనములగో దుడుగ భవ
త్కారుణ వెలయ లోకం బచ్చెరు వందఁగఁ జూపవే విచిత్రపుమహిమన్. 92

చ. అనునెడ గొంతి వాడువదనాబ్జముతోడ మదిం దలంచెఁ గ
ర్ణుని నది యత్తపోధనవరుం డెదఁ గాంచి దయానురక్తి న
వ్వనితగుఱించి యి ట్లను భవన్మతి నొందినకోర్కి సెప్పు మే
ననఘచరిత్ర దాని ఫల మందఁగ జేసి యలంతఁ బాపెదన్. 93

వ. అనిన విని యయ్యింతి సంతసిల్లి యాసంయమివల్లభునకు దండప్రణామంబు సేసి
చేతులు మోడ్చి లజ్జాసహితం బగునంతరంగంబుతో వినయనమ్ర యగుచు
ని ట్లనియె. 94

కుంతి వేదవ్యాసునితోఁ గర్ణుఁడు దనకు జన్మించిన తెఱఁగెఱింగించుట.

సీ. దేవతలకు నీవ దేవత విట్టెని, న్నామగాఁ బడసితి మహితకరుణ
ననుఁ జూచి నాదువిన్నప మాదరింపు మేఁ, గన్యాత్వదశ నుండఁగా మదీయ
జనకునికడకుఁ గోపనుఁ డైనదుర్వాసుఁ, డన్మహాముని వచ్చె నతని సవిన
యార్చనకలనాసమారాధితుండుగాఁ, జేసితిఁ బ్రీతుఁ డై చెలువ నీకు
ఆ.- నిత్తు వరము వేఁడు మెయ్యది కోరికి, యనియె నతఁడు మీప్రియంబుకంటె
ననఘ మిగులుకోర్కియును గలదె నాకు, నంటిఁ గాని యొకఁడు నడుగ నైతి. 95

---

1 గురుకుమారుల కెట్లొకో పరమ.

వ. అమ్మాట తనమనంబునకు రానిచందంబు మొగంబునం దోఁప నత్తాపసవరుండు వరం బెల్లభంగి నొసంగక పోవ నడుగు మనుటయు వెఱచియు నాదు వేడ్క తెఱం గట్ల యగుటను బుత్త్రుం గోరితిఁ గోరిన నమ్మునిపతి యొక్క సంత్రం బను గ్రహించి దీన నీ వావహించిన దేవతలు భగవద్భాగతు లై సుతజన్మంబు గలి గింతురు విశేషించి ధర్మువునకుఁ దల్లివి గాఁ గలదాన వని పలికి యంతర్ధా నంబు సేసిన. 96

ఆ. అద్భుతమునఁ బొంది యమ్మంత్రరూప ము,ల్లమున నెప్పుడును దలంతు నొక్క నాఁడు మేఁకమీఁదఁ బోఁడిమి నే నుండి, కంటిఁ బొడుచుచున్నకమలమిత్త్రు. 97

క. కని యిది కన్యక దోషం, బని తలఁపక బాల్యసంభృతాజ్ఞానము వే డ్క నొనర్ప నావహించితి, మునిమంత్రబలమున సూర్యు మునినాథవరా. 98

తే. ఆవహించిన నద్దేవుఁ డాకసమున, నాత్మమూర్తి వర్తింప మూర్త్యంతరంబు దాల్చి నాకడ కేతెంచెఁ దక్షణంబ, నాదుచిత్త మాశ్చర్యమగ్నంబు గాఁగ. 99

వ. ఇట్లు సనుదెంచి. 100

సీ. అడుగు మిచ్చెద వరం బనిన నడంకుచుఁ, గేలు మొగిడ్చి పొం డేల యిచట ననిన వృథాహ్వాన మాచరించుట తప్పు, నిన్నును నెవ్వఁడు నీకు మంత్ర మిచ్చె నాతని శపియింతుఁ జూమ్మీ యని,పలికె నయ్యర్కుఁ డే నలికి గురుని నిరపరాధుని శాపనిహతుఁగాఁ జేయుట, కోర్వక పుత్త్రకు నొసఁగు దేవ

తే. కృప భవత్సము ననిన నయ్యపరిమేయ
తేజుఁ డాత్మతేజమున నావృష్ణిఖేంద్రి
యములు మనసును సమ్మోహితములు సేసి
యపుడు తనయుండు పుట్టెడు మనియెఁ బిదప. 101

వ. అని నిర్దేశించి. 102

తే నీకుఁ గన్యాత్వవికలత గాక యుండ, వరము నిచ్చితి ననుచు దివమున కరిగె జనకముఖబంధుచిత్తవంచనము నడపి, గూఢమందిరాంతరమునఁ గొడుకుఁ గంటి.

క. కని యేటిలో నిడితిఁ గలఁ, గనిన ట్లయి యుండెఁ దత్ప్రకారం బిది మీ కనినయది దివ్యబోధం,బున న త్తెఱఁ [1] గంతరంగమునఁ గొని కాలున్. 104

తే. పాప మయ్యెఁ గా కుండె నప్పనిఁ దలంచి
యళుకు చుండుదు మత్కృయ మపనయింపుఁ
డతులకరుణ నిక్కురుసృద్ధునభిమతమును
సఫలముగఁ జేయుఁ డివి నాకు సద్వరములు. 105

వ అనిన విని యమ్మునీంద్రుం డమ్మానిని కి ట్లనియె. 106

సీ. నీచెప్పినది యెల్ల నిక్కంబు కోడల, యొగ్గు నీయందు లే దేల వెఱవ [1]సుర లద్భుతాపాదిచరితులు గన్గన, కట్లు గా నున్నది యగుటఁ జేసి

---

1 సతు లద్భుతాపాదిచరితులు.

యేటిలో నాతని నిడి తీవు కన్యాత్వ,హాని లేకునికిఁ గులాగ్రగణ్య
వైతి భవద్వృత్త మమలిన మగుటకు, ననుమాన మించుక యైన వలన
ఆ. [1]దనుచు నాదరార్ద్రుఁ డయి పల్కెఁ గాంధారి, తోడ నీవు సుతులఁ దోడఁబుట్టు
వులను గాంతు నీదు చెలియలు గొంతియుఁ, గర్ణుఁ జూడఁ గాంచు గణ్యచరిత.

ఉ. ద్రౌపదియున్ సుభద్రయును దక్కటికాంతలు భ్రాతృపుత్త్రపౌ
త్రోపవిలోకనోత్సవము నొందుదు రిచ్చటి కిప్డు వచ్చి యే
నీపని యాచరించుటకు నిమ్మనుజేంద్రుఁడు నీవు గొంతి చిం
తాపరితాపనోదనవిధంబుగఁ గోరితి రట్లు సేసెదన్. 108

క. నీకొడుకులకు మనుమలకు, శోకింపఁగ వలదు వారు శూరత వెలయం
జేకొనిరి రణమరణమున, నాకభువనసుఖము సద్గుణస్తననీయా. 109

ఆ. భామ విను మవశ్యభవితవ్య మైనభా,రతరణంబు పొంటె నతులమహిమ
మాననీయదేవయోనులు జననంబు, నొంది రందు మనుజయోనులందు. 110

సీ. ధృతరాష్ట్రుఁ డనఁగ వర్తిల్లెడు మేటిగం,ధర్వుఁ డీధృతరాష్ట్రధరణివిభుఁడు
తన్వి పాండుఁడు మరుద్గణమయజని ధర్మ,దేవత సూవె యుధిష్ఠిరుండు
పవనుండు భీముఁ డై ప్రభవించె వరుఁడను, మునియర్జునుం డయి జనన మొందె
నారాయణుఁడు కృష్ణనాముఁ డై జనియించెఁ, [2]గనుఁగొను కవల నాశ్వినులు గాఁగ
తే. ద్వాపరంబుగ నెఱుఁగు గాంధారరాజుఁ, గలిసుయోధనుఁ డయ్యె రాక్షసులు పుట్టి
రతనియనుజులై కర్ణుని నరుణకిరణుఁ, గాఁగ నభిమన్యుఁ జంద్రునిఁ గాఁగఁ గనుము.

క. అనలుఁడు ధృష్టద్యుమ్నుం, డన ద్రౌపదితోడఁ బుట్టె ననిలుని యంశం
బున జనియించె శిఖండియు, ననిమిషగురుఁ డుద్భవించె నస్త్రగురుం డై. 112

తే. వినుము వసుశక్తి గాంగేయుఁ డనఁగ జనన
మొందె రుద్రాంశమున ద్రౌణి యుదయ మయ్యెఁ
దెలియఁ జెప్పితిఁ గొందఱు గలరు మఱియు
నిర్జరాసురాంశమున జన్మించినారు. 113

క. అని పలికి మీమనంబుల, వనట సమస్తంబుఁ బుచ్చి వైచెద నాతోఁ
జనుదెండు మీరు గంగకుఁ, గని యెద రనిఁ జెగినబంధుగణముల నచటన్. 114

తే. అనుచు నుత్థితుఁ డగుటయు నార్పులెలుఁగు
లాకసం బంద ధృతరాష్ట్రుఁ డాది గాఁగఁ
గలుగు నా సర్వజనులు నొక్కటఁ గడంగి
యరిగి రమ్మునినాథుతోఁ గురువరేణ్య. 115

క. అరుగఁగ మునిజనములు న, చ్చెరు వందుచు నమ్మునీంద్రు సేవించి మరు

1 దని ప్రమాదరార్ద్రుఁ డయి 2 గనికొను కవల.

[1]త్సరిదుపకంఠతలమునకు, నరిగిరి కౌతుకము మనములందు నెలకొనన్. 116

వ. అట్లు పౌరజానపదసహితులై సకలజనంబులుం జని సాత్యవతేయుండు వనుప భాగీరథీతీరంబున విడిసి రవ్విచిత్రచరిత్రుండు దన చేయంబూనినపని మఱునాఁడు రేపకడ సేయువాఁడుగాఁ బలికిన నయ్యందఱు నద్దివసంబు నాయామినియును శతసంవత్సరంబులుం బోలెనుండ సూర్యోదయసమయం బగుటయుఁ గాలోచిత కృత్యంబు లాచరించి ధృతరాష్ట్రుండుఁ బాండుతనయులుం దపోధనులు నప్పారాశర్యుపాలికి నరిగి యమ్మునివరుం బరివేష్టించిరి గాంధారీప్రముఖభామినులు నేతెంచి యొక్కనలన నతనిం గొలిచి యుండిరి సర్వజనులు నట్టు లెత్తికొని యంతంత నిలిచిరి తదనంతరంబ. 117

వ్యాసుఁడు ధృతరాష్ట్రాదులకు భారతరణమృతుల రావించి చూపుట.

సీ. సాత్యవతేయుండు జాహ్నవీసలిలావగాహన మొనరించి గారవమున
నింపారునెలుఁగున నిందు రం డనవుడు, నీ కేమి సెప్పుదు నీటియందు
రవ మగ్గలముగ రారాజుఁ దమ్ములుఁ దత్కుమారవర్గము నభిమన్యుఁ డాది
యగు పాండుపౌత్రులు నర్కజుండును బాహ్లీకప్రముఖాఖిలకౌరవులును
తే. ద్రుపదమాత్స్యులు వారిబంధులును శకుని
యును తదీయానుజులును నాతనితనూజ
రాజియును భీష్మగురులఁ బురస్కరించి
కొనుచుఁ దమదివ్యదేహముల్ గొమరుమిగుల. 118

ఆ. దివ్యమాల్యములును దివ్యాంబరంబులు
దివ్యభూషణములు దివ్యలేప
నములుఁ జెన్నుఁ జేయఁ దమమిత్రసుభటసం
దోహములును దారుఁ దోఁచి రధిప. 119

వ. అట్టియెడ. 120

క. తగ నాకురువృద్ధునకు నొసఁగె నాఁటికి [2]దివ్యదృష్టి సాత్యవతేయుం
డగణితతపఃప్రభావంబు గని యధికవిస్మయంబుఁ బొందఁగ జనముల్. 121

వ. అవ్విశేషంబు విని యద్భుతప్రమదభరితయై నిజనయనంబుల బంధించిన పట్టం
బపనయించి గాంధారియును గనుంగొనుచుండె. 122

క. అవ్విధమునఁ దోఁచిన మఱి, నవ్వుచుఁ దెగడుచును బెరసి నరవర పగ లే
కవ్వీరవరులు నెయ్యము, నివ్వటిలఁగ విలసనములు నెఱయ మెఱయఁగన్. 123

తే. చతురగంధర్వు లప్సరోజనులు గాన
ములఁ బ్రమోద మొదర్పంగఁ బొగడ వంది
సమితి నిరహంకృతులు హృదయములగౌర
వములు దెల్లంబు సేయంగ వచ్చి రొప్పి. 124

1 త్సరిదుపకంఠమ్మునకును. 2 నెల్లదృష్టి.

వ. ఇట్లు వచ్చి సకలబంధుజనంబులకుం బరమప్రమోదం బావహిల్లం గలసి సముచితాచారంబులు నడపి రా రెండు దెఱంగులవారలు నర్హప్రకారంబులం బితామహాచార్య శిష్యమాతృమాతామహపితృపితామహభ్రాతృ జామాతృ పుత్రపుత్రీభగినీపౌత్రదౌహిత్రశ్వశురశ్వశ్రూస్నుషా మాతులస్యాలక ప్రియ ప్రియా మిత్రసమాగమసుఖంబు లనుభవించుచు. 125

తే. అనఁగి పెనఁగి నాఁ డెల్ల నిచ్ఛానురూప
వృత్తి వర్తిల్లు చుండి రవ్విధము సకల
జనుల నద్భుతరసమున మునుఁగఁ జేసె
నే మనఁగ వచ్చు నాసంయమీంద్రుమహిమ. 126

వ. మఱునాఁడు రేపకడ యప్పారాశర్యుండు వనుప నయ్యిరుదెఱంగులవారలుం బరస్పరామంత్రణంబు సేసి రా శూరజనంబులు దమతమలోకంబులకుం జనువారై జాహ్నవీజలంబులం బ్రవేశింప నన్నిలింపవంద్యుండు దానును జొచ్చి యచ్చటనుండి పతుల ననుగమింప వలసినయంగనలు గంగాతోయంబులం గ్రుంకుటకు రండనిన విని విధవ లగు వీరభార్యలెల్లను ధృతరాష్ట్రగాంధారీకుంతీధర్మనందనులయనుజ్ఞలు గొని రయంబునం జని భాగీరథీసలిలమగ్న లై మానుష దేహంబులు విడిచి దేవతనువులు దాల్చి దివ్యాలంకారసమలంకృతమూర్తు లై మగలం గలసి రవ్విశేషంబు సూచి సర్వజనులు నత్యంతాశ్చర్యసంతోషాధీనమానసు లై రనిచెప్పి వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె.

సీ. జననాథ యీప్రియసంగమోత్సవకథ, వినినఁ బఠించిన వేవిధములఁ
[1]బరమప్రియము లిందుఁ బరలోకమున సంభ,వించు మనమ్మున కించుభంగి
బాంధవయోగశోభనము వర్తిల్లు న,నాయాసమున నామయాపగమము
గలుగు భూదేవనికాయంబునకు దీనిఁ, దగ వినిపించిన ధార్మికులకు
తే. నవ్యయానందసంప్రాప్తి యావహిల్లుఁ, దత్పరతఁ గొనియాడిన దైవతములు
నీచదశఁ బొంద కుండంగఁ గాచి తిరిగి, మే లొనర్తురు భరతభూపాలవర్య. 128

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనుతో ధృతరాష్ట్రుం డట్లు కృష్ణద్వైపాయనప్రసాదలబ్ధం బైనతత్కాలకలితదృష్టివిశేషంబున బంధులోకంబు నాలోకించి మఱి యేమివర్తనంబున నుండెఁ బాండవు లెట్లు వర్తించి రెఱింగింపవే యనుటయు నతనికి నతం డి ట్లనియె. 129

ధృతరాష్ట్రుఁడు భాగీరథీతీరంబుననుండి నిజాశ్రమంబు ప్రవేశించుట.

సీ. [2]అయ్యద్భుతప్రవృత్తి యమ్మెయిఁ జెల్లిన, ధృతరాష్ట్రమేదినీపతి తపస్వి
గణము సవినయంబుగా నిజస్థానయా,నమునకు నామంత్రితముగఁ జేసి
యాశ్రమభూమికి నరిగెఁ దోడన పాండు,రాజనందనులును రా నుదాత్త

1 బరమప్రియము లొందుఁ బరలోకమును సంభ, వించు మనమ్మున. 2 అత్యద్భుతపు.

తేజు సత్యవతీతనూజు మున్నిడికొని, యప్పు డమ్మునిపతి యతనితోడ
తే. నీవు వేదశాస్త్రార్థముల్ భావితాత్మ, లగుమునీంద్రులచేఁ జెవులార వింటి
కంటి తనయుల నీకన్న కంటె నొప్పి,యుండుదురు వారుదివిసౌఖ్యయోగమెసఁగ.
ఉ. కావున నింక [1]వారికయి కౌరవసత్తమ యుమ్మలింప కా
త్మావిలభావముం దపమునగ్గలికం బెడఁబాపు నిన్ను సం
భావనఁ గొల్చి యొక్కనెల పాండవముఖ్యుఁడు నిల్చి నిష్ఠమై
నీవనభూమి నీవసుమతీశ్వరుఁ బొమ్మనఁ గాదె వీటికిన్. 131
వ. అని చెప్పిన నప్పౌరవోత్తముం డట్ల చేసెద నని పలికి యమ్మునిసత్తమునకుం
బ్రణమిల్లి భవదీయకృపావిశేషంబునం గృతార్థుండ నైతి నని యతని నామం
త్రితుం జేసినం బాండవులుం దగ నప్పరమమునిఁ వీడ్కొని రయ్యెండఱును దీ
వించి యమ్మహాత్ముం డంతర్హితుం డయ్యెఁ దదనంతరంబ. 132
సీ. అంబికేయుండు ధర్మాత్మజుఁ జిత్తసం,ప్రీతి మోమునఁ దోఁపఁ జేరఁ బిలిచి
వసుమతీకార్యనిర్వాహణంబు పెద్దకొ,ల్వున నుండి నీ వనుదినము నడప
కునికి కర్తవ్యమే [2]వినుకులు భీష్మాది,మహితులచేత సమగ్రభావ
మొందినయవి యింక నుపదేశ మేమియు, వలవదు రంధ్ర [3]మొవ్వనిజనంబు
తే. వేచు ననుజానుగతుఁడ వై వేగ పొమ్ము, దారయుతముగఁ బురికి నుదారచరిత
నీకతంబున మున్న నాశోకమెల్లఁ, బాసెఁ దేజంబు సౌఖ్యానుభవముఁ గంటి. 133
చ. తపమునెడన్ మదీయమతి తత్పర గావున దాని కోర్తు నీ
వపగతఖేదమానసుఁడ వై నను నిం దతినిష్ఠ నొందఁ బం
చి పురజనంబు సమ్మదముఁ జెందఁగ సైనికు లుల్లసిల్లఁగా
నృపవర యేఁగి రాజ్యభరనిర్వహణం బొనరింపు నావుడున్. 134
సీ. ధర్మతనూజుఁ డాతనితోడ ని ట్లను, నధిప భీమాదుల నరుగఁ బనుపు
పుడమి రక్షింప నీయడుగులకడ నేను, నిలిచి మాతల్లుల నిన్నుఁ గొలిచి
యంచితతపమున కనుగుణం బై నట్టి, శుశ్రూషణము సేయుచును దపోని
యతితోడ నుండెద ననవుడు గాంధారి, యి ట్లనఁ దగునన్న యీవావ కాదె
తే. కురుకులమునకు సంరక్షకుఁడవు నీవు
తండ్రులకుఁ బిండ మొసఁగఁ గర్తవు భవజ్జ
నకునిపంపు సేయుము భూజనము దలర
కుండఁ బొమ్మది ప్రియము మాయుల్లములకు. 135
వ. అని పలికిన నప్పాండవాగ్రజుండు పాండురాజాగ్రమహిషితో ని ట్లనియె. 136
ఆ. ఇట్లు మీరు నన్ను నెంతయుఁ దఱిమిన
విపినభూమి మిమ్ము విడిచి పోవ
నియ్యకొనదు నాదుహృదయంబు మునుపోలెఁ

1 వారలకుఁ గౌరవసత్తమ 2 వినుకులుభీష్మాది 3 మోర్వనిజనంబు.

గలుగ దిపుడు రాజ్యకాంక్ష నాకు. 137
క. విను పాంచాలురు మాత్స్యులు, వనితాజనశేషు లైరి వారలు లేమిన్
జననీ శూన్యం బై తోఁచినయది రాజ్యంబు నాదుచిత్తంబునకున్. 138
వ. అట్లుం గాక. 139
క. సమరము దీఱినఁ గోలెను, శమనిరతా నామనంబు సారతపమునన్
రమియింపఁ గోరు యుష్మత్సమధికతపమునకు నేను సందడి సేయన్. 140
సీ. అన విని సహదేవుఁ డతనితో నేఁ దప, మాచరించెద వీర లందఱకును
శుశ్రూషసేయుచి యాశ్రమంబున నన్న, నక్కుమారునిఁ గుంతి యక్కుఁ జేర్చి
వలవదు [1]మీరు రా వలఁతు లై మామీఁది, భక్తినిం బెసఁగ నీ పలుకు లిట్లు
వలుక మీయునికి తపమునకు విఘ్నంబ, కాక యేకాగ్రత గలుగు నెట్లు
ఆ. మాకు నియమవిధిసమాచరణములపై, నింత యెఱిఁగి మీర లెల్లభంగి
నరుగుటొప్పుఁ గానికురుకులోద్వహులమాట, గొనక యునికి చనదు తనయులార.

వ. మీకు సర్వకార్యంబులయెడను శుభంబు లయ్యెడును బోయి రం డనిన నజాతశత్రుండు మఱియొండు వలుకం బుయిలోడి ధృతరాష్ట్రునితోడం దపోమహనీయు లై నమిమ్ముం గొలిచి గతకల్మషుండ నైతి మీయాజ్ఞాపనంబు దల నిడికొని పురంబునకుం బోయి వచ్చెద ననుటయు నక్కురువృద్ధుం డతని దీవించుచు నాలింగనంబు సేసి భీమసేను [2]సాంత్వనవచనంబులం బ్రీతుం గావించి కౌఁగిలించుకొని గాండీవిం గొనియాడి సంశ్లేషం బాచరించి కవల సంభావించి పరిరంభణంబు నిర్వర్తించిన నయ్యేవురు నతనిపాదంబులకుఁ బ్రణమిల్లి యాశీర్వాదంబులు వడసి. 142

సీ. అతిభక్తి గాంధారియడుగుల కెఱఁగిన, నద్దేవి వారల నక్కుఁ జేర్చి
దీవించె వారుఁ గుంతీచరణంబులు, ఫాలముల్ సోంకంగఁ బ్రణతు లైనఁ
దప్పక గ్రుచ్చి యుండఱ నొక్క కౌఁగిటఁ, బొదివి యాశీర్వాదములు గ్రమమున
నర్మిలిపెంపున నలరుమనంబుతో, వేర్వేఱ యిచ్చె నా పీనజనని
తే. ద్రుపదపుత్త్రికాప్రభృతివధూజనములు, తగు తెఱంగుల మామనత్తలను వీడు
కొనిరి వారును వారు నగ్గురుజనముల, నల్ల వలగొని చనిరి నృపాగ్రగణ్య. 143
క. చని పరిజనములుఁ బౌరులు, ననుమోదముతోడఁ గొలువ నరిగిరి నగరం
బునకుం గన్నులపండువు, జనపదముజనం బొనర్ప జనసంస్తుత్యా. 144
వ. అరిగి సముచితవర్తనంబుల నుండిరి కొంతకాలంబు సనిన నొక్కనాఁడు నారదమునీంద్రుం డనుజసహితుం డై యున్న ధర్మతనయుకడకుఁ జనుదెంచిన నజ్జననాథుండు దమ్ములుం దానును నమ్మహాత్మునకు భక్తిం బ్రణమిల్లి యాసనార్ఘ్యపాద్యాదిసత్కారంబు లొనర్చి తదీయసమీపంబున నాసీను లై రతనివదనంబు విలోకించి వినయం బెసంగ నమ్మహీపతి మహాభాగ యెందుండి

1 మీరలు వంతి షై. 2 శాంతవచనంబులం.

రాక యేదేశంబులఁ జరించితిరి నేను మీకు నేమిపని సేయుదుఁ జెప్పుం డనిన
నప్పరమసంయమి యప్పుడమిఱేనితోడ. 145

నారదుఁడు పాండవులకు ధృతరాష్ట్రాదులనిర్యాణంబు సెప్పుట.

సీ. భూపవరేణ్య తపోవనంబుననుండి, వచ్చితిఁ దీర్థసేవాపరత్వ
మున నేను బహుదేశములఁ జరించితి నిన్నుఁ, గని పెద్దకాలంబుగాన సూడఁ
దివిరి యిందులకు నేతెంచితి ధృతరాష్ట్రు, చరితంబు జాహ్నవీపరిసరంబు
జనములచే వింటి ననిన నజ్జనపతి, యారాజవరుఁడు గాంధారి గొంతి
తే. సంజయుండు సమాధానసహితులై శ, రీరముల వింత పుట్టకున్నారె యనియె
ననుడు నద్దేవముని వారియఖిలవర్తనంబు వినుము సుస్థిరహృదయంబుతోడ.
వ. అని పలికి యిట్లను మీరు వోయి కాంతారంబున నక్కురువృద్ధుం గొలిచి
యుండి యతం డనుమతి సేయ నిట వచ్చితిరి మఱికొన్నిదినంబులకు. 147
సీ. ఆరాజు నియతి గాంధారియు గొంతియు, సంజయుండును దోన చనఁగ నగ్ని
హోత్రంబు గొని యాజకోత్కరం బగ్రస, [1]రం బయి పో నిజాశ్రమము విడిచి
యరిగె గంగాద్వారపరిసరారణ్యభా, గమునకు నందు దుష్కరతపంబు
వాయుభక్షతఁ బూని చేయుఁ దొడంగె గాం, ధారియు నీళ్ల నాహారకలన
తే. మోపియొనరించె గొంతి మాసోపవాస, నియమమూఁదివర్తించె సంజయుఁడు సప్త
భోజనాంతరితం బగుభోజనంబు, వ్రతము గాఁగఁ జరించెఁ గౌరవ్యముఖ్య. 148
తే. యాజకులు దార యక్కురురాజు భక్తి, యుక్తి నొప్ప నంపఁగ నగ్నిహోత్రహోమ
మాచరింతు రొక్కొకపరి యతఁడు పర్ణ, శాల వెడలి ఘోరాటవి సంచరించు.
వ. విషమప్రదేశంబుల నవ్విభునకు సంజయుండును గాంధారికిఁ గుంతియుం గన్నై
మెలంగుదు రొక్కనాఁడు వార లందఱు గంగాద్వారంబునఁ గృతస్నానులై
యాశ్రమంబునకు వచ్చుచుండ మహావాతోద్ధూతం బై. 150
సీ. పటుతరం బగుఘటచ్ఛటరవ మెసఁగంగ, వ్రాఁకులుఁ బొదలును గ్రాఁచికొనుచుఁ
గమరును నార్ద్రనాళములును బెల్లుగ, నఖిలమృగంబుల నాఁగికొనుచు
లాఁగలఁ బుట్టలలోఁగినశిఖల భుజంగమకులముల గ్రింగికొనుచు
వెగడొందియఱచుచు నెగయుబల్పులుఁగులఁ, బొగనూర్ధ్వకీలలఁ బొదివికొనుచు
తే. దెసల నన్నిటఁ దనసముద్దీర్ణగతులు, దారుణస్ఫురణమున విస్తార మొంది
ఖేచరులకును భయముగ నేచి పరఁగె, నద్భుతోద్భవం బైనమహానలంబు. 151
వ. ఇట్లురగిలిచిచ్చు గవిసి చుట్టు ముట్టిన నమ్మనుజనాథుండును నన్నాతులు నిరాహా
రులై యునికిం జేసి యొక్కచోటఁ దఱియ నుఱికి తొలంగి పోవ లావులేరై రట్టి
యెడ నారాజర్షిసత్తముండు సంజయుతోడ. 152
సీ. ఒక్కింత దెలిపి నీ వెక్కడనైనను, గనుఁగొని పొమ్మగ్ని దనుక కుండ
నని చెప్పి తలఁగి పోఁ దనకు గాంధారికిఁ, గుంతిభోజాత్మజకును నశక్య

1 రంబుగాఁగ నిజాశ్రమంబు విడిచి.

మగుటయుఁ జెప్పిన నడ లొంది యాసూత,[1]సుతుఁడు మీరును నొకచోట వెడలి
పోవుట గలిగినఁ బోదు [2]గాకే దవాగ్నికి మిమ్ము నెర సేసి యకట పోదు
ఆ. నే మహాత్మ యనుడు నిలువాసి యిట్లున్న,జనుల కివ్విధమున సమయు టొగ్గు
గాదు నీకుఁ బోవఁ గా వచ్చి యుండంగఁ, బోవ కునికి పాపమునకుఁ బట్టు. 153
వ. అని పలికి యతనిం బోన నొడంబఱిచి యప్పౌరవసత్తముండు సమాహితచిత్తుం
డై ప్రాఙ్ముఖాసీనుం డయ్యె గాంధారియుం గుంతియు నవ్విధంబునం గూర్చుండి
రప్పుడు సంజయుండు ధృతరాష్ట్రుతో యోగయుక్తుండవు గమ్మనియె నతండు
నట్లు సేసెఁ దదనంతరంబ. 154
ఆ. ఒక్క తెఱపి సంజయుఁడు సని హిమశైల, మెక్కె నంత వారి నెల్ల నగ్ని
వొదివికొనియె నీల్గు వోయి రమ్మువ్వురుఁ, బుణ్యలోకమునకు భూపవర్య. 155
సీ. పదపడి నృప యేను భాగీరథీతర,మున వచ్చుచుండి యవ్వనము దివ్య
మునులచే మీ రట సని క్రమ్మఱంగ వ,చ్చినది యాదిగ నయ్యశేషవృత్త
మును నేర్పడఁగ వింటి మూఁడుకళేబర,ములుఁ గంటి నక్కురుపుంగవుండు
భార్యయుఁ బాండునిపత్నియు సద్గతి, నొందిరి నీ వింక నుమ్మలింప
ఆ. కుందు మనినశోకమొదవి యాతఁడు బాహు,లెత్తి యెలుఁగు సెలఁగ నేడ్వఁ దమ్ము
లడలు గదిరి యేడ్చి రవ్వార్త నంతఃపు,రమున రోదనార్ణవము లెసఁగ. 156
వ. అవ్విశేషంబు. 157
క. విని పౌరజనసమూహము, లనయంబును వనట మునిఁగి హాహారవముల్
వినువీథి ముట్ట రోదన, మొనరిచె నవ్వేళఁ గరుణ ముత్కట మయ్యెన్. 158
క. నారదుఁ డుపశమఘటితులఁ, గౌరవసత్తమునిఁ దేర్పఁ గ్రమమున నాక్రం
దారవము లుడిగె బంధుజ,నారబ్ధము లైనయనునయాలాపములన్. 159

ధర్మరాజు ధృతరాష్ట్రప్రభృతులు మృతు లగుటకు శోకించుట.

వ. అట్లు సమస్తజనంబులును విగతరోదను లై రప్పు డక్కౌరవనాథుండు నారద
మునియాననం బాలోకించి యి ట్లనియె. 160
సీ. ఎఱుఁగంగ వచ్చునే యెవ్వరి కెత్తెఱి, నే దస యగునొ మునీంద్ర యేము
గలుగంగ దెస లేని పులుమానిసికిఁ బోలె, నక్కురువృద్ధున కట్టిచావు
పాటిల్లె సముదీర్ణబాహుదర్పోజ్జ్వలు, లైనపుత్త్రులు నూర్వు రట్లు గలిగి
బలము నాగాయుతప్రాణసమం బగు,నమ్మహారాజు జట్టి యడవిచిచ్చు
తే. వలనఁ దెగటాఱె నేమనఁ గలదు కమల,ముఖులు తాలవృంతానిలములసుఖించు
ప్రభువె కంకగృధ్రావలీపక్షవాయు, వడర నిలఁ బడి యున్నవాఁ డక్కటకట.
క. కలమృదుమాగధగానం,బుల మేల్కను రాజు గృధ్రములునుం గాకం
బులు నఱవఁగ నిడుదనిదుర, నొలసి తెలుప డిక్కుమాలి యున్నాఁడు గదే.
సీ. వల్లభుం డొక్కసద్వ్రతముఁ బూనినఁ దానుఁ,దద్వ్రత మూని గాంధారి యతని

---

1 సూనుండు మీ రొకచోట. 2 గాక దవాగ్ని,కే మిమ్ము నెర సేసి యెట్లుపోదు.

పోయినగతిఁ బోయె నాయమ్మకై యంత, వగవఁ బుత్త్రులరాజ్య వైభవంబు
విడిచి [1]మే యోమక యడవికిఁ బోయిన, తల్లికి వగచెద ధర్మసుతుఁడు
భీమసేనుండును బీభత్సుఁడును దన, కడుపునఁ బుట్టినకొడుకు లట్టె
తే. [2]యెగ్గతంబునఁ దానుఁ గా రగ్గిఁ గాలె, నకట యనాథయై దీనికి నంతరంగ
మలఁదురక తల్లడిల్లక యారటమున, నుడుక కలమటఁబడక యెట్లుండుఁజెపుమ.

క. విను ఖాండవదహనంబునఁ, దనకుఁ బ్రమోదంబు శక్రతనయుఁ డొసఁగె నా
తనితల్లిఁ గాల్పఁ దగునే, యనలునకుం గడుఁ గృతఘ్నుఁ డయ్యె మునీంద్రా.

సీ. మఱియొక్కనెవ్వగ మనమున జనియించె, నాంబికేయుండు గా రగ్గి నెరసె
దానికి నెయ్యది యేను జేయుదునొక్కొ, యనవుడు నారదుం డాన్నృపాలు
తోడ నబ్బరతవృద్ధుఁడు కౌంతి యెక్కుడై, సవిశేషమైనపూజావిధాన
మున నుపాసించి తగనయిష్టి సేసి యగ్నులఁ దొలునాడ వీడ్కొనియె ననియు
తే. నపుడు యాజకజనము లయ్యగ్నిచయము
నడవిలోన నుద్వాసించి [3]యరిగె ననియుఁ
బేర్చి యది యవ్వనం బెల్ల నేర్చె ననియు
వింటి నాత్మాగ్నిఁ గాలె నావిభుఁడు వత్స. 165

ఉ. కావున నెవ్వగం బొరయఁ గాఁ బనిలేదు నరేంద్ర గొంతియుం
బావకు నప్పుడుం గరము భక్తిఁ దగం బరిచర్య సేసి దే
వావలి ప్రస్తుతింపఁగ నిరామయలోకము నొందె వారికిన్
నీ యుదకంబు లీ వలయు నిష్ఠమెయిం దిలసంయుతంబుగన్. 166

యుధిష్ఠిరుఁడు ధృతరాష్ట్రాదులకుఁ దిలోదక ప్రదానంబు సేయుట

క. అనుజన్ములు నంతఃపుర, వనితాజనములును నీవు వసుధేశ్వర వే
చని నడపుఁ డుదకవిధి నీ, జనకునకును జననులకును జాహ్నవిలోనన్. 167

ఆ. అనిన లెస్స గాక యని ధర్మసుతుఁ డేక, వస్త్రధరణనియతి నఖిల నెల్ల
వారు నట్ల యేఁగుదేరఁగఁ బౌరులు, బలసి చనఁగఁ జనియెఁ బౌరవేంద్ర. 168

వ. ఇట్లు చని గంగాస్నానం బాచరించి యమ్మహీపతి మొదలగు నర్థిజనంబులు ధృతరాష్ట్రునకు గాంధారికిం గుంతికిం దిలోదక ప్రదానంబులు నిర్వర్తించి నివృత్తులై యశుచిత్వం బపనయించుటకుం బురబహిరంగణంబునఁ బటకుటీరప్రకరంబుల వసియించి రట్టియెడ. 169

సీ. ఆంబికేయాదుల యస్థిపుంజములు గం,గాద్వారసలిలసంగమవిశిష్ట
సంస్కారమునఁ బూర్ణఁ జాలెడుసంశుద్ధ, జనములఁ రావించి సబహుమాన
ఫణితుల వారి కప్పని యేర్పడఁగఁ జెప్పి, పనిచె నక్కౌరవజనవిభుండు
శ్రాద్ధార్హదినమున వృద్ధానుమతి నతం, డక్కురువృద్ధున కతనిసతికి

1 మెయ్యాడక యడవికిఁ. 2 యనదతంబునఁ దానుఁ. 3 యరిగి రనియుఁ.

తే. గొంతికిని రత్నకాంచన గోతురంగ, హస్తికన్యాధరిత్రీగృహాదిదాన
విధుల సర్వజనంబులు విస్మితులుగ, నియతిమెయిఁ బారలౌకిక క్రియ లొనర్చె.
ఆ. మునిజనములు వచ్చి యనుమోద మందంగ, సకలబంధుజనులు సంతసిల్ల
నన్నపర్వతముల నాజ్యనదులఁ బితృ,మేధ ముల్లసిల్లె మేదినీశ. 171
క. ద్వాదశదినములు సారదుఁ, డాదరమున నొద్ద నుండి యంతయుఁ గని స
మ్మోదంబుతోడ నాశీ, [1]ర్వాదం బొనరించెఁ బాండవప్రవరునకున్. 172
వ. అమ్మునీంద్రునిం దక్కనుం గలుగు తపస్విసత్తముల సమర్చితులం గావించి యుధిష్ఠిరుం డామంత్రితులం జేసిన నాసంయమివరులు నిజనివాసంబులకుం జని రానృపకుంజరుండు బంధుమిత్త్రసహితుం డై కుంజరపురంబు ప్రవేశించె నిత్తెఱంగున నాంబికేయునకు భారతరణంబు పిదప దానాదిపుణ్యక్రియాకలాప కరణంబులం బురంబునం బదియేను దపోనియమంబున వనంబున మూఁడు నుంగా బదునెనిమిదిసంవత్సరంబులు సనియె నివ్విధంబున వైచిత్రవీర్యుని[2]సంసేవన సమస్తప్రకారంబుల సంఘటించి కృతార్థతానందంబు నొంది ధర్మనంద నుండు జనంబు లభినందించు చందంబున సామ్రాజ్యంబుఁ బాలించె నని యిట్లు ధృతరాష్ట్రుని యాశ్రమవాసంబువిషయం బైనవర్తనంబు వైశంపాయనుం డు సెప్పిన విని జనమేజయుండు మహాత్మా యిట్లు కృతకృత్యతం బొందినపాండ వాగ్రజుండు భూభారంబు నిర్వహించుచుండఁ బడంపడి పుట్టిన విశేషంబులెఱిం గింపవే యనుటయు. 173

శా. కారుణ్యాత్మకదృక్ప్రచార గతసంకల్పాంతరంగస్థితి
స్మేరాకార పతంగమధ్యమమరీచివ్యాప్తిమూర్ఛత్సుధా
ధారారూపవిహార నిర్మితజగత్సంసార నానాగమ
క్షీరోద్యన్నవనీతతాలసిత నిశ్చిత్తత్త్వ సంభాసితా. 174
క. నిర్మలసంవిదుపాస్యా, ధర్మకరణదుర్వికాస్య దైత్యశ్రేణీ
నిర్మథనకేళినిర్జర, శర్మకృతివిహారశీల సంయమిలోలా. 175
మాలిని. సమదవిమదదూరా సన్న రక్షాప్రసన్నా
శమశుభమయమూర్తి స్ఫార దుర్లక్షనారా
దమవిభవసముద్యద్ధామ నిస్సీమభూమా
సమహృదయలసత్సంసర్గ సానందవర్గా. 176

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున యాశ్రమవాసపర్వంబు నందు సర్వంబును ద్వితీయాశ్వాసము. 177

---

1 ర్వాదంబుల నొసఁగెఁ, 2 సమస్తప్రకారంబుల నారాధించి కృతా.

శ్రీరస్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

మౌసలపర్వము, ప్రథమాశ్వాసము.

ధర్మకామమహ్యుదయస
మాధానాధానకారకాంఘ్రిసరోజా
బోధఘనవ్యాసపరస
మాధిసమాలీఢతేజ హరిహరనాథా. 1

ధర్మజురాజ్యంబున నుత్పాతంబులు దోఁచుట.

క. దేవా జనమేజయధా,త్రీవల్లభునకు నుదాత్తతేజోదీప్తుం
డావైశంపాయనుఁడు ప్రి,యావేశస్మేరచిత్తుఁడై యిట్లనియెన్. 2

సీ. భారతసంగ్రామపారీణుఁడై జయ,రమ యుల్లసిల్ల సామ్రాజ్యమునకుఁ
బాండవముఖ్యునిఁ బట్టంబు గట్టిన,యది మొదలుగాఁగ ముప్పదియు నైదు
సంవత్సరంబులు [1]సన నసంతరవత్స,రంబునఁ బ్రజకు భయంబు వొనర్చు
నుత్పాతములు పుట్టె నుర్వీశ విను మహా,వాయువు శర్కరావర్షి యగుచు
ఆ. వీచు నర్కునుదయవేళల బింబంబు, బలసి తోఁచు ఘనకబంధసమితి
నీరదములు లేక నిర్ఘాతపాతముల్, గలుగు నుల్కలెల్ల కడల డుల్లు. 3

క. పరివేషము లినరజనీ,కరులకు నతిరూక్షరుచులు గలిగి గలుగు నం
బర మొల్లఁ గప్పి వేసవిఁ, బరఁగుం బెనుమాఘమంచు పౌరవముఖ్యా. 4

సీ. ఇట్లనుదినమును నెన్నియేనియును మ,హోత్పాతములు పుట్టుచుండఁ గొంత
కాలంబు వోవంగఁ గాంతేయముఖ్యుండు,వినియె నొండొరులతోఁ బెనఁగి సర్వ
యాదవులును దెగి రంబుజనాభుండు, హలధరుండును దక్క నని నరేంద్ర
విని భీమసేనుని విజయుని నకులుని, సహదేవు రావించి సంభృతార్తి
తే. యగుచు నవ్వార్తయెఱిఁగించె నందఱకును, వారలేవురు నెవ్వగల్ గూరుమాన
సములు గలఁగ నత్యంతవిషణ్ణులైరి, సకలజనకోటులును శోకజలధిమునుఁగ. 5

1 సనిన యనంతర, వర్తన కెల్లంగ వసుధలోన.

తే. అనిన విని యమ్మహీపతి యాదవులకుఁ, బోరు దమలోనఁ గలిగినకారణంబు
వారివృత్తాంతమును వినవలతుఁ జెప్పు,మనుడు నమ్ముని యిట్లను నతనితోడ. 6

క. ద్వారవతికిఁ గణ్వుండును, నారదమునివరుఁడు గాధినందనుఁడును బెం
పారంగఁ దొల్లి వచ్చిరి, నారాయణుఁ జూచువేడ్క నరవరముఖ్యా. 7

సీ. చనుదెంచి పురవీథిఁ జనునవసరమున, వృష్ణికుమారులు విధివశమున
మనముల నవినీతి జనియింప సాంబున, కంగనాలంకార మమరఁ జేసి
కొని వచ్చి యమ్మహామునివర్గమునకు మి,థ్యావినయమున వందన మొనర్చి
నిభృతులై కారుణ్యనియతాత్ములార యీ,భామిని బభ్రునిభార్య ప్రజలఁ
తే. గనునె యిది యని యడిగినఁ గౌరవేంద్ర, యత్తపోధనవర్యు లయ్యాగడమున
కాత్మలందుఁ గ్రోధానల మగ్గలముగ, నెలయ నక్కుమారులతోడ నిట్టు లనిరి. 8

క. అంబుజనాభునికొడుకీ,సాంబుఁడు గను యాదవక్షయాపాదనక
ల్యం బగుముసలము మా వచ,నంబున కనృతంబు లేదు నమ్ముఁడు మీరల్. 9

సీ. దామోదరుఁడు హలధరుఁడును దక్కంగ, యాదవు లెల్లను నమ్ముసలము
నద్భుతశక్తి గీటడఁగుదు రబ్బల,దేవుండు దన దైనదేహ మధిక
నిష్ఠమై విడిచి వార్నిధిఁ బ్రవేశించు భూ,శయ్య నుండంగ నాచక్రధరుని
జర యనురాక్షసి వెరవునఁ [1]బట్టి క్ర,మించుఁ బొం డని చెప్పి మెచ్చుగాదు
ఆ. మనము కృష్ణు నింకఁ గను టనియెడుబుద్ధి, నమ్మహామునీంద్రు లపుడు మరలి
యాత్మవాసములకు నరిగిరి తపనంత,రంబ కృష్ణుఁ డవ్విధంబు వినియె. 10

క. విని కాలవేది యగు న,వ్వనజాక్షుఁడు నియతి నగునవస్థకుఁ దలఁపం
జన దన్యథాత్వకరణం, బని యూహించుచు నుపేక్ష యాత్మ నొలయఁగన్. 11

క. తనచుట్ల నున్నబంధులఁ, గనుఁగొని యిట్టిది విధాతృకరణీయం బి
ప్పుని మనవారలయొప్పని, తనమున మూఁడె నని వంతఁ దలపోయకుఁడీ. 12

మునిశాపంబున సాంబునికడుపున ముసలంబు పుట్టుట.

సీ. అని పల్కి యభ్యంతరావాసమున కేఁగె, మఱునాఁడు సాంబకుమారుకడుపు
లోనుండి జముదూత వోనిభయంకర, నిష్ఠురముసలంబు నిర్గమించె
దానికి నత్యద్భుతంబును భయమును, గదురంగ వసుదేవుకడకుఁ బాఱి
బంధు లయ్యాదవపతి కెఱిఁగించిన, నఱఁదురి వెలువెల్ల నగుచుఁ గొంత
తే. ప్రొద్దు నివ్వెఱఁ గంది యాభూవరుండు, కడు రయంబున కోఁకలి పొడిగఁ జేసి
వనధిలోపలఁ జల్లంగ వారిఁ బనిచె, వారలును నట్ల చేసిరి కౌరవేంద్ర. 13

క. మునిశాపశక్తి మానుష,మునఁ ద్రోవఁగ రామి యుల్లములఁ దలఁపక య
జ్జనపతియు బాంధవులు న,ట్లొనర్చి యూఱడిలి యుండి రుర్వీనాథా. 14

క. పదపడి ధృతరాష్ట్రమహిషి, యదయహృదయ యై సమస్తయాదవులకు బె

1 బిట్టాక్రమించుఁ.

ట్టిద మగుశాపం బిచ్చుట, విదిత మయిన సజ్జనములు వెఱచుచు నుండన్. 15

క. కాలం బగుటయుఁ గురుభూ,పాలోత్తమ యాదవేంద్రపట్టణమున హృ
త్కాలుష్యసమాపాదన,శాలిమహోత్పాతముల్ ప్రజాతము లయ్యెన్. 16

తే. అరుణములు ఘూర్ణితంబులు నైనలోచ
నములు మెఱయ మహోగ్రదండము ధరించి
తిరుగు నొక్కొక్కచోటను దృశ్యుఁ డగుచు
నంతకుం డిదె యదె తోఁచె ననఁగ నధిప. 17

ద్వారకాపురంబున మహోత్పాతము లనేకములు పుట్టుట

తే. నీలపింగళదేహ మాభీలభంగి,కముగ నమ్మెయి వర్తించు జముఁడు సకల
వృష్ణిభోజాంధకోత్సాదివిహరణమున, మునులశాపంబు ప్రేరేప మనుజనాథ. 18

సీ. చిలుకలు గూబలయెలుఁగులచందంబు, దోఁపంగ నఱచు రాత్రులను దినము
లందును నక్కలయట్లు మేఁకలు గూయు, మొదవుపిండునకు గాడిదలు పుట్టు
ముంగుల కుదయించు మూషికంబులు గుక్క, లెల్లను బిల్లుల నీను బలుఁడు
హరియును దక్కఁగ యాదవనివహంబు, బ్రాహ్మణవ్రతతిక బాధ సేయు

తే. గురుల కవమాన మొనరించుఁ దిరుగు లజ్జ
విడిచి యభిలాషములవెంట విభులపంపు
సేయ కున్మార్గములఁ జనుచిత్తములకు
వచ్చినట్లు వర్తింతురు వనిత లధిప. 19

క. అనలములు హోమకాలం,బున నానావివర్ణములతోడ శిఖల్
మనుజేశ్వర వామావ,ర్తన మొందఁగ నుగ్రగంధకాంత్రంబు లగున్. 20

క. విను కూడు కూర పాకము, గనుఁగొని ప్రొయి వాపి డింపఁగా నప్పుడ సం
జనితము లై పురువ్వులు గల,గొన మిలమిల మెసలు సందుఁ గురుకులముఖ్యా. 2

సీ. అనుదినంబును నిట్టి లశుభసూచకములు, దోఁపంగ సర్వవిదుండు కృష్ణుఁ
డంతరంగమున సమాలోచనము సేసి, గాంధారి పుత్రశోకమునఁ జేసి
కోపంబు గదిరిన శాపంబు ముప్పది,యాఱవునేఁ డెల్ల యాదవులకు
నాశ [1]మన్యోన్యహననమున నగుటకు, నిచ్చె నిష్ఠించి యయ్యేఁడు వచ్చెఁ

ఆ. దప్పదది ఫలించు దానికిఁ దీర్థస,మీపభూమి నైన మేలు గాదె
యని నరేంద్ర యమ్మహాత్ముఁ డీభంగి నూ,హించి తెలుఁగు నిశ్చయించెఁ దివిరి.

ఆ. అట్లు నిశ్చయించి యాదవనివహాక్ష,యంబు దివ్యబుద్ధి నరసి యపర
దివసకలిత మగుటఁ దెల్లంబుగాఁ గని,కొని యతండు పెద్దకొలువులోన. 23

ఉ. జాతర సేయఁగా వలయు సర్వజనంబులు నంబురాశికిం
బ్రాతిగ భక్తితోడ నని బంధుల కెల్లను జెప్పి పీటవి

1 మన్యోన్యహననమగుటకు నిచ్చె, నిష్ఠించి యయ్యేఁడు నేఁడు వచ్చె.

ఖ్యాతిగ నష్టు సాటుటకు నర్హునిఁ బంచిన ఘంటికాస్వనో
ప్రేతము గాఁగ వాఁడెలమిఁ బెద్దయెలుంగునఁ జాటె నెల్లెడన్. 24

సీ. ఆరేయి గల నెల్లవారును గోరదా,శలును నల్లనిమేను గలనెలంత
యొక్కత యిలు సొచ్చి యువిదల నీడిచి, కొని పోవ శస్త్రాస్త్రకోటికేతు
చయమును భూషణసమితియు రాక్షసు, లపహరింపఁగఁ గని రపరదినము
నం దగ్నిదత్తంబు నబ్జనాభంబును, నైనకృష్ణునిచక్ర మద్భుతముగ

ఆ. నెగసి యఖిలజనులు నీక్షింప దివమున, కరిగె నమ్మహాత్ముగరుడకేత
నంబుఁ దోన చనియె నరవర రోహిణీ,తనయుతాటిసిడము ననుసరించె. 25

తే. వినుముసుగ్రీవమును శైబ్యమునువలాహ,కంబుమేఘపుష్పంబునాఁగలుగునట్టి
వాహనంబులతోఁ గూడ వాసుదేవు, తేరు తదనసరంబున దివికి నరిగె. 26

క. వెడలుండు తీర్థయాత్రకుఁ, గడువేగం బనిరి సురలు గగనంబున న
ప్పుడు సువ్యక్తముగా నె,క్కుడెలుంగులు సెలఁగ రాజకులమౌళిమణీ. 27

క. అవి గనియు వినియు నులుకక, సవరణ లొప్పార నవు ససంభ్రము లై యా
దవులు మనోజ్ఞము లగుసీ,ధువులును మాంసములు వేడ్కతో నింటింటన్. 28

యాదవు లందఱుఁ గృష్ణసహితు లై సముద్రతీరమునకుఁ బోవుట.

సీ. సమకట్టికొనుచు భోజ్యములు భక్ష్యంబులు, నానావిధముల నొనర్చికొనుచు
క్షీరశర్కరలును ఘృతబహుభంగిక,వ్యంజనంబులు వివిధాన్నపాన
ములును నతులగంధములును బుష్పంబులు, గావించుకొని బలుగావళులను
దలమోపులును బండ్లఁ దమతోడ నొప్పారి, చనుదేరఁ గరులు నశ్వములు నరద

తే. ములు నలంకారవిరచనములు నుదాత్త
లలితరేఖంబు లగుమాల్యములును భూష
ణములు నాలేపనములు వస్త్రములు వింత
చెన్ను సేయఁ జేష్టలు విలసిల్లుచుండ. 29

క. తనరథము లేమి నొండొక,ఘనరథమును దారుకుండు గైకొని యెలమిం
గొని రా వెడవెడ గైసే,సిసకృష్ణుఁడు నిర్వికారచిత్తత వెడలెన్. 30

ఆ. తొడవు చీర పూఁత తొంటియట్టులు గాఁగ,నేమివాహనంబు నెక్కి కించు
కేని వికృతి లేనిహృదయంబు మిత్త్రసం,భాషణంబు గలిగి బలుఁడు వెడలె. 31

క. ఆందోళికాదివాహన,సందోహంబున నితాంతచారుత్వము చె
న్నొందఁగ సమలంకృత లగు,సుందరు లేతేర విభవశోభితభంగిన్. 32

చ. వెలువడి లీల నేఁగి మును వేడ్క నొనర్చినమేటిచప్పరం
బుల నెలమిన్ మహార్ణవముపొంత వసించిన నుద్ధవుండు దా
నలఘుతపం బొనర్చుటకు నై విపినంబున కేగువాఁడు గాఁ
బలికిన దాని కొండొకఁడుఁ బల్కఁడ కృష్ణుఁడు కాలవేదితన్. 33

వ. అంత బలుండునుం బోవ నిశ్చయించి చెప్పిన. 34

చ. పలుకక మ్రొక్కి వీడుకోలు పంగ వనంబున కప్పురోహితుం
డల మునినిశ్చయంబు పగ పంతయు మాన్పఁగఁ బోయె నాతనిన్
హలధరుఁ డన్పఁ బోయి వినయంబును భక్తియుఁ దోఁప నయ్యనా
కులు నట వృచ్చి యొక్కెడ నకుంఠితనిర్ణయశాంతచిత్తుఁ డై. 35

క. విను మొక్కెడ నొకభూరుహ,మునమూలంబున నిరస్తమోహాంధత్వం
బున వెలుఁగు బుద్ధివిజ్ఞే,యనిరూఢతఁ జేసి యుండె నాసీనుం డై. 36

ఉ. భూమిసురావళీమహితభోజనతంత్రముఁ దీర్పఁ బూని హృ
ద్యామలరాజితంబు లగు నట్లొనరించినకూడుగూర లా
కోమలు లాఁగఁగాఁ గడఁగి క్రొత్తుల కన్నియుఁ బంచి వెట్టి రు
ద్దామవిహారలీల వసుధావర యాదవు లేమి సెప్పుదున్. 37

చ. పదపడి గీతవాద్యగతి బంధురనృత్యము లుల్లసిల్లఁగా
నుదధికి నంచితాక్షతమహోత్తరగంధవిశిష్టపుష్పసం
పదలు బహుప్రకారములఁ బ్రస్తుతి కెక్కఁగఁ బూజ సేసి పెం
పొగవ నివేద్య మిచ్చిరి సముజ్జ్వలహృద్యపదార్థకోటులన్. 38

చ. విను తదనంతరంబ మదవిహ్వలభావము సేయఁ జాలి యిం
పొనరినయాసవంబులు సముత్సుకతం గనకంపుఁగోరలం
గొని హరిసన్నిధానమునఁ గ్రోలిరి యాదవు లంతరంగమో
దనకరణంబు లైనయుపకంఠములం గొనుచున్ మహీశ్వరా. 39

తే. సాత్యకియుఁ గృతవర్మయుఁ జారుదేష్ణుఁ
డును గదుండును బ్రద్యుమ్నుఁడును మొదలుగఁ
గలుగుయాదవు లెల్లను గాంక్షఁ గాం
విధి గొనుచ్చిరి పెల్లుగ విధివశమున. 40

తే వృష్ణిభోజాంధకులు కుకురవీర యిట్లు, రేఁగి మద్యపానం బొనరించి మదముఁ
బొంది కేకిసలాడుచుఁ బొందు వదలి, పలుకు లెసఁగంగఁ దిరిగి నవ్వులు సెలంగ. 41

సాత్యకికృతవర్మలకు రోషజనకంబుగాఁ గలిగినసంవాదము.

సీ. [1]ఉన్మార్గవర్తు లై యుండిరి విను మట్టి,యవసరంబున ఘూర్ణితారుణంబు
లయిననేత్రములు సాత్యకి కృతవర్మని,నవనంబు గనుఁగొని మద మెలర్ప
నొద్ద నిల్చున్నప్రద్యుమ్ను [2]చే సఱచుచు, నవమాన మేర్పడునట్టిభంగిఁ
బెలుచ నవ్వి యరాతిబృందంబు సద్రాత,శత్వంబుఁ బొందుటఁ జావుపోని

తే. దుష్టదశ నొంది యుండఁగఁ దుచ్ఛుఁడేని
నపరి నధియింపఁగాఁ జోరఁ డనిన రాజ

1 ఉన్మత్తచిత్తు లై. 2 నిఁ జెచ్చెర, నవ.

తనయుఁ డంతపాపంబు సేయునె యితండు
పాడిచేసనె యిస్సిరో యిట్టిపోటుఁ బోటె. 42

తే. అనినఁ బ్రద్యుమ్నుఁ డిది నీచు లయినవారి, తెరువు వృష్ణివంశోత్తమ దీని నిట్లు
నీవు వాక్రువ్వ నేటికిఁ బోవ విడువు, జను లితనిఁ బ్రువ్వఁ దిట్టుట చాల దెట్లు. 43

చ. అన విని రోషచిహ్నవికృతాననుఁ డై కృతవర్మ సాత్యకిం
గనుఁగొని సిగ్గు లేక యొకయ్యము నీ కిటు లుగ్గడింపఁగాఁ
జనునె కిరీటి చే నలుక శాంతత నొందినసోమదత్తనం
దనుతల ద్రుంపవే మఱచితా యిసిరో యిది పోరిపాడియే. 44

సీ. అనియె దానికి హరి యాభోజపతిమీఁదఁ, గడునెఱ్ఱ నైన క్రేఁగంటిచూడ్కి
నిగిడించి సక్రోధ మగుమానసంబుతో, నఖిలభోజులఁ గలయంగఁ జూచె
నప్పుడు సాత్యకి హరితోడఁ గృతవర్మ, ననుజుండు శతధన్వుఁ డనుచితోద్య
మమున సత్రాజిత్తు మహితాత్ము మానవీ,యుని శమంతకమణికిని వధించెఁ
తే. గాదె యని వారిదెసఁ గీడు గానిపింపఁ
బలికె నవ్వాదు విని సత్యభామ గోప
మడరి వనితాస్వభావోద్గతాశ్రుపూర
యగుచు హరియగ్రతలమున కరుగుదెంచె. 45

క. కనుఁగొని హరి కతిరోషము, జనియించెను దానిఁ జూచి సాత్యకి యద్దే
వునకును దేవికినిం బ్రియ, మొనరించెద నని తలంచి యుద్వృత్తుం డై. 16

మ. కృతవర్మం బలుదృష్టిఁ జూచి కినుకం గెంపారువక్త్రంబుతో
నితఁ డాచార్యసుతుండు దోఁపఁగ రేయొల్లక్ వడిం బట్టి క
ష్టతరోత్సాహత ద్రౌపదేయులను ధృష్టద్యుమ్నుఁ దత్సోదర
ప్రతతిం జంపిననీచు వారలగతిం బ్రాపించు టర్హం బగున్. 47

— మద్యపానమత్తు లైనసాత్యకికృతవర్మల నలుకుట —

మ. అనుచున్ సంయమిశాపజాతముసలాత్యంతాద్భుతస్ఫీతశ
క్తినిగూఢంబుగ నూనినట్టినిజనిస్త్రింశంబు శీఘ్రంబునం
గొని తద్దీధితిరాజిచే నతనిచూడ్కుల్ విహ్వలత్వంబు నొం
ద నుదగ్రోద్ధతిఁ ద్రుంచెఁ దద్గళము [1]రక్తాంబుప్రసారంబుగన్. 48

తే. అట్లు కృతవర్మఁ దెగటార్చి యాతఁ డంత
నిలువ కుద్ధతుఁ డయి భోజకులముమీఁదఁ
గవిసె బాహావిలాసంబు [2]ఖడ్గదీప్తి
చయము మెఱయంగ సంరంభసత్వరముగ. 49

చ. కవిసినఁ జూచి యాఁగుటకుఁ గా నలినాక్షుఁడు వోవునంత నా

1 రక్తంబుల్ వసారంబుగన్. 2 ఖచరదృష్టి, చయము నొదిఁగింప.

హావఖరు లైనభోజులును నంధకవీరులు నొక్కఁ డై దెసల్
సెవ్వుడు వడంగ నార్చి యతిశీఘ్రత సాత్యకిఁ జుట్టుముట్టి ర
ప్డు విమలబోధుఁ డాహరి కడుంగన లొండియుఁ గాలవేదితన్. 50

ఉ. తమ్మునిఁ గాచునట్టిసముదగ్రత గైకొన నొల్లఁ డయ్యె వే
గమ్మున రుక్మిణీసుతుఁ డఖండపరాక్రము మొప్పఁ గిట్టి శౌ
ర్యమ్ము భుజాబలమ్ము మెఱయం గని సాత్యకి సంతసిల్లి ద
ర్పమ్మునఁ జేర్చె మెచ్చొంసి ప్రస్తుతి సేసిరి నాకఖేచరుల్. 51

చ. కనుఁగొని వృష్ణివీరులు నికామసముజ్జ్వలరోషచిహ్న నె
మ్మనమున నుగ్రతంబుగ సమస్తరిశౌర్యము విక్రమోద్ధతిం
బెనుపఁగ వార లిద్దఱకుఁ బ్రీతి యెలర్పఁగ సింహనాదము
ల్ఘనపథ మెల్ల నిండఁగ బలంబుఁ జలంబును నుల్లసిల్లఁగన్. 52

క. భోజాంధకసంగమపవి, రాజితే మగుచబ్బలంబు రౌద్రోద్రేక
భ్రాజితు లయి తాఁకి పెనఁగి, రేఁ గాలియు లేక కృష్ణుఁ డీక్షింపంగన్. 53

క. అయ్యిరు [1]దెఱఁగుల కప్పుడు, కయ్యమునకుఁ బరమసాధకంబుగఁ గలిగెన్
ముయ్యంపుతుంగ యచ్చట, దయ్యము నేఁ జెప్ప విను సెప్పెదం గురునాధా. 54

చ. మునివరశాపసంభవమమోఘగతిన్ ముసలంబు సాద్భుతం
బును నతిదారుణంబు నగుభూరిసముత్కటశక్తి ఖేలనం
బున ముసలత్వవిస్ఫురణముం గలిగించెఁ బ్రవేశలీలఁ గై
కొని సమరప్రవర్తనము ఘోరతరంబుగ [2]నెల్లతుంగలన్ 55

క. పొడి గాఁగఁ జేసి యమ్మెయి, జలనిధిలో వృష్ణివరుఁడు చల్లించినను
జెడ దయ్యె మునివరులమొక్కుడుశక్తిని ముసలశక్తి కురుకులశేఖరా. 56

సీ. యాదవవీరుల కాసమయంబున, మద్యపానోద్భూతమదము పేర్మి
మునివరామోఘవచనదివ్యశక్తిని, జేసి కల్గ నతుంగ వ్రేసినంత
టన ప్రతిభటునకుఁ దనుపీడ గలుగు నే, యనువివేకము దానిఁ గాని విరోధి
నడిచినయప్పుడు మిడుక లేకలఁ బడఁ, గని యిది యెట్లొకో యని తలంచు

తే. టయును గావున నురుర మిట్టలపుభంగిఁ, జెల్లె గృత్రిమముసలచండోల్లసనము
లతిశయిల్లఁగ వారి కన్యోన్యవధవి,హారదుర్వారసంచారఘోర మగుచు. 57

ఆ. తండ్రి పుత్త్రుఁ డన్న తమ్ముఁడు నాక య, య్యిరుదెఱంగువారు నేపు రేఁగి
మడియ మోఁద గాలిఁ బడుచున్న కుఖమ్ముల తె,ఱంగు దోఁచెనే మనంగఁ గలదు.

క. మునిశాపము వారలమది, ననయము నన మెక్కఁ జేయ నం దొకఁ డైనన్
విను మరలుట దెరలుట లే, కని బెట్టుగఁ జేసి రధిప యార్పులు సెలఁగన్. 59

తే. అట్టిమొత్త విను భోజులు నంధకులును
జాలఁ గలుగుటఁ బ్రబలుండు సాత్యకియు స

---

1 దెఱఁగుల కప్పుడు. 2 దుంగయేటుఃన్.

మగ్రశక్తి ప్రద్యుమ్నుఁడు నాది గాఁగ
మడిసె వారిచే వృష్ణిసమాజ మెల్ల. 60

సీ. అనిరుద్ధుఁ బ్రద్యుమ్న సాంబుని సాత్యకి, గదునిని మఱియును గలుగువృష్ణి
వరుల నంధకభోజవర్గపరాక్రమ, క్రీడల సమసి యాక్షితితలమునఁ
బడియుండఁ గనుఁగొని పరమమునీంద్రశాపంబుమహాశక్తిఁ బద్మనాభుఁ
డును దీవ్రకోపాగ్ని తనదుచిత్తమున నుద్ధురమై జనింపంగ దురములోనఁ

తే. బడక శేషించి మెఱసినప్రతిభటాళి, మీఁద గవిసి తుంగలఁ గొనిమోఁది నిరవ
శేషముగఁ జేసె నిట్టు లశేషయాదవులును మౌసలవిస్ఫూర్తిఁ బొలిసి రధిప. 61

క. నారాయణుఁ డప్పుడు గాంధారీవాక్యంబు తెఱఁగు దలఁచి మనమునం
బారంబుఁ బొందెనే యిది, యాగూపున ననుచు సంగరావని నొకఁడున్. 62

క. నిలుచున్నఁ జూచి రణసంకులతఁ బడక యున్నదారుకుఁడు బభ్రుఁడు న
జ్జలరుహనాభుసమీపస్థలికిం జని యిట్టు లని రతనితోడ నృపా. 63

తే. అఖిలజనమును సంహృత మయ్యె నిచట, నేల బలభద్రదేవుఁ డున్నెడ ముకుంద
యరసికొనిపోయి యాతనిచరితమునకు, ననుగుణం బైన వర్తన మాచరింపు. 64

చ. అనుటయు నట్ల కాక యని యంబుజనాభుఁడు బభ్రుదారుకు
ల్మనములు దల్లడిల్లఁగఁ గెలంకుల రా బలభద్రదేవుపో
యిన వెస నాదరం బెసఁగ నేఁగి కురుక్షితిపాగ్రగణ్య యా
ఘనతరమూర్తి నవ్వలనఁ గాంచె మహీజముపొంత నుండఁగన్. 65

యాదవులెల్ల మడిసినపిదపఁ గృష్ణుఁ డర్జునుం దోడ్తేర దారుకుం బంపుట.

సీ. కాంచి దారుకుదెసఁ గనుఁగొని నీవు వే, పాండుతనూజులపాలి కరిగి
వారికి యాదవవర్గసంక్షయవిధ, మెఱిఁగించి యర్జును నిందుఁ దెమ్ము
నావుడు నతఁడు మహావేగవంతంబు, లగురథ్యములఁ బట్టి యలఁతియరద
మునఁ బూన్చికొని రయంబున నేఁగె నప్పు డమ్మురవైరి బభ్రునిమోముఁ జూచి

ఆ. యతివపింతుఁ గుంజరాదులఁ బురిఁ జేర్చి, యడుగుదెమ్ము వేగ మనిన నాతఁ
డట్ల చేయుపనికి నయి చన నొకబోయ, త్రుంగఁ జేసె నతనిఁ దుంగ వ్రేసి. 66

ఆ. హరికిఁ గానవచ్చునంతదవ్వుల నట్లు, వడియె బభ్రుఁ డతనిపాటుఁ జూచి
సంయమీంద్రశాపశక్తికి నద్భుత, మంది యమ్ముకుందుఁ డన్నతోడ. 67

క. సామజరథతురగములను, రామలఁ బురి సేర్చి యే మరలి వచ్చెద నీ
భూమిజముకడన నిలువు ద,యామయ నారాక వార్చి యనియె నరేంద్రా. 68

సీ. అని గజాదుల నింతులను గొని పురి కేఁగి, వసుదేవుఁ గాంచి యవ్వసుమతీశు
తోఁ దగ నిట్లనుఁ దొల్లి [1]కౌరవకుల, క్షయము సూచితి నేఁడు సకలయాద
వులనాశమును గంటి నలఘుతేజోధన, యఖిలబాంధవహీన మయినయిదటి
మనువున వర్తింప మనసు గొల్పదు మున్న, యన్న కాననమున కరిగినాఁడు

1 యేకౌరవ, క్షయము,

తే. భవ్యతపమున నాబలభద్రుఁ గూడి, యేను దప మాచరించెద నింక మీర
లరసికొనుఁడు సర్వంబును నరుఁడు వచ్చి, నిందు మీపంపుసేఁతకై యెల్లి నేఁడు.

క. అనుచు సతసిపాదంబులు, తనఫాలతలంబు సోఁకఁ దాత్పర్యమునన్
వినతి సలిపె నంతక మును, వినియె జనులచేత సమరవిధ మతఁ డధిపా. 70

చ. విని బలుఁజీవి వోయి మది విహ్వలమై మెయి మ్రానుపాటు నొం
ద నునికి మీఁదఁ గేశవుఁడు దాను రాముఁడు నిల్లు వాసి కా
ననమున నుండువార మని నైష్ఠికతం బలుకంగ నున్నచే
తనయు నపంగఁ జేష్టితము దక్కి శవాకృతి నుండె నత్తఱిన్. 71

క. తనమాటలు సజ్జననా,థునవస్థయు వినియుఁ గనియు దురపిల్లి సతీ
జను లొక్కటఁ బెల్లాక్రం,దన మొనరించిన మురారిదయ మది నొలయన్. 72

సీ. అందఱ నూఱార్చి యర్జును డిప్పుడ, వచ్చు నిచ్చటికి మీవంత లెల్లఁ
దీర్చు నక్కురుకులదీపకుం డని యుప,శమవాక్యములఁ దేర్చి జనకుపాల
నాసీనుఁ డయి తదీయాంఘ్రిపద్మంబులు, తనచారుపాణిపద్మముల మెత్త
మెత్తన యొత్తుచు మెలుపొంపఁ గర్జంపుఁ, బలుకులఁ జిత్తవిభ్రమము మాన్చి

తే. మఱియుఁ బార్థునిరాక పల్మఱును జెప్పి
యన్నయాఘ్యుఁడు పనిసేయు నున్నవారిఁ
గరితురంగాదికములు మీ రరసికొనుఁడు
వినుఁడు కర్తవ్య మిట్టిది వేయు నేల. 73

క. అని తెగఁ బలికి యతని వీ,డ్కొని రామునికడకుఁ జని యకుంఠితభక్తిన్
వినతుం డయి మనజనకుని,యనుమతి వచ్చితి మహాత్మ యనియె నరేంద్రా. 74

బలరాముఁడు శరీరంబు విడిచి యనంతునియందుఁ గలయుట.

సీ. తదనంతరంబ యద్దామోదరుఁడు రాము,వదనసరోజంబువలన వెడలఁ
గనియె మహాభుజంగము నరుణచ్ఛాయ, మై పొల్చువక్త్రసహస్రకంబు
మణుల వెలింగెడుఫణములుఁ దెలుపారి, పర్వతాభోగనిభంబు నైన
మేనిపెంపును గలదాని నల్లఁల,భద్రుండు నిజయోగబలముపేర్మిఁ

ఆ. దనదుతనువు విడిచి [1]చనియె వియద్వీథి, నంబునిధికి నమ్మహాత్ము నెదురు
కొనియె వరుణుఁ డధికవినయంబుతో నాగ,కులము లెల్ల వచ్చి కొలిచె భక్తి 75

ఆ. అహికులాగ్రగణ్యుఁ [2]డైనవాసుకియుఁ గ,ర్కోటకుండుఁ దక్షకుండు వారు
ణుండుఁ గుంజరుండునుం గుముదుండును, దుర్ముఖుండునుం బృథుశ్రవుండు. 76

తే. హ్రాదుఁడును వక్రదంతుండుఁ గ్రోధనామ
కుండు శంఖుండుఁ బుండరీకుండు మిశ్రి
యును నజేయుండు ధృతరాష్ట్రుఁడును మొదలుగ
నరుగుదెంచిరి యద్దేవు నర్థిఁ గొలువ. 77

1 చనియెను వినువీది. 2 లైన వాసుకియుఁ,

ఆ. పరమకౌతుకంబు భవ్యభక్తియు నొల, యంగ వచ్చి కొలిచె నాఫణీంద్రు
గంగ యాది గాఁగఁ గలమహానదులు స, ముజ్జ్వలాభిరామమూర్తు లొంది 78

క. అంతయును దివ్యదృష్టి, క్రాంతి యగుమురాంతకుండు గనుఁగొన నమ్మూ
ర్త్యంతరము గలసికొనియె న, నంతుఁడు దనపరమమూర్తియందు నరేంద్రా.

సీ. అట్లగ్రజుఁడు చన్న నచ్చటు వాసి యం
తంతఁ గ్రుమ్మరుచు మురారి సకల
[1]లోకపాలనకు భూలోకంబునందుఁ దాఁ
బుట్టంగ వలసినయట్టిమేటి
పను లెల్లఁ దీఱుట మనమునఁ దలపోసి
తనువిముక్తికి నిమిత్తంబు దలఁచి
మునులవాక్యము తెఱంగును దొల్లి దుర్వాసు
నవయవసమితిఁ బాయసము పూయు

తే. నప్పు డఱకాలఁ బూయమి నత్తపస్వి
యచట [2]నవిలంఘ్య మై యపాయంబు గలుగు
ననినమాటయుఁ జర్చించి మనసు నింద్రి
యములు నడఁగించి గాఢసమాధి నొంది. 80

క. జలనిధిశయనుండు మహీ, స్థలశయనుం డయ్యె నట్టిసమయమునం దా
నలుకుచుఁ దత్కాంతార, స్థలి కల్లన నరుగుదెంచె జర కురుముఖ్యా. 81

ఆ. అరుగుదెంచి యచటఁ దిరిగెడునొకవేఁట, కానిఁ గాంచి వాఁడు కమలనాభు
నొడలు చూచి తెంకి నున్న యేణం బను, నట్లు సేసి మాయ యావహించె. 82

మ. ధరణీనాథ యతండు శాతశర ముద్యద్వృత్తి సంధించి యు
ద్ధురభంగిం దెగ నిండఁగాఁ దిగిచి [3]యత్యుగ్రంబుగా నేసె నా
హరి శ్రీపాదతలంబుఁ దూరఁ గొని యయ్యస్త్రంబు మీఁగాల ని
ష్ఠురవేగంబున నుచ్చిపోయె వెస వాఁడుం జేరెఁ గైకొంటకున్. 83

క. చేరి తెలియఁ గనుఁగొని పెం, పారుపురుషుఁ డగు టెఱింగి యత్యంతార్తిం
గూరి వడఁకి తచ్చరణాం, భోరుహములఁ దనశిరంబు వొందం బడియెన్. 84

క. పడి యేడ్చినఁ గృష్ణుఁడు తగు, నొడువుల నూఱార్చి తనమనోరథ మిమ్మై
[4]నొడఁగూడిన మానుష మగు, నొడలు విడిచి నిజపదంబు నొందుట కరిగెన్ 85

శ్రీకృష్ణుఁడు శరీరంబు విడిచి పరమపదంబునకుఁ బోవుట.

సీ. ఊర్ధ్వలోకమునకు నూర్జితతేజస్కుఁ, డగుకృష్ణుఁ డరిగిన నచటిదివ్య
మునివరులును సిద్ధులును రుద్రవసుమరు, దాదిత్యవిశ్వముఖామరులును
సంక్రందనుండును సంభృతసంభ్రము, లగుచు భక్తియు వినయంబు నెఱయఁ

1 లోకపాలకుఁడు. 2 నవిలంఘ్య మగునపాయంబు. 3 యత్యుగ్రంపుటేసె. 4 నాడుఁ గూరిన.

గా నెదుర్కొని చరణానతు లై పర, మస్తుతివాక్యముల్ విస్తరిల్ల
ఆ. బలసి రండు దేవపతి యల్లఁ జేరి క, రములు మొగిచి ధర్మరక్షణమున
కై దయావిధేయ మగుఖేలనంబున, నవని నవతరించి తాదిపురుష. 86
ఆ. అవతరించి కంసుఁ డాదిగాఁ గలదేవ,శత్రుకోటి నెల్ల సమయఁ జేసి
భరతకులముకసటు వాపి సంశుద్ధప్ర,తిష్ఠఁ గూర్చి యరుగుదెంచి తీశ. 87
క. అమృతం బజరం బవ్యయ, మమలం బవితర్క్య మచల మాగమగమ్యం
బు మహాత్మ భవత్పద మ,య్యమేయతత్త్వంబుఁ బొందు మనిఃస్పృహగతిన్. 88
క. కృప నిట్లు యవతరింపుము, ప్రసన్ను లగువారియార్తిఁ బాపుట కై య
జ్ఞపురుష యుగయుగమున న,త్యపరిమితగుణాఢ్యరూప మభినుతి నొందన్. 89
క. అని నిభృతిఁ బలుక నాసువ,చనముల నత్యాదరం బెసఁగ వినినముకుం
దునిపైఁ బెల్లు గురిసె న,య్యనిమిషపతి పుష్పవర్ష మతులితభక్తిన్. 90
ఉ. అప్పుడు బ్రహ్మ వచ్చి హరియంఘ్రులకుం బ్రణమిల్లి భక్తితోఁ
దప్పక చూచుచున్ మది ముదంబునఁ దేల సలక్షణస్వరం
బొప్పి చెలంగ నాగమికసూక్తులఁ బ్రస్తుతి సేసెఁ బ్రీతుఁ డై
యప్పురుషోత్తముండు కరుణార్ద్రనిరీక్షణముల్ నిగుడ్పఁగన్. 91
సీ. అప్పరమేశ్వరుం డయ్యంచలును జూచి, యనిరుద్ధనామకం బైనయదియుఁ
బ్రద్యుమ్నతాప్రతిభాసమానమును సం,కర్షణభావ [1]వికాసితంబు
వాసుదేవాత్మక వరరూపమును నేక,తావిభవత్సమాధానసిద్ధి
నొందించుకొంటి నానందబోధనిరంజ,నామేయమత్పదప్రాప్తి పరమ
ఆ. మంగళానుభూతి నంగీకరించెద, సుఖుల రగుఁడు మీరు సుకృతులార
యనిసవచనసమితి యతిమృదుమధురత, నింపు నొసఁగ నలరి రెల్లవారు. 92
క. ఆదేవదేవుఁ డత్యం,తాదరసంభాషణంబు లమ్మెయి బ్రహ్మేం
ద్రాదులతోడ నొనర్చి య,నాదినిరవసానవిజపదాస్థితుఁ డయ్యెన్. 93
తే. ఇంద్రియాగోచరుం డైనయాయీశు నపుడు
బుద్ధిఁ జూచుచు నిర్భరాద్భుతకరంబు
లగుతదీయగుణమ్ముల నభినుతించు
చరిగి రాత్మవాసముల కజాదు లెల్ల. 94

దారుకుఁడు పాండవులకు సకలయాదవక్షయంబు సెప్పుట.

సీ. అవనీశ విను మంత నద్దారుకుఁడు సని, పాండవేయులఁ గని పరమమునులు
యాదవకులముఁ బేరలుకమైఁ దొల్లి శ,పించుట మునుఁ దలఁపించి పిదప
జలధితీరమున నాసవపానమత్తు లై, వృష్ణిభోజాంధకవీరు లెల్ల
మునివరనిర్దిష్టముసలాత్మకము లైన, మొయ్యంచుఁదుంగలు మోఁదులాటఁ

1 వికాసతియును......వరరూపమును నేక, తావిభవత్వ మాధానసిద్ధి

తే. చేర్చి యొండొరువులఁ బరిమార్చుటయును
రామకృష్ణులయునికియు నామురారి
దన్నుఁ బుత్తెంచుటయు సవిస్తరభంగిఁ
జెప్పె వారలు ¹వెనువగఁ జేష్టడంగ. 95
తే. సర్వయాదవసంఘంబుచావు విన్న
ద్రౌపదీప్రముఖాఖిలాంతఃపురాంగ
నలును శోకించి యాక్రందనములు సేసి
రతికరుణముగఁ బురజను లార్తిఁ బొంద. 96
సీ. దారుకుం ²డత్యంతధర్మవినీతి మై, నర్జునుతోడ నన్ను నచ్యుతుండు
నినుఁ దోడితెమ్మని పనిచిన వచ్చితి, నని చెప్పెఁ జెప్పిన నతనిఁ జూచి
యాదవకులవిషయం బైనయొప్పని,పలుకు నావీనులఁ జిలుకునట్టి
యచటికి వేగంబ యరుగక యిచటఁ గా,ల్గన్ని యుండెడునట్టిధైర్య మెందుఁ
ఆ. గలదు నాకు నీవు పిలువ నే లని పల్కి, యన్నతోడఁ దగంగ నాడి యాతఁ
డక్కులాగ్రగణ్యననుమతితో ద్వార,వతికి నరిగె శీఘ్రగతి నరేంద్ర. 97
చ. అరిగి మగండు సచ్చినకులాంగనయట్ల శశి గ్రుంకినట్టిశ
ర్వరియును బోల్పఁ బట్టగు మవారిజనాథుఁడు లేనిదీనతం
బొరసి కృపైకభాజనతఁ బొందినయప్పురిఁ జూచి మానసం
బెరియఁగఁ జొచ్చె నేటి కెదు రీఁదినచాడ్పున నేమి సెప్పుదున్. 98
క. దారుకుఁడుఁ దోడఁ జనుదేఁ, బౌరజనము లంతఁ దన్నుఁ బరమాశ్వాసం
బారెడుమనములతోడను, గారవమునఁ జూడఁగా నగరికిం జనియెన్. 99
చ. చనుటయుఁ గ్రొత్తపేరడలు సైపఁగ లేక మురాంతకప్రియాం
గనలు పదాఱువేలును మొగంబులఁ గప్పఁగ బాష్పవారి రో
దనరవముల్ సెలంగఁగఁ బదంబులు దొట్రుపడంగ దైన్యముల్
తనువులు దాల్చినట్లు దెరలం జనుదెంచిరి పార్థుపాలికిన్. 100
ఉ. వారలఁ గాంచి శోక మనివారణఁ జిత్తము పల్లగింప న
క్కౌరవసత్తముం డెలుఁగు గద్గదకం బగులంగ నేడ్చుచుం
దే రొకభంగి డిగ్గి యిలఁ ద్రెళ్లినయద్దురవస్థఁ జూచినన్
వైరుల కైన డెందములు వ్రయ్యలుగా వగ దాఁకు భూవరా. 101
తే. రోదనధ్వని లెసఁగంగ రుక్మిణియును, సత్యభామయు నప్పు డాసవ్యసాచి
కడకు నేతెంచి పుడమిపైఁ బడిరి వనట, వెల్లిమునిఁగి యుల్లంబులు వెగడు నొంద.
క. ³తక్కను గలమహిషీజను, లక్కుంతీతనయుచుట్టు నవని నొఱగి లో
నొక్కనినవగలఁ బొగిలిరి, దిక్కెవ్వగు మాకు ననుచు దీనత దోఁపన్. 103
క. వినుము ధనంజయుఁ డప్పుడు, తనుఁ దాఁ దేర్చికొని యెల్లతరుణుల నూరా

1 పరువంగ. 2 డట్టు లత్యంతవినీతి మై. 3 తక్కుఁ గలుగుమహిషీ.

ర్చి యతనిఁ దోడ్కొని హరిజన,కునికడకుం జనియె దారుకుం డట్టియెడన్. 104

సీ. యాదవుల్ సమసిన నయ్యెడు నడలుచుం,[1]దమ కాక యువ్వనితాజనంబు
నందు దైన్యముతోడ నత్యంతశోకస,మాకులత్వముఁ దోఁచె నస్మదీయ
మగుచిత్తమున వీరియాతురత్వము గన్న,యంతన కొండల మతిశయిల్లెఁ
గాని విశేషంబు గల్గదు కృష్ణుని,యశ యెట్టిదో యనుతల్లడంబు
ఆ. నెవ్వ రొక్కొ దీని నెఱిఁగించువా రను,నెవ్వగయును గదిరెఁ గవ్వడికిని
నధిప దారుకునకు నట్లయ్యె నాసృపు,కడ నెఱుంగువారు గాఁగఁ దారు. 105

అర్జునుఁడు సకలస్వజనక్షయదుఃఖితుం డగుచు దేవునిం గాంచుట.

క. తలఁకుచుఁ జని యాతనిం గనఁ, బలువగలం బొగిలి పెజ్జపై మే నిడి య
శ్రులు గ్రమ్మ నున్న యవ్విభుఁ,డలమట గ్రొత్తయయి మనసునలమికొనంగన్.
ఆ. లేచి యడలి సవ్యసాచిఁ గౌఁగిటఁ జేర్చి, గద్గదిక నెలుంగు గడలుకొనఁగ
నవరి పెలుచ నేడ్చె నాఱడిఁ బోయిన,ప్రజలఁ బేరు గ్రుచ్చి పనవి పనవి 107
క. మనుజాధిపుఁ డమ్మెయి రో,దన మటు సేయంగ నరుఁ డతని నూరార్చెన్
విను మవ్వసుదేవుం డిట్లను నాలుక దొట్రుపడఁగ నాతనితోడన్. 108

చ. మనుజులమాత్రి గాక సురమాన్యపరాక్రమ ముల్లసిల్లఁగా
దనుజులఁ దాఁకి గీటడఁచువర్పమునం బెను పొంది మాఱు లే
క నెగడి రట్టిబిష్టల కకారణలోపమునం బరస్పరా
హననము గల్గి చావలసె నంపఱ కక్కట దైవ మల్గినన్. 109

క. విను నీశిష్యులు సాత్యకి,యును బ్రద్యుమ్నుండు నిమ్మహోగ్రపుసఃపురం
బునఁ దొలువీనుఁగు లై రని, వినియు బ్రదికినాఁడ నేన వీరుఁడ జగతిన్. 110
క. తొలితొలి సాత్యకికృతవ,ర్మలు కేడఁగఁ బుట్టె సంగరము దానను వా
రల దూఱి నేల మునిము,ఖ్యులశాపం బిట్టిచేతకుం [2]దగి యుండన్. 111
చ. పలసిన నట్టికార్యమును వారిరి నెట్టుగ నైనఁ జేయఁగా
పలఁతి మృతుం బరిక్షితుని వత్సలతం బ్రదికించె శౌరి మొ
క్కలమున యాదవుల్ వెనఁగఁ గాఁ గని మాన్పఁ డుపేక్ష సేసె ని
పోలియు టవశ్యభావ్య మని బుద్ధిఁ దలంచుట గాన నయ్యెడున్. 112
క. ఇది విధివశత్వమున నై, నది యని శోకంబు దొఱఁగు నట్టివివేకం
బొదవదు ఫల్గున యూఱడి, యదువంశం బెల్ల సమసె ననువగపేర్మిన్. 113

వసుదేవుఁ డర్జునునకు యాదవనాశంబు తెఱఁ గెఱిఁగించుట

క. అను నెడఁ గ్రీడి యితఁడు కృ,ష్ణను పేక్షయ చెప్పెఁ గాని శోక మడరియుం
బనవఁడు కృష్ణునిఁ గావున, ననుమానము వలదు [3]దమ్మహాత్మునికిన్. 114
సీ. అని మదిఁ జర్చించె నప్పు డవ్వసుదేవుఁ, డతనితో నని యె సమస్తయాద

1 దమ్ముగా కవ్వనితాజనంబు. 2 దగి యుండెన్ 3 దమ్మహాత్మునిగతికిన్.

పులును మహామునీంద్రులఘోరశాపంబు, ఘనశక్తి నుద్భవించినమహోగ్ర
ముసలంబువిలసనమున ముసలాయమా, నము లైనతుంగల సమదవృత్తి
నన్యోన్యవినిహతి యాచరించి గతాసు, లగుటయు నొక్కఁడు నతివపిందుఁ

ఆ. గరులఁ దురగములను నరదంబులను గొని, యరుగుదెంచెఁ గృష్ణుఁ డనిన నాథ
నంజయుండు తనమనంబు దల్లడపడ, నమ్ముకుందుఁ డెచటి కరిగె నధిప. 115

క. అని యడిగిన వసుదేవుఁ డ, తని కిట్లను నట్లు వచ్చి దామోదరుఁ డే
వనటం బొందుచు నుండఁగ, నను నూరార్చుటకుఁ గాఁగ నరవర నాతోన్. 116

సీ. విధివశంబునఁ జేసి వృష్ణిభోజాంధక, నాశంబు వాటిల్లె నరున కేను
జెప్పిపుచ్చినవాఁడ నిష్టుడ యక్రూర, వాగ్రణి యిప్పురి కరుగుదెంచు
నీయెడ భక్తుండు నినుఁ గొల్చి యుండెడుఁ, బనిచినపని యొనర్పంగ వలఁతి
యమ్మహాభుజుఁడు కార్యజ్ఞుండు శౌర్యస, మగ్రుండు విక్రమమహితుఁ డతఁడు

ఆ. నాఁగ నేనసంగ నరనాథ భేద మిం, చుకయు లేదు విడువు శోక మతనిఁ
జేతఁ బట్టి నీవు మాతంగతురగాది, కముల బంధుజనులఁ గాచికొనుము. 117

క. అతఁడు వనితలను బాలుర, నతిప్రయత్నమున నరసి యాపదఁ బాపున్
ధృతిసారమహిత యంబుధి, కతిపయదినములను ముంపఁ గల దిప్పురమున్. 118

సీ. యాదవుల్ తమలోన నాహవం బొనరింప, నిట మున్న బలదేవుఁ డడవి కరిగి
యత్యంతనియతి మై నధికతపోవర్తనంబునఁ దగిలి యున్నాఁడు నాకు
నదియ యొప్పెడు తెరు వై యుండుఁ గర్తవ్య, మిట్టిది వేయును నేల యింకఁ
నొండువిచారంబు లుడిగి దయాలోల, యనుమతిసేయు మప్పనికి నన్ను

తే. నాథ నంజయు చెప్పినయట్ల సకల
కార్యజాతంబు నడపి నెగడు మతండ
సమరహృతయాదవుల కెల్ల సముచితప్ర
కారమునఁ జేయు నగ్నిసంస్కార మనియు. 119

క. అతఁడు కాలాంతరమున, బాఁతిగ భవదీయభవ్యపరలోకవిధుల్
చేతోగతి భక్తిపరిస్ఫీతములుగఁ జేయు ననియుఁ జెప్పెఁ గుమారా. 120

క. చెప్పిన నేను నొడంబడి, యప్పురుషోత్తముని నెమ్మి ననిచితి నిట నీ
చెప్పినయట్టులు సేయుట, యొప్పైనను గలదు నీకు నొక్కఁడు సెప్పన్. 121

ఉ. పీనుఁగు పెంటగాఁ బడినబిడ్డల నెల్లఁ దలంచు టెప్పుడున్
మానఁగ రాని తెల్ల మిది మానసముం గలఁగింప నన్నముం
బానము నెమ్మెయిన్ రుచికిఁ బట్టగు నట్లును గాక యిద్దెసం
దాను [1]సహించి యేమిగతిఁ దావుకొనున్ మెయిఁ బ్రాణ మగ్గునా. 122

క. ఈవనితలఁ బ్రజలను దం, తావళముఖవస్తువులను దగుచందమునన్

1 వహించి యేమిగతిఁ దావికొనున్.

నీ వరసికొనుము బాహా, శ్రీవిశ్రుత కృష్ణుపనుపు సెల్లింపవనా. 123
సీ. అన విని ఫల్గునుం డావృష్ణిపతిహృద,యము దేహనిరపేక్ష మగు టెఱింగి
డెందంబు నెవ్వగఁ బొంద నిమ్మేదినీ,రమణుతోఁ గృష్ణవిరహిత మైన
యుద్దేశమున వసియింపంగ నాకుఁ జి,త్తము గొల్పునే ధర్మతనయుభీము
లును నేను మాద్రినందనులును బాంచాలి,యును నేకచిత్తుల మనఘ వినుము
తే. ధర్మతనయుఁ డిక్కార్యంబు దలఁచి మున్న
నిశ్చయించి బాలకులను నెలఁతపిండుఁ
దగుధనమును నింద్రప్రస్థనగరమునకుఁ
జేర్పవలయుట మా కెల్లఁ జెప్పినాఁడు. 124
ఉ. కావున నప్పురంబున సుఖస్థితి నుండెడునట్లు గాఁగఁ బృ
థ్వీవర సంప్రయత్నమున వీరల నంపెద నంద పెట్టెదన్
నీవు పురస్సరుండ వయి నెమ్మిఁ జనం గొనిపోయెదన్ భవ
ద్భావమునుమ్మలంబుఁ [1]బెడఁ బాపుము తప్పునె దైవకృత్యముల్. 125
క. అని పలికి దారుకునిఁ గనుఁ,గొని యాతనిచిత్తవృత్తి గుందుట బుద్ధిం
గని యిట్లనుఁ గృష్ణునిపో,యినవంక నెఱింగి పోద మేమును నీవున్. 126
ఉ. ఇచ్చటికార్యముల్ నడపుఁ డిట్లని నెమ్మి నమాత్యకోటికిం
బొచ్చెము లేక చెప్పి మఱి పోవుట యుక్తము నిల్చి వారలం
దెచ్చుట కీవ పొమ్మనిన దిగ్గన నాతఁడు పోయి యంపఱం
దెచ్చె సుధర్మ యన్సభకు దేవపతిప్రియసూనుఁ డుండఁగన్. 127
సీ. అమ్మంటపమ్మున కరిగినయమ్మంత్రి,వర్యు లక్కౌరవవంశవర్యు
వినయ మారఁగఁ బరివేష్టించి రమ్మహి,తాత్ముండుఁ [2]గరమును నార్తుఁ డగుచు
గారవంబున వారిఁ గలయఁ గనుంగొని, యంతరంగంబు శోకాగ్ని నెరియ
వారలతో నిఖిల పౌరజనంబుల, నెల్లను బిలిపింపుఁ డేను మీకు
తే. వారికిని నెఱిఁగింపంగ వలయునట్టి,పనులు గల వని చెప్పిన విని రయమున
వారు బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రు, లాదిగాఁ బ్రజ రావించి రధిపముఖ్య.
తే. అరుగుదెంచి యాప్రజ లుచితాసనమున
నున్నయయ్యింద్రనందనుఁ గన్న నతఁడు
గరము నెమ్మి నయ్యందఱఁ గలయఁ జూచి
యిట్లనియె మోమునను దైన్య మెసకమెసఁగ. 129
క. వననిధి నేఁటికి నేడవు, దినమున నిప్పురము ముంచు దివిజులు గగనం
బుననుండి చెప్పఁగా నే, వినినది యిది వెసలవలయు వేగమ మనకున్. 130
క. వినుఁ డింద్రప్రస్థపురం,బునకు నధీశుఁడుగ వజ్రుఁ బోఁడిమితో నే
నునిచెద మీ రెల్ల నతఁడు, మనుపంగాఁ దొంటియట్ల మనుఁ డచ్చోటన్. 131

1 కెడవాపుము. 2 బరమాదరార్తుఁ డగుచు.

క. సరకులు భారవహులకును, భరియింపఁగఁ గొలఁది యయినభంగిని మోపుల్
వెరవుపడఁగఁ గట్టుఁడు సు,చ్చెర శకటము లాయితంబు సేయుఁడు మీరల్. 132

ఆ. వాహనములు వాని [1]వానిముట్టులు నొక్క,నంకగాఁ నొనర్చి వలసినపుడ
కట్టి వెడలి పోవునట్టితెఱంగున, కనువు గాఁగఁ జేసికొనుఁడు వేగ. 133

క. ఈదేశము ప్రజ ధర్మజు, నాదరసంభావనముల నాజ్ఞానిరతిన్
యాదవవీరులకలనాఁ, డేడ తెఱఁ గట్టిమనికి యెసకం బారున్. 134

క. అని చెప్పి పురజనులఁ బోఁ, బనిచి సచివకోటితో నిభము లాదిగ వా
హనముల సవరణ బెరయం, గొని రాఁ దగినపరిచారకుల మునుముట్టన్. 135

క. నియమింపుఁడు నగరిసరకు, లయినవి యిట్టట్టిభంగి నక్షీణము లై
యెయిదం గలవారలఁ గని, పయనము తెఱఁగు సమకట్టుపని మఱవకుఁడీ. 136

క. సుందరులకు బాలురకును, నందలములు వేసడములు నాయితములుగాఁ
గందక కుందక చనువిధ, ముందఁగ సమకట్టుఁ [2]జెపలకుండుఁడు తాల్మిన్. 137

తే. గతము లయినకార్యంబులు గ్రమ్మఱింప, రాదు గాని మనకు ధర్మరాజు గలఁడు
శేషజనరక్ష కొడయఁడు సేయవచ్చు, వాసుదేవునిమనుమని వజ్రదేవు. 138

క. అని వారి నిండ్లకును బోఁ, బనిచి మదిని వగలు మిగులఁ బొగ్గుం డారే
యనవద్యచరిత కృష్ణుస,దనమున వసియించె సముచితవృత్తమునన్. 139

చ. తెలతెల వేగునప్డు వసుదేవుఁడు నిర్మలయోగనిష్ఠ మే
నిల విడి వర్ణనీయగతి కేగెఁ దత్సదనాంతరంబునం
జెలఁగె ననేకరోదనవిశేషము లవ్వసుదేవవల్లభల్
నలువురు నెమ్మిఁ గూడి మరణంబునకై కయి సేసి రత్తఱిన్. 140

వసుదేవుఁడు శరీరంబు విడిచి పరమగతికిఁ బోవుట.

సీ. ఆసమయంబున నర్జునుఁ డచటికి, నేతెంచి వైభవ మెసక మెసఁగఁ
బ్రాలంబమాలికాపంక్తులఁ గవళికా, స్తంభంబులను శాతకుంభకలశ
శిఖరంబులను బెంపుఁ జెలువును విలసిల్ల, యానంబు గల్పించి యాదవేంద్రు
శవము సుస్నాతంబుఁ జందనచర్చిత, మేతంబుఁ జీనాంబరాతిశోభి
తే. తంబు నాభరణస్ఫురితంబు మాల్య, యోజితంబును గాఁ జేసి యాజకప్ర
యుక్తమంత్రతంత్రస్ఫుటయోగ మింపొ,నర్ప నేతెంచె సామగానంబు సెలఁగ.

క. విను దేవకియును రోహిణి,యును భద్రయు మదిరయును సముచితవిధానం
బున నొనరించినయానము, లనూనపరికర్మరుచిర లయి యెక్కి తగన్. 142

క. చెలులుం జుట్టలు దాపట, వలపట నేతేరఁ జెలివి వదనసరోజం
బుల నొప్పం దగియెడుమా,టల వారలవగలు మాన్పుటలు నుతి కెక్కన్. 143

క. ఆన్నృపునివల్లభలు శవ,యానంబుపిఱుంద నిట్లు యరిగిరి విధిన

1 వానిముట్టును నొక్క. 2 దోషమందుఁడు.

న్యాపితగతి ముందట వి, ప్రానీకము చనియె నుజ్జ్వలాగ్నులు గొంచున్. 144

తే. ద్వారకావాసు లెల్లను దల్లడంబు, లుల్లములఁ గప్ప మోముల నురుల బాష్ప
ధార లతికరుణమున హాహారవంబు, లెసఁగ నేఁగిరి[1] వెనుకను నిరుదెసలను. 145

సీ. ఇమ్మెయిఁ గొనిచని యమ్మహీశుఁడు వేడ్క, మెలఁగెడుతోఁటలోపల సమగ్ర
చందనాగురుకాష్ఠచయములు మున్న కా,వించినపొడవు సద్విధియుతముగ
నప్పుడె నేర్పించి యర్జునుఁ డయ్యాన, వేంద్రునిపితృమేధ మెల్లజనులు
నభినుతి సేయంగ నచ్చితియం దాశ,నంబు నారోపింపఁ బనిచి యగ్ని

తే. దీప్త మగునట్లు సేయింప దేవకీప్ర,ముఖులు నలువురు నప్పు డాశిఖఁ బ్రవేశ
లీల సంగీకరించి రాబాంధవ్యర్థ, మైనసకలజనంబులు నార్తి నొంద. 146

క. ఘృతములు పైఁ జల్లఁగ నచ్చితిఁ బేర్చినసప్తజిహ్వాశిఖలరవము నూ
ర్జితసామగాననాదో,న్నతియును హాహారవంబుఁ గలసి చెలంగెన్. 147

క. తదనంతరంబ స్నానము, మొదలుగఁ బురుషులు సతీసమూహముఁ దగుమె
నుదకప్రదానవిధి య,య్యదుముఖ్యున కాచరించి రన్వయముఖ్యా. 148

తే అప్పు డంతట బంధులు నాదరమునఁ, దదుపసముచితాలాపసంతానకలన
ననునయించి పురంబున కరిగెఁ దాను, వారు నగ మదిఁ గదుర విపచ్చుఁ దధిప.

తే. ఇత్తెఱంగున సత్క్రియాయాదు[2]లు సేసి,యర్జునుఁడు పితృమేధము నభినుతముగఁ
జలిపి వృష్ణిభోజాంధకకుమారధరిత్రి,తలములకు బుధజనసహితంబు గాఁగ. 150

సీ. అపరదినంబున నరిగె నప్పుడు వృద్ధ, బాలకాంతాజనప్రకరములకు
నని నిర్గతప్రాణులై పడి యున్నభో,జులను వంధకుల వృష్ణులను గలయఁ
జూపంగ నుత్కటశోకంబు గదిరిన, నతిముతి మేదిని నొఱగువారు
విప్రలాపంబు నానాప్రకారంబులఁ, జేయువారును నిరుచేయి నెత్తి

తే. యలుక నార్తనములు హాహారవము[3]లు
తో నొనర్చువారును నైన నాశకుంటు
నన్న యపలి దారుకుభాషితములఁ దేర్చి
యఖిలజనులకు నుపశమ మాచరించె. 151

క. తదనంతరంబ రణమృత,యదుసంఘములకు సముచితానలసంస్కా
రదశాపూర్తత్వము నా, విదితయశుఁ డొనర్చె విప్రవితతిఘటకుఁ డై. 152

ఆ. నిఖిలబంధుజనుల[4]కఖిలమృతులకును, గాఁ దిలోదకప్రదాన మాచ
రించునట్లు గాఁగఁ బంచి యలుకక్రియ,యత్వ మొనరి నడపె నక్కిరీటి. 153

క. ఇవ్విధమున విశ్రుతముగఁ, గవ్వడి నియతుఁడయి బంధుకార్యము లెల్లన్
నెవ్వగలు దనమనంబున, నివ్వటిలఁగ నాచరించె నృపసంసేవ్యా. 154

1 వెనుక నిర్దెసల నిర్ధు. 2 కృత్యుఁ డై. 3 లో, నొనర్చువారును నైన ధనంజయుండు. 4 సఖిల మిత్త్రులకును.

అర్జునుఁడు రామకృష్ణుల వెదకుచు వనంబునకుఁ బోవుట.

సీ. పదపడి యాదవభామినీబాలక, వృద్ధజనంబు నాశుద్ధబుద్ధి
గలయంగఁ గనుఁగొని పలుకుల మార్దవ, మారఁ బురంబున కరుగఁ జెప్పి
రామకృష్ణులు తపోరతులై ప్రవర్తించు, వనభూమి యారసికొని తదీయ
సందర్శనమునకుఁ జనియెద నని వారి, నామంత్రితులఁ జేసి యేమి యనుచు
ఆ. టకును శోకమార్చుటకును దారుకుఁ డాది, యయినతగినవారి నర్హవచన
రచన మెఱయఁ బనిచి యుచితాప్తకతిపయ, జనులు దోడ రాఁగఁ జనియె నధిప.

క. చని చని మనమున నిట్లను, ననుఁ బిలువఁగఁ బనిచి జనకునకుఁ గావలిగా
నునిచినవాఁడయి నెమ్మది, జనినహరికిఁ జావు సెప్పఁ జనియెద నకటా 156

సీ. ఆరాజు సచ్చుట నారాయణున కేల, [1]సెప్పఁ దపోనిష్ఠఁ జెంది యున్న
యమ్మహాత్మునిహృదయమునకు మెరమెర, పుట్టింప నేటికిఁ బోయి కాంచి
పంచినపని యాచరించెదఁ గాక స, వినయభక్తికముగ ననుచు మఱియు
వివిధచింతారూపవిధులు చిత్తమ్మునఁ, బాఱ గాంధారిశాపంబు తెఱఁగుఁ
తే. దలఁచి యయ్యుర్వి యతఁ [2]డెగ్గతంపుఁజోట
నరయ దిక్కెవ్వరును లేనియట్టితెగుట
నొందఁ గలవాఁడుగాఁ బల్కు నొద్ద నుండి
వింటి నకట నిప్పును జెవులంటు నొక్క 157

క. అనుచుఁ బెనుఁగలఁక నొందిన, మనంబుతో నలయుదిక్కు మఱి నరయక వే
చను చుండె నొండుదెసకే, మనఁ గలదు విధాతచేత కర్మము గలదే. 158

క. విను మనుచరు లాతనిమో, మునఁ దోఁచువిషాదభావముం గని వెగడొం
దినకతన నట్లుగా ది, ట్లని చనియెదునంక సాలరై రెఱిఁగింపన్. 159

ఆ. అట్లు దిక్కుదప్పి యడవిలోపలఁ గొన్ని, దినము లిట్టు నట్టుఁ దిరుగ నొక్క
బోయ సూచి యెందుఁ బోయెద రనవుడు, హరి తపంబుసేయునచటి కనిరి 160

క. అన విని యొకనాఁ డొక్కెడఁ, గనుఁగొంటిం గృష్ణుఁ జూపఁ గా వచ్చెద నా
వనభూమి నాతఁ డింతకుఁ, జనునో నిలుచునో యెఱుంగఁ జను దెం డనుచున్. 161

తే. అక్కిరాతుండు సన వాని ననుగమించి
వెన్నురుచిరదేహము పడి యున్నచోటు
సేరి తెలియంగఁ జూచి మూర్ఛిల్లి పుడమిఁ
బడియెఁ గవ్వడి యనుచరు లడలు నొంద. 162

అర్జునుఁడు రామకృష్ణులకళేబరంబులు చూచి పలవరించుట.

క. మఱి కొంతసేపునకుఁ దెప్పిఱి లేచి ముకుందుమేను పెద్దయునుం బ్రొ
ద్దిఱియం గౌఁగటఁ జేర్చెం, బఱివోయిన తాల్మి నూష్మ బాష్పము లురులన్.

---

1 సెప్పెదఁబోనిష్ఠ. 2 డగ్గతింపుఁజోట

క. అనుచరులలో నిభాసురు, లనునయవచనములఁ దేర్ప నతఁ డంకిలి దే
ఱినమతితో నశ్రులు మఱి,యును గ్రమ్మం గరతలమున నొత్తుచుఁ జూచున్.

ఉ. ఏమిట నిట్టు లయ్యెనొకొ యిమ్మహితాత్మకుఁ డంచు నున్మిష
ద్ధామము లైనయంగములఁ దాఁ గలయం బరికించి యోగిహృ
ద్ధ్యామలపాదపద్మగత [1]మైనవిశేషము సూచి రుద్రతే
జోమయుఁ డైనసంయమివచోగతి గాంచి సువిస్మితాత్ముఁ డై. 165

క. అవికృతమును రుచిరము నై, యవయవములు నిదురవోయి నప్పటిక్రియనుం
డ వఱలుకృష్ణునిదేహం, బవిరతచక్షురభిముఖత నాలోకించెన్. 166

ఉ. అమ్మెయి నూరకుండె ననుయాయిజనమ్ములు పెక్కులాడి చి
త్తమ్ములకలంక దేర్చి యుచితక్రియకుం దొడఁగొల్పి బంధుసం
ఘమ్ముల నిందుఁ దెత్తమొ వికారవిదూర యుపేంద్రుభవ్యదే
హమ్మట గొంచుఁ బోదమొ సమర్థవిధం బొకఁ డేర్పరింపుమా. 167

చ. అని యడుగంగ దైవగతి నంబుధి పట్టణ మాక్రమించు నె
ద్దినమున నొక్కొ యన్వగ మదిం జొనిపెం గుహనాథ యప్పు డా
వ్వినుతగుణాభిరాముఁ డెవిం డమత్రిమ్మటఁ జన్నప్రొద్దు ల
య్యనుచరకోటితోడఁ దెలియం దలపోయఁగ లెక్క దోఁచినన్. 168

క. మఱునాఁడె యగుట లెస్సఁగ, నెఱిఁగె నినుం డపుడు వేఁడియెడలినదీప్తుల్
దుఱఁగలిగొనఁ బశ్చిమగిరి, చఱిఁకి ననతిదూరమున విశదుఁ డై తోఁచెన్. 169

సీ. దాని కజ్జనములుఁ దాను నుత్తల మంది, చర్చించి కార్యంబు[2]చాయఁ గాంచి
మనము కృష్ణునిఁ గని చనుదెంచినార మై, పురమున నివార్త పుట్టకుండ
నడచి యచ్చటిమాట లవి కొన్ని [3]ఘటియించి,చెప్పి యారేయి సెచ్చెరఁ బ్రయాణ
మునకుఁ గృత్యము లగుపను లెల్ల సమకట్టి, వేగంగ గ్రక్కున వెడలవలయుఁ

ఆ. గాని వెలఁగున్న భానూదయంబున, ననధి పురము ముంచి కొనిన గణన
సేయరానియట్టిసెగయుఁ ద్రయ్యుఁ బాపంబు నగయు నెల్ల భంగిఁ గలుగు. 170

-అర్జునుఁడు రామకృష్ణులకు నగ్నిసంస్కారంబు సేయుట.-

ఉ. కావున వేగ మగ్నియును గాష్ఠములుం సమకూర్చి సద్విధి
శ్రీ విలసిల్లఁ గృష్ణునిశరీరము సంస్కృతిఁ గూర్చి క్రమ్మఱం
బోవుట బుద్ధి యంచు మఱి భూసురకోటియుఁ దాను గాఢసం
భావనతోడఁ జేసె పృథుభక్తికుఁ డై పితృమేధకర్మమున్. 171

చ. హలధరునిం దలంచి మును లాడినమాట దెఱంగు దప్ప దం
చలయక తత్ప్రదేశమున నారసి కాంచి తదీయదేహముం
దలయుతెఱంగుసం బరమవహ్నిక నాహుతి సేసె నయ్యనా
కులహృదయుండు భూమిసురకోటియుఁ దానును సత్వరంబుగన్. 172

1 మైనవిశేషము చూచి. 2 నన్ను గాంచి. 3 గణియించి.

సీ. అబ్జాంగి గృతకృత్యుఁ డై నయప్పార్థుండు, యాదవపురమున గరుగుచున్న
యెడ ననుచరులతో నిట్టికార్యంబును, నడపక తక్కిన నాథుచన్న
గతికిఁ బోవుటకునై కడఁగెడురుక్మిణీ, ప్రభృతుల మనకు నీఁబ్రంగ నశమె
రేయెల్ల నిప్పని సేయువిధముల కవ్వయు మగు నంతకు నచ్చు నబ్ధి
ఆ. మేలు సేయఁ బోయి యీలోక మంతయుఁ, దిట్టు నట్టికీడు దెచ్చికొనఁగ
వచ్చునే స్వదేశవస్తుల మై చూచి, కొంచె మెల్లపనియు రండు వేగ. 173
తే. అనుచు నరిగి తాఁ దలఁచిన యట్ల యెల్ల
తెఱఁగుపనులు నారాత్రిలోఁ దీర్చి ప్రొద్దు
పొడుపునకు మున్న వెడలించెఁ బురము సకల
జనములను జీవధనముల సరకు నతఁడు. 174
సీ. అప్పుడు కృష్ణునియంతఃపురాంగనా, జనము షోడశసహస్రమ్ము నతని
మహిషీజనుల రాముమహిళల నుచితవా, హనముల నిడికొని యగ్గిపురుషు
లేతేరఁ దేరుల నేనుంగులను గుఱ్ఱ, ములను దత్పరిచారకులు ప్రయత్న
మున నవరణతోడఁ గొని రా నగరి నర, కులుఁ దదీయాధికారులు బహుప్ర
ఆ. కారశకటములను గావళ్ల నెత్తించి, యరసికొని కడంక నరుగుదేర
విగతనాథ లైన మగువల గారాము, సెడక యుండునట్లు నడపికొనుచు. 175
క. విను వజ్రముఖ్యయాదవ, జనము నుచితవృత్తి నడపి సర్వంబున క
య్యనఘుండు దాన దిక్కయి, చనియె నరదమునను మది విషాదము గదురన్.
క. ఇమ్మెయి నరుండు సకలజ, నమ్ము వెడల నినుఁడు పూర్వనగి మెక్కను వే
గమ్మున ముంచుకొనియె నగ, రమ్ము పయోరాశి భరతరాజవరేణ్యా. 177

— ద్వారకానగరంబు సముద్రమునఁ మునింగి పోవుట. —

క. వననిధి పురంబు ముంపఁగ, మనుజేశ్వర యెల్లజనులు మరలఁబడి కనుం
గొని రద్భుతరసపూరం, [1]బున వెన్నిట్టఁ దమచిత్తములు మునుఁగంగన్. 178
తే. అపుడు రెండవజలనిధి యనఁగ జాలి
యద్భుతోద్భూతవాక్యచయంబు పెర్మి
మోయియునాజనసంఘంబు మురవిరోధి
మఱఁది నడపించె దర్శితమార్గుఁ డగుచు. 179
క. నడపించి పంచవటమున, విడియించెను వీడు చోరవీరులు గని యె
క్కుడుధనములు గల పిమ్ముల, క్కడిప్రజలలో లేరు దీనిఁ గాచఁగ యోధుల్. 180
క. కవ్వడి యొక్కఁడ కంటరె, జిష్ణుఁ జేరుద మితండు సెప్పడఁగా నిం
దెవ్వరుఁ గడంగ లే రిది, ద్రవ్యపడినధనము లెఱిఁగితిమి లోఁ దెల్లన్. 181
క. అని వారొండొరువులతో, మనముల నుత్సాహ మెసఁగ మానితధనముల్
గొనునగ్గలికం బలుకుచు, ననేకబలకోటు లగుట నలు కేదిఁ నడిన్. 182

1 బుఁ జెన్నిటఁ.

క. బాలురు వృద్ధులుఁ బండీ, యాలమునకుఁ గడఁగ నొక్కఁ డయినను లేఁ డీ
స్త్రీలం బొదువుక మనుచును, గ్రేల యనిసి మూఁగినట్లు నిర్భరభంగిన్. 183
క. ఏ పెనఁగ లేఁగి యట్ల, ప్పాపాత్మక పశుకిరాతబలము సమగ్రా
టోపమునఁ గవిసి వివిధధ, నాపహరణ మాచరింప నారంభించెన్. 184

—— బోయ లర్జును నోర్చి యాదవాంగనలసొమ్ముల నపహరించుట. ——

సీ. కనుఁగొని జంభారితనయుఁ డోరోరి గా
ప్రజ కేన చుండు సంరక్షకుండఁ
దొలఁగి పొం డడియాస దొడ్డకుఁ జొచ్చినఁ
దల లేఱ యుర్వికి బలి యొనర్తు
నని యదల్చినను వా రెఱవాయి గొనక యు
ప్పులుకు లన్నియును రజ్జులుగఁ గొనుచుఁ
జామల నచట పచ్చట నొల్చికొనఁగ నా
లోకించి యవ్విరిలోకపథుఁడు
తే. గాండివం బెక్కు వెట్టి ప్రచండబాణ
నికర మక్కిరాతులమీఁద నిగుడఁజేయ
నలఘుచర్మసంవృతగాత్రు లగుచుఁ దుచ్ఛ
బాణపాషాణ[1]లగుడముల్ పరఁగఁ జేసి. 185
క. ఆబోయలు నిర్భయమతు, లై బీభత్సునయిఁ గవియ నతఁడు మహాస్త్ర
ప్రాబల్యంబును మెఱయుటఁ, దా బుద్ధిఁ దలంచి మంత్రతతి దోఁపమికిన్.
క. ఇది దైవవిరోధం బని, మదిఁ దా నూహించి ప్రకృతిమార్గణములు బె
ట్టిదముగ నేయఁగ నవియుం, దుదిముట్టఁగ రిత్త లయ్యె దొనలు నరేంద్రా.
సీ. అప్పుడు కాలపర్యయమున కాశ్చర్య, మును విషాదముఁ దనమానసములోనఁ
బెరిగొన బాహువిస్ఫురణకోదండదం, డమున నాబోయల సమదవృత్తి
నెట్టకేలకు నొకయెడ మాన్చి యక్కణి, యాదిగాఁ గలకృష్ణునగ్రమహిషు
లెనమండ్ర బలదేవువనితల మఱియును, గతిపయయాదవాంగనలఁ గాచెఁ
తే. నక్కుఁగలయింతిగములు నాదస్యు లపహరి, పట్టికొని యేచి వీ రెల్ల బన్నపడఁగ
దొడ్డగొని రథకుంజరతురగతతులు, దమకు వలనకునికిఁ దిగఁ ద్రావి చనిరి.
క. ఇమ్మాడ్కిం బఱివోయిన, యమ్మొత్తము నడపికొనుచు నతిదైన్యము చి
త్తమ్ములఁ బొంగఁ గురుక్షే, త్రమ్మునకుం జనియె నరుఁడు ధరణీనాథా. 189
క. చని యచట నచటఁ దన్నుం, గినునా ప్రజనంబుతోడఁ గాలవశత్వం
బునఁ బొందినయక్షరిఁ దగ, నొనర నతఁడు సెప్పెఁ బొచ్చె [2]మురివినమదితోన్.
సీ. కోపించి గాంధారి శాప మిచ్చినయది, యాదవసంక్షయ మగుట యెల్లఁ
దప్పదు మనము దద్బాలవృద్ధస్త్రీజ, నంబుల నెల్ల నర్పాంబు లైన

1 నికరముల్. 2 మురిసినమదితోన్.

కావుల [1]సత్ప్రతిష్ఠావిశోకంబులఁ, గాఁ జేయవలయు నకాలమునకు
[2]నొదవి యత్తెఱఁగున కుత్సహించుట కృత్య, మర్జున నీ కని యాడుచుండుఁ
ఆ. బలుమఱును దలంచి పాండవాగ్రజుఁ డది, కారణముగ నతనికరుణ పెంపు
నొప్పు నెఱుఁగుఁ గాన యప్పార్థుఁ డయ్యదు,నికరశేషజనుల నెమ్మి నిలిపె. 191
సీ. నిలిపిన తెఱఁ గెల్ల నృపవర చెప్పెద, విను కృతవర్మనందనునిఁ జూచి
నీతల్లియును నీవు నీతోడఁబుట్టిన,వారును మృత్తికావతపురమున
నిలుఁ డని బహుసంపదలఁ బొల్చునప్పట్ట,ణంబుఁ దదీయదేశంబు నిచ్చి
యభిషిక్తుఁ జేసిన నాతండు నిజపరి,జనములుఁ దాను హర్షం బెలర్ప
తే. నందుఁ బోయె సరస్వతి యనఁగఁ బరఁగు
ఘననగరమున సాత్యకితనయు నట్ల
నెయ్యమును గారవంబును నెఱయ నిలిపి
యనుప ముదమున నందుల కతఁడు సనియె. 192
సీ. తక్కటివారి నింద్రప్రస్థనగరంబు,నకుఁ గొని చని వజ్రు నాథుఁ గాఁగ
నందుఁ బట్టము గట్టి హస్తితురంగర,థంబుల విభజించి తగినభంగి
నమ్మువ్వురకును సమర్పితంబులు సేసి, యయ్యయిబంధుల నందు నందు
నందును నిలుచున ట్లొందఁగ నియమించి, యక్రూరుభార్యల నాత్మజులను
తే. వజ్రునకు నప్పగించె నవ్వాసుదేవు,పౌత్త్రుఁ డతివినయంబునఁ బట్టువఱుప
వారు నిలువక పోయిరి వలచు నెడకు, దాని విని యూరకుండె భీమానుజుండు. 193

అర్జునుఁడు రామకృష్ణులనిర్యాణంబును యాదవస్త్రీల కెఱిఁగించుట.

క. యాదవకుటుంబముల న,త్యాదరమున నట్లు నిలిపి హలధరుఁడును దా
మోదరుఁడుఁ డెగుట వారల,గాదిలిపొలఁతులకుఁ జెప్పఁగాఁ దలఁచె మదిన్. 194
చ. తలఁచి యతండు మందగతిఁ దాను నర్వాజనోత్కరంబు వా
రలకడ కేఁగి శోకవిధురం బగుచిత్తముతోడఁ దారు గా
నల కటు వోయి పంకరుహనాభుని రాముని గోసి పల్కినం
బులు భ్రమ సంచరించుటయు బోయ వముం గని యార్తచిత్తుఁ డై. 195
క. కందువచోటికిఁ గొనిపో,వం దా రనుగుటయుఁ జెప్పి వనట గదిరినన్
డెందము గలంగఁ గన్నీ,రందంద మొగంబుమీఁద నగ్గల ముఱలన్. 196
సీ. తలవాంచి యేమియుఁ బలుకక యప్పార్థుఁ,డున్న నయ్యువిదలు వెన్నుఁ డూర్ధ్వ
గతి కేఁగు టెఱిఁగి శోకము మూర్తలొందిన, తెఱఁగునఁ బొగిలియు ధీరభావ
మాత్మల నెలకొన్న నన్న నీ వింతేల, యడలెదు కాలపర్యయము నడుప
వశమె యెవ్వరికిని వార్తలకోఁ దఱితఁ జెప్పుము మాకు ననుడు నప్పుణ్యచరితుఁ
ఆ. డడవిలోన నేము దపసినదినము ల,న్నియు గణించి యంబునిధి పురంబు
కేపకడయ ముంచు నేపాట నిమ్మెయి, వచ్చునెడరు దలఁగు వార మొక్క. 197

1 సంప్రతిష్ఠావిశేషంబులఁ. 2 నొదవిన తెఱఁగున నుత్స.

చ. అనుతలఁ బాత్మనొందుటయు నప్పటి కర్దెస మీకు నెల్లఁ జె
ప్పిన నుచితంపుభంగులకుఁ బెద్దయుఁ బ్రొద్దు పసనంగ నప్పురం
బునఁ గలవిప్రముఖ్యజనముల్ పయనంబున కర్హమైనవ
ర్తన మొనరింప లేమి జలరాశి మునుంగుదు రట్లు గావునన్. 198

చ. హరికిని రామదేవునకు నర్హవిధానము లాచరించి యె
వ్వరికిని జెప్ప కెల్లపరివారముఁ బౌరులు సామజాదులున్
సరకులు [1]నాయితంబు లగుసంఘటనం బొనరించి నాఁటికిం
గర మవధానయుక్తి సమకట్టితి నెవ్వగతోఁ బ్రయాణమున్. 199

తే. వినుఁడు యాదవభామినీ వృద్ధబాల, జనుల నందఱ నుచితవర్తనముతోడఁ
బ్రొద్దువోడునకముందర పురజనప్ర, యుతముగాఁ బురి వెలువరించితిఁ గడంగి. 200

ఆ. దానఁ జేసి మీరు నేనును [2]బ్రయ్య్య బాపంబు లేక వెతలఁబడితి మిదియ
తల్లులార కరముత ప్పయి తోఁచుట, నుల్లమలఁత సేర్మి నురియుచుండు. 201

క. వినుఁ డీతప్పున దోషము, దనుకక యుండంగ నన్ను దయతోఁ జూడుం
డనుచు నిలఁ జాఁగి మ్రొక్కినఁ, గని యందఱు నెత్తి యతని గారవమెసఁగన్. 202

క. ఊరార్చి యింక నుచితా, చారంబులు నడపుటయ యిచటఁ గృత్యము దు
ర్వారం బగువిధిచేఁతకు, నేరికి నడ్డపడ శక్యమే యేల యలఁదురన్. 203

—⁘ రుక్మిణీదేవి మొదలగు కృష్ణభార్య లగ్నిప్రవేశము సేయుట. ⁘—

సీ. అని పల్కి రప్పిండు నందు రుక్మిణియు జాంబవతియు లోనగుపద్మముఖులు
గొందఱు గోరిరి కురునాథ యనుమరణమునకు బంధుజనంబు లెల్ల
శోకార్తులై గోకనాకులత్వము నొంది, గనుమృతికలనకు నమరి యున్న
యాబలదేవముగాంతకమహిషుల, కతివిభవం బైనయానకల్ప
తే. నంబు నాకల్పరచనంబు నడపి నరుఁడు, చందనాగురుమయచితాసంవిధాన
మాచరించి యర్హప్రకారాగ్నివిధియొ,నర్చె మహనీయవిప్రజనంబుఁ బనిచి. 204

క. విను సత్యభామ లోనగు, వనితాజను లధికనియతి వనములకుఁ దపం
బొనరింపఁ బూని కొందఱు, చని రవ్విధమున వలు ప్రసత్కృత్యం బై. 205

తే. అఖిలబంధుజనంబుల నా ప్రజనుల, నర్హవాక్యప్రయుక్తి నూరార్చి యుచిత
మార నామంత్రితులఁ జేసి యశ్రులుకులఁ, బోయె నాక్రీడిసాత్యవతేయుగుటిచి. 206

—⁘ అర్జునుఁడు వేదవ్యాసునొద్దకుఁ బోయి యాదవక్షయంబు చెప్పుట. ⁘—

సీ. పోయి మరున్నది పొంతయాశ్రమమున, న్వ్యాసనమున నేకాంతనిరతి
నాసీనుఁడై యున్న యమ్మహాత్మునిఁ గని, యత్యంతభక్తి సాష్టాంగవినతి
యాచరించినఁ జూచి యమ్మహనీయవిద్యానిధి సేరంగ నతనిఁ బిలిచి
తనసమీపంబున నునిచి తద్వదనమ్ముఁ, గనుఁగొని నిన్నెఱుఁగంగ రాదు
తే. వెడమొగం బైనదిదియేను విజయయెట్లు, కేలకెఱఁగితి నిదియేమి గినుకవాడమి

1 నాయితంబులుగ. 2 బ్రయ్యఁ బాపంబు.

వధమునకు నయోగ్యుం డగువానిఁ జంపి, తే పరాజితుఁడై తెనీ తెఱఁగు సెపుమ. 207
చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మహితాత్మునితోడఁ బన్నలో
చనుఁడు నవాంబుదప్రతిమచారుతనూలసితుండు దేవకీ
తనయుఁడు రామదేవుఁడును దానును మేను దొఱంగి పోయె నే
మనఁ గల దెల్లయాదవులు నాఱడిఁ బోయిరి సంయమీశ్వరా. 208
క. మహితాయుధసంప్రహతులు, సహించుచ్ఛృథ దేహధృతులసడిసన్న మహో
త్సహనులు యాదవవీరులు, నిహతు లయిరి దుంగలను మనీషిప్రవరా. 209
తే. అట్లు రామకృష్ణులుసర్వయాదవులును, దెగినఁజిత్తంబు పొగులంగమగువపిండు
బాలవృద్ధులఁ గొనిరాఁగఁ బథమునందు, నన్ను బోయలు దాఁకిన నగుచునేను.
చ. ఘనతరబాహుశక్తియును గాండివశక్తియు నస్త్రశక్తియు
స్మనమున నచ్చి యప్డు మునినాథ కడంగితి నెట్టకేల క
ద్దనువు గుణంబుఁ గూర్చితి నుదగ్రత బాహుల లేక యుండె న
స్త్రనికరమంత్రతంత్రములు సంస్మృతిఁ బొందవ యేమి సెప్పుదున్. 211
క. బోయలసంస్మృతికిఁ బ్రకృతి, సాయకసంపాతనములుసాలవె యని యే
నేయఁ దొడఁగ దొనలు సెనటు,లై యుండె నొకండుఁ జేయునది లేదయ్యెన్.
క. నెవ్వగయు నచ్చెనువు నది, నివ్వటిలఁగ నప్పు డేను నివ్వెఱ పడితిఁ
[1]జివ్వన ముసరి కిరాతులు, క్రొవ్వెసకం బెసఁగఁ జూఱగొని రజ్జనులన్. 213
ఆ. చాపదండనిహతి నోపినభంగిఁ గి,రాతకోటి నాఁగి రామకృష్ణ
వల్లభాదులైనవనితలఁ గొంచుఁజ, వృద్ధబాలకులను వెరవుతోడ. 214
క. కాచికొని వచ్చి తగ నా, నేచినయ ట్లచట నచట నిలిపితి మునినా
థా చేటును భంగంబును, నై చిత్తము శోకమునకు నగ్గం బయ్యెన్. 215
తే. పడనిపాటు వాటిల్లినవెడమొగంబు, నడక యె ట్లుండ నచ్చుఁ దపఃప్రకీర్త
నీయ యింకిట యే నేమిసేయువాఁడ, నెసఁగుదయతోడ నానతియిమ్ము నాకు. 216

వేదవ్యాసుఁ డర్జునునకు హితోపదేశము సేయుట.

సీ. అన విని యమ్మహామునికిరీటి కి ట్లను, సంయమిసత్యోగ్రశాపనిహతి
నఖిలయాదవులును నణిరి దానికి, వడలఁగఁ బని లేదు హరి యెఱుంగు
మున్న యాసంక్షయ మన్న చెప్పెద విను, ప్రాప్తకాలం బగుపనికి నడ్డ
పడ నేల యని యాత్మ భావించి యతఁ డుపే,క్షాపరుఁడై యుండెఁ గాక మూఁడు
తే. భువనములునన్యథాత్వంబుఁ బొందఁజేయఁ,జాలువాఁడుకణ్వాదుల శాపముడుప
శక్తి లేకుండెనే యవశ్యంబు భావి,యైనయది గాన యదునాశ మయ్యెఁ జువ్వె.
ఉ. నీ పని సేయ సీవలనినెయ్యమునం గృప నన్యసైన్యముం
దానధియింను శూలధరతాస్ఫురణం బెసఁగంగ [2]ముందర
ద్దేవుఁడు దానిఁ గాంచు భవదీయసమంచితదృష్టియుఁ నినుం

[1] జివ్వన. [2] ముందఱ, దేవుఁడు.

గావఁడ యాముకాంతకుఁడు గాలవిపర్యయ మావహిల్లుటన్. 218

చ. ధరణిభరంబు వాప నవతారము నొందినవిష్ణుఁ డత్తెఱం
గరుదుగ నిర్వహించి యజరామరనిష్కలనిర్వికారభా
స్వరనిజసత్పదంబు నుపశాంతిపరుం డయి పొందె దానికిం
గురుకులవర్య శోకమునఁ గుందుదురే మిముబోఁటిబోధనుల్. 219

మ. అవనీభారము వాపి తా హరికి దోడై భీమసాహాయ్యగౌ
రవదుర్దాంతపరాక్రమంబునఁ గృతార్థత్వంబునం జేసి య
స్త్రవితానంబును నిన్నుఁ బాసి చనియెన్ దైవప్రకారజ్ఞ నీ
దుపరిష్ఠాచరణంబునన్ సురలు సంతోషించి రప్పోరుగులన్. 220

క. బలమును బుద్ధియుఁ జేవయు, నలఘుమతియుయుల్లసిల్లు నగుకాలమునం
బొలియుం గాలవిపర్యయ,కలనంబున బుధుల కుబ్బుఁ గలఁకయుఁ గలవే. 221

తే. కాలమూలంబు సర్వంబుఁ గాన దీని, కొండుతలఁపులు దక్కి మీ రుత్తమంపు
గతికిఁ జనుఁడునిశ్చింత[1]వికారతనులు, విడిచి యార్యజనంబులు వినుతి సేయ.

సీ. అన విని శోకమోహంబులు వాసిన, డెందంబు నిర్భరానంద మొంద
నధికభక్తియు వినయంబును దలకొన, నష్టనుఁ డమ్మహాత్ము వీడు
కొని వారణపురికిఁ జనుదెంచి ధర్మజుఁ, గని తనపోయివచ్చిన తెఱంగు
వినిపించె సర్వంబు నని యిట్లు సంయమి,సుతుఁడు వైశంపాయనుండు రాము

తే. కృష్ణు లాదిగఁ గల్గినవృష్ణిచయము, భోజసంతతి యంధకరాజి నూత్న
వృత్తములు జన మేజయవిభున కింపు,[2]సెవులఁ దగుకొత్తనేర్పడఁ జెప్పుటయును.

శా. కాలస్వైరవిహారభంజనకళాకౌతూహలవ్యస్తదు
శ్శీలాంతఃకరణావిభావ్య కరుణాశ్రీమందిరాపాంగ మం
త్రాలీవాచ్యసుధామయాంగ పవనవ్యాపారరోధక్రియా
శాలిస్వాంతసముల్లసద్విహరణా సంసారనిస్తారణా 224

క. హృదయకమలమధుపా, విదారితదురంతతాప వేదస్తోమా
స్పదపారాశర్యమన,స్సదనా దివిజశుభకృద్వచనపరపవనా. 225

మాలిని. అమరగణవిరోధివ్యాళదావాదికోపా
శమితవినతచిత్తా సంగిగాఢత్రితాపా
యమనియమవికాసిధ్యానగేహప్రదీపా
దమశమకలితానందప్రకాశస్వరూపా. 226

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబునందు మౌసలపర్వంబు సర్వంబు నేకాశ్వాసము.

---

1 వికారచిత్తి, తనువు లార్యజనంబులు. 2 చెలువుఁ.

శ్రీ ర స్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

మహాప్రస్థానికపర్వము, ఏకాశ్వాసము.

[1]పదసీమావాప్తిన
మాపాదనకేళికౌతుకాధీనదయా
వ్యాపార సకలవేదో
హాపోహాతీతసార హరిహరనాథా. 1

వ. దేవా వైశంపాయనునకు జనమేజయుం డిట్లనియె నట్లు కృష్ణునిపరమానందపద ప్రాప్తియు బలభద్రునియనంతత్వసిద్ధియు సకలయాదవమౌసలాహవప్రకారంబును నెఱింగి పదంపడి పాండవు లెత్తెఱంగున వర్తించిరి మునీంద్రా యెఱింగింపుము. 2

క. అని యడిగిన వైశంపాయనుఁ డక్కురువంశవరుసమాదరణంబున్
వినయంబుఁ గౌతుకము పెంపును సంభావించి యవ్విభున కిట్లనియెన్. 3

సీ. అర్జునుం డమ్మెయి నచ్యుతరామాది, యాదవజనులవృత్తాంతములును
దనదు తెఱంగు సత్యవతీతనూభవు, హితభాషణంబులు నేర్పడంగఁ
జెప్పిన విని యుధిష్ఠిరుఁడు ప్రస్థానంబు,నకు మది యొలయ నన్నరునితోడ
నఖిలభూతంబుల ననఘ [2]పాకంబుఁ బొం,దించుఁ గాలుండు మదీయబుద్ధి
తే. కర్మసంత్యాగకలనంబు కార్య మిప్పు
డనువినిశ్చయ మొందె నీమనము నరయ
నిదియ మేలుగఁ గనుచున్కి విదిత మయ్యె
నాకు ననవుడు నయ్యింద్రనందనుండు. 4

వ. అన్నరేంద్రున కిట్లనియె. 5

క. కాలము నేమన వచ్చును, గాలముఁ గాలంబ పోలెఁ గా కొంటికి నీ

1 ప:సీమా. 2 పాకముతోడఁ, బొందించుఁ గాలుఁడమందబుద్ధి.

లీలలు గలవే లెస్సగ, నాలోకించి తిది హితము నభిమతము నగున్. 6

చ. అని తనమాట కియ్యకొను నన్నరుపల్కుల కిచ్చ మెచ్చి య
జ్జనపతి భీమునిం గవలఁ జయ్యనఁ బిల్వఁగఁ బంచి యత్తెఱం
గునెఱి నేఱుంగఁ జెప్ప ననుకూలత వారలయందుఁ దద్ద గ
ల్గినఁ దెలి వగ్గలింప నెఱిఁగించె యుయుత్సున కవ్విశేషమున్. 7

క. ఎఱిఁగించి రాజ్యతంత్రము, తెఱఁగుపఱిచి నడపువెరవు తేటపడంగాఁ
గఱపి గృహాంతశ్చరితము, నెఱి నుపదేశించె నధిప నెయ్యం బలరన్. 8

క. ఆయనుజుని నట్లు మహా,నాయకుఁ [1]గాఁ జేసి భటజనముఁ గూర్చి మహీ
నాయకుఁ డార్యులు కీర్తన, సేయఁ బరీక్షితుని రాజుఁ జేసె ధరణికిన్. 9

వ. ఇట్లభిమన్యుపుత్త్రు నభిషిక్తుం జేసి యతనికిం బూజ్యసామ్రాజ్యపరిపాలన
ప్రకారంబు లుపదేశించి కురుకులపవిత్రసముచితచరిత్రభద్ర యగుసుభద్ర
కిట్లనియె. 10

మ. భవదీయాత్మజునాత్మజుండు కురుభూభారోద్వహుం డయ్యె యా
దవవంశోత్తరుఁ డైనవజ్రునకు నింద్రప్రస్థరాజ్యంబు గౌ
రవదీప్తంబుగ నిచ్చినాఁడ సుచరిత్రా రక్షణీయంబు లై
నవి యీయిండులు రెండు నీవు దృఢధైర్యం బొప్ప రక్షింపుమీ. 11

క. విను శేషించినయాదవ,జనులకు నావజ్రనృపతి సంరక్షకుఁ డా
తనిఁ బోషించుట ధర్మం, బనఘా యది లేమి ధర్మహాని యగుఁ జుమీ. 12

క. అని తారు గృహంబు దొఱఁగి, చనునెడ నవ్వనిత పిఱుఁదఁ జనుదేకుండఁగ
జననాథ యతఁడు నియమిం,చినవాఁ డై యూఱడిల్లెఁ జిత్తములోనన్. 13

చ. పదపడి భారతాజిమృతబాంధవకోటికి మాసలాజి ను
న్మదు లయి పష్ఠయాదవజనంబులకుం బరలోకసౌఖ్యసం
పద కయి చేసె నక్కురునృపాలవరిష్ఠుఁ డనేకదానముల్
రదనితురంగగోకనకరత్నమయంబులు గా ముదంబునన్. 14

క. భూదానంబులునుం గ,న్యాదానంబులును జేసె నన్నరపతి వా
సోదానంబులు నత్యం,తాదరమున నాచరించి యరదము లిచ్చెన్. 15

తే. ఇట్లు ధౌమ్యాదివిప్రుల కెల్లఁ దృప్తి
యెసఁగ బహువస్తుకోటుల నొసఁగి కృపుని
ధనమునను బహుమానంబునను బ్రమోద
భరితుఁ గాఁ జేసెఁ గురుపతి కురువరేణ్య. 16

వ. శేషించినకాంచనరత్నాదు లాక్షితిపతి పరిక్షితునకుఁ బరమాదరంబున సమ
ర్పించి యతనిం గృపాచార్యునకు శిష్యుం గా నప్పగించి పౌరజానపదప్రవర

1 గావించి యప్పుడు నయ ఘనఁగ మహీ. 2 భవదీయాత్మజసంభవుండు.

జనంబుల రావించి. 17

సీ. [1]ఆపార్థపౌత్రునిఁ జూపి మాయేపుర, మాలుగా మీ రిక్కుమారవరునిఁ
గైకొని తగ నెల్ల కార్యజాతంబును, నడపుచు ననురక్తి నాఁడునాఁటి
కెక్కు డగుచు నుండ నీతనియుల్లంబు, రంజిల్ల సమ్యగారాధనంబు
నందు సంప్రవణుల రగుఁడయ్య యని పల్కి, తమనిశ్చయంబు నుదాత్తభంగిఁ
తే. జెప్పుటయు వారు మొగములు చిన్నఁబోవ
మము నుపేక్షించి యిటు సేఁత సముచితంబె
నీదుచిత్తంబు కారుణ్యనిలయ మేము
దరతరంబ యాశ్రితులము ధర్మశీల. 18

వ. అని గద్గదకంఠు లగుచు నాడినమాటలకు నమ్మనుజేంద్రుండు దగుతెఱంగున మఱుమాట లాడి తమగమనంబులకు సజ్జనంబుల నియ్యకొల్పె నప్పు డందులో నం గొందఱు గొందఱనివేశనంబు లధికాభిలాషంబున నొత్తికొనుట కారణంబుగా వివాదంబు పుట్టిన సహదేవుండు గలియుగంబు ప్రవేశించుటం జేసి కాదే యిట్టివి పుట్టెడు నని తలంచి నవ్వి నరనాథునకుం జెప్పిన నప్పౌరవోత్తముండు నవ్వుచు మనమనువులు సాలు నని పలికి సర్వాభరణంబులు నూడ్చి వల్కలాజినంబులు ధరియించినం దమ్ములు ద్రౌపదియు నట్ల చేసి రందఱుం దత్కాలోచితంబు లగునిష్టావిధానంబు లాచరించి యగ్నుల నంబుగతంబులు సేసి మొగంబులం దెలి వగ్గలింప గృహంబు వెలువడి రప్పుడు ద్రౌపది షష్ఠత్వనిష్ఠం బోవ సప్తమం బై యొక్కసారమేయంబు వారల వెనుకఁ జనియె నప్పుడు. 19

సీ. పౌరజనంబు లాబాలవృద్ధంబుగా, వచ్చి రక్కురువంశవరులఁ జూడఁ
దత్సమయంబు జూదమునాఁడు వెడలి వా, రరిగెడు నయ్యవసరముఁ బోలె
భటసమేతముగ నప్పాండుతనూజుల, తోన యుయుత్సుండు దాను సరిగె
భవదీయజనకుఁ డభ్యంతరసతు లెల్ల, ననుగమించిరి వారి మనుజనాథ
తే. యిట్లు కరిపురి వెలువడి యేఁగె ధర్మ,తనయుఁ డందఱు నెంతయు దవ్వుగాఁగ
సొలయ కేఁగి రొకళ్లనుఁ జూచినిలువు,మనుఁడుతలవాంచి యారాజుసనుచునుండె.

చ. తనువులు దూల నందఱుఁ బ్రదక్షిణముల్ వినుతప్రణామముల్
వినయసమేతులై నడపి వీడ్కొని రాన్నృపతిం గ్రమక్రమం
బున నిటు లుమ్మలంబు మనముల్ పొగిలింపఁగ వచ్చి చొచ్చి ర
జ్జనములునుం బరిక్షితుఁడు సామజపట్టణ మస్ఫురద్గతిన్. 21

వ. ఆసమయంబున. 22

తే. జనకుకడకు నులూచి భుజంగలోక,మునకుఁ బోయెఁ జిత్రాంగద తనతనూజుఁ
డైనబభ్రువాహనుపాలికరిగెఁ దక్కుఁ, గలుగు సతులెల్ల నీతండ్రికడన నిలువ. 23

1 ఆపార్థనప్తృనిఁ జూపి.

వ. అప్పుడు. 24
సీ. కృపుఁడు ధౌమ్యుండు నా నృపతినిఁ దగువారి, నర్హభాషణముల ననునయించి
యెలమి చిత్తంబులఁ దలకొల్పి పౌరులఁ, దగఁ దేర్చి పనుల నుత్సాహ మెసఁగ
వర్తింపఁ జేసిన వారణపురి పూర్వ,భంగి సంపత్పరిభరిత మయ్యె
నట ధర్మజుండు ముందటఁ జనఁ గ్రమమున, ననుగమించిరి పవనాత్మజుండు
తే. నర్జునుఁడు నకులుండుఁ దదనుజుండు, ద్రౌపదియు నిట్లు సనుచుండఁ దగిలి వారి
వెనుక విడువక శునకంబుఁ జనియె నవ్వి,ధమున వారు మహాపథగమనమునకు.
వ. పూని యుపవాసవ్రతపరు లై భాగీరథిపొంతకుం జని యంతనుండియుఁ బ్రాఙ్ముఖ
వర్తనంబు గైకొని యోగబలంబున నరిగి గిరిసరిదరణ్యంబు లనేకంబులు గడచి
పూర్వసముద్రంబుతీరంబు సేరి రట్టియెడ. 26
క. దిక్కులు మేఘపథంబును, బిక్కటిలఁగ నవయవములు భీషణములుగా
నొక్కయెడ నగ్నిదేవుం, డక్కౌరవవంశవరుల యగ్రతలమునన్. 27

అగ్నిదేవుఁ డర్జునుచేతి గాండీవంబు సముద్రంబునఁ వైపించుట.

సీ. నిలిచి బీభత్సుండు నిర్భరస్నేహంబు,కతమున విడువక గాండివంబుఁ
గొని వచ్చుచున్న నాతనిఁ గాంచి యవ్వాయు,సఖుఁ డో ధనంజయ శౌరిచక్ర
మెన్నఁడే దివమున కేఁగె నీ వేల గాం,డీవంబు విడవవు దేవకార్య
మునకుఁ గా వరుణదేవునిచేత నేను దె,చ్చినయది యీధనుశ్శ్రేష్ఠ మమ్మ
తే. హానుభావుని కొప్పింపు మనిన లెస్స, యట్లు సేయుదుఁ గా కని యక్కిరీటి
యగ్రజానుజులకుఁ జెప్పి యాదరమున, నాతఁ డచ్చాప మంబుధియందుఁ బెట్టె.
వ. తదనంతరంబ కృశానుం డంతర్ధానంబు సేసె నయ్యోగపరాయణులు పదంపడి.
ఆ. దక్షిణాభిముఖతఁ దలకొని యిలకుఁ బ్ర,దక్షిణంబు గాఁగఁ దమమనములు
దద్ద ముదము నొంద నద్దెస వార్ధియు,పాంతమునకు నేఁగి రధిపముఖ్య. 30
వ. అచ్చటినుండి. 31
క. పడమరమొగ మై పశ్చిమ,జలనిధితీరంబు సేరఁ జని యుత్తర మె
క్కుడునియతి నడచి వారిధిఁ, బొడ వడఁగన యాదవేంద్రుపురి సేరువగన్. 32
చ. అట సని యాశ్రమంబున హిమాచలముం సమతిక్రమించి వా
రటవులు భూములుం నదులు నద్రులునుం గడుఁ బెక్కు లంచితో
త్కటదృఢయోగసేవననితాంతనిరాకులవర్తనంబు నొం
దుట గతఖేదు లై కడచి తూలక మేరుసమీపభూమికిన్. 33

ద్రౌపది మొదలగువారు గతప్రాణు లై పడుట.

సీ. చనునప్పు డయ్యేద్వురును నతిస్థిరయోగ,సాధనపరు లయి సత్వరముగఁ
బోవంగఁ బాంచాలభూపపుత్త్రిక యోగ, [1]మెడలిన మేదినిఁ బడియె నధిప
పడిన సమీరణుకొడుకు గనుంగొని, యన్నతోఁ జెప్పి యయ్యతివవలనఁ

1 మెడలి మేదినిమీఁదఁ బడియె నధిప.

గాన మెన్నఁడు ధర్మహాని యిట్లగుటకు, నరయంగఁ గత మేమి యని విషణ్ణుఁ
తే. డగుచు నడిగిన నాతఁ డిమ్మగువ యింద్ర,తనయుదెసఁ బక్షపాతిని దానఁ జేసి
సుకృతములు ఫలియింపమిఁ జూవె దీని, కిట్టిదురవస్థ వాటిల్లె నీడ్యచరిత. 34
క. అని పలికి సమాధానము, దనబుద్ధిం దిరము సేసి ధైర్యస్థైర్యం
బున వికృతి లేనిగతి నా,వనితశవము విడిచి కౌరవవిభుం డేఁగెన్. 35
సీ. భూవర యమ్మెయిఁ బోవంగ సహదేవుఁ, డపగతప్రాణుఁ డై యవనిఁ బడినఁ
గని వాయుజుఁడు ధర్మతనయున కెఱిఁగించి, యితఁ డనహంకారుఁ డెపుడు నీకు
నతిభక్తి శుశ్రూష యాచరించుచు నుండు, మాలోన నెల్ల సన్మార్గవర్తి
యితనికి నేలొకో యిద్దెస వాటిల్లె, ననిన నమ్మనుజేంద్రుఁ డతనితోడ
తే. వీఁడు దనకంటెఁ బ్రాజ్ఞుండు లేఁడు జగతి, నెందు నని సంతతమ్ముఁ దా నెడ్దఁదలఁచు
దాన నిట్లయ్యె నం చుపేక్షానిరూఢ, బుద్ధి నరుగుచు నుండె నప్పురుషవరుఁడు.
క. అనిలజుఁడు నరుఁడు నకులుఁడు, శునకంబును దోన నరుగ సుస్థిరమతి యై
మనుజేంద్రవర్య యట్ల,జ్జనపతి సన నకులుతనువు జగతిం బడియెన్. 37
క. విను ద్రుపదనందనయుఁ దన,యనుజన్ముఁడు నంత నంత నవనిఁ బడుటఁ దాఁ
గని ధృతి దూలినయట్లు వ,డిననకులునిఁ జూచి యడలుడెందముతోడన్. 38
సీ. అనిలసూనుఁడు ధర్మతనయున కెఱిఁగించి, యవ్విభుతో సుందరాకృతియును
శౌర్యంబు ధైర్యంబు సౌజన్యమును గుణ,సంఘమునన కాదు జగతి నెందు
నితనికిఁ బోలె నహీనత మెఱయునే, యెవ్వరి కైనను నిట్టిపుణ్యుఁ
గుత్సితదశ యెట్లొకో పొందె నక్కట, యననృపుఁ డక్కౌరవాగ్రగణ్యుఁ
తే. డతని కిట్లను నీతండు నాత్మసదృశుఁ, డఖిలజగముల లేఁడు రూపాతిశయము
తనక కల దని యెపుడుఁ జిత్తమునఁ దలఁచు, నయ్యహంకృతి నిట్టికీడయ్యెఁ జువ్వె.
క. అని ధృతిసారం [1]బూఁది య,తనితనువు నుపేక్షఁ గూర్చి ధర్మతనూజుం
డనఘ చనుచుండెఁ దక్కటి,యనుజులుఁ [2]గుక్కురముఁ దోన యరుగుచునుండన్.
సీ. ద్రౌపదిపాటునుదనయనుజన్ముల, పడుటయుఁ గనుఁగొని పార్థుఁ డాత్మ
యలమట మునిఁగిన [3]నిల విగతాసుఁ డై, పడినఁ గుందుచుఁ జూచి బకవిరోధి
యన్నకుఁ జూపి యీయమలచరిత్రుని,యం దెన్నఁడును నసత్యంబుఁ గాన
మిటు పడుటకుఁ గత మేమి నావుడు నీతఁ, డక్కౌరవుల నెల్ల నొక్కనాఁడ
తే. యాహవంబునఁ దెగటార్తు నని యె నట్లు
సేయఁ డయ్యెఁ బల్కొక్కటి సేఁత యొకటి
యగుట చాల దోషము విను మఱియుఁ గాక
యెల్లకోదండధరుల గర్హించుచుండు. 41
ఉ. దానను దాన నిట్లగుట దప్పునె యంచుఁ దదీయ మైనయు

1 భూని. 2 గుర్కురముతోన. 3 సొలసి గతాసుఁ డై.

మ్లానితదేహముఁ విడిచి మానవనాథుఁడు దాల్చెఁ జేసి బ
ద్ధానిరతాత్ముఁడై యరిగె నత్తఱి వాయుజుఁ డార్తి నెంతయుఁ
దీనతఁ బొంది ధైర్యలత ద్రెవ్విన నేలకు వ్రాలె భూవరా. 42

క. అప్పుడు దగ నిట్లను నతఁ, డప్పౌరవవరున కోధరాధిప కనుఁగొ
మ్మిప్పు డేమిట వచ్చెం, జెప్పు మెఱుఁగుదేనిఁ గరుణ సిగు రొత్తంగన్. 43

చ. అన విని యాతఁ డిట్లనియె నాతనితో భవదీయ మైనభో
జన మతిమాత్ర ముద్ధతిఁ బ్రచండుఁడ వై భుజశక్తి నెవ్వరిం
గొనక కడంగి రజ్జుపలుకుల్ గడుఁ బెక్కులు వల్కు దెప్పు నీ
వనుపమశౌర్య యిప్పుడుట కత్తెఱఁగుల్ గత మెల్లఁ జెప్పితిన్. 44

క. అని పలికి నిరీక్షింపక, చనుచుండె నతండు ధైర్యసారోదారుం
డును [1]నిశ్చయమహితుఁడు నయి, వెనుక శునక మధికభక్తి విడువక చనఁగన్.

తే. ఆసమంచితసారమేయంబు పాండు, ధరణినాయకు [2]నగ్రిమతనయుపిఱుఁద
నధికభక్తియుక్తంబుగ నరుగుచునికి, పలుమఱునునీకుఁ జెప్పితిఁ దలఁచియుండు.

వ. అని పలికె వైశంపాయనుండు జనమేజయున కిట్లను నట్లు నిష్ఠాగరిష్ఠుం డయి
యుధిష్ఠిరుం డరుగు చుండ. 47

ఇంద్రుఁడు రథంబు గొని ధర్మరాజు నెదురుకొనుట.

సీ. దివ్యదేహోద్గతదీప్తిసంతానంబు, దిశలు పదింటను దీటుకొనఁగ
రథసమాగమనసంరావంబు మేరుగ,హ్వారములఁ బ్రతిరవోత్కరము సీన
నచ్చటిసిద్ధసాధ్యమునీంద్రగణముల, నానావిధస్తోత్రనాద మెసఁగఁ
దత్ప్రదేశంబుబోధస్ఫీతకల్పవృ,క్షంబులు పుష్పవర్షములు గురియ
తే. నింద్రుఁ డేతెంచి యాదర మెసక మెసఁగ, నక్కురుక్షితిపాలున కగ్రభాగ
వర్తి యగుటయు నతఁ డభివందనంబు, సేసె సవినయభక్తివిశేష మొప్ప. 48

వ. అట్లు ప్రణతుం డయిన నభినందించి యప్పురందరుం డతని దివ్యస్యందనం
బెక్కు మని పలికిన నతండు శోకసంతప్తుం డగుచు నతని కిట్లనియె. 49

శా. తోషంబుట్టువు లందఱుం బడినయాదుఃఖంబు చిత్తంబు సం
పీడం బెట్టెడు సౌకుమార్యవతి దప్పిం గూలెఁ బాంచాలి వా
ర్దోడై వచ్చిరి వారు లేక యిట మీతో రాను వా రెల్ల నా
తోడం గూడఁగ వచ్చునట్లుగఁ గృపాధుర్యాత్మ కావింపవే. 50

చ. అన విని యింద్రుఁ డిట్లనియె నక్కురుభర్తకు శోక మేల నీ
యనుజులు ద్రౌపదీసహితు లై తనువుల్ దిగఁద్రావి చన్నవా
రనఘ యమర్త్యలోకమున కక్కడఁ గాంచెదు గాక వారలం
దనువు దొఱంగఁ గా వలదు ధర్మమయాత్మక నీవు రావనా. 51

1 నిశ్చలహృదయుఁడు నయి. 2 నగ్రసంచరునిపిఱుఁద.

ధర్మరాజసురరాజులకుఁ గుక్కవిషయముగా జరిగినవివాదము.

సీ. అనుటయు ధర్మజుం డమరేంద్రుతో నన్ను, నత్యంతదృఢభక్తి నాశ్రయించి
పుర మేను వెడలునప్పుడు [1]మొదల్గాఁ దోన, చనుదెంచె నీభవ్యసారమేయ
మిది యట [2]రావలదే నాయనంబు నిష్ఠురవృత్తి కోర్వ దస్తోకపుణ్య
నిరతాత్మ నావుడు దరహాస మొప్ప న,బ్బలవైరి యిట్లంట పాడియే య
తే. మర్త్యభావము కుక్కకేమాడ్కిఁ గలుగు, [3]ననఘ నీచింత తెఱఁ గశక్యంబు దీని
విడిచి చను టేల నిష్ఠురవృత్తి యయ్యె, నిచటఁ దడయంగ నేటికి నెక్కు రథము.

వ. అనిన నమ్మనుజేంద్రుం డింద్రునితోడ నవార్యంబును దుష్కరంబును నగు కార్యం బేనియు నార్యుండును బ్రభుండును నైన నీయట్టిసత్పురుషుండు సంశ్రితులకై సంఘటింప వలదె భక్తపరిత్యాగంబు సేసి పడయుసిరి నాకు నెంత యింపయ్యెడు ననుటయు నయ్యనిమిషనాథుండు. 53

చ. అలుక హరించు ధర్మముల నట్లగుటం గురువంశవర్య నీ
వలుగక విన్ము కుక్కలకు నావసథంబు త్రివిష్టపంబునం
గలుగునె నీకు నిష్ఠురత గల్గదు దీనిఁ బరిత్యజించినం
జలము కొనంగ నేల శుభసంగమనం బెడసేత కృత్యమే. 54

సీ. అనవుడు ధర్మనందనుఁ డమ్మహాత్ముతో, విను భక్తియుక్తునివిడుపు బ్రహ్మ
హత్యఁ బోలెడిపాప మని చెప్పుదురు పెద్ద, లట్లు గావున దీని నఖిలధర్మ
సారజ్ఞ విడుచుట సనదు దివ్యసుఖంబు,నకుఁ గాఁగఁ బాపంబునకుఁ జొరంగఁ
జాల నావుడును వాసవుఁడు వ్రతస్థుండు, కుక్క నంటిన వానికోరి చేయు
తే. సుకృతమునకు నాశం బగు సువ్రతాత్మ, యింత యొప్పనినిర్బంధ మేల చెపుము
విడువు మీశునకము దీనివిడువఁ బడుట, నాకలోకసౌఖ్యంబు నొనర్చు నీకు. 55

చ. జనులు నుతింపఁగా సుకృతసంపదఁ జేసి యమర్త్యభావముం
గనియును జెంద కిట్లునికి కార్యమె ద్రౌపది భీమసేను న
ర్జునుఁ గవలం ద్యజించుటకు సువ్రత చాలితి చాల నయ్యె దీ
శునకము విడ్వ నిత్తెఱఁగు సూరినుతుం డగునీకు నర్హమే. 56

సీ. అన విని ధర్మజుం డఖిలలోకములకుఁ, బతివి ధర్మమునకుఁ బ్రభుడ విట్టి
నీకంటె నెఱుఁగుదునే సదసత్ప్రకా,రము లిట్లుఁ గాక వాదము మహాత్ము
లయినవారలతోడ నగునె చేయంగ నై,నను విన్నవింపఁ దగిన తెఱంగు
విన్నవించుట దోషవిధము గా దనియెదు, బుద్ధిఁ జేసెద నేను బూని విన్న
తే. పంబు భీమముఖ్యులును ద్రౌపదియుఁ జచ్చి, రేను వారల విడువక యేడ్చుచున్న
వత్తురే తోడ వచ్చి చావనిశునకము, విడువ కుండుట తప్పుగా నుడువఁ దగునె.

చ. అనఘచరిత్ర విన్ము శరణాగతుఁ జేకొన కున్కి శుద్ధమి

---

1 మొదలుగఁ దోడఁ, జనుదెంచె. 2 రావలనదె నాయనంబు. 3 ననఘచిత్త యత్తెఱఁ గశక్యంబు.

త్రునియెడఁ జేయుద్రోహము వధూటి వధించుట విప్రునర్థముం
గొనుట యనంగఁ గల్గునివి గూడి సమం బగు నాకుఁ జూడఁ భ
క్తు ననపరాధునిన్ విడుచుదోషముతో నిది యోర్వ వచ్చునే. 58
ఉ. కావున నాకలోకపుసుఖం బటు లుండఁగ నిమ్ము దేవ నీ
భావము నిల్పు నాదెసఁ గృపాభరితంబుగ సారమేయసం
భావనచేత దోసముగఁ బట్టమి నాకు వరంబు నీవు వా
మ్మావనభూమి నుండెడు సమిద్ధతపంబుల నిన్నుఁ గొల్చుచున్. 59
వ. అని పుయిలోడక పలికెఁ బౌరవోత్తమా యాకర్ణింపుము. 60

సారమేయరూపంబున వచ్చినధర్ముండు ధర్మరాజునకుఁ బ్రత్యక్షం బగుట.

సీ. అట్లతిదృఢనిశ్చయంబుగఁ బలికిన,తనపుత్త్రుఁ గనుఁగొని ధర్ముఁ డధిక
[1]సంప్రమోదముఁ బొంది సారమేయాకృతిఁ, బాసి తా నాత్మరూపంబుఁ దాల్చి
పరమసంభ్రమకృతప్రణతియు నానంద,భరితుండు నగునానృపాలుతోడ
నీపుణ్యవృత్తంబు [2]నిర్మలమేధయు, నఖిలభూతంబులయందుఁ గలుగు
తే. దయయు నాదుచిత్తముఁ బ్రమదమునఁ దేల్చె
నత్తె భూలోకమున నిట్టివారుఁ గలరె
తొల్లియును ద్వైతవనమున దోషదూర
మయిననీమనమున తెఱం గరసినాఁడ. 61
క. విను నీదు రోసి నీదగు,ననుజులు మృతు లయిన వచ్చి యందఱలో నొ
క్కనిఁ గోరుము బ్రదికించెద, నని పలికితి నేను నిర్మలాత్మక నీతోన్. 62
ఉ. దానికి నీవు చిత్తమునఁ దల్లుల నిద్దఱునుం దలంచి మా
లోన నొకండఁ గల్గితి నలుత్తత వారలయందుఁ గల్మి లో
కానుమతంబు గాదె నకులార్థిత ధర్మువు నాకు నన్మతిన్
వీనుల కింపుగా నకులు వేఁడితి తద్విధ మెందుఁ గల్గునే. 63
క. భీముని నర్జును విడిచియు, నీమది నకులు బ్రదికింప నిగుడుట పుత్త్రా
నామనమునఁ బాయదు ని, న్నే మన వచ్చు నఖిలంబు నింద్రుం డెఱుఁగున్.
క. విను భక్తియుక్త మిది యని, శునకముఁ జేపట్టి నీవు సురపతి కొని వ
చ్చినయరద మెక్క నొల్లవ, యనఘా సరి నీకు దివమునందును గలరే. 65
ఉ. ఇంతటిపెంపు గల్గుట మహేంద్రుఁడు నీదెసఁ గాంచె నీవు ని
శ్చింతత మేనితోఁ జనుము సిద్ధపథంబునఁ బుణ్యలోకముల్
వింతలు గాక యుండఁ బృథివీవర నీకు [3]నుదారసౌఖ్య మ
త్యంతము నవ్యయంబు నగు నందలిమాన్యులు సంస్తుతింపఁగన్. 66
సీ. అనియె నప్పుడు పరమాహ్లాదమునఁ జను,దెంచి గంధర్వులు దేవమునులు

1 సమ్మోదమును బొంది. 2 నిర్మలశ్రద్ధయు. 3 విశుద్ధసౌఖ్య.

మరుదశ్వివసువులు మహితాదరంబున, ధర్ముండు నింద్రుండుఁ దారు నమ్మ
హాత్ముని నెత్తి రథారూఢుఁ గాఁ జేసి, తమవిమానములు పార్శ్వముల నడపి
కొని చన నిఖిలదిక్కులఁ దనతేజంబు, వెలుగంగ సిద్ధులు వినుతి సేయ

తే. దైవతావాసమునకు నా ధర్మజుండు, చనియె నయ్యవసరమున సర్వలోక
సమ్మతుఁడు బోధఘనుఁడు ప్రసన్నఫణితి,సారతోదారుఁడును నగు నారదుండు.

వ. ఎల్లవారును విన సంపూర్ణస్వరంబున నిట్లనియె. 68

ఉ. దానములం దపంబులను దద్దయుఁ బేర్కొలయట్టివారలన్
మానవనాథులన్ వినమె మాసెఁ దదీయయశంబు లెల్ల నీ
మానితకీర్తికీర్తులు సమస్తజగంబులయందుఁ బర్వెట
న్నేనులతోడ వారిటులు నేర్చిరె రా నమరత్వసిద్ధికిన్. 69

చ. అన విని ధర్మరాజసుతుఁ డాతని కిట్లను నాదుతమ్ములం
గనుఁగొనునంతకున్ సుఖము గాఁ గొన నయ్యెడ నిత్తెఱంగు నా
కు నకట చూపరే పవనుకొడుకును నింద్రసుతుండు మాద్రినం
దనులును నున్నచోటు సుఖదం బయినన్ సుఖహీన మేనియున్. 70

వ. వారలను మగీయపక్ష[1]ప్రాప్తు లయినభూపతులను జూచువేడ్క యెల్లలోకంబుల
మీఁదను గలుగువేడుకకంటెను మిగిలి యున్నయది యనుటయు నమరేంద్రుండు
తనమనంబున నితనితోడ సముచితసంభాషణంబులు సేసెద నివ్విధంబు గటుక
వచనత్వంబు గా దని యూహించి యిట్లనియె. 71

చ. తనువు దొఱంగ కిట్లు సుకృతంబుల పెంపున వచ్చి తిప్పదం
బునకు మహాత్మ యిచ్చటను బోవదు నీమదిఁ బాసి మర్త్యతం
బనుపడియున్న నెయ్యము సభాసదులన్ శుభదృష్టిఁ జూడుమా
మునులను సిద్ధులం దగు నెమ్ముందటిచందము నొంది యుండఁగన్. 72

చ. ఒరులకు నందరానిపవ మూర్జితపుణ్యనిరూఢిఁ బొందఁగా
దొరకొని యున్కి నీవికృతదూరమనస్కతఁ గాదె నీసహో
దరులు భవన్మహోన్నతపదస్థితి కర్హులె కొంటి నెయ్యమున్
బొరయును దేవతాత్మకులబుద్ధి నెఱుంగుము నీవిశేషమున్. 73

క. అని యిట్లాడినసర్వభువనపతియు బుధుండు నైనవాసవుతోఁ దా
ననియెం దగ వెండియు ధర్మనందనుఁడు భరతవంశ[2]మహీమాధా యగా. 74

ఉ. మీ రిటు లేమి సెప్పిన నమేయభుజాబలభగ్నదైత్య యే
గారవ మొప్పఁ దమ్ములను గాంతను బుత్రుల మిత్రకోటిఁ గ
న్నారఁగఁ జూడ కుండుటకు నక్కట యోర్తునె యెల్లభోగముల్
వారలఁ జూచి క్రమ్మఱఁగ వచ్చి సుఖస్థితిమై భుజించెదన్. 75

వ. నా కత్తెఱంగు పరమానందకరం బనియె నని యిట్లు మునీంద్రమాననీయం

1 ప్రాప్తు లయిన. 2 మహీమాధారా,

బయినపాండవేయమహాప్రస్థానప్రకారంబు జనమేజయునకు వైశంపాయనుండు
సెప్పుటయు. 76

శా. పారాశర్యవచఃపయోనిధిసుధాభంగీ దయాసంగి దు
ర్వారాశేషవిపద్విదారణవిహారా చిన్మయాకార వి
స్తారోదారగుణత్రయస్ఫుటవిశేషా నిర్గుణాశ్లేష మా
గారిత్వోజ్జ్వలతత్త్వభాస్వర నిజాగారాత్మకత్రీశ్వరా. 77

క. ప్రణవైకభావ్య సుందర, క్షణకేళీస్రష్ట జన్యసకలద్రవ్యా
గణనాతీతా పోష్య, ప్రణతవ్రాతా నిరీహ భక్తిప్రీతా. 78

మాలిని. అమృతవికరణక్రీడాభిరామా త్రిధామా
దమితసకలదైత్యోద్దామా విజ్ఞానదేహా
సుమహదుపనిషత్ప్రస్తుత్యభిశ్రాన్య సేవ్యా
శమనరమణశీలా సంభృతానందలీలా. 79

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కన సోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబునందు మహాప్రస్థానిక
పర్వంబు సర్వంబు నేకాశ్వాసము. 80

శ్రీ ర స్తు.

శ్రీ గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

స్వర్గారోహణపర్వము, ఏకాశ్వాసము.

వర్ధనాయురభివృ
ద్ధ్యావహచరణశతపత్త్ర యమనియమాది
ప్రావీణ్యపూర్ణమిత్త్ర మ
హావిద్యోన్మేషగాత్త్ర హరిహరనాథా. 1

వ. దేవా జనమేజయుండు వైశంపాయనుతోడ మాపూర్వపితామహు లగుపాండవులును ధార్తరాష్ట్రులును స్వర్గం బారోహించి యెట్టినెలవుల నిలిచి యెట్లు వర్తించిరి చెప్పవే తదాకర్ణనకౌతుకంబు మదీయచిత్తంబున నుత్తరంగం బగుచున్నయది నీవు సర్వవిదుండ వేను భవదీయసదయవాక్యసంభావనకు నర్హుండనని ప్రార్థించినం బ్రచురదివ్యజ్ఞానమాననీయుండును బరమకృపానిధియుండును నైనసాత్యవతేయునిసారకరుణావిశేషంబున సంపోషితం బైనసబోధంబున నాధుజనస్తవ్యుం డైనయాభవ్యమునివరుం డక్కురువంశవరున కిట్లనియె నట్లు బంధుదర్శనంబు గోరి పలికినపాండవాగ్రజుతలంపున కనుకూలుం డై యాఖండలుండు. 2

సీ. తగువాని రావించి ధర్మనందనునకుఁ, దమవారిఁ జూపెఁ జిత్తమునఁ గోర్కి
దనికినయది నీ వితని నట గొనిపోయి, యఖిలబంధులఁ జూపు మనుడు నతఁడు
గారవం బెసఁగంగ నారాజసత్తముఁ, దోడ్కొని పోవఁ గుతూహలమునఁ
దోడన నారదాదులు గొంద ఱరిగిరి, క్రేఁగెడుచోటఁ గట్టెదురఁ దోఁచె
తే. నున్నతాసనాసీనుఁ డభ్యుదితసరసి,జాప్తసంకాశుఁ డమృతాశనాంగనాది
వృతుఁడు వీరలక్ష్మీవిరాజితుఁడు సతత, యుక్తసుఖసాధనుండు సుయోధనుండు. 3

వ. ఇట్లొప్పియున్నయతనిం గని ధర్మనందనుండు దేవమునివరుల మొగంబు లాలోకించి.

-॥ ధర్మజుండు దుర్యోధనుం జూచి యసూయాపరుం డై నారదుం డతనిం దేర్చుట. ॥-

సీ. ఇతఁ డతిలోభోపహతమానసుఁడు దీర్ఘ, దర్శి గాఁ డితనికతమునఁ జేసి
నిఖిలదేశంబులయఖిలనృపాలురుఁ, దుంగగిరి దంతితురంగసహిత
ముగ ననవద్యాంగి విగతకల్మష ధర్మ, చారిణి సాధ్వి పాంచాలి నార్య
జనములు గనుఁగొనసభలోన నవమాన, పట్టిన తులువ యే నిట్టివాని
ఆ. తోడఁ గలసి మెలఁగుదునె మహితాత్మకులార యెచట నున్నవారు భీమ
ఫల్గునులును గవలుఁ బాంచాలియును నన్ను, నచటికనుపవలయు ననుచు మరలె.
వ. మరలినఁ జూచి నారదుండు నవ్వుచు నతని కి ట్లనియె. 6
సీ. ఓధర్మనందన యీధరణీవిభుం, డాహవసంపరిత్యక్తతనుఁడు
దేవతాసంభావ్యుఁ డై వెలింగెడుఁ బుణ్య, కర్మ లెల్లను గడు గారవింతు
రితని నితండు మహీశుల నుజ్జ్వల, క్షత్రధర్మంబునఁ గాదె త్రుంచె
నది పాప మేలగు ననఘ పాంచాలి యా, తనిచేతఁ బడుటయుఁ దక్కఁగలుగు
తే. నెగ్గులును నింక నిచ్చట నేల తలఁప
నిచ్చోటు పుణ్యలోకము మది నీను రోష
మనుమనోవికృతులు దగునయ్య వాని
విడిచి సమత నొందుము లోకవినుతచరిత 7
వ. అని వెండియు. 8
క. జూదమునఁ గయ్యమున నీ, కేదురితంబులు నితాంతహ్యాయమ్లేశా
పాదకములు వాటిల్లె న, నా నృతములు సేయు వాని నన్నిటి ననఘా. 9
చ. అన విని యమ్మునీంద్రునకు నవ్విభుఁ డిట్లనుఁ బాపశాలి స
జ్జనసతతాపకారి కులసంక్షయకారణలోభభాగి యి
మ్మనుజవరాధముం డితఁ డమర్త్యుల కెల్లను మాననీయుఁ డై
మను నీపుణ్యలోకమున మాటలు వేయును నేల సంయమీ. 10
తే. అతని నల్లుండు నిన్ను నాయనుజతనుజ, మిత్రజనములఁ బాంచాలపుత్త్రి నా క
వశ్యమును సమీక్షింప వలయుఁ జూపఁ, దనుపు వారలయున్నెడ ధర్మచరిత. 11
వ. అని మఱియుం గెలుగుమునీంద్రులఁ గలయం గనుంగొని. 12

-॥ ధర్మజుండు దేవమునులను గర్ణాదిస్వజనులఁ జూపు వేఁడుకొనుట. ॥-

సీ. సంగ్రామమధ్యనిహతులైననాబంధులకుఁ దిలోదకం బే నిచ్చుచుండ వచ్చి
కుంతి గర్ణుండు తనసుతుఁ డని చెప్పి నా, కితనిజన్మము తెఱంగింతయెట్లు
విదితంబుగాఁ జేసె నది మొదలుగ నమ్మ, హావీరుఁ దలఁచినయప్పు డెల్ల
నుల్లంబు సంతాప మొందుఁ దదీయమహ, నంబు లద్దేవిపాదంబులట్లు
ఆ. యని సభక్తికముగ నర్చితంబులు సేయఁ, గాన కునికి కేను గరము వగతు

నతఁడు నేము నైననమరేంద్రుఁడును మమ్ముఁ, జెనయునే త్రిలోకసేవ్యులార. 13

చ. అతని నెఱుంగ కుండి విను మర్జునుఁ బంచితి నమ్మహాత్మునిన్
మృతుఁడుగఁ జేయఁగా నది శమింపదు శోకము నావహించుచున్
మతికి నలంత సేయు గుణమాన్యుని నాతనిఁ జూచుకౌతుకం
బతిశయ మొందుచున్నయది యాయన యెచ్చట నుండుఁ జెప్పరే. 14

వ. ద్రుపదవిరాటయుధామన్యులు శంఖప్రభృతితదీయజ్ఞాతులును రణాగ్నికిం బ్రాణహవిస్సులు వేల్చినవారు నారల నాకుం జూడ వలదే ప్రాణసముం డగుజగత్ప్రాణనందనుని సంక్రందనతేజోవిరాజితుం డగు శ్వేతాశ్వుని నశ్వులననుకరించునకులసహదేవులను సహజసద్గుణశాలిని యగుపాంచాలినిం జూడక నిలువం జాలుదునె వారి కెవ్వరికిని నాకలోకనివాసంబు లేక తక్కనేని సోదరరహితస్వర్గంబునందు స్వర్గత్వబుద్ధి పుట్టదయ్యెడు వార లెచ్చోట నుండి రచ్చోటయేను బుణ్యలోకంబుగాఁ దలంచెద నయ్యెడ కనిచి పుచ్చుం డనిమిషవర్యులారా యని పలికిన నప్పాండవాగ్రజుతో నద్దేవమును లిట్లనిరి. 15

ఆ. అట్లు చేయువార మనులాత్మ నీదుచి, త్తమున నేది దోఁచె దాని నాచ
రింపవలయు నని నిలింపేశ్వరుండు పా, టించి మాకు నప్పగించినాఁడు. 16

సీ. అని దేవదూతునిఁ గనుఁగొని యిమ్మహి, తాత్ముని భీమసేనార్జునాదు
లున్నచోటికి నన్నుమన్న నప్పురుషుఁ డా, దర మెసఁగంగ నాధర్మతనయు
నిందు ర మ్మనుచుఁ దా ముందటఁ జన నమ్మ, హానుభావుఁడు వాని ననుగమించె
నట్లు సనంగఁ గేశాస్థిసాంద్రంబు దు, ర్గంధంబుఁ బరుషతరంబు దంశ

ఆ. మశకనిబిడమును దమఃకలితముఁ గ్రిమి, కీటరక్తమాంసకూటకుణప
ఘోరవిధము శాతదారుణచంచువా, యసరవాన్వితంబు నయ్యెఁ బథము. 17

వ. అప్పథంబునఁ బాండవాగ్రజుండు నని చని యారం గ్రాఁగిననూనియవోలెం దెరలు చున్నజనంబులు గలిగి యాయసకంటకదుస్స్పర్శం బగుచుఁ దటంబున నిశితాసిపత్త్రవనంబు శోభిల్ల వైతరణి యనుపేరఁ బరఁగినయేఱును నత్ప్రదేశంబున ననేకప్రకారయాతన లనుభవించుపాపకర్ములనుం జూచి దేవదూతునితో మనకుఁ బోవలయుచోటింక నెంత దవ్వు గల దియ్యెడయును దేవతాధీనం బై యుండునే యని యడిగిన నప్పురుషుం డతనితోడ. 18

తే. ఈనెలవును బృందారకాధీన మిదియు, మనకు రావలసినచో టనిన నతం డ
సహ్యదుర్గంధఘోరదర్శనత నచోటు, చిత్త మతిదుఃఖితంబుగఁ జేయుటయును.

వ. మరలి పోవం జూచిన నయ్యెడఁ గొన్ని యెలుంగులు. 20

తే. [1]భవ్యజనన నీగాత్రముదివ్యసౌర
భంబు బెరసినగాడ్పు మాపైఁ గరంబు

1 దివ్యజన నీదుగాత్రంబు.

హృద్యమై వీచుటయు దుఃఖ మెల్లఁ బాసె
భూరిసౌఖ్యంబు నొందుచున్నార మేము. 21

క. నిన్నుఁ జూడఁ గనుటఁ బటుయా,తనలం దొఱఁగితిమి పరమధర్మాత్మక నీ
ననయము దయ నిచ్చట నిలి,చిన బ్రతుకుదు మింకఁ గొంతసేపు నిలువవే. 22

ధర్మరాజు నరకమున నున్న యన్నదమ్ముల నెఱింగి పరితపించుట.

వ. అని దుఃఖభారకృపణంబు లగుచు వీతెంచినఁ గౌంతేయాగ్రజుం డోహో యెంత
బెట్టిదంబు లైనయిడుమలం బడియెదరో వీర లని కారుణ్యం బొలయ నిలిచి
వెండియు సత్తెఱంగుమాటలు విని మీ రెవ్వ రని యడిగినఁ గర్ణుండ భీమసే
నుండ నర్జునుండ నకులుండ సహదేవుండ ద్రౌపదిని ధృష్టద్యుమ్నుండ ద్రౌప
దేయుల మనుపలుకు లెసంగుటయు. 23

సీ. ధర్మనందనుఁడు చిత్తమ్మున నుద్వేగ, మావహిల్లఁగ నైన మకట యిట్లు
సేసెనె కీ డేమి సేసిరొకో వీర, లిన్నరకమునకు నేఁగుదేర
వలసినయట్టిది వాసవాద్యమరులు, నీచులువో వీరి నేవిచార
మించుకయును లేక యిట్టికష్టపుటిడుమలఁ బెట్టెడిదె ధర్మమా తెఱంగు
తే. మాలి తే నీవు సజ్జనమాన్యు లనఘు,సత్యపరులు దయాఢ్యులు నిత్యదాన
రతులు బహుదక్షిణాంచిత[1]క్రతువితాన,పావితాత్ము లసహ్యంపుఁ బాటు వడిరి. 24

చ. ఒకటను మేలు సేయనిసుయోధనుఁ డమ్మెయి దేవపూజ్యుఁ డై
సకలసుఖానుభూతియు నజస్రము పెంపు వహింప నొప్పి దు
ష్టికిఁ గడు స్రేక నై [2]తనదుచెల్వులఁ జుట్టలుఁ దాను సంతసం
బుకలిమి నేచి మి న్నడిచి పుణ్యపరావృతుఁ డై వెలింగెడున్. 25

ఆ. ఈఁగకాలియంత యేనియుఁ బాపంబు, వీరివలనఁ గనుట వినుట గలుగ
దొక్కనాఁడు నట్టియుత్తములకు విధి, పాడి మాలి యిట్టిపాటు దెచ్చె. 26

సీ అని యగ్గలపుఁజింత మునిఁగి కలంక మ,నోవికారము నాకు నావహిల్లఁ
గత మేమియొకొ యిదిఘనమాయయొకొ కల,గనుటయో యరయ నిక్కంబొ చిత్త
విభ్రాంతిఁ జేసి వివేకింప నేర రా, దన్యోదు వని పరమాకులేంద్రి
యుఁడు శోకదుఃఖమయుండు నై కొండొక, ప్రొద్దారకుండి సద్బుద్ధిఁ దలఁచి
తే. యలుక యింద్రుపైఁ బొడమిన నమ్మహాత్ముఁ
డప్పురుషుఁ జూచి మగుడ నీవరుగు మార్య
సర్వ మెవ్వరిదూతవు వారికడకు
ననుచుఁ బలికి వెండియు నిట్టు లనియె నధిప. 27

ఇంద్రుఁడు నరకంబునకడ నున్నధర్మజునొద్దకు వచ్చి యతని సంభావించుట.

క. నాయనుజులు [3]దుఃఖార్దితు,లై యున్నా రట్టు లగుట నచటికి రా నిం

1 క్రతువిధాన,పాలితాత్ము. 2 తనదుసిల్లులఁ. 3 దుఃఖాతురు, లై

కీయెడన యేను నిలిచెదఁ, బాయక యని చెప్పు మాకృపానిరతునకున్. 28

చ. అనుటయు దేవదూతుఁడు రయంబున నిర్జరనాథుపాలికిం
జని తెలియంగఁ జెప్పఁ గురుసత్తమ ధర్మజునిశ్చయంబు న
య్యనఘచరిత్రభాస్వరుని యాడినమాటలు నాతఁ డంతయున్
విని చనుదెంచె నయ్యెడకు వేగమ సంయమిదేవయుక్తుఁడై. 29

ఆ. ధర్ముఁడును మహాముదంబున నిజపుత్త్రుఁ, డగునజాతశత్రు ననునయించి
రక్షణం బొనర్పఁ బ్రకటవాత్సల్యత, నరుగుదెంచెఁ గురుకులాగ్రగణ్య. 30

వ. అప్పుడు. 31

సీ. వివిధపాపాత్ములు వికృతశరీరులై, యాతనాబాధితు లగుట మాని
దుర్గంధమును గృధ్రవర్గాదిపలలాశి, పక్షిపంక్తులుఁ గుణపవ్రజంబుఁ
దోఁపవ యెఱచి నెత్తురు కేశపటలంబు, లస్థిపుంజము లదృశ్యంబు లయ్యెఁ
గ్రూరాసిపత్త్రఘోరారణ్యయుక్తవై, తరణి లేకుండె సత్పరిమళంబు
తే. నింపుఁ జేయుచోఁకును [1]సాగియించుతనువు
నార వీతెంచి సమ్మోద మావహించె
నమృతమయ మిది యనఁ దగి యనిల మధిక
విశదభావంబుఁ బ్రాపించె దిశలు పదియు. 32

వ. ఆసమయంబున వాసవుతోడం జనుదెంచినట్టి. 33

మహాస్రగ్ధర. వసురుద్రాదిత్యగంధర్వగరుడభుజగవ్రాతముల్ వైభవం బు
ల్లసనం బొందంగ సిద్ధు ల్మనముల ముదము ల్పల్లవింపంగ సాధ్యుల్
హసితస్వాంతంబులం బెల్లలమికొనఁగ[2]సత్యాదరోత్కర్షముల్ పాం
డుసుతోపాంతంబునం బిండుగొని నిలిచి చూడ్కుల్ తదంగంబు గప్పన్. 34

వ. ఒండొరులతో నక్కురుమూర్తిగుణంబు లుగ్గడించి యగ్గించుచుండ సంయమి
సురసమేతంబుగా నయ్యాఖండలుండు నయ్యఖండయశోమండితుం జేరం జని
సాంత్వనస్వరంబున ని ట్లనియె. 35

క. నీ విచ్చో నునికికి నిర్దేవత, లందఱును వగచి ధిషణాగుణసం
భావిత నిన్నుం దోడ్కొని, పో నచ్చినవారు గినుకఁ బో విడువ వనా. 36

క. సిద్ధియు నవ్యయలోకస, మృద్ధసుఖావాప్తియును శమితవికృతియు స
ద్బుద్ధియు నుదాత్తభంగిని, సిద్ధించెను నీదుగుణవిశేషముకతనన్. 37

క. విను మొక్కటి సెప్పెద రా, జనువానికి నెల్లఁ దప్ప దవనీశ్వర యె
ట్లును నారకస్థలంబుం, గనుఁగొనవలయు నిది వేదకథితము సుమ్మీ. 38

సీ. పుణ్యంబులును బాపములు రెండు[3]జోకలై, యుండుఁ బుణ్యంబుల నొదవు నాక

1 సాకియింపుఁదనువు. 2 సంగాదరోత్కర్షముల్. 3 ప్రోవులై.

సుఖము పాపంబులఁజొప్పడు నరకదుఃఖము విను మున్నునాకంబు సుఖము
ననుభవించినయట్టియతఁడు పదంపడి, యధికనారకపీడ ననుభవించు
మున్ను నారకదుఃఖమునఁ బడ్డవాఁ డనంతరము నాకమునఁ దాఁ బొరయుసౌఖ్య

తే. మల్పపుణ్యుండు దొలితొలి యమరతాను
ఖంబు గయికొని మఱియు దుఃఖములఁ బొందు
భూరిపుణ్యుండు మును మును ఘోరనిరయ
యాతనల నొంది వెండి సౌఖ్యంబు లొందు. 39

క. ఇట యేను నిన్నుఁ బుత్తెంచుట యుత్తరకాలదివ్యసుఖసంగమసం
ఘటనకుఁ గాదే నీకట, కటఁబడుటకు దీనిఁ దెలుపఁగాఁ, రా వలసెన్. 40

సీ. గన్గొనుఁ డుత్తమసిద్ధిఁ గాంచి వెలింగెడు, నమ్మహాభుజునకు నైకరంబు
దుఃఖంబు నీ వెప్డుఁ దుదిముట్టి యున్నాఁ డి,తండు నిజోజ్జ్వలస్థాన మొంది
సర్వాస్త్రవిదుని నాజలజాప్తనందనుఁ, గనుఁగొని చిత్తంబుకలఁక విడువు
మనిలనందనుఁడు నర్జునుఁడును నకులుండు, సహదేవుఁడును భవత్సైన్యరూప

తే. వర్తిసర్వమహీపతివర్గములును, ద్రౌపదియు ద్రౌపదేయులు రాజవర్య
దీప్తనిజధామసంప్రాప్తిఁ దేజములరి, యుండఁగాఁ జూచిసమ్మోదయుతుఁడవగుము.

ఆ. దైవవిహిత మగుటఁ దప్పింప రాకున్న, యట్టియల్పదుఃఖ మనుభవించి
తింక నిట సుఖంబు లేపార నాకోడ, విహరణం బొనర్పు విమలచరిత. 42

క. మానితసువ్రతములకున్, దానకరణమునకు ననుగుణం బయిన శుభం
బే నీకుం గావింపం, గా నుజ్జ్వలవృత్తిఁ బరఁగు కౌరవముఖ్యా. 43

తే. రాజసూయాశ్వమేధాధ్వరములసంచి,తంబు లయినయుదాత్తలోకంబు లనుభ
వింపు మాధిక్యమహనీయవిభవ మెసఁగ, నక్షయోదారసౌఖ్యంబు లానహిల్ల.

సీ. మహితవర్తను లైనమాంధాతృనలహరి,శ్చంద్రదిలీపదుష్యంతభరతు
లొందినకీర్తినీయోన్నతి నొందుము, నినుఁ గొనియాడంగ మునినిలింప
గంధర్వగరుడోరగప్రధానులు సిద్ధ, సాధ్యసత్తములును సకుతుకముగ
వచ్చినవా రని వారి నెల్లను జూప, నతఁడు వినయసంభృతాంగుఁ డగుచు

తే. నాదరముగఁ బ్రత్యుపస్థితి యాచరింప, వార లెంతయుఁ బ్రీతిమై గారవంపుఁ
బలుకు లెసఁగింగ నధికసంభావనంబు, సేసి రాననములు వికసిల్లుచుండ. 45

వ. అమ్మహేంద్రుఁ డమ్మహానుభావునితో మఱియు ని ట్లనియె. 46

క. ఆకాశగంగ యిదె పు,ణ్యాకృతి యున్నదిఁ బరిప్లుతాంగుఁడ వై సు
శ్లోకా నాచెప్పినన్నృప, లోకంబును మిగులు మమరలోకసుఖములన్. 47

యముఁడు ధర్మరాజు నుచితవచనంబుల సంభాషించుట.

సీ. అనియె నప్పుడు ధర్ముఁ డభిరామమూర్తి [1]ముఖప్రసాదంబునఁ గరము వెలుఁగ
నారాజవర్యునిఁ జేరంగ నరిగి ని,స్సీమగౌరవ పరీక్షింపఁ గంటి
నిన్ను మున్మ్మా అరణిప్రసంగంబున, ద్వైతవనంబునఁ దగిలి కుక్క
తో వచ్చినప్పుడు దైవతగిరిప్రాంత, ననుజవర్గమువిషయంబు గాఁగ
తే. నిప్పు డిచటను జూన మొకప్పు డైన,నీదుమది నించుకేనియు లేదు దమము
శమము సత్యంబు మస్తతసారభక్తి, నీకు నగ్గలములు మహనీయచరిత. 48

వ. పరిశోధితుండ వయితి కలంక దొఱంగి సుఖివి గమ్మని పలికి రాజునకు నవశ్యంబును నరకంబు సూచుట గలదు గావున నత్తెఱంగున నయి యేనును వాసవుండును నిన్నుం గడుఁగీడగునచ్చోటు సొనిపితిమి సూర్యతనయపవన నందనాదులనరకదుఃఖానుభావంబులు మాచేసినవెడమాయంబు లగుట నీకుఁ దెలిసె వారు పుణ్యలోకవాసు లయి యునికియు వాసవువాక్యంబులఁ దేట పడియె నని చెప్పి. 49

క. నీ వియ్యాకాశనదీ, పావనసలిలముల మునుఁగు భవ్యాత్మ భవ
ద్భావంబు విడుచు మానుష,భావవికారముల శోకబంధము లడఁగున్. 50

చ. పరమసుఖంబుఁ బొంది యతిభాస్వరులై విహరించునీదుసో
దరు లగుకర్ణముఖ్యుల ముదం బెసలారఁగఁ జూచె దీమహో
త్తరబహుసౌఖ్యనిర్మలపదంబున దివ్యవిహారలీలలం
బరఁగెద వేల యింకిచట బాంధవరక్షక రమ్ము చెచ్చెరన్. 51

ధర్మజుఁ డాకాశగంగావగాహంబుఁ జేసి దేవభావంబు నొందుట.

సీ. అని పల్కి ధర్ముఁ డత్తనయునిఁ దోడ్కొని,యయ్యెందఱును దోడ నరుగు దేర
నాకాశగంగయుపాంతంబునకుఁ బోవ, నప్పుణ్యనది నమ్మహానుభావుఁ
డార్యసంస్తవనవాక్యంబులు పెలుఁగ భ,క్త్యస్నానమంగళ మాచరించి
మానుషతనువు నమ్మాత్రన విడిచి ది,వ్యం బగుమహితదేహంబు దాల్చి
తే. వైరమత్సరస్నేహసం[2]వాసలౌల్య,గర్వశోకాదు లైనహృద్గతవికార
ములఁ దొఱంగినిర్ధూమత్వమున వెలుంగు, పావకుఁడుఁబోలె శోభిల్లెఁ బౌరవేంద్ర.

వ. ఇవ్విధంబున నొప్ప మీతాత ధర్మనందనుండు బృందారకనాయకనారదాద్యుదారపురుషుల నభినందించుచు ధర్ముండును దానును దోడ నరుగుదేర దివ్యశక్తి నట నని మనోహరం బయినయొక్కయెడ 53

సీ. విస్ఫురద్బహురత్నవితతికనత్కన, కాత్మకం బయినమహాసనమున
దేదీప్యమాన మై దివ్యావయవదీధి,తిప్రతానం బెల్లదిశల వెలుఁగఁ
జక్రగదాద్యస్త్రసంతతి యుజ్జ్వలా,త్యంతసుందరపురుషాకృతులును

1 యై, వదనవికాసంబు వఱలుచుండ, నారాజ. 2 వాదలౌల్య.

పరఁగు నిమ్మహాభారతసంహిత యొనర్చె నిమ్మహేతిహాసంబు సంవత్సరత్రయ
కృతంబు దీనివిశేషంబు వినుండు. 81

తే. అమలధర్మార్థకామమోక్షములఁగుఱిచి
యొలయు తెఱు [1]వెద్దియును నిందుఁ గలుగు నదియ
యొండెడలఁ గల్గు దీన లేకుండు చొప్పు
దక్కఁ గంటను లేదు వేదజ్ఞులార. 82

సీ. పూతాత్ములార యీపుణ్యేతిహాసంబు, జనమేజయుఁడు సేయుసర్పమఖము
కాలంబునం దట్లు కారుణికోత్తముఁ, డైన వేదవ్యాసుఁ డాదరమున
నాజ్ఞాపనము సేయ నతనిశిష్యుఁడు లోక,నుతుఁడగు వైశంపాయనుండు సెప్పె
నన్నరేంద్రుఁడు విన నాసభ నిలిచి స,వినయభక్తికముగ వినినవాఁడఁ
తే. గథనశక్తియు నమ్మునికరుణవలనఁ, గలిగె నాకిత్తెఱంగున గారవించి
మీరు విను చుండఁ జెప్పెదు మేటిపదము, గంటి మంటి మీదయ పెంపుకతనఁ జేసి.

వ. అని పలికి వెండియు. 84

ఫలశ్రుతి

క. అలఘుమతులార పర్వం,బుల నీయితిహాసరత్నమును వినిన నఘం
బులు వాయు నాగలోకము, గలుగును సిద్ధించు ముక్తికాంక్షిత మైనన్. 85

క. ఆద్యంతంబును నీయన, వద్యకథ వినంగఁ గనినవారికిఁ బాయుం
సద్యంబ బ్రహ్మహత్యా,వద్యము మొదలైనపాపవర్గం బెల్లన్. 86

క. సురపితృకార్యంబుల భూ,సురులకు దీని వినిపించుసుకృతాత్ముఁడు త
త్స్మరణఫలంబుల నధిక,స్ఫురితంబుగఁ బడయు సుహితబోధనులారా. 87

క. మానసముల నింద్రియముల, నేనియుఁ జేయంగఁబడిన యేనఃపుంజం
బెనిమ్మ లేతిహాసము, వీనుల నొక్కింత సిలుక విరియు సకలమున్. 88

ఉ. భ్రాజితవృత్తిమైఁ బరఁగుభారతసంహిత సంయమీంద్రులా
రా జయనామకంబునను రాజితభంగి జగత్త్రయంబునం
బూజితకీర్తి యై నెగడుభూరిజయోన్నతిఁ గంట్రు దీనిచే
రాజు లిలాసురుల్ మఱి యరాతుల గెల్తురు విన్నయంతటన్. 89

ఉ. భారత మర్థితో వినిన భక్తిఁ బఠించిన శ్రీయు నాయువుం
భూరియశంబునుం బ్రమదముం బృథవిద్యయుఁ గల్గు వారికిం
కోరిక లైన వేగ మొనఁగూడు సుపుత్త్రునిఁ గాంచు సద్వరుం
గారవ మొప్పఁగాఁ బడయు గర్భిణియుం వరుసం గుమారియున్. 90

ఉ. శిక్షితచిత్తులార శుభసిద్ధులు వొందు ననేకజన్మపా

1 వెద్దియే నిందుఁ ... గల్గి దీన లేకుండు చొప్పు.

పక్షపటంబునన్ వెలుఁగు భారతసంహిత కెల్లఁ బుండరీ
కాక్షుని వాసుదేవుఁ బ్రకటార్థముగాఁ గని విన్నమానవుం
డక్షయపుణ్యలోకములయందు రమించు నిరామయస్థితిన్. 91
ఉ. వ్యాసమునీంద్రసారకరుణాతిశయంబున భారతార్థ ము
ద్భాసిత మైనయట్టినుతభాగ్యనకున్ సకలాగమార్థసం
హాసన మావహిల్లు జనపంక్తులు గీర్తన సేయ శశ్వదు
ల్లాససుఖానుభూతి నచలస్థితి నొప్పు నతం డుదాత్తుఁ డై. 92
వ. అని యిట్లు సమస్తపురాణపారీణుం డైనసూతుండు. 93
చ. పరమపదాప్తిహేతు వగుభారతసంహిత శౌనకాదిభూ
సురవరు లింపుగం గరఁగుచొప్పునఁ జెప్పిన వారు మోదసం
భరితతఁ బొంది యక్కథకు బ్రాఁతిగ నర్చితుఁ జేసి రర్మిలిన్
హరిహరనాధ సర్వభువనార్చిత నన్ దయఁజూఁడు మెప్పుడున్. 94
ఉ. పావన దుర్గశాపహ శుభప్రదమూర్తి సుధానుభూతిసం
జీవితభక్తలోక తులసీదళదామ కపాలమాలికా
భావిభవాభిరామ పరిపక్వతపఃఫలరూప సాంఖ్యవి
ద్యావహయోగశక్తివిశదాద్భుతఖేలన లోకపాలనా. 95
క. దేవాదిచతుర్విధభూ,తావాసా సుకృతహృదయ హరివిలాసా
కేవలభావానందమ,యా వేదవ్యాసవర్ణ నాగాధనయా. 96
మాలిని. అకృతకమధురోక్తివ్యాప్తసందీప్తహారా
సకలభువనరక్షాశాలిశుంభద్విహారా
శుకజనకమనీషాశుద్ధబుద్ధానుభావా
సకృపకృతవిలాసా సంభృతానందభావా. 97
గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్త్ర కొమ్మనామాత్యపుత్త్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతమునందలి స్వర్గారోహణపర్వంబు
సర్వంబు నేకాశ్వాసము. 98

శ్రీమదాంధ్రమహాభారతము

సంపూర్ణము.

శ్లో. యదక్షరపదభ్రష్టం మాత్రాహీనం తు యద్భవేత్,
తత్సర్వం క్షమ్యతాం దేవ నారాయణ నమోఽస్తు తే.

చెన్నపురి : వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము.—1917.